గురువులు

షిర్డీ సాయి లీలామృతము



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org

సదాశివ సమారంభాం

గురు దక్షిణామూర్తి

గురు వేదవ్యాస మహర్షి

గురు శుక మహర్షి

గురు నారద మహర్షి

గురు వాల్మీకి మహర్షి

గురు శ్రీకృష్ణ

శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ

గురు బాబాజి

గురు గౌతమ బుద్ధ

గురు ఆదిశంకరాచార్య

గురు రామానుజాచార్యులు

గురు జ్ఞానేశ్వర్

గురు రవిదాస్

గురు కబీర్ దాస్

గురు చైతన్య మహా ప్రభువు

గురు నానక్

గురు రాఘవేంద్ర స్వామి

గురు వీరబ్రహ్మేంద్ర స్వామి

యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి

గురు లాహిరి మహాశయ

గురు రామకృష్ణ పరమహంస

అమ్మ శారదా దేవి

గురు వివేకానంద

గురు సాయిబాబా

గురు అరబిందో

గురు రమణ మహర్షి

గురు యోగానంద

గురు భక్తివేదాంత ప్రభుపాద

గురు మళయాళ స్వామి

గురు విద్యాప్రకాశానందగిరి

గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని మోహన్ పబ్లికేషన్స్ వెబ్ సైట్ నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) మోహన్ పబ్లికేషన్స్ వారి వెబ్ సైట్: www.mohanpublications.com
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో మోహన్ పబ్లికేషన్స్ వారి సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Helpline/Whatsapp: 9042020123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

మోహన్ పబ్లికేషన్స్ వారి వెబ్ సైట్:

http://www.mohanpublications.com/



అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజూ పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

సహస్రాధిక ఉచిత తెలుగు
ఇ – గ్రంధములకు
వీక్షించండి...

WWW. MOHAN
PUBLICATIONS.COM

==========

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,
మంత్రశాస్త్రాది గ్రంధములకు

మోహన్ పబ్లికేషన్స్,

కోటగుమ్మం,
అజంతాహోటల్ ఎదుట,
రాజమండ్రి – 533 101.
తూర్పుగోదావరిజిల్లా
ఆంధ్రప్రదేశ్ – ఇండియా.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

శ్రీ షిర్డీసాయీ లీలామృతం

(శ్రీసాయీ సచ్చరిత్ర)

మరాటీ మూలము :

శ్రీ అన్నాసాహెబ్ ధాభోళ్కర్

సంక్షిప్త తెలుగు అనువాదము:

శ్రీ ఫణిదెపు వెంకటాచార్యులు

స్వర్ణగ్రామము

పరిష్కర్త

శ్రీ ఆదిపూడి ద్వారక శ్రీసాయికృష్ణ

విశాఖపట్నం

పదనిర్థేశకులు :

శ్రీ ఆదిపూడి వేంకట శివసాయీరామ్,

గుంటూరు.

ప్రకాశకులు : ఫోన్ : 246 2565

మోహన్ పబ్లికేషన్స్

అజంతా హోటల్ ఎదురుగా

కోటగుమ్మం, రాజమండ్రి - 533 101

కాపీరైట్ 2008 వెల : 99-00

Once Visit :- WWW.MOHANPUBLICATIONS.COM

శ్రీషిర్డీ సాయీ లీలామృతము

(శ్రీసాయీ సచ్చరిత్ర)

రచన :

శ్రీ ఫణిదెపు వెంకటాచార్యులు

స్వర్ణగ్రామము కారంచేడు మండలము ప్రకాశం జిల్లా

ఫోన్ : 08594-245780

పరిష్కర్త

శ్రీ ఆదిపూడి ద్వారక శ్రీసాయికృష్ణ

విశాఖపట్నం

సెల్ : 9491333668; 9246732367

ప్రకాశకులు : ఫోన్ : 246 2565

మోహన్ ఆధ్యాత్మిక గ్రంథనిలయం

అజంతా హోటల్ ఎదురుగా

కోటగుమ్మం, రాజమండ్రి - 533 101

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

అంకితం

"ఓం శ్రీ సాయిరామ్ శరణ్ "

గురుదేవులు

శ్రీ ఆదిపూడి మోహన మహరాజ్

గారికి అంకితము చేస్తూ

మీ అభిమాన రచయిత

ఫణిదెపు వెంకటాచార్యులు Rrd,teacher

స్వర్ణగ్రామము కారం చేడు మండలం

ప్రకాశం జిల్లా

ఫోన్ : 08594-245780

శ్రీ సాయినాథ్ మహరాజ్ శుభాశీస్సులతో

శ్రీమతి / శ్రీ .....గారికి

.....సందర్భముగా "శ్రీషిర్డీ సాయీ లీలామృతం"

అను ఈ పుస్తక రత్నమును బహూకరించడమైనది.

తేది : .....

సంతకం

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

శ్రీ సాయి సచ్చరిత్ర పారాయణ విధులు

1. శ్రీ సాయి ఫోటోగాని, శ్రీ సాయి విగ్రహము ఉంటే చాలా మంచిది.
2. తూర్పు దిక్కుగా (ఈశాన్యం వైపు) కూర్చుని పారాయణ చేసిన చాలా మంచిది.
3. పసుపు వస్త్రములు ధరించి పారాయణ చేసిన చాలా శ్రేష్ఠము.
4. పారాయణ శ్రద్ధతో జాగ్రత్తగా చేయాలి.
5. పారాయణ కాగానే నైవేద్యం సమర్పించాలి.
6. పారాయణ కాగానే రూ. 11/- దక్షిణ షిర్డి తప్పక పంపాలి.
7. శ్రీ సాయిబాబా మీద ధ్యాస ఉంచి చదవాలి. వేరే ఆలోచన చేయరాదు.
8. "అన్యధా శరణం నాస్తి" అను భావనతో చేసిన విశేష ఫలితములు వుండును.
9. షిర్డి ప్రయాణపు సామాగ్రిలో ఈ పుస్తకము తప్పని సరిగా ఉంచ వలెను.
10. ఇతర ప్రయాణాలలో ఈ పుస్తకము తీసుకుని వెళ్ళవలెను.
11. ఎల్లవేళలా, ఈ గ్రంథమును మీ వద్ద ఉంచిన మంచిది.

శ్రీ సాయి సచ్చరిత్ర ఎన్నిమార్లు పారాయణ చేయాలి?			
		ఫలితములు	నైవేద్యం
1.	1 మారు	మనశ్శాంతి	టెంకాయ
2.	3 మార్లు	భయాలు తొలగును	ద్రాక్షపండ్లు
3.	5 మార్లు	కార్యసిద్ధి	దద్ధోజనం
4.	11 మార్లు	సంతానప్రాప్తి	శెనగలు
5.	21 మార్లు	నవగ్రహదోష నివృత్తి (వివాహమునకు)	పులిహోర
6.	27 మార్లు	ఆరోగ్యము కొరకు (వివాహమునకు)	గోధుమహల్వా
7.	54 మార్లు	ప్రత్యేక సంకల్పం కొరకు (ఋణపీడా నివారణకొరకు)	ప్రతిగురువారం పాంగలి
8.	108 మార్లు	శ్రీ సాయి దర్శనము	పాలకోవా
9.	7 మార్లు	కుజదోష నివృత్తి (సంతానం, వివాహం)	కందిపప్పుతో వంటకాలు
10.	19 మార్లు	శనిదోష నివృత్తి (ఏలినాటి శనిమహర్దశ)	నువ్వుండలు నువ్వు జీడీలు
11.	18 మార్లు	సర్వదోష నివృత్తి	మినపగారెలు
12.	9 మార్లు	ధనలాభము కొరకు	నేతితో పాయసం

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

శ్రీ సాయి సచ్చరిత్ర పారాయణ

చేయవలసిన పర్వదినములు

1. జనవరి 1వ తేదీ (ఆంగ్ల సంవత్సరాది)
2. మకర సంక్రాంతి
3. మహా శివరాత్రి
4. ఉగాది
5. శ్రీరామ నవమి
6. శ్రీ హనుమజ్జయంతి
7. తొలిఏకాదశి
8. గురుపూర్ణిమ
9. వినాయక చవితి
10. విజయదశమి
11. విజయదశమి మరుసటి తిథి ఏకాదశి (శ్రీ సాయి పుణ్యతిథి)
12. దీపావళి
13. దత్త జయంతి
14. ముక్కోటి ఏకాదశి
15. సుబ్రహ్మణ్య షష్ఠి
16. రథ సప్తమి
17. అనఘాష్టమి తిథి
18. గురువారంతో అమావాస్య
19. గురువారంతో పౌర్ణమి
20. గురువారంతో ఏకాదశి
21. గురువారంతోమాస శివరాత్రి
22. శని త్రయోదశి
23. మొహరమ్
24. బక్రీద్
25. క్రిస్టమస్

శ్రీ సాయి సచ్చరిత్ర సప్తాహ పారాయణ నియమములు

(7 రోజుల పారాయణ)

1. ఒక గురువారం ప్రారంభించి బుధవారంతో ముగించవలెను.
2. గురుపౌర్ణమి 6 రోజులు ముందుగా ప్రారంభించి గురుపౌర్ణమినాడు ముగించవలెను.
3. శ్రీరామనవమి 6 రోజుల ముందుగా ప్రారంభించి శ్రీరామనవమినాడు ముగించాలి.
4. విజయదశమి మరుసటి తిథి ఏకాదశి ముందుగా దేవీ నవరాత్రులతో ప్రారంభించి శ్రీసాయి పుణ్యతిథి నాడు ముగించవలెను.
5. దత్త జయంతి 6 రోజులు ముందుగా ప్రారంభించి దత్త జయంతినాడు ముగించవలెను.

శ్రీ సాయి సచ్చరిత్ర పాటించవలసిననియమములు

1. ఏ వయస్సులో ఉన్నవారైనా స్త్రీలు, పురుషులు ఈ పారాయణ చేయ వచ్చును.
2. పారాయణ ఆచరించే రోజు శిరస్నానం చేయాలి.
3. పగలు నిద్రపోరాదు
4. మధ్యాహ్నం 12 గంటలు లోపుగా పారాయణ ప్రారంభించాలి.
5. పారాయణ చేసే రోజున మధ్యమాంసాదులు ముట్టరాదు.
6. ప్రతిసంవత్సరం గురుపూర్ణిమ రోజున పారాయణ చేయ వచ్చును.
7. ప్రతి మాసములో ఒక గురువారం నాడుగానీ, ఏకాదశి తిథి యందు గాని పూర్ణి మ తిథి యందు పారాయణ చేయవచ్చును.
8. కనీసం సం॥లో ఒకసారి అయినా శ్రీ సాయిబాబా పుణ్యతిథి యందు యీ పారాయణ చేసిన చాలా అద్భుత ఫలితములు ఇచ్చును.
9. ప్రత్యేకముగా ఒక సంకల్పాన్ని సాధించదలచుకున్న వారు ప్రతి గురువారం 5 వారాలు వరుసగా పారాయణ చేయాలి.

(ఆటంకం కలిగిన యెడల ఆ వారము మినహాయించి తదుపరి వారము కొనసాగించవచ్చును.)

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.



శ్రీ సాయి సచ్చరిత్ర పారాయణ చేయవలసిన ప్రదేశములు

1. షిరిడి పుణ్యక్షేత్రము . (పారాయణ మండపము నందు)
2. శ్రీ సాయిబాబా దేవాలయముల ప్రాంగణములు
3. దత్త క్షేత్రములు (పిఠాపురం, వర్సోబావాడీ, గాణగాపూర్, కరంజా)
4. దత్తాత్రేయ అవతార పరంపర క్షేత్రములు
   (మాణిక్యనగర్, అక్కల్‌కోట, షేగాం, నాగపూర్, సాకోరి)
5. దత్తాత్రేయ దేవాలయముల ప్రాంగణములు
6. మీ పూజా మందిరము వద్ద పారాయణ
7. ప్రయాణములలో కూడా చదవవచ్చును.
8. పుణ్యక్షేత్రములలో పారాయణ.
9. మీకు అనువైన ప్రదేశములలో పారాయణ
10. జౌదుంబర వృక్షము వద్ద (మేడిచెట్టు) పారాయణ
11. రావిచెట్టు వద్ద పారాయణ
12. పుణ్య నదీతీరముల వద్ద పారాయణ
13. సజీవ అవధుల, యోగుల, సిద్ధుల సన్నిధానమున పారాయణ
14. అవధూతల,గురువుల, యోగులసమాధి మందిరముల వద్ద పారాయణ
15. గురుస్థానముల వద్ద, గురుపీఠముల వద్ద పారాయణ
16. ముఖ్యముగా, శైవ, వైష్ణవ, శక్తి క్షేత్రముల వద్ద పారాయణ



శ్రీ సాయి సచ్చరిత్ర ఎన్ని రోజులలో పారాయణ చేయాలి?

1. మొత్తము 29 అధ్యాయములు **ఒక్కదినము** పారాయణ చేయవచ్చును.
2. **రెండు రోజులలో** పారాయణ చేయవచ్చును.
   మొదటి రోజు : 1 నుండి 14 అధ్యాయముల వరకు
   రెండవ రోజు : 15 నుండి 29 అధ్యాయము వరకు
3. **మూడు రోజులలో** పారాయణ చేయవచ్చును
   మొదటి రోజు : 1 నుండి 8 అధ్యాయముల వరకు
   రెండవ రోజు : 9 నుండి18 అధ్యాయముల వరకు
   మూడవ రోజు : 19 నుండి 29అధ్యాయముల వరకు
4. **నాలుగు రోజులలో** పారాయణ చేయవచ్చును.
   మొదటి రోజు : 1 నుండి 6 అధ్యాయముల వరకు
   రెండవ రోజు : 7 నుండి 12 అధ్యాయముల వరకు
   మూడవ రోజు : 13 నుండి 18 అధ్యాయముల వరకు
   నాలుగవ రోజు : 19 నుండి 29 అధ్యాయముల వరకు

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

గ్రంథ పారాయణ పద్ధతి

సప్తాహ పారాయణ పద్ధతి

గురువారము 12వ అధ్యాయము నుండి 4వ అధ్యాయము వరకు
శుక్రవారము 5వ అధ్యాయము నుండి 9వ అధ్యాయము వరకు
శనివారము 10వ అధ్యాయము నుండి 14వ అధ్యాయము వరకు
ఆదివారము 15వ అధ్యాయము నుండి 19వ అధ్యాయము వరకు
సోమవారము 20వ అధ్యాయము నుండి 22వ అధ్యాయము వరకు
మంగళవారము 23వ అధ్యాయము నుండి 25వ అధ్యాయము వరకు
బుధవారము 26వ అధ్యాయము నుండి 29వ అధ్యాయము వరకు

విరామము ఎక్కువవున్నవారు ఈ గ్రంథాన్ని వారానికొకసారి చొప్పున పారాయణ చెయ్యవచ్చు. మిగిలినవారు ఒక్కరోజు కూడా విడువకుండా మూడు వారాలకొక పారాయణ చేయవచ్చు.

గ్రంథ పారాయణ పద్ధతి

ద్విసప్తాహ పారాయణ పద్ధతి

గురువారము 1వ అధ్యాయము పూర్తి
శుక్రవారము 2వ అధ్యాయము నుండి 4వ అధ్యాయము వరకు
శనివారము 5వ అధ్యాయము నుండి 6వ అధ్యాయము వరకు
ఆదివారము 7వ అధ్యాయము నుండి 8వ అధ్యాయము వరకు
సోమవారము 9వ అధ్యాయము నుండి 10వ అధ్యాయము వరకు
మంగళవారము 11వ అధ్యాయము నుండి 12వ అధ్యాయమువరకు
బుధవారము 13వ అధ్యాయము నుండి 15వ అధ్యాయము వరకు
గురువారము 16వ అధ్యాయము నుండి 18వ అధ్యాయము వరకు
శుక్రవారము 19వ అధ్యాయము నుండి 20వ అధ్యాయము వరకు
శనివారము 21వ అధ్యాయము నుండి 22వ అధ్యాయము వరకు
ఆదివారము 23వ అధ్యాయము నుండి 24వ అధ్యాయము వరకు
సోమవారము 25వ అధ్యాయము పూర్తి
మంగళవారము 26వ అధ్యాయము నుండి 27వ అధ్యాయము వరకు
బుధవారము 28వ అధ్యాయము నుండి 29వ అధ్యాయము వరకు

విరామము ఎక్కువవున్నవారు ఈ గ్రంథాన్ని వారానికొకసారి చొప్పున పారాయణ చెయ్యవచ్చు. మిగిలినవారు ఒక్కరోజు కూడా విడువకుండా మూడు వారాలకొక పారాయణ చేయవచ్చు.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

గ్రంథ పారాయణ పద్ధతి

త్రిసప్తాహ పారాయణ పద్ధతి

గురువారము 1వ అధ్యాయము పూర్తి
శుక్రవారము 2వ అధ్యాయము నుండి 3వ అధ్యాయము వరకు
శనివారము 4వ అధ్యాయము నుండి 5వ అధ్యాయము వరకు
ఆదివారము 6వ అధ్యాయము నుండి 7వ అధ్యాయము వరకు
సోమవారము 8వ అధ్యాయము నుండి 9వ అధ్యాయము వరకు
మంగళవారము 10వ అధ్యాయము నుండి 11వ అధ్యాయమువరకు
బుధవారము 12వ అధ్యాయము నుండి 13వ అధ్యాయము వరకు
గురువారము 14వ అధ్యాయము నుండి 15వ అధ్యాయము వరకు
శుక్రవారము 16వ అధ్యాయము నుండి 17వ అధ్యాయము వరకు
శనివారము 18వ అధ్యాయము పూర్తి
ఆదివారము 19వ అధ్యాయము పూర్తి
సోమవారము 20వ అధ్యాయము పూర్తి
మంగళవారము 21వ అధ్యాయము పూర్తి
బుధవారము 22వ అధ్యాయము పూర్తి
గురువారము 23వ అధ్యాయము పూర్తి
శుక్రవారము 24వ అధ్యాయము పూర్తి
శనివారము 25వ అధ్యాయము పూర్తి
ఆదివారము 26వ అధ్యాయము పూర్తి
సోమవారము 27వ అధ్యాయము పూర్తి
మంగళవారము 28వ అధ్యాయము పూర్తి
బుధవారము 29వ అధ్యాయము పూర్తి

విరామము ఎక్కువ వున్నవారు ఈ గ్రంథాన్ని వారానికొకసారి చొప్పున పారాయణ చెయ్యవచ్చు. మిగిలినవారు ఒక్కరోజు కూడా విడువకుండా మూడు వారాలకొక పారాయణ చేయవచ్చు.

శ్రీ సాయిబాబా చాలీసా

షిరిడీ వాస సాయిప్రభో-జగతికి మూలం నీవె ప్రభో
దత్తదిగంబర అవతారం-నీలో సృష్టి వ్యవహారం
త్రిమూర్తిరూపా ఓ సాయి-కరుణించి కాపాడోయి
దరిశనమీయగ రావయ్యా-ముక్తికిమార్గం చూపవయా ॥షిర్డి॥

కఫినీవస్త్రము ధరియించి-భుజమునకు జోలి తగిలించి
నింబ వృక్షపు ఛాయలో-ఫకీరు వేషపు ధారణలో
కలియుగమందున- వెలసితివి-త్యాగం సహనం నేర్పితివి
షిరిడీ గ్రామం నివాసం-భక్తులమదిలోనీరూపం ॥షిర్డి॥

చాంద్‌పాటిల్‌ను కలుసుకొని-అతనిబాధలు తెలుసుకొని
గుఱ్ఱముజాడ తెలిపితివి-పాటిల్ బాధను తీర్చితివి
వెలిగించావు జ్యోతులను-నీవుపయోగించీ జలము
అచ్చెరువొందెను ఆగ్రామం-చూసీ వింతైనా దృశ్యం ॥షిర్డి॥

బాయిజా చేసెను నీసేవ-ప్రతిఫలమిచ్చావో దేవా
నీ ఆయువును బదులిచ్చి-తాత్యాను నీవు బ్రతికించి
పశుపక్షులను ప్రేమించి-ప్రేమతో వాటిని లాలించి
జీవులపైన మమకారం-చిత్రమయా నీ వ్యవహారం ॥షిర్డి॥

నీ ద్వారములో నిలిచితిని-నిత్యము నిన్నే కొలిచితిని
అభయమునిచ్చి బ్రోవుమయా-ఓ షిరిడీశా దయామయా
ధన్యము ద్వారక ఓమాయీ-నీలో నిలిచెను శ్రీసాయి
నీ దుని మంటల వేడిమికి-పాపము పోవునుతాకిడికి ॥షిర్డి॥

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ప్రళయ కాలము ఆపితివి-భక్తులను నీవు బ్రోచితివి
చేసి మహామ్మారీ నాశం-కాపాడి, షిరిడీ గ్రామం
అగ్నిహోత్రి శాస్త్రికిలీలా-మహాత్మ్యం చూపించి
శ్యామాను బ్రతికించితివి-పాము విషము తొలగించి ॥షిర్డి॥

భక్త భీమాజీకి క్షయరోగం-నశియించే అతని సహనం
ఊదీవైద్యం చేసావు-వ్యాధిని మాయం చేశావు
కాకాజీకి ఓ సాయి-విఠ్ఠల దర్శన మిచ్చితివీ
దామూకిచ్చి సంతానం-కలిగించితివీ సంతోషం ॥షిర్డి॥

కరుణా సింధూ కరుణించు-మాపై కరుణకురిపించు
సర్వం నీకే అర్పితము-పెంచుము భక్తిభావమును
ముస్లిమనుకొనె నిను మేఘూ-తెలుసుకొని అతనిబాధ
దాల్చి శివశంకర రూపం-ఇచ్చావయ్యా దర్శనము ॥షిర్డి॥

డాక్టరుకు నీవు రామునిగా-బల్వంత్‌కు శ్రీదత్తునిగా
నిమోనుకర్‌కు మారుతిగా-చిదంబరకు శ్రీ గణపతిగా
మార్తండ్‌కు ఖండోబాగా-గణూకు సత్యదేవునిగా
నరసింహస్వామిగా జోషికి-దర్శనమిచ్చిన శ్రీసాయి ॥షిర్డి॥

రేయి పగలూ నీ ధ్యానం-నిత్యం నీ లీలా పఠనం
భక్తితో చేయండి ధ్యానం-లభించును ముక్తికిమార్గం
పదకొండూ నీ వచనాలు-బాబా మాకవి వేదాలు
శరణని వచ్చిన భక్తులను-కరుణించి నీవు బ్రోచితివి ॥షిర్డి॥

అందరిలోన నీ రూపం-నీ మహిమా అతిశక్తిమయం
ఓ సాయి మేము మూఢులము-వొసగుమయా నీవు జ్ఞానమును
సృష్టికి నీవేనయ మూలం-సాయి మేము సేవకులం
సాయినామము తలచెదము-నిత్యంసాయిని కొలిచెదము ॥షిర్డి॥

భక్తి భావన తెలుసుకొని-సాయిని మదిలో నిలుపుకొని
చిత్తముతో సాయీ ధ్యానం-చెయ్యండి ప్రతినిత్యం
బాబా కాల్చిన ధుని ఊది- నివారించును అది వ్యాధి
సమాధినుండి శ్రీసాయి-భక్తులను కాపాడేవోయి ॥షిర్డి॥

మన ప్రశ్నలకుజవాబులు-తెలుపును సాయి చరితములు
వినండి లేక చదవండి-సాయిసత్యము చూడండి
సత్సంగమును చేయండి-సాయి స్వప్నము పొందండి
భేదభావమును మానండి-సాయీ మనసద్గురువండి ॥షిర్డి॥

వందనమయ్యా పరమేశా!-ఆపద్బాంధవ సాయీశా!
మా పాపములు కడతేర్చు-మా మదికోరిక నెరవేర్చు
కరుణామూర్తీ ఓసాయి-కరుణతో మము దరిచేర్చోయి
మా మనస్సే నీ మందిరము-మా పలుకులే నీకునైవేద్యం ॥షిర్డి॥

శ్రీ సాయిబాబా అష్టోత్తర శతనామావళిః

ఓం శ్రీ సాయినాథాయ నమః(5సార్లు)
ఓం లక్ష్మీనారాయణాయ నమః
ఓం శ్రీ కృష్ణరామ
శివదత్తమారుత్యాది రూపాయనమః
ఓం శేషసాయినే నమః
ఓం గోదావరీ తటషిరిడీవాసినేనమః
ఓం భక్త హృదయాలయాయనమః
ఓం సర్వ హృద్వాసినే నమః
ఓం భూతవాసాయ నమః
ఓం భూతభవిష్యద్భావవర్జితాయనమః
ఓం కాలాతీతాయ నమః
ఓం కాలాయ నమః
ఓం కాలకాలాయ నమః
ఓం కాలదర్పదమనాయ నమః
ఓం మృత్యుంజయాయ నమః
ఓం అమర్త్యాయ నమః
ఓం మర్త్యాభయప్రదాయ నమః
ఓం జీవాధారాయ నమః
ఓం సర్వాధారాయ నమః
ఓం భక్తావనసమర్థాయ నమః
ఓం భక్త వన ప్రతిజ్ఞాయ నమః
ఓం అన్నవస్త్రదాయ నమః
ఓం ఆరోగ్యక్షేమదాయ నమః
ఓం ధనమాంగల్యదాయ నమః
ఓం బుద్ధి సిద్ధి ప్రదాయ నమః
ఓం పుత్రమిత్రకళత్రబంధుదాయనమః
ఓం యోగక్షేమవహాయ నమః
ఓం ఆపద్బాంధవాయ నమః
ఓం మార్గబంధవే నమః
ఓం భుక్తిముక్తిస్వర్గాపవర్గదాయనమః
ఓం ప్రియాయ నమః
ఓం ప్రీతివర్ధనాయ నమః
ఓం అంతర్యామినే నమః
ఓం సచ్చిదాత్మనే నమః
ఓం ఆనందాయ నమః
ఓం ఆనందదాయ నమః
ఓం పరమేశ్వరాయ నమః
ఓం పరబ్రహ్మణే నమః
ఓం పరమాత్మనే నమః
ఓం జ్ఞానస్వరూపిణే నమః

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఓం జగతః ప్రితే నమః
ఓం భక్తానాంమాతృదాతృ పితామహాయనమః
ఓం భక్తాభయప్రదాయ నమః
ఓం భక్తవత్సలాయ నమః
ఓం భక్తానుగ్రహకారకాయ నమః
ఓం శరణాగతవత్సలాయ నమః
ఓం భక్తిశక్తి ప్రదాయ నమః
ఓం జ్ఞానవైరాగ్యదాయ నమః
ఓం ప్రేమ ప్రదాయ నమః
ఓం సంశయహృదయదౌర్భల్యపాప
కర్మ వాసనాక్షయకరాయ నమః
ఓం హృదయగ్రంధి భేదకాయ నమః
ఓం కర్మధ్వంసినే నమః
ఓం శుద్ధసత్వ స్థితాయ నమః
ఓం గుణాతీత గుణాత్మనే నమః
ఓం అనంతకళ్యాణ గుణాయ నమః
ఓం అమిత పరాక్రమాయ నమః
ఓం జయినే నమః
ఓం దుర్ధర్షాక్షోభ్యాయనమః
ఓం అపరాజితాయ నమః
ఓం త్రిలోకేష్వస్కంధితగతయేనమః
ఓం అశక్యరహితాయనమః
ఓం సర్వశక్తిమూర్తయే నమః
ఓం సురూప సుందరాయనమః
ఓం సులోచనాయ నమః
ఓం బహురూపవిశ్వమూర్తయే నమః
ఓం అరూపావ్యక్తాయ నమః
ఓం అచింత్యాయ నమః
ఓం సూక్ష్మాయ నమః
ఓం సర్వాంతర్యామినే నమః
ఓంమనోవాగతీతాయ నమః
ఓంప్రేమమూర్తయే నమః
ఓంసులభదుర్లభాయ నమః
ఓంఅసహాయసహాయాయనమః
ఓంఅనాధ నాధ దీన బంధవేనమః
ఓంసర్వభారభృతేనమః
ఓంఅకర్మానేకకర్మసుకర్మణే నమః
ఓంపుణ్యశ్రవణ కీర్తనాయ నమః
ఓం తీర్థాయ నమః
ఓంవాసుదేవాయ నమః
ఓంసతాంగతయే నమః
ఓంసత్పరాయణాయ నమః
ఓంలోకనాథాయ నమః
ఓంపావనానఘాయ నమః
ఓంఅమృతాంశవే నమః
ఓంభాస్కర ప్రభాయ నమః
ఓం బ్రహ్మచర్య తపశ్చర్యాదిసుకృతాయ నమః
ఓంసత్యధర్మపరాయణాయ నమః
ఓంసిద్ధేశ్వరాయ నమః
ఓంసిద్ధ సంకల్పాయ నమః
ఓంయోగేశ్వరాయ నమః
ఓంభగవతే అపరాజితాయ నమః
ఓం భక్తవశ్యాయ నమః
ఓంసత్పురుషాయ నమః
ఓంపురుషోత్తమాయ నమః
ఓంసత్వతత్త్వ బోధకాయ నమః
ఓంకామాదిసర్వాజ్ఞానధ్వంసినే నమః
ఓం అభేదానందానుభవప్రదాయ నమః
ఓంసమసర్వమత సమ్మతాయ నమః
ఓంశ్రీదక్షిణామూర్తయే నమః
ఓంశ్రీ వేంకటేశరమణాయనమః
ఓంఓం అద్భుతానందచరాయనమః
ఓంప్రపన్నార్తిహరాయనమః
ఓం సంసారసర్వదు ఖక్షయకరాయనమః
ఓంసర్వవిత్సర్వతోముఖాయనమః
ఓంసర్వాంతర్బహిస్థితాయనమః
ఓం సర్వమంగళహరాయనమః
ఓంసర్వాభీష్ట ప్రదాయ నమః
ఓంసమరస సన్మార్గస్థాపనాయనమః
శ్రీ సచ్చిదానందమర్ధసద్గురు మహరాజ్‌కీజై !(3॥)

శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామావళిః

ముందు "ఓం" అనియు చివర "నమః" అనియు చదువుకొనవలెను.

WWW.MOHANPUBLICATIONS.COM

ప్రకృత్యై	నిత్యపుష్టాయై	లోకశోకవినాశిన్యై
వికృత్యై	విభావర్యై	ధర్మనిలయాయై
విద్యాయై	అదిత్యై	కరుణాయై
సర్వభూతహితప్రదాయై	దిత్యై	లోకమాత్రే
శ్రద్ధాయై	దీప్తాయై	పద్మప్రియాయై
విభూత్యై	వసుధాయై	పద్మహస్తాయై
సురభ్యై	వసుధారిణ్యై	పద్మాక్ష్యై
పరమాత్మికాయై	కమలాయై	పద్మసుందర్యై
వాచే	కాంతాయై	పద్మోద్భవాయై
పద్మాలయాయై	కామాక్ష్యై	పద్మముఖ్యై
పద్మాయై	క్రోధసంభవాయై	పద్మనాభప్రియాయై
శుచయే	అనుగ్రహప్రదాయై	రమాయై
స్వాహాయై	బుద్ధయే	పద్మమాలాధరాయై
స్వధాయై	అనఘాయై	దేవ్యై
సుధాయై	హరివల్లభాయై	పద్మిన్యై
ధన్యాయై	అశోకాయై	పద్మగంధిన్యై
హిరణ్మయ్యై	అమృతాయై	పుణ్యగంధాయై
లక్ష్మ్యై	దీప్తాయై	సుప్రసన్నాయై

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ప్రసాదాభిముఖ్యై
ప్రభాయై
చంద్రవదనాయై
చంద్రాయై
చంద్రసహోదర్యై
చతుర్భుజాయై
చంద్రరూపాయై
ఇందిరాయై
ఇందుశీతలాయై
ఆహ్లోదజనన్యై
పుష్ట్యై
శివాయై
శివకర్యై
సత్యై
విమలాయై
విశ్వజనన్యై
తుష్ట్యై
దారిద్ర్యనాశిన్యై
ప్రీతిపుష్కరిణ్యై
శాంతాయై
శుక్లమాల్యాంబరాయై
శ్రీయై
భాస్కర్యై
బిల్వనిలయాయై
వరారోహాయై
యశస్విన్యై
వసుంధరాయై
ఉదారంగాయై
హరిణ్యై
హేమమాలిన్యై
ధనధాన్యకర్యై
సిద్ధయే
స్త్రైణ సౌమ్యాయై
శుభప్రదాయై
నృపవేశ్మగతానందాయై
వరలక్ష్మ్యై
వసుప్రదాయై
శుభాయై
హిరణ్యప్రాకారాయై
సముద్రతనయాయై
జయాయై
మంగళాయై
దేవ్యై
విష్ణువక్షస్థలస్థితాయై
విష్ణుపత్న్యై
ప్రసన్నాక్ష్మ్యై
నారాయణ
సమాశ్రితాయై
దారిద్ర్య ధ్వంసిన్యై
దేవ్యై
సర్వోపద్రవారిణ్యై
నవదుర్గాయై
మహాకాళ్యై
బ్రహ్మ విష్ణుశివాత్మికాయై
త్రికాలజ్ఞాన సంపన్నాయై
భువనేశ్వర్యై
మహాలక్ష్మ్యై
ఓం శ్రీ సాయి
శ్రీమహాలక్ష్మ్యై నమః

WWW.MOHANPUBLICATIONS.COM

శ్రీ మహాలక్ష్మీ స్వరూప సచ్చిదానంద సమర్థ
సద్గురు శ్రీసాయినాథ మహరాజ్‌కీ 'జై'

శ్రీ దత్తాత్రేయ అష్టోత్తర శతనామావళి

(ఈ నామములకు మొదట "ఓం" అని చివర "నమః"అనిచదువవలెను)

ఓం శ్రీదత్తాయనమః
దేవదత్తాయ
బ్రహ్మదత్తాయ
విష్ణుదత్తాయ
శివదత్తాయ
అత్రిదత్తాయ
ఆత్రేయాయా
అత్రివరదాయ
అనసూయాయై
అనసూయాసూనవే
అవధూతాయ
ధర్మాయ
ధర్మపరాయణాయ
ధర్మపతయే
సిద్ధాయ
సిద్ధిదాయ
సిద్ధపతయే
సిద్ధసేవితాయ
గురవే
గురుగమ్యాయ
గురోర్గురుతరాయ
గరిష్ఠాయ
వరిష్ఠాయ
మహిష్ఠాయ
మహాత్మనే
యోగాయ
యోగగమ్యాయ
యోగదేశకరాయ
యోగపతయే
యోగీశాయ
యోగాధీశాయ
యోగపరాయణాయ
యోగిధ్యేయాం
ఘ్రిపంకజాయ
దిగంబరాయ
దివ్యాంబరాయ
పీతాంబరాయ
శ్వేతాంబరాయ
చిత్రాంబరాయ
బాలాయ
బాలవీర్యాయ
కుమారాయ
కిశోరాయ
కందర్ప మోహనాయ
అర్థాంగాలింగితాంగనాయ
సురాగాయ
విరాగాయ
వీతరాగాయ
అమృతవర్షిణే
ఉగ్రాయ
అనుగ్రహరూపాయ
స్థవిరాయ
స్థవీరాసే
శాంతాయ
అఘోరాయ
మూఢాయ
ఊర్ధ్వరేతనే
ఏకవక్త్రాయ
అనేకవక్త్రాయ
ద్వినేత్రాయ

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

త్రినేత్రాయ	సహస్రపాదాయ	భస్మోధ్ధూళితదేహాయ
ద్విభుజాయ	సహస్రపద్మార్చితాయ	దివ్యగంధానులేపినే
షడ్భుజాయ	పద్మహస్తాయ	ప్రసన్నాయ
అక్షమాలినే	పద్మనాభాయ	ప్రమత్తాయ
కమండలధారిణే	పద్మనాథాయ	ప్రకృష్టారప్రదాయ
శూలినే	పద్మమాలినే	అష్ట్యైశ్వర్యప్రదాయ
శంఖినే	పద్మగర్భారుణాక్షాయ	వరదాయ
గదినే	పద్మకింజల్కవర్చసే	వరీయసే
ధమరుధారిణే	జ్ఞానినే	బ్రహ్మణే
మునయే	జ్ఞానగమ్యాయ	బ్రహ్మరూపాయ
మౌళినే	జ్ఞానవిజ్ఞానమూర్తయే	విష్ణవే
విరూపాయ	ధ్యానినే	విశ్వరూపిణే
స్వరూపాయ	ధ్యాననిష్ఠాయ	శంకరాయ
సహస్రశిరసే	ధ్యానస్థిమితమూర్తయే	ఆత్మనే
సహస్రాక్షాయ	ధూళిదూసరి	అంతరాత్మనే
సహస్రబాహవే	–తాంగాయ	పరమాత్మనే
సహస్రాయుధాయ	చందవలిప్తమూర్తయే	దత్తాత్రేయాయ

11

శ్రీ దత్తాత్రేయ ధ్యానమ్

ఓం శ్రీ సాయి దత్తాత్రేయాయ నమః (3సార్లు)

ఓం మాలాకమండలు రధఃకరపద్మ యుగ్మే
మధ్యస్థపాణి యుగళే డమరుత్రిశూలే
యస్యస్త ఊర్ధ్వకరయో శ్శుభశంఖ చక్రే
వందే తమ త్రివరదం భుజషట్కయుక్తమ్

శ్రీ దత్తాత్రేయ నామావళిః

ఓం శ్రీసాయివరదః కార్తవీర్యాది రాజరాజ్యప్రదః ।
అనఘుః । విశ్వశ్లాఘ్యుః । అమితాచారః దత్తా
త్రేయుః । మునీశ్వరుః । పరాశక్తి పదాశ్లిష్టుః ।
యోగానందుః । సదోన్మదుః। సమస్తవైరి తేజోహృత్తుః ।
పరమామృత సాగరుః అనసూయాగర్భరత్నం భోగమోక్షసుఖప్రదుః ॥

ఓం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయకుః
దిగంబరమునే బాల పిశాచ జ్ఞానసాగర ॥

దత్తస్తవము

1 ఓం దత్తాత్రేయం మహాత్మాహం । వరదం భక్తవత్సలం
ప్రపన్నార్తిహరం వందే । స్మర్తృగామీ సనోవతు

2 దీనబంధుం కృపాసింధుం । సర్వకారణ కారణం
సర్వరక్షాకరం వందే । స్మర్తృగామీ సనోవతు

3 శరణాగత దీనార్త । పరిత్రాణ పరాయణం
నారాయణం విభుం వందే । స్మర్తృగామీ సనోవతు

4 సర్వానర్థహరం దేవం । సర్వమంగళ మంగళం
సర్వక్లేశహరం వందే । స్మర్తృగామీ సనోవతు

5 బ్రహ్మణ్యం ధర్మతత్త్వజ్ఞం । భక్తికీర్తి వివర్ధనం
భక్తాభీష్టప్రదం వందే । స్మర్తృగామీ సనోవతు

6 శోషణం పాప పంకస్య । దీపనం జ్ఞాన తేజసుః
తాప ప్రశమనం వందే । స్మర్తృగామీ సనోవతు

7 సర్వరోగ ప్రశమనం సర్వపీడా నివారణం
అపదుద్ధరణం వందే । స్మర్తృగామీ సనోవతు

8 జన్మసంసార బంధఘ్నం । స్వరూపానందదాయకం
నిశ్రేయసపదం వందే । స్మర్తృగామీ సనోవతు

9 జయలాభ యశుకామ । దాతుర్దత్తస్యయస్త్వవం
భోగమోక్ష ప్రదస్యేమం । ప్రపఠేత్ స కృతీ భవేత్

ఓం శ్రీసాయి దత్తాత్రేయాయ నమః (3సార్లు) స్థిరచిత్తమును ప్రసాదించు

శ్రీ దత్త స్తోత్రమ్

1 ఓం అనసూయాత్రి సంభూత, దత్తాత్రేయ మహామతే
సర్వదేవాధి, దేవత్వం, మమచిత్తం స్థిరీ కురు ॥

2 శరణాగత దీనార్త, తారకాఖిల కారక
సర్వబాలక దేవత్వం, మమ చిత్తం స్థిరీ కురు ॥

3 సర్వమంగళ మాంగళ్య, సర్వాధి వ్యాధి భేషజ
సర్వ సంకట హారిన్‌త్వం, మమచిత్తం స్థిరీకురు ॥

4 స్మర్తృగామీ స్వభక్తానాం, కామదోరిపు నాశనుః
భుక్తిముక్తిప్రదుః సత్వం, మమ చిత్తం స్థిరీకురు ॥

5 సర్వపాపక్షయకరుః, తాపదైన్య నివారణుః ॥
యోఽభీష్టప్రదుః, సత్త్వం మమ చిత్తం స్థిరీకురు ॥

5 య ఏతత్ ప్రయతుః శ్లోకపంచకం ప్రపఠేత్ సుధీుః
స్థిరచిత్తుః సభగవత్ కృపా పాత్రం భవిష్యతి ॥

శ్రీ దత్తాత్రేయ స్వరూప శ్రీసచ్చిదానంద సమర్థసద్గురు శ్రీసాయినాథ మహరాజ్‌కి జై

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

విషయసూచిక

1.	మొదటి అధ్యాయము	39
2.	రెండవ అధ్యాయము	48
3.	మూడవ అధ్యాయము	55
4.	నాల్గవ అధ్యాయము	61
5.	ఐదవ అధ్యాయము	68
6.	ఆరవ అధ్యాయము	79
7.	ఏడవ అధ్యాయము	88
8.	ఎనిమిదవ అధ్యాయము	94
9.	తొమ్మిదవ అధ్యాయము	100
10.	పదియవ అధ్యాయము	105
11.	పదకొండవ అధ్యాయము	114
12.	పన్నెండవ అధ్యాయము	121
13.	పదమూడవ అధ్యాయము	128
14.	పధ్నాల్గవ అధ్యాయము	136
15.	పదునైదవ అధ్యాయము	143
16.	పదునారవ అధ్యాయము	150
17.	పదుహేడవ అధ్యాయము	157
18.	పదునెనిమిదవ అధ్యాయము	167
19.	పంతొమ్మిదవ అధ్యాయము	174
20.	ఇరువదియవ అధ్యాయము	179
21.	ఇరవై ఒకటవ అధ్యాయము	188
22.	ఇరవై రెండవ అధ్యాయము	197
23.	ఇరవై మూడవ అధ్యాయము	203
24.	ఇరవై నాల్గవ అధ్యాయము	212
25.	ఇరవై అయిదవ అధ్యాయము	221
26.	ఇరవై ఆరవ అధ్యాయము	229
27.	ఇరవై ఏడవ అధ్యాయము	238
28.	ఇవరై ఎనిమిదవ అధ్యాయము	249
29.	ఇరవై తొమ్మిదవ అధ్యాయము	266
30.	మృదుభాషణము	273
31.	సాయి ఆరతులు	280

సర్వదేవతల ప్రార్థనలు

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోప శాంతయే ॥

శ్లో॥ శ్రీ ముకుందం సదానందం గోవిందం భక్తవా
తమహం వరదం వందే మనోభీష్టార్ధ సిద్ధమ్

శ్లో॥ బాలార్క కోటి ద్యుతిమ ప్రమేయం
బాలేందు రేఖా కలికోత్తమాంగమ్
బ్రమద్విరేపావృత గండ భాగం
భజేభవానీ తనయం గణేశామ్ ॥

నవగ్రహ స్తోత్రమ్

శ్లో॥ ఆదిత్యాయ చ సోమాయ మంగళాయ బుధాయచ
గురు శుక్ర శని భ్యశ్చ రాహవే కేతవే నమః ॥

సరస్వతీ ప్రార్థన

శ్లో॥ యాకుందేందు తుషారహార ధవళా యాశుభ్ర వస్త్రాన్వితాం
యావీణా వరదండ మండిత కరా యశ్వేత పద్మాసన
యాబ్రహ్మాచ్యుత శంకర ప్రభృతి భిందేవై స్సదా పూజితా
సామాంపాతు సరస్వతీ భగవతీ నిశ్శేష జాధ్యా పహా
వీణాంపుస్తక హస్తస్వాత్ ప్రణదేవీ సరస్వతీ
సరస్వతీ నమస్తుభ్యాం వరదే కామరూపిణీ
విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతుమేసదా

శరదిందు వికాస మందహాసం స్ఫుర దిందీవర లోచనాభిరామమ్ ।
అరవింద సమాన సుందరాస్యామరవిందాసన సుందరీ ముపాసే ॥

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

శంకర స్తుతి

శ్లో॥ నమః శివాభ్యాం నవయౌవనాభ్యాం పరస్పరాశ్లిష్ట వపుర్ధరాభ్యాం।
నగేంద్ర కన్యా వృషకేతనాభ్యాం నమోనమః శ్శంకర పార్వతీభ్యాం॥

శ్లో॥ శివ శివేతి శివేతివా । భవ భవేతి భవేతివా ।
హర హరేతి హరేతివా । భజమనః శివయేవ నిరంతరం ॥
అపాతాళన భస్ధలాంత భువన । బ్రహ్మాండ మావిస్పుర జ్యోతి।
స్పటిక లింగ మౌళి విలసత్ । పూర్ణేందు వాతామృతైః॥

లక్ష్మీస్తుతిః

శ్లో॥ పద్మప్రియే పద్మినీ పద్మహస్తే
పద్మాలయే పద్మదళాయ తాక్షి ।
విష్ణుప్రియే విశ్వమనోనుకూలే
తత్పాద పద్మం మయిసన్నిధత్స్వం ॥

శ్రీరామస్తుతి

శ్లో॥ శ్రీరాఘవం దశరధాత్మజ మప్రమేయం
సీతాపతిం రఘుకులాన్వయ రత్నదీపం
ఆజాను బాహు మరవిన్ద దళాయ తాక్షం
రామం నిశాచర వినాశకరం నమామి ॥

సర్వదేవాతాస్తుతి

విశ్వం త్వదీయం హృదయం త్వదీయం మదీయమేక్ం తవపాద పద్మమ్॥
త్వమేవ మాతాచ పితాత్వమేవ త్వమేవ బంధుశ్చ సఖాత్వమేవ
త్వమేవ విద్యా ద్రవిణం త్వమేవ త్వమేవ సర్వం మమదేవ దేవ ॥

భక్తం జలి

భజే చిన్మయానందం జ్ఞాన స్వరూపం
భజే నిత్యవైరాగ్య జ్ఞాన ప్రదాతం
భజే యోగినాం దివ్యవేద ప్రవాశం ।
భజే శిష్యవంద్యం మహాదేవ దేవం ।

శ్రీ సాయి స్తుతి

శ్రీ గణేశాయనమః శ్రీసరస్వత్యైనమః శ్రీసీతారామ చంద్రాభ్యానమః
శ్రీగురుభ్యోనమః శ్రీ ఆదిపూడి మోహనరాయ గురుభ్యోనమః

శ్లో॥ సర్వదేవతా రూపాయ సర్వజన రక్షకాయ
సర్వశుభంకరాయచ ।షిరిడీ వాసాయతే నమః ॥

శ్లో॥ రామేతి శివకృష్ణేతి । మారుతేతిచ మూర్తి భిః ॥
విరజంతం జగత్సర్వం । సాయినాథం నమామ్యహమ్ ॥
రెండు పైసలనిమ్ము, నాకు దక్షిణగ ।
ఒకటి విశ్వాసం, । ఓర్పు రెండవది
-(రచన గుణినారాయణబాబు)

జంటనేత్రాల కాకటియే కంటిచూపు
బండి చక్రాలు రెండైన బాటయొకటె
మనసు దేహమ్మ వేరైన మనుజుడొకడె
ఆలుమగలిర్వులైనను, ఆత్మయొకటె
వీర గురుడుసాయి విశ్వేశ్వరుడుసాయి
అత్రిసుతుడుసాయి హరియుసాయి
అందరొకటే గదా ఆలోచనము సేయ
భవ్యగుణపుత్ర భరతపుత్ర (విబావసు)ఫణిదేవుప్రభాకరశర్మ)

మంగళాచరణం

విఘ్నకారకుడైన విఘ్నేశ్వరునకు పాదాభివందనములు
సర్వదేవతలకు సాష్టాంగ ప్రణామములు

నవగ్రహములకు నమస్కారములు

సరస్వత్యైనమః శ్రీసీతారామచంద్రాభ్యానమః శ్రీగురుభ్యోనమః శ్రీతిరుపతి వెంకటేశాయనమః శ్రీవిరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామినే నమః, ఆదిపూడి మోహనరాయగురుభ్యోనమః.

సర్వ విఘ్నాలకు విఘ్నకర్తయైన విఘ్నేశ్వరా నేను తలపెట్టిన ఈ కార్యమునకు విఘ్నముల నాపాదింపక నిర్విఘ్నముగా నెరవేరుటకు ఆ విఘ్నవినాయకుని పాదాలచెంత సాష్టాంగముగా ప్రణమిల్లి వినమ్రుడనై వేడుకొనుచున్నాను.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ప్రకృతిని జీవన గతిని మార్చగల నవగ్రహములారా ఈ కార్యక్రమమునకు అత్యంతసోభనిచ్చుస్థితిలొ మీరు గతి తప్పక స్థిరులై యుండుటకుసంపూర్ణత కలిగించుటకు నవవిధభక్తి మార్గములతో షోడశోపచార పూజలు సల్పి నేను ప్రణమిల్లుచున్నాను.

తల్లీవీణాపాణీ! మృదుమధుర భాషిణీ! మధుర భావాలతో సర్వులకు ఆమోదయోగ్యమైన రీతిలో కార్యము పూర్తియగుటకు ప్రతి అక్షర స్వరూపాన్ని నమో వాక్కాయ కర్మల నమస్కరించి వేడుకొనుచున్నాను.

అన్ని శక్తులకు అతీతమైన గురుశక్తి ఆ గురుదేవులు **ఆదిపూడి మోహనరావు** గారికి వారి సంతతికి నమస్సులు. ఈ కార్యపుతలంపూ మీదే, చర్యామీదే, పరిపూర్ణతామీదే, ఈ పరిపూర్ణత కొరకు సర్వకాల సర్వావస్థలయందు గురు దేవులైన మిమ్ములను ధ్యానించుచున్నాను. ఆశీర్వాదము కొరకు వేడుకొను చున్నాను.

ఉహతెలిసిన నాటినుండి ఊహలలో మెలగుతూ ధ్యానింపబడుతున్న శ్రీసీతా రాములను ఆంజనేయస్వామిని ఈ కార్యానికి రామాయణానికున్నంత కీర్తి ప్రసాదించి సర్వులకు ఆమోదయోగ్యమగునట్లు చూడమని శ్రీసీతారాములకు ప్రణమిల్లుచున్నాను.

అనుజ్ఞ

నిత్య పారాయణ గ్రంథమై, సర్వులకు ఆచరణయోగ్యమై, అందరు ఆదరించు అభిమాన గ్రంథమై, భక్తులకు సులభమార్గమున తరించు తరుణోపాయము తెలుపు మార్గ దర్శక గ్రంథమై యొప్పునట్లు సర్వదా బాబాసన్నిధిని ప్రణమిల్లి వారి పాదాల నాశ్రయించుచున్నాను. పరిమళ శోభలీనుచు చదువరులకు, శ్రోతలకు సంకల్పసిద్ధిని అనుగ్రహించి యొప్పునట్లు మీ ఆశీర్వచన బలమిందుంచమని "అన్యదా శరణం నాస్థియని" సర్వము నీవేయని పదే పదే వేడుకొనుచు శిరస్సు వంచి శ్రీసాయిపాదాల ప్రణమిల్లుచున్నాను. ఇది మీసంకల్ప మాత్రాన ఫలించు ఫలమిది.

సర్వప్రాణులలోను భగవంతుడున్నాడు. అట్టి ప్రాణులనిన్నింటిని మనసా వాచా నమస్కరిస్తూ ఆ ప్రాణులనన్నింటిని నాకు ప్రాణశక్తి, భగవంతుడు నాకు కలుగచేయునట్లు వారిని కోరుకొమ్మని మరీ మరీ ప్రార్థించుచున్నాను.

హరిః ఓమ్ శ్రీసద్గురుసాయినాథాయనమః

వినమ్ర మనవి

శ్లో: చరితం రఘునాధస్య శతకోటి ప్రవిస్తరమ్
ఏకైక మక్షరం పుంసాం మహాపాతక నాశనమ్ ॥

రామాయణము నూరుకోట్ల శ్లోకాలు సంపుటి అని ప్రతీతి. అందులో ఒక శ్లోకమైనా ఒక పాదమైనా, పదమైనా, ఒక అక్షరమైనా మనసును ఉంచి చదివినా లేక, తలచినా, వినాలని తలచినా, విన్నా చాలు ప్రతి అక్షరము మనకు మహాపాతక నాశనమౌతుందని వేదాల సారమని మన భారతీయుల విశ్వాసం.

అలాగే మన షిరిడీ సాయిబాబా చరిత్ర వినాలని విన్నా, తలచినా, చదవాలని తలచి చదివిన నామస్మరణ చేసినా సమస్త పాపహరమగునని కలియుగ ప్రజల ధృడ విశ్వాసము. సాయినాథుని ప్రత్యక్షముగా దర్శించినవారు వారి సహచర్యము ననుభవించిన వారు ధన్యులు. వారి చరిత్ర చిరస్మరణీయము. సాయి సచ్చరిత్ర సాయిభక్తులందరుకు వేదం. భగవద్గీత, బైబులు, ఖురాన్ మొదలగు పవిత్ర గ్రంథములతీరున బాబా సచ్చరిత్ర ఒకటి. ఈ సచ్చరిత్రను పవిత్ర గ్రంథంగా నిత్యం పారాయణ చేస్తారు.

వారి భౌతికదేహము ఉన్నంతవరకు వారికి స్వయముగా సేవలుచేయుచూ సకల అవసరములు తీర్చుచూ వారి సన్నిధిలోఉంటూ వారి బోధలు చమత్కార కథలను వింటూ సంతృప్తులైన మహాత్ములందరి జన్మలు ధన్యములైనవి. వారి దేహ నంతరము కూడా నాభక్తులరక్షణ నా సమాధినుండియే జరుగును వారి సర్వకార్యములు నిర్విఘ్నముగా నిర్వహింతుననియు, నా సమాధినుండియే నా మానుషశరీరము మాట్లాడి మీ సమస్యల పరిష్కరింపబడుననియు బాబా పదేపదే చెప్పియున్నారు. సమాధి చెందిన తరువాత భక్తులకు అనేక విధముల సహాయపడిన దృష్టాంతరములు మనకు అనేకములు కనబడుచున్నవి. నన్ను ఆశ్రయించిన వారిని శరణుజొచ్చిన వారిని రక్షించుటయే నా ప్రధమ కర్తవ్యం అని చెప్పియున్నారు.

కనుక భక్తులారా బాబా జీవిత చరిత్రను సామాన్యముగా భావించక ఆయన చరిత్రను లీలలను పదే పదే స్మరించుకూంటూ సాయినామాన్ని సర్వదా జపిస్తూ అనుక్షణము వారి చింతనలో గడిపి మీ జీవితమును ధన్యము చేసుకోండి. అన్ని జన్మలలోకి అత్యుత్తమమైనదే నరజన్మ ఈ జన్మను సార్ధకం చేసుకునిదైవత్వాన్ని పొందండి. నిష్కామత్వాన్ని పూర్ణకామాన్ని సాధించాలి అద్వైత సిద్ధినిపొందాలి, కర్మలను ధర్మమార్గంలోచేస్తూ భగవంతుని యందు భక్తి ప్రపత్తులు పెంచుకుంటూ భగవంతునిలో ఐక్యము కావాలి అద్వైతములో సుప్రసిద్ధులు కావాలి.

ఇది సాయిసచ్చరిత్ర యొక్క సారాంశం.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

WWW.MOHANPUBLICATIONS.COM

ప్రణామాలు

సహృదయులు, ధర్మపరులు, పూర్వ సాంప్రదాయములను గౌరవించి ఆచరించినవారు సోదర సోదరీ ప్రేమ బందుప్రతీ గలవారు, స్వశక్తితో ఆర్జించి సకలభోగములననుభవించినవారు, బంధువుల నాదరించి భంగపడ్డ వారు, పరోపకారి, కష్ఠజీవి, కళానైపుణ్యముగలవారు. శిల్పి, స్వర్ణ, రజిత భూషణముల నిర్మాణమున విశేష ప్రతిభగలవారు, గ్రామమున అన్ని రంగములపేరు ప్రతిష్ఠల నార్జించినివారు. గ్రామమున పేద ప్రజలకు అతిధి అభ్యాగతులకు బంధు మిత్రులకు షడ్రషోపేతముగా అన్నదానము చేసిన అన్నదాత, (అతిధులకు సంతుష్ఠిగాపెట్టి సంతృప్తి పరచిన ఉత్తమురాలు ఆ ఇంటి ఇల్లాలు. గురువు వద్ద మంత్రోపదేశము తీసుకుని కొంత కాలము శిష్యత్వమునెరిపి ఆధ్యాత్మిక చింతనలో అడుగిడినవ్యక్తి కాద్దో గొప్పో యోగాభ్యాసమును అభ్యశించినారు, నియమనిష్ఠలతో నిత్యనైవేద్య దీపారాధనలు నిర్వర్తించినవారు,శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి శిరస్సును రజితముతో చెయించుకోని పూజామందిరము

నందుంచి అహర్నిశలు పూజలు జరిపిన వారే మా జన్మనిచ్చిన జననీ జనకులు కీ।శే। శ్రీఫణిదెపు భోగేశ్వర శర్మగారు వారి ధర్మపత్ని కీ।శే। శ్రీమతి భ్రమరాంబ గారు. వారిద్దరు గ్రామంతరము వెళ్ళవలసి వచ్చినప్పుడు గృహములో నిత్యనైవేద్యమునకు ఆటంకము కలగకుండ ఒక వ్యక్తి నుంచెడివారు. పరులకు ఉపకారిగా జీవించినారు. కాని అపకారము చేయుట ఎరుగరు. వారు ఆదర్శ దంపతులు, వారిని మనోవాక్కాయ కర్మల వారి పాదాలకు సాష్టాంగముగా ప్రణమిల్లి ప్రార్థించుచూ వారి బుణములను కొంతైనా తీర్చుటకు ప్రయత్నిస్తున్నాను.

15

వారికి ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు అందు పెద్దవాడను, తదుపరి చామండేశ్వరి, లక్ష్మీకమలమ్మ అను ఇద్దరు సోదరీమణులు లోకేశ్వరరావు అను సోదరుడుగలరు. పెద్దల ఆశీర్వచనమున భగవంతుని దయవలన అందరు క్షేమము. జీవనోపాధికి కొదవలేదు. మాతల్లిదండ్రుల నుండి దైవచింతన అంతగా నాకు అలవడలేదు. కొద్దిగా శ్రీసీతారాముల వారిని కొలచుచుండెడివాడను. ఆ రోజులలో మా సోదరుడు లోకేశ్వరరావుచేత శ్రీసీతారాముల వారి చిత్రమును అద్దముపై వేయించు కున్నాను. నా సోదరుడు ఉపాధ్యాయుడు మరియు చిత్రకారుడు. అద్దముపై రివర్సు పెయింట్ వేయుటలో నిష్ణాతుడు. అద్దముపై వేయుటచేత ఎప్పుడూ నూతన శోభను సంతరించుకుని యుంటుంది.అది ఎప్పటికి కొత్తదిగా ఉంటుంది.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

నాంది ప్రస్తావన

"ఓం శ్రీ సాయిరాం ఆధ్యాత్మిక చైతన్య కేంద్రము వారు గుంటూరులో గురుపూజోత్సవము, గురువులు శ్రీఆదిపూడి మోహనరావు మహరాజ్ గార్కి ఆరాధన జరుపుతారు. ఆనాడు సాధువులకు, అతిధి అభ్యాగతులకు అన్నదానము వస్త్రదానము చేస్తారు. ఈ ఆరాధన కార్యక్రమమునకు మా వియ్యంకునికి ఆహ్వానము పంపగా, కోడలు వియ్యంకుడు ఇద్దరు వెళ్ళినారు. అడిగిన వారికి దత్తస్తవము కార్డులను ఇచ్చియున్నారు. ఆ కార్డుపై దత్తస్తవము, సాయిచిత్రము మరోప్రక్క గురువులు మోహరారావుగారి చిత్రము ముద్రింప బడియున్నాయి. దానిని మా కోడలు తెచ్చి మా పూజామందిర మందు యుంచినది. నేను ప్రతి నిత్యము పూజామందిరమునకు వెళ్ళినప్పుడు కార్డును చూచి మరల అందుంచెడివాడను. నాకు ముగ్గురుకుమార్తెలు అందు ఇద్దరకు వివాహ ములు అయినవి. చివరి ఆమె అవివాహిత ఆమె సచ్చిరిత్రను 10 పర్యాయములు పారాయణ చేసియున్నది. ఆమె ప్రతి నిత్యము కార్డునుచూచి నమస్కరించుకుని మరల అందుంచెడిది.కొన్ని నెలలు గడిచినది.ఒక దినానమోహన రావు కుటుంబము వారు నా అడ్రసును గ్రహించి మీ అమ్మాయి వివాహమునకు ఉన్నది. ఆమె వివరములు తెలుపమని ఫోను చేసినారు. గురుదేవులు ముందుగా పూజామందిర మందుచేరి సంకల్పశుద్ధి గావించినారు.

మా అమ్మాయికి ఈ సంవత్సరము వివాహము చేయు సంకల్పము లేదు అని, క్రితము సంవత్సరము మా రెండవ కుమార్తె వివాహము జరిపియున్నాను అని చెప్పినాను.ఒక్కసారి మీ అమ్మాయిని చూచుటకు వస్తాము తదుపరి మీ యిష్టము అని చెప్పినారు. అడిగినప్పుడు ఆడపిల్లను చూపము అనుట బావ్యముకాదని ఒప్పుకుంటిమి. వచ్చి చూచినారు మీ సాంప్రదాయము, మీ ప్రవర్తన మాకు నచ్చాయి మీరు ఆర్దిక ఇబ్బంది అన్నారు గదా. కట్న కానుకల విషయము మేము ప్రస్తావించము.మా సంబంధము మీకిష్టమైన లగ్నము పెట్టుకుందాము అన్నారు. అంతే విశిష్టమైన ముహూర్తాన అతిసోభాయమానంగా వివాహము జరిగినది. ఇక్కడ గురుదేవులు ఆదిపూడి మోహనరావుగారి సంకల్ప బలముచేతను శ్రీసాయికృపచేతను వారి సంకల్ప మాత్రాన నేను అనుకోని విధముగా నేను చేయలేని స్థితిలోనున్నను ఇంత త్వరగా అతిశోభాయమానంగా వివాహము పూర్తి అయినది.

వివాహానంతరము శ్రీసాయిబాబాపైన గురువులు ఆదిపూడి మోహనరావు మహరాజ్‌గారిపైన భక్తి భావము పూర్తిగా పెరిగినది. వారిని అనుక్షణము స్మరించుట అలవాటు అయినది. ఇది యంతా సాయి సచ్చరిత్ర పారాయణ ఫలితమే. ఇంత విశిష్టమైన ఫలితమునిచ్చినది.

లోగడవివాహముగాని పిల్లలు, రుక్మిణీ కళ్యాణముగాని పార్వతీ కళ్యాణముగాని చదివెడివారు. చదివినకొద్ది దినములకు వారికి మంచి సంబంధములు కుదిరి వివాహములయ్యెడివి. ఇది సత్యసమ్మతము అటులనే నా కుమార్తె వివాహము శ్రీసాయి పారాయణ, ఫలితమేనని ధృడచిత్తముతో నమ్ముతున్నాను. గురువులు శ్రీఆదిపూడి మోహనారావు మహరాజ్‌గారి సంకల్ప బలమునే శ్రీసాయి అనుగ్రహము ప్రాప్తించి వారి వివాహము నిర్విఘ్నముగా నెరవేరినది. తదుపరి ఆమెకు ఆనారోగ్యము ఏర్పడినది. ప్రముఖవైద్యులు అనేకులు వ్యాధినిర్ధారణ చేయలేక పలువురు పలు రకముల సలహాలనిచ్చినారు. భయముతో సాయి స్మరణతో గడుపుతున్నాము. శ్రీసాయి కృపా కటాక్షము వల్ల తలవని తలంపుగా అనుకోని విధముగా బాబామాపై కరుణించి షిరిడీ రప్పించుకున్నాడు. ఆయన దర్శనభాగ్యం కలిగింది. ముమ్మూర్తులా ఆయనది బ్రహ్మవర్చస్సు. ఆ మూర్తి మత్వములోని ముఖవర్చస్సు చూడ వేయి కనులు చాలవు. ఆ స్వామిని ఏ ప్రక్క నుంచి చూచినా ఆయన కరుణా దృష్టిమనపై ప్రసరిస్తూనే ఉంటుంది. కరుణా సముద్రుడు. ఆర్తుల ఆర్తినిబాప ఆర్తత్రాణ పరాయణుడు. మా ఆర్తిని ఆలకించి అనుగ్రహించిన అవ్యాజమూర్తి. ఆయన సన్నిధిలో పొందిన ఆనందము వర్ణనాతీతము చెప్పనలవికానిది. క్రమేపీ ఆమెకు స్వస్థత చేకూరినది. ప్రస్తుతము పాప పుట్టినది ఆయన దయాదృష్టిచే క్షేమము.

ఆయన అనుజ్ఞచే శ్రీ పావన సాయి మహిమ చరిత్రను వ్రాయుట జరిగినది. దీనిని అందరు అదరించ గలరని నమ్ముచున్నాను. ఇదినా జీవితములో జరిగిన ప్రత్యక్ష సంఘటన నిదర్శనం. అందరు శ్రీసాయి లీలలను మననం చేస్తూ, శాంతి సౌఖ్యాలను పొందగలరని ఆశిస్తున్నాను.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

WWW.MOHANPUBLICATIONS.COM

నా ఆలోచనా తరంగం

నేను ఒక సాధారణ ఉపాధ్యాయుడను 34 సంవత్సరములు ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా సంతృప్తి కరముగా పనిచేసి రిటైరు అయినాను. నాకు ఇద్దరు కుమారులు ముగ్గురు కుమార్తెలు గలరు. నా పెద్ద కుమారుడు యుక్తవయస్సువచ్చి ఉద్యోగము నిర్వహించుచున్న ఓ దుర్దినాన అకాలమరణము సంభవించినది. తతిమా వారందరకు వివాహములు అయినవి నా బాధ్యతలు తీరినవి.

నేను ఉద్యోగములో ప్రవేశించుటకు ఒక సంవత్సరము ముందు మా తండ్రిగారు స్వర్గస్తులయినారు. 1963వ సంవత్సరములో ఒకమారుమూల కుగ్రామములో ప్రధానోపాధ్యాయునిగా బాధ్యతలు స్వీకరించినాను. విశ్రాంతి సమయమందు ఎక్కడో ఒక మారుమూల దాగియున్న స్పందన మనసు నుండి వెలువడినది. అది రేడియో మెకానిజం నేర్చుకోవాలను సంకల్పం. ఆ రోజులలో ఆ తలంపు నెరవేరుట అంత సులభముకాదు. విజయవాడ, మద్రాసు, పట్టణములందు తప్ప ఈ ప్రాంతములందు అటువంటి శిక్షణాలయములు. కనీసము నేర్పువారు, సలహాలిచ్చువారు లేరు. ఉద్యోగమునకు శలవుపెట్టి వెళ్ళలేము. అది ఒక బ్రహ్మవిద్య షాపులు కూడా యుండేవికావు. చిన్న చిన్నపుస్తకములు, బొంబాయి అడ్రసుల ద్వారా తెప్పించుకుని

ఇంగ్లీషులో యుండుట చేత కొద్ది కొద్దిగా అర్థము చేసుకుంటూ ఒక శుభసమయాన రేడియోనుచేసి పలికించుట జరిగినది. ఆ రోజులలో విద్యుత్తు కూడా లేదు. షోల్డరింగ్ చేయలేము. అందుచే పరోపకారి, బంధువు, స్వర్ణకారుడు అయిన మంగళగిరి అమరలింగంగారు తన పనులు మానుకుని ఒక ఇనుపకడ్డీ కాల్చి అతుకుటకు పూర్తిగా సహకరించి నా పనికి దోహదకారియైన సహాయకారి. రేడియో పలికిన సందర్భాన నాకంటె అమితముగా ఆనందించి నలుగురకుచెప్పి ఆనందించి, ఆశీర్వదించిన అభిమాని అమరలింగంగారు. అనంతరము 25,30 సంవత్సరములు నిర్విఘ్నముగా రిపేరు నిర్వహించినాను. తదుపరి టేప్‌రికార్డ్, టి,వీలు. రిపేరు చేసియున్నాను. వాటిని కూడా స్వయముగా నేర్చుకుని నిర్వహించినాను.

సరియైన సహధర్మచారిణి మా ఇల్లాలు శ్రీమతిరాజేశ్వరమ్మ ఉన్నంతలో సంతృప్తితో జీవించుచున్నాను.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ముందుమాట

పుట్టిన ప్రతి మానవుడు జీవించక తప్పదు. జీవించుటకు అనేక కార్యకలాపములు నిర్వహించకతప్పదు. ఈ జీవిత కాలంలో విద్య, ఉద్యోగం, లేక జీవనోపాధికి, అనేక రకాల కార్యక్రమాలు నిర్వర్తించాలి. సంసారిక జీవితానికి వివాహ బంధము, కుటుంబము, కుటుంబబాధ్యతలు, పిల్లలు, సంసార లంపటము, అనునవి సృష్టిక్రమము ఇలానే జరుగుతూ యుంటుంది. సంసారులలో కొద్దిమంది మహోను భావులు సర్వసంగపరిత్యాగులై పూవు పుట్టగానే పరిమళించినట్లు వారు అద్వైత స్థితినిపొంది పరిపూర్ణులవుతున్నారు. కొందరు సంసార బంధమున చిక్కియు సంసార క్రియలను సక్రమముగా నిర్వర్తించుకొనుచూ భక్తిభావ సాధనతో ఆత్మసాక్షాత్కారాన్ని పొందాలని సాధనచేయు మహనీయులు ఉన్నారు. అట్టి వారుతరించుటయేగాక అందరను తరింపచేయా లను దృడ సంకల్పుడు మన గురువర్యులు శ్రీ ఆదిపూడి మోహనరావు మహరాజ్‌గారు.

ప్రతి వ్యక్తిఒక లక్ష్యసాధన అవసరం వాటిలో శాశ్వతమైనది అశాశ్వతమైనది. ఏది మన జీవితమును గమ్యమును చేర్చగలదు అని ఒక సారి ఆలోచించండి. సక్రమమైన మార్గాన్ని ఎన్నుకొనండి తరించండి అని వివరించినాడు.

వీరు 1.“ఓం శ్రీసాయిరాం” అను నామ జపయజ్ఞం ప్రారంబించినారు. మానవుడు తరించు తరుణోపాయములు భగన్నామస్మరణ, కీర్తన, మొదలగు సులభోపాయములేనని తలంచి వారు ఆచరించుచూ పరులచే ఆచరింపచేయ సంకల్పించి, కోరిన ప్రతివారిఇంట “నామజప యజ్ఞమును” కొన్నిగంటలపాటు నిర్వహించి వారికి భగవత్ భావమును కలిగించినారు. ఈ కనుపించు భౌతిక ప్రపంచము అనిత్యమైనదని నిరంతరము మార్పుచెందుతూ ఉంటుందని, దుఃఖపరమైనదని పరమాత్మ మాత్రమే శాశ్వతమైనదని సత్యమని చెప్పి బోధించేవారు.

వీరు 1936 వ సంవత్సరములో జన్మించి విద్యాబుద్దులునేర్చి ప్రభుత్వ ఉద్యోగము నెరపుతూ బార్యాబిడ్డలతో గృహస్త జీవితమును గడుపుచూ నిరంతర సాయినామ జపాన్ని మాత్రమే విడువక జపించేవారు. భక్తి పరవశులై నామమును స్మరిస్తూ తన్మయులయ్యేవారు.

నీ జీవితములో వేలకొలది సమస్యలు అనుక్షణము వెంటాడుతుంటూనే ఉంటాయి. వాటిని చూచి భయపడకు. ఏటిలో ఎదురీదు వానికి ప్రతి నీటిబొట్టు ఒక సవాలే, వాటిని ఎదుర్కొనునప్పుడు, రాగద్వేష రహితుడవైనప్పుడు, ఏ

సవాలు నిన్నేమి చేయదు. నిర్భయంగా ఎదుర్కొమ్ము. అప్పుడు నీకు సమస్య సహజ స్వరూపం ఇట్టే అవగతమౌతుంది. వెంటనే పరిష్కారమార్గం దొరుకుతుంది అని చెప్పెవారు. జీవితములో జీవించు మార్గములను సులభోపాయములను తెలిపి వాటిని పరిష్కరించి మనశ్శాంతిని కలిగించేవారు. తదుపరి దైవ చింతనలోకి దింపేవారు. వారిచే నామజపము చేయించేవారు. నామమను మన ప్రయత్న పూర్వకముగా కొంతకాలము హృదయమందు నిలపిన తదుపరి అది అప్రయత్నముగ మన మదిన నిరంతరము సాగుతూనే యుండును. మరువనీయదు. అప్పుడు నీవు ఆత్మసాక్షాత్కారమును పొందగలవు అని బోధించిన పుణ్యమూర్తి, ఎందరినో సాయినాథునివైపు భక్తి భావమును అంకురింపచేసి వారికి ఆధ్యాత్మిక ప్రాప్తి కలిగించిన అవతారమూర్తి వీరికి అనేక గ్రామములందు శిష్యులు ఏర్పడిరి.

అనేకమంది శిష్యులు వీరి ద్వారా అనేక విధములయిన ఆర్థికబాధలు కుటుంబసమస్యలు ఆరోగ్య విషయములందు పలురకములయిన ఈతి బాధలనుండి విముక్తి పొంది ఇప్పటికిని నామ జపయజ్ఞములు ఇంటింటా వారితదనంతరము కూడా నిర్విఘ్నముగా శిష్యులు భక్తులు నిరంతరాయముగా జరుపుతూ వారికి సంతుష్టిని కలుగచేయుచున్నారు. “ఓం శ్రీసాయిరాం”, ఆధ్యాత్మిక చైతన్య కేంద్రము అను ఒకట్రస్టును గుంటూరు, రాజమండ్రి, విశాఖ పట్టణము, హైదరాబాదులలో నెలకొల్పినారు. ట్రస్టు ద్వారా “ఏమినిన్నుపేక్షింతునా” అను మాసపత్రికను గత ఇరువది సంవత్సరముల నుండి సాయిలీలలు, సాయిబోధలను ప్రచారము గావించుచున్నారు. సాయితత్వమును ప్రచారము చేయుచున్నారు.

“ఓం శ్రీసాయిరాం” అనే ప్రణవ సహిత పంచాక్షరీ మంత్రమునుజప యజ్ఞముగా ప్రతినిత్యము ప్రతిఇంట 1975వ సంవత్సరము నుండి ప్రారంభించినారు. “ఓం శ్రీసాయిరాం” అనుమహామంత్రమును 2 గంటలపాటు సామూహికముగా భక్తులందరు ముక్తకంఠముతో వారియింట జపించెదరు. 1986వ సంవత్సరమున ప్రాతఃకాలమున నగరసంకీర్తన కూడా కొంతకాలము జరిపియున్నారు.అలా నిరంతరాయముగా జరుపుతూ తొలి ఏకాదశినాడు ‘ఓం శ్రీసాయిరాం’ అను జపయజ్ఞమును ఏకాహముగా ఆదినమంతయు నిర్విరామంగా సలిపిరి. మరుదినము అనగా 4-7-1990వ తేదీన ఉదయం ప్రాంతమున పూజాసన్నిధి వద్ద శ్రీ గురువులు ఆదిపూడి మోహనరావు మహరాజ్, సాయి సాయుజ్యము చెందిరి.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

వారి భార్యా కుమారులిద్దరు, వారిశిష్యులు, భక్తులు, కలిసి ఇప్పటికి ఆవిఘ్నముగా సాయి సేవలు చేయుచూ జపయజ్ఞములు కోరిన వారి ఇంట నిర్వహించుచున్నారు. పత్రిక కూడా నిరాఘాటముగా నడుపబడుచున్నది. వారందరు సంసారనావను నడుపుకొనుచూ కూడా జపయజ్ఞమును భిన్నము కాకుండా జయప్రదముగా నిర్వహించుచున్నారు. వారికి వారి సంతతికి వారి కుంటుంబములకు భగవానుడైన శ్రీసాయినాథుడు ఆయురారోగ్య ఐశ్వర్యములను సుఖశాంతుల నిచ్చి కాపాడుచున్నాడు.

నేను ఇటీవల శ్రీ షిరిడీ సాయిబాబాపై విశిష్ఠ లక్షణ సాయి అను ఒక వ్యాసము వ్రాసినాను ఆది వారి పుత్రులు చూచి బాబా చరిత్రను విపులముగా వివరించుచు సచ్చరిత్ర వ్రాయమన్నారు. ఏ ఘట్టమును విడువకుండా అందరు చదివి బాబాలీలలను, అందున్న ఆంతర్యమును గ్రహించి ఆచరించు విధమున సచ్చరిత్ర వ్రాయమని ప్రోత్సహించిరి. ఆది బాబా ఆజ్ఞగా వారి తండ్రిగారైన గురువులు ఆదిపూడి మోహనరావు మహరాజ్‌గారినోట తెలుపబడినదని సంకల్పించినాను. నేను ఆశక్తుడనైనను నాకు రచనలో ఎలాంటి ప్రజ్ఞా పాటవములు లేకపోయినను నా శిరస్సును బాబా పాదాలచెంత నుంచి అనుజ్ఞ ఇమ్మని ఆశీర్వదించమని కోరుకుని ప్రార్ధించినాను. ఈ ప్రేరణ, క్రియ, ఫలితము, అంతా సాయిదే నేను నిమిత్త మాత్రుడను.

సర్వ శుభంకరుడైన సాయి అనుజ్ఞ ఇచ్చి ఆశీర్వదిస్తాడని వేయి కనులు ఎదురుచూచుచున్నాను. నా శిరస్సు వారి పాదాల వద్ద ఉంచి వేడుకొనుచున్నాను.

నేను నిరహంకారిని నాకు అహంకారము ఉండుటకు తావులేదు. ఎందుకనగా నేను అన్నీట అప్రజ్ఞావంతుడను. దేనియందు ప్రావీణ్యతలేదు. అందున రచన యందు ప్రాధమికమైన అనుభవము కూడా లేదు. సర్వము బాబాయే నని తలంచుచున్నాను.

మానవుడు తన సాధన తాను చేస్తే తగు ఫలితమును నేను చూచుకుంటాను అని భగవంతుడు అన్నాడు. కావున నేను నా ప్రయత్నము చేయ మొదలిడినాను. శ్రీసాయి నాపై కరుణచూపి నా సంకల్పము నెరవేరునట్లు చూడగలడని నమ్మి ప్రార్థించుకొనుచున్నాను.

స్వీయ చరిత్ర

రచయిత	:	పణిదెపు వెంకటాచార్యులు
జన్మస్థలము	:	స్వర్ణగ్రామము, కారంచేడుమండలం,ప్రకాశంజిల్లా
జననతేది	:	1-9-1935 యువనామ భాద్రపద శు.ఆదివారం,చిత్తా 2వ పాదం,
తల్లి	:	కీ.శే. భ్రమరాంబ, పావులూరి అమరలింగ సిద్ధాంతిగారి కుమార్తె
తండ్రి	:	కీ.శే.భోగేశ్వరశర్మ,స్వర్ణకారవృత్తి, మిల్లు వ్యాపారం
వృత్తివిద్య	:	సెకండరీ గ్రేడ్ ఒంగోలు
ఉద్యోగం	:	హెడ్‌మాష్టర్,పి.యస్.ఇ.యస్.కొడవలివారిపాలెం హెడ్‌మాష్టర్. యు.పి.పి.యస్ కొడవలివారిపాలెం హెడ్‌మాష్టర్ యం.పి.పి.యస్ స్వర్ణ (రిటైర్డ్)
ధర్మపత్ని	:	రాజేశ్వరమ్మ, కీ.శే.కొణికి శివరామయ్య, లక్ష్మమ్మగార్ల ఏకైక పుత్రిక
కుమారుడు	:	శివశంకర్ M.E & Atomobile గార్మెంట్స్ వ్యాపారం
కోడలు	:	లతశ్రీ B.A ఆదిపూడి ప్రసన్నాంజనేయశాస్త్రి, తులిశమ్మగార్ల కుమార్తె కొత్తపట్నం
మనమరాళ్ళు	:	లక్ష్మీలాలస, త్రిపురగాయత్రి
1. కుమార్తె	:	పద్మావతి B.Sc, B.Ed, Q.e incharge Madhu Foods, Uppal, Hyderabad
అల్లుడు	:	వాసిలి దుర్గాప్రసాద్ B.Com, Data Entry Operator, S.T.O Office మహేశ్వరం Hyderabad గాంధి సుభద్రమ్మగార్లకుమారుడు N.S.L.Colony,అశోక్‌నగర్ Hyderabad
మనుమరాలు	:	సాయిశృతి 9th Class.
2. కుమార్తె	:	భావన B.Com
అల్లుడు	:	పామర్తి శ్రీనివాసు Software, Reliance -Desiner జామ్‌నగర్ గుజరాత్ సుబ్బారావు, కమలమ్మగార్ల కుమార్డు
మనుమడు,మనురాలు	:	సాయికౌశిక్,లక్ష్మీ అనిష్య
3. కుమార్తె	:	శ్రీవాణి M.Sc Maths
అల్లుడు	:	ఆదిపూడి ద్వారక శ్రీసాయికృష్ణ B.Com, LLB,Softwere గుంటూరు కీ.శే. గురుదేవులు శ్రీ ఆదిపూడి మోహనరావు మహారాజ్,దుర్గాంబగార్ల ద్వితీయ కుమారుడు, గుంటూరు, కొరిటిపాడు
మనుమరాలు	:	సాయిశ్రీయుత

WWW.MOHANPUBLICA

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

శ్రీ షిర్డీ సాయిలీలామృతం

మొదటి అధ్యాయము

1. సృష్టి ఆవిర్భావము : జీవరాసుల సృష్టిక్రమము
2. మానవజన్మ విశిష్టత : మానవజన్మ ముక్తికి సాధనము
3. జీవన సరళి : మానవుని నాలుగు దశలు
4. జీవన సంస్కారము : ఫలాపేక్ష రహితంగా పరులకు సేవచేయుట
5. యుగాలు : యుగాలు,వాని మార్పులు
6. యుగ పురుషులు : భగవంతుని అవతారాలు దుష్టశిక్షణ శిక్షరక్షణ

సృష్టి ఆవిర్భావము

ఈవిశ్వంలో అనేక రకాల జీవ నిర్జీవ పదార్థాలనేకం ఉన్నాయి. వాటిలో కొన్ని ప్రాణులు మరికొన్ని అప్రాణులు. జీవులలో కొన్ని సంచరించ గలవు. కొన్ని జీవులకు సంచరించు ప్రభావములేదు. వీటిలో కొన్ని భూచరాలు కొన్ని జలచరాలు కొన్ని నీటిలోను కొన్ని భూమిమీద కొన్ని ఆకాశములో సంచరిస్తూ బ్రతుకుతుంటాయి. సృష్టిలో ఎనుబది నాలుగు లక్షల జీవరాసులున్నాయని మన పూర్వులు కనుగొన్నారు. ప్రతిజీవికి పుట్టుట గిట్టుట, అనివార్యము, ఆ రెండు ప్రకృతి అధీనములు. ఏ జీవి ఈ విధిని తప్పించు కోలేదు. జీవరాహిత్యమైన రాళ్ళు, రప్పలు, కొండలు, గుట్టలు కూడా కాలగతిలో మార్పు చెందవలసినదే. జనన మరణములు అధిగమించగల శక్తి ఏజీవికిలేదు. ఒక నిర్ణీత వలయానికి లోబడి జీవించవలసినదే. అనేక జన్మలనెత్తవలసినదే.

మొదట ఈశ్వరుడు సరీసృపములను పశుపక్షి వృక్ష జాతులను, క్రిమి కీటకాదులు క్రూరమృగములు మొదలగు ప్రాణులనెన్నింటినో సృష్టించాడు విశ్వమంతా వ్యాపించి ఈబ్రహ్మాండమంతా నిండింది. ఈ అద్భుత సృష్టి విచిత్రంగా కనుపిస్తూ ఉంది. కాని ఈసృష్టి చిత్రాన్ని చూచి సృష్టికర్తను అభినందించు వారు కనుపించలేదు. ఈ జీవులేవి నా వైభవాన్ని శ్లాఘించి పొగడుటలేదు. ఈ ప్రాణులన్నిటిలోను అంతఃకరణయొక్క పూర్ణ విశ్వాసము గోచరించుట లేదు ఈ పశుపక్ష్యాదులకు ఆహారము. నిద్రమైధునములే వాని జీవిత లక్ష్యము లైనవి. నా సృష్టి యంతయు నిరర్థకము అని నిస్సారమైనదని చింతించినాడట పరమేశ్వరుడు. నాసృష్టి వైభవాన్ని అవగాహన చేసుకునే కుశాగ్రబుద్ధి గల జీవుని సృష్టించాలి. లేకున్న నా సృష్టిఅంతా నిరర్థకము. తలంచి వికాసవంతమైన మానవుని సృష్టించాడు. పశుపక్ష్యాదులవలె ఆహారము, నిద్ర, మైధునము, సహజములే, ప్రత్యేకముగా మానవునికి వివేకవంతమైన బుద్ధి జ్ఞాన, వికాసాలను ప్రసాదించాడు. వాటికితోడు భోగభాగ్యాలు కీర్తి ప్రతిష్ఠలు,కష్ఠ,సుఖాలు, సంతానము, సంసారము మొదలగు సుఖాలను సృజించి వాటిననుభవిస్తూ ఆనందస్వరూపుడై తనను, తాను సృష్టించిన విశ్వాన్ని, అనంతాన్ని, అనుక్షణము శ్లాఘించి కీర్తిస్తాడని తలంచి తన సృష్టికేపరిపూర్ణ వికాసము లభించినదని భావించి తనకు తాను సంతుష్మడైనాడట. భగవంతుడు సృష్టివికాస స్థితిలో పరాకాష్ఠనందుకొన్నదని బావించి సృష్టి రచనా కార్యక్రమము పూర్తియైనదని తలంచాడు. మానవజన్మ సృష్టివల్ల నాకు పరిపూర్ణ సంతుష్టి కలుగుతుందని భావించాడు. అందుచే మానవజన్మ ఉత్తమమైనదని తలచాడు భగవంతుడు.

మానవజన్మ విశిష్టత

జన్మలన్నిటిలోను మానవజన్మ చాలా ఉత్తమమైనది. సృష్టిలోని ప్రాణులన్నిటికంటె మానవ జన్మచాలా విశిష్టమైనది. పవిత్రమైనది. మానవులకు కూడా జీవరాసులవలె ఆకలి దప్పులు చింతలు అన్నీ సమానములే కాని సృష్టికర్త మానవునకు ఒక విశేషమైన ప్రతిభనిచ్చాడు. ఆలోచనా శక్తిచేత పరిస్థితుల కనుగుణముగా మారుచూ లేక మార్చుకొనుచూ జీవించగల ప్రతిభనిచ్చాడు. అందుకే ఈశ్వరుడు తనంత వానిగా సృజించానని ఆనందించాడు. కనుకనే మానవుడు మాధవుడు

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

గాను జనులు జనార్ధనుని గాను నరుడు నారాయణునిగాను కాగలరని పెద్దలు చెబుతారు. పవిత్రమైన మానవ జన్మపొంది పవిత్రుడుగానే జీవించాలి. కనుక మానవ జన్మ ఇలలో మాహత్తరమైనదిగా శ్లాఘింపబడుచున్నది. ఈ మానవ జన్మ పొందుటకు దేవతలు కూడా ఉవ్విళ్లూ రుతారట. కారణమేమనగా ఈతనువువలననే భగవదారాధన చేసి భగవంతుని కృప పొందుటకు అవకాశముకలదు. మనోబుద్ధి చిత్త అహంకారముల పైన ఆధారపడి ఆత్మజ్ఞానము ప్రాప్తించును. అట్టి ఆత్మజ్ఞాన ప్రాప్తి ఒక్క మానవ జన్మలోనే ప్రాప్తించగలదు. అందుకే ఈ నర జన్మలో పూర్వజన్మ పాపఖర్మలను ప్రక్షాళన గావించుకొని, పుణ్య కర్మల నాచరించుచు జన్మను చరితార్థము చేసుకొను అవకాశముగలదు. ఈ జన్మ ఉత్తమమైన దని భావించవలెను. ఏదో సుకృతము చేసుకుంటే తప్ప ఈ నరజన్మలభించదు. మనిషి వివేక జ్ఞానముతో జీవితాన్ని అర్థము చేసుకుని వైరాగ్యవంతుడై ఈవిశ్వములోని వింతలను చూచి ఆనందిస్తూ విశ్వకర్తను శ్లాఘిస్తూ తాను పరమార్థచింతనతో తన జీవితమును ధన్యము చేసుకొన గలడని, భావించినాడు, కాని మానవుడు పూర్తిగా భగవంతుని మరచి సంసార బంధమున చిక్కుకుని, ధన,కనక, వస్తువాహనములతో పూర్తిగా, భోగలాలసుడై భగవంతుని మరచి చింతా క్రాంతుడగుచున్నాడు.

జీవనసరళి

మానవుడు సంసారమను మాయలో చిక్కి, భార్య, బిడ్డలు, సంసారము, భోగభాగ్యాలు ఆడంబరాలతో మితిమీరిన సుఖాలకు దాసుడై ఆ సుఖాలననుభవించుటకు వాటి సాధనకు వక్రమార్గాల ననుసరించుచూ అనేక ఇక్కట్లు పడుతూ ఆ కాలచక్రములో తిరుగుతున్నాడు. మితి మీరిన కోర్కెలతో మితి మీరిన ఆశలతో తనస్వార్థము తనదిగా జీవిస్తున్నాడు. స్వార్థమనేదిపోదు మనిషికి ఊపిరి లాంటిది. నేటి మానవుడు ఎంతసేపు తన క్షేమాన్ని తనకోర్కెలను ఎలాతీర్చుకోవాలి అని ఆలోచిస్తుంటాడు. వాటి నుండి ఎలాసాధించాలి అని తాపత్రయ పడు తుంటాడు. తన కంటూ ఒక ప్రత్యేకత గుర్తింపు ఉండాలని ప్రయత్నిస్తాడు వాటి సాధనకోసం ఎలాంటి దుశ్చర్యలకయినా పాల్పడతాడు. ఎదుటి వారిని ఎలాంటి హింసలకైనా గురిచేస్తాడు. అప్పుడు జంతువులకు మనిషికి తేడాలేదు. మనిషికి తనబలహీనతలేమిటో తెలుసు తన

తప్పులూ తెలుసు కాని తన స్వార్థం కొరకు ఎదుటివారిని హింసిస్తాడు. తన అంతర్మాతకు అది తప్పని తెలిసినా ఎదుటివారి ముందు తమ తప్పును సమర్థించుకొనుటకు విశ్వప్రయత్నం చేస్తాడు. ఆ అసమర్థతతో తనకు తానే ముందు ముందు నష్టపోతాడు. అంతరాత్మ తప్పని పదే పదే ప్రబోధిస్తున్నా ఆ తప్పుడు త్రోవలోనే నడుస్తాడు. ఈ సుఖదుఃఖాల సంఘర్షణలో మరణమేనా జీవనపరమార్థం అని అర్థమవుతుంది. అసంతృప్తి నిరాశకులోనౌతాడు. ఆ సమయంలో అంతర్మధనం అరంభమవుతుంది. వాడు పూటకి లేనివాడుకాని కోటీశ్వరుడుకాని తప్పదు అప్పుడు వానికి మార్గదర్శకుడు అవసరం.

మానవుని యొక్క జీవితకాలంలో నాలుగు దశలుంటాయి. బాల్య, యవ్వన, కౌమార వార్ధక్యములు బాల్యదశలో ప్రపంచ జ్ఞానముగాని దైవ చింతనగాని ఏమి ఎరుక జాలవు బాలరోదన తప్ప. ఈవిధంగా బాల్యదశ పూర్తి అవుతుంది. యవ్వనదశలో విద్యాభివృద్ధి కొరకు, ఉద్యోగ సంపాదన కొరకు విజ్ఞాన సముపార్జనకొరకు ఆరాటాలతో గడచిపోతుంది. కౌమార దశయందు, భార్య పిల్లలు సంసారము భోగభాగ్యాలు మితిమీరిన కోరికలు అంతులేని ఆశలు, ఆడంబరాలు వాటి సాధనలో అనేక అక్రమాలు ఇతరుల వంచనలు మోసాలు తగాదాలతో గడచిపోయి వృద్ధాప్యంలో అడుగిడతారు.ఆ దశలో జవసత్వాలుడుగుతాయి. ఉత్సాహము నశిస్తుంది.అనేక శారీరక,వ్యాధులు,బాధలు, తోడవుతాయి. భార్యా బిడ్డల అనురాగము, ఆప్యాయతలు కరువవుతాయి. సహకరించు వారెవరు కనుపించరు కనుపించినా వారు చేయు సహాయ సహకారములు శరీరము మనసు స్వీకరించు స్థితిలో నుండదు. జవసత్వాలుడిగి క్షీణించుచున్న శరీరానికి ఎవరు ఏమిచేయలేరు. అప్పుడు జన్మలో చేసిన సంఘటనలన్నీ తెరపై బొమ్మలలా తిరుగుతూ ఉంటాయి. గడచిన కాలములో ఏ జీవికైనను కొంత మాత్రమైన సహాయపడితినా, ఉపయోగపడితినా, నాసుఖ సంతోషాల కొరకు ఎన్నివిధముల ఎందరిని బాధించితినో, బలిగొంటనో, వారు అప్పుడు ఎలాంటి బాధలననుభవించితిరో, ఆనాడు గుర్తించకపోతినే అని చింతాక్రాంతుడైన ఏమిఫలితము ఉండదు.

మన జీవిత కాలము ముగిసిపోవు సమయమాసన్నమయినది అని చింతించిన ఏమి ఫలము ఉండదు. యవ్వనము సౌందర్యము మూడు

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

నాళ్ల ముచ్చట, కీర్తి ప్రతిష్ఠలు నశ్వరములని గ్రహించలేకపోతినే అప్పుడు గ్రహించిన ఫలమేమి? సర్వవిధముల నశక్తుడనని చింతించుట తప్ప చేయునదేమి కనుపించదు. పుట్టుకయే దుఃఖము ముదుసలితనము ఒక దుఃఖము భార్య ఒక దుఃఖము మరల మరల సంసార సముద్ర మందు అనేక దుఃఖములు సంబవించుచునే యుండును కనుక జాగురూకుడవై చరించవలెను.

జీవన సంస్కారం

జీవితము నీటిపై ఒక బుడగలాంటిది. అది ఎప్పుడు నశించి పోతుందో తెలియదు క్షణభంగురమైన ఈ దేహముపై భ్రాంతియేల రేపో మాపో నశించిపోయే ఈ దేహానికి ఈ అశాశ్వత భోగాలపై అనురక్తి ఏల. జీవికి ఎట్టి పరిస్థితులలోను మృత్యువువెన్నాడి ఉండునని, మృత్యువు తప్పదని గ్రహించవలె. కనుక ఈ జీవిత గమ్యాన్ని నిర్దేశించుకొని జనన మరణాలకు కారణభూతమైనదేదో గుర్తించవలెను. వాటికి కారకు డైన భగవంతుని గుర్తించి ఆయన చింతనలో నిరంతరము ఆయన లీలలను స్మరిస్తూ జీవితాన్ని చరితార్థం చేసుకోవాలి. సత్యమొక్కటియే (ఆత్మ) శాశ్వతము అని గుర్తించవలెను. మృత్యువు ఖాయమని ఎరిగిన విజ్ఞుడు ప్రాపంచిక సుఖములపై విరక్తికలిగి మనస్సును అంతర్ముఖ మొనర్చి ఆత్మయందు లీనమై ముక్తిని పొందుటకు ప్రయత్నించు చుండును.

నీ జన్మకు ఆధారం నీ శరీరం, నీ శరీరాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలి. కామ, క్రోధ,లోభ,మోహ,మదమాత్సర్యాలకు పుట్టినిల్లు నీ దేహం. వాటి నదుపులో నుంచుకొని జాగ్రత్తపడాలి. నీ మనో భావాలు ఆలోచనలు అనేక రీతులుగా నుంటాయి. వాటిని అదుపులో నుంచుటకు ఆహార నియమాలు పాటించాలి. నీకార్యక్రమాలకు ఒక నియమిత కాల నిర్ణయం చేసుకోవాలి. ఆహార నియమాలలో నీ మనోభావాలను మార్చ గల శక్తి గలదు. ఎల్లప్పుడు సాత్విక ఆహారమునే భుజించాలి. నీ మనసు సాత్వికమౌతుంది. దైవచింతన నామస్మరణ,కీర్తన,పారాయణ, సాధు పుంగవుల దర్శనము వారి బోధలు, సర్వదా మననము చేసుకొనుట, ఇవన్నియు మదగజమును లొంగదీయు అంకుశము లాంటివి. నీ పరుగులు తీయు మనసుకు ఈ చర్యలు అంకుశములాంటివి. వీనితో ఇంద్రియ నిగ్రహము, మనోనిగ్రహము ఏర్పడుతుంది వ్రతములు

ఉపవాసములు, దీక్షలు, పుణ్యక్షేత్రదర్శనములు పుణ్యనదీ స్నానము నీ మనో నిగ్రహమునకు సోపానములే. మోక్ష సాధనకు నీ శరీరము నావలాంటిది. దరిచేర్చుటకు శరీరమే ముఖ్యమైనది. చీము,నెత్తురు,మల, మూత్రములు, చెమట, కఫము,ఇలాంటి మురికితోనిండిన దేహము రోగక్రిములతో క్షణ క్షణము నశిస్తూ ఉంటుంది. ఇది రోగాలకు పుట్టినిల్లు క్షణభంగురమైన ఈనర జన్మలో మీ జన్మచరితార్థము కావాలి. మహాత్ముల చరిత్రలువింటూ స్మరిస్తూ, పఠిస్తూ గడిపిన కాలమే మీకు సార్థక మౌతుంది. వైద్యరీత్యా ప్రతి 7నిమిషాలకు మొత్తము దేహము క్రొత్త రూపాంతరం చెందుతుందట. భగవంతుని కృపచే అన్నివైభవాలు లభించ వచ్చు అయినా అతని మనసు అసంతృప్తిగానే ఉంటుంది. ఎముకలు, మాంసము,రక్తము, చర్మముతో కలసి ఏర్పడినదీ దేహము. దీనిపై మమకారాన్ని వదలిపెట్టు బ్రతికి ఉండటానికి కావలసింత ఆహారము మాత్రమే ఈ దేహానికివ్వు వలెను. భగీరథునిలా అత్యంత కఠిన ప్రయత్నం చేసినా ఈనరజన్మ లభించుట దుర్లభం. ఈ నరజన్మ మరల నీకు లభించునో లేదో తెలియదు. లభించక పోతే అవకాశం. చేజార్చుకున్నట్లే. జీవుడు మరణ సమయంలో స్మరించిన దానినే మరుజన్మలో పొందుతాడు అని శాస్త్రాలు చెబుతున్నాయి. అందుచే కాశీలాంటి పుణ్యక్షేత్రాలలోనో, సద్గురువుల సన్నిదిలోనో మరణించాలి అంటారు. ముందు జన్మలో చేసిన పాపపుణ్యఖర్మల ఫలితములను బట్టి జీవులు ఆయా శరీరాలను పొందుతుంటారు. జీవికి ఎలాంటి జ్ఞానవిజ్ఞానాల సంస్కారముంటుందో తదనుగుణమైన జన్మ జీవులకు లభిస్తుంది. ఆ జన్మతాలూకు పాప పుణ్యాలు ఫలితాలు వెంటాడుతుంటాయి.

ఈ మానవునికి నియమనిబంధనలు లేవు. ఆత్మ సంస్కారము లేదు. ఆత్మ చింతనలేదు దైవధ్యానములేదు. పరోపకార చింతనలేదు. స్వలాభాపేక్షతో, అనుక్షణము విశ్రాంతిలేక దైవ చింతనకు పూర్తిగా దూరమయితే పశువునకు మానవునకు తేడా లేకుండా పశుప్రాయుడవుతాడు. ఇలా చరిత్ర తరిగిపోతుంది. ఇలా రోజులు, బుతువులు, సంవత్సరాలు, యుగాలు గడచిపోతున్నాయి. పాప ప్రక్షాళన కొరకు యుగ పురుషు డుద్భవించి సంస్కరిస్తున్నారు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

యుగాలు: పాప పరిహారార్థం, ప్రతి యుగమందు భగవంతుడు అవతరించి పాప పక్షాళన గావించి కొంత భూభారాన్ని తగ్గిస్తున్నాడు. అలాగే ఒక్కొక్క యుగానికి ఒక్కొక్క అవతారంలో భగవంతుని ఆవిర్భావం జరుగుతుంది. ఒకటి కృతయుగం– ఇందులో మత్స్యావతారము, కూర్మావ తారము, వరాహావతారము, నారశింహావతారము, ఈనాలుగు అవతార ములలో పాపప్రక్షాళన గావింప బడినది. ఆయుగమున ధ్యానముచే తరించేవారు. త్రేతాయుగములో, వామనావతారము, పరశురామావ తారము, శ్రీరామావతారముగా భగవంతుడు అవతారములు దాల్చి పాపప్రక్షాళ గావించారు. ఆయుగమందు, యజ్ఞ,యాగాదుల, నిర్వహణల చేత తరించేవారు. ద్వాపరయుగమందు, బలరామ, కృష్ణులు అవతరించి ప్రక్షాళన గావించారు ఆయుగమున అర్చన ద్వారా దన్యులయ్యేవారు. ఈ కలియుగమున బుద్ధావతారము, కల్క్యావతారము. ఈ యుగమందు నామ సంకీర్తనమే తరించు తరుణోపాయము అని యుగధర్మాలు చెబు తున్నాయి.

ఈ కలియుగమున కేవలము భగవన్నామ సంకీర్తనము చేతనే ముక్తి పొందగలరు సంకీర్తనముతప్పమానవుడు తరించు వేరొక మార్గము లేదు.శ్రవణము, కీర్తనము, స్మరణము, పాదసేవనము, అర్చన, వందనం, దాస్యం, సఖ్యం, ఆత్మనివేదన అను ఈ నవవిధ భక్తిమార్గములే తరించు టకు ప్రధాన మగుసాధనా మార్గములు, సాధనాభక్తి నిన్ను వశము చేసుకున్నంతగా యోగము, సాంఖ్యము, ధర్మసాయుజ్యము, తపస్సు, దానము మున్నగునని వశము చేసుకొనలేవు. జపము, ధ్యానము మౌనము, సత్సంగమం, సత్‌గ్రంధపఠనములచే ఆశయసిద్ధి చేకూరు తుంది. పరిపూర్ణ శ్రద్ధ కల్గి శ్రవణ, మనన, విధి, ధ్యానములతో పరమాత్మ కొరకు ధ్యానము చేయాలి.

భారతదేశంలో భక్తులు లేనికాలమే కనుపించదు. కలియుగములో 13వ శతాబ్దము నుండి 18వ శతాబ్దమువరకు వరుసగా భక్తులుద యించినారు. మహారాష్ట్రలో ఆకాలంలోనే పాండురంగభక్తి ఎక్కువ ప్రాచుర్యం పొందింది. అన్ని కాలములలోను మహాపురుషులు, మహాను భావులు, ఆదర్శపురుషులు, మహాత్ములు జన్మిస్తూనే యున్నారు. భారతీయులు ఆధ్యాత్మిక భాగ్యవంతులనే చెప్పాలి. ఆత్మసాక్షాత్కారము

నందు రమించువాడే భారతమాత బిడ్డలు అని చెప్పాలి. సన్యాసమే మోక్షమార్గమని భావించే తరుణంలో అది తప్పని నిరూపించి గృహస్థు లుగా నుండియు జీవితమును తరింపజేసుకొనుమార్గముల నుపదేశించి తరింప చేయుటకు కొంతమంది మహాయోగులు భువిపైకి వచ్చారు. ఆ కోవకు చెందినవారిలో ఒకరుగా ప్రసిద్ధి పొందిన మహనీయుడే శ్రీ షిరిడి సాయిబాబా పావన చరితుడు.

యుగపురుషులు

ధర్మానికి గ్లాని కలిగినప్పుడు అనేక అవతారములు ధరించి జగత్తుకు ప్రకటితమై దుష్టశిక్షణ, శిక్షరక్షణ గావించును. ఎవరు పొలములో నారు పోస్తారో వారే సర్వరక్షకులై పంటను ఇంటికి చేరుస్తారు. అదే రీతిగా ప్రతియుగమందు భగవానుడు అవతరించి ఆర్తుల, భక్తుల కాపాడు తున్నాడు. కృతయుగములో దత్తాత్రేయునిగా త్రేతాయుగమున రామునిగా ద్వాపరయుగములో కృష్ణునిగా జన్మించి దుష్టసంహారము గావించు చున్నారు. ఈ కలియుగమునందు దత్తాంశతో శ్రీసాయిబాబా భక్తజనోద్ధర ణకు అవతరించియున్నారు. ఈయన దుష్మలను సహితము ఆదరాభి మానాలతో ఆదరించి, సన్మార్గులుగా తీర్చి దిద్దగల సద్గురువరేణ్యులు.

కలియుగమున మానవులు అధర్మవర్తనులై ప్రాపంచిక సుఖములకు ఆరాటపడుతూ వారు అనేక దుష్కర్మలకు దుశ్చర్యలకు లోనై యాతి బాధలు పడుతూ పరులనుకూడా అనేక యాతిబాధలకు గురిచేయు చున్నారు. వారి సుఖము కొరకు భూతదయ పాపభీతిలేవు. ఆదరణ ఆప్యాయతలు పూర్తిగా కరువయ్యాయి. స్వచింతన స్వలాభాపేక్షతో కాలము గడుపుచున్నారు. దైవ చింతన దైవధ్యానము ఆధ్యాత్మిక ఆలోచన పూర్తిగా మరుగైనాయి. పరలోక శాశ్వత సుఖాల కొరకు దైవ దర్శనము కొరకు ఆశించువారు కనుమరుగైనారు. వారికి మానవ జన్మ విశిష్ఠతను తెలిపి చందార్కులగుటకు తరుణోపాయము గలదని దానికి మార్గమును చూపుటకు ఈ కలియుగమున అవతరించిన మహాపురుషుడే శ్రీసాయి పావనశ్రీసాయి.

భగవంతునికి నామ రూప జన్మకర్మలులేవు. అయినా జన్మరహితు డైనా జన్మనుధరిస్తాడు. అకర్ముడైనా కర్మలు చేస్తాడు, విదేహుడైనా దేహధారియై సంసారములో స్వధర్మాన్ని ఆచరిస్తాడు. ఆయన అనంత

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

తత్వములోని గుణ గణాలను లెక్కించడం అంటే విశ్వంలోని నక్షత్రాలను లెక్కించలేక భంగపడినట్లే. అందుకే దేహధారియై మానవ జన్మనెత్తి సద్గురువుగా భువికి అవతరించిన భాగవతోత్తముడుశ్రీసాయి. సంరక్షణ భారాన్ని తనపై వేసుకుని మానవుల తరింప చేయవచ్చిన చరిత్రకారుడు శ్రీసాయి. ఆ సాధువు సన్నిధి చేరండి ఆయన బోధలను వినండి ఆచరించండి తరించండి.

దత్తావతారములో కొన్ని ప్రత్యేకతలున్నాయి. వారు అశరీరులైనా వారి భక్తులకు భౌతికముగా దర్శనమిచ్చి అనుగ్రహిస్తారు. వారి చరిత్రల పారాయణ చేసినా చాలును వారి అనుగ్రహము పొందుట చాలా సులువు. "గురుచరిత్రపారాయణ" శ్రీసాయి చరిత్ర పారాయణచే అనేకులు అనేక విధములుగా లబ్ధి పొందిన వారున్నారు. దత్తసాక్షాత్కారము పొంది తరించినవారున్నారు.

WWW.MOHANPUBLICATIONS.COM

శ్రీ షిర్డీ సాయీలీలామృతం

రెండవ అధ్యాయము

1. శ్రీసాయిప్రకటన : శ్రీసాయిమొదట ప్రజలకు ప్రకటించబడినది
2. ధూప్ ఖేడా : ధూప్‌ఖేడా సమీపాన చాంద్‌పాటీల్‌కు దర్శనమిచ్చుట
3. నామకరణం : భక్తమహాల్సాపతి ఫకీరుకు "సాయి" యను నామకరణము చేయుట
4. షిరిడీ గ్రామము : అప్పటి గ్రామతీరు
5. పూలతోట : శ్రీసాయి స్వయముగా పూలతోటను పెంచుట
6. బాబావైద్యంవ్యాధులనివారణ: రోగులకు వైద్యముతో సపర్యలు కూడా సలుపుట.

శ్రీసాయి ప్రకటన

శ్రీసాయి ఆయోనిజ సంభవుడు. ఈయన స్వయంభువు అనే చెప్పాలి. వీరిజన్మవృత్తాంతముగాని, జన్మస్థలముగాని, తల్లిదండ్రుల వివరములు గాని ఎవరికి నిర్దిష్టముగా గోచరించలేదు. వీరు మొదటిసారి షిరిడీ గ్రామములోని ఊరు చివర ఉత్తరాన ఒక వేపచెట్టు క్రింద ఒక ముదసలి స్త్రీకి బాలఫకీరుగా దర్శనమిచ్చి ప్రకటింపబడ్డాడు. అప్పటికి ఆ ఫకీరు వయస్సు షుమారు 14,15 సంవత్సరములు మాత్రమే. ఎల్లప్పుడు ధ్యాన నిష్ఠలో పద్మాసనము వేసి కూర్చుని యుండెడివాడు. ఎవరితోను

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

మాట్లాడేవారుకాదు. ఎండా వానలకు చలించక చీకటి వెలుగులను లెక్క చేయక రాత్రింబవళ్ళు ఎలాంటి భీతిచెందక స్థిరచిత్తుడై బ్రహ్మజ్ఞానిగా కనుపించేవాడు. అతని రూపము స్ఫుటముగాను ధృడముగాను ఉండేది. అతని తేజస్సు ముఖములో ప్రస్ఫుటముగా గోచరమయ్యేది. ఆయన దినచర్య వ్యక్తిత్వము ఎవరికి అర్ధము కాలేదు. వర్చస్సు పరిపూర్ణ జ్ఞానిని పోలియున్నది. ఆయన వృత్తాంతము గ్రామస్తు లెవరికి తెలియదు. ఆయన ఆచరించు కఠినదీక్షా తపస్సుకు గ్రామస్తులందరు విస్మయము చెందేవారు. ఇరుగుపొరుగు గ్రామస్తులందరు ఆ బాటనే వెళుతూ ఆ బాలుని దర్శించేవారు. అందరు అతనిని పరిపూర్ణ వైరాగ్యునిగా భావించారు.

షిరిడీ గ్రామదేవత ఖండోబా దేవాలయము ఊరిచివరయున్నది. ఆ దేవునిపై గ్రామ ప్రజలందరకు అపారమైన భక్తి విశ్వాసములు గలవు. ఒకదినము ఖండోబా ఒకవ్యక్తికి పూనికరాగా గ్రామస్తులందరు వ్యక్తిదరి చేరి ఆ చెప్పుకోర్కెలను విని తదుపరి వేపచెట్టు క్రింద నిరంతర ధ్యాన నిమగ్నుడై యున్న ఆబాలఫకీరు విషయము అడిగినారు. ఆ పూనినవ్యక్తి వెంటనే ఒక పలుగు తెప్పించి వేపచెట్టుక్రింద త్రవ్వించగాకొన్ని ఇటుక రాళ్లు కనుపించాయి. తదుపరి బండ తొలగించగా భూగర్భము లోనికి త్రోవ, అందు గుహ కనుపించింది. అందు నేల మాళిగలలో నాలుగు ప్రమిదలు దేదీప్యమానముగా వెలుగుతున్నాయి. అందు సున్నముతో వేసిన గచ్చు, ఒక పీట,గోముఖి, జపమాల కనుపించాయి. భూగర్భములో ఈ బాలుడు 12 సంవత్సరములు తపస్సు చేసినట్లు ఖండోబా తెలిపినది. బాలఫకీరువచ్చి ఇది నా గురు స్థానమని అది నాకు అతి పవిత్రమైనదని చెప్పి బండను యధావిధిగా మూయించినాడు. బాలఫకీరు ఆ వేపచెట్టు 'అశ్వస్థంలా' ఔదుంబరంలా అతి పవిత్రమైఉన్నాడు. అదిమొదలు గ్రామస్తులందరు స్వలాభాపేక్షతోను, వారి కోర్కెలు తీర్చుకొనుటకుగాను అనేక విధముల ప్రశ్నలతో వారిని విసిగింప మొదలిడిరి. ప్రశాంతత కరువై తపస్సు నిమిత్తము బాలఫకీరు కొంత కాలము కను మరుగయ్యెను.

ధూప్‌ఖేడా

ఔరంగాబాద్ జిల్లాలో ధూప్‌ఖేడా అనే గ్రామము కలదు. ఆ గ్రామము చుట్టు గోదావరి ఉపనదియైన "ఎలగంగ" ప్రవహిస్తూ ఉంటుంది.

చాంద్‌పాటిల్ అనే ముస్లిము ఆ గ్రామవాసి, కడుభాగ్యశాలి. చాంద్ పాటిల్ ఔరంగాబాద్ వెళుతుండగా తన గుర్రము తప్పిపోయినది. దానిని రెండు నెలల నుండి వెదుకుతున్నాడు కనుపించలేదు. నిరాశ చెంది గుర్రపు జీనును భుజాన వేసుకొని వెనుతిరిగి వెళుతుండగా మామిడిచెట్టు క్రింద ఒక పొడవైన వ్యక్తి కఫినీ ధరించి తలపైటోపీ చంకలో సట్కాతో నున్న ఒక ఫకీరును దర్శించెను. అతను పోగాకును పొడిచేసి చిలుమును సిద్ధము చేసుకుంటూ చాంద్‌పాటిల్‌ను చూచి పిలిచి జీనుపైనవేసుకుని తిరుగుతున్నావేమి. అని అడిగినాడు ఫకీరు. నా గుర్రము తప్పిపోయినది, రెండు నెలల నుండి వెదుకు తున్నాను కనుపించలేదు అని చెప్పాడు పాటిల్. ఇక్కడే ఎలగంగ ఒడ్డున మేయుచున్నది. అని చెప్పగా వెంటనే వెళ్లి అక్కడ మేయుచున్న తన గుర్రమును చూచి విస్మయుడై ఏమి ఈ వింత ఇక్కడనే అనేక పర్యాయములు వెదికియుంటినే అనిఆశ్చర్య చకితుడై గుర్రముతో మరల ఫకీరు దగ్గరకు వచ్చెను.

ఫకీరు పొగాకు నలిపి చిలుము గొట్టము సిద్ధము చేసికొనుచున్నాడు. ఈ దగ్గరలోనీరు నిప్పు లేవుగదా, చిలుమును ఎలా వెలిగించుకోగలడు అను సంభ్రమాశ్చార్యాలతో పరికించాడు పాటిల్. ఇంతలో తన చేతిలో నున్న సట్కాతో నేలపై కొట్టగా నీరుఊరినది. ఆ నీటితో గుడ్డను తడిపి చిలుము చుట్టుచుట్టి మరల నేలపై కొట్టగా నిప్పుపుట్టినది. ఆ నిప్పుతో చిలుము వెలిగించుకొని తాను తాగి పాటిల్‌ని కూడా తాగమని ఇచ్చినాడు ఫకీరు. ఈ ఫకీరు సామాన్యుడు కాడని, సంకల్ప సిద్ధుడని ప్రకృతిని శాశించగల మహనీయుడని గొప్ప ఆవలియా అని పాటిల్ గుర్తించాడు. వారి చెంతచేరి వారిరూపురేఖలను వారి చర్యలను మనసున స్మరించు కుంటూ వినయవిధేయతలతో సాదరంగా తనయింటికి రమ్మనమని ఆహ్వానించాడు పాటిల్. ఫకీరు ఆయన మాటలను గౌరవించి వచ్చుటకు అంగీకరించాడు. పాటిల్‌తోపాటు వెళ్ళి వారి ఇంట భిక్షచేస్తూ కొంత కాలము అచ్చటనే యున్నారు. పాటిల్ మేనల్లుని వివాహమునకు రమ్మన మని ఆహ్వానించగా ఆయన ప్రార్ధన మన్నించి పెండ్లివారి యడ్ల బండ్లలో పెండ్లివారితో పాటు షిరిడి చేరినాడు. ఫకీరు, షిరిడీ గ్రామము ఆయన పాదస్పర్శతో పవిత్రమైనది. అంత పవిత్రమైన ప్రదేశమగుటచే ఫకీరు సమాధి చెందువరకు షిరిడీలోనే యున్నారు. ఒక జాతి రత్నానికి నిలయ మయింది షిరిడీ.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

నామకరణం

పెండ్లి బండ్లన్నీ షిరిడీగ్రామ పొలిమేరలోనున్న 'ఖండోబాదేవాలయ సమీపానగల మర్రిచెట్టు క్రింద ఆగాయి. పెండ్లి వారందరు ఆ పెండ్లి బండ్లలో నుంచి దిగినారు. తదుపరి ఒక బాల ఫకీరు దిగుటను ఖండోబా దేవాలయ పూజారి భక్తమహల్సాపతి చూచినాడు. ఆ బాల ఫకీరు బ్రహ్మ వర్చస్సును చూచి ఆనందభరితుడై గొప్ప మహానుభావునిగా గుర్తించి "ఆయియేసాయి" (రండిస్వామి) అని ఆదర పూర్వకంగా ఆహ్వానించాడు మహల్సాపతి. సాయి అనగా పరమాత్ముడని బాబా అనగా తండ్రి అని అర్థం. అప్పటినుండి "సాయిబాబా" నామధేయుడైనాడు నామరహితు డైన ఫకీరుకు "సాయిబాబా" అనునామకరణముచేసి మొదట సాయిబాబా అని పిలిచిన మొదటవ్యక్తి భక్తమహల్సాపతి. అప్పటి నుండితాను సమాధి చెందువరకు షుమారు అరువది సంవత్సరములు షిరిడీయే స్థిర నివాసమయినది. ఈకాలములో షిరిడీవదలి ఏప్రాంతమునకు వెళ్ళలేదు. అందుచే షిరిడీ సాయిబాబా అనునామముతో లోకప్రసిద్ధి నొందినారు. మన దేశములలోను ఇతరదేశములలోను తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామివారి దేవాలయములు నిర్మించి సకలవేదోప చారములతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహింపబడుచున్నవి. అదే రీతిగా శ్రీసాయిబాబా దేవాలయములు ప్రతిపట్టణములలోను గ్రామములందు నిర్మించి యధా విధిగా పూజలుసల్పుచున్నారు. ఈయన సర్వవ్యాపకుడు. సర్వాంతర్యామి అన్నికులముల వారికి కూడా ఆరాధ్యదైవము. మీరు ఎక్కడ ఉన్నా ఎంతదూరములోనున్నా మీ చర్యలను గమనిస్తూనే ఉంటాను. మీ శ్రేయస్సు సర్వవిధాల చూచుకుంటాను అన్నారుబాబా. ఆజన్మ బ్రహ్మచారి కారణ జన్ముడు శ్రీ షిరిడి సాయిబాబా.

షిరిడీ గ్రామము

షిరిడీ ఆనాడు ఒకకుగ్రామము. కొద్ది ఇళ్లు మాత్రమే ఉండేవి. ఇప్పుడది ఒక వాణిజ్యకేంద్రము. అదిమహారాష్ట్రలోని అహమ్మద్‌నగర్ జిల్లా కోపర్‌గాంవ్ తాలూకాలో ఉంది. ఆ గ్రామములో శనీశ్వర, విఘ్నేశ్వర, మారుతీ పార్వతీ పరమేశ్వర ఆలయాలు గలవు. గ్రామము చివర గ్రామదేవత ఖండోబా ఆలయము గలదు. ఆ రోజులలో దేవా లయాలలో వేదము ఉర్దూ, అర్బీ, పర్షియన్, భాషలు నేర్పు పాఠశాల

లుండేవి. ఎక్కువ మహమ్మదీయ పాఠశాలలు ఉండేవి.ఆ గ్రామములో రెండు బావులు కలవు. ఒక బావిలో ఊట ఆగిపోయి ఎండిపోయినది. రెండవ బావియందు వాడుకొనుటకు కూడా పనికిరాని ఉప్పునీరు గలదు. గ్రామస్తులందరు నీటి కొరకు కడు ఇక్కట్లుపడుచుండేవారు. దూర ప్రాంతముల నుండి నీరు తెచ్చుకుని కాలము గడుపుచుండెడివారు. బాబా షిరిడీ ప్రవేశించినతరువాత గ్రామస్తుల ఇక్కట్లు గమనించి ఉప్పునీటి బావిలో పూలుచల్లి ఆ నీటిని మధురముగా మార్చినారు. ఆయన మొదట మసీదులోను తరువాత వేపచెట్టు క్రింద ఉండేవారు. మసీదుకు వచ్చిన తదుపరి సమాధి చెందువరకు అక్కడనే యున్నారు. ఆయన ఎల్లవేళల ధునిప్రక్కన నున్న స్థంభమునకు అనుకుని మౌనముగా ధుని ప్రక్క చూచు చుండెడివారు. సాయితరచుగా రాత్రి సమయాలలో పఖీరు చావళ్లకువెళ్లి కాళ్లకు గజ్జకట్టి మధురముగా పాడుతూ తన్మయ త్వంతో తకియా ఆడేవారు. చేతులతో అనేక భంగిమలు చేస్తూ ప్రకృతి శక్తులకు సందేశ మిచ్చుచున్నట్లు ఉండెడిది. వారి మౌన చర్యలు అర్థము కావు. ప్రతిచర్య ప్రజాక్షేమమునకే సల్పెడివారు. అప్పుడప్పుడు ఆచర్యలలో పరమానంద భరితులయ్యేవారు. ఆయన ఆనందపరవశత్వాన్ని చూచి భక్తులు కూడా తన్మయత్వము చెందేవారు ఆమూర్తిని చూస్తూ భక్తులు, భగవంతుని దర్శన భాగ్యము కలిగినంత ఆనందపరవశులయ్యేవారు వారి ఆనందానికి ఆవదులుం దేవికావు.

శ్రీసాయిబాబా ఒక మసీదులో స్థిరనివాస మేర్పరచుకున్నాడు. బాబా షిరిడీ గ్రామము రాకముందు నుండే దేవీదాస్ అనుయోగి షిరిడీలో నివసిస్తూయున్నాడు. ఆయనతో సాంగత్య ముండేది. ఇద్దరు కలసి మారుతీ మందిరములోను చావడిలోను నివశించేవారు. తదుపరి 'జానకీ దాస్‌గోసాలీ' అను ఇంకొక యోగి షిరిడీవచ్చాడు. అప్పుడప్పుడు బాబాను కలిసి మాట్లాడు చుండెడివారు. అలాగే 'పూణతంబేనుండి' ఒకవైశ్యయోగి పేరు'గంగాగీర్' బాబావద్దకు వచ్చుచుండెడివాడు. బాబాను దర్శించిన తరువాత ఈయన ఒక విశేషమైన మణి,ఆయన పాదము షిరిడీపై మోపుటచే షిరిడీ పుణ్యక్షేత్రమయినది అని చెప్పాడు గంగాగీర్. తదుపరి "ఆనందనాథుడనే యోగి అక్కల్‌కోట కర్ మహారాజుగారి శిష్యుడు బాబాను చూచి, ఈయన ఒక అమూల్యమైన రత్నము సామాన్యునిగా కనుపించుచున్నాడు అని చెప్పియున్నాడు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

పూలతోట

షిరిడీలో ఇప్పుడు సమాధి మందిరమున్న స్థానమున మొదట బాబా ఒక చక్కని పూలతోటను పెంచాడు. తాను అప్పుడప్పుడు దగ్గరలో నున్న రహతాకు వెళ్లివచ్చుచుండెడివారు. రహతానుండి తిరిగి వచ్చు నప్పుడు బంతి,గన్నేరు మల్లెమొదలగు పూల మొక్కలు తెచ్చి నాటినారు.ఆ పూలతోటకు ప్రతి నిత్యం కాలని రెండు మట్టి కుండలతో స్వయముగా బావి నుండి నీరు తెచ్చిపోసి పెంచినారు. ఆ మట్టికుండలు కాల్చని వగుట చేత తెల్లవారు సరికి పగిలిపోయేవి. మరల వామ్మ తాత్యా అనే కుమ్మరి భక్తుడు ప్రతి నిత్యము మరల రెండు కాల్చని మట్టి కుండలు తెచ్చి యిచ్చెడివాడు, మూడు సంవత్సరములు బాబా ఇలా ఆపూలతోటను పెంచి పోషించినాడు.

ఇచ్చటనే బాబా సమాధిగలదు. ఇదియే సమాధి మందిరము. ఈ సమాధి మందిరము భక్తులచే నిరంతరాయంగా దర్శించబడుతూ పూజింపబడుతున్నది.

WWW.MOHANPUBLICATIONS.COM

బాబావైద్యం-వ్యాధుల నివారణ

బాబా షిరిడీ వచ్చిన మొదట రోజులలో వన మూలికలతో వైద్యం చేసేవారు. రోగలక్షణాలను ఇట్లే గ్రహించేవారు ఏ వ్యాధి వచ్చినా వైద్యుని దగ్గరకంటేముందు బాబా దగ్గరకువచ్చేవారు రోగులు. అన్ని వ్యాధులు ఇట్లే నయమ్యేవి. మంచి హస్తవాసిగల ఫకీరు అని పేరు తెచ్చుకున్నారు. ఒక రోగికి కండ్లు ఎర్రబడి పూర్తిగా వాచి చింత నిప్పులయ్యాయి. వైద్యులందరి వద్దకు తిరిగాడు. ఫలితము కనుపించలేదు. ఇంకా రెండు కండ్లువాచి బాధతో సతమతమవుతున్నాడు. వెంటనే బాబా పాదాల నాశ్రయించినాడు. కరుణ కలిగి బాబా జీడిగింజలరసాన్ని కళ్ళలో వేయించి కట్టుకట్టించారు. సహజముగా జీడి గింజలు కంటికి తగిలితే పూర్తిగా కండ్లుపోతాయి. కాని వారి విచిత్రమైన నివారణమార్గాలు విచిత్రంగా ఉంటాయి, వారి ఆదరణ అభిమానముతో వ్యాధులు నివారణ అయ్యేవి వాని కండ్లకు రెండు దినములు కట్టుకట్టి కండ్లపై నీరుపోయించి వారు మూడవ దినము విప్పగా పూర్తిగా తగ్గిపోయినది. కండ్లు స్పష్టంగా కనుపిస్తున్నాయి. అనారోగ్యంతో వచ్చినవారు వారి స్పర్శతోను వారి

దృక్కులతోను వారి చిట్కామందులతో వారి చర్యలతో ఆరోగ్యవంతులై తిరిగి వెళ్లు చుండెడివారు. కుష్ఠువ్యాధులు నయ మయ్యాయి. గుడ్డివారికి దృష్టిప్రసాదించారు. వారి కీర్తి నలుమూలల వ్యాపించింది. భక్తులు ఎల్లవేళల వచ్చి దర్శనము చేసుకుని వ్యాధులు నయము చేసుకుని వారి కోర్కెలు తీర్చుకుని ఆనందముగావెళ్లు చుండెడివారు.

27

బాబా ఎవరివద్ద ఒక్కపైసా పుచ్చుకునేవారు కాదు. దీనులను, దుర్భలులను ఆదరించేవారు. ఒక మంచి వ్యక్తిగా పేరు వచ్చింది. బాబా ఇతరుల కోసమే జీవించేవారు, స్వార్థ,ప్రయోజనం ఎరుగరు.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

శ్రీ షిర్డీ సాయిలీలామృతం

మూడవ అధ్యాయము

1. నీటిదీపాలు : శ్రీసాయి నీటితో దీపాలను వెలిగించుట
2. యోగాలు : ధౌతీ, పోతీ అనే హఠయెగాలు
3. జవహర్ అలీ : కపట గురువు
4. రోహిల్లా పఠాన్: రాత్రింబవళ్లు గొంతెత్తి ఖల్మాలు చదువు చుండేవాడు
5. మొహద్దీన్ మల్లయుద్దం : బాబా ఓడిన తరువాత వేషధారణ ప్రవర్తనలో పలుమార్పులు

నీటితో దీపాలు

బాబాకు దీపారాధన అంటే చాలా ప్రీతి ప్రతి నిత్యము మసీదులో నూనెపోసి చినిగిన గుడ్డ పీలికలతో వత్తులు వేసి వెలిగించేవారు. తెల్లవార్లూ వెలుగుతూ ఉండేవి. ఆ వెలుగులో మసీదు దేదీప్యముగా కనుపిస్తుండేది. నూనెను గ్రామములో నున్న చిల్లర సరుకులు అమ్ము షాపు వర్తకులనుండి ప్రతి నిత్యము తెచ్చేవారు. ఇలా కొంత కాలము జరిగినది. ఒకనాడు వర్తకులందరు ప్రతి నిత్యము ఇది ఏమి అలవాటు అని తలంచి నూనె పోయుటకు నిరాకరించిరి. వారిపై ఎలాంటి ఆగ్రహము చూపించలేదు. ప్రశాంతముగా మసీదుకు వెళ్లి నోటిలో నీరు పోసుకుని పుక్కిలించి డబ్బాలో ఆనోటిలోని నీరు పోసి ఆ నీటిని వరుసగా ప్రమిదలలో పోసి వెలిగించినారు. అంతే ఆ ప్రమిదలన్నియు తెల్లవార్లు దేదీప్యమానముగా వెలిగాయి. ఇది చూచి షావు కార్లు అందరు

విస్తుపోయి పశ్చాత్తాపడి బాబాపాదాలపై పడి క్షమాపణ వేడుకున్నారు. భక్తులయొక్క రాగద్వేషాలను, కామక్రోధాలను దహించి జీవితమును వెలుగుమయం చేయుటయే బాబా ధ్యేయం. అందుకే వారు ప్రతి నిత్యం దీపారాధాన చేశేవారు.

యోగాలు

బాబా ఒకమహాయోగి ఆయనకు తెలియని యోగాలు గాని సిద్ధులు గానిలేవు. ఆయనకు అణిమాధ్యష్ట సిద్ధులు కరతలామలకం. శరీర స్పృహలేక నేను, నాది అనే భావన నశించినవారు. స్వయంభవులైనవారు దేనినైనా సాధించగలరు. వారు దైవాంశ సంభూతులువారు, ధౌతీ, పోతే అనే హఠయోగ ప్రయోగాలు చేయగా, భక్తులు చూచిన వాటిని చెప్పుకుందాం. ఒక్కొక్క దినాన ఎవరకు తెలియకుండా ఏకాంత ప్రదేశానికి వెళ్ళి అక్కడ స్నానంచేసి తనకడుపులోని ప్రేవులన్నిటిని నోటి ద్వారా బయటకు తీసి వాటినన్నింటిని కడిగి శుభ్రంచేసి అక్కడ ఆర పెట్టేవారు. మసీదుకు దగ్గరలో ఒక బావికలదు అక్కడే ఒక మర్రిచెట్టు ఉంది.బావి దగ్గరకు మిట్టమధ్యాహ్నం జన సంచారము లేని సమయాల్లో వెళ్ళి తానే నీళ్ళు తోడుకొని స్నానానికి కూర్చొని తన ప్రేవులను తీసి మేక ప్రేవులను ఆరవేసినట్లు తన ప్రేవులను నేరేడు చెట్టుపై ఆరవేశేవారు. ఈ వింత క్రియను చాలామంది చూచారు. విలక్షణమైన సిద్ధపురుషుడు బాబా.

ఒక్కొక పర్యాయము కాళ్ళు, చేతులు, మొదలైన అవయవాలను శరీరమునుండి వేరుచేసి మసీదులో నేలపై అక్కడక్కడ వుంచేవారు. బాబా శరీరం ఖండ ఖండాలుగా పడియున్న వింత దృశ్యాన్ని చూచుటకు అందరూ వచ్చేసరికి మామూలు శరీరంతో కనిపించేవారు. దీనినే ఖండ యోగమంటారు బాబాకుఉన్న యోగ శక్తులను గురించి ఎవరకు తెలియదు. బాబాకున్న యోగస్థితి గురించి ఎవరికీ అవగాహన లేదు.

జౌహర్ ఆలీ అను కపట గురువు

మొహియొద్దీన్ తంబూలితో కుస్తీపట్టిన ఐదు సంవత్సరముల తదుపరి జవహర్ ఆలీ అనే కపట గురువు అహమద్ నగర్ నుండి తన శిష్యులతో రహతావచ్చి వీరభద్రమందిరమునకు దగ్గరలో నివాస

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

మేర్పరచుకొనెను. ఆ ఫకీరు బాగుగా చదువుకున్నాడు. మృదుమధుర భాషి, ఖురానునంతను వల్లెవేసిన దిట్ట. అవూరి భక్తులు అతనిని సన్మానించి గౌరవించుచుండెడివారు. ఊరి వారి సహాయంతో వీరభద్ర మందిరమునకు దగ్గరగా "ఈద్‌గా" అనుగోడను నిర్మించుటకు పూను కున్నారు. "ఈద్‌గా" అనగా "ఈదులఫితర్" అను పండుగనాడు మహమ్మ దీయులందరూ నిలుచోని ప్రార్థించుగోడయే అది. ఈ కట్టడము విషయ ములోవాదోపవాదాలు జరిగి ఘర్షణలకు దారితీయుటచేత జవహర్ ఆలీ రహతా విడిచి షిరిడీచేరి బాబాతో మసీదు నందు ఉండ సాగెను. అతని వాక్చాతుర్యముతో ప్రజలను ప్రలోభపెట్టి లోబరుచు కొనేవాడు. రానురాను బాబాను తన శిష్యునిగా చెప్పుకొనసాగెను. అతని మాటలకు బాబా ఎప్పుడూ అడ్డుచెప్పలేదు. తాను శిష్యుడై నమ్రతతో వినయ శీలిగా, వినయవిధేయతతో ఎలా నడుచుకోవలయునో అదే రీతిన నడుచుకొనుచు తాను శిష్యునిగా సకల సపర్యలుచేస్తూ గురు శిష్య సంబంధం. మేమో మనకు ఆచరించి చూపించారు. తరువాత గురు శిష్యులిద్దరూ రహతాపోయి అక్కడ ఉండుటకు నిర్ణయించు కున్నారు. శిష్యునిశక్తి గురువుకు అవగతము కాలేదు కాని శిష్యునికి మాత్రమూ గురువుయొక్క శక్తి తెలియును. అయినను ఎప్పుడూ గురు వును అగౌరపరచలేదు. శిష్యధర్మములను వినయవిధేయతలతో పాటించినారు. అప్పుడప్పుడు వారిద్దరు షిరిడీ వచ్చిపోవు చుండెడివారు.

బాబా షిరిడీలోలేనిలోటు భక్తులకు అర్థమయి బాబాను రహతానుండి తీసుకువచ్చుటకు భక్తులు కొందరు వెళ్లి బాబాను రమ్మని పిలిచినారు. ఆ ఫకీరు ముక్కోపి అతడు వచ్చేలోపు ఇక్కడనుండి వెళ్ళండి నన్ను రానివ్వరు అని చెప్పుచుండగా జవహర్ ఆలీ అక్కడకువచ్చి వారిపై మండిపడ్డాడు. తరువాత షిరిడీ ప్రజల వినయ విధేయతలనుచూచి, జాలిపడి గురు శిష్యులిద్దరూ షిరిడీ వచ్చుటకు సమ్మతించిరి. యిద్దరు వచ్చి షిరిడీలో నివాసమేర్పరచుకొనిరి. దేవీదాసు వారికి ముందు నుండి మారుతీదేవాలయములో నుండెడివారు. మంచిమూర్తి మత్వము కల వాడు జ్ఞాని తాత్యాపాటిల్, కాశీనాద్ షంషీ మొదలగువారు ఆయనను గురువుగా భావించి గౌరవించెడివారు. వారు ఒకనాడు జవహర్ అలీని దేవీదాసు వద్దకు తీసుకొనివచ్చిరి. వారి మధ్య వాదోపవాదములు జరిగి

జవహర్ ఆలీ చిత్తుగా ఓడిపోయి తలవంచుకు షిరిడి నుంచి పలాయ నము చిత్తగించి, జైపూర్ వెళ్లాడు.

చాలా కాలము తరువాత మరల షిరిడీ వచ్చి బాబా పాదాల నాశ్రయించి తాను శిష్యునిగా బాబాకు సపర్యలు చేశాడు. తన తప్పు తాను తెలుసుకొని పశ్చాత్తాపపడెను. బాబా శక్తిసామర్థ్యములు వారి విశిష్టత తెలుసుకొనెను.

రోహిల్లా- (పఠాన్)

రోహిల్లా అనే పఠాన్ దృడకాయుడు శరీరపుష్ఠి కలవాడు. చురుకైన వాడు బాబాపై అపారమైన భక్తి విశ్వాసములు కలవాడు, ఎవరినీ లెక్క చేయడు. స్వేచ్ఛగా విహరించేవాడు. బాబా లీలలు విని వారి దివ్యత్వా నికిదాసుడై బాబా చెంత చేరి షిరిడీ నివాసమేర్పరచుకున్నాడు. రాత్రింబ వళ్ళు స్వేచ్ఛగా తిరుగుతూ ఎప్పుడు తోస్తే అప్పుడు గొంతెత్తి, బిగ్గరగా ఖురాన్‌లోని ఖల్మాలను చదువుతుండేవాడు. పై నుండి క్రిందకు ఒక కఫనీ ధరించి ఆవేశపూరితుడై గొంతెత్తి నలుదిశలా మారుమ్రోగేలా కల్మాలను చదువుతూ విచ్చలవిడిగా తిరుగుచుండెడివాడు. కష్టపడి పగలతంతా పనిచేసి వచ్చిన కూలీలకు, కర్షకులకు నిద్రాభంగమయ్యేది. ప్రతినిత్యము ఈచర్యమామూలే అయింది. ప్రజలు సహనము కోల్పోయారు. రోహిల్లాకు చెప్పి చూచారు. కాని ఎవరినీ లెక్క చేయలేదు. సాయి వద్దకు చేరి వారి బాధలను వినిపించుకున్నారు. కాని బాబా ఈ విషయమును త్రోసిపుచ్చుచూ రోహిల్లాకు వంతపాడారు. రోహిల్లా ఎవరిని కొట్టి హింసించుటలేదు, బాధించుటలేదు. అతను అద్వైత ఆవేశపూరితుడు. అతను భార్యవల్ల అనేక బాధలు పడుతున్నాడు. పైగా పూర్వ జన్మ పాపాలు పీడిస్తున్నాయి. అతనికి మానసిక విశ్రాంతిలేదు. తన ఈతి బాధలను అల్లాకు మొరపెట్టుకుంటూ ఖల్మాలు పాడుకుంటూ దానితో కొంత సంతృప్తి చెందుతున్నాడు. అందుచే అతనిని ప్రస్తుతము ఏమీ అనకండి. అతను అల్లాకొరకు ఆక్రోశించే ఆక్రందనలు, చదువు తున్న ఖల్మాలు నాకు మనశ్శాంతిని సుఖాన్ని ఇస్తున్నాయి. అతని దారికి అడ్డు రాకండి. ఖల్మాలను ఎంతో శాస్త్రీయంగా మధురంగా పాడుతూ, మరల ప్రేరణ కలుగగానే "అల్లాహో అక్బర్" అంటూ ఘోషపెడుతూ వెళ్ళేవాడు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

భక్తిగా అనురక్తుడైన వానిని మనము ఎందుకు తరిమివేయాలి. అతని ఆనందాన్ని అనుభూతికి మనము ఎందుకు ఆటంక పరచాలి. అతని భగవత్ స్తుతిని మీరు కూడా శ్రవణానందంగా విని ఆనందించండి. మీకూ శాంతి లభిస్తుంది. ఇక వేరే సాధన ఏమీ అవసరము లేదు. నిష్ఠలు, నియమాలు దీక్షలు అవసరములేదు. శ్రవణంలో రసాస్వాదనాన్ని పొందటానికి శ్రద్ధ, చిత్త, విక్షేపము, విషయాసక్తి విషయకౌసల్యం బుద్ధి మాంధ్యం, ఇవన్నీ ఆటంకాలు, వీటిని మీ దరిచేరకుండా చూచుకుంటే మీకు శ్రవణ రసాస్వాదనానుభూతి కలిగి శ్రవణం సుఖదాయక మౌతుంది" అని బాబా షిరిడీ ప్రజలకు నచ్చజెప్పినారు. మద్భాక్తా యత్ర గాయంతి" నా భక్తులు నా స్తుతిని ఎక్కడ గానం చేస్తుంటే అక్కడనే నుంటాను అన్నాడు పరమాత్మగీతలో. (భగవంతుడైనకృష్ణుడు కూడా గురువైన సాందీపుని వద్ద శిష్యత్వము చేసి, చరణాలను ఆశ్రయించాడు) అనుక్షణము నామస్మరణచేయుండి మనకువ్రతాలు, ఉద్యాపనలు, ఉపవాసాలు అవసరములేదు. ఈ సాయిసద్గురు చరిత్ర శ్రవణం చేయాలి లోభి తనుదాచుకున్న సంపదయే అనుక్షణము జ్ఞప్తిలో ఉంటుంది. అలాగే సాయినాధుని లీలలు హృదయంలో అనుక్షణము స్మరించండి. మానవ జన్మ చరితార్ధమవుతుంది.

మొహిద్దీన్- మల్లయుద్ధం

మొహిద్దీన్ అనునాతడు తమలపాకులు, అమ్ముకొను ఒక చిల్లరదుకాణ వర్తకుడు అతనికి బాబాకు ఏదోచిన్న వివాదమేర్పడి ఆ తగాదా కుస్తీ వరకు దారితీసినది. వారిద్దరు కుస్తీకి తలపడినారు. బాబా ఓడిపోవుట జరిగినది. ఆ సంఘటన ఆయనలో విచిత్ర మార్పుకు గురిచేసింది. మొదట షిరిడీ వచ్చినపుడు ఆకుపచ్చ కఫనీ, ఆకుపచ్చ తలగుడ్డ ధరించి సన్నని మీసముతో దృఢముగా నుండేవాడు. జుట్టు చాలా పొడవుగా పెంచేవాడు. ఆయన చేతిలో సటాకా చిలుముగొట్టము ఉండేవి. ఈ సంఘటన జరిగిన తదుపరి పూర్తిగా మార్పుచెంది పూర్తిగా గుండు చేయించుకున్నారు. తలకు ఒక తెల్లని గుడ్డ కట్టి ఆ గుడ్డను వెనుక ముడివేసి ఆ ముడి ఎడమ భుజముపై ఉండులాగునను పై నుండి క్రిందకు శరీరాన్ని మొత్తాన్ని కప్పుతూ ఒక కఫనీ ధరించారు.

ఆయనకు చినిగిన గోనెపట్టయే. ఆసనము చిలుము, గొట్టము తమ్మిరేకుల డబ్బా మాత్రమే ఆయన ఆస్థి. ఆయన వేషధారణ ప్రవర్తనలో పూర్తిగా మార్పుచేసినారు. అనుక్షణము "అల్లామాలిక్" నామాన్ని స్మరిస్తూ ఉండేవారు. సర్వసంగపరిత్యాగియై నిర్లిప్తంగా సంచరించేవారు.

30

ధునికి ఎదురుగా మౌనంగా ప్రశాంతంగా ధునిని చూస్తూ ఈశాన్య భాగములో గల కొయ్యపై ఎడమచేతినానించి దక్షిణాభిముఖముగా కూర్చునేవారు. ధునిలో అహంకారము, క్రోధము, కోరికలు, దుష్ట భావనలు, అహుతిచేసి "అల్లామాలిక్" భగవంతుడే యజమాని అనుభావనతో భగవంతుని స్మరిస్తూ ఉండేవారు. మసీదులో రెండు గదుల స్థలము మాత్రమే ఉండేది. భక్తులందరు అచటనే బాబాను దర్శించేవారు. 1912లో మసీదుకు మరమ్మత్తులు చేయించారు.

క్రోధాలు, కార్పణ్యాలు, తగవులు, తన్నులాటలు వీనికి మనము లోనైతే జీవితమంతయు వాటితో కృంగిపోతుంది. ఈ నశింపు భగవంతుని అన్వేషణలో దేహము నశించి పోయినా పరవాలేదు మరు జన్మ కయినా ఫలితము దొరుకుతుంది. ప్రతి జీవిలోను పరమాత్ముడున్నాడు. అలాగే ఎదుటి జీవిలోను ఆ పరమాత్ముడున్నాడు. అందుచే ఎదుటవారిని హింసించిన తగవులాడిన తనను తాను హింసించుకున్నట్లు అను సందేశమే ఆయనది.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

శ్రీ షిర్డీ సాయిలీలామృతం

నాల్గవ అధ్యాయము

1. పండరీప్రయాణం : చందోర్కర్‌కు పండరీనాధుని దర్శనం కలిగించుట
2. గౌలిబువాఅభిప్రాయం : బాబాపండరీనాధుని అవతారమేయని చెప్పుట
3. కొలిమినుండిబిడ్డనుకాపాడుట: తనచేతులను కాల్చుకుని, కొలిమి నుండిబిడ్డను కాపాడుట
4. బాబా చర్యలు-ప్రవర్తన : ఆర్తుల ఆదరణ-సలహాలనిచ్చి-ప్రసాదాలు,డబ్బులు, భక్తులకు పంచుట
5. గంగాజల దర్శనం : దాసగుణ్‌మహారాజ్‌కు గంగాజలం తెప్పించి చూపుటకు.
6. కుక్కరూపమున దర్శనం: తార్కడ్ బార్య వేసిన రొట్టె తినుట

పండరి ప్రయాణం

ఖాండేషులోని నందూరుబారలో మమల్తాదారుగా నానాసాహెబ్ చందోర్కర్ పనిచేయుచున్నారు. వారు బాబాకు పరమ భక్తులు అయనను ఆ గ్రామము నుండి పండరీపురమునకు బదిలీ చేసినారు. పండరీపురము భూలోకవైకుంఠము ఆ పుణ్యక్షేత్రమునకు బదిలీయగుటచే నాతడు గొప్ప ధన్యుడయ్యానని తలంచినాడు. ముందుగా షిరిడీపోయి బాబా దర్శనం చేసుకొని, వారి అనుమతినిపొంది, తదుపరి పండరీపురము పోయి ఉద్యోగములో ప్రవేశిద్దాము అని బయలుదేరినాక నానా షిరిడీ వచ్చేసరికి

మసీదులో మహల్సాపతి, అప్పాశిందే, కాశీరాములతో ఇలా చెప్పి పాట పాడించు చుండెను "నేను పండరీపోవలెను నేనొక్కడినేని వశించవలెను. అదియే నా ప్రభువు యొక్క ధామము" అని పాడించెను. ముందుగా నానా కార్యక్రమ వివరము నెరింగి అతని మానసిక స్థితిని గ్రహించి షిరిడీవచ్చు సంగతి తెలిసి, నానా మెట్లు ఎక్కు సమయానికి ఆ పాటలో అనుమతిని ప్రసాదించినారు. నానాసాహెబ్ కుటుంబ సమేతంగా బాబా పాదాలపై వ్రాలి నమస్కారం చేసుకుని ఆనందించారు.

గౌలిబువా అభిప్రాయము

గౌలిబువా 95 సంవత్సరముల వయోవృద్ధుడు. పాండు రంగ భక్తుడు పాండు రంగని స్మరణముతో జీవించువాడు ప్రతి సంవత్సరము 8 మాసములు పండరీపురమునందును నాలుగు మాసములు గంగానది ఒడ్డున యుండెడివాడు. అతని సామాను మోయుటకు ఒక గాడిద, తోడుగా ఒక శిష్యుడు మాత్రము అయన వెంట యుండెడివారు. పండరీ యాత్ర అయిన తరువాత శ్రీ షిరిడీ సాయిబాబాను దర్శించెడివాడు. బాబాను తదేక దృష్టితో చూచుచూ ఈయన పండరీనాధుని యవతారమే అని నిర్ధారించుకున్నాడు. పాదాలకు నమస్కరించి వారిని పాండురంగని అవతారముగా భావించి సకలోపచారములతో పూజించినాడు.

కొలిమినుండి బిడ్డను కాపాడుట

1910వ సంవత్సరములో దీపావళి పండుగ దినాన ఘన ఘనా మండుచున్న ధుని ముందు నిశ్చలంగా కూర్చొని తదేక దీక్షతో చూస్తూన్న బాబా అగస్మాత్తుగా తన చేతులను ధుని మంటలో నుంచారు. భక్తులందరు చూచి గాబరాతో పరుగెత్తి మంటల నుండి వారి చేతులను తొలగించివేశారు. ఇదేమీ బాబా మీ చేతులను మీరు స్వయంగా కాల్చుకున్నారేమి అడుగగా

ఒక స్త్రీ ఒడిలో బిడ్డ నెత్తుకుని కొలిమి ఊదుతున్నది. భర్త లోపలనుండి పిలువగా కొలిమి శబ్ధములో మొదట కేకవినిపించలేదు. మరల గట్టిగా పిలిచన భర్త కేక విని ఒడిలోనున్న బిడ్డను మరచి లేవగా బిడ్డ జారి కొలిమిలో పడబోవగా ఆ మంటలకు నా చేతి నడ్డుంచి ఆ బిడ్డను మంటల నుండి కాపాడినాను. నా చేతులు కాలినా ఫరవాలేదు. పసికందు

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

మంటల నుండి రక్షింపబడ్డాడు అని శలవిచ్చారు బాబా. ఈ విషయము నానాసాహెబ్ చందోర్కర్‌కు తెలిసి వెంటనే ఘనవైద్యుడైన "పరమానంద్‌ను" తీసుకొని పట్టణము నుండి వచ్చినాడు. కాని బాబా నాకు మందు అవసరములేదు అని చేతులను వైద్యునికి చూపించలేదు. బాగోజి షిండే (అనుకుష్ఠురోగి) అనునాతడు కట్టు కట్టినాడు. ఇక నాకు మందులు అవసరములేదు. అల్లాయే తమవైద్యుడు నాకు ఎలాంటి బాధలు లేవని చెప్పి ఆ వైద్యుని పంపివేసినాడు.

అదేమి సంబంధమో అనురాగమోగాని ఆ ఆప్యాయత ఎవరికి తెలియదు. బాబా సమాధిచెందువరకు ప్రతినిత్యము భాగోజీ షిండేచేత పుండుమానినా, గాయము లేకపోయినా నేతితో దోమించుకు కట్టు కట్టించుకునేవారు. భక్తుని అభీష్ఠమును కాదనలేక శిష్యుడు చేయు సపర్యలను ఆనందముగా స్వీకరించేవారు.

బాబా లేండీకి పోవునపుడు భాగోజీషిండే గొడుగు పట్టుకొని వెంట నడిచేవాడు. కుష్ఠురోగముచే శరీరమంతయు చీము కారుచున్నను కంపు కొట్టుచున్నను అతనికి శరీరము బాధలెన్నియున్నను వారి సేవలో అన్నీ మరచి ఎంతో ప్రశాంతంగా సంతోషంగా జీవించేవాడు. బాబా సేవ చేయువారిలో ఇతడే మొదటివాడు.

బాబా చర్యలు- ప్రవర్తనలు

బాబా ధృడకాయుడు స్ఫురద్రూపి, బ్రహ్మవర్చస్సు, ముఖమున ప్రస్ఫుటముగా గోచరించు మహనీయుడు అవేయవ్యక్తిత్వ సంపన్నుడు.చిద్విదానందమూర్తి అయిన బాబా ప్రవర్తన అప్పుడప్పుడు చాలా విచిత్రంగా ఉండేది. ఒక క్షణంలో విపరీతమైన కోపంతో కన్ను లెర్రబడినొసలు ముడిపడి కోపోద్రిక్తుడై భక్తులకు భయమును కల్పించెడివారు. మరుక్షణము ప్రశాంతచిత్తడై గంభీర భావంతో ప్రకటింపబడేవారు. భక్తులనందరను పేరు పేరున పలుకరించి ఆదరించేవారు అంతలో వారిని కోపగించుకునేవారు. చేతులతో ఏదో భంగిమలు చేస్తూ దిక్పాలకులను నవగ్రహములను శాసించు సూచనలు చేస్తున్నట్లు తోచేది అలా తిరిగేవాడు. అందరు ఆయననుఒక పిచ్చి ఫకీరు అనుకునేవారు. వారి చర్యలు, క్రియలు వింత వింతలుగా

నుండును. ఈ మసీదులో చేయు చర్యలకు సంఘటన పొంతన లేకపోయినను ఈ అనంత విశ్వంలోని ఏదో ఒక సంఘటనకు ప్రతిచర్య ఫలితములై యుండవచ్చును. అవిమనకు అగోచరములు అందుచే మనకు వింతగా విచిత్రంగా తోచుచున్నవి. వయసులో తనకంటే పెద్దవారయిన స్త్రీలనందరిని అమ్మా అనిపిలచేవారు. పురుషులను అని బాపూ, బాయి అప్యాయంగా పలుకరించేవారు. అందరి మనసుల ఆకట్టుకున్న మహనీయుడు.

మసీదుచేరిన ఆర్తులు ఎవరైనా తన చెంత చేరగానే వారి మనో భావాలను గ్రహించి వాటికి పరిష్కారమార్గమును సునిసితముగాను, సుస్పష్ఠముగాను ఒక్కో పర్యాయము వ్యంగ్యముగాను సమాధానము తెలిపెడివారు. ఆ సమస్యతో వచ్చినవారికి సులభముగా అర్ధమయ్యేది. పరిష్కార మార్గము గోచరమయ్యేది. తతిమా భక్తలకు అంత వివరముగా అర్ధమయ్యేదికాదు. ఏ భక్తుల కొరకో ఈ విషయములు తెలుపుచున్నారు అని భక్తులు గ్రహించేవారు వారి ఇక్కట్లను బాపి వారికి మోక్షప్రాప్తి కలిగించుటయే వారి ధ్యేయం.

తెల్లని వస్త్రములనే ధరించేవాడు. పగలు నిద్రించేవారుకాదు. పిల్లలను చనువుగా దగ్గరకు తీసి వారితో ఆడుతూ పాడుతూ ముద్దాడేవారు. వారముల తరబడి గుడ్డలను విప్పేవారు కాదు. నెలకొకసారి స్నానము చేసేవారు. అయినా చాలా పరిశుభ్రంగా ఉండేవారు. చెప్పులు వేసుకొనేవారు కాదు. బాబాకు కోపము లేదు కాని ప్రదర్శించేవారు భక్తుల భావనలు సరిదిద్దుటకొరకే ఈ చర్యలన్నీ. కోపము వస్తే 10 అడుగుల దూరములో నున్న వారిపైకి కర్రలను, ఏది దొరికితే అది విసిరేవారు.అది తగిలితే ప్రాణములు పోతాయి కదా అని భక్తులు ఎవరైనా బాబాను అడిగితే నేను పొమ్మనంది ఆ ప్రాణముపోదు. ఎవరు చనిపోరు అది అంతయు నేను చూచుకుంటాను అని సమాధానమిచ్చేవారు బాబా.

అక్కడకు అమ్మటకు వచ్చిన అరటి, నేరేడు, చెరకు మొదలైన పండ్ల బుట్టలన్నీ డబ్బులిచ్చి కొనేవారు. వెంటనే వాటినన్నిటినీ భక్తులకు తృప్తిగా పంచిపెట్టేవారు. అరటి పండ్లను పంచి గుజ్జును భక్తులకిచ్చి అరటి పండు చిలకల (తొక్కలు) తాను స్వీకరించేవారు. వారీలీలలు

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

అద్భుతములు. మధ్యాహ్న హారతి అయిన తరువాత మసీదు గోడ అంచువరకు వచ్చి ఎంతో ప్రియంగా భక్తులను పలుకరిస్తూ ఊది వారి నొసట తన బొటన వ్రేలతో బొట్టు పెట్టేవారు. గుప్పెళ్ళతో ఊది వారికి ఇచ్చేవారు. భక్తులపై అపారమైన ప్రేమఉండేది. మనిషి మనిషిని పలుక రించి ఇండ్లకు వెళ్ళి భోజనములు చేయండి అనిచెప్పి పంపేవారు.

సరుకుల కొరకు తానే సంచితీసుకుని స్వయంగా వెళ్లి తెచ్చుకొనేవారు సరుకులను బాగా పరిశీలించేవారు నాణ్యతచూసి బేరమాడేవారు. తగిన ధర చెల్లించి కొనేవారు. కొనుగోలు విషయంగా చాలాఖచ్చితంగా ఉండే వారు అయితే డబ్బు చెల్లించే విషయంలో వర్తకులు ఐదు చెబితే పది ఇచ్చేవారు. తన పనులు తానే చేసుకునేవారు ఎవరినీ కోపగించుకొనే వారు కాదు. ఇదే బాబా నిజతత్వం కనీసం ధునిని కూడా తానే మూడు వంతులు స్వయంగా నిర్మించుకున్నాడు. మహమ్మద్ మట్టి సున్నం పేడా నీరు కలిపి మాల్ తయారుచేయగా బాబా టాపీ పట్టుకుని ఇటుకలతో గోడను కట్టి దానికి సున్నం కొట్టారు. మసీదు నేలను స్వయంగా ఆవు పేడతో అలికేవారు మొదట్లో లంగోటా కఫనీలను తానే కుట్టుకునేవారు. వంట వండు సమయాన మరుగుతున్న కుండీలో తన చేతిని పెట్టి వంటకాన్ని కలియబెట్టేవారు. ఇది వారి అద్భుతలీల, కాని చేయికాలిన చిహ్నమెక్కడా కనుపించదు. పప్పు ధాన్యాలను తానే స్వయంగా ఏరి శుభ్రం చేసి రోటిలో రుబ్బి రోటీలు తయారుచేసి అందరికి పంచేవారు, గారెలను కాలుతున్న నూనె బాండీలో వేసి తీసేవారు.

బాబా చేతి ప్రసాదం లభించాలంటే ఎంతో పుణ్యం చేసుకుని ఉండాలి.ఆయన కర స్పర్శ తగిలిన ఒక మెతుకైన తింటే బాహ్య, అంతర్గత, సుఖ, శాంతులు, లభిస్తాయి. జీవితం సార్థకమవుతుంది. భక్తులు తెచ్చిన అన్ని రకాల ప్రసాదాలను కలిపేసేవారు. ఆ ప్రసాదాన్ని ముందుగా ఈశ్వరార్పణం చేసేవారు. తరువాత నానాకు శ్యామాకు ఇచ్చేవారు.

భక్తులందరికి కడుపునిండా తినిపించేవారు. రకరకాల పదార్థాలను అతి రుచిగా తయారుచేసి భక్తులందరికి వడ్డించేవారు. బాబా ప్రసాదంలో ఊరగాయలు, అప్పడాలు, రకరకాల కూరలు, మజ్జిగ, పెరుగుఉండేవి. ఎవరు ఏదితినాలనుకుంటే వారికి బాబా ప్రేమతో తృప్తిగా తినిపించే

వారు. మామిడిపండ్ల రసాన్ని ప్రేమమీరవడ్డించే వారు. నానాసాహెబ్ నివెూర్కర్, మాధవరావ్ దేశ్ పాండేను ప్రతిరోజు వడ్డనకు వినియోగించేవారు. బీర్‌సార్ అనే బియ్యపు అన్నము సువాసనలు వెదజల్లేవి జాజిమొగ్గల్లా మెతుకులుండేవి.

అన్నము పైన బంగారము రంగులో కందిపప్పు వరన్‌పోసేవారు దాని మీద పెద్ద గెరిటెడు నెయ్యి గుమ్మరించి ఆ అన్నాన్ని అందరికీ పెట్టేవారు. శేమ్యాను భోజనముతో వడ్డించేవారు. ప్రతిదినము ఒక పండుగలా ఉండేది. "హరిరన్నం హరిర్భోక్త" హరియే అన్నం హరియే భోక్త వడ్డించేవారు నిజంగా ధన్యులు భోజనం చేసేవారు మరీ ధన్యులు భోజన ప్రదాతలు ధన్యాతి ధన్యులు.

మహల్సాపతి, అప్పాజోగ్లీ,కాశీనాథ్‌లు ఈ ముగ్గురే మొదటగా ప్రతినిత్యము ఆయనను దర్శించుకునేవారు.

గంగాజలం-దర్శనం కలిగించుట

గాలిబువా అనే పాండురంగ భక్తునకు పండరినాథునిగా దర్శనమిచ్చి వారి మనోవాంఛను తీర్చి సంతుష్టలు చేసినారు బాబా

దాస్‌గుణ్ మహారాజు ఒకనాడు బాబా సన్నిధిచేరి పవిత్రగంగా, యమునా నదుల సంగమస్థానంలో స్నానమాడితే పాపపరిహారమై పునీతు లౌతారని శాస్త్రాలు చెబుతున్నాయి. గదా కనుక మీరు అనుమతిస్తే ఆ పవిత్ర నదులలో స్నానమాడి వస్తాము అని అనుమతికోరినాడు. బాబా ఒక చిరునవ్వు నవ్వి అన్ని ప్రయాసలకోర్చి అంతదూరము ఆ సంగమ స్నానముల కొరకువెళ్ళవలెనా మీరు అంతఃకరణ శుద్ధిగా తలచుకుంటే ఇక్కడ గంగాజలాలు లభిస్తాయి. స్నానంచేసి తీర్థం స్వీకరించి తరించండి అని తన కాలి బొటనవ్రేలును నేలపై నొక్కగా అచటనే పవిత్ర గంగాజలం ఉద్భవించింది. విస్మయులై బాబా పాదాలకు నమస్కరించి ఆ జలంలో స్నానమాడి తీర్థం స్వీకరించి సంతుష్టులయి నారు.

అలహాబాదు దగ్గరలోనున్న గంగా యమునా సరస్వతీ నదుల సంగమస్థానం చేరాలంటే అనేక వ్యయప్రయాసలకోర్చి చేరవలసి వస్తుంది. ఆనాడు ప్రయాణ సౌకర్యములు కూడా లేవు. కాశీలాంటి పుణ్యక్షేత్రాలు దర్శించాలంటే "కాశీకిపోయినవాడు కాటికిపోయినవాడితో

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

సమానం"అనే సామెత ఉండేది. ప్రయాణసౌకర్యములు లేక అడవులు, కొండలు దాటి కొన్ని వందల మైళ్ళ ప్రయాణం చేయవలసివచ్చేది. అందుచే తిరిగి వచ్చుట దుష్టసాధ్యమనేవారు. మనము పరిశుద్ధమైన మనస్సుతో నిర్మలత్వంతో తలచినంత మాత్రాన ఆ పుణ్యక్షేత్ర దర్శనం కలిగించేవారు. పరిశుద్ధమైన మనస్సునందు సాక్షాత్ భగవంతుడు కాపురముంటాడట, గురుదేవులే తీర్థములవంటివారట. వారు చరించిన ప్రదేశములే పుణ్యక్షేత్రములట.

కుక్కరూపమున దర్శనము కలిగించుట

మండుటెండలో రొప్పుతూ ఒకనాడు ఒక సందర్భములో ఆకలితో నకనకలా డే కడుపుతోనున్న ఒక కుక్క నీయింటికి రాగా నీవు తినబోవు రొట్టె నొకదానిని వేసినావు నా ఆకలి తీర్చినావు నాప్రాణాలు కాపాడి నావు. ఆ రొట్టె చాలా రుచిగా ఉంది. నా ఆకలి తీర్చావు తల్లీ అని అప్పుడే మసీదుకు వచ్చి కూర్చొనబోతున్న తార్కాడ్ సతీమణితో అన్నారు బాబా. ఆమె నిర్ఘాంతబోయింది. రొట్టె ఏమిటి, ఆకలి తీర్చడమేమిటి ఆయనకు నేనేమీ పెట్టలేదే ఈ చిత్రమేమి? నేనే ఇతరులపై ఆధారపడి డబ్బిచ్చి భోజనము చేయుచున్నదానను అని ఆలోచించుచుండగా ఆమె భోజనము చేయునపుడు కుక్క వచ్చుట రొట్టె వేయుట జ్ఞప్తికి వచ్చింది. బాబా నన్ను ఈ రూపంలో పరీక్షించినాడా అని తలచగానే కనుల వెంట నీరుకారాయి. ఆ నీటితో బాబా పాదాలనభిషేకించి మనసారా స్మరించి చరితార్థురాలైంది.

సర్వజీవుల సమానత్వాన్ని నిరూపించారు. భూతదయ అవసరమని అది మీ జీవితగమ్యాన్ని మార్చి భగవంతుని సన్నిధి చేర్చగలదని సందేశ మిచ్చారు.

ఎవరయితే సర్వప్రాణులలోను నన్ను చూచుచున్నారో వారే నా నిజమైన భక్తులు. అని పలికేవారు.

"మమాత్మా సర్వభూతానాం" సర్వప్రాణులయందు పరమాత్మను దర్శించుట సృష్టిమొత్తము పరమాత్ముని లీలగా గ్రహించుటయే ఆత్మా, సాక్షాత్కరమునకు ఉత్తమమార్గాలు.

శ్రీ సద్గురు సాయినాథాయనమః

శ్రీ షిర్డీ సాయీలీలామృతం

అయిదవ అధ్యాయము

1. బాబా పాదుకల ప్రతిష్ఠ	:	సాయి మొదట కాలిడిన ప్రదేశం ఆయన పాదుకల ప్రతిష్ఠ
2. మసీదు మరమ్మత్తులు	:	గోపాలరావు గుండ్ మసీదుకు మరమ్మత్తులు చేయించుట
3. నానావళి ఉన్మాధ భక్తుడు	:	బాబాను ఆసనము నుండి లేపి తాను కాసేపు కూర్చుండి వెడలిన ఉన్మాదభక్తుడు
4. శ్రీరామనవమి పండుగ	:	జగధీశ్వర్,భీమా అనుభక్తులు ప్రారంభించినారు
5. ఉరుసు అను పండుగ	:	గోపాలరావు గుండ్ అను భక్తుడు ప్రారంభించినాడు
6. చందనోత్సవము	:	అమీర్ శక్కర్ ప్రారంభించినాడు బాబామతము
7. యజ్ఞాలు	:	సంసారులు నిర్వహించవలసిన విధులు
8. బాబా అనుమతి	:	తాత్యాకు,విదేశీయుడుకి, బాబా ప్రయాణము వలదని చెప్పిననూ వెళ్ళుట

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

బాబా పాదుకల ప్రతిష్ఠ

అక్కల్‌కోట మహారాజు భక్తుడైన "భాయికృష్ణజీ" షోలాపూర్ జిల్లాలోని అక్కల్‌కోట, గ్రామమునకు పోయి మహారాజుగారి పాదుకలు పూజించి రావాలని తలంచాడు.ఇంతలో అతనికి కలలో అక్కల్‌కోట మహారాజు దర్శనమిచ్చి "నేను ప్రస్తుతముషిరిడీలో యున్నాను అక్కడకు వెళ్ళి పూజలు జరుపుకొనుము అని చెప్పి అంతర్ధానమయినారు. వెంటనే భాయీకృష్ణజీ బయలుదేరి షిరిడీవెళ్లి గోవిందకమలాకర్ మొదలయిన నలుగురు భక్తులతో సంప్రదించి వారి ప్రమేమంతో బాబా మొదటకాలిడి తపస్సు చేసినస్థలం గుర్తుగా వేపచెట్టుక్రింద పాదుకలను ప్రతిష్ఠించుటకు నిర్ణయించినారు. సాయిబాబాయే అక్కల్‌కోట మహారాజని గుర్తించి బాబా అనుమతితో 1912వ సంవత్సరమున శ్రావణమాసంలో పర్వ దినాన ఈ కార్యక్రమము జరుపనిశ్చయించినారు. ఖండోబా మందిర ములోనున్న ఉపాసనీ మహారాజ్‌తో ఈ పాదుకల నమూనాను తయారు చేయించినారు. ఉపాసినీ మహారాజ్ వ్రాసిన ఈ క్రింది శ్లోకము పూల పళ్లెరము ఒకశంఖము ఒక మనిషి చిత్రము చెక్కబడి ఒక రాతిపై బాబా పాదుకలను ప్రతిష్ఠించుట జరిగినది.

ఈ పాదుకలను పాస్కాసేఠ్ అనే వర్తకుడు పంపిన రు.25/-లతో రూ.100/- కలిపి ఈ కార్యక్రమము నిర్వహింపబడ్డది. ఈ పాదుకలను జి.కే.దీక్షిత్ అను భక్తుడు ఉదయము 11గంటలకు సిరస్సుపై నుంచుకుని ఉత్సవముతో బాజాభజంత్రీలతో అతివైభమువగా ఊరేగిస్తూ ఖండోబా దేవాలయమునుండి ద్వారకామాయి వరకు వెళ్లి అక్కడ ఆ ప్రదేశమున ప్రతిష్ఠించినారు.

శ్లో॥ సదా నిమ్బ వృక్షస్య మూలాధి వాసాత్
సుధా స్రావిణిమ్ తిక్త మప్యప్రియంతమ్
తరుమ్ కల్పవృక్షాధికమ్ సాధయంతమ్
నమామీశ్వరం సద్గురుం సాయినాథం

శ్లో: ఎప్పుడూ వేపచెట్టు నీడలో ఉండేవాడు,అమృతము జాలువారే వాడు. వేపలోని చేదుగుణాన్ని అణచివేసినవాడు, కల్పవృక్షానికి గర్వభంగం చేసినవాడు సాక్షాత్తు ఈశ్వరుడు అయిన సద్గురు సాయినాథు నకు నమస్కరిస్తున్నాను.

ఉపాసనీబాబా: బాబా శిష్యులలో ఉపాసనీబాబా ఒకరు ఆయన పూర్వనామం కాశీనాథ్, ఆయనను ఖండోబాదేవాలయంలో ఉండమని బాబా ఆదేశించినారు. ప్రతి నిత్యం తాను వంట చేసుకుని దానిని తీసుకుని బాబా వద్దకు వెళ్ళి నైవేద్యం సమర్పించి తదుపరి ఆయన భుజించేవాడు. ఒక దినాన ఆయనను ఒక నల్లకుక్క అనుసరించగా దానిని తరిమికొట్టి బాబా దగ్గరకు వెళ్ళగా ఇంతదూరం వచ్చావెందుకు నేను అక్కడకు వస్తే నన్ను తరమినావు అందుచే నేను తినను అన్నారు. మరునాడు వంటచేసుకుని వచ్చే సమయానికి కుక్క కనిపించలేదు. ఒక బిచ్చగాడు ఆకలితోరాగా అతనిని గద్దించాడు. బాబా వద్దకువెల్లగా ఆకలితో వస్తేనన్ను తరిమినావు నీ నైవేద్యం నాకువద్దు అన్నారు. **సర్వ ప్రాణులయందు నేను నిండియున్నాను** సర్వజీవులను ఆదరించమని బాబా బోధించి నిదర్శనం చూపించాడు.

మసీదు మరమ్మత్తులు

ఉరుసు ఉత్సవములు, ప్రారంభించిన విధముగానే మసీదుకు కూడా మరమ్మత్తు చేయించాలని ఆలోచన గోపాలరావు గూడ్‌కు కలిగినది. అతడు పరుపు రాళ్ళు తెప్పించి పరచుటకు బాబా అనుమతి కోరగా అనుమతి లభించలేదు.బాబాకు మొదట మసీదుకు మరమ్మత్తులు చేయుట కిష్టములేదు. భక్తమహల్సాపతి ప్రయత్నాల ఫలితంగా ఎటులనో బాబా అనుమతి పొందాడు. బాబా చావడిలో పడుకొను ఒక రాత్రిలోమసీదులో చక్కగా రాళ్ళు పరిచినారు. అప్పటి నుండి బాబాగోనే పట్ట తీసివేసి చిన్న పరుపుపై కూర్చునేవారు. కాకాసాహెబ్ మసీద్‌పై కప్పు వేయదలచి ఎంతో ఖర్చు పెట్టి ఇనుప స్థంభములను తెప్పించినాడు. రాత్రివేళ అందరూ శ్రమించి స్థంభముల నాటినారు. ప్రాతః కాలమున బాబా చావడి నుండి వచ్చి కోపముతో వాటిని పెకిలించివేసినారు. ఒక దినము కోపము మితిమీరి ఒక చేత స్థంభమును రెండవ చేత తాత్యాపాటిల్ మెడ పట్టి తాత్యాతలపాగను తీసి అగ్గిపుల్లతో నిప్పంటించి ఒక గోతిలో పారవైచి నారు. ఈ చర్యకు అందరు భయకంపితులయిరి. బాబా తన జేబునుండి ఒక రూపాయిని తీసి అటు విసిరివేసెను. ఇంతలో భాగోజీషిండే కొంతధైర్యము వహించి ముందుకు పోగా అతనిని ప్రక్కకు

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

త్రోసినాడు. మాధవరావు సమీపించగా రాయి విసిరెను. కొంతసేపు అయిన తరువాత శాంతించి ఒక నగిషీ జరీపాగాను కోని తాత్యాకు ప్రత్యేకముగా సత్కరించినారు. కోపము పూర్తిగా తగ్గి అందరు భక్తులతో ప్రేమగా మాట్లాడమొదలిడినారు.

బాబా చేయు ప్రతిచర్య చాలా చిత్రాతిచిత్రంగా వుంటాయి. అన్ని చర్యలు భక్తుల యోగక్షేమములకొరకే నిర్వహింపబడతాయి. ఆవిష ఘడియలకు తగు చర్యలే అవి.

నానావళి ఉన్మాద భక్తుడు

షిరిడీ గ్రామములో నానావళి అనే ఉన్మాద భక్తుడు ఒకడు ఉండే వాడు. అతడు బాబా సన్నిధిలో నుండి అప్పుడప్పుడు ఆయన పనులను చక్కబెట్టు చుండెడివాడు. ఒక దినము బాబా కూర్చున్న ఆసనము వద్దకుపోయి ఇది నా ఆసనము మీరు లేచిపోండి అని గద్దించాడు. ఈ చర్యకు భక్తులంతా విస్తుపోయినారు. ఇంతలో బాబా తన గద్దెనుండి లేచి అతనికి ఆస్థానమిచ్చినారు. అతడు కొంతసేపు ఆసనముపై కూర్చుండిలేచి బాబాపాదాలకు సాష్టాంగ నమస్కారము చేసి వెడలిపోయి నాడు. నానావళి బాబాను అమితముగా ప్రేమించేవాడు. బాబాను తన ప్రాణముల కంటే మిన్నగా చూచుకొనేవాడు. బాబా సమాధిచెందిన తరువాత పదమూడవ రోజున దేహత్యాగం చేసిన భక్తవత్సలుడు.

శ్రీరామ నవమిపండుగ

హిందువులకు శ్రీరామ నవమి పండుగ ఎంతోప్రాముఖ్యమైనది. 1912వ సంవత్సరము నుండి ప్రతి సంవత్సరము ఈపండుగ జరుప నిర్ణయించబడింది. ఉత్సవములు ప్రారంభించగానే రాధాకృష్ణమాయి ఒక ఊయలను తెప్పించి బాబా ఆసనము ముందు వ్రేలాడదీసినది. భీష్ముడు కథాగానము చేయుటకు సంసిద్ధుడాయెను. మహాజని హార్మోని యంచేత బూనెను. అప్పుడే లెండీ నుండి మసీదుకు వచ్చిన బాబా ఇదంతా చూచి మహాజనిని పిలిచి ఇక్కడ ఏమి జరుగుచున్నది. ఊయల నెందుకు కట్టిరి అని అడిగినారు. ఈ దినము శ్రీరామనవమి ఉత్సవ ములు ప్రారంభమయినాయి అని చెప్పినారు. రెండు పూలదండలను తీసి ఒకటి మహాజని మెడలోను రెండవది భీష్మమెడలోను బాబా

వెసినారు.కథాకాలక్షేపాలతో బాజాభజంత్రీలతో ఉత్సవాలు పూర్తి అయ్యాయి.అందరు ఆనందోత్సాహాలతో గులాములు చల్లుకొనుచుండగా బిగ్గరగా ఒకకేక బాబా వద్దనుండి వినిపించింది. అంతే అందరు భయంతో పరుగులెత్తినారు. రావణసంహారానికి రాముడు ఆగ్రహించి నట్లు అంత కోపోద్రిక్తుడయినాడు. అందరూ భయకంపితులయినారు. షిరిడిలో ఒక క్రొత్త ఉత్సవముగాని క్రొత్తవిషయముగాని ప్రారంభ మయినప్పుడు బాబా కోపించుట ఆగ్రహించుట ఒక రివాజు అయినది. అదియే ఆయన దీవెన, సంకల్పసిద్ధియని భావించెడివారు. మహాజని వెళ్లి ఊయలను ఊడదీయబోగా తీయనీయలేదు. కొంతతడవుకు బాబా శాంతించినారు. మరలకార్యక్రమములు యధావిధిగా జరిగాయి. మరు నాడు శ్రీకృష్ణ జననమునాడు "కాలహండి" ఉత్సవముజరిపిరి ఒక నల్లని కుండలో అటుకులు, పెరుగు, కారము, కలిపి దానిని పైకి వ్రేలాడ దీసెదరు ఎగిరి దానిని పగులగొట్టి అందున్న అటుకులను ప్రసాదముగా అందరకీ పంచెడివారు. అప్పటికి ఆ ఉత్సము పూర్తి యగునట్లు భావించె దరు. తదుపరి ఊయలను ఊడదీయుదురు.

ఉరుసు అను పండుగ

హిందువులకు శ్రీరామ నవమి పండుగ ఎంత ప్రాముఖ్యమైనదో ముస్లిములకు ఉర్సు అనుపండుగ అంత ప్రాముఖ్యమైనది. మతసామ రస్యము కాపాడుట కొరకు ఒక దినమున ఒకే చావడిలో ఇరుమతముల వారు వారి వారి సాంప్రదాయముల, ఆచారములకనుగుణముగా అతివైభవముగా ఆనందోత్సాహములతో జరిపించినారు. అన్ని మతముల సారమును గ్రహించి మతసమైక్యత కొరకు పాటుపడిన మహనీయుడు. బాబా 1912వ సంవత్సరమునుండి జగదీశ్వర్ భీష్మఅనే భక్తుని పట్టు దలతో శ్రీరామనవమి, ఉర్సుపండుగలు ఒకే దినమున చేయ నిర్ణయిం చిరి. ఆ రోజున గుర్రాలు,ఏనుగు,అంబారీలు బంగారు,వెండి, చీనీ, చీనాంబరాలతో వాటిని అలంకరించి అతివైభవముగా నేత్రానందకర ముగా ఉత్సవాలు జరుపబడేవి. భోజన వసతి సౌకర్యములు, మిఠాయి పలహారములు మొదలగునవి రాధాకృష్ణమాయి ఇంట్లో జరిపెడివారు. అనేక మంది సంపన్నులయిన సాయిభక్తుల ఆదరణతో వారి సేవలతోను కార్యక్రమములు నిర్విఘ్నముగా జరుపబడేవి.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

గోపాలరావు గుండ్ అనునాతడు పోలీస్‌ఇన్‌స్పెక్టరు,ఆయనకు ముగ్గురు భార్యలు ఆయనకు సంతానము కలుగలేదు. సాయి అనుగ్రహ ముచే కుమారుడు కలిగినాడు. ఆ ఆనందమును పురస్కరించుకుని షిరిడీలో ఉరుసు ఉత్సవము జరిపిన బాగుండనని సంకల్పించి తాత్యా తోను, దాదాకోటేపాటిల్, మాధవరావు దేశపాండేతోను, సంప్రదించి బాబా అనుమతి కోరగా బాబాఅనుమతి లభించినది. ఉత్సవములు జరుపుటకు జిల్లా కలెక్టరువారి అనుమతి కూడా లభించినది.

ఉత్సవములలో అంగళ్లు వెలిశాయి. దాము అన్నార్‌సార్ చేత ఒక జెండా, నానాసాహెబ్‌ని మోర్‌చేత ఒక జెండాతెప్పించి, వాటికి రకరకాల నగిషీలు వేయించి, వాటిని ఉత్సవములో ఊరేగించి, అనంతరము వాటిని మసీదుకు ఇరుప్రక్కల కట్టెడివారు. ఈ పద్ధతి ఇప్పటికి ఆనవాయితిగా జరుపబడుతున్నాయి. ఈమసీదునే ద్వారకామాయి అనిపిలిచెదరు.

చందనోత్సవములు

కోరాలా గ్రామ నివాసియగు అమీర్‌శక్కర్ దలాల్ అను మహ్మదీయుడు ఈఉత్సవమును మొదట ప్రారంభించినాడు. ఈ ఉత్సవము గొప్ప మహోమ్మదీయ ఫకీరుల గౌరవార్ధము నిర్వహింపబడు పండుగ. వెడల్పు పళ్లెంలో చందనపు ముద్ద నుంచి దానిని తలపై పెట్టుకుని బాజా భజంత్రీలతో ఊరేగించెదరు. ఉత్సవము అనంతరము మసీదుకు వచ్చి చందనము పూసుకున్న చేతులతో మసీదుగోడలపైన గూళ్లలో నింబారు చేతి ముద్రలను అద్దెదరు. ఇలా మూడుసంవత్సరములు నిర్విఘ్నముగా నిర్వహించినాడు. తదుపరి, ఆయన భార్య నిర్వహించెడిది. ఒకే దినమున హిందువులచే జెండా ఉత్సవము రాత్రులందు మహమ్మదీయులచే చందన ఉత్సవములు అందరు సమిష్ఠిగా ఇరుమతములవారు సాన్నిహిత్యముగా సోదరభావముతోను కలిసిమెలసి ఆనందముగా ఉత్సములు జరుపుకొనెడివారు.

బాబా మతము

ఆయన భక్తులలో అన్ని మతముల వారున్నారు హిందువుల, మహ్మదీయులు, క్రైస్తవులు,ఫారసీకులు, ఉన్నారు, ఎవరిని ఏమతాన్ని ద్వేషించే వారుకాదు. అన్ని మతముల సారాంశము ఒక్కటే భగవంతుని సాన్నిధ్యము చేరుట శాశ్వితానందమును పొందుటకు, అనేక మార్గములు కలవు. ఆ మార్గములే మతాలని చెప్పేవారు. అన్నిమతముల వారికి సమాన ఆదరణ లభించేది. మతమార్పిడియన్న సహించేవారు కారు. తండ్రిని మార్చుకొనుట ఎంత సహించరాని శాపమో అంత కంటె ఘోరమని సెలవిచ్చేవారు. వారు ఏ మతమునకు చెందినవారు కాదు. మహమ్మదీయుడనుకొందుమా హిందువులా చెవులు కుట్టించుకున్నారు. మసీదులో పవిత్రాగ్ని (ధుని) ఎల్లవేళల వెలుగుతూ ఉండేది. శంఖము పూరించేవారు. గంటలు మ్రోగించేవారు. మసీదు ఆవరణలో తులసీ బృందావనం మొక్కలు పెంచేవారు. శ్రీరామనవమి హిందువుల పర్వ దినం. శ్రీరామ నవమి ఉత్సములు బహువేడుకగా జరిపించేవారు. సభామండపములో ఊయల వేయించేవారు. రామకథాగానం చేయించే వారు. పూజలు శాస్త్రోక్తంగా బహు ఆడంబరముగా జరిపించేవారు. ఎల్లవేళల భజనలు జరుగుచుండేవి. భక్తులు కొలచు ఆకృతులతో శ్రీకృష్ణునిగా, విఘ్నేశ్వరునిగా, శివునిగా,హనుమంతునిగాను, రాముని గాను, ఆమూర్తుల రూపమున వారికి దర్శనమిచ్చి ఆనందింప చేసేవారు. భగవద్గీతలో విశేష జ్ఞానమున్నది. బాబా ఏఒక్క ఆశ్రమ ధర్మాన్ని పాటించ లేదు.

WWW.MOHANPUBLICATIONS.COM

హిందువు అనుకొందుమా వేషము ఫకీరులా ఉండేది. యవనునిగా కనుపించేవాడు. నివాసము సిధిలావస్థలో నున్న మసీదు. ఆయన నివాసము "ద్వారకామాయి" అచ్చటనే మహమ్మదీయులు వైభవంగా చందనోత్సవం జరుపుకునేవారు. "సంద్" ఊరేగింపు సాంప్రదాయ బద్దంగా నిర్వహింపబడేది. సహపకీర్లతో కలిసి భుజించేవారు. ఆయన అనుక్షణము "అల్లామాలిక్" అల్లా అచ్చాకరేగా నామాన్ని స్మరిస్తూ ఉంటారు. మహ్మదీయులతో కలిసి "ఖురాన్" చదివేవారు. 'ఈద్' పండుగలకు నమాజ్ చేసేవారు. చాలా బాషలలో పాండిత్యముండేది. అన్ని మతములసారాన్ని గ్రహించి అన్ని మతములు ఒక్కటే భగవంతుడు, అల్లా ఒక్కరే అని నిరూపించిన మహాయోగి అందమైనవారు. స్ఫురద్రూపి దృఢమైన శరీరము కలవారు. తేజోమూర్తి. సీతాతాపములు లెక్క చేయక ఎవరితో మాట్లాడక దేనికి భయపడక ఆహారము నిద్రలెక్క చేయక తపోధనుడై నిరంతర ధ్యాన నిమగ్నుడై యుండేవారు. ఎల్లప్పుడు

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

లంగోటినీ నడుముకు బిగించి కట్టుకునేవాడు. హనుమంతుడు కౌఫీనీముతో జన్మించాడంటారు అలాగే బాబా ఎల్లప్పుడు కౌపీనము ధరించి తిరిగేవాడు.

భిక్షాటన

బాబా ప్రతి నిత్యము మధ్యాహ్నము 12 గంటలకు భిక్షకు బయలుదేరి వెళ్ళేవారు. ఒకచేతిలో తంబిరేకుల డబ్బా మరోచేతిలో గుడ్డజోలె పట్టుకుని ఒక్క ఐదు ఇండ్లకు మాత్రమే భిక్షకు వెళ్ళేవారు. ప్రతి ఇంటి ముంగిట ఆగి భిక్షకుని వలెనిలిచి "అక్క రొట్టెముక్కపెట్టు" అని అడిగేవారు. అన్నము రొట్టెలు మొదలగునవి జోలెలో వేసుకుని పులుసు మజ్జిగ కూరలు, పప్పులు మొదలుగు పదార్థములన్నియు డొక్కులో పోసుకునే వారు. చావడికి వచ్చి ఒకరొట్టె కొద్దిగా అన్నము ఆధునిలో అగ్నికి ఆహుతిగా వేసి మిగిలిన పదార్థములన్నియు మట్టి పాత్రలో పోసేవారు. ఆ పాత్రలోని పదార్థములను భక్తులకు కొంత యిచ్చెడివారు. తాను కొంత స్వీకరించేవారు. కుక్కలు, పిల్లులు,కాకులు, క్రిమికీటకము లన్నియు యధేశ్చగా తిరుగుతూ తినుచుండేవి. ఒక్కొక్క సమయాన వాటితో కలిసి తానూ భుజించేవారు. వారికి అసహ్యము, చీదర, తెలియదు, వారికి షడ్రుచులు సమానములే.

మొదటి 15 సం॥రములు రెండు మూడుసార్లు భిక్షాటన చేసేవారు. తరువాత దినమునకు ఒక పర్యాయము మాత్రమే భిక్ష చేసేవారు. బాబా నడవలేని సమయమందు కూడా భక్తుల ఆసరాతో భిక్షకు, మరియు లెండీ తోటకు, వెళ్ళి వచ్చేవారు. గృహస్తుడైనవాడు.ప్రతినిత్యము మనము చేయు పంచపాతకములను తొలగించుకొనుటకు విధిగా అన్నదానము చేయవలయునని నిరూపించినారు. గృహస్థులు వారి ధర్మాలను సక్రమ ముగా నిర్వర్తించేందుకు తాను భిక్షావృత్తిని స్వీకరించి గృహస్థులకు శ్రేయస్సును కలిగించినారు.

సాధువులకు భిక్షపెట్టడం గృహస్థులకు శ్రేయస్కరం. గృహములో వండిన ఆహారపదార్థాలను కొంత అగ్నికి ఆహుతిగావేసి తరువాత అతిధి అభ్యాగతులకు బ్రహ్మచారులకు అన్నదానంచేయాలి. అలా చేయనివారికి పాతకము ప్రాప్తిస్తుంది. ఆ పాపము దొలగుటకు చాంద్రా యణవ్రతం చేయవలసి వస్తుంది. పంచమహాయజ్ఞాలు నిర్వహించనిదే, గృహస్థుడు భోజనము చేయరాదు.

యజ్ఞాలు

బ్రహ్మయజ్ఞము, పితృయజ్ఞము, దేవయజ్ఞము, భూతయజ్ఞము, మనుష్య యజ్ఞము, ఈ ఐదు మహాయజ్ఞములు గృహస్థుడు. తప్పక ఆచరించాలి. వేదపురాణ ఇతిహాస ఉపనిషత్ మొదలైన గ్రంథాలను పారాయణ చేయుట అధ్యయనము చేయుటను బ్రహ్మయజ్ఞము అంటారు. హోమంలో నిత్యం దేవతలకు ఆహుతి ఇవ్వటం దేవ యజ్ఞము అంటారు.అలా పితరులకు కూడా ఆహుతి ఇవ్వటాన్ని పితృయజ్ఞము అంటారు. భోజనానికి ముందుగా ఆహారాన్ని ఇతర ప్రాణులకర్పించడం భూతయజ్ఞము అంటారు.

అతిథి అభ్యాగతులకు భోజనం పెట్టడం మనుష్య యజ్ఞము అంటారు. ఈ పంచమహాయజ్ఞాలను నిర్వర్తించి ఆ తరువాత మిగిలిన ఆహారాన్ని భుజించేవారు తాము తెలియక చేసే మహాపాపాలయిన పంచసూనాల నుండి విముక్తి పొందుతారు. పంచ సూనాలనగా "ఖండనీ" "చుల్లీ" "పీషణి" "ఉత్కంబి" "మార్కనీ అనేవి పంచసూనాలు. మనము నడచేపటప్పుడు, దంచేటప్పుడు, రుబ్బేటప్పుడు, మనకు తెలియకుండా అనేక సూక్ష్మజీవులునశిస్తాయి. ఈ పాపాన్నే "ఖండనీ" పాపం అంటారు. పొయ్యిలో వంట చెరుకులమండించి వంట చేయునప్పుడు కూడా అనేక సూక్ష్మ జీవులు నశిస్తాయి. ఈ పాపాన్నే "చుల్లీ" అంటారు. తిరుగలిలో వేసి విసురునప్పుడు, అనేక సూక్ష్మజీవులు నశిస్తాయి. ఈ పాపాన్ని "పీషణి" అంటారు. భావినుండి నీరు తెచ్చేటప్పుడు, గుడ్డలు ఉతుకు నప్పుడు వస్తువులను శుభ్రము చేయునప్పుడు అనేక సూక్ష్మజీవులు నశిస్తాయి. ఈపాపాన్ని"ఉత్కంభి" అంటారు. మనము స్నానము చేయు నప్పుడు చిమ్మునప్పుడు అనేక సూక్ష్మజీవులు. నశిస్తాయి. ఈ పాపాన్ని "మార్కనీ" అంటారు. ఈ తెలియని మహాపాపాలను గృహస్థులు దాటాలంటే పంచమహా యజ్ఞాలు తప్పని సరిగా విధిగా నిర్వహించి నప్పుడు చిత్త శుద్ధి కలుగుతుంది. దాని ద్వారా సుద్ద జ్ఞానం ప్రాప్తిస్తుంది. జ్ఞానానంతరం తప్పనిసరిగా మోక్షం పొందుతారు.అందుచే సన్యాసులు బ్రహ్మోచారులు వంట చేసుకోరాదనే నియమం ఉంది.

ప్రతి జీవియందు భగవంతుడున్నాడని,తెలుపుటకు అతిధి అభ్యాగతు లను ఆదరణతో చూచుకొనవలెనని బాబా సాధుసజ్జనులను ఈసడించ

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

కుండా ప్రేమ భావంతో పూజించవలెనని, తెలుపుటకే ఆయన బిక్షాటన చేసి మనకు ఒక సందేశము నిచ్చి యున్నారు. పంచమహాయజ్ఞములను సక్రమముగా నిర్వహించు గృహస్థులున్నారు. అలాంటి సాధ్వీమ తల్లియే బాయిజాబాయి. (తత్యాకోటితల్లి) ఈమెపంచ మహా యజ్ఞములను నిర్వర్తించుటకే యన్నట్లు ఆమె ప్రతి నిత్యము రొట్టె, కూరలు చేసి గంపలో నుంచి తలపైపెట్టుకుని బాబా ఎక్కడ యున్నను అడవుల ప్రాంతముల యందున్నా వెదకి వారిచేత అన్నము తినిపించి, తరువాత తాను వచ్చి భుజించెడిది. ఆమె బాబాకు చేసిన సేవ అనన్యము. అందుచే ఆమె కుమారుడైన తాత్యాను, తనకంటికిరెప్పలా, అనుక్షణము రక్షించినారు బాబా.

ఈ క్రియలన్నీ మీరు విధిగా నిర్వర్తించాలి అని ఎవరిని నిర్భంధించ లేదు. శాసించలేదు. తాను స్వయముగా నిర్వహించి చూపించినారు. సాధన ధ్వారా అన్ని కార్యక్రమములు క్రమముగా సాగిపోతుంటాయని. **"ఫకీరు పదవియే మహారాజు పదవియని శాశ్వతమని సిరిసందపలు క్షీణించునని బాబా అనేవారు.**

బాబా అనుమతి

బాబా అనుమతి లేనిదే ఏ భక్తుడు షిరిడి గ్రామములోనికి రాలేరు బయటకు పోలేరు. షిరిడి గ్రామము వచ్చినా ద్వారాకామాయి మెట్లు ఎక్కలేరు. బాబా అనుమతి పొంది ద్వారాకామాయి చేరినంతనే వారి పాపములు తోలగును. మనఃశ్శాంతి లభించును.కష్టములు కడతేరును, అని బాబాస్వయముగా సెలవిచ్చియున్నారు. షిరిడి గ్రామము రావాలన్నా తిరిగి పోవాలన్నా బాబా అనుమతి లేనిదే ఏది జరిగేది కాదు. ఏదైన ఒక భక్తుని వెళ్ళవద్దని ఆజ్ఞాపించినా అతను ప్రయాణమై వెళ్ళినా ప్రయాణంలో అనేక ఇబ్బందులు ఎదుర్కోనవలసి వచ్చేది. పొమ్మని శెలవిచ్చిన ఎట్టి క్లిష్టతర ప్రయాణమైనను సుఖముగా ప్రయాణము సాగి గమ్యము చేరేవారు.

ఒకసారి కాత్యాకోరిపాటిల్ ఠాంగా ఎక్కి బజారుకు వెళ్ళబోగా బాబా వెళ్ళ వద్దని ఆదేశించినారు వినకుండా వెళ్ళినాడు. మార్గ మధ్యంలో గుర్రం భయపడి బెదిరి ఎగిరి ఎగిరి గంతులు వేయగా బండి తిరుగ

బడినది. వారికి దెబ్బలు తగిలినాయి. బాబాకృపచే తరువాత ఆరోగ్య వంతులైనారు.

ఒక విదేశీయుడు షిరిడి వచ్చి బాబా దర్శనమునకు వెళ్ళగా వారి అనుమతి లభించలేదు.వారికి దర్శన భాగ్యం కూడా కలుగలేదు. కోపించి తిరిగి వెళ్ళిబోవుచుండగా ఈ దినము వెళ్ళవద్దు రేపు వెళ్ళమని కబురు చేసినాడు. బాబా మాటలను ఖాతరు చేయక ప్రయాణమై వెళ్ళి నాడు. ప్రయాణము మధ్యలో ప్రమాదమునకు గురియై హాస్పటల్ పాలయినాడు. "శివుని ఆజ్ఞ లేనిదే చీమ అయినా కదలదు" అన్నట్లు బాబా అనుమతి లేనిదే ఏదీ జరగదు.వారికి భూత భవిష్యత్ వర్తమాన కాలములు తెలుసు వారి ఆజ్ఞకు లోబడి ప్రకృతి నడువవలసినదే. భక్తులందురు వారి ఆజ్ఞను అతిక్రమించక వారి కనుసన్నలలో చరించ వలసినదే. వారి ఆజ్ఞానువర్తులమై ప్రవర్తించవలసినదే వారి ఆజ్ఞను ఆచరించుటయే మన కర్తవ్యం. భక్తులు ఎవరైనా మొక్కులు చెల్లించుట మరచిపోయిన వారికి ఆజ్ఞానమును కలిగించి జ్ఞప్తికితెచ్చి వారి నుండి ఆ మ్రొక్కులను గ్రహించి వారిని ఋణవిము క్తులను చేసే వారు. అది ఎంత చిన్నదైనా ఫలమైనా పుష్పమైనా స్వీకరించేవారు. వారు నాకు ఏమీ సమర్పిస్తున్నారు. వాటి విలువలుకాదు నాకు కాలసి నది ఎంతటి శ్రద్ధాభక్తులతో నాకు అందచేస్తున్నారో నేను అంతే ఆనందంగా స్వీకరిస్తాను అని అనేవారు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

శ్రీ షిర్డీ సాయిలీలామృతం

ఆరవ అధ్యాయము

1. సిద్ధిక్ ఫాల్కే : బాబా దర్శనానికి తొమ్మిది నెలలు పట్టినది.
2. ప్లేగువ్యాధి : దాదాసాహెబ్ కపర్దీ కుమారుని జ్వరము పొక్కులు
3. ముగ్గురి పడకలు : తాత్యా,మహల్సాపతి,బాబా ముగ్గురు మూడు దిక్కుల పరుండి కాళ్లు తగులుట
4. విసరుట : పాపచింతనలు-ప్రక్షాళన
5. వంకాయకూర : తార్కాడ్ భార్య వంకాయకూర చేయ మరచుట
6. బాబాకు నివేదన : తార్కాడ్ భార్య నివేదన
7. పాలకోవా దూధ్ పేడా : బాబాకు ఇచ్చుట మరచుట
8. బల్లపై బాబానిదుర : జానవెడల్పు 5 మూరలపొడవు బల్లపై 5 అడుగుల ఎత్తునకుఎక్కి నిదురించుట

WWW.MOHANPUBLICATIONS.COM

సిద్ధిక్ ఫాల్కే

సిద్ధిక్ ఫాల్కే అను ముస్లిము కళ్యాణ్ గ్రామ నివాసి, అతను పరమ భక్తుడు, అతడు మక్కామదీనా అయిన ముస్లిముల పుణ్యక్షేత్రం దర్శనం చేసుకుని షిరిడీవచ్చాడు. బాబా లీలలు విని బాబా దర్శనం చేసుకుని వెళ్లాలని గంపెడంత ఆశతో వచ్చాడు. ఆ గ్రామ చావడిలో నివాస మేర్పరచుకున్నాడు. బాబా దర్శనము చేసుకోవాలని ఆరాటపడుతున్నాడు. బాబా చావడికి బయలుదేరగా ఏదో ఒక ఆటంకముతో ఆగిపోవలసి వచ్చేది. తీరా చావడికి వెళితే ఆ సమయానికి బాబా అక్కడ లేకపోవుట తటస్థించేది. బాబా దర్శనము కొరకు అనేక రకాలుగా ప్రయత్నము చేసి విఫలుడయ్యాడు. ఇలా తొమ్మిది నెలల కాలం గడిచిపోయింది. కాని బాబాను ఎప్పుడూ మనసారా తిలకించలేకపోయినాడు, బాబా రూపాన్ని తృప్తిగా నయనా నందకరముగా చూడలేకపోయినాడు. ఎల్ల వేళల మసీదు తలుపులు తెరిచియే ఉంటాయి. రాను పోను ఎవరికి ఎలాంటి అభ్యంతరము ఉండేది కాదు. కాని పాల్కేకు మాత్రం దర్శనము లభించలేదు. మసీదుకు వెళ్ల నివ్వకుండా ఏ ప్రారబ్దకర్మలు నన్ను ఆపు చేస్తున్నాయో ఎందుకు నాకు యింతవరకు బాబా అనుమతి లభించలేదు. దర్శనము కాలేదు అనే మనోవేదనతో కృంగిపోయాడు రాత్రింబవళ్లు ఇదియే. హృదయావేదన అతినికి.

ఒకనాడు ఎవరో చెప్పినట్లు నీవు మాధవరావు సహాయము తీసుకుని అతని సలహాతో వెళితే బాబాదర్శనము ప్రాపిస్తుంది. అనుమాటలు వినవచ్చాయి. శంకరుని దర్శనానికి వాకిట నున్న నందీశ్వరుని అనుమతి కావాలి కదా!అని పాల్కేకు తోచింది.నిజంగా బాబాను ఎవరుకలవాలన్నా మాట్లాడాలన్నా విఘ్నాలు తొలగాలన్నా మాధవరావు సలహా తీసుకో వలసినదే. అప్పుడుగాని త్వరగా దర్శనము కాదు. ఇదంతా విన్న వృద్ధ హాజీ మాధవరావు దరిచేరి. ఒక్కసారి నాకు బాబా దర్శన భాగ్యం కలిగించు నాజన్మ ధన్యమవుతుంది. అనిమరీ మరీ ప్రాధేయపడ్డాడు. మాధవరావు బాబావద్దకు వెళ్ళి బాబా ఆవృద్ధ హాజీకి ఎందుకు మీ దర్శనభాగ్యం కలిగించలేదు మీరుఎందుకు అనుమతి నివ్వలేదు. అతడు మీ దర్శన భాగ్యం కొరకు తల్లడిల్లిపోతున్నాడు. మక్కామసీదుకు వెళ్ళి మీ దర్శనం కొరకు వచ్చాడు. అతనిని కరుణించి మీ దర్శనభాగ్యం

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

కలిగించాలి. మీ దర్శనం కొరకు ప్రతి నిత్యం అనేక మంది వచ్చి మీ పాదాలు తాకి మీ ఆశీర్వచనం తీసుకుని వెళుతుంటారు.అలాంటిది ఈతనికి ఎందుకు మీరు అనుమతించలేదు. తొమ్మిది నెలల నుండి మీదర్శనము కొరకు తాపత్రయపడుచున్నాడు. అతనికి మీరు అనుమతి నిచ్చి మీ దర్శన భాగ్యం కలిగించమని మాధవరావు ప్రార్థించాడు "అతనిపై అల్లాకు అనుగ్రహము కలుగలేదు. నేనేమి చేయను" అల్లా మియా ఆజ్ఞ లేనిదే ఎవరూ ఈ మసీదులోనికి ప్రవేశించలేరు. ఆ ఫకీరు పనులు ఎవరికి అర్థముకావు. అతనిపై నాకెలాంటి కోపము లేదు. అన్నారు బాబా. బావి వెనుక ఇరుకైన కాలిబాట ఉంది ఆ దారిన అతను రావటానికి ఇష్టపడునెమో అడగమని మాధరావుతోచెప్పారు. హాజీ ఆ దారిన వచ్చుటకు సంతృప్తిని వ్యక్తం చేశారు. మీ చరణాల వద్ద కాసేపు ఉంటేచాలు. అని పలికినారు. శ్యామా నాకు అతడు నలుబది వేల రూపాయలు నాలగు వాయిదాలలో ఇవ్వగలడెమో కనుక్కో అన్నారు బాబా. అతను మీరు కోరితే అలాగే నలుబది వేలు ఇస్తాను అన్నాడు అని చెప్పాడు. ఈ దినము మసీదులో ఖలాల్ చేస్తున్నాము. మేక మాంసము నందు ఏదికావాలో, అడిగి తెలుసుకో అన్నాడు బాబా. బాబాకు ఏది ఇష్టమైనదో అదే నాకుఇష్టము. కాని నాకు ఒక కోరిక ఉంది. బాబా కొలంబాలోని ప్రసాదంలో ఒక ముద్ద దొరికినా చాలు నేను ధన్యుడనవుతాను. అని చెప్పాడు హాజీ ఆసమాధానం విన్న బాబా ఉగ్రరూపందాల్చి కొలంబాను నీల్లకుండను బాబా స్వయంగా తన చేతులతో తీసుకుని విసిరిపారవేశాడు. కోపంతో కేకలు వేస్తూ తన చేతిని కరచుకుని హాజీవద్దకు వెళ్ళాడు. హాజీ నన్ను నీవు ఏమి అనుకుంటున్నావు నా ముందా నీ కుప్పి గంతులు అన్నాడు. వృద్ధ హాజీవని గర్విస్తున్నావా?ఖురాన్ ఇలానేనా చదివి నీవు నేర్చుకున్న దిదేనా మక్కామదీనా యాత్ర చేసి వచ్చానని అహంకారమా జాగ్రత్త నన్ను నీవు తెలుసుకోలేకున్నావు. అని బిగ్గరగా అరచారుబాబా. వెంటనే వెళ్లి వాకిట్లో అమ్ముతున్న మామిడి పండ్ల నన్నింటిని కొన్నాడు తెచ్చివాటిని హాజీకి పంచినాడు. జేబులో నున్న రు.55 (ఏబది ఐదు రూపాయలను) తీసి హాజీవద్దకువెళ్ళి అతని చేతిలో పెట్టినారు. బాబా ఆగ్రహము చల్లారి నది. శాంతమూర్తియైనాడు. చక్కగా అందరితో కలిసిపోయినారు.

వారిద్దరు సఖ్యతవహించారు. హాజీ తరువాత బాబా వద్ద భోజనము చేసి మహాదానందమొందారు. అతని ఆనందమునకు అవధలు లేవు. అప్పటి నుండి హాజీ ఉద్దేశ్యపూర్వకముగా బాబా వద్దకు వెళ్ళి దర్శనం చేసుకుని వెళుతుండేవారు. బాబా అనుగ్రహము సంపాదించినారు.

బాబా అనుగ్రహము సంపాదించిన వారికే బాబా దర్శన భాగ్యము కలిగి ద్వారకామాయి మెట్లు ఎక్కగలరు.

ప్లేగువ్యాధి

అమరావతి నివాసి అగు దాదాసాహెబ్ కపర్దే యొక్క చిన్నకొడుకుకు జ్వరము, పొక్కులతో కూడిన ప్లేగు వ్యాధితో చాలా దినములనుండి బాధపడుచున్నారు. కొన్ని దినములనుండి షిర్డిలోనే వారు కాపురం ఉన్నారు. రోజు రోజుకు వ్యాధి తీవ్రత ఎక్కువై పొక్కులు బాగా పెరిగిపోవుచున్నవి. మంటలతో ఆబాలుడు విలవిలలాడిపోవుచున్నాడు. ఆ బాలుని బాధలను తల్లిదండ్రులు చూడలేక తల్లడిల్లిపోవుచు దయా మయుడైన బాబా పాదాలచెంతచేరి బాలుని బాధలుచెప్పి మొరపెట్టు కున్నారు. వారి ఆవేదనను గ్రహించిన బాబా మీరు చింతించవలదు ప్రస్తుతం ఆకాశంలో మబ్బులు కమ్మి ఉన్నవి.కొద్దిసేపటిలో మబ్బులు చెదిరి ఆకాశం నిర్మలమగును భయపడకుడు. మీ బాలుడుక్షేమముగానే ఉంటాడు. అని వారికి ఊరట కలిగించి ఆ బాలుని బాధలను పొక్కులను తన ఒంటిపైకి స్వీకరించి వాటిని వారికి చూపించి మీ బాలుడు ఇక క్షేమము. అని తన చంకలోఉన్న కోడిగ్రుడ్డంత ప్లేగు పొక్కులను చూపించినారు. మీ బాలుడు క్షేమము అని సెలవు ఇచ్చినారు.

బాబా ఆపద్బాంధవుడు ఆశ్రిత రక్షకుడు దయామయుడు. భక్తుల బాధలను తాను స్వీకరించి పాప ఫలితముల తాను అనుభవించి వారిని సంరక్షించు కరుణామయుడు మహాత్ముల మనసులు మైనపు దివిటీలు ఎదుటి వారికి వెలుగును ప్రసరింపచేసి కరిగిపోవు ధన్యజీవులు వారికి భక్తుల ప్రత్యుపకారమును ఆశించరు. భక్తులు యోగక్షేమమే వారి ధ్యేయము.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ముగ్గురి పడకలు

తాత్యా కోతే పాటీలు, భక్త మహాల్సాపతి వారిద్దరిని బాబా సమానంగా ప్రేమించి ఆదరించేవారు. బాబా వీరిరువురితో కలిసి మసీదులో తూర్పు, పడమర, ఉత్తరముల వైపు వారి తలలనుంచి మధ్యలో ఒకరికాళ్ళు ఒకరికి తగులునట్లు పక్కలు పరుచుకుని పడుకుని సగం రేయి వరకు ఏవో సంగతులు మాట్లాడుకొనుచుండెరివారు. ఇందులో ఎవరికైనా నిద్రవచ్చినా వారిని బాబా మేల్కొలిపి ఆలోచన సాగించెడివారు. ఈ విధముగా తాత్యా తన తల్లిదండ్రులను విడిచి బాబాపై ప్రేమచే మసీదులో 14సం॥ల పడుకొన్నాడు. అవి తనికి మరపురాని మధుర దినాలు. తండ్రి మరణించిన పిమ్మట గృహబాధ్యతల నిమిత్తం తాత్యా ఇంటిలోనే నిద్రించుట ప్రారంభించెను. పెద్ద,పిన్న అనే బేధం లేకుండా బాబా అందరితో సహచర్యం నెరపేవారు.

విసరుట

ఒకనాడు బాబా నేలపై పట్టా పరచి దానిమీద తిరుగలి ఉంచి గోధుమలు విసరుట ప్రారంభించినారు. ఆయన చేయువింత చర్యలు అర్థము కాక భక్తులందరు గమికూడి వారి వద్దకు వెళ్ళుటకు ధైర్యము చాలక దూరమునుండి చూచుచుండిరి. ఇంతలో కొంతమంది ఆడువారు ధైర్యముచేసి ముందుకువెళ్ళి బాబా చేతిలోని తిరుగలిని తీసుకుని వారిని లేపి వారు గోధుమలనన్నింటిని విసిరిరి.ఆ పిండినంతా బాబా ఏమి చేసుకొంటారు. వారికి వంట వార్పులేదుకదా. బిక్షాటన చేయుచున్నారు. ఇది అంతయు మనకు ఇచ్చటకేనని నిశ్చయించుకుని ఆ పిండినంతటిని వారు పంచుకొన ప్రయత్నించుచున్నారు. ఇది గమనించి బాబా ఇది ఎవడబ్బసొమ్ముని మీరు తీసుకొనివెళ్ళుటకు అని అరచి ఈ పిండినంతా తీసుకువెళ్ళి గ్రామసరిహద్దులలోను నదివెంట చల్లి రమ్మని ఆజ్ఞాపించినాడు. గ్రామమునకు కలరావ్యాధి సోకనున్నదని ముందు చర్యగా గ్రామదేవతలకు శాంతిని కలిగించి గ్రామస్తులను కాపాడుటకు ఈచర్య చేసినారు.

తిరగలి పిడిజ్ఞానం అనుకుంటే పిడిని గట్టిగా పట్టుకో మనస్సును కేంద్రీకరించి దూరముగా పోనీయకు. అంతరాత్మను చూచుటకు దృష్టిని

WWW.MOHANPUBLICATIONS.COM

అంతర్ముఖముగా పోనిమ్మునీవు తప్పక రక్షింపబడెదవు. బాబా అరువది సంవత్సరములు షిరిడీలోనే యున్నారు. ఈ కాలమంతయు ప్రతి నిత్యము గోధుమలను తిరుగలిలో వేసి విసురుతూనే యుండేవారు. వారు ప్రతినిత్యము విసురునది భక్తుల పాపములు చింతలు మొదలగునవి. **తిరుగలి యొక్క క్రిందిరాయి "కర్మ",పైని రాయి భక్తి", చేత పట్టుకొనినది 'పిడి' "జ్ఞానము"' జ్ఞానోదయము కావాలంటే మొదలు పాప ప్రక్షాళన కావాలి కోరికలు నశించాలి. త్రిగుణ రాహిత్యము పొందాలి. అహంకారము నశించాలి అప్పుడే నీకు ఆత్మ సాక్షాత్కారము దొరుకుతుంది.**

వంకాయకూర

రఘువీర భాస్కరపురందరే అనునాతడు అతని భార్య షిరిడీ ప్రయాణమై వెళ్ళుచుండగా, రామచంద్ర ఆత్మారామ్ ఉరఫ్, బాబాసాహెబ్ తార్కాడ్ భార్య వారి వద్దకు వెళ్ళి రెండు పెద్దవంకాయలనిచ్చి ఒక దానితో పెరుగుపచ్చడి, ఒకదానితో వేపుడు చేసి బాబాకుసమర్పించమని, ప్రాధేయపడి అడిగినది. వారు అనుమతించగా వారికి ఇచ్చినది. వారిద్దరు షిరిడీ చేరినారు. ఆదినము వంకాయ కూరచేయుటకు వీలుగాక పెరుగుపచ్చడిచేసి బాబాకు పంపినది. భోజనము బాబాకు పెట్టగా అది అందరకు పంచి పెట్టి వంకాయ కూరలేదు నేను తినను అని భీష్మించుకుని పసిపిల్లవానిలా మారాము చేయుట మొదలు పెట్టినారు. ఆ కాలములో వంకాయలు దొరకని రోజులవి. ఆ ఋతువులో వంకాయలు దొరకవు. అని భక్తులంతా ఆందోళన చెందుతూ భయపడసాగారు. ఇది విన్నఆమె తార్కాడ్ భార్యమాట గుర్తుకువచ్చి వెంటనే ఇంటికి వెళ్ళి, ఆమె ఇచ్చిన రెండవ వంకాయతో కూర తయారుచేసి స్వయముగా తానే తెచ్చి పెట్టి తన పొరపాటుకు క్షమించమని ప్రార్థించినది.

అందరి మనో భావాలను గ్రహించగల మహనీయుడు తాను తృప్తి చెంది ఎదుటివారికి కూడా తృప్తిని కలిగించు మహనీయుడు. అందరు సంకల్ప శిద్ధులు కండి మీ మనోభావాలను సన్మార్గములో పెట్టుకోండి అని బోధించేవారు.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

బాబాకు నివేదన

రామచంద్ర ఆత్మారామ్ ఉరఫ్ బాబాసాహెబ్ తార్ఖాడ్ అనేనాతడు ప్రార్ధనా సమాజపు భక్తుడు. ఆయన కుమారుడు బాబా భక్తుడు ఈ బాలుడు ప్రతినిత్యం బాబా చిత్రపఠానికి యధావిధిగా పూజాది కార్యక్రమములు నిర్వహించి పండో,ఫలమో ఏదో ఒకటి నివేదన సమర్పించేవాడు. ఆ బాలునికి అతని తల్లికి షిరిడీవెళ్లి బాబాను ప్రత్యక్షంగా దర్శించి వారి పాదాలను స్పృశించి నమస్కరించుకోవాలని కొన్ని దినములు వారి సమక్షమున ఉండాలనే కోరిక వారికి ప్రబలముగా ఉండేది. తాను వెళితే ఇక్కడ బాబాకు నిత్యనివేదన జరగదెమో అంతరాయము కలుగుతుందెమో అను చింత ఒక ప్రక్కయుండేది. కాని దర్శనాభిలాష మాత్రము అనుక్షణము వీడకుండెను.తన తండ్రికి ఈ బాధ్యత అప్పజెప్పదామంటే ఆయన ప్రార్ధన సమాజపు భక్తుడు వారికి నైవేద్యాలు కర్మకాండ మీద అంతనమ్మకాలు లేవు. కాని ఎలాగయినా బాబా దర్శనానికి వెళ్ళవలెనను కోరిక మరింత పెరుగుటచే తండ్రి వద్దకు వెళ్లి మేము బాబా దర్శనానికి వెళ్లుచున్నాము మేము వచ్చువరకు నా బాబాకు ధూపదీప నైవేద్యములు సక్రమముగా జరిపించగలవా అలా జరుపుతానని నాకు వాగ్దానము చేసిన మేము బాబా దర్శనానికి వెళ్ళి వస్తాము అని తండ్రినడిగినారు. అతని అనుమతితో వారిద్దరుషిరిడి వెళ్లి బాబా దర్శనం ప్రత్యక్షంగా చేసుకుని పరమానంద భరితులయ్యారు. కుమారునికి ఇచ్చిన వాగ్దానంప్రకారం ప్రతి నిత్యం దూపధీప నైవేద్యములు సక్రమముగా జరుపుతున్నాడు. ఒకనాటి దినాన పూజాది కార్యక్రమాలు నిర్వహించి పనివత్తిడిలో నైవేద్యం మరచినాడు. ఆదినము బాబాకు నివేదన అందలేదు. షిరిడీలో బాబా సమక్షంలో నన్ను బాలునితో నేను సమయానికి ఆకలితో మీ యింటికి వెళ్ళినాను కాని నాకు అక్కడ తినటానికి ఏమి దొరకలేదు ఆకలితో తిరిగివచ్చాను అన్నాడు బాబా. ఆ బాలునకు వెంటనే తన తండ్రి అక్కడ నివేదన చేయలేదెమో అను సందేహము స్ఫురించినది. షిరిడీ నుండి ఒక సుదీర్ఘమైన లేఖ వ్రాశాడు తండ్రికి తండ్రి అక్కడ నుండి తాను చేసిన పొరపాటును గ్రహించి బాధపడి వెంటనే కుమారునికి ఒక లేఖరాస్తూ అందులో బాబాకు నివేదన మరచినాను నా తప్పిదమును క్షమించమని నా తరఫున వేడుకొమ్మని

వ్రాసినాడు. వారిరువురి జాబులు చేరినవి. వారిరువురి కార్యక్రమ నిర్వహణ లోపాలున్నా సవరించుకుని సక్రమముగా నిర్వహించుకొనునట్లు అనుగ్రహించినాడు. **అనుగ్రహించు అవతారపు రుషుడు. మానవులను సన్మార్గమున నడిపించుటకవతరించిన సచ్చిత్రకారుడు శ్రీసాయిబాబా, పావన చరితులు, పరమదయాళువు. ఈ సంఘటన తరువాత తార్ఖాడీ, బాబాకు ప్రియభక్తుడయినాడు.**

పాలకోవా, దూద్‌పేడా

గోవింద బలరాం మాన్‌కర్ తన తండ్రి శ్రాద్ధకర్మను షిరిడీలో జరపాలని నిర్ణయించుకున్నాడు. ప్రయాణసన్నాహమవుతుండగా తార్ఖాడ్ భార్య వచ్చి బాబాకు ఏదైనా నైవేద్యంపంపాలనుకున్నాను ఇల్లంతా వెతికానుకాని లోగా ఒకసారి నివేదన చేసిన పాలకోవా ఒకటి కనుపించినది. దానినే బాబాకు నా ప్రసాదంగా సమర్పించమని కోరి అతనికి ఇచ్చింది. అతడు షిరిడీచేరి తన తండ్రి అంత్యక్రియల హడావిడిలో బాబా వద్దకు వెళ్ళి దర్శనం చేసుకుని పాదాభివందనం గావించాడు కాని ఆత్మారామ్ భార్య ఇచ్చినప్రసాదం మాత్రం ఇవ్వమరిచాడు. వెంటనే బాబా నాకు ఎవ్వరూ ఏమి ప్రసాదము పంపలేదా? అని ఆ బాబా అడిగాడు. వెంటనే ఆమె ఇచ్చిన ప్రసాదం జ్ఞప్తికి వచ్చి వెంటనే వెళ్ళి తెచ్చి బాబాకు ప్రసాదం సమర్పించాడు.

భక్తులు ఎవరయినా అనుకున్న విషయాలను మరచినా చెప్పినది చేయమరచినా వెంటనే ఆ విషయం జ్ఞప్తికి తెచ్చి వారి నుండి వాటిని తీసుకుని వారిని ఋణవిముక్తలను చేసేవారు. ఒక పర్యాయము నివేదింపబడినదైనను భక్తితో సమర్పించిన స్వీకరించేవారు. వారికి భక్తి ప్రధానముగాని, వస్తు వివరముగాదు, భక్తుల కోర్కెలను నెరవేర్చివారికి సంతృప్తి కలిగించుటయే బాబా ముఖ్య ఉద్దేశ్యము.

డేంగలే బల్ల దానిపై బాబా నిదురించుట

జానవెడల్పు, ఐదు మూరల పొడవుగల ఒక పలుచని చెక్కబల్లను బాబా నిద్రించుటకు నానాసాహెబ్ డేంగలే అనే భక్తుడు తెచ్చినాడు. దానిని చిన్న చిన్న పాత గుడ్డలతో ఊయలలా దూలానికి 4,5 అడుగుల ఎత్తులో వ్రేలాడదీసినారు. ఆ బల్లపై నాల్గు ప్రక్కల రాత్రివేళల ప్రమిదలు

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

వెలుగుతూ ఉండేవి. ఆ బల్లపై తెల్లవార్లూ బాబా పడుకునేవారు. కనీసము ప్రక్కకు తిరగటానికయినా జాగాలేదు. తిరిగితే క్రిందపడి పోతారు. బాబా ప్రతి నిత్యము ఐదు అడుగుల ఎత్తుననున్న బల్లపైకి ఎలా ఎక్కేవారో ఎలాదిగేవారో ఎలా నిదురించేవారో ఎవరూ చూడలేదు. ఎవరకు అర్ధము కాలేదు. అది అర్ధముకాక భక్తులు గుసగుసలు వినబడుచుండేవి ఆ గుసగుసలు భరించలేక ఆ బల్లను తీసి పగులగొట్టి పారవేసినారు అప్పటి నుండి క్రిందనే పరుండెడివారు.

ఒకనాడు బాబా బల్ల మహిమను వర్ణించగా కాకాసాహెబ్ అదివిని బల్లపై అంతమక్కువయున్న మసీదులో ఇంకొక బల్ల వ్రేలాడదీయింతుము. అందు మీరు సుఖముగా నిద్రించగలరు అని చెప్పగా బాబా ఇట్లనెను. మహాల్సాపతిని విడచి నేనొక్కడనే పైనపరుండుట నాకిష్టము లేదు అనెను. వారికి ఇంకొక బల్ల చేయించెదము అనగా అంత ఎత్తు బల్లపై పరుండుట అంత సులభముగాదు. ఎవరయితే పుణ్యవంతులో ఎవరయితే కనులు తెరచి నిద్రించగలరో వారే ఇందునిద్రించ అర్హులు. నేను నిద్రించునప్పుడు మహల్సాపతి చేతిని నాహృదయముపై నుంచుకుని హృదయము నుండి వచ్చు భగవన్నామస్మరణమును వినుచుండుము నేనెప్పుడైతే నిద్రించి భగవన్నామస్మరణ ఆగిపోవునో అప్పుడు నన్ను లేపుము అనిచెప్పినాను. దీనినే అతడు నిర్వహించలేక తానే నిదురించేవాడు. నేనే అతనిని నిద్ర నుండి లేపెడివాడను. నిద్రాలోలుడు. నిదురించుచూ అటూఇటూ కదలువాడు ఎత్తుబల్లపై నిదురించలేడు.అని వివరించినారు. కనులు తెరచి నిదురించువాడు ఇందుకు అర్హులు.

అణిమాద్యష్ఠ సిద్ధులు పొందినవారికి ఇవి అన్నియు సామాన్యములే. అణువులామారి అదృశ్యమగుట, శరీరమును బరువు పెంచుట, వీలయినంత తేలికపరచుట, ఇటువంటి సర్వశక్తులను పొందిన మహనీయునకు ఇవి లెక్కలోనివికావు. మెరుపుకంటె ముందుగా పోగలరు. శరీరమును గాలికంటెతేలికగా చేయగలరు. గాలిలో పరుండగలరు నీటిపై తేలగలరు. వారు సంకల్పమాత్రమున ముల్లోకములు క్షణములో చుట్టి రాగలరు. మహాసముద్రములను సైతము ఔపోసనపట్టగలరు. వీరికి కాని పని అంటూలేదు. తెలియని విషయము లేదు. వీరు భక్తులను ప్రలోభపెట్టి ఆకర్షించవలసిన అవసరము లేదు.ధనార్జన, ఆడంబరాలు, అంతకంటె అవసరములేదు. వీరు నిష్కల్మషులు,నిరాడంబరులు, అవతారపురుషులు అని తెలియును.

శ్రీ షిరిడి సాయి చరిత్ర

ఏడవ అధ్యాయము

1. జీవిత పరమావధి	:	సర్వులకు సహాయపడుటయే
2. ధునిలో మంటలు	:	ధునిలోని మంటలు ఎగిసిపడుట
3. వర్షపాతం	:	తుఫాను భీభత్సం
4. కాకామహాజని	:	అజీర్ణవ్యాధి
5. ఉదరవ్యాధి	:	ఉదరశూలవ్యాధి

జీవిత పరమావధి

మానవ జీవితము ఒక బుద్బుధప్రాయము మనము ఎక్కడ నుండి పుట్టామో అక్కడికే వెళ్ళక తప్పదు. నీటి బుడగ నీటిలోనే పుడుతుంది. నీటిలోనే కరిగిపోతుంది. ఇదే జీవిత పరమావధి. బ్రహ్మకి మానవజన్మ నిర్మాణం కొరకు మట్టికావలసి వచ్చినదట. వెళ్ళి భూదేవిని అడుగగా మట్టిని యిస్తానుగాని తుదకు నామట్టి నాకే ఇవ్వాలన్న షరతు పెట్టిందట. అలాగే మానవుడు మట్టిలోపుట్టి తుదకు మట్టిలోనే కలిసిపోతున్నాడు. మట్టితో మనము అనేకరకాలుగా పాత్రలు తయారుచేస్తున్నాము వాటిని అనేక రకాలుగా ఉపయోగించుకుంటున్నాము. అవి పగిలి తుదకు అన్నీ మట్టిలో కలిసిపోతున్నాయి. అలాగే ప్రతిజీవి ఒక్కొక్కరకమైన పాత్రలు పోషిస్తూ పాత్ర పూర్తి కాగానే తెరపై బొమ్మలాగా కనుపించకుండా కనుమరుగైపోతున్నాడు. ప్రతిజీవి ఎక్కడ నుండి వచ్చాడో అక్కడకేవెళ్ళిక తప్పదు. మహా సముద్రాలలోని నీరు ఉప్పగా ఉంటుంది. ఆ నీరు సూర్యరశ్మికి ఆవిరియై మేఘములుగా ఏర్పడి వర్షిస్తాయి. ఈ

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

వర్షపు నీరు స్వచ్ఛంగా ఉంటుంది. ఈ నీరు నదులుగా ఏర్పడి పంటలు పండించి, ప్రకృతిని సస్యశ్యామలము చేసి, జీవులకు జీవ నాధారమై సముద్రంలో చేరుతాయి.'ఎచ్చట పుట్టిన అచటకేగుట కోటినైజము ప్రాణికి అని గీతావాక్యము. సముద్రములోని నీరు అనేకమార్పులు చెంది స్వచ్ఛము పరిశుద్ధమయినది. ప్రాణికోటికి ప్రాణాధారమై తిరిగి సముద్ర ములో కలియుచున్నది. అలాగే మనము పరోపకార చింతన పెంచు కోవాలి. కల్మషరాహిత్యం చేసుకోవాలి. నిష్కల్మషులుగా పరమాత్మ సాయు జ్యము పొంద సంసిద్ధులు కావాలి. అప్పుడు భగవత్ప్రసాదితమైన జన్మను అనుభవించి చివరకు భగవంతునికే అర్పించుకోవాలి.

బియ్యపు గింజమీద పొట్టు ఉన్నంత వరకు దానిని ఎక్కడ పెట్టి నీరుపోసినా మొక్కమొలుస్తుంది.గింజపై పొట్టు తీసివేసి ఎక్కడుంచి నీరుపోసినా మొలవదు "పునర్జన్మ నవిద్యతే" పునర్జన్మలేదు. అలాగని బియ్యపు గింజ వడ్లగింజ వేరుకాదు. వడ్ల గింజలోనిదే బియ్యపు గింజ. జీవికి ప్రపంచభోగ బాగ్యాలు వ్యామోహాలు వడ్ల గింజపై పొట్టులాంటివి. వ్యామోహాలు ఉన్నంత సేపు పునర్జన్మ ఉంటుంది. అవి విసర్జించిన పునర్జన్మ ఉండదు. అదే మోక్షము అని చెపుతూఉంటారు. మీ కర్మ ఫలాన్ని పరిపక్వం కానివ్వండి. అప్పుడు మీకు పూర్తి ఫలం దక్కుతుంది. "బీజం మాం సర్వభూతానం" ఫలమునకు విత్తనమే మూల కారణం మీ అందరిలోను ఉన్న విత్తనమును నేనే అన్నాడు. "ఏకంసత్‌వి ప్రాః హుదావబదంతి" ఉన్నది ఒక్కటే అదే అనేకాలుగా రూపొందింది. అనేకత్వమనేది దృష్టి కల్పితమేకాని సృష్టికల్పితముకాదు. సృష్టిలో ఉన్నది ఒక్కడే సృష్టికర్త ఒక్కడే కాని దృష్టి చేత వేరు వేరుగా మారిపోతున్నది. ప్రతి మానవునిలోను దివ్యత్వం అనేబీజముంది. దానిని మనం గుర్తించిన అంతా ఒక్కటైపోతుంది. అనేకత్వం ఏకత్వమైపోతుంది. ఈనాడు బీజమును చూడకుండా ఫలములను మాత్రమే చూడటం చేత ఏకత్వం అనేకత్వంగా కనుపిస్తుంది. ఇది చాలా తప్పు ఎందుకంటే ఫలములు వేరుగాని విత్తనము ఒక్కటే.

శ్లో॥ ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణ ముదచ్యతే
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవా వశిష్యతే । ఓం శాంతి,

అదీ పూర్ణమే, ఇది పూర్ణమే, పూర్ణములో నుండి పూర్ణమును తీసివేసిన మిగిలేది పూర్ణమే, బెల్లమును ఎన్నింటిలోవేసినా అన్నిటికి తీపి వస్తుంది. మిగిలిన ముక్కలో తీపి ఉంటుంది.అదే పూర్ణం.

ఒక మెతుకుతో అన్నం ఉడికినదని చెప్పినట్లు మనలో నున్న ఆత్మను ఒక్కదానిని గురించి తెలుసుకుంటేచాలు అంతా తెలిసినట్లే. ఆత్మ ఒక్క దానిని తెలుసుకుంటే సర్వము సులభముగా తెలిసిపోతుంది. మనస్సు అందరకు ఉన్నదని తెలుసుకాని అది ఎక్కడ ఉందో ఎవరికి తెలియదు. మనము పుట్టినాము ఆత్మ నుండి వచ్చినాము తిరిగి ఆత్మవద్దకేపోయి చేరాలి ఆ చేరుటకు తగిన సాధన అవసరం. మధ్యలో ఆగిపోతే అటూ ఇటూ కాకుండా జీవితము నలిగిపోతుంది. తిరిగి మరల పంచభూతము లలో కలిసిపోతుంది. కాని అది స్వస్థానముకాదు. స్వస్థానమనేది పంచ భూతములకు కూడా ప్రదానమైన స్థానము. అదియే దివ్యత్వము మనమందరము దివ్యత్వము నుండి వచ్చినాము మరల దివ్యత్వములోనే చేరాలి. మధ్యలో మనము పెరుగుతూ రాగద్వేషాలకు లోనై జీవిత బాధలుపడుతూ భగవంతుని ధ్యానము మరచినాము.కనుక నీ హృద యానికి పట్టినమలినాన్ని భగన్నామస్మరణతో శుభ్రం చేసుకో మలినమైన నీ మనస్సు సద్గురువు చెంత చేర్చు నీమలినాలను పరిశుభ్రం చేస్తాడు. సంసారసాగరమనే సముద్రమునుండి వైరాగ్యమనే ఒడ్డుకుచేర్చి ఆధ్యాత్మక సాధనతో దరిచేరుస్తాడు.

నిత్య జీవితములో చెడ్డభావాలను నీదరి చేరకుండా చూచుకో, భగవం తుడు నీకు విచక్షణా జ్ఞానాన్ని ప్రసాదించాడు. నీలో నీవు తర్కించుకో దుర్గుణాలను తరిమివెయ్యి సద్గుణాలను దరిచేర్చుకో నీవు సద్‌గ్రంధ పఠనముచేయి సద్గురువుల చెంత చేరు వారి సన్నిధిలో నీకు భగవద్భా వాలు అంకురిస్తాయి. ఉపవాసాలతో తిండిమానివేసిన ప్రయోజనము లేదు. శరీరము నీరసిస్తుంది. కనీసముఆస్థితిలో నామస్మరణ కూడా సరిగాచేయలేవు. పఠనము చేయలేవు. నీ భక్తి భావములను వివరించ లేవు. కనీసము ఏకాగ్రత కూడా నిలువదు. అందుచేనీవు ఉపవాసము చేయుటలో ఫలితమేమీ కనుపించదు. జీవితము చాలా విలువైనది. భగవంతుని అంశయే కనుకప్రాపంచిక సౌభాగ్యముల కొరకు ఆశించక మనశ్శాంతి కొరకు ప్రయత్నించు భగవంతుని సన్నిదానము కోరుకో

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

నిరంతర మనశ్శాంతి లభిస్తుంది. మోక్షము ఆకాశమున లేదు, పాతాళ మునలేదు. భూతలమున లేదు. పరిశుద్ధమైన మనస్సె మోక్షము, అని వశిష్ఠ మహర్షి చెప్పియున్నాడు.

మనస్సు నందు ఏ దోషమును ప్రవేశింప నీయక అనగా కామ,క్రోధ, లోభ,మోహముల తావీయక పిడికిన పాలవలె శుద్ధముగా కల్మషరాహిత్య ముగా నుంచుము. భగవంతుని సన్నిధి చేరటానికి మహాత్ములు కర్మ,భక్తి, జ్ఞాన, యోగ మార్గములెన్నో తమ అనుభవములలో తెలిపియున్నారు. అందు మీకనువైన మార్గము నవ లంబించి భగవంతుని కృపకు పాత్రులుకండి.మానవుడు జీవిత ములో ఏదో ఒక కర్మను చేస్తూ యుండాలి. ఆ సత్కర్మలను భగవంతునికి అర్పణచేస్తూ భగవంతునిపై చిత్తముంచితే ఇక సాధనకు కావలసిన దేమీ లేదు. జ్ఞానంలేనిదే మోక్షం లేదు. విరక్తిలేనిదే జ్ఞానం కలుగదు. ఈ సంసారం అనిత్యం అని తెలియ నంత వరకు వైరాగ్య భావం మనసున ఉదయించదు.

యోగంలో ఉండటం అంటే రాగ ద్వేష రహితంగా ఉండుటయే. ఏ మరపాటు, నిర్లక్ష్య వైఖరి సాధకుడు ఎన్నడూ దరి చేరనీయరాదు. అది మృత్యువుతో సమానం. ఆత్మవిశ్వాసానికి మొదట మెట్టు ఆత్మ పరిశీలనయే.

ధునిమంటలు

ఒక రోజు మధ్యాహ్నం ధునిలోని మంటలు ఎగిసి పడుతూ చావడి కప్పును దూలాలను కాల్చివేయగలదు నన్నవిధముగా ఉంది దానికివారు భయపడ్డారు. వారిని కూడా దహించి వేస్తుందేమో నన్నంత భయం కలిగినది. ఆ సమయంలో బాబా నిశ్చితంగా ప్రశాంతంగా ధ్యానంలో నున్నారు. చివరకువారికి ఓర్పునశించి బాబా చెంత చేరి ఆవేదన వ్యక్తం చేసినారు. బాబాధ్యానము నుండి తేరుకుని లేచి మంట వద్దకు వెళ్ళి "ఏమినీ ప్రతాపము చాలించు, శాంతించు, శాంతించు" అని గట్టిగా గర్జిస్తూ తన చేతనున్న సటకాతో భూమిపై కొట్టినారు అలా చేయగానే మంటలు తగ్గిపోయాయి. భక్తుల హృదయాలు సంతసించాయి. బాబాకు పాదాభివందనం చేసి భక్తులంతా వెళ్ళినారు. భక్తుల భయాందోళనలు గమనించి మంటలతగ్గించి వారికి ఊరట కలిగించారు.

ఆయన ఏజీవికి ఎటువంటి,హానీ కాని, కీడు కాని జరుగుట సహించడు. అతిసున్నితమైన విశాల హృదయముకలవారు పరుల బాధలను సహించలేని దయామయుడు. కరుణామూర్తి పంచభూతముల శాశించగల శక్తివంతుడు. ఈశ్వరాంశసంభూతుడు. అంతః కరణశుద్ధిగా "సాయి" నామాన్ని ధ్యానంచేస్తే. చరిత్ర పారాయణ చేస్తే పరిపూర్ణంగా నిష్కల్మషులవుతారు. బాబా కథలను శ్రవణం, మననం, నిధి, ధ్యానం చేస్తే బాబా కృపకు పాత్రులమయి దివ్యాను భూతి ప్రాప్తిస్తుంది ఇది సత్యం.

వర్షపాతం

ఒక దినం షిరిడిలో పెద్ద తుఫాను సంభవించినది. ఉరుములు మెరుపులతో ప్రకృతి బీభత్సమయి గ్రామమంతా జలమయమయింది. ప్రజలు భీతిచెందుతున్నారు. వెంటనే బాబా శరణు జొచ్చారు. తుఫాను భీభత్సాన్ని నివేదించారు. బాబా మనసు కరిగి, మసీదు అంచున నిలబడి, **"ఆగు నీ తీవ్రతను తగ్గించు, నెమ్మదించు",** అని గట్టిగా గద్దించినారు. అంతే ప్రకృతి కూడా ఆ ఆజ్ఞకు లోబడి వెంటనే తీవ్రతతగ్గి ప్రశాంతత ఏర్పడింది.

ప్రకృతిని శాసించగలరు.మహామహోన్నత మూర్తి బాబా.

కాకా మహాజని

కాకామహాజని అను భక్తునకు హఠాత్తుగా నీళ్ల విరోచనాలు ప్రారంభయ్యాయి. బాధపడుతున్నాడు, కాని ఎలాంటి మందులు తీసుకో లేదు. డాక్టరు సలహాను అడుగలేదు బాబాకు చెప్పలేదు. బాబాపై భారము వేసి బాబా సర్వజ్ఞుడు అంతా వారికి తెలుసు అని మహాజని నమ్మకం. అందుచే వారికి ముఖతా ఈ విషయము చెప్పలేదు. బాబా ఎప్పుడు తలచుకుంటే అప్పుడు నాకు జబ్బునయమవుతుంది అనే దృడ సంకల్పం, ఉంది. ప్రారబ్ద కర్మలు అనుభవించవలసినదే అనే విశ్వాసంతో నిత్య కార్యక్రమాలకు ఏమి అడ్డురాకుండా అన్నియధావిధిగా జరుపుతూనే యున్నాడు. వ్యాధి మాత్రము దినదినాభివృద్ధియగుచున్నది. బాధలు పెరుగుతున్నాయి నయంకాలేదు. ఏ మాత్రము చలించక భారమంతయు బాబాపై వేసినాడు. ఇంతలో మసీదులో రాళ్ళు పరుచు పనివారు వచ్చి

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

గునపముతో ఒక వేటు వేయగా ఆ శబ్దమునకు ఉగ్రుడై కేకలు పెడుతూ ఎవడు రాళ్లు త్రవ్వుతున్నది. వారినడ్డి విరగగొడతాను అంటూ కళ్ళెర్ర చేసి లేచాడు బాబా. అందరు భయంతో పారిపోయినారు. కాకాకూడా పారిపోవ ప్రయత్నించగా అతనిచేతిని వదలక గట్టిగా పట్టుకుని, నీవెక్కడకు పోతావు కూర్చో అని తనముందుంచుకుని తిడుతూ క్రింద పడియున్న పల్లీల సంచిని చేత తీసుకుని, దానిలోని పల్లీలను నలిపి ఊదిశుభ్రముచేసి మహాజనికి తినమని యిచ్చి తాను కొన్ని తిన్నారు. "తినవయ్యా తిను అనసాగాడు బాబా, దాహం అనగానే కాకావెళ్లి నీళ్లు తెచ్చినాడు. తాను కొద్దిగా త్రాగిమిగిలిన నీటిని కాకా చేత త్రాగించాడు బాబా. ఇక నీ విరోచనాలు పోతాయిలే అన్నారు బాబా. అంతే ఆ క్షణం నుండి పూర్తిగా విరోచనాలు ఆగిపోయాయి.

ఉదరశూల వ్యాధి

పార్దా నగరంలో దత్తోపంత్ అనే ఒక గృహస్థుడున్నాడు. అతడు ఉదరశూలవ్యాధితో పదునాల్గు సంవత్సరముల నుండి బాధపడు తున్నాడు. అనేక విధాల ప్రయత్నించాడు ఫలితము లేదు వ్యాధి, తగ్గలేదు. బాబా దరిచేరి తన బాధనంతా విన్నవించుకున్నాడు. తన బాధను నివారించమని, మరీ మరీ ప్రార్థించుకున్నాడు. బాబా అతనిపై కరుణించి, తన హస్తముతో అతనిని దీవించి,ఊదితో, ప్రసాదం యిచ్చి ఆశీర్వదించి నాడు. అంతే ఆ వ్యాధి మటుమాయం అయింది. వ్యాధి మరల కనుపించ లేదు.

వారి వాక్కు వేదవాక్కుగా స్వీకరించేవారికి, వారిని హృదయ పూర్వక ముగా సంశయరహితంగా నమ్మెవారికి, వారి చర్యే మందు అదే అమృతం అదే సర్వవ్యాధి నివారణ.

శ్రీ షిర్డీ సాయిలీలామృతం

ఎనిమిదవ అధ్యాయము

1. మందుల నిచ్చుటమానివేయుట: రోగి పచ్యం పాటించని కారణాన మందులిచ్చుట మానివేసినాడు
2. నానాసాహెబ్ నిమోర్కర్ : ఊరువెళ్ళి నిదానముగా రమ్మనుట
3. బ్రహ్మమును అన్వేషించుట : నలుగురు సాధువుల అన్వేషణ
4. మూళేశాస్త్రికి బాబా కృప : జ్యోతిష్యం.

బాబామందులిచ్చుట మానివేయుట

బాబా మొదట షిరిడీ వచ్చిన రోజులలో ఆకుపసరులతోను వివిధ మూలికలతోను వ్యాధుల నివారణ చేసేవారు. అవసరమయిన వారి ఇండ్లకు వెళ్ళి వారికి మందులతో పాటు సపర్యలు కూడా చేసేవారు. ప్రతిఫలమేమి అపేక్షించేవారు కాదు. ఒక పర్యాయము "గణపత్ హరికనాడేకు" కుష్ఠు జ్వరం వచ్చి చాలా బాధపడుతూ బాబా వద్దకు చేరినాడు. బాబా దయతలచి ఆ కుష్ఠు రోగిచేతి ఒక పామును పట్టి తెమ్మని, అది నిన్ను కరవదు అని ధైర్యము చెప్పి అతనిచేత పామును తెప్పించి ఆపాము విషముతోనే మందు తయారు చేసి ఇచ్చినారు. మందు జాగ్రత్తగా తీసుకొను చుండమని కొన్ని నిబందనలు, పత్యము చెప్పి వాటిని జాగ్రత్తగా ఆచరించమని చెప్పి పంపినాడు. అందునా దాంపత్యము నిషేధమని గట్టిగా చెప్పి పంపినారు. వ్యాధి తగ్గగానే ఆనియమములను ఉల్లంఘించుటచే రోగము మరల తిరగబెట్టినది. అన్ని పదార్థములు తినుట చేతను వ్యాధి పూర్తిగా ముదిరినది. బాబాను తలవలేదు మరణించినాడు. ఆమరణ వార్తవిన్న బాబా ఆనాటినుండి

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

మందులు ఇచ్చుటమాని వేసినారు. ధుని నుండి వచ్చిన విభూతిని "ఊదిని" సర్వవ్యాధినివారణగా రోగులకు ఇచ్చుట మొదలిడినాడు. విభూతితో "ఊదిలో" ఏమున్నను వారి సంకల్ప బలమే వ్యాధి నివారణకు మూలముగాయుండెడిది.

ఆయన దర్శన, స్పర్శలచేత గ్రుడ్డివారికి కండ్లు వచ్చాయి. కుంటి వానికి కాళ్లు వచ్చాయి. కుష్ఠువ్యాధులు మాయమయ్యాయి. బాబాను చంపాలని వచ్చినవారు. ఆయన చూపుచే నిచ్చేష్ఠులై నిర్వీర్యులై నిలిచినారు. కండ్ల కలకలతో బాధపడుతున్న భక్తునకు నల్ల జీడిగింజల ముద్దను కంటికి కట్టి, నయము చేసినారు. నల్ల జీడిగింజ కంటికి తగిలితే చూపు పూర్తిగా పోతుంది అటువంటి జీడి గింజలతో వైద్యము చేసి చూపు తెప్పించినారు. వారి చర్యలు వింతగా నుండేవి.

ఆయన అభయప్రదాత, ఆయన స్పర్శ, దర్శనం, ఆశీర్వచనాలతో సర్వ సుఖ శాంతులు కలిగేవి. ఆయన సంకల్ప సిద్ధుడు సంకల్ప బలముచే సమస్త కార్యములు. నిర్విఘ్నముగా నెరవేరేవి.

నానాసాహెబ్ నిమోణ్‌కర్

నానాసాహెబ్ నిమోణ్‌కర్ అనే భక్తుడు. ఒక భూస్వామి, ప్రభుత్వ మతనికి మెజిస్ట్రేట్ పదవి నిచ్చింది. చాలా మంచివాడు. వృద్ధుడు పూజనీయుడు, మాధవరావుకు పెదనాన్న. ఆయన ధర్మపత్ని చాలా నిష్ఠగలది. ఇద్దరు సాయిభక్తులు. షిరిడీలో సాయిచెంత ఉండాలనే సంకల్పముతో షిరిడీ గ్రామంలోనే స్థిర నివాసమేర్పరచుకున్నారు. వారిరువురు బ్రహ్మ మహూర్తములో లేచి నిత్య కృత్యము లాచరించుకుని, వారి పూజలు యధావిధిగానిర్వర్తించుకుని, తెల్లవారుఝాము కాకడ హారతికి ఇద్దరు హాజరయ్యేవారు. నిరంతరము చావడిలో బాబా సేవలో నిమగ్నమయ్యేవారు. వారికి వేరే చింతనలేమియులేవు. సూర్యాస్తమయము వరకు బాబా వారి సేవలోనే కాలము గడిపేవారు. వారి పాద సేవ చేయుచు ఆనందించేవారు.వారి కుమారుడు బేలాపూర్‌లో ఉంటున్నాడు. ఆ కుర్రవానికి అస్వస్థతగా నున్నదని కబురు తెలియగా ఆమె బేలాపూర్ వెళ్ళుటకు నిర్ణయించుకుని, భర్తకు చెప్పగా, సరే వెళ్ళి రేపు తప్పనిసరిగా రమ్ము అని అజ్ఞాపించారు. ఆమెకు మరునాడు "పోలా" పండుగ (ఎద్దులకు పూజ చేయు పండుగ) కు ఆ దినము అక్కడ

ఉండాలని అనుకున్నది పైగా ఆ దినము అమావాస్య ఆ దినము ప్రయాణము చేయరాదు శాస్త్ర విరుద్ధము ఆశుభము అంటారు. బేలాపూర్ వెళ్ళి పోలం పండుగచూడాలని చూస్తే మరునాడు రాలేదు. భర్త ఆజ్ఞను మీరలేదు. సందిగ్గమయింది. గ్రామాంతరము వెళ్ళునప్పుడు గ్రామస్థులందరు బాబా పాదాలనంటి అనుమతి తీసుకుని, వెళ్ళుట ఆచారము, అలాగే బాబా పాదాల నంటినది, వెంటనే అమ్మా వీలయినంత త్వరగా వెళ్ళి 4 దినములు అక్కడ ఏ చింతలు లేక నిశ్చింతగా గడిపి రమ్ము అని ఆశీర్వదించారు. బాబా ఆజ్ఞకు తిరుగులేదు, నానా కూడా సరేనని సమ్మతించినారు.

వారి మనో, భావాలను గమనించి ఆమె ఆనందము కొరకు తీర్పు నిచ్చి ఆమె సందేహము నివృత్తిచేసి, భర్త అనుమతి కూడా లభించునట్లు చేసి వారిద్దరకు సంతృప్తిని ఆనందాన్ని కలిగించ గల సాధుపుంగవుడే శ్రీసాయిబాబా.

WWW.MOHANPUBLICATIONS.COM

బ్రహ్మమును అన్వేషించిచుట

ఒక మహారణ్యములో నలుగురు సాధువులము చేరి బ్రహ్మమును గూర్చి వర్ణింపసాగాము. మేమందరము వేదశాస్త్ర పురాణాలను ఆమూలాగ్రంగా చదివి అర్థము చేసుకొన్న జ్ఞానవంతులము అను అహంమా అందరకు ఉంది. "ఉద్ధరేత్ ఆత్మానా ఆత్మానం" నిన్ను నీవే ఉద్ధరించుకో మోక్షము కొరకు ఎవ్వరిపైనా ఆధారపడవద్దు అని గీతలో చెప్పియుంది అని మాలో ఒకతను అనెను. రెండవవాడు మనము సంకల్ప వికల్పాల నుండి మనసును సూన్యం చేసుకోగలిగితే చాలు అనెను. బ్రహ్మము తప్ప మరెవరు లేరు అని మూడవవాడు అన్నాడు. ఈ జగత్తు అనిత్యం, వికారయుక్తం, నిర్వికారం మాత్రమే నిత్యం ఇంకా చేయదగిన అనుష్ఠానం సాధన ద్వారా చేయాలి. శరీరాన్ని పంచప్రాణాలను గురుపాదాలకు సమర్పించాలి అన్నాను నేను.

నలుగురము బ్రహ్మాన్వేషణ కొరకు అడవిలో ఇష్ట మొచ్చిన రీతిలో తిరుగు తున్నాము.ఆ సమయములో మాకొక 'వంజరి' ఎదురయి ఎండగా ఉంది. మీరు ఎక్కడకు పోవుచున్నారు. దేని కొరకు వెతుకు తున్నారు అని అడిగినాడు. మీకు ఈ అడవిలో మార్గదర్శకుడు లేనిదే తిరుగుట చాలాకష్టము. వృధాశ్రమ అన్నాడు. కాని మాకు అన్నీ తెలుసు

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

నన్న అహంఉంది. సూర్యకిరణాలు కూడా చొరబడని మహారణ్యం ఆ ప్రాంతమంతా తిరిగి తిరిగి బయలుదేరిన చోటుకే చేరినాము. మరల వంజరి కలిశాడు. దారి తప్పినట్లున్నారు .అకాలమయినది భోజనము చేయండి తదుపరి మీ అన్వేషణ ప్రారంభించండి అని గట్టిగా బలవంత పెట్టినాడు. ఎవరయినా, భుజించమని అంటే తినండి అది శుభకరం. శాంతం, సహనం, వహించమన్నాడు. అతని మాటలు లక్ష్య పెట్టలేదు.వారందరు మరల బయలుదేరినారు. మేమందరము విద్యాధు కులమనే అహంఉంది. కాని మాకు, దయ, కరుణ, లేవు అతడు నిస్వార్థంగా మమ్ముల ఆహారము, భుజించమని ప్రేమతో ఆహ్వానించాడు. యితరులను ప్రేమించువారే. నిజంగా జ్ఞానులు అని నామనసుకు తోచినది నాకుఆకలి కూడా దహించివేస్తున్నది. నేను అతనిచ్చిన అతి ధ్యాన్ని స్వీకరించాను. చల్లనినీరు త్రాగినాను. అంతే హఠాత్తుగా గురురాజ్ అక్కడ ప్రత్యక్షమయ్యారు. మీకిష్ఠమయిన నా వెంట రండి మీ అన్వేషణ పూర్తి చేయిస్తాను అన్నారు గురువుగారు. నేను మనఃపూర్వకముగా అంగీకరించినాను. వెంటనే గురువుగారు తనవెంట ఒక బావి వద్దకు తీసుకువెళ్ళి నా రెండు కాళ్ళను త్రాడుతో కట్టివేసి ఒక బావిలో తలక్రిందు లుగా వ్రేలాడదీసినారు. అలాగే నన్ను వదలివెళ్ళి 4,5,గంటల తరువాత తిరిగివచ్చి నన్నుపైకి తీసి ఎలాగున్నది అని అడిగినారు. పరమానంద భరితుడనయ్యాను వర్ణించ నాతరముకాదు అని వినయముగా వివరించి నాను. నన్ను ఆశీర్వదిస్తూ తలనిమిరినాడు. పక్షి తన పిల్లలను ఒడిన చేర్చి రక్షించి కాపాడినట్లు నన్నుతన బాహువుల చేర్చి కాపాడినాడు. నేను అవలీలలగా ముక్తిపొందాను. పాపాలు నశించి సంచిత కర్మలన్నీ తుడుచుకుపోయాయి. గురువును నిరంతరంచూస్తూ ఉండి పోవాలని పించింది. గురురాయుడే తల్లి, తండ్రి, ఇల్లువాకిలి, మిగతా సర్వము మరచిపోయాను. గరురాయుణ్ణి ధ్యానించసాగాను. గురువుకన్న నాకేమి గోచరము కాలేదు. దీనినే అనన్యచింతన అంటారు. నేను అనన్యభక్తి భావముతో గురువును సేవించాను. మా గురువు నాకు జ్ఞాన సంపదను కలుగచేశాడు. సర్వము నాకు విదితమయింది. దేని కొరకు నేను వెదక నవసరము లేకుండా పోయింది. ఆత్మజ్ఞానం దానంతట అదే నాలో ప్రవేశించి ప్రకాశించింది. దేని కొరకు నేను ప్రయత్నము చేయలేదు. అధ్యయనము చేయలేదు. సర్వము దానంతటదే తేట తెల్లమయింది.

సాధువులు మార్గాలు విలక్షణంగా ఉంటాయి. స్వాను భవం మిాదగాని అర్థంగాదు. ఇక్కడ శ్రద్ధయే ప్రదానం, శ్రద్ధ, విశ్వాసం లేకపోతే మనము ఏమి సాధించలేము.

భక్తుడు శ్రద్ధ, భక్తి, విశ్వాసాలు కలిగియుండి గురువుకు సంపూర్ణ శరణాగతుడై తను ధనమానాదులతో పరిపూర్ణంగా సేవించాలి. ఇలా గురువును సేవించి సాధించినవారు బాబా. ఇది నాగొప్ప తనంకాదు భగవంతుని లీల ఆయనే ఎత్తుతాడు, పడవేస్తాడు సర్వానికి కర్త అతడే అని తలంచాలి. భక్తుడు ఎల్లవేళల భగవంతునిపై ఆధారపడియుంటాడు స్వతంత్రుడు కాడు. "మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ" వారిని పూజించమని గౌరవించమని ఆశీస్సులు పొందమని శృతులు ఆదేశిస్తున్నాయి. **చిత్త శుద్ధి లేనిదే ఆత్మజ్ఞానం అసాధ్యం. ఆత్మజ్ఞానం కోసం ప్రయత్నించని వారి జీవితం నిరర్థకం. ఆత్మసాక్షాత్కారాన్ని గురువు అరచేతి ఉసరిగలా చూపించగలడు. పరమపురుషార్థమైన మోక్షాన్ని గురువు ద్వారా పొందగలం. శ్రీ యశం ఔదార్యం జ్ఞానం, వైర్యాగం, శాంతి ఈ ఆరు లక్షణాల భగవంతుని దరి చేర్చుసద్గుణాలు.**

మూళేకు-బాబా కృప కలుగుట

మూలే శాస్త్రి షట్‌శాస్త్ర పారంగతుడు. జ్యోతిష్యశాస్త్రంలో మంచి ప్రావీణ్యంగలవాడు. సాముద్రిక శాస్త్రంలోను అగ్రగణ్యుడు. ఒకనాడు బాబాసాహెబ్ బుట్టీని కలసి మాట్లాడి వెంటనే రావాలని బయలుదేరి ఆయన వద్దకు వెళ్ళగా బుట్టి మరికొందరితో కలసి, మసీదుకు బయలు దేరి వెళుతుండగా. మధ్యలో కలిసినాడు. వారితోకలసి, ఆయన బాబా దర్శనానాకి వెళ్ళాడు. బాబా దర్శనం ఆయనను సమ్మోహితులను చేసింది. బాబా అచ్చట పండ్లను భక్తులకు తన స్వహస్తాలతో పంచిపెడుతున్నారు. మూళే, బాబా దివ్యమంగళ విగ్రహాన్ని చూస్తూ నిశ్చేష్ముడయినాడు. దృష్టి నిదానంగా బాబా పాదాలచెంత చేరింది. వారి పాదా లపై ధ్వజ,వజ్రం, కర రేఖలుకనుపించాయి. వారిపాదాలకు మనస్సులోనే నమస్కరించు కున్నాడు. ఈ రేఖలు మహాపురుషులకు తప్ప అన్యులదేహాలపై కనుపిం చవు. వాటిని నిశితముగా పరిశీలించాలని ప్రయత్నించినారు ముళే. కాని వారికి వారి చేతి రేఖలుగాని పాద రేఖలుగాని చూపించుటకు యిష్టపడలేదు. చూడనీయలేదు. కాసేపు మౌనముగా కూర్చుని లేచి

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

వాడాకు వెళ్ళి స్నానంచేసి'ధావళి'ధరించి, అగ్నిహోత్రం పూజ చేయ సాగాడు. బాబాకూడా లెండీకి బయలుదేరుతూ కాషాయరంగు బట్టలు తీసుకురా నేను వాటిని ఈదినము ధరించాలనుకుంటున్నాను అని ఒక భక్తునికి చెప్పినాడు. ఇదేమి వేషము అని భక్తులంతా అనుకుని ఆశ్చర్యపడ్డారు. వాటి అర్ధము ఏదో ఉంటుంది. వారిమనసులో ముందు ఆలోచనవస్తుంది. అది వాక్కుగా మారుతుంది. అదితప్పక చేస్తారు. ఇది వారిప్రవర్తన, బాబాలెండీ నుండి తిరిగివచ్చారు. సన్నాయివాయి ద్యాలు మ్రోగాయి. ఆరతి సమయమయింది. మసీదుకు వస్తావా అని జోగ్, మూళేను అడిగాడు నేనుమడితో నున్నాను. మధ్యాహ్నం బాబా దర్శనం చేసుకుంటానులే అని మూళే చెప్పాడు. జోగ్‌హారతి ఏర్పాట్లు చేశాడు. బాబా వచ్చి తన ఆసనంలో కూర్చున్నారు. కొత్తగా వచ్చిన బ్రాహ్మణుని దగ్గర నుంచి దక్షిణ తీసుకుని రండి అని బాబా చెప్పగా బూటీ వెళ్ళి దక్షిణ అడుగగా "నేను పవిత్ర అగ్నిహోత్రుడను నేనెందుకు ఇవ్వాలి" అని అనుకుంటూ సరేసాయి అంతటి మహాత్ముడే అడిగినాడు. అని దక్షిణ తీసుకుని, సంశయస్తూ నేను పూజ ఆపివెళ్లాలా అనుకుంటూ మసీదుకు వెళ్ళగా, అతనేమో పవిత్రుడే. మసీదు నాకు అపవిత్రం. లోపలనున్న బాబావద్దకు ఎలా వెళ్ళగలను. అని సంశయంతో చేతులు జోడించి బాబాపై పూలు విసరివేశాడు. అంతే అతని కనులముందే బాబా అదృశ్యమయినాడు అదే స్థానములో పూజ్యగురుదేవులైన "ఘోలప్‌నాథ్" ప్రత్యక్షమయ్యారు.ఆయన ఎప్పుడో సమాధి చెందారు కాని నా కనుల ముందు ప్రత్యక్షంగా కనుపిస్తున్నారు. ఇది కలయాలేక నిజమా అను సంభ్రమాశ్చర్యాలు కలిగినాయి. అంతటితో బాబాపై సంశయాలు అన్నీ పటాపంచలై తొలగిపోయాయి.అక్కడ స్థిరనివాసం ఏర్పరచుకున్నాడు. అతని మనసు నిశ్చలమయింది. అతని అగ్రవర్ణాభిమానం అంతరించింది. సంశయనివృత్తి అయింది.

ప్రతి విషయాన్ని ఆయన బోధన ద్వారా కాకుండా ప్రత్యక్ష నిదర్శన పూర్వకంగా అనుభవాన్ని కలిగించి, ఆలోచించుకొనుటకు తర్కించుకొనుటకు తావివ్వక వారి హృదయములకు, హత్తుకొను రీతిన ప్రత్యక్ష అనుభవాన్ని కలిగించేవారు అప్పుడు వారు సంతుష్టులయి పరిపూర్ణానంద మను భవించెదరు, ఇదియేవారి ప్రత్యక్ష నిదర్శనము"

శ్రీ షిర్డీ సాయిలీలామృతం

తొమ్మిదవ అధ్యాయము

1.	భీమాజీ పాటిల్	:	క్షయవ్యాధిగ్రస్తుడు
2.	బాలగణపత్ షంపే	:	కుక్కకు పెరుగు అన్నమం పెట్టుటచే జ్వరమునయమగుట
3.	బాపూసాహెబ్ బూటీ:		బాదంపిస్తా, ఆక్రోట్‌తో విరోచనములు తగ్గించుట
4.	అళంది స్వామి	:	చెవిపోటు, అల్లాఅచ్చాకరేగా, వాగ్బలంచేతగ్గుట
6.	హార్దానివాసిదత్తోపంత్	:	14 సం॥లకడుపునొప్పి, స్పర్శచే నయమగుట

భీమాజీ పాటిల్ - శ్రీసాయినాథాయనమః

"నారాయణ" అనే గ్రామంలో భీమాజీ పాటిల్ అనే వ్యక్తిగలడు. ఆ గ్రామం పునాజిల్లాలోని జున్నూరు తాలూకాలో గలదు. అతను చాలా దయాశాలి, సహృదయుడు దానశీలి, ఏ కొరత లేక సకల సంపదలు ఉన్నాయి. అతిధి సత్కారములను చేయుచుండెడివారు. సుఖముగా కాలము ఆనందముగా గడచిపోవుచున్నది. ఇంతలో విధి విపరీతమైనది. 1909లో హఠాత్తుగా భీమాజీకి కష్టాలు ఎదురయ్యాయి. "పూర్వజన్మ కృతంపాపం వ్యాధి రూపేణ భాద్యితే" అన్నట్లు అతని ఆరోగ్యం క్షీణించి

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

"క్షయవ్యాధి" ఆరంభమయింది. జ్వరముతోను రొప్పుతోను చాలా బాధపడుచుండెడివాడు. అతని పరిస్థితి రాను రాను దుర్భరంగా మారి పోతున్నది. మంత్రాలు, తంత్రాలు దేవ పూజలు ఎన్నోచేశాడు, చేయించాడు కాని ఏమంత్రముతోను సుగుణము కనుపించలేదు. డాక్టర్లు తమ యధాశక్తి వైద్యం చేశారు. ఫలితము కనిపించలేదు. భీమాజీకి కూడా జీవితముపై ఆశ సన్నగిల్లింది. నిరాశ నిస్పృహలతో చావు కొరకు ఎదురు చూచుచున్నారు. సుఖముగా జీవితముగడచు చున్నంత సేపు భగవంతుని ఎవరు తలంచరు. విపరీతమైనకష్టాలు వచ్చినప్పుడు భగవంతుడు గుర్తుకువస్తాడు. అప్పుడు వానిని తలంచుతారు. ఇది మానవ జన్మ లక్షణం. ఆఖరిక్షణంలో పాటిల్‌కు నానాగుర్తుకువచ్చి అతను అయితే ఏదో ఒకటి చేస్తారు అనునమ్మకముతో వానికి ఒకఉత్తరం వ్రాయించారు. నా జీవితము ముగియులోపు మిమ్మలను ఒక్కసారిదర్శనం చేసుకోవాలను కోర్కెకలిగింది. నాకు ప్రాణముపై ఆశ పూర్తిగా పోయినది. అందరు ఆశలు వదులుకున్నారు. ఇది ఆఖరి చివరికోర్కె అని వ్రాశాడు పాటిల్. ఆ ఉత్తరాన్ని నానా "చాందోర్కర్ చదువుకుని ఉత్తమునికి ఇంత దుస్థితా అని తలచి చింతించినాడు.

నానా పాటిల్‌కు వెంటనే జాబు వ్రాస్తు "ప్రస్తుతము నీకు తరుణోపాయ మొక్కటే నీవు శ్రీసాయి చరణాలకు సంపూర్ణ శరణాగతుడవైతే నీకు ఫలితం దక్కుతుంది. ఆయనే మనందరకు తల్లీ,తండ్రి, సంరక్షణ కర్త సర్వముతానే. మనలను బిడ్డలుగా ఆదరిస్తారు. ఆయన స్పర్శచే కుష్ఠురోగములు నయమయ్యాయి ఇక క్షయవ్యాధి ఎంత? ఆత్మ నివేదన చేసుకో భారము బాబాపై వెయ్యి అంతా ఆయనే చూచుకుంటాడు చింతించకు. నీవు త్వరగావచ్చి సాయిపాదాల చెంత చేరు. ఆ పాదాలే నీకు రక్షణ కల్పిస్తాయి అని వ్రాసినాడు నానా.

పాటిల్‌కు షిరిడీలో సాయిసన్నిధిని ఎప్పుడు చేరుదామా ఎప్పుడు ఆయన పాదాలునాశ్రయించుదామా అను ఆత్రుత ఎక్కువయింది. తన ఆప్తులతో ప్రయాణ సన్నాహాలు త్వరగా చేయించి మరునాడు షిరిడీ చేరినారు. మసీదు ముందు బండి ఆగినది. నలుగురు అతనిని బాబా ముందుకు చేర్చినారు. మసీదులో నానా సాహెబ్,మాధవరావుఉన్నారు, మాధవరావుగారిద్వారా స్వామిచరణాలు త్వరగాలభిస్తాయి అని అంద

రకు తెలుసు. అలాగే జరిగింది. "భీమాజీ పాటిల్"ను నిశ్చితంగా చాలా సేపు చూచి, మాధవరావుతో (శ్యామా) బాబా ఇలా అన్నారు. "ఇలాంటి దొంగలను నీవు ఎక్కడ నుండి పట్టుకువచ్చావు నాకెందుకు అంట గడతావు. ఇది నీకుబాగుందా చెప్పు" అన్నారు. వెంటనే పాటిల్ బాబా పాదాలపై పడి సాయినాథా అనాథనైన ఈ దీనునిపై నీ కరుణ చూపించు నన్ను కరుణించు నిస్సహాయుడను నీవే దిక్కు అని అతి దీనంగా ప్రాదేయపడి వేడుకున్నాడు.

బాబాకు అతని దీన స్థితిని ఆత్మశరణాగతిని చూచి కరుణ కలిగింది. బేటా ఇక వ్యధచెందకు **నీవు షిరిడీలో ప్రవేశించిన మరుక్షణమే నీ సమస్త దుఃఖాలు నశించాయి.** చింతించకు అని పలికినారు. మసీదు మెట్ల ఎక్కినంతనే వారికి దుఃఖ ప్రాప్తి కలుగుతుంది. నీవు భీమాబాయి ఇంట ఉండు, ఒకటి రెండు దినములలో నీ ఆరోగ్యం కుదుటపడుతుంది అని అభయమిచ్చినారు.

WWW.MOHANPUBLICATIONS.COM

"ప్రతి జీవి తాను చేసిన పాప ఖర్మలను తప్పక అనుభవించవలసినదే విధివశాత్తు ఒక మహాత్ముని ఆశ్రయం లభిస్తే ఆ బాధలు తీర్చగలశక్తి ఆ మహాత్మునికే ఉంది. వారిచే ఉపశమనము పొందగలరు. మహాత్ముల అనుగ్రహం లభించిన వారు వారి బాధలను జయించగలగుతారు. బాబా ఆశీర్వచనము సర్వరోగాలను పోగొట్టును.

బాలగణపత్ షింఫే

బాలగణపత్ అనే అతను దర్జీపనివాడు. బాబా భక్తుడు. ఒక దినాన బాబాతో నేను కొన్ని దినములనుండి, మలేరియా జ్వరంతో బాధపడుచున్నాను ఎన్నో మందులు తిన్నాను. కాని ఏమి ప్రయోజనం కనుపించలేదు. రోజు రోజుకు క్షీణించి పోవుచున్నాను. శక్తిపోవుచున్నది. బాబా ఇకనీవే నాకు దిక్కు అని ప్రాధేయపడినాడు.

"నీవు లక్ష్మి ఆలయము దగ్గరకు వెళ్ళి అక్కడ ఒక నల్లకుక్కకు పెరుగు అన్నము తినిపించు. అది పెరుగు అన్నం తిన్న నీవ్యాధి నయమగును. అని బాబా శలవు ఇచ్చినాడు. అలా చేయగా ఆ వ్యాధి పూర్తిగా తగ్గి ఆరోగ్యవంతుడ య్యాడు.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

బాపూసాహెబ్ బుట్టి

బాబా సాహెబ్ బుట్టీకి ఎప్పుడూ కడుపు త్రిప్పుట, మెలిపెట్టుట తిన్నది అరగకపోవుట, జీర్ణముకాక పులిత్రేవులు, విరోచనములు, వాంతులు అవుతుండేవి. చాలా కాలము బాధపడుతూ వచ్చాడు. ఎన్నో మందులువాడినాడు ఎందరివద్దనో మందులు తీసుకున్నాడు. కాని ఏ మాత్రము తగ్గలేదు నీరశించిపోవుచున్నాడు. ప్రతి నిత్యం బాబా దర్శనానికి తప్పనిసరిగా వెళ్ళేవాడు. రాను రాను మసీదుకు రాలేకపోతు న్నాడు. బాబాఇది విన్నాడు వెంటనే బుట్టీని పిలిచి కూర్చోబెట్టి "ఈక్షణం నుంచి బయటకు వెళ్ళుటకు వీలులేదు. నీ వాంతులు కూడా వెంటనే అగిపోతాయి అని తన వ్రేలును అతని ముఖంపై చూపుతూ అతని కన్నులలో చూస్తు శాసించారు. అంతే ఆ క్షణంనుంచి వాంతులువిరోచ నములు పూర్తిగా ఆగిపోయాయి. ఆరోగ్యవంతుడయ్యాడు. ఆయన కరుణే అమృతమయం.

ఒకసారి కలరావ్యాధి గ్రామంలో సోకింది మరల బుట్టీకి సోకింది. మరల వాంతులు విరోచనాలు అధికమయ్యాయి. డా॥పిళ్లే అనేక వైద్యాలు చేశాడుకాని ఎలాంటి ఉపశమనం కలుగలేదు. డాక్టరు భయపడి బాబా వద్దకు వచ్చి విషయమంతా వివరంగా చెప్పినాడు బాబాకు. అంతా విని పాలలో బాదం, ఆక్రోట్ పిస్తా బాగా మరగించి, పాలలో పూర్తిగా కలసిపోయిన తరువాత ఇవ్వండి. అని చెప్పినాడు బాబా. అలా చేసి త్రాగించినారు వెంటనే ఉపశమనం కలిగింది వారి చర్యలు చాలా వింతగా ఉంటాయి. బాబాపై శ్రద్ధ విశ్వాసం కలిగిఉంటేచాలు. ఎటు వంటి వ్యాధులు కష్టాలు దరిచేరవు ఇది సత్యం.

ఆళంది నుండి ఒకస్వామి

ఆళందిస్వామి షిరిడీ బాబా దర్శనానికై వచ్చాడు అతనికి చెవిపోటు చాలాకాలంగా ఉండేది ఆపరేషన్ చేయించుకున్నా కాని అది తగ్గలేదు. దానితో చాలా బాధపడుతుండేవారు. బాబాదర్శనం చేసుకుని "బాబా నీదయ నాయందు ఎల్లప్పుడు ఉంచు" అని పాదాలు తాకినాడు. ఆయ నను బాబా ఆశ్వీరదించి పంపినారు తరువాత తన చెవిపోటు పూర్తిగా తగ్గినది. బాబాకు జాబులో కృతజ్ఞతలు తెలపుకున్నాడు.

హోర్దానివాసి దత్తోపంత్

హోర్దానివాసి దత్తోపంత్ అనునాతడు పదునాల్గు సంవత్సరముల నుండి విపరీతమయిన కడుపునొప్పితో బాధపడుచుండెను. చాలా మంది వైద్యులనాశ్రయించి అనేకరకముల వైద్యముచేయించినాడు. ఫలితము మాత్రము కనిపించలేదు. విసిగి, వేసారి, ఇంతలో బాబా కీర్తిని విని ఆఖరి ఆశతో బాబా సన్నిధి చేరి బాబా పాదాల నాశ్రయించాడు. బాబా కరుణించి అతని తలపైహస్తముంచి ఆశీర్వదించి ఊది, ప్రసాదము ఇచ్చినారు. అంతే ఆ వ్యాధి మరల కనుపించలేదు.

మాధవరావు దేశపాండే మూలవ్యాధితో బాధపడుచున్నాడు. సోనా ముఖి ఆకుతో నయము చేసినారు. మరల కొంత కాలమునకు ఆ వ్యాధి కనుపించగా లోగడవాడిన సోనాముఖి ఆకు తినగా ఏమి సుగుణము కనుపించలేదు. తప్పు మన్నించమని బాబా నాశ్రయించగా వ్యాధి పూర్తిగా నయమయినది.

నానాసాహెబ్ చందోర్కర్ కడుపునొప్పిఊదితో నయమయ్యెను.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

శ్రీ షిర్డీ సాయిలీలామృతం

పదియవ అధ్యాయము

1.	కుశాల్ చంద్	:	రహతానివాసి
2.	డాక్టర్ పంత్	:	తాత్యానూల్కర్ మిత్రుడు
3.	శ్రీసాయిబాబాబోధలు:		నేను,నాది అనుభావము తొలగాలి
4.	మమలతదారు	:	స్నేహితుడు, రామభక్తుడు డాక్టరు
5.	రతన్ జీ	:	పుత్రసంతానం, అంతకు ముందు 3రూపాయల 14 అణాలు ఇచ్చుట.

WWW.MOHANPUBLICATIONS.COM

కుశాల్ చంద్

రహతా నివాసియగు చంద్రభాన్ శేట్ మార్వాడీని అతని అన్న కొడుకు కుశాల్‌చంద్‌ను బాబా అమిత ప్రేమగా చూచేవారు. వారి యోగ క్షేమ ములను అనుక్షణము గమనించెడివారు. రహతా బాబా వచ్చినప్పుడు రహతా ప్రజలందరు భాజా భజంత్రీలతో ఎదురేగి వారికి పాదాభి వందనములాచరించి, అతివైభవముగా గ్రామములోనికి తీసుకుని వచ్చెడి వారు. కుశాల్‌చంద్ తన యింటికి తోడ్కొని వెళ్ళి ఉచితాసనమిచ్చి సంతృప్తిగా భోజనముచేయించి యిద్దరు కొంతసేపు కుశలప్రశ్నలతో ఆనందముగా కాలము గడిపేవారు తదుపరిమరల షిరిడీ చేరేవారు.

తాత్యాసాహెబ్ నూల్కర్ డాక్టరు పండిత్

తాత్యాసాహెబ్ నూల్కర్ మిత్రుడైన డాక్టర్ పండిత్ ఒకసారి బాబా దర్శనానికి షిరిడీవచ్చి బాబాకు నమస్కరించి మసీదులో కొంతసేపు

కూర్చుండెను. బాబా అతనిని చూసి దాదా కేల్కర్ వద్దకు వెళ్ళమని పంపినాడు. దాదాఖేల్కర్ బాబాను పూజించు సమయమయినందున పూజా సామాగ్రితో మసీదుకు బయలుదేరినాడు. పండిట్ కూడా అతనిని అనుకరించినాడు. దాదావెళ్ళి బాబాను పూజించెను డాక్టర్ పండిత్ వెంటనే పూజాపళ్ళెరము నుండి చందనముతీసి బాబా నుదుటిపై త్రిపుండ్రాకారముగా దిద్దెను. అందరు భయభ్రాంతులయిరి. ఒక్క మహాల్సాపతి మాత్రమే బాబా కంఠమునకు చందనముపూసెడివారు. అంతకు మించి ఎవరు వారిదరిచేర సాహసించరు. బాబా నిశ్చలముగా ఊరకుండెను. సాయంత్రము దాదాఖేల్కర్ బాబాను ఇలా ప్రశ్నించినాడు. బాబా మేము మీనుదిటిపై చందనము పూయ నిరాకరింతురే అట్టిది డాక్టర్ పండిత్ పూయగా మౌనము వహించితిరేమి అని ప్రశ్నించగా నేనొక ముసల్మానునని తాను ఒక బ్రాహ్మణుడనని తలంచక, నిష్కల్మష ముగా నన్ను తన గురువుగా తలంచి, మనస్ఫూర్తిగా పూజించి, నన్ను అడ్డుచెప్పకుండా కట్టివేసినాడు అని చెప్పినారు బాబా.

గర్వరహితుడై నిష్కల్మషహృదయముతో పూజిస్తినే స్వీకరించేవాడు. ఎలాంటి అహంకారము అణుమాత్రము గోచరించినా, వెంటనే చెప్పి మరియు తిట్టి సంస్కరించేవారు.

శ్రీసాయిబోధలు

మానవుడు శతాబ్దాల తరబడి భారత భాగవత పురాణాలు, ఇతిహాసా లను ఎన్నోతత్వశాస్త్ర గ్రంథాలను వేదాలను వల్లె వేశారు. యోగులు మహర్షులు అనేక రకాలయిన యోగాల ద్వారా ఆధ్యాత్మ ఔన్నత్యము కొరకు కృషిసల్పినారు. వారిలో కొందరు తరించారు. మరికొందరు యోగసాధనలో అనేక ఇబ్బందులకు గురియై గురువు లభించక, సక్రమ మైన మార్గములు గోచరించక దైవసాన్నిధ్యాన్ని పొందలేకపోతున్నారు. గమ్యము అర్థము గాక మధ్యలో ఇహ పరలోకములలో ఏ నిశ్చల స్థితి అందక రెంటికి చెడ్డ రేవడియై జీవితములు అంత్యమగుచున్నవి. కాని ఇప్పటి వారి ఆలోచనలకు ఆచరణకు పొంతనలేదు. అందుచేత బాబా అందరకు ఆచరణ యోగ్యమైన విధానాన్ని ప్రవేశపెట్టి అందరను తరింప చేయ సంకల్పించినట్లు తోచుచున్నది. అందరు సులువుగా ఆచరించు విధానాలు తెలిపియున్నారు. కృతయుగములో ధ్యానము, త్రేతాయుగ

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ములో యజ్ఞ, యాగ, నిర్వహణము, ద్వాపరయుగములో అర్చన భగవద్దర్శనానికి ఆయుగ ధర్మాలనాచరించాలి కలియుగములో శ్రీవారి నామసంకీర్తనము, గురు భజన ద్వారా నీ సర్వపాపములు హరించి సంసార సాగరమును దాటించగలదని శాస్త్రవాక్యము. ఈనామ స్మరణమే మిమ్ము దరిచేర్చగల తరుణోపాయము. **కలియుగమున మానవునికి ఏకైకఆధారము భగవాన్నామ సంకీర్తనయే** సంకీర్తన నామస్మరణ మున్నగు సులభోపాయములలో పండిన భక్తిమార్గమే కలి కాలమున తరించు తరుణోపాయమని గురుదేవులు బోధించియున్నారు.

భక్తి మార్గమున భగవంతుని తండ్రిగా తల్లిగా, మిత్రునిగా పుత్రునిగా, ప్రాణేశ్వరునిగా సన్నిహితునిగా ప్రియతముడుగా ఏ యితర సంబంధముతో నయినను భగవంతుని భజింప వచ్చును. వీనిలో ఏదో ఒకభావముతో, భగవంతుని దరిచేరాలి. వారి భక్తి మనోభావముల ననుసరించి సాక్షాత్కారముండును. వారి మనోనిశ్చలత కొరకు నవ విధ భక్తిమార్గముల నవలంభించి భగవంతుని అర్చించిన సంతుష్ములగు దురు. 1.శ్రవణం: భగవంతుని లీలలు వినుట, 2.కీర్తనము : ప్రార్ధించుట, 3. స్మరణము:ఎల్లవేళల జ్ఞప్తి యందుంచుకుని స్మరించుట 4. పాదసేవ నం : పాదములపూజ 5.అర్చన:పూజించుట 6. వందనము : మన స్ఫూర్తిగా నమస్కరించుట 7. ధ్యానము : సేవచేయుట 8. సఖ్యత : స్నేహము 9. ఆత్మనివేదనము :ఇవి వారిని దరిచేరు సులభోపాయములు. చిత్తమనెడి అద్దానికి పట్టిన కామ,క్రోధ, లోభమోహమధ మత్సర్యాలు అనెడు మడ్డిని నేను, నాది, అను అహంకార, మమకారములు స్వార్ధము మున్నగు అనేక దోషముల మురికిని తొలగించి పరిశుభ్రమొనర్చునదే నామ సంకీర్తన జపయజ్ఞం. సర్వదా మీరు నామ జప యజ్ఞముల యందు పాల్గొనండి. మీరు ఆచరించండి. సర్వశ్రేయస్కరమయిన, సులభ తరమయిన, సాధన సాధకుడు భారము భగవంతునిపై వేయుటచే కష్టనష్ఠములను ఆటంకములను దరిచేరకుండ, చూడవలసిన బాధ్యత భారము భగవంతుని పైనే యుండును. ఇదియే ఈశ్వర ప్రణిదానము.

మనకు కావలసినది నిజంగా ఆనందస్థితి చిత్తం ఇలాంటి ఆనంద స్థితిలో స్థిరమై పోతే సర్వదా ఆ ఆనందస్థితిలోనే ఉంటే సుఖ శాంతులు అన్నీ ప్రాప్తిస్తాయి. అదే మనమందరము పొందవలసిన పరమ పురు

షార్థం. సాయి సముద్రంలా పరిపూర్ణ ఆనందపురుషుడు, సాయితత్వం ఒక్కటే మానవ జాతిని ప్రశాంత మార్గంలో నడపగలదు.

నైష్ఠికబ్రహ్మచారి నియమనిష్ఠలతో బ్రహ్మచర్యం పాటించినారు. అహం బ్రహ్మాస్మి దేనియందు ఇచ్చలేనివాడు. అస్తేయుడు. అనిమిషుడు కంటికి రెప్పపాటులేనివాడు. కారుణ్యము చూపేందుకే కాఠిన్యము వహిస్తాడు. కలియుగమున మానవునికి భగవన్నామ స్మరణమే తరుణోపాయమని తెలిపిన జ్ఞాని "ఆనందో బ్రహ్మేతి వ్యజానాత్" (ఆనందమే బ్రహ్మమని నేనెరుగుదును) అన్న శృతివాక్యము ఉపనిషత్తులోనిది ప్రసిద్ధమంత్రం దీనిని బాబా తనభక్తులకు ఎల్లప్పుడు, చెబుతున్నట్లు ఉండేది. 'కించి న్నాత్మా' కొంచెము కూడా చింతించవద్దు. సదా ఆనందభరితులై ఉండండి. ఆమరణాంతము కూడా మీరసలు చింతింపవలదు. ఆందోళన చెందవద్దు. అని భక్తులకు నిత్యం భోధించేవారు. బాబా పలుకులు అర్ధ గాంబీర్యముగా ఉండేవి. మీరెప్పుడు మీకార్యములను మరవక నెరవేర్చుకుపోండి.ఎప్పుడు ఏది ప్రాప్తిస్తే దానిని స్వీకరించండి.దానితో సంతుష్టులుకండి దేనిని గురించి చింతించవద్దు. "మాయ" ఎప్పుడు మిమ్మలవెన్నాడుతూ ఉంటుంది. దానికి దాసులు కాకండి అనేక విధాలప్రలోభపెడుతుంది. అది నన్ను కూడా వదలదు. బ్రహ్మమొదలైన వారిని కూడా సమ్మోహితులను చేస్తోంది. ఇక నాలాంటి ఫకీరులంటే దానికేంలెక్క. భగవంతుని అనుగ్రహం ఒక్కటే. దాని నుండి కాపాడ గలదు. నిరంతరం భగవన్నామ స్మరణ చెయ్యండి. ఈ మాయ తొలగి పోతుంది మిమ్ముదరిచేరదు అని పదే పదే చెప్పెవారు. ఎవరు నన్ను భజిస్తారో వారే నన్ను అవగాహన చేసుకోగలుగుతారు. సాయి సాయి అంటూ స్మరిస్తూ ఉంటే సప్త సముద్రాల అవతల యున్న మిమ్ములను కాపాడి సంసార సాగరమును అవలీలగా దాటించ గలను. నాకు ఆడంబ రాలు, నవవిధ పూజలు, నాకు అవసరము లేదు. అపారమైన శ్రద్ధ, ఓర్పు ఉంటేచాలు వారిని అనుక్షణము రక్షిస్తూ యుంటాను. చిత్త చాంచల్యమునకు దూరము కండి సదా కరుణ ప్రేమ కలిగి యుండండి పరోపకార చింతనతో సంచరించండి. మీరు ఎట్టి జీవికి హాని తలపెట్ట కండి. అని పదేపదే చెప్పినారు. తాను ఆచరణలోపెట్టి భక్తులకు

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

చూపించారు.సమర్ధసాయిజ్ఞాననిధి భక్తుల భక్తి, జ్ఞాన, పాత్రల శుద్ధి ననుసరించి, తదనుగుణంగా పారిశుద్య సామర్ధ్యము ననుసరించి, జ్ఞాన ముతో ఆ పాత్రను నింపేవారు. అన్నిటికన్నా "ధ్యానమే" శ్రేష్ఠమని బాబా పదే పదే ఉపదేశించేవారు.

భక్తులందరకు భక్తిమార్గాన్ని అవలంబించమని పదే పదే బోధించే వారు. భక్తిమార్గం జ్ఞానమార్గం రెండుగా కలవు. **జ్ఞానమార్గం రామఫలం లాంటిదని. భక్తిమార్గం సీతాఫలంలా మృదు మధురం.** జ్ఞానం పరిపక్వ మైన రామఫలంలాంటిది. రెండూ రసవంతము. మధురము, పరిమళ భరితములే. రామ ఫలాన్ని పండక ముందే కోసి కృత్రిమంగా పక్వంచేస్తే గుజ్జు వగరుగా ఉంటుంది. రామఫలం చెట్టుమీదే పండేటంత వరకు మనము వేచియుంటే దాని మాధుర్యం చెప్పనలవికాదు. అది పూర్తి పరిపక్వమై నేలపైపడితే అంతరుచి ఉండదు. కాని సీతాఫలానికి ఇంతశ్రమప్రయత్నం అవసరములేదు. రామ ఫలంకన్నా అల్పగుణాలున్న సీతాఫలం చాలావిలువైనది. రామఫలం క్రిందపడేప్రమాదం ఉంది. జ్ఞానవిషయం కూడా అంతే అతనికి సిద్ధులపైన పూర్తి నియంత్రణ ఉండాలి. కాక నిర్లక్ష్యముంటే పతనమవుతాయి. అందుకే కరుణామూర్తి అయిన సాయి భక్తి ప్రాముఖ్యాన్ని బోధించేవారు.

నామజపం, నామస్మరణ చేయమని చెప్పేవాడు. "జ్ఞానము" కన్నా విశేషమయినది "ధ్యానం" అని శ్రీకృష్ణుడు అర్జునునకు గీతలో తెలిపాడు. భక్తుల భవబంధాలు తొలగుటకు బాబా కూడా 'ధ్యాన'సాధనను ఉపదేశించారు.

అత్మవిజ్ఞానమే సమ్యక విజ్ఞానము. ఆసమ్యకీ విజ్ఞానము 'ధ్యానము' ద్వారానే సంభవిస్తుంది. ధ్యానమే ఆత్మానుష్ఠానము తద్వారా మన చిత్త ప్రవృత్తులు నశించిపోతాయి. ముందు నీవు సర్వకోర్కెలను విసర్జించు తర్వాత సర్వభూతస్థ ఆత్మనుధ్యానించు అప్పుడు ధ్యానం చక్కగా కుదురుతుంది. రావలసినది ప్రాప్తిస్తుంది. **ఈ ధ్యానము సంభవము కాకపోతే "నా సగుణ" రూపాన్ని అనుసంధానం చేసుకో రాత్రింబవళ్ళు నఖశిఖ పర్యంతం నాసర్వాంగ స్వరూపాన్ని నీమనసులో ఉంచుకో సర్వసుగుణాలను ఏకాగ్రచిత్తంతో స్మరిస్తూ ఉండు.** ఈ ధ్యానంలో నీ మనసు ఏకాగ్రమవుతుంది. ధ్యాతా, ధ్యానం, ధ్యేయం అన్న త్రిపుటి

నీకు నశిస్తుంది. ఇలా త్రిపుటి నష్టమైపోతే ధ్యాత చైతన్య ఘనాను భూతిని పొందుతాడు. ఇదే ధ్యానము ద్వారా పొందవలసిన ప్రయోజనం. ఇదియే ధ్యానానికిసిద్ధి, తాబేలు పిల్లలు అనుభూతియే గురుశిష్యుల మధ్య సంబంధమవుతుంది.

ఇంద్రియాలన్ని శాంతించినప్పుడు, మనసునిశ్చలమైనప్పుడు,బుద్ధి స్థిరపడినప్పుడు అది అత్యున్నత స్థితి యని జ్ఞానులంటారు. మనస్సు బుద్ధి ఇంద్రియములు, సుఖాలవైపు పరుగిడితే ముందుగా నన్ను స్మరించు ఆ విషయాలను నాకువదలివెయ్యి ఈ ప్రపంచం ఉన్నంత కాలం ఇంద్రి యాలు సుఖాలవైపు ఆకర్షింపబడకతప్పదు. వాటిని గురుచరణా లలో సమర్పిస్తే ఆసక్తి సహజంగా క్షీణిస్తుంది నీకు కలిగిన సమస్త వికారాలను నాపై ప్రయోగించు నాపై గురిపెట్టి నాపైకే వదలివేయి.నిదానంగా వికారాలన్నీ క్షీణించిపోతాయి. నిదానంగా నా రూపంలో కలిసిపోతాయి. **గురువు సర్వదా నా ప్రక్కనే ఉన్నాడని తలంచు కోర్కెలు విజృంభించక క్షీణిస్తాయి. గురువుదైవం ఒక్కటేనని భావించాలి. అప్పుడు భగవంతుడు కరుణిస్తాడు.**

ఇతరులకు పెట్టకుండా తినేవారంతా కృష్ణుని బాల్య స్నేహితుడు "సుధాముని"లా దారిద్ర్యాన్ని అనుభవించవలసినదే అతడు ధర్మపథాన్ని క్షణకాలం తప్పాడు. ధర్మాన్నిపాటించనందువల్ల, హీన జీవితం అనుభవిం చాడు. సత్‌సాంగత్యాన్ని వృద్ధిచేసుకోండి. గురుగుణాలను మహిమలను వర్ణించుకథలను చెప్పుకోండి గురువుయందుఅవిచ్ఛిన్న ప్రీతిని పెంచు కోండి. గురుచరణాలను ఎప్పుడూ నీ మనస్సున లగ్నం చేసుకోండి. నన్ను అనన్యంగా ప్రేమించువారు నన్నెప్పుడూ ఎదుట దర్శిస్తూనే యుంటారు. నన్ను పూర్తిగా శరణాగతిచేసి నిరంతరము స్మరించేవారికి ఋణగ్రస్తుడనవుతాను. అతనిని ఉద్ధరించి నేను విముక్తడనవుతాను. **సర్వము నాకుముందుగా సమర్పించి తదుపరి గ్రహించేవారికి బద్ధుడనవు తాను.** నా కొరకు పరితపించే భక్తుల యోగక్షేమాలు నేను చూచుకుం టాను. వారికన్నా మించిన భక్తులు నాకెవరు ఉండరు. నాకు మించిన దైవము వారికి ఎవరూ ఉండరు. నేను వారి ఆధీనములో ప్రవరిస్తాను. నీవు, నేను, అతడు అనేదంతా నేననిగ్రహించాలి. ఈనేనును సృష్టిలోని సర్వప్రాణులయందు చూడాలి. ఈనేనే ఆత్మ దీనికి మించిలోకంలో మరేది లేదు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

చేతులు, చేతులు కలుపండి జాతి సమైక్యత పాటించండి వివాదాలు, ఘర్షణలవల్ల ప్రయోజనం లేదు మీఅభివృద్ధిని మీరు చూచుకోండి రక్షించువాడు భగవంతుడు ఒక్కడే. యోగము, త్యాగము, తపస్సు జ్ఞానము ఇవే మోక్షమార్గములు. వీనిలోనేదైన ఒకదానిని, అవలంబించి మోక్షసాధనకు ప్రయత్నించు. శ్రద్ధ,సహనం, విశ్వాసం, ఇదేసాయి సందేశం

హమ్లత్‌దార్

హమ్లత్‌దార్ అనే ఒక సాయిభక్తుడున్నాడు. ఒక దినాన ఒక డాక్టరు మిత్రునితో షిరిడీ బయలుదేరినాడు.ఆయన సద్ బ్రాహ్మణుడు. 'రామోపాసకుడు' ఆచారవంతుడు, స్నానసంధ్యానియమ నిష్ఠలు సక్రమముగా పాటించేవాడు. నేను నీతో బాబా దర్శనానికి వచ్చినా వారికి నమస్కరించలేను. అందుచే నీతో షిరిడీ వచ్చుట సమంజసంకా దేమోనని సందేహించుచున్నాను, అని డాక్టరు చెప్పగా నీకు యిష్టమయిన నమస్కరించు లేకున్న నీయిష్ఠము, బాబా ఎప్పుడు ఎవరిని నమస్కరించలేదని గాని, పూజించలేదనిగాని, ఎవరిని కోరడు కనుక నీమనోబుద్ధి ప్రకారము మసలుకొనుము, అని సమ్మత పరచి షిరిడీ తెచ్చినాడు. డాక్టరుగార్కి బాబా దర్శనంకాగానే వారిని తదేకంగా చూస్తూ వారికి సాష్టాంగ ప్రణామంచేసి వారిపాదాలను వదలలేదు,మిత్రునకు ఈ వింత ప్రవర్తనకు ఆశ్చర్యముకలిగి ఇది ఏమి డాక్టరుగారు ముస్లిము, ఫకీరు కనీసం నమస్కారము చేయనని ఈ పని చేసితివేమి అని మిత్రుడు అడుగగా, శ్యామలవర్ణుడు, కోమలరూపుడు సుందరవదనుడు, చూడచక్కనివాడు. ఆయన శ్రీరామ చంద్రుడు అని దర్శనము చేసుకున్నాను. అని చెప్పినాడు డాక్టరుగారు. ఆరూపము మరల సాయిరూపమ యినది. ఇతను ముసల్మానుకాదు యోగిపుంగవుడైన అవతార పురుషుడు. ఒకసారి రామునిగా ఒకసారి సాయిగా దర్శనమచ్చినా అహంకారాన్ని నశింప చేశారు.

మరునాడు డాక్టరు గారు ఒక ప్రతినపూని సాయినాథ్ మహరాజ్ తను అనుగ్రహించే దాకా మసీదులో కిరాను" అని దీక్ష వహించినాడు. అలా మూడు, నాలుగు దినములు గడచిపోయినాయి. మసీదుకుపోనే లేదు. ఖాన్‌దేశ్‌లోనున్న ఒకమిత్రుడు బాబాదర్శనానికి షిరిడీవచ్చాడుఅని

తెలిసినది. వారిద్దరు కలిసి తొమ్మిది సంవత్సరములయినది ఈ వార్త తెలియగానే పరుగునవెళ్లి మిత్రునితో మాట్లాడుకొనుచు.మసీదుకు వచ్చినారు. రాగానే బాబాకు డాక్టరు పాదాభివందనం చేసుకున్న వెంటనే బాబా ఎవరైనా నిన్నురమ్మని పిలిచారా ఎందుకువచ్చావు. అని డాక్టరు గార్ని అడిగారు ఆరాత్రికి బాబాఅను గ్రహించి వారికి మధురాను భూతిని కలిగించారు. ఆపరమానంద స్థితిని 15 దినములు అనుభవించు చునే యున్నారు. మీ గురువుల యెడల సుస్థిరమైన విశ్వాసం కలిగి యుండాలి.

రతన్‌జీ

రతన్‌జీ అనే పార్శీవ్యక్తి నాందేడు పట్నంలో నివశిస్తున్నాడు అది నిజాం సంస్థానములో ఉంది. పేరుగాంచిన వ్యాపారి. దార్మికుడు. అతనికి అపారధన సంపదలున్నాయి. అతని ఇంటికి వెళ్ళి రిక్తహస్తాలతో తిరిగివచ్చినవారు ఎవరూ ఉండరు. బాహ్యంగా ఎల్లప్పుడు ఆనందంగానే కనుపించేవాడు. కాని అంతర్గతమైన చింతన ఉండేది. ఆయనకు వరుసగా పన్నెండు మంది ఆడపిల్లల సంతానముగలదు. కాని మగసంతానము లేదు. అహర్నిశలు పుత్రుని కొరకు భగవంతుని ప్రార్థించేవాడు. అతనికి దాసగుణు తెలుసు అతనిపై మంచి విశ్వాసము గలదు. అందుచే దాసగుణుకు తన వ్యధ నంతా తెలియపరచాడు. వెంటనే నీవు బాబా దర్శనం చేసుకో. అతనిపాదాలనాశ్రయించు. నీమనో వేదననువారికి తెలుపుకో నీకువెంటనే ఫలితము దక్కుతుంది. అన్యులెవ్వరు నిన్ను తరింప చేయలేరు. నీకు శుభం జరుగుతుంది అని చెప్పారు. దాసగుణు.

వెంటనే ప్రయాణమై షిర్డీకి వెళ్ళి సాయిపాదాలచెంత తనదీనావస్థను తెలుపుకున్నారు. సాయిదక్షిణ అడిగారు. తదుపరి కరుణించి పుత్రుని కనికరించారు కొద్దిరోజులకు రతన్‌జీకి పుత్ర సంతానం కలిగింది. అతని ఆనందానికి అవధులులేవు. బాబాపాదాలకు మనసారా నమస్కరించుకున్నాడు రతన్‌జీ.

రతన్‌జీని పిలిచి పూర్వంనీవు నాకు మూడు రూపాయల పదునాల్గు అణాలు యిచ్చావు అదినాకు బాగా తెలుసు. ఇంకానీవు ఇవ్వదలచుకున్న మెత్తంలో కొంత బాకీ యున్నావు. మిగిలిన డబ్బులు నాకు దక్షిణగా

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

యివ్వు అన్నారు బాబా. రతన్ నివ్వెరపోయినాడు. షిరిడీరావడం బాబాను దర్శించడం ఇదే మొదటిసారి. నాకు బాబా. డబ్బులు యివ్వడం ఏమిటి ఏమి అర్థముకాలేదు. ఆలోచనలలో పడ్డారు. దాస్‌గణ్‌ను ప్రార్థించి బాబా అడిగిన విషయము వివరించమన్నాడు. దాస్‌గుణ్‌కు మౌలిసాహెబ్ గుర్తుకు వచ్చాడు. రతన్‌జీ షిరిడీ బయలుదేరునప్పుడు మాలీ సాహెబ్ మీ ఇంటికి వచ్చారా? అతను వచ్చారు. ఆచారం ప్రకారం అతనిని పూలమాలతోపాటు,ఫలాలు, పానీయాలు ఇచ్చి సత్క రించినాము అవి మొత్తం లెక్కించిగా బాబా చెప్పిన దానికి సరిపోయాయి. **బాబా సర్వ ప్రాణులలోనున్నవారు, అన్నీ ప్రాణుల అనుభవాలు ఆయనకే ఎరుక ఆయనకుతెలియనిదేమీ లేదు.**



శ్రీ షిర్డీ సాయిలీలామృతం

పదకొండవ అధ్యాయము

1. దక్షిణ మీమాంస : దక్షిణలు స్వీకరించుటలోని పరమార్థం
2. దాసగుణ నారదీయపద్ధతి : హరికి దాసునిగా వేషధారణలో హరికథా గానం చేయాలి
3. చోల్కర్ : చక్కెరలేని తేనీరు సేవించి, బాబాను దర్శించుట

దక్షిణమీమాంస

బాబా చాలా కాలం వరకు ఎవరివద్ద ఎటువంటి దక్షిణలు గాని పండు ఫలములుగానీ, స్వీకరించలేదు. తదుపరి ఒక్కపైసా దక్షిణ ఇస్తే స్వీకరించేవారు. రెండు పైసలు అంతకుపెచ్చు ఇస్తే స్వీకరించేవారు కాదు. తిరిగి ఇచ్చేవారు. ఒక్కో పర్యాయము వాటిని తన చిలుము ఖర్చుక్రింద వాడుకొనేవారు. భక్తులు బాబా దర్శనానికి రావటం ఎక్కువయింది. భగవంతుని దగ్గరకు పసిబిడ్డ దగ్గరకు గురువు చెంతకు రిక్తహస్తములతో వెళ్ళరాదను సత్ సంకల్పముతో భక్తులందరు పండో ఫలమో దక్షిణలు ఇచ్చుట ఆచారమయింది. వాటిని స్వీకరించుట ఆరంభమయింది. బాబాకు ఇష్టము లేకపోయిననూ భక్తుల వత్తిడికి వారి అభిమానమును కాదనలేక ఊరకుండెడివారు. పండ్లు, మిఠాయీలు, దక్షిణలు విరివిగా వస్తూయుండేవి. వారి ఆదాయము పూర్తిగా పెరగనారంభించినది. రానురాను వారి ఆదాయము భారతదేశ వైశ్రాయి ఆదాయమునుమించినది. వచ్చిన పండ్లను మిఠాయీలను అన్నిటినీ

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

భక్తులకు వెంటనే పంచిపెట్టెడివారు. ఎవరికి అవసరమైన వారు స్వేచ్ఛగా తీసుకొనెడివారు.దక్షిణలను బీదలకు అవసరమైన వారికి పంచిపెట్టు చుండెడివారు. ఒక్కపైసా తనవద్ద నిలువయుంచుకొనెడి వారు కాదు. "సద్ది పడరాదు" అన్నట్లు తెల్లవారే సరికి వారివద్ద ఏమీ ఉంచుకునే వారుకాదు. ఎల్ల వేళల బిచ్చగాని వలె జీవించేవారు ఎ ఆడంబరాలు లేవు ఏ వస్తువులపై ఆశ లేదు. వ్యామోహము లేదు. నిరాడంబరుడు ఆకలి దప్పులు లేవు. తినాలనే భ్రాంతిగానీ, భ్రమగానీ లేదు. షడ్రుచులు వారికి సమానములే. దేనియందు ఇచ్చలేనివాడు. అస్తేయుడు, శమద మాది గుణముల నిగ్రహించినవాడు. కంటిపైరెప్పపాటు లేనివాడు అనిమిషుడు.

దానము చేయుటకు ధనమే అవసరములేదు. మానవజీవిత పురోభి వృద్ధికి అంతరాయంకలిగించే అవలక్షణాలుచాలా ఉన్నాయి. అంతఃకరణ శుద్ధిగా, వీటిలో ఏ ఒకటీ వదలివేసినాచాలు. శమము, కామక్రోధ ములు లేకుండుట, దమము ఇంద్రియ నిగ్రహం, షడ్రుచులు కారము, ఉప్పు, పులుపు, చేదు,తీపి,వగరు, అరిషడ్వర్గాలు, కామ,క్రోధ,లోభ, మోహ, మద మాత్సర్యములు, సప్తవ్యసనాలు త్రాగుట, జూదము, వేట, దుర్భాషలు, స్త్రీ వ్యామోహము, నీచజనసాంగత్యము, కఠిన దండన, వీటిలో ఏఒక్కటి వదలివేసినా నీ మనోభావాలు మెరుగు పడతాయి. నీకు కొంత ప్రశాంతత ఏర్పడుతుంది. అందుకే పుణ్యక్షేత్రాలకు వెళ్ళినప్పుడు పుణ్యనదుల తీర్థమాడినప్పుడు నీకు అత్యంతప్రీతికరమైన ఇష్టాన్ని వదులుకొమ్మంటారు. అది నీ జీవితానికి ముక్తి మార్గమౌతుంది. నీకు అభీష్టమైన ఒక వస్తువునో, ఒక కోర్కెనో వదలుకొంటే రాను రాను నీ మనస్సులో చెడువాసనలు తొలగిపోతాయి. జిహ్వాను జయించి నచో సమస్తము జయించినట్లే.

నీ మనసులోని కోర్కెలు క్రమేపి నశించి ప్రశాంతత ఏర్పడుతుంది. నీకు అంతఃకరణశుద్ధి ఏర్పడుతుంది. నీ మనస్సు అమనస్కమవుతుంది. ఈశ్వర ప్రణిదానమును చేరగలుగుతావు అని వివరించేవారు బాబా.

బాబా ఎవరైనా మొక్కు బడులు మరచిన వారికి జ్ఞప్తికి తెప్పించి మొక్కుబడిని తీర్పించేవారు.వారు ఇవ్వదలచిన మొత్తాన్ని తీసుకుని వారిని ఋణవిముక్తులను గావించేవారు. మీరు ఎదుటి వారికి దానం చేయండి. కూడబెట్టినది మీకు ఏ విధమైన శాంతి నివ్వదు. ఎదుటివారికి తోడ్పడు

భావన మీలో అలవరచుకోండి. అదే మీకు దాచిన సంపద దాని ద్వారా మీకు శాంతి లభిస్తుంది. దీనినెవరు సంగ్రహించలేరు. తరగని నిధి శాశ్వతముగా నుండునది. ఒకపైస నాకిస్తే పదిరెట్లు నీకు కలుగ చేస్తాను అనే వారు బాబా.

షిరిడీకి ఒక మైలు దూరములో నున్న 'నిమ్‌గావ్'కు అప్పుడప్పుడు బాబా వెళ్ళేవారు అక్కడనున్న దాదాసాహెబ్ ఇంటికి వెళ్ళి వారితో సాయంత్రందాకా ఉల్లాసంగా గడిపి సాయంత్రానికి తిరిగి షిరిడీ వచ్చే వారు. భక్తసందోహం ఎక్కువయింది. కానుకలు ఇచ్చు భక్తులు ఎక్కువయినారు. రాధాకృష్ణమాయి యొక్క ప్రోత్సాహంతో ధనవంతులైన భక్తులు సహకారంతో బాబాకు అవసరమైన వస్తువులు వాహనాలు చీనీ,చీనాంబరాలు, వెండి, బంగారు నగలు సమకూర్చుట ఆరంభ మయింది. రానురాను వారి ఆదాయము చాలా అధికమయింది. బాబా సిరిసంపదలు సంతరించుకుంటున్నాయి. కాని బాబాకు ఈ హడావిడి ఆర్భాటాలు సనేమీరా గిట్టేవికావు. ఈ సంపదలను అసహ్యించుకుంటూ, ఈసడించుకునేవారు. కోపమదికమై తిట్టుట ప్రారంభించినారు. భక్తులందరు చేరి బాబా మీరు వాటిని కోరలేదు. ఆశించలేదు. భక్తులు తమ యిష్టాను సారము తమ కోర్కెలు నెరవేరుటచే మనఃపూర్వకముగా భక్తిపూర్వకముగా సమర్పించుకుంటున్నారు. వారి నెవ్వరిని తెమ్మని నిర్భంధించలేదు. వారి పనులు సఫలము చెందుటచే వారి మొక్కులు చెల్లించుచున్నారు. వారి కానుకలు కాదని త్రిప్పి పంపిన వారు బాధ చెందెదరు. వారి మనసు నొప్పించుట మీకు నచ్చదుగదా. వారి మ్రొక్కులు మీకు చెల్లించి సంతుష్టులవుతున్నారు. వారి ఆనందమునకు అవధులు లేవు. కనుక మీరు దయచేసి శాంతించండి. అని భక్తులు మొరపెట్టు కొనగా అప్పటినుండి ఈవిషయములలో పట్టించుకొనుట మానివేసి నారు.

దక్షిణలు సమర్పించేవారు స్వర్గాన్ని పొందుతారు. బంగారాన్ని సమర్పించేవారు. అమృతత్వాన్ని జ్ఞానాన్ని చిత్త శుద్ధిని పొందుతారు. అని వేదాలు చెబుతున్నాయి. గంధం, దానం చేస్తే సుమంగళత్వం, అక్షతలు దానం చేసిన దీర్ఘాయువు, పుష్పాలు, తాంబూలం దానం చేసిన ఐశ్వర్యం, దక్షిణద్వారా అపారసంపదలభిస్తాయని చెబుతారు.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

దేవతార్చనలో దక్షిణ అవసరం సిద్దులపూజలలో కూడా దక్షిణ అవసరం. దేవతార్చనలో హిరణ్యగర్భ, గర్భస్త, అన్న మంత్రములో దక్షిణ అవసర మవుతుంది. వీరందరు సామాన్య మానవులే అందరు ప్రపంచ విషయా సక్తులు వీరి మనసులను శుద్ధి చేయాలంటే దక్షిణ ఒక్కటే మార్గం. దేవాలయాలకు వెళ్లినప్పుడు పూజారి మనలను ఆశీర్వదిస్తాడు. అది భగవంతుని ఆశీర్వచనంగా భావించి దక్షిణలుఇస్తాము. మనము గురువుల వద్ద విద్యాభ్యాసము పూర్తి చేసి వచ్చునప్పుడు గురువులకు గురుదక్షిణతో నమస్కరిస్తాము. ఏకలవ్యుడు గురుదక్షిణగా తన బొటన వ్రేలునుయిచ్చి తనఋణమును తీర్చుకున్నాడు. భక్తులకుచిత్తశుద్ధి కలగా లంటే దక్షిణలే వాటికి మార్గం. దక్షిణలు కర్మానుష్ఠానంలో అత్యంత ప్రాధాన్యత వహిస్తుంది. దక్షిణలేనిదే ఏ పూజ పూర్తికాదు. కోరగా యిచ్చినది 'దానం'. కర్ణుడు తన శరీరమునందున్న కవచకుండలములను ప్రాణముతో సమానమనితెలసి ఇంద్రుడుకోరగా దానమిచ్చాడు. శిబి చక్రవర్తి, పక్షిమాంసము కోరగా తనశరీరము నుండి కోసియిచ్చినారు. హరిశ్చంద్రుడు విశ్వామిత్రుడుకోరగా తన సర్వసంపదలను దాన మిచ్చారు.

"శృతియజ్ఞేన, దానేన తపసా" యజ్ఞము దానము తపస్సు ద్వారా చిత్తశుద్ధి పొందాలని వేదాలు చెబుతున్నాయి. ఆత్మజ్ఞానం పొందాలను కునేవారికి "దక్షిణ" ఇచ్చుట మార్గం. అని వేదం స్పష్టం చేసిది. తన ఇష్టప్రాప్తికి గురువుకు దక్షిణఇవ్వాలి. గురువువద్ద శిష్యత్వం ముగించుకుని ఉపదేశం కోరినప్పుడు వారికి దక్షిణ ఇవ్వాలి. **'ద' అంటే దమం అని దేవతలు. 'ద' అంటే దయ అని దానవులు 'ద' అంటే 'దానము' అని మానవులు.అర్థము చేసుకున్నారు.** మానవులలో మూడురకాల వారున్నారు. 1.దేవతలు2.దానవులు.3మానవులు. దానముఇచ్చు నప్పుడు గౌరవము, శ్రద్దపాటించాలి. గౌరవములేని దానము నిష్ఫలము. వివాహాది శుభకార్యములలోను జన్మదిన సందర్భములలోను, బంధు మిత్రుల కలయికలలోను వారి హితవుకోరి ఇచ్చుకానుకలు ఇచ్చు వారికి పుచ్చుకొను వారికి శుభము చేకూరుటకు మైత్రిబంధము పెంపొందుటకు నిద్దేశింప బడినవీ కానుకలు, వాటితో ఒక విధమైన తృప్తి ఆనందము కలుగుతుంది. వారి వీరి మనసులు ఆనందమున నోలలాడును. ఇవి

యన్నియు సాంఘిక ఆచారములు. ఇవిశాస్త్ర సమ్మతములు కూడా అయియున్నవి. వారికి ఒకరిపై ఒకరికిగల అభిమానాన్ని విశదంగా వివరిస్తాయి.'ద' అక్షరం రీత్యా బాబా భక్తుల హితార్థమే దక్షిణ అడిగేవారు. దయ కలిగి యుండండి దానం చేయండి ఇంద్రియ దమం అలవరచు కోండి మీకు అత్యంత సుఖం లభిస్తుంది. అని చెప్పినారు. ఆఫకీరు (భగవంతుడు) ఎవర్ని చూపిస్తాడో వారినే దక్షిణ అడుగుతాను. ఎవరు ఇవ్వవలసి ఉంటారో వారినే చూపిస్తాడు. దక్షిణ ఇచ్చేవారు ఇక్కడ విత్తనాలునాటుకున్నట్లే పెరిగిన తరువాత దాన ఫలితాన్ని అనుభవిస్తారు. **"వాదత్త ముపనిష్ఠతి"** ఇవ్వనిదే లభించదు అన్నదిశృతి. ఆత్మసాక్షాత్కారా నికి కామం,క్రోధం,లోభం, ఈ మూడు అవరోధాలు ఇవి ఉంటే నరకానికి దారితీస్తాయి. వీటిని జయించడం చాలా కష్టం. 'దమం' వీటిని జయించగలదు. ఈ విషయంలో శృతి, స్మృతులు, ఏకీభవించాయి. ఈ మూడింటిని త్యాగం చేయాలి. కాబట్టి భక్తుల హితవు కోసం వారివద్ద దక్షిణలు అడిగేవారు. వారికి త్యాగం చేయడం అలవాటు చేసేవారు.

'లోభి' అనేది మానవునికి పెద్ద దుర్గుణం లోభి. అయినవానిని క్రమేపి చీకటిలోనికి త్రోసి వేస్తుంది. అనేక విధముల నష్టపోతాడు. "లోభికి మూడనష్ఠి అంటారు" అలాగే అన్ని విధాల నష్టపోతాడు. "యజ్ఞాతే దక్షిణం కుర్యాత్" యజ్ఞంలో దక్షిణ తాంబూలం ఇవ్వాలి. దానితో శుభకార్యంపూర్తి అయినట్లు భావిస్తారు. దక్షిణలేనిదే యజ్ఞాలు, వ్రతాలు, దీక్షలు, ఏవీ ఫలించవు అంటారు. కాబట్టి కర్మలో దక్షిణ అనేది ఒక ప్రాముఖ్యమైన అంశం.

శ్రీమతి తార్ఖాడ్

శ్రీమతి తార్ఖాడ్ అనునామె బాబాకు పరమ భక్తురాలు, నిత్యము బాబా దర్శనమునకు వచ్చుచుండెడిది. ఒక దినాన ఆమెను ఆరు రూపా యలు దక్షిణ అడిగినారు బాబా.ఆమె వద్ద డబ్బులు లేవు. నిచ్చేష్మరాలై బాబా నావద్ద డబ్బులు లేవని నీకు తెలియును. మీకంటె నాకు వేరు దైవములేరు నావద్దలేవని తెలిసి కూడా అంత గట్టిగా పట్టుపట్టి అడుగుట సమంజసమా అని దీనంగా బాబాముందు ప్రాధేయపడ్డది.బాబా నోరుతెరచి అడిగితే ఇవ్వలేకపోతినే అని చింతాక్రాంతయై బాబా పాదాల వద్ద చేరినది.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

దాస్‌గుణ్ మహరాజ్ నారదీయం

శ్రీరామనవమి పర్వదినాలలోను విడి దినాలలోను దాస్‌గుణ్ మహారాజ్ మహత్ముల గాధలను సాయిలీలలను కథాగానం చేస్తూ భక్తులనలరించేవారు. కథాగాన సమయములందు కూడా మామూలు దుస్తులతోనే వెళ్ళి కథాగానంచేసి వచ్చెడివాడు. శ్రీరామనవమి పర్వదినాన కూడా కథాగానం చేయుటకు మామూలు దుస్తులతోనే బయలుదేరి వెళ్ళుటచూచి ఏమిపెళ్ళిళ్ళకు వెళ్ళుచున్నావా లేక బంధువులను చూచుటకు వెళ్ళుచున్నావా అని ప్రశ్నించాడు బాబా. ఏమి చెప్పతోచలేదు దాస్‌గుణ్‌మహరాజ్‌కు, బాబా వెంటనే నీవు హరికీర్తనలు గానం చేయుటకు వెళుతున్నావు. కనుక నీవు హరికి దాసునిగా వెళ్ళాలి అనగా నారదుని వేషములో వెళితే నీరూపురేఖలను, నీవేష ధారణను నీ హరికీర్తనలు విని భక్తులు ఆనందిస్తారు. అని చెప్పి వారి వేషము మార్పించి కథాగానానికి పంపినారు.

చోల్కర్ అనే భక్తుడు దాస్‌గుణ్ మహారాజు వివరించిన బాబా లీలలను విని ఆప్రభావానికి పరవశుడై బాబాపై అపారమైన భక్తిని పెంచుకొని, నేను ఈపర్యాయము ఫీజు కట్టిన పరీక్షలో ఉత్తీర్ణుడైన నాకు స్థిరమైన ఉద్యోగమువచ్చిన షిరిడీవచ్చి బాబా దర్శనం చేసుకుంటాను అని మ్రొక్కుకున్నాడు. అదే పరీక్షకుఅంతకు ముందు పలుమార్లు వ్రాసి ఉత్తీర్ణుడు కాలేకపోయినాడు. అందుచే బాబాపై అపారమైన విశ్వాసముంచి అంతఃకరణశుద్ధిగా ఆయనపై భారముంచుటచే, ఉత్తీర్ణత పొందినాడు ఉద్యోగమువచ్చినది షిరిడీవెళ్ళి బాబా దర్శనం చేసుకుని, పాదాభివందనం చేసుకున్నాడు. నమ్మినవారికి నమ్మకము కలిగించుసంకల్ప సిద్ధుడు బాబా!

దానా సివిల్ కోర్టులో పనిచేయుచున్న చోల్కర్ అను ఒక నౌకరు కడుబీదవాడు. అతనికి వచ్చిన జీతముతో చాలి చాలక కుటుంబమును గడుపు కొనుచున్నాడు. అతడు బాబా భక్తుడు షిరిడీవెళ్ళి బాబా దర్శనం చేసుకోవాలని సంకల్పము ధృడముగా ఉండేది. కాని కడు బీదవాడు తన ఖర్చులను పొదుపుచేసుకొనినగాని షిరిడీ వెళ్ళుటకు డబ్బులు మిగలవు. అందుచే ప్రతి దినము తాను టీలో చక్కెరమానివేసి ఆ మిగిలిన డబ్బుతో షిరిడీ వెళ్ళాలని నిర్ణయించుకున్నాడు. ఆనాటి నుండి టీలో చక్కెర మానివేసినాడు కొద్ది రోజులకు ఆ మిగిల్చిన డబ్బుతో షిరిడీ

వెళ్ళి బాబాను దర్శించి పరమానంద భరితుడయ్యాడు. తిరిగి వెళ్ళుటకు అనుమతి కోరగా బాపూసాహెబ్ జోగ్‌ను పిలిచి నీ స్నేహితునకు టీలో చక్కెర ఎక్కువగావేసి ఇవ్వు అని చెప్పారు బాబా. భక్తుల మనోభావాలను ఇట్టెపసిగట్టి వారి కోర్కెల నెరవేర్చగల కరుణామయుడు. ఆతని యొక్క కార్యదీక్షను, పట్టుదలను, నిశ్చయసంకల్పానికి, దృఢదీక్షకు, భగవంతుడు కరుణించక మానడు. నీ సంకల్పము, స్థిరచిత్తమ కావాలి.

ఒకనాడు బాబా "దాస్‌గుణ్ మహారాజుతో నామ సప్తాహము (ఏడురాత్రింప గళ్ళు) చేయండి విఠలుని దర్శనం కలుగును. భక్తులందరు భక్తి శ్రద్ధలతో నామ సప్తాహము చేయండి అన్నారు.

మీకు **ఠాకూర్ నాథ్ యొక్క డాకూరుపట్టణము**. విఠల్‌ని యొక్క పండరీ పురము, శ్రీకృష్ణుని ద్వారకాపట్టణము, ఈ షిరిడీలో యున్నవి. ఎవరు ఎచ్చటకు పోనవసరములేదు. అని చెప్పినారు బాబా.సప్తాహము ముగిసినది తరువాత కాకాసాహెబ్ దీక్షిత్ ధ్యానములో నుండగా విఠలుని దర్శనమాయెను. కాకామధ్యాహ్న హారతికి వెళ్ళునప్పుడు "విఠల్ కనుపించినాడా చూచావా" వాడుమిక్కిలి పొగరుబోతు టక్కరి. తప్పించుకొని పారిపోవును జాగ్రత్త అని అడిగారు బాబా. కాకాకు అర్థముకాలేదు. మధ్యాహ్నం అయింది ఎవరో పఠములను అమ్మకమునకు తెచ్చినారు. అ చిత్రము తాను ధ్యానములోనున్నప్పుడుదర్శించిన రూపమే అది నాకు చాలాఆశ్చర్యమయింది జారిపోవును జాగ్రత్త అని బాబా చెప్పిన వానిని పిలిచి ఒక చిత్రపటమునుకొని పూజామందిరములో పెట్టినారు.

గంగా, యమున సంగమంలో ప్రయాగలో,స్నానమాచరించిన గొప్ప పుణ్యముకలదని తలంచి, దాసగణు కూడా ప్రయాగ వెళ్ళుటకు అనుమతికొరకు బాబా దగ్గరకు వెళ్ళి ప్రార్థించారు. **మీరు అంతదూరము ప్రయాసపడి వెళ్ళవలసిన పనిలేదు అని తనకాలి బొటన వ్రేళ్ళను నేలపై గుచ్చగా గంగాయమునా జలములుపారాయి.** ఆ జలమును చూచి ఆశ్చర్యచకితుడై బాబా లీలలను మనసారా స్మరిస్తూ అంతఃకరణసుద్ధిగా మనసున పాదాభివందనం చేసుకున్నాడు. ఆయన మహిమలు అద్వితీయం, అనన్యం ఆయనలో కవితావేశం ఉప్పొంగి ఆయన లీలలను మధురంగా రచించి శ్రావ్యంగా గానం చేశాడు. దాసగుణమహరాజ్.

దాసగణు బాబా భక్తిమార్గములోకి రాకముందు. అశ్లీలనాటకాలలో హాస్యప్రాతలు వేసేవారు. కానిస్టేబుల్ ఉద్యోగం, విరమించుకుని హరికథలద్వారా సంతృప్తిగా జీవించినారు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

శ్రీ షిర్డీ సాయిలీలామృతం

పన్నెండవ అధ్యాయము

1. బొరంగాబాద్ నుండిబల్లివచ్చుట : క్రిమికీటకాదులకు బందుప్రీతి కలదని తెలుపుట
2. బ్రహ్మదర్శనం : బ్రహ్మదర్శనం చేయించమని బాబాను కోరుట
3. సాఠే : సాఠే గురుచరిత్ర పారాయణతో హేమండ్ పంత్‌కు జ్ఞానోదయం కలిగించుట

బొరంగాబాద్ నుండి బల్లి షిరిడీ వచ్చుట

ఒక దినము బాబా భక్తులకు మసీదులో బోధన చేయుచున్నారు. భక్తులందరు శ్రద్ధాభక్తులతో వారి బోధనలను వింటున్నారు. ఆ సమయంలో వారి ఏకాగ్రతకు అంతరాయము కలిగిస్తూ గోడపై ఒక బల్లి టక్ టక్‌మంటూ కిచకిచలాడుతూ అటూ ఇటూ తిరుగతూ గోలచేయుచున్నది. ఒక భక్తుడు గోలచేయుచున్న బల్లిని చప్పట్లతో తరుముతూ బాబావైపు చూచి ఇది ఏమి బాబా ఇంత గోలచేయుచున్నది అని అడుగగా బొరంగాబాద్‌నుండి తన చెల్లెలు వచ్చుచున్నదను ఆనందమున కేరింతలు వేయుచూ గోలచేయుచున్నది అని చెప్పారు బాబా. బల్లి ఆరుపులు ఆనందమునకిదియాకారణమని అర్థము కాని భక్తులందరు ఆశ్చర్యపడిరి. ఈ అరుపుల భాష బాబాకు తెలియునా ఇదియదార్థమా అను సందేహము భక్తులకు కలిగినది. అదే సమయాన బొరంగాబాద్ నుండి గుర్రపు బండిపై ఒక భక్తుడు స్వామి దర్శనానికి వచ్చాడు.

బండివాడు గుర్రమునకు ఉలవులుపెట్టుటకై లోనున్న సంచి విదిలించగా అందుండి ఒక బల్లి క్రిందపడి చెకచెకా గోడపై నున్న తన అక్క వద్దకు వెళ్ళి రెండూ కలిసి కిచకిచలాడుతూ గోడపై రెండూ అటూ ఇటూ తిరుగుతూ అమితానందమందినాయి. ఈ వింత చర్యకు వాటి నిర్మలానందమునకు భక్తులు కూడా అమితానందమందిరి. వారి ఆశ్చర్యమునకు అంతులేదు. బాబాకు మనసారా హృదయ పూర్వకంగా లోలోన నమస్కరించుకున్నారు.

స్వామికి తెలియని భాషలేదు చూడని ప్రదేశములేదు. క్రిమి కీటకాదులయందు తానే నిండి యున్నానని సందేశమిచ్చుటయే ఈచర్య ఉద్దేశ్యం.

బ్రహ్మదర్శనం

బాబా సర్వజ్ఞుడని, ఆర్తుల నాదరించువాడని, దయాసముద్రుడని, భక్తులబాధలను బాపి కాపాడు వాడని, ఏదికోరితే అది ప్రసాదించు సాధుపుంగవుడని విని బాబా దర్శనానికి వచ్చాడు ఒక కోటిశ్వరుడు. అతనికి సంపదలకు సంతానానికి ఏకొదవలేదు. అతనికి సేవచేయు సేవకులు అనేక మందిగలరు. నాకు అన్ని సంపదలు అన్ని హంగులు కలవు ఒక్క బ్రహ్మజ్ఞానముతప్ప. ఆ బ్రహ్మ జ్ఞానాన్ని బాబా తనకు కలిగిస్తాడు. వెంటనే సాధించాలి అని తన గ్రామము నుండి షిరిడీకి రానుపోను ఒకటాంగా మాట్లాడుకుని షిరిడీవచ్చి బాబాను కలిసి పాదాలకునమస్కరించి, బాబానాకు బ్రహ్మమును చూపించు నేనీ కోరికతో నీ వద్దకు వచ్చాను. మీరు భక్తుల కోర్కెలను వెంటనే తీరుస్తారని, విన్నాను. అందుచే నేను వెంటనే వెళ్ళుటకు టాంగామాట్లాడుకొనివచ్చాను. నాకు వెంటనే బ్రహ్మజ్ఞానము లభిస్తేచాలు అనిప్రాధేయపడ్డాడు. నీకు ఇటువంటి సద్భావం కలగటం పరమానందంగా ఉంది. బ్రహ్మ,జ్ఞానాన్ని బ్రహ్మదర్శనాన్ని అభిలషించేవారు. చాలా అరుదు. నీ సంకల్పానికి నాకు చాలాసంతోషంగా ఉంది. వెంటనే బ్రహ్మదర్శనం చేయిస్తాను. చాలామంది ధనధాన్యాలుకావాలని, రోగాలు తగ్గించమని, గౌరవ అధికారాలు కావాలని సిరి సంపదలు,భోగభాగ్యాలతో తులతూగాలని అనేక మంది అనేక విధాలుగా కోరుకుంటారు. బ్రహ్మజ్ఞానం కావాలని కోరు

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

కోవడం నాకు చాలా ఆనందంగా ఉంది. నీలాంటి బ్రహ్మమును కోరేవారి కొరకే ఎదురు చూస్తున్నాను నీకు వెంటనే బ్రహ్మదర్శనం చేయిస్తాను అన్నారు బాబా.

నావద్ద తరగని అనంతమైన ఆధ్యాత్మిక సంపదకలదు. వాటిని ఆశించు వారికొరకే ఎదురుచూస్తున్నాను. దానిని ఎవరైనా తీసుకొన వచ్చు. కాని తీసుకొనువారి అర్హతను బట్టి ఎవరికి ఎంత ప్రాప్తించునో అంతవరకే సిద్ధిస్తుంది. అంటూ ఒక కుర్రవానిని పిలచి, నీవు నందూ మార్వాడి వద్దకు వెళ్ళి నేను తెమ్మన్నానని, ఒక ఐదురూపాయలు బదులు తీసుకురా అనిపంపినాడు. ఆ మార్వాడి లేడని కుర్రవాడు తిరిగివచ్చి బాబాకు చెప్పారు. బాబా మరల కిరాణాకొట్టు బాలా వద్దకు వెళ్ళి నేను చెప్పినానని తీసుకురా. అని పంపినారు. అతనులేడు. అలా ముగ్గురు, నలుగురు వద్దకు పంపినారు. దొరకలేదు. ఆ బ్రహ్మజ్ఞాని బాబా నాకు ఆలస్యమై పోతున్నది నేను వెంటనే వెళ్ళాలి బ్రహ్మదర్శనం చేయించు అని తొందరపెట్టాడు. ఐదురూపాయల కొరకు నేను అనేక మంది వద్దకు పంపుచున్నాను. నీవు చూస్తున్నావు. విషయము వింటూనే యున్నావు నీవద్ద రూ.250లు ఉన్నాయి వాటిలో ఒక్క ఐదు రూపాయలు నాకు అప్పుగా యిచ్చుటకు నీకుమనసు అంగీకరించలేదు. అప్పుగా అని అడుగుచున్నాను గదా తిరిగి నీ ఐదు రూపాయలు తిరిగి వస్తాయి గదా. అలాకూడా ఇచ్చుటకు నీకుమనసు అంగీకరించలేదు. నీకు బ్రహ్మసాక్షాత్కారము ఎలా ప్రాప్తిస్తుంది. ఐదు రూపాయ లంటే ఐదు ప్రాణాలు, ఐదు జ్ఞానేంద్రియాలు,ఐదు కర్మేంద్రియాలు మనసు, బుద్ధి, చిత్తం, అహంకారం, అనే అంతఃకరణాలను సమర్పించాలి మనిషికి, సంపూర్ణవైరాగ్యం, కలగాలి.అన్నిటియందు పూర్ణవిరక్తి కలగాలి. అప్పుడునీకు బ్రహ్మజ్ఞానం సిద్ధిస్తుంది. ఆత్మ సంయమనం, ఆత్మచింతనం, ఆత్మానాత్మ వివేకం, లేనిదే బ్రహ్మనుపొందలేరు. కనీసము నీకు పరోపకార బుద్ధి కూడా లేదు. ఎదుటివారి అవరసమును గుర్తించలేదు. సత్‌సీలము, ఇంద్రియని గ్రహములేదు. కోపతాపములుడగలేదు నీకోర్కె లను తీర్చుకొను స్వలాభాపేక్ష స్వప్రయోజనము తప్ప అన్యము నీ వద్ద కనిపించుటలేదు. నీకు బ్రహ్మ దర్శనం ఎలా కలుగుతుంది అన్నారు బాబా. "అహం బ్రహ్మాస్మి" నేనే బ్రహ్మమును అన్న జ్ఞానం. కలుగగానే,

బ్రహ్మలో లీనమైపోతాడు. **మనసుతో వ్యవహరించడమే "అజ్ఞానం" మనసు వశంచేసి అమనస్కంగా ఉండటమే జ్ఞానం"** అదే బ్రహ్మం అన్నారు బాబా.

మనకు సత్యజ్ఞానం కలిగిన మరుక్షణమే భ్రాంతులు తొలగిపోతాయి. ఈ భ్రాంతులు దొలగుటయే ముక్తి.

ఆత్మ నిత్యమైనది, పురాతనమైనది. శాశ్వతమైనది. అది జనన మరణ వికారాలు లేనిది. దానిని 'ఓం' కారంతో సూచిస్తారు. ఆత్మ ఆకాశం మాదిరి సర్వవ్యాపకం, అనంతం. అది జన్మ మృత్యువులకతీతం. 'ఓం'కారపదాన్ని పొందటం చాలాకష్టం అయినా గురుకృపయుంటే సాధకులకు ఇది చాలా సులభం.'ఓం'కారాన్ని నిరంతరం జపిస్తూ ఉంటే ఆత్మబోధ కలుగుతుంది.'ఓం' కారం సర్వవ్యాపకమైన చైతన్యం ఆత్మజ్ఞాన ప్రకాశాన్ని ప్రసరింపచేసే సద్గురువును ఆశ్రయిస్తే సుఖంగా ఆత్మసాక్షాత్కా రం పొందవచ్చు సర్వత్ర నిష్కాములై యండేవారు కేవలం ఆత్మజ్ఞానాన్ని కోరుకునేవారు,ఆత్మకోసమే దీక్షగా సాధన చేసేవారు, వారు మాత్రమే ఆత్మలబ్ధిని పొందగలరు. ఆత్మను కేవలం బుద్ధివైభవంతో తెలుసుకోవటం అసాధ్యం సాధుమహాత్ముల సద్గురువుల సత్సాంగత్యము చేయాలి వారి సేవా శుశ్రూషలతో సంతృప్తులను చేయాలి వారిని ప్రేమతో పూజించాలి అప్పుడు ఆత్మజ్ఞానం సాధ్యమవుతుంది.

నీ బ్రహ్మజ్ఞానం మాటను కాస్త ఆపునీలోని లోభితనం పూర్తిగా నాశనంకానిదే నీవు బ్రహ్మజ్ఞానాన్ని ఎప్పుడూ పొందలేవు. ధనవ్యామో హము నశించనిదే నీకు బ్రహ్మజ్ఞానం సంభవం కాదు. లోభి బ్రహ్మజ్ఞానా నికి పెద్దశత్రువు ఈ లోభితనం ధ్యానానికి అవకాశం ఇవ్వదు. లోభి ఎప్పుడూ ఆచారభ్రష్ఠుడే. లోభికి ఎప్పుడూ, శాంతి, సుఖము, తృప్తి అనేవి లేవు ఎప్పుడూ కాంక్షే. ఎనలేని కోరికలే. అది మనిషికి నిశ్చింత నివ్వదు. వారు ఆధ్యాత్మిక సాధనకు అవరోధం. వారు ఇహపరాలకు రెండింటికి దూరమవుతారు. ఇంద్రియ విషయాల నుండి చిత్తాన్ని నెమ్మది నెమ్మదిగా వెనక్కు మరల్చాలి. ఆత్మలో స్థిరం చేయాలి అప్పుడే ఆత్మ జ్ఞానం కలుగుతుంది.

బ్రహ్మజ్ఞానము లేక ఆత్మ సాక్షాత్కారము, పొందుటకు కొన్ని అర్హతలు న్నాయి. ఈ అర్హతలున్న వారికే బ్రహ్మజ్ఞానం లభిస్తుంది. 1.ముముక్షువు

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

(స్వేశ్చా) ఎవరయితే భవ భంధముల నుండి విడివడి ఇహపర సుఖము లకు తాపత్రయ పడకస్వేచ్ఛగా నుండువారు. 2. ఇహపర సుఖముల యందు విసుగు నొందు వారు. 3. అంతర్ ముఖత కలవాడు. అనగా మన ఇంద్రియములు బాహ్య ప్రపంచమును చూడగలవు. కాని మోక్షము కోరు వారు దృష్టిని లోనికి పోనిచ్చి లోనున్న ఆత్మను తదేక ధ్యానముతో చూచువారు. 4. పాపవిమోచన: పాపపు పనులు ఆలోచనలపై మనస్సును పోనీక మనస్సును ఆత్మసాక్షాత్కారము వైపు చూచువారు. 5. సత్‌ప్రవర్తన ఎల్లప్పుడూ సత్యమును పలుకుచూ సత్‌కర్మలు చేయుచూ బ్రహ్మచారిగానున్నవారు. 6. శ్రేయస్కరమైనవాని కోరుట: ప్రాపంచిక విషయముల కొరకుకాక వేదాంత విషయముల జ్ఞానమును కోరువారు 7. మనస్సు ఇంద్రియముల స్వాధీనము: ఇంద్రియములను పెడత్రోవ పట్టనీక సన్మార్గములో నుంచి సద్భావములో నుంచువారు 8. మనస్సు పావనము: మానవుడు ఫలాపేక్ష రహితముగా నిర్వహించిన పనులు ఆత్మసాక్షాత్కారమునకుమార్గ దర్శకములు. అహంకారం పోవాలి లోభం నశించాలి. మనస్సు కోర్కెలను విడవాలి. అప్పుడే ఆత్మసాక్షాత్కారమునకు మార్గము సుగమమగును. 9. గురువు యొక్క ఆవశ్యకత. ఆత్మజ్ఞానము మిక్కిలి సూక్ష్మమైనది. నిగూఢమైనది. ఎవరూ తమంత తాము స్వశక్తిచే సాధించలేరు. అందుచే ఆత్మసాక్షాత్కారము పొందిన మరొకరి సహాయం అవసరం. అదియే గురుకృప. గురువు ముందు నడిచియున్న అనుభవ ముతో సులభముగా శిష్యుని ఆధ్యాత్మిక ప్రగతిలోనికి మెట్టు మెట్టుక్రమ ముగా తెలుపుతూ భగవత్ సాక్షాత్కారాము కల్పించగలడు. 10. భగవంతుని కటాక్షం: భగవంతునికి ఎవరిపై కృపకలదో వారికి వివేక వైరాగ్యములు కలుగచేసి తరింపచేయగలడు. వేదములు అభ్యశించుట వల్లగాని మేధాశక్తి వల్లగాని పుస్తక పరిజ్ఞానము వల్లగాని ఆత్మానుభూతిని పొందలేడు. అని కఠోపనిషత్తు చెబుతుంది.

ఎవడు కోర్కెలు లేనివాడో వాడు మాత్రమే ఈ సంసార మాయా,సుడి గుండమునుదాటగలడు. పేరాశ, బ్రహ్మజ్ఞానము, ఈ రెండు వ్యతిరేక ధృవములు, పేరాశ గలతావున బ్రహ్మమును గూర్చిన ఆలోచనకు తావు లేదు. లోభికి శాంతిగాని, సంతుష్టిగాని, ధృఢ సంకల్పముగాని ఉండవు అని బోధించినారు.

సాఠే గురు చరిత్ర పారాయణ

సాఠే అను వ్యక్తి గొప్పవ్యాపారస్థుడు కొంత కాలమునకు వ్యాపార ములో నష్టము సంభవించినది. దానికి తోడు మరికొన్ని సమస్యలు ఆయనను పూర్తిగా చికాకుపరచెను. ఆ చికాకులో విచారగ్రస్తుడై మనస్సుచలించి విరక్తి చెంది ఇల్లువిడచి పోవలెనని సంకల్పించినాడు. అతని స్నేహితులు షిరిడీసాయిబాబా దర్శనం చేసుకుంటే నీకు చిక్కులు తీరుతాయి అని సలహానిచ్చి వారి పాప ఖర్మలు తీరు సమయములో భగవంతుని రూపములో వారికి సలహానుఇచ్చి వారి పాప ఖర్మలను ప్రక్షాళన చేయుదురు. వారిచ్చిన సలహా ప్రకారము 1917వసం॥లో షిరిడీచేరి స్వయం ప్రకాశుడైన శ్రీసాయిబాబాను దర్శించినంతనే కొంత మనశ్శాంతి పొందినాడు. వెంటనే బాబా అనుగ్రహముతో గురుచరిత్ర పారాయణ మొదలుపెట్టి 7 దినములలో పూర్తి చేయగా ఆనాటి రాత్రి అతనికి ఒక దృష్టాంతముకలలో కలిగింది. బాబా గురుచరిత్ర చేతిలో పట్టుకుని అందున్న విషయములు బోధించుచున్నట్లుతాను శ్రద్ధగా వినుచున్నట్లు కలగాంచెను. ఆ మరుసటి దినమున ఈ విషయమును కాకాసాహెబ్ దీక్షిత్‌కు వివరించి దీని భావమేమనిఅడిగెను. కాకాబాబాను చేరి సాఠేకు ఏమని చెప్ప నిశ్చియించిరి ఒకసారి సప్తాహము నెరవేర్చి యున్నాడు. మరొకసారి సప్తాహమును నెరవేర్చవలెనని నీభావమా అని అడిగినాడు. మరొకసారి చరిత్ర పారాయణ చేసినచో భగవంతునిపై ప్రీతి కలుగును మేలు పొందగలడు అని శలవిచ్చినారు బాబా.

ఆ సమయమున హేమాండ్ పంత్ బాబా పాదములు నొక్కుచూ బాబాపలుకులు విని 48 సం॥లనుండి అనేక పర్యాయములు పారాయణ చేసి యున్నాను. కాని నేనిట్టి ఫలితమును పొందియుండలేదు. అతడు ఇక్కడ ఏడు దినములు నివశించి ఒక్కసారి పారాయణ చేసియున్నాడు. బాబా అనుగ్రహమును పొందుచున్నాడు. నేను ఇంతకాలము నుండి బాబా దయాదృష్టి నాపై ప్రసరించలేదు. నన్ను కరుణించెదరని కనిపెట్టుకుని యున్నాను. అను ఆలోచనలు మనసులో మొదలాయెను. బాబా గ్రహించి చెడ్డ ఆలోచనలు అణచివేయవల యునను సంకల్ప ముతో హేమాండ్ పంత్‌ను పిలిచి నీవు వెంటనే శ్యామావద్దకుపోయి, 15రూ॥లు దక్షిణగా తీసుకుని అతనితో కాసేపు ముచ్చటలాడీ నిదాన

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ముగా రమ్మని ఆజ్ఞాపించెను. బాబా ఆజ్ఞానుసారము హేమాండ్‌పంత్ వెంటనే లేచి శ్యామా గృహమునకు పోయెను. శ్యామాస్నానము చేయుచుండుటచే అక్కడనున్న ఆసనముపై కూర్చుని వసారాలో నున్న ఏకనాథ భాగవతమను గ్రంథమును చేత తీసుకుని పుస్తకము తెరువగా ఆదినము తను పారాయణ చేస్తూ నిలిపి వచ్చిన ఘట్టమే వచ్చినది.

ఈ ఘట్టమును పూర్తిచేయుటకొరకే నన్ను పంపినాడు అని తలంచి ఆ ఘట్టమును పూర్తిగా చదివినాడు మనసున బాబాకు నమస్కరించు కున్నాడు ఇంతలో శ్యామా బయటకు రాగా బాబా నీవద్ద రు. 15 తీసుకుని కాసేపు నీతో మాట్లాడి రమ్మని చెప్పిపంపినారు బాబా. అని చెప్పినాడు. నా వద్దడబ్బులు లేవు నాసాష్టాంగ నమస్కారములు అందజేయుము అని చెప్పినాడు శ్యామా. కొంతసేపు మాట్లాడి రమ్మన్నారు గదా వేరే మాటలు మాట్లాడుకొనుట కంటె మనపాపములను ప్రక్షాళన చేయు పావనసాయిమూర్తి లీలలు కథలను చెప్పుకుందాము. బాబా చర్యలు లీలలు కనుగొన శక్యముకానిది. ఇంతలో ఇట్లు చెప్పెను. నాకొక లీలజ్ఞాపకమునకు వచ్చుచున్నది.నేనది స్వయముగా చూచి తెలుసుకున్న విషయము. భక్తుడెంత మనో నిశ్చయముతో పట్టుదలతో ఉండునో బాబా అట్టివారికి వెంటనే అట్టి సహాయమొనర్చి కాపాడుకుంటాడు. కొందరు భక్తులను పరీక్షగావించి పిమ్మట వారిని రక్షించును. అలాంటి సంఘటనయే శ్రీమతి రాధాబాయిదేశ్‌ముఖ్ చరిత్ర దానిని శ్యామా చెప్పినాడు. ఆ చరిత్రను తరువాత అధ్యాయములో తెలుసుకుందాము.



శ్రీ షిర్డీ సాయిలీలామృతం

పదమూడవ అధ్యాయము

1. రాధాబాయిచరిత్ర : తాబేలు,పిల్లలు రక్షణ
2. మనస్సు హృదయం : భగవంతునిపై మనస్సు లగ్నం చేయుట.
3. బాలా సాహెబ్ మిర్‌కర్: ద్వారకామాయి రక్షణ, పాము రక్షణ, శ్యామాను తోడు పంపుట
4. బాపూసాహెబ్ బూటీ : జ్యోతిష్యుడు చెప్పిన గండం తప్పించుట
5. అమీర్ శక్కర్ : కీళ్లవాతం, చెప్పకుండా వెళ్ళుట, ఆపదలు శంకించుట
6. శ్రీమతి రాధాబాయ్ : తాబేలు, పిల్లలు రక్షణ

రాధాభాయి చరిత్ర

రాధాభాయి అనే భక్తురాలు సంగమ నేరులో ఉండేది. ఆమె ఇంటి పేరు దేశముఖ్ ఆమె ఖాశాభాదేశముఖ్ తల్లి. బాబా కీర్తి ప్రతిష్ఠలు విని బాబాదర్శ–నాభిలాషియై కొంత మంది భక్తులతో కలిసి షిరిడీ వచ్చింది. అపారమైన భక్తి శ్రద్ధలతో బాబాను దర్శించి పాదాలకు నమస్కరించింది. బాబా దివ్య మంగళ విగ్రహాన్ని బ్రహ్మ వర్చస్సును చూచి సాయిసమర్థుని గురువుగా పొందాలని వారి నుండి మంత్రోపదేశం స్వీకరించాలని శిష్యురాలు కావాలని నిశ్చయించుకుంది. బాబా పాదాలనుపట్టి నాకు మంత్రోపదేశం చేయండి నన్ను శిష్యురాలిగా స్వీకరించమని వేడుకొన్నది.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

వారి నుండి ఎలాంటి సమాధానము రాక నీరాహారదీక్ష చేయుటకుపూను కున్నది. బాబా నాకు స్వయముగా మంత్రోపదేశము చేసేవరకు నేను ఆహార పానీయాలు స్వీకరించను ఆ మరణాంతము ఇదే నాదీక్ష అని శపథం చేసింది. ఆక్షణము నుండి కదలలేదు. మెదలలేదు అన్న పానీయాలు పూర్తిగా విసర్జించింది. దినములు గడచి పోవుచున్నవి. వృద్ధురాలగుట చేనీరసించు చున్నది. బాబాలో కూడా ఎలాంటి చలనము లేదు. ఆమెను పట్టించుకొనలేదు. శ్యామాకు భయముపేసింది. ఈ విషమ పరిస్థితిచూచి ఆమె ఎప్పుడు ప్రాణములు వీడుతుందో ఎలా పరిణమిస్తుందో ఆ అపవాదు బాబా భరించవలసివస్తుందే వారి అనాదరణచేత ఆమె ప్రాణత్యాగము చేసినదని అనేక అపవాదులు, బాబా భరించవలసినదేనా? అని చింతించుచూ బాబాను దర్శించి, బాబా ఇదినీకు భావ్యముకాదు కాలము ఒక రీతిగా నుండదు. లోకులు పలు కాకులు భక్తులు రక్షణ పొందితే సంతోషించి కలిసివెళుతారు. కీడే జరిగితే కాకులులా నానావిధాల దూషిస్తారు ఆమెపై మీకెందుకంత ఆ గ్రహము ఆమెను కనికరించండి, దయచూపి, ఆమె కోర్కెను నెరవేర్చండి అని చింతించుచూ భయముట్టిపడ భీతితో బాబాకు పదే పదే ప్రార్ధించాడు శ్యామా, బాబా కరుణించి ఆమెను పిలిపించి ఇలా చెప్పారు.

అమ్మా నీవు వ్యర్ధపు ఉపవాసాలతో సుష్కిస్తున్నావు. ఇలాంటి నియమాలవల్ల, ప్రయోజనమేమిలేదు. నీ శరీరము వ్యాధులు పాలవుట తప్ప ప్రయోజనము కనుపించదు. నన్ను ఉపదేశమివ్వమని కోరుచున్నావు. **నాకు నా గురువు ఎలాంటి ఉపదేశము ఇచ్చియుండ లేదు.** ఎలాంటి మంత్రాలు చెప్పలేదు. ఒక్కో గురువు ఒక్కోక్కరీతిలో బోధిస్తుంటారు. వారిననుసరించి వారికి అనుగుణముగా ప్రవర్తించుటయే శిష్యుని పరమావధి, ఒకరకం గురువు చెవిలో మంత్రోపదేశం చేస్తారు. ఒకరు శిష్యత్వం చేయించుకుంటూ బోదిస్తారు. కొందరు అనేక రకాలుగా పరీక్షలుజరిపి వారు సంతృప్తి చెందిన తరువాత వారికి గురూపదేశంచేస్తారు. అలా అనేక రకాలుగా ఉంటారు. నాకు ఎలాంటి మంత్రాలురావు నా గురువు నాకు చెప్పలేదు. అందుచే తల్లీ నీకు నేనేమిఇవ్వగలను. **ఈ మసీదులో కూర్చొని నేనెప్పుడూ నిజమునే చెబుతాను. అబద్ధమాడను. మొదట నా గురువు నన్ను రెండు పైసలును**

దక్షిణగా అడిగినాడు. అవిడబ్బులుకావు శ్రద్ధ, సబూరి,(సహనం) ఆ రెండింటిని మనస్ఫూర్తిగా యిచ్చినాను. గురువు సంతోషించినాడు. అమ్మా శ్రద్ధ సబూరిలాంటిదే ధైర్యముకూడా ధైర్యాన్ని ఎప్పుడు కోల్పోవద్దు. కష్టాలెదురైన ధైర్యమే నిన్నుకాపాడుతుంది. సబూరి అనగా పురుషుని పౌరుషము సుమా అది పాప, తాప, ధైన్యాలను నివారిస్తుంది. యుక్తి ప్రయుక్తులతో దూరం చేస్తుంది. అన్ని భయాల నుండి దూరం చేస్తుంది. సబూరి మాత్రమే విజయ వంతమైనది. అన్నివైపుల నుండి వచ్చినవిపత్తులను తరిమివేస్తుంది. సబూరి సద్గుణాలఖని సద్విచారాల రాణి నిష్ఠ అనేది దానిసోదరి. రెండూ పరస్పరం ప్రాణం కన్నా మిన్నగా ప్రియమైనవి.మనిషి పండితుడైనా సద్గురు సేవియైనా "సబూరి" లేకపోతే అతని జీవితంవ్యర్ధం, శిష్యుని నుండి గురువు ఆశించేవి ప్రజ్ఞ గురుపాదాలలో నిష్ఠ, ధైర్యము బలము,సబూరి, మాత్రమే. **నా గురువు నాకు మంత్ర,తంత్రాలు ఏమి చెప్పలేదు.** నాకుతెలియవు. నీవు సదా నిశ్చల మనస్కురాలవైతదేక దృష్టితో ధ్యానించు, మనసావాచా, కర్మణ సర్వము నకు నీవే యని గురువును ధ్యానించు, తాబేలు తనబిడ్డలను తన దృష్టితోనే సంరక్షించు కుంటుంది. తల్లి బిడ్డలమధ్య స్పర్శకూడా ఉండదు.నదికి ఆవలిఒడ్డున నున్న తన బిడ్డలను తన దృష్టిచేత సర్వశక్తులు యిస్తుంది. బిడ్డ ఆవలిఒడ్డుననున్న తన తల్లిని తదేకదృష్టితో చూస్తూ తన తల్లి స్పర్శలేకుండానే సర్వశక్తులు పొందుతాయి. ఈ దృష్టితోనే బాల్యదశ పూర్తి అయిపెరుగుతాయి. అదే రీతిగా **నీవు ఎక్కడయున్నా ఏమి చేస్తున్నా ఎంత దూరానయున్న నీకు ఎలాంటి ఇక్కట్లు ఎదురయినా వాటికి పరిష్కార మార్గం చూపి సర్వదా, సర్వవేళలా, సంరక్షించుకుంటాడు. సద్గురువే సమస్తము తానై రక్షించుకుంటాడు.**

ఎల్లవేళల దైవధ్యానం చేయమనే వారు వారిరూపు నా మనసున నిరంతరం ధ్యానింపబడుతుండేది.అదే స్థితిలో ఎల్లవేళల ఉండునట్లు చూచేవారు. ఆతన్మయత్వములో మేమిద్దరము బ్రహ్మానందభరితులమయ్యే వారము. ఆ అనుభూతి చెప్పనలవి కానిది.నాలో "నా" అనే అహంకారము పూర్తిగా నశించినది. శరీరముపై భ్రాంతి పోయింది. తలవెంట్రుకలను పూర్తిగా గొరిగించినారు. నాది అంటూ ఏమి లేకుండా చేశారు. అన్నిటిపై భ్రాంతి పూర్తిగానశించింది. నన్ను ఒంటరిగా వదలివెళ్ళేవారు

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

నేను ఒంటరివాడనను తలంపు వచ్చేదేకాదు. నేను ఒంటరివాడనుకాను, నా గురువు. నాయందే యున్నాడు. సర్వము తానైయున్నాడు. సర్వరక్షకుడు ఆయనే అనుతలంపునాలోస్థిరపడిపోయినది. ఇక ఒంటరి తనమను చింత నశించినది. మనసు పరిపూర్ణత చెందింది. ఆ అనుభూతిని ఆస్వాదించాలే తప్ప– చెప్పనలవికాదు. అలాగే భక్తుడు తాను అనుభవించిన భక్తిరసాస్వాదనము దైవలీలలు ఆమాధుర్యమును, వర్ణింప తరముకాదు. దానికి ముందు ఆధ్యాత్మిక క్రమశిక్షణ, ఇంద్రియ సంయమనము అత్యవసరము, వారి సహచర్యములో కారము, ఉప్పు,పులుసు, చేదు, తీపి వగరు ఈషడ్రుచులు భేదము లేదు అన్నియు ఒకటిగానే మనసు అంగీకరించుచున్నది. కామ, క్రోధ,లోభ, మోహ మధమాత్స ర్యాలు అరిషడ్వర్గములు పూర్తిగా దూరమయ్యాయి. దీనితో సప్తవ్యసనములు దూరమయినాయి. నేను నాది అను అహంపూర్తిగా నశించినది. సర్వము ఒకటే అనిపిస్తుంది. అప్పుడునీకు దైవ సంపదలు లభిస్తాయి. అనగా సత్యము, దయ, అహింస, దర్మనిష్ఠ, పరోపకారము, అభయం, సత్యశుద్ధి ఇవి దైవ సంపదలు అన్నీ నీకులభ్యమవుతాయి.

అమ్మా షడ్‌శాస్త్రపాండిత్యము అవసరములేదు. సాధన సంపత్తిని తెలుసుకొనవలసిన పనిలేదు. **గురువు మాత్రమే కర్త,హర్త అన్న విశ్వాసము ఉంటేచాలు ఆయనే రక్షిస్తాడు.** ఇదే గురువుకున్న గొప్ప మహిమ. అయితే నారుపోసిన వాడు నీరుపోయడా అని ఊరకుంటే నారుపెరగదు. అందుచే మానవ ప్రయత్నంచేసి దైవసహాయాన్ని ఆర్ధించు అప్పుడునీకు మేలు కలుగుతుంది. అని చెప్పాడు. బాబా అది విన్న రాధాభాయి. కండ్ల వెంట నీరుకార్చి ఆ కన్నీటితో బాబా పాదాల నభిషేకించింది. సంతృప్తి చెందిందని శ్యామా పూర్తిచేశాడు. అప్పటికి మధ్యాహ్న సమయమయింది. మసీదులో జే గంటలు మ్రోగాయి ఇద్దరు మసీదు దగ్గరకువచ్చారు.

మసీదుకు వచ్చిన పంత్‌ను బాబా పిలిచి నీపని ఏమయింది అని అడిగినారు బాబా. శ్యామాయే స్వయముగా వచ్చి నా పదిహేను నమస్కారములు అర్పించుచున్నాననెను.. మీసంభాషణ ఏమని సాగినది వివరముగా అడిగి తెలుసుకున్నారు.

మనస్సు హృదయం

నీ మనస్సును నిగ్రహించుకొనటం నేర్చుకో అదినీ అదుపు తప్పి అశ్వంలా పరుగులుతీస్తుంది. కోతిలా గంతులు వేస్తుంది. భోగ భాగ్యాల కొరకు సర్వసుఖాల కొరకు వెంపరలాడుతుంది. పోటీపడి ఒకరి కంటె ఒకరు ఎక్కువ సంపాదించాలని ఎక్కువ సుఖాలు అనుభంచాలని తాప త్రయాలతో పరుగులుతీస్తుంది. ఆ క్షణికమైన ఆనందాన్ని అనుభవించ వచ్చును కాని అది అశాశ్వతము. క్షణభంగురము శాశ్వత సుఖా నందాన్ని సుఖశాంతులను పొందలేడు. నీ జీవిత చరమాంకం దగ్గర పడినప్పుడు నీ శరీరం, మనసు ,అవయవాలు, ఏవీ నీకు సహకరించవు. అందుచే మానవజీవిత విశ్థితను దానిప్రాధాన్యతను ముందుగా తెలుసుకోమన్నారు. జాగ్రత్త పడమన్నారు. నీమనస్సును చంచలత్వానికి లోనుకాన్వికండి ఆత్మరంగంలోకి అడుగిడనివ్వండి నీ చంచల మనస్సుతో నీచపలత్వముతో అనేక జన్మల నెత్తుతూ ఆ జన్మలలో నానా బాధలు పడుతున్నావు. నీవు నిశ్చలంగాఉండి ఆత్మతో సంయమనంచెందితే ఎంతో సుఖాన్ని పొందగలవు. ఓ మనసా నీ జీవితాన్ని హరిపాదాల చెంత అంకిత మివ్వు. ఇదిఏ నీ ఆఖరి జన్మగాచేసుకో, దైవ చింత అలవరచుకోండి క్రమేపీ దైవ ద్యానానికి చేరువవుతారు. మీరు ముక్కు మూసుకుని అడవులకు వెళ్ళి నిర్జనారణ్యాలలో తపస్సు చేయవలసిన అవసరము లేదు. నామస్మరణ చేయండి తోటి జీవులను మానవుల నందరను గౌరవించి ఆదరించండి. ప్రతిజీవిని దైవ సమానముగా భావించండి. సాధువులను సత్ పురుషులను గౌరవించండి. వారి సత్ సంగములను విని వానిని ఆచరించండి. అవతార పురుషులు, మహాయోగుల చరిత్రలను చదవండి. లేక వారి చరిత్రలను వినండి. మానవ జన్మ చరితార్థమవుతుంది. ప్రతి వ్యక్తి అతిసులువుగా ఆచరించు సూచనలే బాబా తెలిపియున్నారు. అందరకు అందుబాటులో నుండు రీతిలో వాటిని బోధించినారు. వాటిని ఆచరించుటచే మీ మనసు మీ ఆధీనములో నుంటుంది. భగవంతునిపై మనసు లగ్నము చేయుటకు మీ మనసు మీకు దోహదకారి అవుతుంది. అప్పుడు నీకు భగవంతుని చేరు మార్గము గోచరమౌతుంది. చిన్న చిన్నఆటంకాలు ఎన్నో ఎదురైనా సద్గురు చరణాల ప్రభావము చేత ఆయన ఆశీర్వబలముచేత నీ

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

దరిచేరవు. నీకు దైవసాన్నిధ్యం కలుగ చేస్తుంది. సద్గురువు కృపచే సర్వనదుల స్నాన ఫలితము పుణ్యక్షేత్రముల దర్శన ఫలితము నీకు ప్రాప్తిస్తాయి. వారి సాన్నిధ్యమే మనకు సర్వదా ఆచరణీయము వారి పాద సేవనమే మనకు పాప పరిహారము సాయుజ్యమునకు సోపానము. భగవంతుడిచ్చిన జన్మతో జీవనంప్రారంభవుతుంది.ఆ జన్మను సక్రమంగా అనుభవించి మరల ఒకనాడు ఆభగవంతునికి సమర్పించాలి. నిష్కల్మష మైన జన్మకు కల్మషము ఆపాదించకండి. భగవంతుడు ప్రేమయుతుడు. భక్తులను వదలి భగవంతుడు ఒక్క క్షణము కూడా ఉండడు.

గురువుకు, భగవంతునికి నమస్కరించు, నమస్కరించగనే అహం కారం నశిస్తుంది. అహంకారం నశించగానే మమకారం దూర మౌతుంది. మమకారం దూరం కాగానే సంస్కారం ఏర్పడుతుంది. సంస్కారం ఏర్పడగానే'ఓం'కారం మొదలవుతుంది "ఓం"కారంలో అకారం, ఉకారం, మకారం అనే ప్రాణోపా సనంతోసాక్షాత్కారం లభిస్తుంది. బాబా ఆశీర్వచనము

బాలా సాహెబ్ మీల్కర్

బాలా సాహెబ్ మీల్కర్ కాకాసాహెబ్ మీల్కర్ కుమారుడు. ఈతడు కోపర్‌గాంకు మామలత్‌దారుగా ఉండేవారు. అతడు ఒకనాడు చితలీ గ్రామం వెళుతూ మార్గమధ్యమున బాబాను దర్శించుటకు షిరిడివచ్చి మసీదులో నున్న బాబాకు నమస్కరించెను. ఆతనిని జాగ్రత్తగా ఉండమని హెచ్చరించి. నీవు మన **ద్వారకామాయిలో కూర్చొని ఉన్నావు మంచిది ఎవరైతే ఆమె ఒడిని చేరెదరో వారిని సర్వవిధకష్టముల నుండి రక్షించి కాపాడును. ఈ మసీదు తల్లి చాలా దాయార్ద్ర హృదయురాలు నిరాడంబర భక్తులను ఆ తల్లి ఎప్పుడూ సంరక్షిస్తూనే ఉంటుంది.** కనుక నీకు ఎటువంటి కష్టములైన తొలగిపోగలవు అని బాబా దీవించి ఊది ప్రసాదం ఇచ్చి పంపుతూ చేతితో పాము పడగవలె ఆడించి ఇది మిక్కిలి భయంకరమైనది అయిననూ ద్వారకామాయిలో అడుగిడినావు కావున నిన్నేమి చేయదు. ఆమె రక్షించుకొనును అని చెప్పి శ్యామాను పిలిచి నీవు బాలా సాహెబ్‌తో చితలి వెళ్ళమని బాబా ఆజ్ఞాపించినారు. బాలా సాహెబ్‌కు శ్యామావారితో వస్తే ప్రయాణము అసౌకర్యముగా ఉండునని తలంచి మొదటవద్దని బాబా ఆజ్ఞతో శ్యామాను చితిలీ తీసుకుని వెళ్ళాడు.

వారు రాత్రి 9ంగం॥లకు చితిలీ చేరి ఆంజనేయస్వామి దేవాలయంలో బసచేసి ఒక మూల కూర్చుని మాట్లాడుకొనుచుండగా బాలాసాహెబ్ కట్టుకున్న అంగవస్త్రముపై బుసకొడుతూ పాము కనిపించినది. ఆధ్వని విని నౌకర్ లాంతర్‌తెచ్చి సర్పము సర్పము అని అరిచెను. బాలా సాహెబ్ భయపడుతూ వణకు చున్న అతని నడుముపై నుండి పాము దిగినది (నౌకరు) పామును కర్రతో కొట్టి చంపిరి ఈ ప్రకారము బాబా భక్తులకు ముందుగా హెచ్చరించి సూచనలిస్తూ కాపాడుతూ ఉంటారు.

బాపుసాహెబ్ బూటీ

బాపుసాహెబ్ బూటీని నానాడేంగ్లే అనే జ్యోతిష్కుడు ఈ దినము నీకు అశుభం ప్రాణగండం ఉన్నది అని జ్యోతిష్యం చెప్పి బాపుసాహెబ్‌ను ఆందోళనకుగురి చేసెను. ఆయన యదా ప్రకారం బాబా సన్నిధికి పోగా నానా డేంగ్లే అను జ్యోతిష్కుడు నీకు ప్రాణ గండమున్నదని హెచ్చరించినాడు కదా! నీవు భయపడనక్కరలేదు. మృత్యువు ఎట్లునీ దరి చేరునో చూసెదము ధైర్యంగా ఉండుము. నీకెలాంటి ప్రాణాపాయం లేదు. ఆనాటి సాయంత్రం బాపుసాహెబ్ మరుగు దొడ్డికి పోగా అక్కడ ఒక పామును చూసెను. నౌకరు దానిని చూసి కర్ర తెచ్చు లోపు ఆపాము కనుమరుగై అదృశ్యమయ్యెను.

బాబా ఆశీర్వాద బలమే తనను కాపాడినదని హృదయ పూర్వకముగా మనస్సున బాబా పాదాలకునమస్కరించుకున్నాడు. **సర్పగండం ఉన్ననూ బాబా వాక్ బలముచే జాతకమును మార్చి నన్ను కాపాడినాడు.**

అమీర్ శక్కర్

అమీర్ శక్కర్ కోపర్‌గాం తాలూకా కొరాలే గ్రామనివాసి వ్యవ సాయకులమునకు చెందినవాడు. బాంద్రాలో అతడు కమీషన్ వ్యాపారం చేసేవాడు.పలుకుబడి ఆర్థికస్తోమత గలవాడు. అతనికి కీళ్లవాతం చేత చాలా బాధపడుతుండేవాడు. అనేక రకాల వైద్యాలతో విసుగు చెంది ఫలితము కనుపించక వ్యాపారము విడిచి షిరిడీ బాబా సన్నిధి చేరినాడు. బాబాను హృదయపూర్వకముగా ప్రార్థించి బాబాను రక్షించమని ప్రార్థించాడు.బాబా అతనిని చావడిలో తేమగా నుండు ప్రదేశము నందు కూర్చొనమని ఆజ్ఞాపించినారు. ఆ ప్రదేశము కూర్చొనుటకు అనువైన ప్రదేశము కాదు. కాని బాబా పలుకులే ఔషదము. మంత్రము అందుచే

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

అతడు బాబా అనుజ్ఞను పొటించి అచ్చటనే యుంటున్నాడు. అయితే ప్రతినిత్యము బాబా చావడికి ఉదయం,సాయంత్రం వెళుతూ ఉండగా వారి దర్శనము అయినందుకు కొంత సంతోషించెడివాడు ఇది తన భాగ్యమని తలంచేవాడు. బాబాసహచర్యంతో 9 మాసములు గడచిపోయినవి. ఒక పర్యాయము ఆ స్థలముపై విసుగుచెంది ఒకరాత్రి ఎవరికి చెప్పకుండా కోపర్‌గాం పోయెను. అచ్చట ఆ రాత్రి ఒక ధర్మ శాలకు పోయెను. అక్కడ ఒకఫకీరు చావుటకు సిద్ధముగా నుండి నీరు,నీరు, అని అరచుచుండెను. శక్కర్ నీరు అతనికి యివ్వగా నీరుత్రాగి మరణించినాడు. అక్కడ జన సంచారము లేదు. తనపైకి నేరము వచ్చునేమో పోలీసులు అతనిని అనుమానించెదరని తలంచి, బాబా అనుమతి లేనిదే వచ్చినందుకు పరితపించి క్షమించమని మనసున వేడుకొని వెంటనే తెల్లవారక ముందే బాబా నామము జపించుకుంటూ ప్రాణములరచేతిలో ఉంచుకుని షిరిడీ చేరి బాబా అనుజ్ఞ యిచ్చువరకు చావడిలోనే యుండి పూర్తి ఆరోగ్యవంతుడయ్యేను. ఒకనాటి రాత్రి" అబ్దుల్ నా పరుపుపై ఏదోదుష్టశక్తి ప్రాకుచున్నది అని బాబాచూడమనగా లాంతరుతెచ్చి చూడగా అమీర్‌శక్కర్ సమీపాన ఒకపాము కనుపించినది బాబా ముందు హెచ్చరించి దానిని చంపిరి.

బాబా భక్తులను కవచంలా అనుక్షణమురక్షిస్తూ ముందుగా ప్రమాదం సూచించి. తప్పిస్తారు, తానే సర్వవిధాల కాపాడుతారు. సర్వజీవులకు రక్షించు రక్షక కవచం. సర్వవ్యాపి, సర్వాంతర్యామి వారిని మనసున తలచినంతనే మనసాపప్రక్షాళన చేసి మనశ్శాంతి కలిగిస్తారు.

మధ్యాహ్న హారతి తదుపరి బాబా వివరణ

నాయనలారా, **అన్నిటికన్నా జ్ఞానం ముఖ్యం, దానికి ధ్యానం అవసరం. ఆత్మసాక్షాత్కారమునకు ధ్యానం అవసరం, ధ్యానము అలవరచుకున్న కోరికలు నశిస్తాయి. శాంతచిత్తుడవుతావు. నిష్కాముడవై సమస్త జీవరాసుల యందుగల భగవంతుని ధ్యానింపుము మనస్సు ఏకాగ్రమై లక్ష్యము సిద్ధిస్తుంది.** శ్రవణ, మనన రీతులను విశదముగా విశదీకరించారు సాయిబాబా. కొంత మందిచేత గీతను పారాయణ చేయించేవారు. కొంతమందిచేత జ్ఞానేశ్వరిని, కొంతమందిచేత గురు చరిత్రను పారాయణ చేయించి వారిని తరింపచేసినారు సాయిభగవాన్.

శ్రీ షిర్డీ సాయిలీలామృతం

పధ్నాలుగవ అధ్యాయము

1. దాసగణు	:	ఈశావాశ్యోపనిషత్
2. వి. హెచ్. ఠాకూర్	:	అపన్న యోగి బాబాను కలియుట
3. తేలు	:	దీక్షిత్ పంత్‌పై ఏకనాథ్ భాగవతం చదువు సమయాన
4. శ్యామాను పాముకరుచుట	:	పాము కాటు నుండి కాపాడుట
5. ఉల్లిపాయ నిషేధం	:	జీర్ణించుకోగలవానికి నిషేధం లేదు
6. మోహన్‌శ్యాం వృత్తాంతం	:	జీవితచరిత్ర

WWW.MOHANPUBLICATIONS.COM

దాసగుణ ఈశావాస్యోపనిషత్

వేదాలన్నిటిలో మూలమయినది. యజుర్వేదము దాని వ్యాఖ్యానములే ఉపనిషత్తులు. ఈ ఉపనిషత్తుల సారమే ఈశావాస్యోపనిషత్తు. దీనికి దాస్‌గుణ్ మరాఠీ బాషలో వ్యాఖ్యానము వ్రాయుట మొదలుపెట్టినాడు. వైదిక సంహిత లుండుటచే దీనిని ఇతర ఉపనిషత్తులకన్న శ్రేష్ఠమని తలచెదరు. జ్ఞానమార్గమును కర్మయోగమును, సమన్వయము చేసి ఇందు చెప్పబడినది. దీనిని దాసగుణు మరాఠీలో ఓ.వీ. చందములో వ్రాయుచున్న ఒక ఘట్టమున దానిలోని సారాంశమును పూర్తిగా గ్రహించ లేక అసంతృప్తిచెందికొందరు పండితుల నడిగెను. వారి సమాధానము కూడా సంతృప్తిగాలేక వికల మనస్కుడై ఇది ఆత్మ సాక్షాత్కారమునకు సంబంధించిన శాస్త్రము. కనుక ఎవరయితే ఆత్మసాక్షాత్కారమును

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

పొందియున్నారో వారే దీనికి సరియైన సమాధాన మివ్వగలరు. అని తలంచి బాబానడుగ నిశ్చయించుకొనెను. అవకాశము దొరకగానే షిరిడీ చేరి బాబా పాదము లొత్తుచూ తనకు అర్ధముకాని విషయమునువివరించి చెప్పిసమాధానమడిగెను. బాబా దాసగుణు నాశీర్వదించి తొందరపడవద్దు నీ తిరుగు ప్రయాణములో విరేపార్లెలోని కాకాసాహెబ్ దీక్షితుని పనిపిల్ల నీ సందేహము తీర్చును అని శలవిచ్చెను. మొదట సంశయించి మరల బాబావాక్కు బ్రహ్మవాక్కని తలంచి బాబాపై పూర్తివిశ్వాసముంచి బయలు దేరివెళుతూ విలేపార్లేలోని కాకాసాహెబ్ దీక్షిత్ ఇంటికి చేరెను.

మరునాటి తెల్లవారు ఝామున ఒక బీద పనిపిల్ల పనిచేయుచూ పాటపాడుకొనుచుండెను. ఆపాటలో నీ చీర చక్కగా పెద్ద పెద్ద అంచులతో అందముగానున్నదను భావముతో చక్కగా పాడసాగెను. ఆ పిల్ల చింకిగుడ్డకట్టి పాత్రలు తోముచూ పాట పాడుచున్నది. ఆ పిల్ల సంతోషముగా ఆనందముగా గెంతుచున్నది. ఆమె పేదరికము ఆమె ఆనందానికి కొంత అడ్డుపడినదేమోనని తలంచి దాసుగుణు ఆమెపై జాలిపడి రావుబహదూర్‌చేత ఒక చీరెకొనిపించి ఆపిల్లకు ఇప్పించెను. ఆమె అదితీసుకుని ఆనందముతో వెళ్ళినది.మరుసటి దినము ఆమెకొత్తచీరె కట్టి ఎగిరి గంతులు వేయుచూ ఆనందముగా పనులు చేయసాగినది. మూడవ దినము చీరెను దాచి చింకి గుడ్డలతో వచ్చి అదే ఆనందముతో గెంతులు వేయుచూ పనిచేయసాగెను. కాని ఆమె ఆనందమునకు లోటు లేదు తేడాలేదు క్రొత్తచీరకట్టినా చినిగిన బొంత కట్టినా ఆమె ఆనందమున తేడాపొడసూపలేదు. అన్నియు సమానములే మనవేష ధారణపైగాని మన కష్టసుఖాలపైగాని మన మనోవైఖరి ఆధాపడి యుండదని గ్రహించినాడు.

హృదయానందమునకు మన ఆర్థిక పరిస్థితులు అడ్డుగావు ఆ గర్భశ్రీమంతుడైనను ఏదో ఒక్కకోరికతో చింతించుచునే యుండును.ఏదొక వెలితిని తలంచి సంతోషమును కోల్పోవును. మన మనస్సే ఆనందమునకు నిలయము, ఆధారము అని దాసగుణు గ్రహించినాడు.

భగవంతుడు ఇచ్చిన దానితో సంతృప్తి చెందవలయును. లేనిదాని కొరకు వెంపరలాడరాదు. వాటి నాశించి వాటి సాధన కొరకు శ్రమించి, పొందలేనప్పుడు చింతించతగదు. ఆ పిల్ల పేదరికముగాని, క్రొత్త చీరె,

చినిగిన చీరె దానినిచ్చిన దాత, గ్రహీత అన్నియు భగవంతుని లీలలే అన్నిటియందుతానే వ్యాపించి యున్నాడు.

ఉన్నదానితో సంతృప్తి చెందుట ధన్యము
సంతోషము సగము బలము అన్నారు పెద్దలు
సంతృప్తి చెందువాని సుఖము సురవల్లభునికైన చూడబోము అన్నారు.

వి. హెచ్. ఠాకూర్

వి. హెచ్.ఠాకూర్ రెవిన్యూ శాఖలో పనిచేస్తూ , ఉద్యోగరీత్యా బేళగాం సమీపానగల ఉడ్గాం అనుపట్టణము చేరగా అక్కడ "అప్ప" యను కన్నడయోగి "విచారసా గరమను" వేదాంత గ్రంథమును సభలోచర్చించుచుండెను. అదివిని వారికి నమస్కరించి వెళ్ళుటకు శలవు కోరగా వారు ఠాకూర్‌ను పిలిచి నీవు ఈ గ్రంథమును చదువ వలయును. నీ కోర్కెలు నెరవేరును. ముందురోజులలో నీవు ఉద్యోగరీత్యా ఉత్తరదిక్కునకు పోయినప్పుడు నీ అదృష్టవశమున నీకు ఒక మహాత్ముని దర్శనం కలుగుతుంది. వారునీభవిష్యత్‌కు మార్గదర్శకుల వుతారు. అని చెప్పి పంపెను. తరువాత కొంత కాలమునకు ఉద్యోగరీత్యా కళ్యాణ్ చేరెను. అక్కడ నానాసాహెబ్ చందోర్కర్ పరిచయమయి బాబాను గూర్చిన అనేకవిషయముల మహిమలు వాని ద్వారా విని షిరిడీ పోవ నిశ్చయించుకొనెను. షిరిడీ ప్రయాణమై వెళ్ళగా అక్కడ నానాలేదు. ఇతరభక్తుల సహాయంతో బాబా సన్నిధికి చేరి వారి దర్శనము చేసుకున్నాడు. వారి పాదాలు స్పృశించి నమస్కరించిపూర్తి సంతుష్ఠడయినాడు. బాబా వెంటనే అతనితో ఇచ్చట మార్గములు "అప్పా" బోధించినంత సుఖతరములుకావు. అతి కఠినములు, నీవు కొండలలో దున్నపోతు నెక్కి ప్రయాణము చేయుట కంటె కఠిన తరము. ఆధ్యాత్మిక మార్గము మిగుల కఠినతరమైనది. ఎంతో కృషి అవసరము అని చెప్పాడు. అంతకుముందు కన్నడయోగి చెప్పిన మాటలు జ్ఞప్తికి వచ్చి పరమానంద భరితుడై చేతులుజోడించి ఈతడే నామార్గ దర్శకుడని గ్రహించి బాబాపాదాలపై శిరస్సునాన్చి పలు విధముల ప్రార్థించెను. గ్రంథములను చదివి వల్లెవేయుట వలన ప్రయోజనములేదు. అందున్న విషయములను గ్రహించి అభ్యశించి, ఆచరించినప్పుడే ప్రయోజనము కలుగుతుంది. పుస్తక జ్ఞానము నిష్ప్రయోజనము విచారసాగరమను గ్రంథమును అచ్చట చదివెను బాబాసన్నిధిలో

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆచరించసాగెను. **చిలుక పలుకులులా వల్లె వేసిన ప్రయోజనము లేదు. సాధన అతికష్టము అన్నారు బాబా ఎంత కఠిన మయినా సాధనచేసి అభ్యశిస్తాను.** అని పాదాలపట్టి అనుమతి కొరకు ప్రార్ధించి, ఆశీర్వదింప బడ్డారు ఠాకూర్.

తేలు

కాకాసాహెబ్ దీక్షత్ ప్రతినిత్యము ఏక్‌నాథ్ భాగవతమును పారాయణ చేయుచుండెడివాడు.రామాయాణములో ఆంజనేయుడు తన తల్లి ఆజ్ఞాను సారము శ్రీరాముని మహిమనువివరించు సమయమున శ్రోతలందరు మైమరచి వినుచుండిరి. ఇంతలో హేమాండ్ పంత్ భుజముపై ఒక తేలుపడి ఉత్తరీయముపై కూర్చుండెను. హేమాండ్‌పంత్ తన భుజముపైనున్న తేలును చూచెను. అది కూడా నిశ్శబ్ధముగా పురాణమును వినుచున్నట్లు గమనించిరి ఎవరూ పురాణ శ్రవణమును చేసెదరో వారిని భగవంతుడు రక్షించును.పురాణ శ్రవణములో నున్న తేలును చంపక ఉత్తరీయమును రెండుచెరువులు పట్టుకుని దానిలో నున్న తేలును తోటలో పారవేసిరి.

ముక్తారాం హేమాండ్ పంత్ వాదన, దుష్ట జంతువులను చంపుట మంచిదని హేమాడ్‌పంత్! చంపనవసరం లేదని ముక్తారామూ! వాదించుకొని వారిరువురూ బాబాను అడిగిరి. భగవంతుడు సకల జీవుల యందు క్రూర జంతువులయందు విషజంతువులయందు, క్రిమికీట కాదుల యందు సకల జీవకోటియందు నిండియున్నాడు కనుక ఈ ప్రపంచమును నడిపించు సూత్రధారి భగవంతుడే, కనుక ఆయన ఆజ్ఞ లేనిదే ఎవరు ఎవరిని ఏమీ చేయలేరు. "శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు. ఏమీ చేయలేదు. **ప్రపంచమంతయు ఆయన ఆజ్ఞపై ఆధారపడి యున్నది.ఎవరూ స్వతంత్రులుకారు.**

శ్యామాను పాము కాటు

ఒకనాడు శ్యామా కాలుచిటికెన వ్రేలికి పాముకరచింది వెంటనే విషం శరీరంలో వ్యాపించమొదలైంది. శ్యామాకు బాధ ఎక్కువైంది. మరణింతునని భీతిచెందినాడు. స్నేహితులందరు విఠోభా గుడికి తీసుకు వెళ్ళ ప్రయత్నించగా కాదని శ్యామాబాబావద్దకు పరుగిడెను. బాబా

అతనిని మెట్ల వద్ద చూడగానే ఓరి పిరికి పురోహితుడా, పైకి ఎక్కవద్దు, ఎక్కినచో ఏమగునోచూడు, అని గట్టిగా గద్దించి, అరచి పో! వెడలిపోమ్ము దిగువకు పోమ్ము. అనుచూ బాబా కోపముతో కళ్ళెర్రచేసి అరచెను శ్యామాకు ఇది ఏమీఅర్ధం కాలేదు. బాబాయే తండ్రి మసీదేరక్ష, అని భావించిన వారికి ప్రాణ రక్షణచేయువారే పొమ్మనిన ఏమి చేయగలడు. నిరాశతో భయమంది అచ్చటనే ఉండెను. కొంతసేపటికి శాంతించి శ్యామా దగ్గరికివెళ్ళి భయపడవద్దు. చింతించకు దయామయుడైన ఫకీరు నిన్ను రక్షించుతారు. ఇంటికివెళ్ళి కూర్చొనుము భయటకు పోవద్దు ఆందోళన చెందకు అనిచెప్పి వెంట తాత్యాపాటిల్‌ను కాకాసాహెబ్ దీక్షిత్‌ను రక్షణగా పంపెను గృహములోనే తిరగమనియు నిద్రపోవల దనియు సలహానిచ్చి పంపెను. ఒకగంటలో శ్యామా ఆరోగ్యవంతు డాయెను.

ఆయన పైకి ఎక్కవద్దు పో వెడలిపొమ్ము క్రిందకిదిగిపొమ్ము అన్న మాటలు శ్యామానుద్దేశించి అన్నవికావు. విషము పైకి ఎక్కవద్దనియు దిగిపొమ్మని శాశించినాడు. **ఏమంత్రాలుగాని తంత్రాలుగాని ఔషధాలు గాని ఉపయోగించలేదు. ఆయన వాక్కే బీజాక్షరము. ప్రకృతిలోని అణు వణువు ఆయన ఆజ్ఞను పాటించవలసినదే ఆయన ఒక్క మాటతో శ్యామాజీవితము రక్షించబడినది వారిపలుకులే అత్యంత శక్తి వంతములు రామబాణము.**

ఉల్లిపాయ

ఒకనాడు యోగాభ్యాస సాధకుడొకడు యోగశాస్త్ర గ్రంథములన్నియు వల్లెవేసినాడు పతంజలి యోగ సూత్రములు కూడా అభ్యసించినాడు.కానీ యోగాభ్యాసమున సమాధి స్థితిలో కొంచెంసేపైనా ఉండుటకు అనుభవ మేమియు లేకుండెను. సాయిబాబా యోగిపుంగవుడని తన యడల ప్రసన్నుడైనచో సమాధి స్థితి యందు అనుభవమీయగలడను లక్ష్య ముతోషిరిడికివచ్చి మసీదుకు చేరినాడు. అక్కడ బాబా ఉల్లిపాయ లతో రొట్టె తినుచుండిరి. అదిచూసి పచ్చిఉల్లిపాయను తినువాడు నా కష్టముల నెట్లు తీర్చగలడు. అని మనస్సున అనుకొనెను బాబా అతని మనస్సులోని భావాలను గ్రహించి ప్రక్కనున్న నానాసాహెబ్‌తో ఇట్లనెను ఎవరికైతే ఉల్లిని జీర్ణించుకొను శక్తి కలదో వారే దానిని తినవలెను. అని చెప్పెను. ఆ మాటవిని అతడు తనమనస్సులోని భావమును గ్రహించినారు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఈతడు సాక్షాత్తు భగవంతుడే అని వెంటనే బాబాపాదాలపైపడి శరణా గతుడాయెను అతనికి బాబా ఊది ప్రసాదము ఇచ్చి ఆశీర్వదించెను.

మోహన్‌శ్యామ్

శ్యామ్ తండ్రి ఉద్యోగము చేస్తూ రిటైరు అయినాడు రిటైరు అయినతరువాత 2సంవత్సరములకు శ్యామ్‌ను తీసుకుని తల్లిదండ్రులు షిరిడీ వచ్చి స్థిరనివాస మేర్పరచుకున్నారు. ఆ బాలుని పేరు మోహన్ శ్యామ్. అతని తల్లిదండ్రులు మోహన్ అని పిలిచేవారు. బాబా మాత్రము శ్యామ్,శ్యామ్ అని పిలిచేవారు, వారందరు బాబా భక్తులయినారు. నిరంత రము ఆయన సేవచేయుచుండెడివారు. పిల్లవానిని షిరిడీలోని పాఠ శాలలో చేర్చినారు. సాఠెవెళ్ళిన తరువాత బాబా పసి వాడైన శ్యామ్‌తో కాలక్షేపము చేయుచుండెడివాడు. శ్యామ్ బాగా చదువుకొను చుండెడి వాడు. తదుపరి టీచర్ ట్రైనింగ్ పాసై షిరిడీలోని ఒక పాఠశాలలో ఉపాధ్యాయునిగా చేరినాడు. పాఠశాలఅయిన తరువాత శ్యామ్ పాఠశాల లోని ఒక గదిలో పడుకునేవాడు ప్రక్క గదిలో బాబా ఉండేవారు. వారి గదులమధ్య కిటికీ ఒకటియుండేది. రాత్రి అంతా ఆకిటికీలో నుంచి బాబా చర్యలను గమనిస్తూ ఉండేవాడు. చేతులను అనేక భంగిమలలో త్రిప్పుచూ సైగలు చేయుచుండెడివారు బాబా. ఒక జానవెడల్పు రెండు మూరల పొడవుగల చెక్కను చినిగిన పీలికపాతగుడ్డలతో, 4,5 అడుగుల ఎత్తున వ్రేలాడదీసేవారు. బాబా ఎప్పుడూ దానిపైకి ఎక్కేవారో ఎలా దిగేవారో తెలియదు. కాని పడుకున్నంత సేపు ఊగుతూ ఉండేవారు. అవి ఎక్కడ తెగిపడుతుందో, పొర్లితే క్రిందపడతారేమో అనే భయంతో అనుక్షణము బాబాను పరికిస్తూ ఉండేవాడు శ్యామా.

ఒక రోజు శ్యామ్ బాబా పాదాలు వత్తుతూ మీరు తెల్లవార్లు నిద్రపోక ఏవేవో ఎవరితోనో మాట్లాడుకుంటారు ఏమి అని అడిగినాడు, శ్యామా, నీవు ఒకడివేకాదు నాకున్నది ఈలోకములో అనేక మంది భక్తులు నన్ను ప్రార్థిస్తూ యుంటారు. వారితో మాట్లాడుతూ వారిచర్యలను చేతులతో మారుస్తూ ఉంటాను. వారు తెలియక చేసిన పిచ్చి పనులకు నాకు నవ్వువచ్చినవ్వుకుంటుంటాను. ఇవన్నీ భక్తులకొరకే చేస్తుంటాను అని సమాధానమిచ్చారు బాబా. బాబా నాకు తీరిక సమయము ఎక్కువగా నున్నది. ఆ సమయాన్ని మీ సేవకు వినియోగించుకుంటాను. మీ

అనుజ్ఞకొరకు ఎదురుచూస్తున్నాను. అని వేడుకున్నాడు. బాబాకు లక్ష్మీభాయి అనే భక్తురాలు ప్రతి నిత్యము బాబాకు వంటచేసి పంపేది. బాబా అనుమతితో ఆమె వద్దకు పోయి బాబాకు యిష్టమయిన కూరలను తయారుచేయుట నేర్చుకుని ఆయన సేవచేయ మొదలిడినాడు శ్యామా. ఆ సేవలో ఆయన పొందిన ఆనందం ఆయనకే ఎరుక ఆ ఆనందాన్ని వర్ణించుటకు భాషచాలదు.

బాబాకు కోపం లేదు కోపాన్ని ప్రదర్శించి 10 అడుగుల దూరములో నున్నా వానిపై ఏదిదొరికితే దానిని విసరివేసేవారు. అది తగిలితే ప్రాణాలు పోవునేమో కదా? మీకు అపవాదువస్తుంది కదా అని శ్యామాఅడుగగా **అరే శ్యామ్, ఆ ప్రాణం నాచేతిలో ఉంది. అది నేను పొమ్మంటేనే గాని పోదు. కనుక నేను పోకుండా చూచుకుంటాను.** నీ పని నీవు చేసుకుపో ఆపైన నేను చూచుకుంటాను అనేవారు. కార్యసాధనకై అప్పుడప్పుడు కఠినముగా వ్యవహరించేవారు. అంతే కాని ఆయనకు ఎవరిపైనా ఏ విధమైనా ద్వేషము లేదు. ఆయన చర్యలన్నీ ప్రేమతత్వముతో కూడినవే అంతేకాని అన్యముకావు. శ్యామ్‌ను నిరంతరము తన వద్దనే యుంచుకుని, అతనితోనే సేవలు చేయించు కునేవారు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

శ్రీ షిర్డీ సాయిలీలామృతం

పదునైదవ అధ్యాయము

1. గురుభక్తి పరీక్ష : మేకను చంపమని గురుభక్తిని పరీక్షించుట
2. శనగలు : ప్రక్కవారికి పెట్టకుండా తినుట ధర్మముకాదని సందేశము
3. అన్నాచెంచిణీకర్ : తల్లిని కుమారుడు ముద్దాడుట తప్పుకాదని తెలుపుట
4. ఆనందరావుపాటంకర్ : శాంతి కొరకు బాబాను ప్రార్థించుట
5. నవవిధభక్తిమార్గాలు : ఈ భక్తిమార్గములను ఆచరించాలి
6. పండరీపురం ప్లీడరు : హేళన చేయుట
7. గోపాల్‌నారాయణ్ అంబిడ్‌కర్ : ఆత్మ హత్యను నివారించుట

గురుభక్తి పరీక్ష

ఒక వ్యక్తి అతిదుర్బలముగా చావ సిద్ధముగా నున్న మేకను మసీదు వద్దకుతెచ్చిరి. పీర్‌మహమ్మద్ ఉరఫ్ బడే బాబాను పిలిచి ఒక వేటుతో ఆ మేకను బలిచేయమని చెప్పెడు బాబా. బడేబాబాపై అపారమైన గౌరవము కలదు బాబాకు. ఆయనను ఎప్పుడూ, తన కుడివైపు కూర్చుండబెట్టుకునేవారు. చిలుమును ముందుగా బడేబాబా కిచ్చి పీల్చిన తదుపరి బాబా పీల్చేవారు. అనంతరము ఇతరులు త్రాగేవారు. భోజన సమయములో ఎడమప్రక్కన కూర్చుండబెట్టుకుని, భుజించేవాడు.దక్షిణగా వచ్చిన పైకమును ప్రతినిత్యము రు.50/- రూపాయల వంతున ఇచ్చెడి వారు. బడేబాబా ఇంటికి వెళ్ళునప్పుడు కొంత దూరము అతనిని

అనుసరించి తిరిగి వచ్చేవారు. బాబా వారిద్దరి మధ్య అంత సన్నిహిత సంబంధములుగలవు. దానిని చంపుమని బాబా చెప్పగానే అనవసర ముగా దానిని చంపుట దేనికని బడేబాబా నిరాకరించాడు. వెంటనే శ్యామాతో చెప్పగా శ్యామా రాధాకృష్ణమాయి వద్దకు పోయి కత్తి తెచ్చి బాబా ముందుంచాడు. ఇంతలో దానిని చంపుటకు నా కత్తెందుకు అని రాధాకృష్ణమాయికత్తితీసుకొనివెళ్ళింది. మరల శ్యామా కత్తికొరకు వెళ్ళాడు. తదుపరి కాకాసాహెబ్ దీక్షిత్‌తో దానిని చంపమని ఆజ్ఞాపిం చెను. అతడు కత్తి తెచ్చి బాబా ఆజ్ఞకొరకు నిరీక్షించసాగెను.అతడు స్వచ్ఛమైన బ్రాహ్మణుడు. చంపుట, హింసించుట, ఎరుగనివాడు, అయినా చంపుటకుసిద్ధమాయెను. ధోవతిబిగించి కత్తినెత్తి దానిగొంతుపై పడుటకు సిద్ధముగా నుంచెను. ఎంత కఠినాత్ముడవయ్యా మేకను చంపెదవా నోరులేని జీవిపై అంత కోపమెందుకయ్యా అని బాబా ప్రశ్నించెను. వెంటనే కత్తిదించి మీ అమృత వాక్కే మాకు శిరోధ్యార్యము చట్టముల తోను, పాపపుణ్యములతోను, మాకు పనిలేదు. మీ ఆజ్ఞాపాలనమే మాకు కర్తవ్యము. రాత్రింబవళ్ళు మీ రూపమును మనస్సున ముద్రించుకుని మీ నామమునే సర్వదా జపించుచూ మీ ఆజ్ఞను పాటించుట యే మావిధి. పాప పుణ్యముల భావన మాకురాదు, లేదు, సర్వముమీరే గురు ఆజ్ఞను పాటించుటయే మా విద్యుక్త ధర్మము అని పలికినాడు.

శిష్యులు మూడు రకలములు గురువులకేమికావలయునో గుర్తించి వారి ఆజ్ఞారాకమునుపే వారి పనులు నెరవేర్చువారు ఉత్తములు, గురువుల ఆజ్ఞఇచ్చిన వెంటనే ఆలోచింపక నెరవేర్చువారు మధ్యములు. గురువా జ్ఞను ధిక్కరించి అనుక్షణము అనుమానాలతో కాలయాపన చేయువారు సాధారణులు.

శిష్యులకు ధృడమైన నమ్మకము విశ్వాసము అవసరము దానికితోడు బుద్ధికుశలత ఓరిమియున్న అట్టివారికి ఆధ్యాత్మిక చింతన అలవడి భగవస్సాన్నిధ్యము వెంటనే చేరగలరు.

శనగలు

ప్రతి నిత్యము 12 గంటల మధ్యాహ్నహారతికి భక్తులతో మసీదు నిండెడిది. ఆదివారము షిరిడిలో సంత జరుపబడుతుంది. ఆ దినము

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

మరీ భక్తులతో క్రిక్కిరిసిపోయి ఉంది. ఒకదినము సంత జరిగిన ఆదివారమునాడు. హేమాడ్‌పంత్ బాబా పాదాలువత్తుచుండెను. బాబాకు ఎడమవైపున శ్యామాకుడివైపున వామనరావు ఉన్నారు. శ్యామా నవ్వుతూ అన్నాసాహెబ్‌తో నీకోటుకు శనగలు అంటుకున్నాయి అని చొక్కాచేతిని తట్టగా శనగ గింజలు కొన్ని రాలినవి. హేమాడ్‌పంత్ ఆశ్చర్యముతో తన ఎడమచేతిని చాచగా అందుండి కొన్ని శనగలు దొర్లనారంభించాయి. ఈ శనగలు కోటులోనికి ఎలా వచ్చినవి ఎక్కడ నుండి వచ్చినవి హేమాడ్‌పంత్‌కు కూడా ఆశ్చర్యము కలిగించినవి. అక్కడివారందరు ఆశ్చర్యపడుతుండగా బాబా ఇలా అన్నారు "అన్నాసాహెబ్‌కు తానొక్కడేతిను దుర్గణము కలదు. ఈ దినము సంత జరిగినది అక్కడ శనగలు కొని తినుచూ ఇక్కడకు వచ్చినాడు. ఇది అతనినైజం. దీనికి ఆశ్చర్యపడనవసరము లేదు అన్నారు. నేను ఎప్పుడూ ఏ పదార్థమును ఒంటరిగా తిని ఎరుగను. ఈ దుర్గణమును నాకెందుకు ఆపాదించినారు. కనీసము సంతదరికైనను పోలేదు నేను ఎక్కడ శనగలుకొనలేదు. నేనెప్పుడు ప్రక్కవారికిపెట్టకుండా తిని ఎరుగను అన్నాడు హేమాడ్‌పంత్. బాబా అవును నిజమే దగ్గర నున్న వారికి పెట్టెదవు దగ్గర లేనివారికి నీవుగాని నేనుగాని ఎలా ఇవ్వగలము. నీవు తినుటకు ముందు నన్ను స్మరింతువా. ఎల్లప్పుడు నీ చెంతనే యున్నాను గదా అన్నారు.

నీ ప్రక్క అందరు యున్న నీ ఒక్కడవే తినుట ధర్మముకాదు. ఎవరు లేని సమయమందైనను సర్వము బ్రహ్మమయంకావున. బ్రహ్మార్పణం అనిగాని భగవతార్పణం అనిగాని స్మరించితినాలి. ఈ సత్ కర్మను ఉపదేశించుటకే పంత్ చొక్కాలో శనగలు కల్పించినారు. ఈ ధర్మాన్ని అందరకు బోధించుటకే ఇది కల్పించినారు.

అన్నాచెంచణీకర్- మావిషీబాయి

దామోదర్ ఘనశ్యామ్ బాబరే ఉరఫ్ అణ్ణాచెంచణీకర్ అను భక్తుడు నిష్కల్మషుడు ముక్కు సూటిగా మాట్లాడువాడు. ఎవరిని లక్ష్యపెట్టడు ఏ విషయమైనను నిష్పక్షపాతముగా, అప్పటికప్పుడు తేల్చువాడు, మంచి హృదయము కలవాడు. నక్కజిత్తులెరుగడు. కాని కఠినముగా వ్యవహరించువాడు. బాబాకు సేవచేయుటలో ముందుండువాడు, అందుచే బాబా అతనిని అతిగా ప్రేమించేవాడు ఒక దినము బాబా ఎడమచేతిని

తోముచుండెను. వేణుతాయి కౌజల్లి అనునామో వయసు మళ్ళిన వితంతువు ఆమె బాబా కుడిచేతిని తోము చుండెను. ఆమెను అమ్మా అనిపిలచెడివారు. ఆమెది స్వచ్ఛమైన హృదయము. బాబానడుమును వీపును రెండు చేతుల వ్రేళ్ళతో నొక్కుచూ ఊగుచుండెను. ఈ ఉగిసలాటలో ఆమె ముఖము క్రిందికి మీదికి ఊగుచూ అన్నాముఖమునకు దగ్గరాయెను. ఆమె వెంటనే ఓహో అన్నా చెడ్డవాడు నన్ను ముద్దు పెట్టు కొనుటకు యత్నించుచున్నాడని బిగ్గరగా అరచెను అన్నాకు కోపం వచ్చి చొక్కా చేతులు పైకి మడచి నన్ను ముసలివాడవు. దుర్మార్గుడవు అనుచున్నావా! నేను ముద్దు పెట్టుకొనుటకు వచ్చుచున్నా నందువా? నీవే కలహమునకు కాలుదువ్వుతున్నావు.అని ఎదురు పలికెను. అక్కడివారందరు వారికలహమును చూచి నవ్వుచుండిరి.

బాబా అన్నాను పిలిచి ఎందుకనవసరముగా గోలచేసెదవు. అరవ వలసినపని లేదు "తల్లిని కుమారుడు ముద్దాడిన ఎవరైనా తప్పందురా? అని ఇద్దరిని ప్రేమాభిమానాలతో సమాధానపరచి నాడు, వారిద్దరు సంతుష్టిచెందిరి. భక్తులందరు బాబావారిచ్చిన సముచిత చమత్కారమునకు సంతసించి సరదాగా నవ్వుతూ ఇళ్ళకేగిరి.

మావిషీ బాయి ఒక పర్యాయము బాబా పొత్తి కడుపును తన బలము నంతా ఉపయోగించి తోము చుండెను. కడుపులో ప్రేవులు, నరములు తెగిపోగలవు నెమ్మదిగా తోముము అని భక్తులు అనగానే బాబా కోపముతో తన చేతనున్న సటకాను పొత్తికడుపుకు ఆనించి రెండవ ప్రక్కస్థంభమునకు ఆన్చి పొట్టపగిలిపోవునా అనునట్లు నొక్కుకొనసాగెను.

భక్తులు వారివారి ఇష్టానుసారము సేవ చేసుకొనుటయే వారికి పరమానందము కలుగును. వారి సేవలో ఇతరులు జోక్యము చేసుకొనుట తప్పు అది వారికి అసంతృప్తిని కలిగించుటయే నని బాబా సందేశమిచ్చినారు.

అనంతరావు పాటంకర్

పూనా పెద్దమనిషి అనంతరావు పాటంకర్ అను ఒక భక్తుడు బాబాను సందర్శించ షిరిడీ వచ్చి బాబాను సందర్శించి సంతుష్టి చెందినాడు. బాబాను అనేక విధముల పూజించి ఇట్లనెను. నేను,వేద, వేదాంగము

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

లను, అష్టాదశపురాణములను చదివితిని. వింటిని కాని నా మనస్సుకు ప్రశాంతత చిక్కలేదు. నాకంటె నిరక్షరులు, అజ్ఞానులు, మనశ్శాంతితో ప్రశాంతముగా జీవించుచున్నారు. కనుక నా పుస్తక జ్ఞానమంతయు నిరర్థకమని నిష్ప్రయోజనమని తలంచుచున్నాను.

నీ స్పర్శచేతను, నీ దృష్టిచేతను, నీచర్యల చేతను. ఎటువంటి వారికయిన ప్రశాంతత చిక్కునని వినియుంటిని కావున నాయందు దయయుంచి నన్ను కరుణించుము అని అనేక విధముల పార్థించగా ఈ విధముగా ఒకనీతి కథను వివరించినారు బాబా.

నవవిధ భక్తిమార్గములు (తొమ్మిది గుర్రపు లద్దెలు)

ఒక వ్యాపారి పవిత్ర స్థలమని షిరిడీ వచ్చాడు.అతని ముందు ఒక గుర్రం నడుస్తూ లద్దెలు వెయ్యబోగా ఆ పవిత్ర ప్రదేశము అపవిత్రమగు నని తలంపుతో ఆ గుర్రము వేయు లద్దెలను తనకొత్త కండువాతో తొమ్మిదిలద్దెలను పట్టి మూటగట్టి తన లక్ష్యసిద్ధిచెడకుండా వ్యవహరించి నాడు అని బాబా చెప్పగా పాటంకర్‌కు ఏమి అర్థము కాలేదు. వెంటనే దాదాకేల్కర్‌ను భావమడిగెను. ఇక్కడ వ్యాపారి యనగా భక్తుడు గుర్రము అనగా దైవకృప, తొమ్మిదిలద్దెలు అంటే నవవిధ భక్తి మార్గములు, అని అర్థము చెప్పినాడు దాదాకేల్కర్. నీవు ఈ నవవిధ భక్తిమార్గముల ద్వారా పూజిస్తే నీకు ప్రశాంతత దక్కుతుంది శ్రవణం, కీర్తనం, స్మరణము, పాదసేవనము, అర్చనము, వందనము, దాస్యము, సఖ్యము, ఆత్మ నివేదనము, అను ఈ నవవిధ ప్రక్రియల ద్వారా నీ ఆత్మ నివేదనము (తన్మయత్వము) చేయుట చేత నీకు మనశ్శాంతి సుఖము ఆనందము అన్ని లభించగలవు. అని స్పష్టపరచినారు. దీనిలో ఏదైన ఒక మార్గమును హృదయ పూర్వకముగ అనుసరించిన భగవంతుడు సంతుష్టుడై ప్రత్యక్ష మగును. **భక్తిలేని సాధనలు జప.తపాలు, యోగాభ్యాసాలు, ఆధ్యాత్మిక గ్రంధ పారాయణము నిష్ప్రయోజనములు ఆ** వ్యాపారిలా నవవిధభక్తి మార్గములను ఆచరణలో పెట్టిన నీకు మనస్థైర్యములభించి మనశ్శాంతి దొరుకుతుంది.

బాబా నేను ఆశక్తుడను మీ అనుగ్రహమున్న వాటిని సులభముగా ప్రోగుచేయగలను. బాబా ఆశీర్వచనము కొరకు పరిపరి విధముల వేడుకొనగా పాటంకర్‌ను బాబా ఆశ్వీరదించెను.

పండరీపురము ప్లీడరు

పండరీపురము సబ్‌జడ్జిగా పనిచేయుచున్న నూల్కర్ అనునాతని ఆరోగ్యము సరిగాలేదు. అతడు షిరిడీ బాబావద్దకు వెళ్ళి ఊది, ప్రసాదమును, తీసుకొని వచ్చి ప్రతి పూట మందులాసేవించుచుండెను. ఈ విషయము ప్లీడర్ల విశ్రాంతి సమయములో చర్చకు వచ్చి అందు ఒకప్లీడరు బాబా యిచ్చిన ఊదితో వ్యాధులు నయమగునా అని హేళన చేయుచూ బాబాను దూషించినారు. తదుపరి అతడే ఒకనాడు షిరిడీలో ఉన్న మసీదుకు వెళ్ళి బాబాపాదాలపై పడి నమస్కరించి దక్షిణను ఆయన అడగకుండా సమర్పించినాడు. బాబా సంభాషణలు వినుటకై మసీదులో ఒకమూల కూర్చున్నాడు. బాబా అతనివైపు చూచి ప్రజలెంత టక్కరివారు పాదములపై పడెదరు, అడుగకనే దక్షిణ ఇచ్చెదరు. చాటున నిందించె దరు, ఎంత విచిత్రమీ, మనుషులు అని పలికెను. ఆసంభాషణ ఆ ప్లీడరుకు స్పష్టముగా అర్థమయినది. తనను గూర్చియే అనుచున్నాడని గ్రహించినాడు. తరువాత కాకాసాహెబ్ దీక్షిత్‌తో పండరీపురములోని ప్లీడర్ల విశ్రాంతి గృహమందు జరిగిన విషయము తాను దూషించిన సంగతి, వివరించి చెప్పినాడు. బాబా సర్వజ్ఞుడు, సర్వుల మనోభావాలను ఇట్టే గ్రహించగల మహామహుడు. బాబా చెప్పినది నాకు దూషణ కాదనియు నాకిది ఆశీర్వాదమే అనిగ్రహించితిని. **ఎవరిని నిందించుట గాని దూషించుటగాని, పనికిరాదనియు ఇతరుల విషములో తెలియనిది జోక్యము చేసుకొనరాదనియు బాబా నాకుసందేశమిచ్చినాడు.** నా దుర్గుణములు పోగొట్టినాకు నీతిబోధించినారు.

సర్వదా వారికి కృతజ్ఞుడను అని ప్లీడరు గ్రహించినాడు.

గోపాల్ నారాయణ్ అంబడేకర్

పునాలో గోపాల నారాయణ్ అంబడీకర్ అనే పరమ భక్తుడు నివశిస్తు న్నాడు. ఏక్సయిజ్ డిపార్ట్ మెంటులో ఉద్యోగము చేసి ఉద్యోగవిరమణ చేశాడు. ఆర్థిక యిబ్బందులు మొదలయ్యాయి రాను రాను జీవనోపాధికి కూడా ఇబ్బందులుపడుతున్నాడు. ప్రతి ఏడు షిరిడీ వెళ్ళి బాబాకు కష్టాలు చెప్పుకునేవాడు ఇలా ఏడుసంవత్సరాలు గడిచిపోయాయి. రాను రాను ఈ కష్టాలను భరించలేక షిరిడిలోనే ఆత్మహత్యకు పాల్పడినాడు. బావిలో

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

దూక ప్రయత్నించాడు. ఆ బావికి కొన్ని అడుగుల దూరంలో భోజనశాల అధిపతి సుగుణ్ మేరూనాయక్ ఇల్లు ఉంది. అతను బాబాకు పరమ భక్తుడు. సుగుణ్ హఠాత్తుగా అంబడేకర్ దగ్గరకు వచ్చి ఈ అక్కల్ కోట మహారాజు పుస్తకముచదివినావా అని అడిగారు. చదవమని యివ్వగా అందు ఒక పేజి తీసి చదువనారంభించాడు. అంబేకర్. "అందులో" **మన ప్రారబ్ధకర్మలను మనము అనుభవించక తప్పదు. మనము అనుభవించితే తప్ప అవి నశించవు. పాపప్రక్షాళన కాకపోతే మరో జన్మ ఎత్తి అయినా వాటిని పూర్తిగా అనుభవించవలసినదే ఆత్మహత్య మహాపాపము** కనుక ఆత్మహత్య కుపూనుకోకు" అని చదివినాడు అంబడేకర్ తండ్రి అక్కల్‌కోట మహారాజ్‌కు పరమ భక్తుడు. ఆ పూజను మరల చేయమని సూచించినారు బాబా.

ఆనాటి నుండి కష్టాలు కడతేరినాయి జ్యోతిష్యం కష్టపడి నేర్చు కున్నాడు. ఆర్థికపరిస్థితి బాగా మెరుగయింది. గృహస్థ జీవితం సౌఖ్య నిలయమయింది. గురువుపై అపారమయిన భక్తి విశ్వాసాలు పెరిగాయి. సుఖజీవితం గడిపాడు.

శ్రీ షిర్డీ సాయిలీలామృతం

పదునారవ అధ్యాయము

1. దాము అణ్ణా : సంతానము ప్రసాదించుట
2. పంత్ అనే భక్తుడు : స్వగురువును మరువరాదు
3. హరిశ్చంద్రపితళే : మూర్ఛవ్యాధి
4. రామదాసు బువా : విష్ణు సహస్రనామ పుస్తకాన్ని శ్యామాకు ఇచ్చుట
5. జోగ్ : గీతారహస్య పుస్తకంతో 1రూ యిచ్చుట
6. ఖాపర్డే : గత జన్మ చరిత్ర

దాము అణ్ణా

దాము అణ్ణా అహమద్ నగర్ నివాసి 'కాసార్' కులస్థుడు శ్రీమంతుడు సాయిపై అతనికి అమిత ప్రేమ, భక్తి, గౌరవాలు, ఉన్నాయి. శ్రీరామ నవమి ఉత్సవాలలో ప్రతి సంవత్సరము రెండు పెద్ద జెండాలను షిరిడీలో ఊరేగిస్తారు. ఒక పతాకం నానాసాహెబ్ నిమోర్‌కర్‌ది, రెండవది దాము అణ్ణాది, ఈ ఆచారం అనాదిగా వస్తుంది. దాము అణ్ణాకు ఇద్దరు బార్యలు పిల్లలులేరు. సాయికృపతో అణ్ణాకు పిల్లలు కలిగారు. ప్రతి సంవత్సరము పాత పతాకాలను తీసివేసి క్రొత్త పతాకాలను ఎగురవేస్తారు. కొలద్యా ఆను ఒకవడ్రంగి ఇంటినుండి ఊరేగింపు ప్రారంభమవుతుంది. రకరకాల వాయిద్యాలు బాజా, భజంత్రీలు, పాటలతో కోలాహలంగా అతివైభవంగా సాగుతుంది. ఆ రెండు జెండాలు ఊరేగింపు అనంతరం మసీదుకు ఇరువైపులా కడతారు. దాము అణ్ణాకు బొంబాయిలో ఒక

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ప్రాణ స్నేహితుడున్నాడు అతని వద్ద నుండి జాబు వచ్చింది. "మనము ఇద్దరము కలిసి వ్యాపారము చేద్దాము. ఒక లక్షరూపాయలు నీ వంతు లాభము వస్తుంది. వెంటనే నీ సమాధానము చెప్పాలి. ఆలస్యము చేయవద్దు" అని జాబులోఉంది. తనకేమి తోచక షిరిడీలో నున్న బాబాకు జాబు వ్రాశాడు అణ్ణా. ఆ జాబును శ్యామా తెచ్చి బాబాకు యివ్వకముందే దాము అణ్ణా వ్రాసినజాబు అని చెప్పగానే బాబా "ఆకాశాన్ని తాకాలని అనుకొనుచున్నాడు' అంత అత్యాస పనికిరాదు అని సమాధానమిచ్చారు బాబా, జాబువిప్పి చూడకముందే. మనకు సగంరొట్టె ముక్కచాలు, లక్షల్లో ప్రలోభం మనకువద్దు అని తిరుగుజాబు అణ్ణాకు వ్రాయించారు బాబా. అణ్ణానిరాశచెంది తానే బాబా దర్శనానికి వచ్చాడు. బాబాకు సపర్యలు చేస్తూ, ఈలాభములో సగభాగము బాబాకు యిద్దాము అని మనసున తలంచాడు. అంత బాబాయే నేను భాగస్తుడను కాను అది తెలుసుకో అని అణ్ణా మనసులోని ఆలోచనకు చెప్పకముందే సామాధాన మిచ్చారుబాబా. ఈవ్యాపారము మానివేసి బియ్యము గోధుమలు లాంటి వ్యాపారము చేయమందురా అని అడిగాడు అణ్ణా. వెంటనే రూపాయకు ఐదుశేర్లు కొని ఏడు శేర్లు అమ్ముతావా అణ్ణా అని సమాధానమిచ్చాడు బాబా. అణ్ణా చాలా చింతాక్రాంతుడై లాభాలు అన్నీ పోయినాయి అని. అదృష్టము లేకపోయనే అని తన స్నేహితుడు ఎంత లాభము గడించునో అని బాధతో షిరిడీ నుండి బాబా అనుమతితో స్వగ్రామమునకు వెళ్ళెను. రేట్లలో విపరీతమయిన మార్పులు వచ్చి బొంబాయిలో నున్న తన స్నేహితుడు చాలా నష్టపోయినాడు. తనను ఆ నష్ఠము నుండి తప్పించి నందుకు బాబాను వేయినోళ్ళ కీర్తించినాడు అణ్ణా. సరిలేని బాలునకు తల్లి గిచ్చి మందుపోసి సంరక్షించునుగాని, బెల్లముపెట్టి బాధించునా అనుకున్నారు అణ్ణా. అతని మనసు సంతుష్టిచెందినది.

తరువాత మాద్ఘుదారు అనువ్యక్తి మాధవరావు పేర మామిడిపండ్లను పంపినాడు. అందుండి నాలుగుపండ్లను తీసి దాము అణ్ణాకు యిచ్చి భార్యకిమ్మన్నారు. బాబా ఆశీర్వాద బలముచే నలుగురు కుమారులు. నలుగురు కుమార్తెలు కలిగిరి. అణ్ణాకు సంతానము లేని చింత తీరినది.

దాము అణ్ణాకు యిద్దరు భార్యలయినను సంతానము లేదు. జ్యోతిష్యరీత్యా అతనికి గ్రహదోషముండుటచే సంతానము కలుగదని

అందరు చెప్పియున్నారు. నిరాశ చెందినాడు. బాబాపై అపారమైన భక్తివిశ్వాసములు గలవు. అణ్ణా బాబా దర్శనమునకు వెళ్ళగా నాలుగు మామిడిపండ్లనిచ్చి తినిచావమనెను. అదివిని అణ్ణాబాధ చెందుతూ మహల్సాపతికి చెప్పగానిన్ను చావమనిగాదు, నీ అహంకారమును చంపుకొనమని చెప్పినారు. ఈ పండ్లను భార్యకిమ్మని చెప్పినారు. నలుగురు కుమార్తెలు నలుగురు కుమారులు కలిగినారు. **జ్యోతిష్య శాస్త్రమును కూడా మరపించి, సంతానము కలుగచేసిన, మహనీయులు.**

పంత్ అనే భక్తుడు

పంత్ అనే భక్తుడు ఒకడు ఉండేవాడు అతను ఒక గురువు నుండి ఉపదేశం పొందాడు. స్వగురువంటే అతనికి చాలా గౌరవం భక్తి శ్రద్ధలున్నాయి. అప్పుడప్పుడు షిరిడికి వెళ్ళి బాబా దర్శనం చేసుకోవాలనే సంకల్పం కలుగుతుండేది. కాని తన గురువుని వదిలి ఆయన దర్శనానికి ఎందుకు వెళ్ళాలి అను సంశయముచే కొంత కాలం ఆగినాడు. ఒక పర్యాయము తాను ప్రయాణిస్తున్న బోగీలో తన బంధువులు, మిత్రులు, షిర్డి ప్రయాణం చేస్తూ తనను కూడా రమ్మని గట్టిగా బలవంతం చేసి శిర్డి తీసుకువెళ్ళినారు. ఉదయం 11 గం॥లకు అందరితో పాటు పంత్ కూడా మసీదుకు వెళ్ళాడు.పంత్ బాబా వైపు తదేక దృష్టితో చూస్తూ ఆనంద పరవసుడై సృహ తప్పి మూర్ఛపోయినాడు. తదుపరి సృహవచ్చి నిద్రలో నుంచి లేచినవానివలె లేచినాడు. బాబాఇలా తెలిపారు. స్వగురువు యందలి శ్రద్ధను సుస్థిరము చేసుకో ఎట్టి పరిస్థితులలోను నీ గురుస్థానాన్ని వదలకు ధృడ సంకల్పంతో ఉండుము **"గురువులంతా ఒకటే అని గుర్తించు"** అని చెప్పారు.

హరిశ్చంద్ర పితళే

హరిశ్చంద్ర అనే భక్తుడు బొంబాయిలో ఉండేవాడు. అతని కుమారుడు అపస్మార వ్యాధితో బాధ పడుతుంటే ఆ బాధను చూడలేక తల్లడిల్లి పోయేవాడు. రకరకాల ప్రయత్నాలు చేశారు కాని వ్యాధి నివృత్తికాలేదు. దాసగణూ కీర్తించుచున్న బాబా లీలలను కీర్తిని విని కుమారుని ఆయన చరణాలవద్దకు చేర్చుదామన్న ఆశతో భార్యా బిడ్డలతోపాటు పితళే (హరిశ్చంద్ర) షిర్డివచ్చాడు. వ్యాధిగ్రస్తుడైన కుమారునిచే బాబాకు

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

సాష్టాంగదండ ప్రణామం చేయించాడు. బాబా స్పర్శ తగలగానే ఆ పిల్లవాని కనుగ్రుడ్లు తిరిగి బిగిసిపోయాడు. నురగలు క్రక్కుతూ సృహతప్పి పడిపోయాడు తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు. ఆబాలుడు జీవించి యున్నాడా? లేదా? అని పిల్లవాని దుస్థితిని చూసి తల్లి కన్నీరు మున్నీరుగా ఏడ్వసాగింది. బాబా పాదాలు మాకు సర్వనాశనాన్ని కలుగ చేశాయా అని తల్లడిల్లిపోతున్నది. ఇంతలో బాబా అమ్మా కాస్త ఓపిక పట్టు వీడికిసృహవస్తుంది. భయపడవలసిన పనిలేదు. 24ని॥లలో వీరికి ప్రాణంవచ్చి లేచితిరుగుతాడు అని బాబా గట్టిగా ధైర్యం చెప్పాడు. కొంతసేపటికి ఆ బాలునికి సృహవచ్చింది. తల్లితండ్రులు సంతోషించారు. బాబా దర్శనానికివచ్చి అందరూ బాబా పాదాలపై పడి పాద సేవనం చేసుకున్నారు. అనుమానాలు పోయాయా నమ్మకం కలిగిందా? సంపూర్ణ విశ్వాసం, ధైర్యం, ఓరిమి ఉన్నవారిని ఎప్పుడూ ఆ భగవంతుడే కాపాడుకుంటాడు అని అన్నారు బాబా.

పితళే ఉన్నతవంశస్తుడు ధనవంతుడు ప్రతిష్ఠావంతుడు ఆ ఆనందానికి భక్తులందరికి దోసిళ్ళ నిండా మిఠాయలు పండ్లు భార్యా భర్తలిద్దరు పంచిపెట్టినారు. ఆయనభార్య పరమభక్తురాలు ప్రేమా, విశ్వాసాలుకలది. బాబాను సూటిగా చూస్తూ ఆనందాశ్రువులు రాల్చేది. వారు షిర్డివదలి వారి గ్రామానికి వెళుతూ బాబా అనుమతి కొరకు వచ్చి ఊదిని ప్రసాదాన్ని బాబాచేతులనుండి గ్రహించారు. ఆకస్మాత్తుగా బాబా తన జేబునుండి మూడు రూపాయలు తీసి పితళేకు ఇస్తూ ఇంతకు ముందు నీకు రెండు రూపాయలు ఇచ్చాను. ఇవి కూడా తీసుకుని వాటితో పాటు వీటిని నిత్యమూ పూజించు నీకు శుభం కలుగుతుంది అని చెప్పారు బాబా. పితళే అంతకుముందేప్పుడు షిర్డి బాబా దర్శనానికి రాలేదు. ఆయనకు ఎప్పుడు రెండు రూపాయలు ఇవ్వనూ లేదు ఈ విషయం పితళేకు అర్థంకాక అమోమయంలో పడ్డాడు.

ఈ సందేహం తీరకనే అతను బొంబాయి వెళ్ళిపోయాడు. తల్లితో శిరిడీలో జరిగిన విషయములన్నియు చెబుతూవచ్చాడు. బాబా నాకు మూడు రూపాయలుఇచ్చి గతంలో నీకు రెండురూపాయలను ఇచ్చియున్నాను. మొత్తం కలిపి నిత్యము పూజించుకో నీకు శుభం కలుగును అని చెప్పినాడు. నేను షిరిడి వెళ్ళుట ఇది మొదటిసారి నాకు ఆ రెండు

రూపాయలు ఎప్పుడు ఇచ్చినారో అర్థం కాలేదు అని చెప్పినాడు. వెంటనే తల్లికి లోగడ జరిగిన విషయం గుర్తుకు వచ్చినది. ఒకసారి మీ నాన్నగారు కూడా నిన్ను అక్కల్‌కోటకు తీసుకువెళ్ళినారు. అక్కల్‌కోట మహారాజు యోగసిద్ధుడు ఆయన మీ నాన్న చేసిన పూజకు సంతోషించి రెండు రూపాయలు ప్రసాదంగాఇచ్చి వాటిని నిత్యం పూజించమని చెప్పినాడు. ఆ రెండు రూపాయలను పూజామందిరంలో ఉంచాను. నీ అదృష్టం కొద్ది సాయిరూపంలో ఉన్న అక్కల్‌కోట మహారాజును దర్శించావు రాబోయేకష్టాలు తొలగుటకే నీకు దర్శన భాగ్యం కలిగించి ఈ రూపాయలను నిత్యము పూజించమని చెప్పినారు.

రామదాసు బువా

రామదాసు బువా అనే భక్తుడు ప్రాతఃకాలముననే లేచి కాలకృత్యాదులు తీర్చుకుని స్నానం చేసి విభూతి పెట్టి కాషాయ వస్త్రాలు ధరించి సంధ్యావందనం ముగించుకుని మసీదుకు వచ్చి మసీదులో ఒక ప్రక్క కూర్చొని రామాయణాన్ని నిత్యం పారాయణ చేసేవాడు. ఆ రోజు మొదట విష్ణుసహస్రనామస్తోత్రం పారాయణచేసి తరువాత ఆధ్యాత్మిక రామాయణం చదువుతున్నాడు. చదువుతున్న రామదాసును పిలిచి నాకు కడుపు నొప్పిమెలిపెట్టుచున్నది తగ్గలేదు. నీవు బజారుకువెళ్ళి సునాముఖి ఆకు తీసుకురా అని చెప్పారు బాబా. ఆపుస్తకాన్ని అక్కడుంచి బజారుకు వెళ్ళాడు. రామదాసు. బాబాలేచి ఆపుస్తకములోనున్న విష్ణు సహస్రనామ స్తోత్రాన్ని తీసుకుని శ్యామా ఇదినీకెంతో శుభం కలుగచేస్తుంది, కనుక నీకిస్తున్నాను. ప్రతి నిత్యముదీనిని పారాయణ చెయ్యి ఒకసారి నాకు గుండె దడదడలాడింది చాలా బాధ కలిగింది. ప్రాణము పోవునంత పని అయ్యింది. వెంటనే నేను విష్ణు సహస్రనామ పుస్తకాన్ని నా గుండెకు ఆనించుకున్నాను అంతే నాకు ఉపశమనం కలిగింది.అల్లాయేదిగివచ్చి నన్ను రక్షించాడా అన్నంత ఆనందం కలిగింది. కాబట్టి దీనిని తీసుకువెళ్ళి నియమప్రకారం పారాయణ చెయ్యి నీకు పరమానందం కలుగుతుంది అని చెప్పారు బాబా. ఈ పుస్తకం నాకు వద్దు బాబా ఇది రామదాసుది. నాపై మండిపడతాడు. నేను దీని కొరకు ఆశపడ్డానని తలచి కోపగించుకుంటాడు. పిసినారి, ఉద్రేకి,కాబట్టి అతనితో నాకు గొడవవద్దు. పైగా ఈ పుస్తకం సంస్కృతములో ఉంది నాకు సంస్కృత పదాలు పలకవు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

అని చెప్పాడు శ్యామా. శ్యామా వద్దంటున్నా బలవంతంగా విష్ణు సహస్ర నామ పుస్తకాన్ని అతని జేబులో పెట్టాడు బాబా.

విష్ణు సహస్రనామ పారాయణ చేయుటచే నీకు అతఃకరణ శుద్ధి కలుగుతుందని ప్రాచీనకాలమునుండి పారాయణ చేసియుచున్నారు. అందుకే బాబా విష్ణు సహస్రనామ పారాయణ చేయమని ఆ పుస్తకాన్ని శ్యామాకు ఇచ్చాడు. భగవన్నామము ఎంతటి పాపాల పుట్టనయినా సమ్మూలంగా నాశనం చేయగలదు. మనలోని కోట్లాది దుర్వాసనలను సమూలంగా పెకలించివేస్తుంది. అనాలోచితముగా భగవన్నామాన్ని పలికినా అదిశుభాన్నిస్తుంది. అప్రయత్నంగా పలికినా నామశక్తి శుభాన్నిస్తుంది. భగవన్నామం జపించడానికి ఎలాంటి నియమాలు, నిష్ఠలులేవు, స్నానాలు పట్టుబట్టలు అవసరములేదు. పలకడానికి శాస్త్రీయ నియమాలు ఏమిలేవు. సర్వకాల సర్వావస్థల యందు జపించ వచ్చును. సహస్రనామ పారాయణ సంసారాసక్తిని తగ్గిస్తుంది. భగవన్నా మానికి ఈరోజు ఆనద్యయనం ఈ రోజుప్రదోషం అని లేవు భగవన్నా మముకన్నా సరళమైన సాధనమరొకటి లేదు. బజారు నుండి తిరిగివచ్చి తన పుస్తకము లేదని గమనించిన రామదాసు ఉగ్రుడై నా పుస్తకమును నీవే దొంగిలించావు ఈ నాటకమంతా బాబాచేత నీవే ఆడించావు అని శ్యామాతో గొడవపెట్టుకున్నాడు. మట్లాడుతున్న రామదాసును ఎందు కయ్యా అనవసరముగా ఉద్రేకపడుతావు. శ్యామా మనవాడే కదా! **నీవు ఈ పవిత్ర గ్రంధాలను ప్రతి నిత్యము పారాయణ చేస్తున్నావు కాని నీ మనసునన్నున్న మురికిని విడవలేదు. మనసులోని వికారాలు తొలగలేదు. డబ్బుపడేస్తే బజారులో ఇలాంటి పుస్తకాలు చాలా దొరుకుతాయి. కాని మంచి మనుషులు మాత్రము దొరకరు.** దీనిని గుర్తుంచుకో నీకు ఈ పుస్తకము కంఠస్తమయింది కదా. ఈ పుస్తకముతోనీకు ఇక పని ఏమి? అందుకే ఈ పుస్తకాన్ని శ్యామాకు ఇచ్చాను. అతను కూడా పారాయణ చేసి శ్రేయస్సు పొందుతాడు. అని గట్టిగా బుద్దిచెప్పారు బాబా.

జోగ్

జోగ్‌కు ఒకసారి పార్శిలు వచ్చింది పోస్టాఫీసుకు వెళ్ళి ఆ పార్శిలును తీసుకున్నాడు. అది "గీతారహస్యమనే" గ్రందం. దానిని లోకమాన్య తిలక్ గీతలోని కర్మ యోగంపై వ్రాసిన వ్యాఖ్యానం. అది దానిని చంకలో

పెట్టుకుని, బాబా దర్శనానికి వచ్చి పాదాలకు నమస్కరించాడు జోగ్. ఆయన చంకలోనున్న గ్రంధం క్రిందపడింది. దానిని బాబా తీసుకుని పుటలు తిరిగవేసినారు. జేబులో నుండి ఒక రూపాయను తీసి ఆ పుస్తకంలోపెట్టి పుస్తకంతో సహా జోగ్‌కు యిచ్చారు బాబా. ఈ గ్రంధాన్ని మొదటి నుండి చివరిదాగా శ్రద్ధగా పఠించు నీకు శ్రేయస్సు మేలు కలుగుతుంది అని చెప్పాడు బాబా.

ఖాపర్డే

ఇతడు గొప్ప విద్వాంసుడు ఆంగ్ల భాషలో నిష్ణాతుడు గొప్పవక్త రాష్ట్ర కౌన్సిల్‌లో అతనికి గొప్ప పేరుంది. ఇన్ని విశిష్ఠతలున్నా సాయి ముందు చేతులు జోడించి నోరు విప్పకుండా మౌనంగా ఉండేవారు. ఖాపర్డే, నూల్కర్, బుట్టీ, ముగ్గురు సాయి ముందు నోరు విప్పుట గాని తలలనుకూడా త్రిప్పుటకాని యుండదు. వినయ విధేయతలు ఉట్టిపడేవి. ఖాపర్డే భార్య సాయిభక్తురాలు ప్రతిరోజు నైవేద్యము తయారుచేసి తన చేతులతో తానే తయారుచేసుకుని వచ్చి బాబా కునివేదించేది. సాయి స్వీకరించిన తరువాత ఆమె ఆహారం తీసుకునేది ఆమె అనన్యభక్తిని అనుగ్రహించి నులువైన సాధనమార్గాన్ని చూపాలని మంత్రాన్ని ఉపదేశించాలని తలచారు బాబా. ఆమె పళ్ళెరమునిండా రకరకాల తినుబండారాలుస్వామి ముందు పెట్టేది. బాబా ఆమె తెచ్చిన పళ్లెము మాత్రమే తీసుకుని తృప్తిగా భుజించేవారు. బాబా ఇతరులు తెచ్చిన పళ్ళాలను ప్రక్కకు త్రోసి ఈమె తెచ్చిన పళ్ళాన్ని మాత్రమే తీసుకుని ఇష్టంగా భుజిస్తున్నావు ఏమి ఈ విశేషము అని భక్తులు అడిగినారు. ఈమె పూర్వజన్మలో పుష్టిగల ఆవుగా జన్మించి పాలను అందరకు పుష్కలంగా లభింపచేసింది. తరువాత జన్మలో తోటమాలి కుటుంబంలో పుట్టింది. మరు జన్మలో క్షత్రియవంశంలో జన్మించి వర్తకుని వివాహ మాడింది. తరువాత బ్రాహ్మణ కుటుంబములో జన్మించింది. నేను ఈమెను చాలాకాలం తరువాత తిరిగి ఇప్పుడు చూస్తున్నాను ఈమె తృప్తిగా పెట్టిన అన్నము తిన్నానుఅన్నారు. ఆమె పాదాల వద్ద చేరి పాదాలకు మృదువుగా మర్దన చేయుచున్న సమయంలో ఆమెతో నెమ్మదిగా అమ్మా "రాజారాం" "రాజారాం" అనే మంత్రాన్ని ఉపదేశించి ఈమంత్రాన్ని నిత్యం జపిస్తూ ఉండు నీ చిత్తం శాంతిస్తుంది నీకు శ్రేయస్సు కలుగుతుంది అని చెప్పారు బాబా.

ఆధ్యాత్మిక విషయములు అవగాహన లేనివారికి అవి సామాన్య విషయముగా గోచరించును. "ఆదిశక్తిపాతము" అనగా గురువు శిష్యునకు శక్తి ప్రసాదించుట. 'నిరంతరము ధ్యానించుము' అన్న బాబా మాట ఆమె హృదయమున నాటుకున్నది.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

శ్రీ షిర్డీ సాయిలీలామృతం

పదుహేడవ అధ్యాయము

1.మేఘాశ్యామ్ : గుజరాత్ బ్రహ్మణుడు శివభక్తుడు గోదావరి జలాలతో బాబాకుఅభిషేకం చేయుట

2. లాలాలక్ష్మీచంద్ : బాబా లీలలు మామిడిపండ్లు

3. సాంజా : లక్ష్మీచంద్‌కు సాంజాపై కోరిక

4. బరహన్‌పూర్‌మహిళ: స్వప్నములో బాబా తినుబండారము లడుగుట

5. మద్రాసుభజనసమాజం : మంచి పారితోషకము నాశించి, ఇబ్బందులలోపడి బాబా కృపచే బయటపడుట

6. తెండూల్కర్ కుటుంబం : సావిత్రీబాయి కుమారుని వైద్య పరీక్ష ఉత్తీర్ణత

7. కాప్టెన్ హాటే : చిక్కుడు కాయకూర దక్షిణలు సమర్పించుట

మేఘాశ్యామ్

మేఘా అను నాతడు గుజరాత్ బ్రాహ్మణుడు. అతినిష్ఠాగరిష్ఠుడు. నిరక్షరకుక్షి, అయినా నిజాయితీ పరుడు, సాఠే అను ప్రాంతీయ అధికారితో ఒకసారి మేఘాకు పరిచయమయింది. సాఠె ఒకసారి షిరిడీ వచ్చి సాయినాధునకు సన్నిహితుడై భక్తితో తన చిత్తాన్ని సమర్పించు కున్నాడు. అప్పటికి షిరిడీలో భక్తులకు ఎలాంటి వసతులు లేవు. అందులకై సాఠె ఇక్కడ ఒకవాడాను నిర్మించదలచి బాబా మొదట సారి ప్రజలకు దర్శనమిచ్చిన ఆ స్థలమునుకొని అక్కడ ఒకవాడాను నిర్మిం

చాడు. బాబా భగవత్ స్వరూపుడని, సద్గురువని మేఘాను బాబా వద్దకు పంపితే బాబా సన్నిధిలో అతడు పరిపూర్ణుడగునని తలంచి మేఘాకు సంధ్యావందనము గాయిత్రిమంత్రమును నేర్పినాడు. అప్పటి నుంచి సాఠేను గురువుగా భావించేవాడు మేఘా. నిరంతరము శివపంచాక్షరి జపిస్తుండేవాడు. శివుడే మేఘాకు ప్రత్యక్షదైవం. ఇతరులను ధ్యానించు వాడుకాదు. మేఘానుపిలచి "నేను గోదావరి జలాలతో బాబాను అభిషే కించాలనుకుంటున్నాను. ఈ పవిత్ర కార్యము నిర్వహించుటకు నిన్ను షిరిడీ పంపుచున్నాను. నాకు ప్రస్తుతము వీలు కాలేదు. అందున నీవు షిరిడీ వెళ్లి నీ పరిపూర్ణ భక్తి భావాలతొ ఆయనను ధ్యానించుచుండుము. నీకు పరిపూర్ణత సిద్ధిస్తుంది. నీ జీవితము సార్థకమౌతుంది. శ్రేయస్సు కలుగుతుంది. వెళ్లి గురువుకు సంపూర్ణ హృదయంతో శరణాగతుడువు కమ్ము అని సాఠే చెప్పాడు. బాబా కులం ఏమిటి అని మేఘా అడిగాడు. అతడు మసీదులో యుంటున్నాడు కాబట్టి ముస్లిము అంటారు అని చెప్పాడు సాఠె. ముస్లిము మాట వినగానే మేఘాచిత్తము చంచలమైంది. వెళ్లాలా వద్దా అను సంశయములో పడ్డాడు. అతని సంశయాన్ని గమనించిన సాఠె మేఘాను బలవంతపెట్టి షిరిడీ పంపినాడు. మేఘా షిరిడీవచ్చి మసీదుమెట్లు ఎక్కుతుండగా అతనిని చూచి బాబా వెర్రి పిచ్చికోపంతో ఉగ్రుడై ఒక రాతిని చేపట్టి దానినే జపిస్తున్నావు దానినే జపించు. ఈ మసీదు మెట్లు ఎక్కుకు చస్తావు. ఇది ముస్లిములు ఉండు చోటు. నీవు అగ్రవర్ణ బ్రాహ్మణుడవు. నేను నీచ జాతి ముస్లిమును. నీవు అపవిత్రుడవౌతావు. నీ బ్రాహ్మణత్వము నశిస్తుంది. వెనక్కు పో అన్నాడు బాబా. మేఘా తెల్లబోయి తనమనస్సులోని సందేహము ఈయన కెలా తెలిసింది. అని ఆశ్చర్యపడి చేయునది లేక తిరిగి తన గ్రామమునకు వచ్చాడు. తిరిగి వచ్చిన కొన్ని దినములకు వ్యాధిగ్రస్తుడైనాడు. అప్పుడు బాబాను ధ్యానించసాగాడు. నిశ్చల మనస్సు ఏర్పడింది. మరల షిరిడీ వచ్చాడు. అతనికి బాబాపై భక్తి కుదిరి పూర్ణాంకితుడైనాడు. అతనికి సాయి తప్ప మరొక దైవం లేకుండా పోయింది. బాబాను శివునిగా పూజించడం మొదలుపెట్టాడు. "సాయిశంకర్" అంటూ శంకర స్వరూ పంలో సాయిని దర్శిస్తూ మనస్సు నిర్మలమైంది. శ్రీసాయి మరెవ్వరోకాదు శంకరుడేయను నమ్మకం ఏర్పడింది. శంకరునికి బిళ్వదళాల పూజ అంటే ఎంతోప్రీతి. అందుకే కొండలు కోనలు ఎంత దూరమయినా

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

వెళ్లి బిళ్వ దళాలను తెచ్చి వాటితో బాబాను పరవశించి పూజించేవాడు. మేఘా షిరిడీలో ఉన్నంతవరకు మధ్యాహ్న హారతిని నియమంగా తానే నిర్వహించేవాడు. హారతికి ముందు ఆ గ్రామములోని సర్వదేవతల నర్చించి తదుపరి మసీదుకు వచ్చేవాడు. ఒకరోజు ఖండోబాను తలుపులు మూసి యుండుటచే పూజించలేకపోయినాడు. మసీదుకు రాగా ఇవ్వాళ నీ పూజలో ఏదో విఘ్నము ఏర్పడింది. ఏమి అని బాబా అడుగగా నిజమే ఖండోబా దేవాలయ తలుపులు తీసియుండలేదు అని చెప్పాడు మేఘా. ఇప్పుడు వెళ్లి పూజించిరమ్ము తలుపులు తెరచియున్నాయి అని పంపినాడు బాబా.

మకర సంక్రాంతి నాడు బాబాకు శరీరమంతా చందనము వ్రాసి గోదావరి జలాలతో అభిషేకించాలనుకున్నాడు మేఘా. బాబా అనుమతి తీసుకొని, దాదాపు పదునారు మైళ్లు నడచివెళ్లి ఒక బిందెతో గంగా జలం తెచ్చి బాబాను స్నానానికి రమ్మని పిలిచాడు. కాని బాబారాలేదు. మధ్యాహ్న హారతి కూడా పూర్తయినది. భక్తులందరు ఇండ్లకు వెళ్లిపోయినారు. బాబాను మరీమరీ ప్రాధేయపడగా సరేనని వచ్చి నీ యిష్టమైన రీతిలోవచ్చి అభిషేకంచేసుకో. అభిషేకానికి శిరస్సే ప్రధాన మయినది కనుక నాశరీరము తడవకుండా అభిషేకించుకో అని అనుమతించాడు బాబా. మేఘా పరమానందభరితంతో బాబాను అభిషేకించాలన్న ఉద్దేశ్యంతో "హరహరమహాదేవా" అని స్మరిస్తూ తన్మయానందంతో బిందెనెత్తి నీళ్లన్నీ పోశాడు. కాని **శిరస్సు మాత్రమే తడిసినది.ఒడలు కాని గుడ్డలు కాని ఏ మాత్రము చెమ్మలేదు, తడవలేదు.** ఈవింత సంఘటనకు మేఘా ఆశ్చర్యము చెందినాడు. తన అహం కారము నశించినది.

నానాచందోర్కర్ ఒక పెద్దసాయి పఠాన్ని ఇచ్చాడు.మేఘా దానిని వాడలోపెట్టి, నిత్యము నియమానుసారంగా పూజించేవాడు. మసీదులో ఆయన నిజస్వరూపాన్ని వాడలో ఆయన ప్రతిరూపాన్ని పూజించేవాడు. పగలు రాత్రి ఈ రెండు చోట్ల హారతుల నిచ్చేవాడు. ఇలా 12 మాసాలు గడచిపోయాయి. ఒక దినం మేఘా మంచంపై పడుకున్నాడు. కన్నులు మూసుకొనియున్నాడు. కాని జాగ్రదావస్థలోనే యున్నాడు. బాబా కనుపించి అక్షింతలు తనపై చల్లి "మేఘా ఒక త్రిశూలాన్ని గీయి" అని

ఆదేశించాడు. ఆ మాటలు విన్న మేఘా వెంటనే లేచి పరికించగా ఎవరూ లేరు. వేసిన తలుపులు వేసినట్టున్నాయి. అక్షింతలు మాత్రము తనపై కనుపిస్తున్నాయి. వెంటనే మసీదుకు వెళ్లి బాబాకు నమస్కరించి తాను కాంచిన కలను చెప్పాడు. అవును నిజమే నీకు వచ్చి చెప్పినాను గదా. వేసినతలుపులు వేసినట్లున్నాయి. అదెలా బాబా అనగా నా రాకపోకలకు తలుపులతో నిమిత్తములేదు. నాకు నామరూపాలు లేవు. నేను సర్వదానిండియున్నాను. మీ బరువు బాధ్యతలను నాపై యుంచండి. మీకర్మలన్నింటిని నేను చూచుకుంటాను అనిచెప్పాడు బాబా. వాడలో నున్న బాబా చిత్రపటం ప్రక్కన గోడమీద త్రిశూలం గీశాడు. మరునాడు రామదాసు భక్తుడు పూనేనుండి వచ్చి బాబాకు నమస్కరించి ఒకశివ లింగాన్ని ఇచ్చి వెళ్లాడు. వెంటనే శంకరుడు వేంచేశాడయ్యా అని ఆ శివలింగాన్ని మేఘాకు ఇచ్చాడు. మేఘా సంతోషానికి అవధులులేవు. ఆ శివలింగాన్ని కాకాకు చూపించి పరమానంద భరితుడయ్యాడు. ఆ శివలింగాన్ని సాయి పటం ప్రక్కన ప్రతిష్టించి త్రిశూలాన్ని పూర్తిగా గీసి ధ్యానించసాగాడు. **మేఘా 1912వ సంవత్సరములో పరమపదించాడు.** బాబా అతని శవంపై రెండు చేతులు ఆనించి **యితడే నాకు అతి ముఖ్యమైన భక్తుడు అని** అన్నారు. ఆ దహన సంస్కార ఖర్చులన్నియు తానే భరించాడు. కాకాచేత దహన దశాహనం ద్వాదశాహం, సంస్కార యుతంగా చేయించి, సంతర్పణ కూడా జరిపించారు.

భక్తుని అభీష్మానుసారం శివపూజలు చేయించి, శివసాక్షాత్కారము కలుగచేసి శివసాన్నిధ్యము చేర్చిన సద్గురువరేణ్యులు.

లాలా లక్ష్మీ చంద్

లాలా లక్ష్మీ చంద్ అనునతడు మొదట రైల్వే ఉద్యోగము చేసి, ఆ తరువాత అనేక కంపెనీలలో ఉద్యోగము నిర్వహించేవాడు. బొంబాయి లోని శాంతాక్రుజ్‌లో నున్నప్పుడు క్రిస్టమస్ పండుగకు ఒకటి రెండు మాసములముందు కలలో ఒక గడ్డమున్న ముసలివాడు అతని చుట్టూ భక్తులు గుమిగూడియున్నట్లు కల గాంచెను. కొన్నాళ్ల తరువాత దాస్‌గుణు కథాకాలక్షేపము వినుటకు తనమిత్రుడయిన "దత్తాత్రేయు మంజునాథ్ బిజార్ " ఇంటికి వెళ్లెను. వీరిద్దరు కథాకాలక్షేపము వినుటకు వెళ్లిరి. కథను ప్రారంభించుటకు ముందు బాబా పటమును అక్కడయుంచి

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

వారికి నమస్కరించి, కథను ప్రారంభించుట దాస్‌గుణుకు అలవాటు. అక్కడ యుంచిన పటములోని వ్యక్తి తనకు కలలో కాంచిన వ్యక్తి ఇద్దరు ఒకటేయని నిశ్చయించుకొన్నాడు. దాస్ గుణు కథాగానములో బాబా లీలలను వివరించినాడు. బాబావారి అద్భుత లీలలను విని బాబాపై అపారమైన భక్తి విశ్వాసములు కలిగి షిరిడీ వెళ్ల నిశ్చయించుకున్నాడు. షిరిడీ వెళ్లుటకు మార్గము సరిగా తెలియదు, తోడు ఎవరు కనిపించలేదు. అంతఃకరణ సుద్దిగా బాబాను దర్శించాలను కోరిక ప్రబలమగుచున్నది. మన కోరిక నిష్కల్మషముగా నున్నప్పుడు భగవంతుడే మనకు సహాయకారికాగలడు. అలాగే ఒకనాటి రాత్రి 8 గంటలకు తలుపు కొట్టి తనమిత్రుడయిన శంకరరావు వచ్చి నేను షిరిడీ వెళ్లుచున్నాను. మీరు రాగలరా అని అడిగినాడు. ఆ మాటకు అమితానందముతో వెంటనే తన పినతండ్రి వద్ద 15రూపాయలు అప్పు తీసుకొని ప్రయాణ సన్నాహమయి వారిద్దరు రైలు ఎక్కి బాబానామము స్మరిస్తూ భజన చేయుచూ ప్రయాణీకులందరినీ బాబా మహిమలను గూర్చి అడుగుచూ అవి విని ఆనందించుచూ వారు మహాయోగులని విని ఎప్పుడు షిరిడీ చేరి వారి దర్శనము ఎప్పుడు చేసుకోగలనా అని తపించుచూ వారికి జామపండ్లు తీసుకువెళ్లవలెనని అనుకున్నాడు. కాని షిరిడీ సమీపించు చున్నది. జామపండ్ల మాట మరచిరి. ఇంతలో ఒక ముదుసలి జామపండ్ల గంపనెత్తుకొని టాంగా వెంబడి పరుగెత్తుచుండెను. అప్పుడు బండినాపి కొన్ని జామపండ్లు కొనెను. గంపలో మిగిలిన పండ్లను ఆ ముదుసలి బాబాకు తన పక్షమున సమర్పించమని ఇచ్చినది. ఎంత ఆశ్చర్యం. ఆమెకు బాబాపై ఎంత భక్తి. మేము ఇవ్వదలచిన వాటినే మరచితిమి. ఆమె మాకు గుర్తుచేసి ఎంత సహకరించినది. ఆమె మేలు మరువలేము అని తలంచి బాబాపై భక్తి భావము ఇనుమడించినది.

ఇంతలో షిరిడీ చేరి టాంగా మసీదు ముందు ఆగినది. మసీదుపై జెండాల రెపరెపలను చూచి నమస్కరించుకున్నారు. వెంటనే మసీదు లోపలకి ప్రవేశించి బాబా పాదాలపై వాలి నమస్కరించుకున్నారు. వారిని చూచి బాబా ఇలాఅన్నాడు. టక్కరివాడా, దారిలో భజన చేయుచూ నన్ను గురించి విచారించుచూ వచ్చినావా మన కండ్లతో మనము చూచి భక్తి భావమును ఏర్పరచుకోవాలి. ఒకరిని అడిగి విచారించి తెలుసు

కొనిన మనకు తృప్తికలుగదు. పైగా అప్పుతీసుకుని షిరిడీ రావలసిన పని ఏమిా? మనసులోని కోరికలను ఎప్పుడయినను తీర్చుకొనవచ్చును. తన మనసులోని సర్వవిషయములను కోరికలను జరిగిన విషయము లను అన్నీ వివరించినాడుబాబా. ఈయన సర్వజ్ఞుడు అని తలంచి బాబా పాదాలను హృదయమున హత్తుకొని ఆనందించినాడు లక్ష్మీచంద్.

సాంజా: (ఉప్మా)

మధ్యాహ్న భోజన సమయములో ఒక భక్తుడు "సాంజాను" లక్ష్మీ చంద్‌కు ప్రసాదంగా ఇచ్చాడు అది తిని లక్ష్మీచంద్ చాలా రుచిగా నున్నది. రేపు ఎవరయినా తెస్తే బాగుండునని మనస్సున తలంచాడు. కాని ఆనాడు ఎవరూ తేలేదు. మనస్సు దానిపైనే యున్నది. మూడవ దినము బాపూసాహెబ్ జోగ్ ఈ దినము ఏమి నైవేద్యము తెమ్మందురు అని బాబాను అడిగాడు. సాంజా తెమ్మని సాజాతేగానే 'లక్ష్మీచంద్' నీవు బాగా ఆకలితో యున్నావు, నీవు మరీ మరీ కోరుకున్న సాంజా వచ్చింది. తృప్తిగా తినుము అని బాబాచెప్పారు. తన మనస్సులోని కోర్కెను ఇట్టే గ్రహించి, తన ఇష్టాన్ని నెరవేర్చినందుకు సర్వజ్ఞుడైన బాబా పదే పదే మనస్సున నమస్కరించుకున్నాడు. చావడి ఉత్సవములో బాబాను భక్తులందరు తదేకదృష్టితో చూచి పాదాలకు నమస్కరించుటచే ఏవరిదో దోష దృష్టి తగిలి బాబాకు దగ్గుతో బాధపడుతున్నాడు అని తలంచినాడు లక్ష్మీచంద్ మరునాడు మసీదుకు పోగా శ్యామాతో బాబా ఇట్లనెను. ఎవరిదో దోష దృష్టి తగిలి నేను బాధపడుచున్నానని లక్ష్మీచంద్ మనస్సులో తలంచుచున్నాడు అని అన్నారు.

మన మనస్సులోని భావనలు, ఆలోచనలు, సర్వము ముందుగా గ్రహించు సర్వజ్ఞుడు బాబా అని తలంచి బాబాపాదాలపై తలనాన్చి ఎల్లపుడు నాపైదయాదాక్షిణ్యము చూపి నన్ను రక్షింపుము. నా మనస్సులో వేరే బావనలు రానీక, నీ పాదములను కొలచు భాగ్యమును, ఎల్లవేళల నీ నామమును స్మరించు భాగ్యమును, కలుగునట్లు కటాక్షించమని, ప్రార్థించుకొన్నాడు. బాబా ఆశీర్వాదమును ఊధి ప్రసాదములను స్వీకరించి సంతృప్తితో తన స్నేహితులను కలసి మార్గమధ్యమున వారి మహిమలను కీర్తించుకొనుచు స్వగ్రామముల చేరినారు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

బురహాన్ పూర్ మహిళ

బురహాన్ పూర్‌లో ఒక మహిళకు బాబా సర్వదర్శనమిచ్చి నాకు తినుటకు కిచిడి కావలెను అని అడిగెను. ఆమె మేల్కొని చూడగా ఎవరూ కనుపించలేదు. ఆ దృశ్యమును తన భర్తతోను ఇరుగు పొరుగు వారికి తెలిపెను. ఇది మంచికలయేనని సంతసించిరి. ఆమె భర్తకు పోస్టాఫీసులో ఉద్యోగమగుటచే వారిని "అకోరాకు" బదిలీచేసిరి. భార్యా భర్తలిద్దరు ముందు షిరిడీ వెళ్లి బాబాను దర్శించుకుని తదుపరి ఉద్యోగములో చేరనిర్ణయించుకొని షిరిడీ బయలుదేరి మార్గమధ్యమున గోమతీ తీర్థమును దర్శించుకొని షిరిడీ చేరిరి. అక్కడ ప్రతినిత్యము మసీదుకు పోయి బాబాను దర్శించి పూజించి సంతసించినారు. బాబా కోరిన "కిచిడీని" తయారు చేసికొని ఒకదినాన మధ్యాహ్నము 12 గంటలకు మసీదుకు చేరగా అక్కడ భజనలు చేయుటకు సిద్ధముగా నుండి తెరవేయబడినది. ఆ తెరతీయుటకు ఎవరు సాహసించరు కాని ఆ మహిళ ఈ కిచిడీతోవచ్చి తెరతొలిగించి కిచిడీని బాబా ముందుం చెను. బాబా సంతోషముతో ఆత్రుతగా తినుట ప్రారంభించెను. ఆయన ఆతృతను చూచి అందరు ఆశ్చర్యపడిరి.

మద్రాసు భజన సమాజం

రామదాసి పంథాకు చెందిన మద్రాసు భజన సమాజం ఒకటి ఉంది. ఆ సమాజంలో ఒక పురుషుడు ఆతని భార్య, కుమార్తె, వదిన ఈ నలుగురూ ఉన్నారు. వీరు కాశీ యాత్రకు బయలుదేరి వెళ్లుతుండగా మార్గమధ్యమున అహ్మద్ నగర్ జిల్లా కోపర్‌గాం తాలుకాలో షిరిడీ గ్రామం కలదని అందు ఒక గొప్ప పరబ్రహ్మ స్వరూపుడైన యోగీశ్వరుడు కలడని అతడు చాలా ఉదార స్వభావులని విద్యావంతులను కళాకారు లను యదోచితముగా సత్కరించగలరని ప్రతి నిత్యము దక్షిణ రూపమున వచ్చిన డబ్బులు మొత్తము పసిపిల్లల నుంచి పెద్దవారి వరకు రెండు, ఐదు, పది, ఇరవై, యాభైవంతున ప్రతి దినము వారికిచ్చుచుండు ననియు విని వారికి కూడా మంచి పారితోషికము లభించునని భావంతో షిరిడీ చేరి వారి ముందు పాటలుపాడి భజనచేసిరి. వారికి ఆ దినము పారితోషి కము ఏమిలభించలేదు. వారిలో యజమాని భార్య తప్ప మిగతా

ముగ్గురూ పేరాశకలవారు. యజమాని భార్య మాత్రము బాబాపై అమిత భక్తి విశ్వాసములు కలిగి ప్రార్థించసాగెను. ఒకనాడు మధ్యాహ్న హారతిలో ఆమెకు ఇష్టదైవమైన శ్రీరామునివలె బాబా దర్శనమిచ్చెను. ఈ విషయము ఆమె భర్తతో చెప్పగా అది ఆమె యొక్క భ్రమయనియు చాదస్తమని భర్త త్రోసిపుచ్చెను.

ఒక దినము రాత్రి ఆయన అద్భుతమైన దృశ్యమును కలగాంచెను. ఆతడొక పెద్ద పట్టణములో నుండగా ఆతనిని పోలీసులు తాడుతో బంధించి పంజరము నందుంచిరి. పంజరము ప్రక్కనే సాయిబాబా నిలచియుండెను. బాబా నీవు ఇచ్చట ఉండగనే నాకు ఇట్టి ఆపదయా, అని ప్రాదేయపడినాడు. నీవు చేసిన పాపకర్మ ఫలితములే నీకిట్టి ఆపద కలిగినదని బాబా చెప్పినాడు. నేను నీ సమక్షమున యున్నాను. నా పాపములన్నియు నీ దృష్టిచే గడ్డి పరకవలె దహింపలేవా? అని అడుగగా నీకట్టి విశ్వాసమున్న కళ్ళు మూసుకొనమనెను బాబా. మరలా కళ్ళు తెరవగానే తన కాళ్ళవద్ద రక్తము కారుచూ పోలీసు పడియున్నాడు. అదిచూసి ఆతడు మరీ కంపించి భయమొంది దిక్కు తోచక బాబా నీవు తప్ప నన్ను రక్షించువారు ఎవరూలేరు అని కనులు మూసుకుని ప్రార్థించినాడు. కన్నులు తెరుచుసరికి పంజరము నుండి విడివడి బాబా ప్రక్కనఉన్నట్లు కాన్పించెను. వెంటనే బాబా పాదాలపై పడి అనేక విధముల స్తుతించెను. బాబాఇట్లనెను. ఇంతక్రితము నీవు చేసిన నమస్కా రమునకు ఇప్పటి నమస్కారమునకు భేదము కలదా! అని ప్రశ్నించెను. నిన్ను భగవంతునిగా సర్వము నీవని గ్రహించి చేసిన నమస్కారమిది! ఇంతకుముందు చేసిన నమస్కారము డబ్బు మీద అభిమానంతో కూడినది అనెను. అప్పుడు బాబా నీకు ఇంక ఏ కోరిక అయినా కోరాలని ఉన్నదా అని అడిగెను. ఆతడు గురువగు రామదాసును దర్శించవలెనని కోర్కెయున్నది అనెను. ఆశ్చర్యకరముగా తన ముందు స్వామి రామదాసు దర్శనమిచ్చెను. రామదాసు పాదములపై పడి ప్రార్థించినాడు. లేచి చూడగా ఆదృశ్యుడాయెను. లేచి బాబా మీరు ముసలివారా! అని అడుగగా నాతో పరుగెత్తి చూడము అని పరిగెడుతూ ఆ దూళిలో బాబా అదృశ్యుడాయెను. ఆతడు ఆ దృశ్యము నుండి తేరుకొనెను. బాబాపై దృష్టి మరలెను.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

అప్పటి నుండి ఆతనిలో పేరాశ నశించి మనోభావము మారి బాబాపై అపారమైన భక్తి విశ్వాసములు ఏర్పడెను. ఆ దినము నుండి హృదయ పూర్వకముగా బాబాను ప్రార్థించుట మొదలిడినాడు. ఒకదినము మసీదులో ఆరతికొరకు భక్తులు గుమిగూడియున్నారు. అందరిలో ఆతనిని బాబా సమీపించి రెండు రూపాయల మిఠాయిని ఇచ్చి అల్లా మీకు కావలసినంతడబ్బు నిచ్చును. నీకు మేలుచేయును అని ఆశీర్వ దించెను.

టెండూల్కర్ కుటుంబము

టెండూల్కర్ కుటుంబమువారు బాంద్రాలో నివశించేవారు. ఆ కుటుంబము వారందరకు బాబాపై అపారమైన భక్తివిశ్వాసములు గలవు. అందులో సావిత్రీబాయ్ టెండూల్కర్ అనునామె "శ్రీసాయిభజన మాల" యను మరాఠీ గ్రంధమును 800 ఆ భంగములతో ప్రచురించి నది. నిత్యము బాబాను స్మరించే కుటుంబమది. వారి కుమారుడు బాబూ టెండూల్కర్ వైద్యపరీక్షకు హాజరగుతూ రాత్రింబవళ్లు కష్టపడి చదువు తున్నాడు. కొందరు జాతకులు బాబు జాతకమును పరిశీలించి ఆతనికి ఈ సంవత్సరము గ్రహస్థితి అనుకూలముగా లేదనియు ఉత్తీర్ణుడు కాడని, గట్టిగా చెప్పుటచే ఆతడు చింతాక్రాంతుడై చదువుటమానినాడు. అతని తల్లి షిరిడీ వెళ్లి బాబాతో అన్ని విషయములతో పాటు తన కుమారుని చదువు విషయము బాబాకు వివరించి చెప్పినది. అది విని బాబా అమ్మా మీ బాబును చక్కగా చదివి పరీక్షకు హాజరుగమ్మను. జ్యోతిష్కులు చెప్పిన మాటలను ప్రక్కనుంచి నాపై నమ్మకముతో చిత్త శుద్ధితో చదివి పరీక్షకు హాజరయిన తప్పక ఉత్తీర్ణుడుకాగలడు అని చెప్పెను.

బాబా ఆశీర్వాదమయినదను దృఢసంకల్పముతో చక్కగా చదివి పరీక్ష వ్రాసి ఉత్తీర్ణుడైనాడు. కాని అతని సంశయముతో ఉత్తీర్ణత కాలేదని మౌఖిక పరీక్షకు వెళ్ళలేదు. అధికారులే అతనికి కబురు చేసి పిలిచి పరీక్షించి సీటు ఖాయపరిచిరి. గ్రహస్థితి సరిలేకున్నను బాబా అనుగ్రహ ముచే గ్రహముల స్థితి మారినది. స్థిర సంకల్పముతో పూర్తి విశ్వాసమును బాబా పైనుంచి మన కృషి మనము చేసినచో విజయము తథ్యము.

విద్యార్థి తండ్రి రఘునాదరావు విదేశీయుల కంపెనీలో పని చేయు చున్నారు. అతని ఆరోగ్యము సరిగా లేక సెలవు పెట్టినాడు. మరల సెలవు పొడిగించగాశలవు అంగీకరించక ఉద్యోగవిరమణ చేయించి

నారు. పెన్షను 75 రూపాయలు యిచ్చుటకు నిర్ణయించుకున్నారు. కుటుంబ పోషణకది చాలదని సావిత్రీబాయి చింతించుచుండగా ఒకనాటి రాత్రి ఆమెకు బాబా కలలో కనుపించి రూ।100/-లు చాలునా అని అడిగినారు. బాబా నన్నేల అడిగెదరు. సర్వము నీకు తెలుసు. మేము నిన్నే విశ్వసించుచున్నాము. అని నమస్కరించినది. ఆతనికి రు110/-లు పెన్షను నిర్ణయించిరి. **బాబా భక్తులపై అపారమైన ప్రేమాను రాగాలు చూపి తానే కాపాడుకుంటాడు.**

కాప్టెన్ హాటే

కాప్టెన్‌హాటే బాబాకు పరమభక్తుడు. బికనీరులో ఉండేవారు. అతనికి స్వప్నములో బాబాకనుపించి నన్ను మరిచితివా? అనెను. వెంటనే బాబా పాదములపై శిరస్సునుంచి బిడ్డను తల్లి మరుచునా! అలాగే నీ బిడ్డను నేను నిన్ను మరచి బ్రతుకగలనా? అని తోటలోనికివెళ్ళి చిక్కుడు కాయలను కోసి స్వయంపాకముచేసి దక్షిణతోసహా బాబాకు సమర్పించు కొనగానే మేల్కొనెను. వెంటనే బొంబాయిలోనున్న తన స్నేహితునకు రు12/-లు పంపి అందు రెండు రూపాయలతో చిక్కుడుకాయలుకొని వానితో కూరచేసి, దానిలో మిగిలిన రు10/-లు దక్షిణగా బాబాకు నా తరపున సమర్పించవలసినదిగా కోరుకున్నాడు. మిత్రుడు అలాగే కూరచేసి దక్షిణతోసహా సమర్పించినాడు. అన్నిపదార్థములు ముందు న్నను వాటినన్నింటిని త్రోసి చిక్కుడుకాయకూర ఆపేక్షగా తినినాడు. భక్తుల అభీష్టములను వారి కోర్కెలను వెంటనే తీర్చి వారికి సంతృప్తిని కలుగ చేసినారు బాబా.

ఇంకొక పర్యాయము కాప్టెన్ హాటే బాబా తాకి పవిత్ర పరచిన రూపాయిని ఇంటిలో ఉంచుకొనవలయునను కోరిక కలదు. షిరిడీలో నున్న తన స్నేహితుని కుమారునిచే ఒక రూపాయి పంపెను. అతడు షిరిడీవెళ్లి బాబాకు నమస్కరించి గురుదక్షిణ ఇవ్వగా తన జేబులో వేసు కున్నాడు. తదుపరి హాటే పంపిన రూపాయిని ఇవ్వగా దాన్ని నిశితముగా పరిశీలించి వ్రేలితో ఎగురవేసి కాసేపు దానితో ఆడుకొని మరల అతనికిచ్చి దీనిని యజమానికిమ్ము. నాకేమి అక్కరలేదు. అని ఊదిని, ప్రసాదముగా రూపాయిని యిచ్చివేసినారు బాబా.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

శ్రీ షిర్డీ సాయిలీలామృతం

పదునెనిమిదవ అధ్యాయము

1. ప్రధాన్ అనుభక్తుడు : బంగారు నాణెమును తిరిగి యిచ్చుట పైకము యిమ్మనుట
2. వామన నార్వేకర్ : సీతారామ బొమ్మల నాణెమును ఇవ్వతిరస్కరించుట
3. కాకాజీవైద్య : సప్తశృంగేరి దేవిపూజారికి అనేక కష్టములు
4. శ్యామా మ్రొక్కులు : సప్తశృంగేరి దేవికి మ్రొక్కులు చెల్లించుట
5. అప్పాసాహెబ్ కులకర్ణి : ముందు ఇచ్చిన దక్షిణ ఇచ్చి మరల రు. 10/- తిరిగి తీసుకొనుట
6. డాక్టరుగారి మేనల్లుడు : రాచకురుపు, నమ్మకము కలిగించుట, మెట్లు ఎక్కుట
7. బొంబాయి మహిళ : సుఖప్రసవము విభూతిని నుదటిన పెట్టుట

ప్రధాన్ అనే భక్తుడు

ప్రధాన్ అనే భక్తుడు షిరిడీ వెళ్లి బాబా దర్శనం చేసుకొని, వారికి రు20/-లు దక్షిణ ఇవ్వాలని నిర్ణయించుకున్నాడు. ఆనాటి కాలంలో అన్నీ నాణాలే. కరెన్సీ చాలాతక్కువ. అన్ని నాణాలు పోగుచేసి తీసుకెళ్ళుట ఇబ్బందిగా తలంచి ఒక బంగారు సవర నాణెమును తీసుకువెళ్ళినాడు. అప్పటి నాణెములన్నియు వెండితో తయారుచేసినవే. దాని విలువ రూపాయిగా మార్చినా లేక వెండిగా మార్చినా విలువ అంతే వుండేది.

ఇప్పటిలా సత్తునాణెములు కావు. షిరిడీ బయలుదేరివెళ్ళి బాబా పాదాలకు నమస్కరించి, వినయ విధేయతలతో బంగారు నాణెమును బాబా చేతనుంచాడు. ఆ నాణెమును అటూఇటూ త్రిప్పి ఇది ఏమి అని అడిగినాడు. అది బంగారు నాణెమని చెప్పగా, ఇది నాకు అవసరము లేదు. నాకు రూపాయిలే ఇవ్వండి అని అడిగినాడు బాబా. దాని విలువ రు 15/-లు ఆనాడు సవర 15రూ ఖరీదు గలదు. అందుకే రు.15రూ. బాబాకు ఇచ్చినాడు ప్రధాన్. ఇది ఏమి ఇంకా ఐదు రూపాయలు నాకు రావాలి ఇవ్వు అన్నారు. దాని విలువ తెలియక అడుగుచున్నారని, భక్తులంతా సందేహించారు. నీవు ముందు ఐదు రూపాయలనిచ్చి ఆలోచించుకొనము. నీవు ఇంటివద్ద రు20లు ఇవ్వ నిశ్చయించుకొని షిరిడీ వచ్చినావు. అందుకు అడిగినాను అని బాబా సమాధానమిచ్చారు. ఈనాటి బంగారము విలువతో ఆనాటి రూపాయి విలువను మనము గ్రహించలేము. ఆనాటి ఒక్క రూపాయి విలువ ఈనాటి రు. 522తో సమానము (2007-08) అతని మతిమరుపుకు, అతడు లెంపలేసుకుని క్షమాపణ వేడుకున్నాడు.

వామన నార్వేకర్

నార్వేకర్ అనునాతడు బాబా హస్తాలతో పవిత్రమొనర్చిన రూపాయిని ఊదిని ప్రసాదమును స్వీకరించాలను కోరికతో బాబాకు రూపాయి బిళ్ళనిచ్చినాడు. బాబా రూపాయిని తీసుకుని అటూ, ఇటూ చూడగా ఒక వైపు సీతారామలక్ష్మణుల చిత్రములు రెండవ ప్రక్క భక్త రామాంజనేయుల విగ్రహములను చూచి వెంటనే తన జేబులో వేసుకొనినాడు. తిరిగి యివ్వలేదు. శ్యామాకలుగ జేసుకొని బాబా వారిది వారికివ్వండి అని అడిగినాడు. దీనిని మనమే ఉంచుకుందాము. దీనిని అతని కెందుకీయవలయును. దీని క్రింద రు25/-లు ఇవ్వమనెను. అతడు రు25/-లు యివ్వగా ఇది ఇంకా విలువైనది. శ్యామా దీనిని తీసుకొని పూజామందిరములో నుంచిపూజించుకొనుము. అని శ్యామాకు యిచ్చినారు.

ఎవరికేది క్షేమమో ఏది ఎవరికి, అవసరమో అది ఎక్కడ ఉండతగునో వారికి తెలుసు అందుకే అలా ప్రవర్తించినారు బాబా.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

కాకాజీ వైద్య- సప్తశృంగేరీదేవి

నాసిక్ జిల్లాలో "వణి" అనే గ్రామం ఉంది. ఆ గ్రామంలో కాకాజీ వైద్య అనే పూజారి వుండేవారు. అతడు సప్తశృంగేరీదేవి ఆలయములో పూజలు నిర్వహించేవారు. అతడు సంసార బాధ్యతలతోను, ఆర్థిక ఇబ్బందులతోను ఇతర సమస్యలతోను చాలా ఇక్కట్లు పడుతూ జీవిస్తున్నాడు. ఈ బాధలను భరించలేక దేవీ ఆలయానికి వెళ్లి తల్లీ నన్ను ఇక ఈ కష్టాలనుండి రక్షించు. ఈ చింతలనుతీర్చు అని సంపూర్ణ హృదయంతో ప్రార్థించగా ఆ దేవి కరుణించి స్వప్న దర్శనమిచ్చి "నాయనా! బాబా వద్దకు వెళ్లి ఆయన దర్శనం చేసుకో నీకు మనశ్శాంతి లభించి కష్టాలు తీరుతాయి అని పలికి అదృశ్యమయింది. బాబా ఎవరు ఎక్కడ ఉంటాడు. "త్రియంబకేశ్వరుడే" బాబా అయి వుంటాడని తలంచి త్రియంబకేశ్వరుని దర్శించి ఆయనను సేవించుకుంటూ 10 దినములు అక్కడనే యున్నారు. కాని ఎలాంటి శాంతి లభించలేదు. తిరిగి వెళ్లి మరల అమ్మను ప్రార్థించగా మరల స్వప్న దర్శనమిచ్చి "నేను చెప్పిన బాబా త్రియంబకేశ్వరుడు కాదయ్యా, షిరిడీలోనున్న సమర్థ సద్గురు పావనసాయిని దర్శించు. నీ కష్టాలు తీరుతాయి అని చెప్పింది. షిరిడీ ఎక్కడయున్నది ఎలా వెళ్ళాలి అను ఆవేదన చెందు సమయములో ఆతని వద్దకు మాధవరావు అను నాతడు గ్రామము వచ్చి సప్త శృంగేరి దేవికి ముడుపులు చెల్లించాలి. నేను షిరిడీనుండి వచ్చాను అని చెప్పినారు.

శ్యామా మ్రొక్కులు: (మాధవరావుదేష్ పాండే)

(శ్యామా) మాధవరావు తల్లి అవసాన దశలో కుమారునితో నేను రెండు మ్రొక్కులు శృంగేరిదేవికి మ్రొక్కుకున్నాను. అవి తీరలేదు. వీటిని తీర్చు బాధ్యత కుమారునికి అప్పచెప్పినది. ఒకటి తన కుమారునికి సరిలేని సమయములో సప్తశృంగేరి దేవి వద్దకు వెళ్లి ఈ బాలుని రక్షించు తల్లీ ఆరోగ్యవంతుడయిన తదుపరి నీ దర్శనం మరల చేసుకుంటాను అని. రెండవది ఆమె రొమ్ముకు తామరజబ్బు రాగా ఈ జబ్బు తగ్గించుతల్లీ నీకు వెండితో స్థనాలు చేయించి నీకు సమర్పించి దర్శనం చేసుకుంటాను అని వేడుకున్నానని చెప్పింది. మాధవరావు కూడా క్రమేపీ ఈ మ్రొక్కులు

మాట మరచి 30సం॥లు గడచిపోయినది. ఒక పర్యాయము నిష్ణాతుడైన జ్యోతిష్కుడువచ్చి అక్కడయున్న వారికి భూత, భవిష్యత్ వర్తమానకాలములో జరిగిన సంఘటనలను తెలుపుతూ మాధవరావు తమ్ముడైన బాపాజీకి అతని జాతకాన్ని పరిశీలిస్తూ దేవి మీ యందు ప్రసన్న వదనురాలైలేదు. మీ తల్లి మ్రొక్కుకున్న మ్రొక్కులకు మీ అన్నగారు ఇంతవరకు తీర్చలేదు అని చెప్పినాడు. వెంటనే ఈ విషయము మాధవరావుకు జ్ఞప్తికి వచ్చి వెండి స్థనములు చేయించి బాబా పాదముల ముందుంచి నీవే మాకు సప్తశృంగేరి దేవతవు. మాతల్లి మరచిన మ్రొక్కులను స్వీకరించి మమ్ములను కాపాడి దీవించమని వేడుకున్నాడు. బాబా ఇట్లనెను. నీవు సప్తశృంగేరి మందిరానికి వెళ్లి ఆమె మ్రొక్కులను ఆమెకే నీ హస్తాలతో చెల్లించుము అని ఆదేశించినాడు. వెంటనే మాధవరావు సప్తశృంగేరి దేవియున్న 'వణి' గ్రామానికి చేరి పూజారి కోసం ప్రయత్నించి పూజారి అయిన కాకాజీ ఇంటికి వెళ్ళాడు. కాకాజీతో నేను షిరిడీ నుండి వచ్చాననియు, బాబా సన్నిధిలో నిరంతరము ఉంటానని చెప్పగానే కాకాజీ ఆనందముతో ఉప్పొంగిపోయాడు. వెతకబోయిన తీగ కాలికి తగిలినట్లు బాబా లీలలను విని సంతుష్ఠుడైనాడు. అనుకోకుండా తోడు దొరికినందుకు ఆనందించుచూ మాధవరావు మ్రొక్కులు తీరగానే అతనితో షిరిడీ చేరాడు. బాబా దర్శన భాగ్యంతో ఆతని మనస్సుకు ప్రశాంతత ఏర్పడింది. మానసికవ్యధ పోయింది. అపార ఆనందం లభించింది. తన దృష్టిని శిరస్సును పావనసాయి పాదాల వద్ద చేర్చాడు. పరిపూర్ణ భక్తుడయ్యాడు. పూర్ణ శరణాగతుడై 12 దినములు షిరిడీలో బాబా సన్నిధిలో ఉండి స్థిరచిత్తముతో ప్రశాంతవదనముతో తిరిగి వణికి చేరాడు. తన సమస్యలన్నీ మంచులా కరిగిపోయాయి.

అప్పా సాహెబ్ కులకర్ణి

అప్పాసాహెబ్ కులకర్ణికి బాలాసాహెబ్ బూటీ అనునతడు 1917 సం॥లో బాబా ఫోటోను ఇచ్చినాడు. కులకర్ణి బాబా ఫోటోకు ప్రతినిత్యము ధూప దీప నైవేద్యములతో భక్తి శ్రద్ధలతో పూజించుచుండెడివాడు. రానురాను కులకర్ణికి షిరిడీ వెళ్లి బాబాను ప్రత్యక్షముగా దర్శించ వలెనని అభిలాష కలిగెను. ఒకనాడు 12 గంటలకు ఒక ఫకీరు అప్పా కులకర్ణి

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఇంటికి వచ్చినారు. వారు పూర్తిగా బాబాపోలికలలో యుండుటచే కులకర్ణి భార్య బిడ్డలు మీరు షిరిడీ సాయిబాబా గారా అని ప్రశ్నించిరి. లేదు నేను భగవంతుని సేవకుడను. వారి ఆజ్ఞ ప్రకారము వచ్చినాను. కులకర్ణి ఇంటలేడుగదా. మీ యోగక్షేమములు విచారించి రమ్మని పంపి నారు. అనిచెప్పి వారు ఇచ్చిన ఒక రూపాయి దక్షిణను తీసుకొని వారికి ఊది పొట్లామునిచ్చి దీనిని పూజా మందిరములో బాబా పటము దగ్గర నుంచి పూజించుకొనండి అని చెప్పి వెళ్లినారు.గ్రామాంతరము వెళ్ళిన కులకర్ణి తిరిగివచ్చి ఒకఫకీరు ఇంటికివచ్చి ఒక రూపాయి దక్షిణ ఇవ్వగా తీసుకువెళ్ళిన సంగతివిని అయ్యో నేను లేకపోతినే నేను ఇంటివద్దయున్న రు10లు దక్షిణ ఇచ్చి యుండెడివాడనే అనుకొని ఫకీరును వెదుకసాగెను. మధ్యాహ్నము వరకు తిరిగి తిరిగి ఆకలియగుటచేత ఇంటికి చేరి భుజించి కొంత విశ్రాంతి తీసుకొని మరల వెతుకనారంభించెను.

తన మిత్రునితో నడచుచుండగా వెనుక ఎవరో వెంబడించుచున్నట్లు గమనించి వెనుదిరగగా ఒకఫకీరు చేయిచాచి దక్షిణ అని అడిగెను. కులకర్ణి ఒకరూపాయి యివ్వగా మరల చేయిచాచి అడిగినాడు. అలా మరల మరల రు9లు ఇవ్వగా ఇంకా అడుగగా మా యింటికి రండి యిచ్చెదను. నావద్దలేవు అనిచెప్పి ఇంటికిరాగా రు10ల నోటు యిచ్చి నాడు. ఆ నోటు తీసుకొని మొదట యిచ్చిన తొమ్మిదిరూపాయలను తిరిగి శుద్ధిపరిచియిచ్చెను. మరియు ఒక పొట్లమునిచ్చి వెడలెను. పొట్ల మును విప్పిచూడగా అందు ఊధి, పువ్వురెక్కలు, అక్షింతలు వున్నవి. నవవిధభక్తి మార్గమునకు సూచనగా తొమ్మిది రూపాయలనిచ్చినాడని తలంచి వాటిని ఆ పొట్లమును పూజామందిర మందుంచి పూజించు కొనుచుండెను. కొంతకాలము తరువాత బాబా సన్నిధి చేరి దర్శించిన సమయాన బాబా వెంట్రుక ఒకటి దొరకగా దానిని ఊదిని, అక్షింతలు పూలను ఒక తావిత్తులో నుంచి దండ చేతికి కట్టుకొనెను. అప్పటినుండి అనేక రెట్లు ఆదాయము పెరిగినది. పలుకుబడి ఉన్నతాధికారము లభించినది. దైవభక్తి కూడా అధికమాయెను.

ఊది సకలసౌభాగ్యములకు నెలవైయున్నది. ప్రతినిత్యము స్నానాంత రము ఊదిని నొసట ధరించి నోటవేసుకోండి. సర్వసుఖములు చేకూరి, సకలవ్యాధులు నివారణ యగును. ఇది బాబా ఆజ్ఞ.

డాక్టరుగారి మేనల్లుడు

"మాలెగాం" అనే గ్రామంలో పట్టభద్రుడయిన ఒక వైద్యుడున్నాడు. వారి మేనల్లునికి ఒక రాచకురుపు లేచి బాధపెట్ట సాగింది. డాక్టరుగారు అనేక మందులనిచ్చుచున్నారు. అయినను ఏవిధమైన ఉపశాంతి కలుగ లేదు. ఇతర వైద్యులసలహాలను తీసుకొని కూడా వైద్యము చేయు చున్నారు. చివరకు శస్త్రచికిత్సకూడా నిర్వహించియున్నాడు. కాని ఎలాంటి ఫలితము కనుపించలేదు. బంధువులు, మిత్రులు దైవముతప్ప వేరెవరికి సాధ్యముకాదు. మనకు దగ్గరలో షిరిడీ గ్రామము కలదు. ఆ గ్రామమునందు సాయిబాబా అను మహనీయుడు కలడు దైవాంశ సంభూతుడు. వారినాశ్రయించి, శరణువేడిన తప్పక మీకు ఫలితముం డును. మృత్యువాత పడినవారుకూడా ఆయన కరుణచే ధన్యులై చిరం జీవులైనారు. కనుక మీరు వెంటనే బాబాను ఆశ్రయించమని సలహా యిచ్చినారు. ఆ బాలుని తల్లి దండ్రులు తీసుకుని షిరిడీ వచ్చి బాబా పాదాలపై పడవేసిరి. కరుణించి కాపాడుమని వారి కన్నీటితో పాదాలు కడిగి వేడుకొనిరి. బాబావారిని కరుణించి వారిపై దయ చూపి ఇలా పలికెను. "ఎవరయితే ఈ మసీదుకు వచ్చెదరో వారెన్నడు ఏ వ్యాధి చేతను బాధపడరు. వారు సుఖముగా నుందురు. ఈ ద్వారకామయి కరుణామయి ఆమె సన్నిధి చేరినవారెవురు పీడింపబడరు. ఆ కురుపుపై ఈ ఊదిపూయండి ఒక వారము దినములలో నయమగును. దేవునిపై నమ్మకముంచండి. వానిదే భారమని విశ్వసించాలి. ఈ ద్వారకామయి లోకాలు మోపినంతనే వారి బాధలు కష్టములు మటుమాయమగును. సుఖముగా నుందురు. వారి దివ్య దృక్కులను ఆ బాలునిపై ప్రసరించి తన హస్తముతో స్పర్శించెను. బాలుడు సంతుష్టిచెందెను. ఒక వారము దినములలో పూర్తిగా ఆరోగ్యవంతుడాయెను. వారి ఆనందమునకు అవధులు లేవు. సంతుష్టి చెంది బాబా పాదములకు వినమ్రులై నమస్కరించిరి.

బాలుని మామగారయిన డాక్టరుగారు పూర్తిగా నయమయినందుకు ఆశ్చర్యపడి బాబాను దర్శించవలెననుకొని చివరకు ఆ కోరిక కలిగి ప్రయాణమాయెను. మార్గమధ్యమున ఎవరో కొందరు బాబాపై అసత్య ప్రచారముగావించి అతని మనసు విరచిరి. వైద్యశాస్త్రమునకు అలవిగాక

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

వదలివేసిన రోగిని, పునర్జీవునిగా చేసినందుకు బాబాను దర్శించవలయు నన్న కోరిక విరమించుకొని ప్రయాణము ఆపుకొనెను. బొంబాయిలో మూడు రాత్రులు నిద్రించుచుండగా ఒకే కంఠధ్వని "నన్ను నమ్మరా అని" మూడు రాత్రులు వినిపెంచెను. మనసు మార్చుకొని షిరిడీ పోవ నిర్ణయించుకొనిరి. బొంబాయిలో ఒక రోగిని చికిత్స చేయు నిమిత్తము అక్కడనే యున్నారు. ఆ రోగికి జ్వరము తగ్గలేదు. చాలా దినములనుండి కృషి చేయుచున్నారు. అయినా తగ్గలేదు. ఈతనికి జ్వరము తగ్గిన రేపే షిరిడీ వచ్చెదను అని నిర్ణయించుకొనెను. అదేమి చిత్రమోగాని వెంటనే ఆ రోగికి జ్వరముతగ్గి యధాస్థితికి వచ్చినాడు. వెంటనే బయలుదేరి షిరిడీచేరి బాబా పాదాలకు సాష్టాంగ నమస్కారమాచరించి బాబా భక్తుడిగా మారెను. అచ్చట 4దినములుండి ఊదిని ప్రసాదమును బాబా ఆశీర్వాదమును పొంది తనగ్రామము చేరెను. 10,15 దినములలో అతనిని బీజపూర్‌కు బదిలీ చేయుచూ హెచ్చు జీతమిచ్చిరి.

బొంబాయి మహిళ

బొంబాయి మహిళ ఒకామె ప్రతి ప్రసవ సమయమున అమిత బాధపడుచూ ప్రాణము లరచేత పట్టుకొని భయపడుచుండెడిది. బాబా భక్తుడైన కళ్యాణ్ వాసుడగు శ్రీరామమారుతి వారికి ప్రసూతి సమయానికి ఆమెను బాబా సన్నిధికి షిరిడీ తీసుకువెళ్లమని సలహా యిచ్చినారు. ఆమె గర్భవతి కాగానే భార్యాభర్తలిద్దరు షిరిడీ చేరిరి. అక్కడనే యుండిరి. ప్రసవవేదన సమయానికి మామూలుగా కష్టము ఏర్పడెను. భయమొంది బాబాను ధ్యానించి ఊదిని నొసట పెట్టి కాస్త నీళ్ళలోవేసి త్రాగించిరి. 5 నిమిషములలో సుఖప్రసవమాయెను. సుఖముగానుండిరి.

శ్రీ షిర్డీ సాయీలీలామృతం

పంతొమ్మిదవ అధ్యాయము

1. బాబా బాల్యకథ : సాధన ద్వారా ఫలితము ఆధ్యాత్మిక ఖజానా
2. ఊది మహిమ : సర్వవ్యాధుల నివారణ
3. ప్లేగు వ్యాధి : రోడ్డుపైనున్న మట్టిని ఆయన అనుజ్ఞతో ఇచ్చుట
4. బాలబువ సుతార్ : 4సం॥రాల క్రితం బాబాను దర్శించుట
5. హరిబావు కర్ణిక్ : దక్షిణను యోగి ద్వారా గ్రహించుట
6. హార్దాపెద్దమనిషి : మూత్రాశయపు రాళ్లు, ఊదితోనయం

బాబా బాల్యకథ

బాబా ఒక పర్యాయము తన బాల్యములో జరిగిన ఒక సంఘటనను ఈ విధముగా చెప్పినారు. నాచిన్నతనములో భుక్తికొరకు వెతుక్కుంటూ "బేడ్‌గాం" వెళ్లి తిని అక్కడ ఏదో ఒక పని కొరకు వెతుక నారంభించితిని. చివరకు అక్కడ నాకు బట్టలపై అల్లికవేయు పని దొరికినది. శ్రమపడి ఆ పనిని నైపుణ్యముగా చేయుటనేర్చుకొంటిని. చక్కగా ఆ పని చేసి యజమానికి చూపించితిని. చక్కని నైపుణ్యముతో చేసినందుకు యజమాని చాలాసంతసించినాడు. ముగ్గురు కుర్రవాళ్లు నాకంటే ముందు నుండి పనిచేయుచున్నారు. ఒకరికి రు50/-లు రెండవవారికిరు100లు, మూడవ వానికి రు150/-లు యిచ్చుచున్నాడు. నాకు వారి ముగ్గురునకు కలిపి యిచ్చిన దాని కంటె రెట్టింపు అనగా రు600/-లు ఇచ్చి నన్ను

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

పూర్తిగా విశ్వసించి మెచ్చుకున్నారు. నాకు క్రొత్త దుస్తులను, తలపాగను ఇచ్చినారు. తలపాగను జాగ్రత్తగా దాచుకొంటిని. మానవుడిచ్చినది మాసిపోవునుగాని దైవమిచ్చినది శాశ్వతముగా నుండును. నా ప్రభువు నన్నెప్పుడు "తీసుకో, తీసుకో" అని అనుచున్నారు. కాని నా వద్దకు వచ్చు వారందరు నన్ను "యివ్వు", "యివ్వు" అని పీడించుచున్నారు. నేను చెప్పినది ఒక్కరు గ్రహించరు. నా ప్రభువు యొక్క ఆధ్యాత్మిక ఖజానా పరిపూర్ణముగా నున్నది. నిండి పొంగిపోవుచున్నది. ఆ ఆధ్యాత్మిక సంపద కొరకు తాపత్రయపడండి. దానిని తనివితీర సంపాదించండి. ప్రోగుచేసి నిల్వచేసుకొనండి. ఈ శరీరము మట్టిలో కలియును. ఊపిరి గాలిలో కలిసిపోవును. ఇట్టి యవకాశము మరల మరల తిరిగి రాదు. "మాయ" నన్నువెంబడించి బాధించు చున్నది. నేను ఎక్కడకో పోయె దను. నావారి కొరకు ఆ సంపదను ప్రాప్తింపజేయుటకు అన్ని విధముల సహాయపడెదను. **నామ జపసాధన చెయ్యండి. మీ సాధనకు తగిన ప్రతిఫలాన్ని పొందండి. మీరు చేసిన సాధన ఎప్పుడు వ్యర్థము కాదు. ఫలించకపోదు. ఎవరైతే నా పలుకులు జ్ఞప్తి యందుంచుకొని వానిని ఆచరించెదరో వారు అపారమైన శాశ్వత ఆనందాన్ని పొందెదరు. అందరు ఆ స్థితికి చేరవలయుననునదిఏ నా కోరిక అని చెప్పిరి బాబా.**

ధుని ఊది

చావడి ప్రక్కన అగ్ని హోత్రము ఉండేది. నిరంతరము వెలుగుతూ ఉండేది. దానినే ధుని అంటారు. ఈ ధునిలో బాగా ఎండిన కట్టెలను బాబా స్వయముగా ఆహుతిచ్చేవారు. సమిధలు పూర్తిగా బూడిద అయ్యేవి. దానినే విభూదిగా "ఊధి"గా భక్తులందరికి స్వహస్తాలతో ఇచ్చేవారు. బాబాను దర్శించి తిరిగి వెళ్ళే వారందరూ ఊధిని ప్రసాదంగా తీసుకొని వెళ్ళేవారు. విశ్వమంతా అశాశ్వతము కట్టెల మాదిరి శరీరము అయువు తీరగానే శవమై కాలి బూడిదె అవుతుంది. అందరూ ఈ స్థితికి చేరుకుంటారు. దీనిని జ్ఞాపకం ఉంచుకోండి. ఈ విశ్వమంతా మాయాజాలం **"బ్రహ్మం సత్యం జగత్తు మిథ్య"** ఈ అర్థాన్నే విభూధి బోధిస్తుంది. కాబట్టి అహర్నిశలు దీనిని స్మరించండి. ఈ లోకంలోకి వచ్చేటప్పుడు ఏమియూ తీసుకురాలేదు. పోయేటపుడు ఏమీ తీసుకుపోవు. ఈ సత్యాన్నే ఊధి తెలియచేస్తుంది. ఈ ఊధిని శరీరానికి

రాయడం వలన దైహిక మానసిక క్లేశాలు నశిస్తాయి. ఈ ఊధి వివేకపూర్ణ వైరాగ్యాన్నికలిగి ఉండమని సూచిస్తుంది. దక్షిణలు ఇవ్వడంవల్ల మనిషిలో వైరాగ్యం ప్రజ్వరిల్లుతుంది. ఒకరికి వైరాగ్యం ఏర్పడి అది వివేకయుక్తం కాకపోతే ఆవైరాగ్యం వ్యర్థమవుతుంది. కాబట్టి విబూధిని ఆదరించండి. వివేక వైరాగ్యాలకు విబూధి దక్షిణలకు సంబంధమేర్పరచుట జరిగినది. ధుని సంవత్సరం పొడవునా రాత్రింబవళ్ళు వెలుగుతూ ఉండేది. తన అనుమతి తీసుకొని వెళ్ళేవారికి తన బ్రొటనవేలితో నుదుటన విబూధి పెట్టి తలపై తన హస్తానుంచి ఆశీర్వదించి పంపేవారు. బాబా ప్రపంచ మంతా ఊధి లాంటిది బూడిద . బూడిద అంటే కేవలము మట్టిమాత్రమే ఈ జగత్తు అంతా ఈ స్థితికే చేరుతుంది. బాబా ప్రసన్న చిత్తముతో ఉన్నప్పుడు ఈ పాటపాడేవారు. (రమతే రాం ఆయోజీ ఆయోజీ ఊధి యాంకి బోనియా లాయోజీ) "రమించే రాముడు వచ్చాడు వచ్చాడు సంచులకొలది విబూధి తెచ్చాడు, తెచ్చాడు" ఈ రెండు చరణాలు బాబా పాడేవి ఈ ఊధి పరమకళ్యాణ దాయకం. వీధిలోని ధూళిని కూడా భక్తి శ్రద్ధలతో 'ఊధి' అన్న భావంతో ఉపయోగించేస్తే అది ధునిలో ఊధిగా ఉపయోగపడుతుంది.

భక్తితో విభూతిని నుదుటిన ధరించినవారి కష్టాలు తీరిపోతాయి. కాలకృత్యాలు తీర్చుకొని, స్నానంచేసి నిత్యం విభూతిని ధరించేవారు బాబా పాదతీర్థంగా గ్రోలేవారు. శుద్ధచిత్తులవుతారు నిత్యం ధరించేవారు. పూర్ణాయివుతో వుంటారు. వారి పాపాలు నశిస్తాయి. ఆనందమయు లవుతారు.

ప్లేగు జబ్బు

బాంద్రాలో బాబా భక్తుడు ఒకరున్నారు. ఆతని కుమార్తె వేరొక గ్రామంలోనున్నది. ఆమె ప్లేగు జ్వరంతో బాధ పడుచుండెనని తెలిసి కుమార్తెకు ఊధి పంపవలెనని చూడగా తన వద్ద నిండుకొని యుండుటచే వెంటనే నానాసాహెబ్ చందోర్కర్ గారికి ఊధి పంపమని కబురు చేయగా ఆయనకు ఆ కబురు థాణా రైల్వేస్టేషన్‌లో ఉన్నప్పుడు తెలిసెను తన వద్ద కూడా ఊదిలేని కారణమున శ్రీ సాయిబాబాను హృదయ పూర్వకముగా నమస్కరించి రోడ్డుపైఉన్న మట్టిని తీసుకొని బాబా అను గ్రహము కొరకు ప్రార్థించి ఆమె పేరు తలచుకొని దగ్గరనున్న తన

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

భార్యముఖముపై ఊధిని పెట్టినారు. ఇది అంతయు కబురు తెచ్చిన వ్యక్తిచూచెను. వెంటనే తిరిగి వెళ్లగా ఆమె ముఖంపై ఊధి పెట్టిన క్షణము నుండి ఈమెకు జ్వరము తగ్గి ఆరోగ్యవంతురాలాయెను.

అర్తత్రాణపారాయణులు, అశ్రితవత్సలుడు, సర్వము గ్రహించిన సర్వోత్తములు. ఆర్తుల ఆవేదనను గ్రహించి వారిబాధలను బాపుమహాను బావులు వారి లీలలు అద్వితీయములు మనలాంటి మానవమాత్రులకు అర్థము కావు.

బాలబువా సుతార్

బాలబువా సుతార్ ప్రముఖ సంకీర్తనాకారుడు. బొంబాయి నివాసి గొప్ప భక్తుడు. ఎల్లప్పుడూ భగవధ్యాన తత్పరుడై ఉండెడివాడు. జను లందరు అతనిని నవయుగ తుకారాం అనిపిలచేవారు. ఒకసారి అతడు షిరిడీ వచ్చి బాబాకు నమస్కరించగా నేనీతనిని నాలుగు సంవత్సరముల నుండి ఎరుగుదును అని బాబా పలికినారు. సుతార్ షిరిడి వచ్చింది. ఇదే మొదటి పర్యాయము ఇంత క్రితం ఎప్పుడూ షిరిడిరాలేదు. ఇదెట్లు సంభవము అని ఆలోచించగా నాలుగు సంవత్సరముల క్రితం బాబా ఫోటోకు నమస్కరించి ధ్యానించినట్లు గుర్తుకు వచ్చెను. **భక్తులు బాబా చిత్రపటమునకు గాని బాబా శిలా ప్రతిమకుగాని హృదయ పూర్వకముగా నమస్కరించిన ఆ నమస్కారము నేను గ్రహింతును అని మనకు భోదించుచున్నారు, బాబా సర్వాంతర్యామి. సర్వజ్ఞులు వారికి సర్వమూ విధితమే.**

హరిభావ్ కర్ణిక్

హరిభావ్ కర్ణిక్ థాణా జిల్లా దహన్ గ్రామ నివాసి 1917వ సం॥ము గురు పౌర్ణమి నాడు బాబాను తగు విధముగా పూజించి లాంఛనములు దక్షిణలు మొదలగునవి సమర్పించి ఆయన పాదాలకు నమస్కరించి తిరిగి వెళ్ళుటకు అనుమతి పొంది మెట్లు దిగి వచ్చుచుండగా ఇంకొక రూపాయి దక్షిణ ఇచ్చిన బాగుండెడిది అని తలంచి మెట్లు తిరిగి ఎక్కబోయి బాబా అనుమతి పొందిన తరువాత మరల తిరిగి మెట్లు ఎక్కకూడదు అను బాబా ఆజ్ఞను మీరలేక ప్రయాణమై వెళుతుండగా మార్గమధ్యమున నాసిక్‌లో కాలారాముని దర్శించి వెలుపలకు

వచ్చుచుండగా నరసింగ మహారాజ్ అను యోగి ఎదురువచ్చి హరిభావ్ ముంజేతిని పట్టుకొని నా రూపాయి నాకిమ్ము అని అడిగెను. హరిభావ్ మిగుల సంభ్రమాశ్చర్యా లకు లోనై రూపాయిని సంతోషముగా సమర్పించినాడు. శ్రీ సాయిబాబా లీలలు అత్యద్భుతము అత్యాశ్చర్యకరము తాను మనస్సున ఇవ్వదలచిన దక్షిణను బాబా గ్రహించి నరసింగ మహారాజ్ ద్వారా స్వీకరించినాడు.

యోగీశ్వరులంతా ఏకాత్మతాభావము కలవారనియు వారు పరులకు సేవ చేయుటలో పూర్తిగా సహకరింతురనియు మనకు అవగాహన అగుచున్నది.

హోర్థా పెద్దమనిషి

హోర్థాపురములో నివసించు ఒక వృద్ధుడు మూత్రకోశములోని రాళ్లతో బాధపడుతూ డాక్టరు దగ్గరకు వెళ్ళగా ఆపరేషన్ చేయవలెననియు ఆపరేషన్ చేయుటకు మీరు వృద్ధులైనారు. అందుచే కష్టమని డాక్టర్లు సలహా ఇచ్చితిరిగి పంపినారు. ఆతడు మనోవేదనచే బాధపడుచుండెను. ఆ గ్రామ నివాసి అగు ఈనాముదారు ఆతనికి తటస్థపడి నావద్ద బాబా ఊధి ఉన్నది. ఆ ఊధిని ప్రతి నిత్యము నీళ్ళలో కలిపి సేవించుము అని చెప్పి ఊధినిచ్చెను. ఆ ఊధిని నీళ్లలో కలిపి సేవించగా ఐదు నిమిషములలో పనిచేసి మూత్రకోశములోని రాళ్ళు కరగిపోయెను. ఆ వృద్ధునకు శీఘ్రముగా స్వస్థత చేకూరి ఆరోగ్యవంతుడయ్యెను.

బాబాను మనోవాక్కాయ కర్మల ధ్యానించినంత మాత్రాన వెంటనే తగిన ప్రతిఫలమును పొంది ఆనందించుట సర్వసాధారణము ఇది బాబా స్మరణలోనిమహత్యము ఇదే మహామంత్రము.



ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

శ్రీ షిర్డీ సాయిలీలామృతం

ఇరవదియవ అధ్యాయము

1. ఇరానీ బాలిక : ఊదితో స్వస్థత
2. మైనతాయి జామ్నేరులీల మైనతాయి గర్భవతి ఊదితో సుఖప్రసవం
3. శ్యామామరదలు : జ్వరం కురుపులు ఊది పంపుట
4. రహతాకు శాల్ చంద్ కాకాచే కుశాల్ చంద్‌ను రప్పించుట
5. గోకలే భార్య ఉపవాసం ఉపవాసము విరమింపచేసి బొబ్బట్లు తినిపించుట
6. తేలుకాటు : ఊదిమహిమ

ఇరానీ బాలిక

ఇరానీ మతస్తుడు అతని కుమార్తెకు మూర్ఛరోగము ఉన్నది. గంటకొక పర్యాయము మూర్ఛ వచ్చి అపస్మారక స్థితికి చేరి చాలా ఇబ్బంది పడుతూ ఉండేది. ఒక స్నేహితుని ద్వారా ఊధి మహిమను గ్రహించి కాకాసాహెబ్ దీక్షిత్ దగ్గర నుండి ఊధిని తెప్పించి ముప్పూటలా ఊధిని నీటిలో కలిపి తాగించుటచే రెండు మూడు దినములలో పూర్తిగా నయమై ఆరోగ్యవంతురాలయ్యెను.

ఇది బాబా ఊధిలోని విశేష మహిమ. వారి కృప వారి కరుణ దయ ఈ ఊధిలో ఇమిడిఉన్నాయి. ఊధి సకల వ్యాధులకు అమృత తుల్యమైన మహాప్రసాదం. దీనిని మనసారా ధ్యానించి ప్రతి నిత్యము నొసటన ధరించి కాస్త నీటిలోవేసి త్రాగిన సర్వ వ్యాధులు పరిహారమై వజ్రదేహు డగుట తథ్యము.

నానాసాహెబ్ చందోర్కర్ కుమార్తె మైనతాయి ప్రసవ వేదన

నానాసాహెబ్ చందోర్కర్ ఖాందేడు జిల్లా జామ్నేరులో మామలత దారుగా పనిచేయుచున్నాడు. ఈగ్రామము షిరిడీకి 100మైళ్ళ దూర ములోనున్నది. అక్కడ ఆయన కుమార్తె మైనతాయి మూడు దినముల నుండి ప్రసవవేదన పడుతున్నది. ఆమె స్థితి బాగుగాలేదు. అందరు ఆందోళన చెందుతున్నారు. నానాసాహెబ్ బాబాను వేడుకొనుచు శరణు జొచ్చెను. ఇంటిలో ఊధి ఎక్కడా కనిపించలేదు. షిరిడీలో రామ్‌గిరిబువా అను సన్యాసి తనగ్రామమైన ఖాందేడేకు వెళ్ళవలెను అని నిశ్చయించు కొనెను. బాబా అనుమతికొరకు వెళ్లగా నీవు మార్గమధ్యంలో జామ్నేరులో దిగి నానాసాహెబ్‌కు ఊధిని, హారతి పాటను ఇచ్చి వెళ్ళమని బాబా ఆదేశించెను.నావద్దనున్న పైకము జలగాం చేరుటకు సరిపోవును. అక్కడ నుండి జామ్నేరు 30 మైళ్ళ ఉన్నది. అంతదూరము వెళ్ళుటకు నా వద్ద పైకము సరిపోదు అని చెప్పినాడు రామ్‌గిరిబువా అన్నియు సక్రమముగా అమరును భగవంతుడు సహకరించును నీకు ఎక్కడా ఎటువంటి ఆటంకములు జరుగవు. నీవు నిశ్చింతగా ప్రయాణము చేయుము. ఈ హారతి పాటను, ఊధిని, నానాకు అందచేయుము అని బాబా ఆజ్ఞాపించెను. ఆయన ఆజ్ఞను శిరసావహించి రామగిర్ బువా రాత్రి రెండు గంటలకు షిరిడీ నుండి జలగాం చేరెను. అప్పటికి అతని వద్ద 2 అణాలు మాత్రమే మిగిలినవి. అతనికి అర్ధరాత్రి సమయమున ఏమి తోచలేదు. ఇంతలో బాపూగిర్ బువా యెవరు అను కేక వినిపించింది. అతని వద్దకు వెళ్లగా మిమ్ములను నానా తీసుకు రమ్మని టాంగా (బండి) పంపినాడు అనగా యిద్దరు టాంగా (బండి) ఎక్కిరి. టాంగా క్రొత్తదిగా ఉన్నది. మంచి గుర్రము కట్టియున్నది. బండి చాలా వేగముగా ప్రయాణము చేసి, తెల్లవారు సరికి ఒక సెలయేరు వద్దకు చేరినది. కాలకృత్యములు తీర్చుకున్న తరువాత బండి ఆతడు ఫలహారములు తినుమని ఇచ్చెను. సంశయించుచుండగా నేను మహమ్మదీయుడను గాను. హిందువునే ఆ ఫలహారములు తినుమని చెప్పెను. తదుపరి మరల బండి బయలుదేరినిది. తెల్లవారు సరికి జామ్నేరు చేరిరి. రామ్‌గిర్ బువా మూత్రవిసర్జనకై దిగి రెండు నిముషములలో తిరిగి రాగా అక్కడ బండి గాని మనిషి గాని లేరు. ఆశ్చర్యపడినాడు. వెంటనే దగ్గరనున్న

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

వానిని నానాసాహెబ్ గారి అడ్రసు అడిగి వారి ఇంటికి చేరి బాబా పంపిన ఊధిని, హారతి పాటను వారికి ఇచ్చినాడు. వారు పరమానంద ముతో వెంటనే నానా భార్యను పిలిచి ఊదిని నీటిలో కలిపి కుమార్తెకు ఇవ్వమని హారతి పాటను పాడమని చెప్పినాడు. ఇది జరిగిన కొద్ది నిమిషములలో సుఖప్రసవము జరిగినది. గండము గడచినదని అందరు సంతోషించినారు. సమయమునకు వచ్చి మా కుమార్తె ప్రాణములు కాపాడితిరి అని చెప్పగా మీరు టాంగా పంపకుంటే ఈ దినము వచ్చి యుండెడి వాడను కాను అని రామ్‌గిరిబువా అనగానే నానా నేను బండిని పంపలేదు. మీరు వచ్చు సంగతి నాకు అసలు తెలియదు అని చెప్పెను. అంతట తనను బాపూగిర్ బువా అని బాబా ఒక్కరే పిలిచేవారు అని రామ్‌గిరి గుర్తుచేసుకొని ఇది అంతయు బాబా మహిమ లీలలు అని బాబాకు నమస్కరించిరి.

నానా కుమార్తె సుఖప్రసవము కొరకు బాబాయే ఈ ఏర్పాట్లన్నీ చేసి ఆ అమ్మాయి ప్రాణములు కాపాడినాడు. ఇవన్నీ మానవులకు సాధ్యము కాని చర్యలు. ఎవరికి ఏ విధమైన ఇబ్బంది కలుగకుండా కార్యము ప్రశాంతముగా నిర్వహింపబడ్డది. ఒకరికొకరికి ఏ విషయము తెలియదు. పని మాత్రము సక్రమముగా నెరవేరినది. బాబా లీలలు ప్రశంసింప ఎవరి తరము.

బాపాజీ:(శ్యామామరదలు)

షిరిడీకి దగ్గరలో సావుళీ విహార్ అనే ప్రాంతము ఉంది. అక్కడ బాపాజీ అనే సాయిభక్తుడు ఒకడు వున్నాడు. అతను మాధవరావు తమ్ముడు. ఒకసారి బాపాజీ భార్యకు జ్వరంవచ్చి తొడలో కురుపులు లేచి వాచి జ్వరముతగిలింది రాత్రిపూట ఆమె భరించలేని బాధపడ సాగింది. భార్య బాధను చూచి తట్టుకోలేక ధైర్యం కోల్పోయి ఆ రాత్రి బాపాజీ షిరిడీ పరుగెత్తి అన్నకు విషయమంతా చెప్పాడు. మాధవరావు కంగారుపడి బాబా పాదాలనాశ్రయించి విషయమంతా వివరించి కాపాడి కరుణించు బాబా, ఆమె బాధను తొలగించు అని శరణు వేడుకున్నాడు. ఆ రాత్రికి రాత్రే ఆ గ్రామానికి వెళ్ళడానికి సిద్ధమయ్యాడు. అది చూచి బాబా ఇంత రాత్రిలో నీవు వెళ్లనవసరంలేదు. ఆమెకు ఊధి పంపు జ్వరము, బొబ్బలు ఏమిచేయవు. ఆందోళన చెందకు భగవంతుడే మన

తండ్రి ఆ అమ్మాయికి ఏమి కాదు. భయపడవలదు మంచి జరుగుతుంది. బాపాజీ ఊదిని తీసుకువెళ్లి ఆమెకు ఊదిని నీటకలిపి త్రాగించాడు. శరీరానికి ఊధిని ధరింపచేశాడు. వెంటనే ఆమెకు చెమటపట్టి గాఢనిద్ర పోయినది. తెల్లవారుసరికి హాయిగా ఆమెనిద్రలేచి ప్రశాంతముగా తన పనులు చేసుకొనుట మొదలుపెట్టినది. మరునాడు మాధవరావు వచ్చే సరికి ఆమె అటూ ఇటూ ఇంట తిరుగుతూ తనపనులు స్వేచ్ఛగా చేసుకొనుటచూచి మాధవరావుకు ఆశ్చర్యము కలిగినది. బాబాను మనసారా నమస్కరించుకున్నాడు. మాధవరావు ఆ సంతోషముతో తిరిగి వచ్చి బాబాకు సాష్టాంగనమస్కారము చేసి బాబా ఎందుకు ఈ తుఫాన్లు సృష్టిస్తావు. మమ్మలను ఆందోళనకు గురి చేస్తావు అని అడిగాడు మాధవరావు.

శ్యామా (మాధవరావు) కర్మగతి అంత సులువుగా అర్థంకాదు. నేను ఏమి చేయను. ప్రారబ్ధ రీత్యా సంభవించే కర్మఫలాలకు కేవలం నేను సాక్షీభూతుడనై చూస్తుంటాను. నేను ఈశ్వరుడను, పరమేశ్వరుడను కాను కేవలం ఆ పరమాత్మను స్మరిస్తూ ఆ పరమాత్మ ఉనికిని అందరకు తెలియచేస్తాను. నేను కేవలం అల్లాకు సమర్థుడైన సేవకుడను. తమ భారమంతా పరమాత్మపై నుంచిన వారు పరమానందం పొందుతారు. అని బాబా చెప్పినారు.

రహతా కుశాల్ చంద్

ఒకసారి బాబా కుశాల్ చంద్‌ను చూచి చాలా దినములయినది, చూడాలని కోరికగానున్నది. వెంటనే రహతా వెళ్లి కుశాల్ చంద్‌ను తీసుకురమ్మని కాకాసాహెబ్ దీక్షిత్‌కు చెప్పినారు బాబా. దీక్షిత్ ఒక టాంగా తీసుకొని రహతా వెళ్లి కుశాల్ చంద్‌ను కలసినాడు . కుశాల్ చంద్‌కు చాలా ఆశ్చర్యము కలిగినది. నేను భోజనానంతరము కొద్దిగా విశ్రమించగా బాబా దర్శనమిచ్చి వెంటనే షిరిడీ రమ్మనమని సెలవిచ్చి నారు. అందు నిమిత్తం ప్రయాణమై సిద్ధమగుచుండగా నా గుర్రము ఇక్కడ లేదు. అందుచే ఆలస్యమయినది. ఇంతలో మిమ్ములను పంపి నారా అని సంభ్రమాశ్చర్యాలను ప్రకటించి, ఇద్దరు ఆ టాంగాలో షిరిడీ చేరినారు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

బాబా వద్ద తనువు చాలించుట

పంజాబీ రామలాల్(బొంబాయి)

పంజాబీ బ్రాహ్మణుడు రామ్‌లాల్ అనునాతనికి బాబా స్వప్నదర్శన మిచ్చి షిరిడీ రమ్మనెను.నిద్ర మేల్కొని ఈతనెవరో మహానుభావులు, కానీ, వీరి పేరు వివరములు ఏమియుతెలియవు. వారిని దర్శించవలెనను కోరికగా నున్నది అని భావించెను. అతడు సాయంకాలము వీధిన వెళ్ళుచుండగా ఒక దుకాణమున బాబా ఫోటో దర్శనమాయెను. తన స్వప్నములో దర్శనమిచ్చిన మహానుభావుడు ఈ ఫోటోలో వారు ఒకటే అని నిర్ణయించుకుని అడ్రసు వానినడిగి తెలుకుని వెంటనే షిరిడీ వెళ్లి బాబా పాద దర్శనము చేసుకొని, తన అంత్యకాలము వరకు బాబా సన్నిధిలోనే బాబా సేవచేసుకుంటూ తరించినాడు.

బాబా తన భక్తులను ఎచ్చటనున్నను వారిని తన దరిజేర్చుకొని వారికి ఇహపరలోకముల కోరికలను నెరవేర్చి వారిని తరింపజేయుదురు.

విజయానందసరస్వతి

విజయానంద సరస్వతి అనే సన్యాసి మద్రాసు నుండి మానససరో వరం వెళ్లాలని నిశ్చయించుకున్నాడు. మార్గమధ్యములో షిరిడీ గ్రామముండుటచే అచటదిగి బాబాను దర్శించుకొని వెళదామని షిరిడీలో దిగి బాబానుదర్శించుకొని పాదాభివందనము చేశాడు. ఆ సమయములో హరిద్వార్‌కు చెందిన స్వామి సోమదేవాజీకూడా ఉన్నారు. మానస సరోవర విషయాలను అడుగగా ప్రయాణము చాలా కష్టమనియు, అనేక భాషలు మాట్లాడుతారని, 500మైళ్ళు పైగా దూరుమున్నదని, చెప్పగా నిరాశ చెంది తన ప్రయాణాన్ని విరమించుకొనెను. శ్రీ సాయికి నమస్కరించి పద్మాసనం వేసుకొని కూర్చున్నాడు. బాబాకు చిరాకు కలిగి ఈ సన్యాసిని తరిమి వేయండి అన్నారు. అయినను అక్కడ నుండి కదలలేదు. భక్తులందరు వచ్చి బాబాకు ఉపచారములు చేయుచుండిరి. పాదప్రక్షాళన చేయుచూ ఆనీటిని, వ్రేలు వద్ద పట్టి తీర్థముగా స్వీకరించు చుండిరి. కొందరు చందనము పూయుచు పూలతో పలురకములపూజలు చేయుచున్నారు. అక్కడ ఈ పూజలన్నీ చూసినాడు. ఆయన గొప్ప యోగి అని తెలుసుకొని ఆయనకు మరల పాదాభివందనము చేసారు. రెండు

దినములున్నారు. ఇంతలో తల్లికి సరిగా లేదు. జాబు వచ్చినది. బాబా అనుమతి కొరకు వెళ్లారు. మా తల్లి అవసాన దశలో నున్నది. నా కొరకు ఎదురుచూచుచున్నది. నేను వెళ్లివచ్చుటకు అనుమతి కొరకు వచ్చినాను అని చెప్పినాడు. నీ తల్లిపై నీకింత ఆశ అనురక్తియున్న కాషాయవస్త్రములనెందుకు తీసుకొని సన్యసించినావు. నీవు అక్కడకు వెళ్ళి నీతల్లిని ఎలా కాపాడతావు. నీ మమతలు వీడనిదే ఎందుకు సన్యసించావు. ఇక్కడ కూర్చో నీవు సంస్కరింపబడాలి. చింతలు వదలు సహనం కోల్పోకుధైర్యముగా నుండు. నీగురించి జాగ్రత్తపడు. నేను చెప్పినట్లుచెయ్యి రేపటి నుండి భాగవతాన్ని పారాయణచేయుము. మూడు వారాలు శ్రద్ధతో పఠించుము. అహర్నిశలు మనము విధిగా ధ్యానం చేయాలి. భగవంతుడు ప్రసన్నుడౌతాడు. దుఃఖాలను అంతము చేస్తాడు. నీవు మోహముల నుండి విముక్తుడవవుతావు అని విజయానందకు బాబాభోధించారు. లెండీబాగ్‌లో కూర్చొని పారాయణం ప్రారంభించాడు. రెండు వారాలు పూర్తి చేసి మూడవ వారంలో బాబావడిలో తుది శ్వాస వదిలాడు. మరునాడు ఉదయం అంత్యక్రియలు జరిగాయి.

బాలారామ్ మాన్‌కర్

బలరామ్‌మాన్‌కర్ ఒక గృహస్థుడు. బాబా భక్తుడు. అతని భార్య చనిపోవుటచే వైరాగ్యము చెంది బాధ్యతలను తన కుమారునికి అప్పగించి తాను షిరిడీలో బాబా సన్నిధి చేరెను. బాబాకు సపర్యలు చేయుచు వినయవిధేయతలతో బాబాను సేవించుచూ పూజించుచుండెను. బాబా అతని భక్తికి మెచ్చుకొని అతనికి సద్గతిని కలగచేయాలని, అతనితో ఈ విధముగా చెప్పెను. అతనికి రు12/-లు ఇచ్చి సతారాజిల్లాలోని మచ్చింద్రగడ్‌లో ఉండుము. అక్కడనీ ధ్యానమునకు అనువైన ప్రదేశము వెళ్ళమని చెప్పెను. బాబాను వదలి అచ్చటకు వెళ్ళుటకు యిష్టములేదు. కాని బాబా ఆజ్ఞ ఉల్లంఘించరాదు. అందుచే మచ్చింద్రగడ్ వెళ్ళెను. అక్కడ దృశ్యములు చల్లనిగాలి, మంచినీరుతో అతడు సంతసించి నిరంతరధ్యాన నిమగ్నుడాయెను. ఒక దినము అతనికి పగటివేళ బాబా ప్రత్యక్ష దర్శనమాయెను. నేను షిరిడీలో ఉన్నానని తలంచకు. అంతటాయున్నాను. నీకు అక్కడ మనసు చాంచల్యముగానున్నది. నీ స్థిమితము కొరకు ఇక్కడకు పంపితిని. **నేను మూడున్నర మూరల**

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

మనిషినని తలంచకు. సర్వమునేనైయున్నాను. ధ్యానము చేసుకొనుము. అని చెప్పెను. కొంతకాలము తరువాత మచ్ఛింద్రఘడ్‌నుండి బాంద్రా పయనమాయెను. పూనా నుండి దాదరుకు వెళ్ళుటకు స్టేషనుకు వెళ్ళగా టికెట్టు దొరకలేదు. సంశయముతో నుండగా లంగోట కంబళి కప్పుకున్న ఒక పల్లెటూరి వాడు మీరు దాదరు వెళుతున్నారా అని తన టికెట్టును మాన్‌కర్‌కు యిచ్చి వెళ్ళినాడు. ఎటువెళ్ళినాడో కనిపించలేదు. అదృశ్య మయ్యెను. ఈ చర్యను బాబాకు నమస్కరించుచు, తిరిగి షిరిడీచేరి, బాబా పాదములనాశ్రయించి, బాబాకు సపర్యలుచేయుచు అంతిమ శ్వాస ఆయన సమక్షమున విడచినారు. సద్గతి కలుగజేసికొన్నాడు.

తాత్యాసాహెబ్ నూల్కర్

తాత్యాసాహెబ్ నూల్కర్ పండరీపురములో సబ్‌జడ్జిగా పనిచేయు చున్నాడు. అప్పుడు నానాసాహెబ్ బాబా లీలలను గురించి నూల్కర్‌కు అనేక పర్యాయములు వివరించి చెప్పుచుండెడివారు. యోగులన్నను సిద్ధులన్నను నూల్కరుకు నమ్మకము లేదు.షిరిడీ వెళ్లి బాబా దర్శనం ఒక్కసారి చేసుకురమ్మని పదేపదే నానాచెప్పగా రెండు షరతులపై ఆయన దర్శనము చేసుకొందునని ప్రతిజ్ఞ చేసినారు. (1) నాకు బ్రాహ్మణవంట వాడు దొరకాలి.(2) ఆయనకు బహూకరించుటకు నాగపూర్ కమలా ఫలములు దొరకాలి. అని పట్టుపట్టెను. భగవదాను గ్రహముచే ఈ రెండు దొరికినాయి. ఒక వంటవాడు పిలవకనే వచ్చినాడు. 100 (ఒక వంద) కమలాలు ఎవరో నూల్కర్‌కు పంపినారు. ఈ రెండు ఆయన కోరిక మేరకు లభించినాయి. అందుచే బాబాను దర్శించినారు. బాబా మొదట కోపించి తరువాత అతనిని ఆదరించి అభిమానించెను. అంతట నూల్కర్ షిరిడీలోనే ఉండి అంత్యములో భక్తి గ్రంథములు పారాయణ చేసుకుంటూ వినుచూ చివరి దశలో బాబా పాదతీర్థము సేవించి, ప్రాణములు విడిచెను. అయ్యో సూర్యుడు మన కంటే ముందుపోయెనా అతనికి పునర్జన్మ లేదు అని బాబా దీవించినారు.

పులి

ఒక పులిని బండిపై ఇనుపగొలుసులతో కట్టి బాబా సన్నిధికి తెచ్చి నారు. దానిని వారు ప్రతిఊరుత్రిప్పుచూ డబ్బు సంపాదిస్తూ జీవించు

చున్నారు. ఆ పులి ఏదోజబ్బుతో బాధపడుచున్నది. దానిని తన వద్దకు తీసుకురమ్మని బాబా చెప్పినారు. ఆ పులి బాబా వైపు చూచుచూ తన తోకను నేలపై మూడుసార్లు కొట్టి పాదాల చెంత ప్రాణములు విడిచెను.

దాని పూర్వ జన్మ సుకృతముచే బాబా పాదాల చెంత ప్రాణములు విడచినది. యోగులు, సిద్ధులు, పుణ్యక్షేత్రములతో ప్రాణములు విడచిన వారు దైవకృపకు పాత్రులై రక్షింపబడుదురు. వారికి మరు జన్మ యుండదు.

బాబా తన వద్దకు వచ్చిన ప్రతి ప్రాణికి సద్గతి కలిగించేవారు.

గోఖలే గారి భార్య ఉపవాసం

గోఖలే గారి భార్య షిరిడీ వచ్చి బాబా సన్నిధిలో మూడుదినాలు ఉపవాసంచేస్తే చాలాపుణ్యం దక్కుతుందను సంకల్పంతో షిరిడీ బయలు దేరి రాధాబాయి ఇంటదిగి సామానులుఅన్నీ అక్కడయుంచి బాబా దగ్గరకువచ్చి పాదాభివందనం చేసినది. శ్రీసాయి సర్వాంతర్యామి. మన ఆలోచనలు, ఊహలు మన సంకల్పాలు అన్నీ ఆయనకు విధితమే. వెంటనే బాబాఎందుకు ఉపవాస వ్రతాలు జేస్తారు. అన్నము, అన్న దానము రెండూ విష్ణుస్వరూపాలే. ఉపవాసమనేది ఒక కఠిన తపస్సు.

బాబా ఎప్పుడూ ఉపవాసం ఉండలేదు. ఎవ్వరినీ ఉపవాసముండమనీ చెప్పరు. ఉపవాసం ఉన్నవారి మనసు ఎప్పుడూ ప్రశాంతంగా ఉండదు.ఖాళీ కడుపుతో భగవంతుని సాక్షాత్కారం లభించదు. మొదట ఈ స్థూలదేహానికి ఆకలి తీర్చి జీవాత్మను తృప్తిపరచాలి. ఆకలిగొన్న శరీరమునకు అన్నం పెట్టకపోతే చాలా దుర్భరంగా వుంటుంది. ఇంద్రియాలన్నీ శక్తిహీనమవుతాయి. సరిగా పనిచేయవు. ఆకలితో కండ్లు మసకబారుతాయి. అప్పుడు ఏ కనులతో భగవంతుని దర్శిస్తావు. ఏ నాలుకతో కీర్తిస్తావు. చెవులు కూడా సరిగ్గా స్పందించవు. కావున ఇంద్రియాలు శక్తివంతంగా పుష్టిగా వుంటేనే భక్తి కుదురుతుంది. అనురక్తి కలుగుతుంది. ఆకలిగొన్నవాడు జీవిత పురుషార్థం వైపు వికసించలేడు. అతిభోజనం కూడా శ్రేయస్కరం కాదు. మితభోజనమే సుఖకరం. ఉపవాసం ప్రమాదకరం జీవునకు ఆహారం పెట్టనిదే తృప్తి చెందదు. భగవత్ దర్శనం సాధ్యంకాదు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఇంటికి వెళ్లి పూరిపోలీలు (బొబ్బట్లు) నీవు స్వయంగా తయారు చేసి పిల్లలకు పెట్టి నీవు తిను. ఈ దినం హోళీ పండుగ, పర్వదినం అని బాబా ఆదేశించినారు. ఆయన ఆదేశానుసారం వెళ్లి బొబ్బట్లు తయారుచేసి అందరుకి పెట్టి తాను స్వీకరించినది.ఆ విధముగా సాయి ఆమెకు ఉపవాస దీక్షను మానిపించారు.

తేలుకాటు, ఊధిమహిమ

నారాయణ మోతీ రాంజానీ బాబా భక్తుడు. నాసిక్ నివాసి. అతడు రామచంద్రవామన అను బాబా భక్తుని వద్ద ఉద్యోగము చేయుచుండెను. నారాయణ మోతీ తన తల్లితో షిరిడి వెళ్ళి బాబా దర్శనము చేసుకొనగా నీవు ఉద్యోగమును మాని వ్యాపారము చేసుకొనుము అని ఆజ్ఞాపించెను. అతడు ఉద్యోగము మాని వ్యాపారము చేయుచూ "ఆనందాశ్రమమను హోటల్ పెట్టెను. అది బాగా అభివృద్ధి చెందినది. ఒక సారి నారాయణ రావు స్నేహితునకు తేలు కుట్టగా అతడు ఆ బాధతో సతమతమవు చుండెను. మందులు వాడినను బాధ తగ్గలేదు. బాధను భరించలేక గంతులు వేయుచుండెను. వెంటనే నారాయణరావు ఊధి కోసము వెతుకగా కనిపించలేదు. వెంటనే బాబాపటము వద్దకు వెళ్లి అక్కడ రాలియున్న సాంబ్రాణి బూడిదను బాబాకు నమస్కరించి తేలు కుట్టిన చోట రాయగా క్షణములో బాధ తగ్గి ఉపశమనము చెందినాడు. అందరు బాబాపటము వద్దకుచేరి ఆయన పాదములకు మనసారా నమస్కరించి నారు.



శ్రీ షిర్డీ సాయిలీలామృతం

ఇరవై ఒకటవ అధ్యాయము

1. శ్రేయస్సు ప్రేయస్సు : వివేక అవివేక రూపములు.
2. ఇద్దరు పెద్ద మనుషులు : గోవా నుండి వచ్చినవారు.
3. ఔరంగాబాద్‌కర్ భార్య : 27 సం॥లు సంతానము లేదు, సంతానముకొరకు కొబ్బరికాయనిచ్చుట.
4. చావడి ఉత్సవాలు : బాబాను పూజించేవారు.
5. వంటపాత్ర హుండీ : పెద్ద పెద్ద గుండిగల నిండా వంటచేసేవారూ బాబా

శ్రేయస్సు-ప్రేయస్సు

శ్రేయస్సు వివేక రూపమైనది. ప్రేయస్సు అవివేక రూపమైనది. శ్రేయస్సు విద్యారూపిణి ప్రేయస్సు పూర్తిగా అవిద్యారూపిణి ప్రేయస్సు వెంట పరుగెత్తే మనసు గలవాడు స్వార్థపరవశుడై స్వయంగా పతనం చెందుతాడు. నీరుక్షీరాలను కలిపితే ఎలాగుంటుందో ప్రేయస్సు శ్రేయస్సు కలిపితే తేడా తెలియకుండా కలసిపోతుంది. ప్రేయస్సును దూరం చేయాలి. శ్రేయస్సును ఆదరించాలి. ఇదే నిజమైన పురుషార్థం. హంస క్షీరాన్నే గ్రహించినట్లు మనిషి కూడా శ్రేయస్సునే గ్రహించాలి. రెండునూ మనిషి స్వాధీనములోనే యుంటాయి. పరమపురుషార్థమైన మోక్షము శ్రేయస్సు. ఐహిక పరమైన ఇంద్రియ విషయ సుఖభోగాలు ప్రేయస్సు. ఆశ, తృష్ణ, కామము ఇవన్నీ మనిషి మనుగడకు ప్రతిబంధకాలే. కనుక వీటిని ముందుగా సమ్మూలంగా నాశనం చేసుకోవాలి. ఇవి జ్ఞాన ప్రాప్తికి

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

అడ్డంకులు. నీ శరీర, రథంలో రధికుడవై స్థిరంగా ప్రశాంతంగా ఉండు నీ బుద్ధిని సారధిగా చేసుకో. అప్పుడు నీవే రధికుడవు. యజమానివి. అప్పుడు ఇంద్రియ వాసనల ప్రక్కకు పోనీయక సక్రమమార్గంలో నడిపించు. పగ్గాలను నియంత్రించు. ఈశ్వర కృప వల్లనే అన్ని విఘ్నాలు తొలగిపోతాయి. సరళ హృదయాలు, శ్రద్దాళువులు మాత్రమే సిద్ధిని పొందుతారు. భగవంతుని మహామాయను దాటటం చాలా కష్టం. ఆ మాయను దాటించగల మహామహులు ఒకసాధుపుంగవులు. సద్గురువులే తప్ప వేరొకరికి సాధ్యము కాదు. భగవంతుని ఐశ్వర్యగుణాలు ఆరు వాటిలో మొదటిది "వైరాగ్యం" విహిత కర్మలను నిర్వహించాలి. అప్పుడే చిత్త శుద్ధి కలుగుతుంది. **చిత్తశుద్ధి లేనిదే జ్ఞానము సిద్ధించదు.** జ్ఞాన ప్రాప్తికి మూలకారణం కర్మలని తెలుసుకో. నిత్యనైమిత్తిక కర్మలను ఆచరిస్తేనే మనోమాలిన్యం తొలగిపోతుంది. చిత్త శుద్ధితో వైరాగ్యం చేకూరుతుంది. దానితో బ్రహ్మజ్ఞానం ప్రాప్తిస్తుంది. అదే జీవన్ముక్తి. అప్పుడు గురువును అనన్య భావంతో శరణు పొందాలి. అప్పుడు సద్గురువు రక్షణ లభిస్తుంది. ఆత్మజ్ఞానులకు సంసారము నుండి నివృత్తి కలిగిస్తుంది. వారు ప్రపంచములో ఉంటారుగాని ప్రాపంచిక చింతనలేవీ వారినంటవు. వారిదరిచేరవు.

శ్రీసాయిచరిత్ర శ్రవణం, మననం ద్వారా అంతఃకరణ శుద్ధి అవుతుంది. శ్రీ సాయి చరిత్ర అధ్యయనం వలన జనన మరణ చక్రము నుండి కాపాడుతుంది. శ్రీసాయి పావన చరితుని ధ్యానం మనలను బ్రహ్మజ్ఞానులుగా మారుస్తుంది. అయితే మన కర్మలనన్నింటిని బ్రహ్మార్పణ చేయాలి.

శ్రేయస్సు: అనగా మోక్షం

ప్రేయస్సు: అనగా విషయభోగాలు

ఇద్దరు పెద్దమనుష్యులు

ఒకనాడు గోవా నుండి ఇద్దరు పెద్దమనుష్యులు బాబా సన్నిధికి వచ్చి బాబా పాదాలకు నమస్కరించారు. వారిలో నొకరిని బాబా 15 రూపాయలు దక్షిణ అడుగగా యిచ్చినాడు. ఇంకొకరు అడుగకనే రు.35 ఇవ్వగా బాబా నిరాకరించెను. వెంటనే ప్రక్కనున్న శ్యామా ఇది ఏమి వ్యత్యాసము బాబా. ఒకరిని అడిగి దక్షిణ స్వీకరించావు. వేరొకరు

అడగకుండా దక్షిణఇచ్చినా స్వీకరించలేదు. ఇది ఏమి వింత అని అడిగాడా శ్యామా. శ్యామా **నేనెవరి వద్ద ఏమియు తీసుకొనను మసీదు మాయికి ఎవరయితే బాకీ యుందురో వారినే అడిగి తీసుకొని వారిని ఋణ విముక్తులను చేయుదును.** నాకు ఇల్లు వాకిలి కుటుంబము ఏమియు లేవు. నాకెందుకీ ఆస్థిపాస్తులు. నేనెప్పుడూ సర్వస్వతంత్రుడును. ఎవడూ ఋణమును, శతృత్వమును, హత్యాదోషమును ఉంచుకొనరాదు. వాటి నుండి ఎవరూ తప్పించుకొనలేరు. అతను ఎన్ని జన్మలెత్తినను తీరువరకు అతనిని బాధించుచునేయుండును అని వారిరువురి చరిత్ర ఇలా చెప్పనారంభించెను.

ప్రధమమున అతడు పేదవాడు. ఉద్యోగ ప్రయత్నము చేయుచూ నాకు ఉద్యోగము దొరకిన మొదటి నెల జీతమును తన ఇష్టదైవమునకు ఇచ్చెదనని మ్రొక్కుకొనెను. అతనికి నెలకు 15 రూపాయలు ఉద్యోగము దొరికినది. క్రమేపి 30,60,100,200 చొప్పున పెరుగుతూ ప్రస్తుతము రు700నెలకు జీతము తీసుకొనుచున్నాడు. అతడు మ్రొక్కును మరచి నాడు. అందుచే అతని మొదటి నెల జీతము రు15 కావున అతనిని ఋణవిముక్తుని చేయుటకై అతనివద్ద నుండి రు15/- అడిగి తీసు కొంటిని. ఇక రెండవ భక్తుని ప్రస్తావన ఒకనాడు నేను సముద్ర తీరమున తిరుగుతూ ఒక భవనము వద్ద కూర్చుంటిని. భవన యజమాని నన్ను పిలిచి సంతృప్తిగా భోజనము పెట్టి శుభ్రమైన ప్రదేశము చూపి పరుండ మనెను. రాత్రి సమయానవచ్చి నా వద్దనున్న 30 వేల రూపాయలను తస్కరించినాడు. మేల్కాంచి డబ్బు పోయినందుకు దుఃఖించుచూ అచటనే యుంటిని. ఆదారి వెంట వెళుతూ ఒకఫకీరు నా వృత్తాంతమంతయు విని జాలిపడి, ఇక్కడ ఫకీరు కలడు వారి వద్దకు వెళ్లి శరణు వేడుము. నీ డబ్బులు నీకు దొరకునట్లు చేయును. నీ దుఃఖమును బాపును. ఈలోపు నీకు ప్రీతికరమైన ఆహారమునేదో ఒక దానిని విసర్జించుము. నీకు సంతోషము కలుగును అని చెప్పెను. ఫకీరు చెప్పినట్లు చేయగా నా డబ్బునాకు లభించినది. నేను వాడాను విడచి సముద్రపు ఒడ్డుకు పోయి స్టీమరు ఎక్కబోవగా జనసమ్మర్థముగా నుండుటచే ఎక్కలేకపోతిని. ఒక నౌకరు నాకు సహకరించగా ఎక్కి ఇంకొక దరి చేరితిని. అక్కడ రైలు ఎక్కి ఈ మసీదు చేరితిని అని చెప్పెను. భోజన సమయమగుటచే

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

వారిని తీసుకువెళ్లమని శ్యామాతో చెప్పెనుబాబా. శ్యామా వారిని తీసుకొనిపోయి భోజనముపెట్టి వారితో ఇది ఏమి బాబా ఇలాచెప్పి నాడేమి. ఆయన ఎప్పుడు సముద్ర తీరమునకు పోలేదు. ఆయన డబ్బు పోలేదు. వింతగానున్నదే అలా చెప్పాడేల అనివారితో అనగా వారు కన్నీరుకార్చి సర్వజ్ఞుడైన బాబా ఈచరిత్ర అంతామాదే అనిచెప్పిరి. మేము మా మ్రొక్కులను మరచినందుకు ఆయన మమ్ములను ఆయన చెంతకు చేర్చారు. మమ్మల్ని ఋణ విముక్తుల్ని చేసినారు. వారు హృదయ పూర్వక పాదాభివందనములర్పించినారు. ఎవరయినా భక్తుల సమస్యలను ప్రస్తావించునపుడు సాయినాథుడు వాటిని తనవిగా భావించి వివరించే వారు.

సఖరామ్ ఔరంగాబాద్‌కర్ భార్య

సఖరామ్ ఔరంగాబాద్‌కర్‌కు వివాహ మయి 27 సంవత్సరములయి నను సంతానము కలగలేదు. అనేక మ్రొక్కులు మ్రొక్కి అనేక దేవతలను కొలచినారు కాని సంతానము కలుగలేదు. నిరాశ చెందినారు. ఆమె ఒకదినాన తన సవతి కుమారుడైన విశ్వనాథునితో షిరిడీ వచ్చెను. బాబాకు సేవచేయుచూ కాలము గడుపుచుండెను. రెండు నెలలు గడచి నను ఆయనపాదము లాశ్రయించి ఒంటరిగా తనకు సంతానము కలుగలేదనే విషయము చెప్పుకొనుటకు వీలు కాలేదు. ఎప్పుడూ మసీదు భక్తులతో నిండియుండెడిది. బాబాకు ఎటులయినా మాటను వివరించ మని శ్యామతో ప్రాధేయపడి చెప్పుకున్నది. సరే ప్రయత్నించెద ననెను. సాయి ప్రభువు ఆశీర్వాదము నీకు తప్పక లభించును. నీవు బాబా భోజన సమయమందు వాకిట కొబ్బరికాయ అగరు వత్తులతో సిద్ధముగా నుండుము. నేను సైగ చేయగానే మసీదులోకి రమ్ము అని ఆమెకు శ్యామాచెప్పి సిద్ధము చేసినాడు. అటులనే బాబా భోజనా నంతరము బాబా గద్దెపై కూర్చొనగా శ్యామా ఆమెకు సైగ చేసి రమ్మనెను. ఆమె వచ్చి బాబా పాదాలకు సాష్టాంగ నమస్కారము చేసి కొబ్బరికాయ, అగరువత్తులను బాబాకు ఇచ్చెను. బాబా కొబ్బరికాయను తీసుకొని అటూ ఇటూ తిప్పుచూ కొరిడికాయ అగుటచేత కదలిన శబ్దము వచ్చుచుండెను. శ్యామా! ఈ కొబ్బరికాయలో తిరుగుచున్నది ఏమని శబ్దము చేయుచున్నదో వినుము అన్నాడు బాబా. ఆమె గర్భమున ఒక

బిడ్డ కలుగవలెనని వేడుకొనుచున్నది. కనుక నీవు కరుణించి ఆమె టెంకాయను నీ ఆశీర్వాదముతో ఆమెకు ఇమ్ము అని శ్యామా ప్రాధేయపడినాడు. నీ ఆశీర్వచనబలముచే ఆమెకు సంతానము కలుగును అని పలుకగా ఈ టెంకాయను పగులగొట్టించి వారిద్దరు కొంత తిని మిగిలినది ఆమెకు ఇప్పించినారు బాబా. ఆమెకు ఒక సంవత్సరములో సంతానము కలుగును అని ఆశీర్వదించినారు. ఒక సంవత్సరములో కొడుకు పుట్టినాడు. ఆబాలునికి 5వ మాసమురాగానే బార్యాభర్తలిరువురు కుమారుని తీసుకువచ్చి బాబా పాదాల ముందునుంచిరి. వారిద్దరూ బాబా పాదాలను వారి కన్నీటితో కడిగి ఆనందించి తిరిగి వెళ్ళునపుడు రు500/-లు దక్షిణగా యిచ్చి వెళ్ళినారు.

ఈ ధనముతోనే "శ్యామావర్ణ" అను గుర్రమునకు వసతి శాల ఏర్పరచినారు.

చావడి ఉత్సవాలు

WWW.MOHANPUBLICATIONS.COM

చావడి ఉత్సవాలు అతివైభవంగా జరుగుతుండేవి. ఆరోజు భజన మండలి మధ్యాహ్నమే మసీదుకు వచ్చేవారు. రధం ఒకటి మండపం వెనుక భాగానఉండేది. కుడిప్రక్కన తులసి బృందావనం ఉండేది. ముందు బాబా కూర్చునేవారు. మధ్యలో భజనమండలి వుండేది. భక్తులు బాల, వృద్ధ స్త్రీ పురుషులంతా ఎవరి స్థానాల్లో వారు కూర్చొని కొందరు తాళాలు కొందరు చప్పట్లతో కొందరు మృదంగ వాద్యములతో భజనలో పాల్గొనేవారు. ప్రాంగణమంతా దివిటీలు వెలిగించేవారు. పల్లకిని చక్కగా అలంకరించేవారు. కొందరు బాబాను కీర్తిస్తుండేవారు. మండపాన్ని పూలతో ఆకులతో అలంకరించేవారు. ఆయన ఆసనాన్ని అలంకరించి దుప్పట్లు వేసేవారు. పిన్నలు, పెద్దలు కొత్త బట్టలు ధరించి, ఆనందోత్సాహాలతో తిరిగేవారు. మసీదు చుట్టూ దీపాలు వెలిగించేవారు. "శ్యామా వర్ణ" అనే గుర్రాన్ని చక్కగా అలంకరించి ద్వారం వద్ద నిలిపేవారు. తాత్యా పాటిల్ మరి కొందరితో వచ్చి బాబా ప్రక్క కూర్చొనేవారు.

తాత్యాపాటిల్ బాబా చంకక్రింద చెయ్యి వేసి చావడి వరకు నిదానంగా నడిపించుకు వెళ్లేవాడు తాత్యా బాబాను 'మామా' అని పిలిచేవాడు. వారిద్దరి ప్రేమకు మించిన ప్రేమ మరేదీ లేదేమో బాబా చేతిలో చిలుము ఉండేది భుజముపై వస్త్రము వేసుకొనేవారు. జరీ అంచే శాలువాను

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

కప్పగా వెళుతూ గోడ అంచుననున్న కట్టెలను కాలిబొటనవ్రేలితో వెనుకకు త్రోసేవారు. తరువాత తన ఎడమ చేతితో కట్టెలను ధునిలో వేసి మంటను బాగుగా మండించి తరువాతనే చావడికి బయలుదేరే వాడు. మంగళవాయిద్యాలు మారుమ్రోగేవి. దివిటీలు వెలిగించి టపాసులు కాల్చేవారు. శంఖాలు ధ్వనించేవి. ఈ ఉత్సవాలలో గ్రామస్థులంతా పాల్గొనేవారు. సాయినామాన్ని జపిస్తూ, గీతాలనాలపిస్తూ పతాకాలను ముందుంచి ఉత్సవము సాగేది. భక్తులు ఆనందపరవశులై నృత్యము చేస్తూ భజనలు చేసేవారు. బాబా మొదటిఅడుగు వేయగానే జయజయ ధ్వానాలు మారు మ్రోగేవి. కొందరు బాబాకిరుప్రక్కల ఛత్రఛామరాలు విసిరేవారు. బాబానడచు దారివెంట తివాచీలు పరచేవారు. తాత్యా సాహెబ్ ఎడమచేయి మహల్యాపతి కుడిచేయి పట్టుకునేవారు. బాపు సాహెబ్ తలపై పెద్దగొడుగు పట్టేవాడు. ఊరేగింపు ముందు శ్యామకర్ణ గుర్రము నడిచేది. ఆ గుర్రము రాగిరంగులో ఉండేది. దాని కాళ్ళకు గజ్జెలు కట్టేవారు. భక్తులు వెండి బెత్తాలు ధరించి ఉత్సవానికి ముందు నడచేవారు. బాబానామాన్ని జపిస్తూ మధ్యమధ్యలో హరినామాన్ని కూడా పలికేవారు. ఈ ఊరేగింపు సభ మండపాన్ని చేరగానే జయజయ ధ్వనులు ఆగిపోయేవి.

చావడి మధ్యలోనున్న బాబా ముఖము సంధ్యా సమయ అరుణ కాంతిలో బంగారు తేజస్సుతో వెలిగిపోతుసూర్యకాంతిని అధిగమించేది. సాయిమహారాజ్ ఆనందపూర్ణుడైయుండేవాడు. దీక్షిత్, బాబా వద్దనున్న వెండిపళ్లెరములోని పూలతో శిరస్సుపై వర్షింపజేస్తుండేవాడు. కాకా సాహెబ్‌వద్ద గులాం కలిపిన పూలతో బాబాను భక్తిపూర్వకంగా అభిషేకిస్తూ ఉండేవాడు. మంగళవాయిద్యాలు మారుమ్రోగుతుండేవి. ఇలా ఒక గంటసేపు అలాగే ఒకేచోట ఉత్తరాభిముఖంగా నుంచునేవాడు. తన చేతిని క్రిందికి పైకి కదుపుతూ ఊపుతుండేవారు. ఈ ఊరేగింపులో ఒక్కోసారి మహల్సాపతి అత్యానంద భరితుడై పరమానందంతో నృత్యం చేసేవాడు. ఈ ఆనందోత్సాహాలమధ్య చావడిలోని బాబా ఆసనం వైపు బాబాను తీసుకువెళ్లి ఆసనంపై కూర్చుండబెట్టి దివ్యోపచారాలు చేసేవారు. తెల్లజలతారు వస్త్రాలను కట్టేవారు. బాబా వెనుక దిండు నుంచేవారు. ఆనంద హృదయాలతో భక్తులంతా రకరకాల సేవలు

చేస్తూ పూజించేవారు. కొందరు చందనం పూసేవారు. కొందరు హారతి పాటలు పాడేవారు. సుగంధ లేపనం చేసేవారు. తలపై చక్కటి కిరీటం ధరింప చేసేవారు. ఒకసారి బంగారు కిరీటం మరొకసారి మాలలు ముత్యాలు పొదిగిన తలపాగను, నెమలిపింఛం పెట్టేవారు. వజ్రాలు కెంపులు పొదిగిన ఆభరణాలు కంఠంలో అలంకరించేవారు. బాబా మనోహరరూపం దేదీప్యమానంగా వెలుగొందుచుండేది. సుగంధ కస్తూరి రేఖలు నుదుటిపైన ఊర్ధ్వంగా దిద్దేవారు. వైష్ణవుల వలె మధ్యలో నల్లని కృష్ణ తిలకం దిద్దేవారు. బంగారు జరీతో చేసిన ముఖమల్ వస్త్రాన్ని బాబా భుజంపై వేసేవారు.

బాబాకు సమస్త అలంకారాలు చేసేవారు. నానాసాహెబ్ నిమోర్కర్ బాబా తలపై గొడుగుపట్టేవారు. ఆ గొడుగు స్వేతవస్త్రంతో తయారయింది. గుండ్రంగా అంచులు కలిగియుంటుంది. మధ్య కర్రలో అది గుండ్రంగా తిరుగుతూ ఉంటుంది. బాబూసాహెబ్ అత్యంతప్రేమతో బాబాపాదాలు కడుగుతూ అర్ఘ్యపాద్యాదులు అర్పించేవారు. తరువాత శాస్త్రోక్తంగా పూజ చేసేవాడు. వెండి పళ్లెరములో బాబా పాదాలనుంచి పూజ్యభావంతో నెమ్మదిగా కడిగేవారు. కుంకుమ పువ్వును బాబా చేతులకు లేపనంగా పూసేవారు. పాన్‌ను అందించేవారు. ఈ ఉపచారాలన్నిటిని బాబా ప్రసన్నవదనంతో తిలకిస్తూ స్వీకరించేవారు.

చావడి ప్రాంతమంతా పరిశుభ్రంగా స్ఫటికంలా ఉండేటట్లు చూచేవారు. మాధవరావు పొగాకు చూర్ణం చేసి చిలుము గొట్టములో నుంచి ఆగొట్టాన్ని తాత్యాకు ఇచ్చేవారు. తాత్యా ముందుగా దానిని పీల్చి తదుపరి బాబాకు ఇచ్చేవారు. బాబా దానిని మొదట దమ్ముపీల్చి మహల్యాపతికి ఇచ్చేవారు. పొగపూర్తి అయ్యేదాక తాత్యా, శ్యామా, మహల్యాపతి ఈ ముగ్గురు ఒకరితరువాత ఒకరు పీల్చేవారు. పూల మాలలు ముత్యాల హారాలు ఆయన పాదాల వరకు వ్రేలాడుచుండేవి. బంగారు పచ్చల హారం బాబా వక్షస్థలంపై ప్రకాశిస్తుండేది. నుదుటిపైన నల్లని తిలకం గుండ్రంగా శోభిస్తుండేది. మంగళ వాయిద్యాలు 'జోగ్' రాగంలో మధురగానం చేస్తూ ఉండేవారు. ఆ సమయంలో బాబాకు పంచహారతిని ఇచ్చేవారు. పంచోపచారాలతో పూజ చేసేవారు. తరువాత పంచహారాలు కర్పూర నీరాజనం యిచ్చేవారు. హారతి అయిన తరువాత భక్తులు

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఒకొక్కరే బాబా పాదాలకు సాష్టాంగనమస్కారం చేసి ఇండ్లకు వెళ్ళేవారు. చివరగా తాత్యా ఇంటికి వెళ్ళుటకు బాబా అనుమతి కోరగా నన్ను జాగ్రత్తగా చూడు అంటుండేవారు. అలాగే వెళ్లి మధ్యమధ్యలో నా గురించి వాకబు చేస్తుండు అనేవారు. వెళ్ళిన తరువాత తన చేతులను విదిలించుకొని దొవతిపై ధోవతి వరుసగా 60,65 తెల్లవస్త్రాలను వేసుకొని ఆమెత్తని పడకపైన పరుండేవారు బాబా.

1909 సంవత్సరం డిశంబరు నెల 10వ తేదీ నుండి బాబాను యధేచ్ఛగా అర్చించడం ప్రారంభించారు.

వంటపాత్ర: హుండీ

జనులు ఎల్లప్పుడు దానధర్మాలు చేస్తుండాలి. అన్ని దానములలో అన్నదానము చాలా ప్రశస్తమైనది. మనకెలాంటి ఆకలి బాధ ఉంటుందో ఇతర జీవులకు అలాంటి బాధయుంటుంది. అందుకే గుమ్ముము దగ్గరకు కడుపు చేత బట్టుకుని వచ్చినవానికి అన్నం పెట్టడం శ్రేయస్కరం. వారినెప్పుడూ అనాదరణ చేయరాదు. "అన్నం పరబ్రహ్మ స్వరూపం". అన్నమునుండే సర్వప్రాణులు జనిస్తున్నాయి. అదే సర్వజీవులకు ఆధారం. అన్నదానములో పాత్రా, అపాత్రల పరిశీలన అవసరము లేదు. ఏ కార్యము అన్నదానము లేనిదే పరిపూర్ణము కాదు. యుగధర్మాలు కొన్ని యున్నాయి. కృతయుగములో తపస్సు త్రేతాయుగములో జ్ఞానము, ద్వాపర యుగములో యజ్ఞములు, కలియుగములో దానము, ధ్యానము చేయవలయునని శాస్త్రాలు చెబుతున్నాయి. అందులో అన్నదానము అతి శ్రేష్ఠమైనది. మిట్టమధ్యాహ్నము మన ఇంటికి ఎవరైనా అతిధి వచ్చినచో వారి నాహ్వానించి భోజనము పెట్టుట మన కర్తవ్యము.జీవిని ఆకలినుండి కాపాడుటయే మనము నిర్వహించవలసి కార్యము. దాన, ధర్మములు చేయుటకు విచక్షణ అవసరము వారు దానిని సద్వినియోగము చేయుచున్నారా లేక దుర్వినియోగము చేయుచున్నారా అను విచక్షణ అవసరము. ఆహారమున ఆ యోచన అవసరములేదు. సంతుష్టిగా పెట్టుటయే. అందున కుంటి, గ్రుడ్డి, కుష్ఠు, రోగులకు ఆతిథ్య మిచ్చుట అత్యవసరము మనకున్న దానిలో కొద్దిగానైనా వారికిచ్చి వారిని సంతుష్ఠులను చేయుట దైవమును సంతుష్టిపరచినట్లే అని భావించ వలెను.

మసీదు ఆవరణలో ఒక పెద్ద పొయ్యిని ఏర్పాటు చేసిరి. ఆ పొయ్యి మీద పెద్ద పాత్రలో నీళ్ళు పోసి ఉంచి దానిలో ఒకసారి చక్కెరపొంగలి, ఒకసారి పలావు, ఒకసారి పరమాన్నం తయారుచేసేవారు. బాబా కూడా మొల్లాను పిలిచి ఖురాన్‌లోని పతే (మంత్రాలు) పఠింపచేసి నివేదన పెట్టించేవారు. అక్కడ రెండు పెద్దహుండీలు (గుండిగలు) ఉండేవి. ఒక దానిలో 100మందికి ఒక దానిలో 50 మందికి సరిపోవు హుండీలు. అంగడికి వెళ్లి తానే స్వయముగా సరుకులు కొని ఆ పైకమును మొత్తము చెల్లించి సరుకులు తెచ్చేవారు. సరుకుల నాణ్యతను పరిశీలించేవారు. మసీదులో తిరుగలి ముందు కూర్చుని గోధుమలు, పప్పులు, జొన్నలు అన్నీ తానే విసరుకొనేవారు. కావలసిన మసాలాలను తానే తయారుచేసుకొనేవారు. పప్పులు నీటిలోనానబెట్టి రోటిలో తానే రుబ్బేవారు. ఇంగువ, జీలకర్ర, కొత్తిమీర మొదలైన వస్తువులనేసి రుచికరముగా వంటను తయారు చేసేవారు. జొన్న సంకటి లేదా అంబలిని తానే తయారు చేసి అందరకు యిచ్చేవారు. వంటచేయునపుడు ఆహారపదార్థములు సరిగా ఉడికినవా లేదా అని తెలుసుకొనుటకు తన చేతిని సలసల కాగు ఆ గుండిగలలో పెట్టి తెడ్డులా కలియపెట్టేవారు. వంటకాలను మసీదుకు తీసుకొని వెళ్లి పతే ప్రార్థనలు చేసి తరువాత మహల్సాపతికి తాత్యాకు ప్రసాదంగా ఇచ్చి తరువాత అందరుకు తానే స్వయంగా వడ్డించేవారు. అందరకు తృప్తిగా తినమని మరీమరీ అడిగి వడ్డించేవారు. అందరు తృప్తిగా భుజించేవారు.

జీవుల ఆకలి తెలిసి జీవాత్మను సంతృప్తిపరచుటయే పరమాత్మకు సంతృప్తి.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

శ్రీ షిర్డీ సాయిలీలామృతం

ఇరవై రెండవ అధ్యాయము

1. సమాధి నిర్మాణం : భుట్టీవాడలో సమాధి నిర్మాణం జరుగుట
2. నిద్ర పట్టని వ్యాధి : తండ్రి కలలోకి వచ్చుట.
3. బాలాజీ పాటిల్ నేవార్కర్ : ఫలాపేక్షా రహితుడు.
4. డాక్టర్ పిళ్లె= నారికురుపు : కాకి పొడుచుట.
5. కాకామహాజని స్నేహితుడు : తండ్రి కంఠ ధ్వని విని ఆశ్చర్యమొందుట.
6. ఠక్కర్ : గింజలు లేని ద్రాక్ష.

సమాధి నిర్మాణము

1918వ సంవత్సరము నుండి సాయి ఏకాంత జీవితమునకు అలవాటు పడినాడు. రాత్రివేళ అతడు ఎక్కడయినా పరుండేవాడు. భయమనునది ఎరుగడు. ఒక ప్రదేశమందే పరుండేవాడు. అక్కడ ఒక పెద్ద గొయ్యి ఉంది. ఆ గొయ్యిలో ఊరివారు పేడవేసేవారు. అది ఒక పెంటకుప్ప. అలా కొన్ని సంవత్సరములు గడచినాయి. ఆ ప్రదేశము నందే ఒక పెద్ద భవన నిర్మాణము జరిగినది. ఆ భవనములోనే శ్రీసాయి దేహాన్ని సమాధి చేశారు. ఆ దేహముపైనే సమాధి నిర్మాణమయింది.

బ్రహ్మదేవుడు కూడా మాయకు అధీనుడే కేవలం భక్తి మాత్రమే మాయ నుండి కాపాడుతుంది.

బాపూసాహెబ్ బుట్టి నాగపూర్ నివాసి శ్రీమంతుడు అతని చేత ఈ స్మారక భవనాన్ని కట్టించాడు. ఒకసారి దీక్షిత్ వాడాపై అంతస్థులో బాపూసాహెబ్ పరుండి యున్నాడు. అక్కడే మాధవరావు కూడా యున్నాడు. ఇద్దరకు బాబా స్వప్న దర్శనం కలిగింది. నీవు తప్పక వాడాను నిర్మించకో అందులో మందిరం కూడా వుండాలి. అని ఆజ్ఞాపించాడు బాబా. మందిరంతో సహా 'వాడా' నిర్మాణం కావాలి అది అందరి కోర్కెలను సంపూర్ణం చేస్తుంది అన్నారు. వెంటనే శ్యామా ఒక ప్లాను గీయించారు. ప్లానును బాబాకు చూపించి అనుమతి కోరారు. అక్కడ ఒక ఇంటిని కట్టి బావిని కూడా త్రవ్వించారు.

బాబా లెండీకి వెలుతూ వస్తూ భవన నిర్మాణాన్ని పరిశీలిస్తూండేవారు. నిర్మాణములో అనేక సూచనలిస్తుండేవారు. తదుపరి నిర్మాణం బాపూసాహెబ్ జోగ్‌కు అప్పగించారు. బుట్టీకి ఒక ప్రేరణ కలిగింది. భవంతి గర్భంలో మురళీధరుని విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని సంకల్పించాడు. తదుపరి బాబా అనుమతి లభించింది. ఇంతలో బాబాకు అనారోగ్యం ఎక్కువయ్యింది. **నన్ను వాడాలో సమాధి చేయండి** అని అంతిమక్షణంలో చెప్పాడు బాబా.

శ్రీసాయి పావన దేహ అవశేషాలను చివరకు మధ్యగదిలో స్థాపితమయ్యాయి. బాబా దేహాన్ని అక్కడే సమాధి చేశారు. "వాడా" సమాధి మందిరమయింది. భుట్టి ధన్యజీవి, భాగ్యశాలి. అతని స్వంతగృహంలో శ్రీసాయి పవిత్రదేహం విశ్రమిస్తుంది. శ్రీసాయి నామం పరమ పవిత్రం.

నిద్రపట్టని వ్యాధి

కాయస్థ ప్రభు కులమునకు చెందిన ఒక పెద్ద మనిషి రాత్రి పరుండుటకు ఉపక్రమించగనే ఆతని తండ్రి కలలో కన్పించి తీవ్రంగా నిందించుచూ తిట్టుచుండెడివాడు. ప్రతి దినము నిద్రాభంగమై బాధ పడుచుండెను. ఒకనాడు బాబా భక్తుడు తారసపడి ఆతడి బాధను విని ఊదిని రాత్రి పరుండు సమయమున నొసటన ధరించి పరుండమని సలహా ఇచ్చెను. ఆప్రకారము నొసటన ధరించి మిగిలిన ఊది పొట్ల మును తలక్రిందపెట్టుకొని పరుండుటచే ఎట్టి చికాకులు అలజడులు లేక హాయిగా నిద్రపట్టుచుండెను. సాయిబాబా పటమునుతెచ్చి ప్రతి

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

నిత్యము పూజించుట మొదలిడెను. ప్రతి గురువారము నాడు నైవేద్యము కూడా సమర్పించుట అలవాటు చేసుకొనెను.

బాలాజీ పాటీల్ సేవాల్కర్

బాలాజీ పాటీల్ సేవాల్కర్ గొప్ప బాబా భక్తుడు. ప్రతి నిత్యము బాబా నడిచెడి మార్గములన్నియు తుడిచి శుభ్రము చేయువాడు. ఫలాపేక్షా రహితంగా బాబా సేవ చేయుచుండెడివాడు. బాలాజీ ప్రతి సంవత్సరం పండిన పంటనంతయు బాబాకు ఆర్పించి బాబా ఇచ్చిన దానితో తన కుటుంబమును పోషించుకొనెడివాడు. ఆతని తరువాత ఆతని కుమారుడు సేవాల్కర్ కూడా అదే పద్ధతి అవలంభించినారు.

బాలాజీ సంవత్సరీకమునాడు కొంతమంది బంధువులను భోజనాలకు పిలిచిరి. భోజన సమయానికి పిలిచిన వారికంటే మూడు రెట్లు అధికముగా బంధువులు వచ్చిరి. సేవాల్కర్ భార్య వండిన పదార్థములు సరిపోవని సంశయించి కుటుంబ గౌరవమునకు భంగం కలుగునని భయపడి ఆమె అత్తగారితో చెప్పగా ఆమె భయపడవద్దు. ఇది మనది కాదు సాయి ఆహారమే సర్వచర్యలు ఆయనవే. అని అన్ని పాత్రలపై గుడ్డ కప్పి అందు ఊదిని వేయుము. గుడ్డను పూర్తిగా తొలగించుకుండా వడ్డన చేయుము. సాయియే మనను కాపాడును. ఆయనే రక్షణ కర్త అని ధైర్యము చెప్పెను. ఆప్రకారం చేయుటచే వచ్చిన వారందరు సంతుష్టిగా భుజించి వెడలిపోయిరిది. ఇంకను పదార్థములు మిగిలెను.

డాక్టర్‌పిళ్లె:(బాపూ. అన్నా)

డాక్టర్ పిళ్లె బాబా భక్తుడు. బాబాపై అపారమైన విశ్వాసము కలదు. అనుక్షణము బాబా సహచర్యంలోనే యుండేవాడు. ఉదయం మసీదులో పిట్టగోడవద్ద కూర్చొనేవాడు. సాయంకాలం బాబాతో గడిపేవాడు. వారిద్దరు కలసి ఎన్నోవిషయాలు మాట్లాడుకొంటూ యుండేవారు. చిలుము కాల్చాలన్నా, బీడిత్రాగాలన్నా అన్ని పిళ్లె ద్వారానే జరుగు చుండేవి. సకల పరిచర్యలు పిళ్లె జరుపుతుండేవాడు. సాయి బాబాకు కూడా పిళ్లె అంటే ఎంతో ప్రేమ. ముద్దుగా "బాపూ" అని అప్యాయంగా పిలిచేవారు. ఒకసారి బాపూకూ నారికురుపులు రెండు ఒక కాలిపై లేచాయి. చాలా బాధపడుచున్నాడు. రానురాను మంచం కూడా దిగలేని

స్థితికి వస్తున్నాడు. అనుక్షణం బాబా నామస్మరణ మాత్రం విడువలేదు. కురుపుల బాధ తీవ్రమవుతున్నది. దీని బాధ నేనిక భరించలేను. దీని కంటే మరణమే శరణ్యం అని తలంచుతున్నాడు. నాలో శక్తి నశించింది. ఏవైనా పాపఖర్మలుంటే మరుజన్మలోనైనా తీరుస్తానుగాని ఈ జన్మకిక చాలు ఈ దుర్భర బాధ భరించ అశక్తుడను. అని బాబాకు మొరపెట్టు కుంటూ కబురు చేశాడు. దీక్షిత్ వచ్చి చెప్పాడు. "బాపూ"ను వెంటనే మసీదుకు మోసుకురండి అనిచెప్పగా పిళ్లెను మసీదుకు తెచ్చినారు. వెంటనే తన దిండును ఇచ్చి ఆనుకొని కూర్చొమన్నాడు. ఆందోళన చేందవద్దు. నీ కాళ్లను సుఖముగా జాపుకో విశ్రాంతిగా పడుకో. ఇష్మా, నిష్మాలు, సుఖదుఃఖాలు ప్రారబ్ధానుసారమే వస్తాయి. ప్రతి మనిషికి జీవితంలో ద్వందాలు రావటం సహజం. ఈసత్యం తెలుసుకొని హర్షించవద్దు. శోకించవద్దు ఏదివచ్చినా స్వీకరించు అనుభవించు. అల్లాయే యజమాని రక్షకుడు. సదాఆయననే ధ్యానించు సర్వము ఆయనే చూచుకుంటాడు. కట్లువిప్పివెయ్యి. **కాకివచ్చి నీ కురుపులు పెరికి వేస్తుంది.** నీవు స్వస్థత చెందుతావు అన్నాడు బాబా.

దీపాలలో నూనె పోయుటకని అబ్దుల్ వచ్చాడు. భక్తులు మసీదులో క్రిక్కిరిసియున్నారు. కాలు కదుపుటకు కూడా వీలు లేకున్నది. అబ్దుల్ పని తొందరలో ఇరుకుగా నుండుట చేత జాపుకున్న పిళ్లె కాళ్ళను గట్టిగా తొక్కాడు. దేవుడోయ్ అని అరచాడు పిళ్లె. నారిపుండ్లు పగిలి అందుండి పురుగులు బిలాబిలా బయటకు వచ్చాయి. బాధ నిదానంగా తగ్గింది. వాడాకు వెళ్లి విశ్రాంతి తీసుకో. నీ ఆరోగ్యం కుదుటపడుతుంది అని చెప్పి పంపాడు. పిళ్లె ప్రతినిత్యము మూడు పూటలా ఊదిని నీట వేసుకొని తీర్థముగా స్వీకరిస్తూ ఊదిని పై పూతగా పుండుపై పూయుటచే పది దినములలో పూర్తిగా తగ్గి స్వస్థత చేకూరినది.

కాకామహాజని:(తండ్రి కంఠధ్వని)

కాకామహాజని స్నేహితుడు ఒకడు నిరాకారుడగు భగవంతుని ధ్యానించువాడు. విగ్రహారాధన అనగా అతనికి ఇష్టము లేదు. వింతలు తెలుసుకొనుటకై షిరిడీ బయలుదేరినాడు. ముందుగా అక్కడ నేను బాబాకు నమస్కరించను. దక్షిణలు ఏమి ఇవ్వను అని ఒప్పందం తీసుకొని కాకాతో షిరిడీ చేరినారు. బాబాను దర్శించుటకై మసీదు

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

మెట్లు ఎక్కుచుండగనే బాబా రాండి అని మర్యాదగా ఆహ్వానించినాడు. ఆ కంఠ ధ్వని తన తండ్రి కంఠధ్వనిని పోలి యున్నది. అటూ ఇటూ తేరిపార చూడ ఎవరూ కనుపించలేదు. మరల అదే కంఠధ్వనికి తన్మయుడై చరచరా మెట్లు ఎక్కి బాబా దగ్గరకు వెళ్లి పాదాలపై ప్రణమిల్లినాడు. ఉదయమొకసారి మధ్యాహ్నము ఒకసారి కాకాను దక్షిణ అడిగి స్వీకరించినాడు. కాని ప్రక్కనున్న అతనిని అడుగలేదు.పలుమార్లు నిన్నే దక్షిణ అడుగుతున్నాడు నన్ను ఎందుకు అడుగుటలేదు అని కాకాను అడిగినాడు. వెంటనే బాబా కాకాను పిలచి నీ స్నేహితుడు నిన్ను ఏమి అడుగుతున్నాడు అని ప్రశ్నించెను. నన్ను ఎందుకు దక్షిణ అడగలేదు నేను దక్షిణ ఇవ్వవచ్చునా అని అడుగుతున్నాడు అని చెప్పినాడు కాకా, నీకు దక్షిణ ఇచ్చుటకు ఇష్టము లేదు కదా అందుచే నిన్ను అడుగలేదు. నీకు యిష్టమయిన ఇవ్వవచ్చు అన్నాడుబాబా. 17 రూపాయలు దక్షిణ నిచ్చి తిరిగి వెళ్ళుటకు శలవడిగినాడు. ప్రయాణము బాగుగా సాగును త్వరగా వెళ్లండి అని ఆశీర్వదించెను. అతడు ఇంటికి వెళ్లి తలుపు తీయగానే రెండు పిచ్చుకలు చచ్చిపడియున్నవి. ఒకటిమాత్రము ఎగిరిపోయినది. దాని రక్షణ కొరకే త్వరగా వెళ్ళమని పంపినారు బాబా.

ఠక్కర్

ఠక్కర్ ధారము జెఠాబాయివారి కంపెనీకి కాకా మేనేజరుగా పని చేయుచున్నాడు. కాకా మహాజని తరచుగా షిరిడి వెళ్ళి వచ్చుచుండెడి వాడు. చెప్పిన సమయమునకు తిరిగి వచ్చెడి వాడుకాడు. ఆలస్యమేమని అధికారి (ఠక్కర్) పశ్నించగా తిరిగివెళ్ళుటకు బాబా అనుమతి లభించ లేదని చెప్పేవాడు. "నీ బాధ్యతను విస్మరించమను సాధువు ఎవరయ్యా. వారూ మనలాంటి మనుషులే" అని పైఅధికారి (ఠక్కర్) పరిహసించే వాడు. ఒక పర్యాయము అధికారి (ఠక్కర్) బాబాను పరీక్షింపదలచి కాకాతో షిరిడీ వెళ్ల నిశ్చయించుకున్నారు. కాకా 2 శేర్ల "బేదానే" అంగూర్ (గింజలులేని ద్రాక్ష) కొన ప్రయత్నించగా అవిదొరకలేదు గింజలు గల ద్రాక్షను బాబాకని కొన్నాడు. వారిద్దరు సరియైన సమయమునకు మసీదుకు వెళ్లిరి. కాకా బాబాపాదాలకు నమస్కరించి ద్రాక్షను అర్పించెను. అది అందరు భక్తులకు పంచిరి. గింజలున్న ద్రాక్షను తినుటకు ఠక్కర్‌కు యిష్టము లేదు. కాని తినమని బాబా తన చేతనుంచినాడు.

అవి తన నోటి యందు వేసుకొనినాడు కాని వాటి యందున్న గింజలను మసీదులో వేయుటకు సమంజసము కాదని తలంచి తన జేబులో నుంచుకొనెను. బాబా మరల ఇంకొన్ని ద్రాక్ష పండ్లు నిచ్చెను. వాటిని చేతియందుంచుకొనగా తినమని ఆజ్ఞాపించెను. వాటిని మరల నోటి యందుంచుకొనగా అందు గింజలు లేవు. ఆశ్చర్యము కలిగెను. ఇచ్చటి అద్భుతము ఠక్కర్‌కు సంతుష్టి కలిగించినది. ఆయనకు నమ్మకమేర్పడి నది. కాకాను 15రు. దక్షిణ అడిగి పుచ్చుకుని "నేను ఎవరి వద్దనయినా ఒక రూపాయి దక్షిణ తీసుకున్న దానికి 10 రెట్లు ఇవ్వవలయును. దానము చేయువాడిచ్చునది ప్రస్తుతము విత్తుల కొరకే ఆ విత్తులు వృక్షములై ఫలించి ఆఫలితము మనము అనుభవించుట కొరకే గత జన్మలో నీవు ఎవరికైన ఇచ్చియుంటేగాని, నీవు ఇప్పుడు అనుభవించ లేవు. దక్షిణలు ఇచ్చుచున్న వైరాగ్యము పెరుగును. దాని వలన భక్తి జ్ఞానము కలుగును అని బాబా చెప్పారు.

ఒకప్పుడు కాకా మహాజని షిరిడీలో వారం దినములు ఉండాలని తలంచి వచ్చారు. రాగానే బాబాను దర్శించి నమస్కరించగానే నీవు ఎప్పుడు తిరిగివెళ్ళెదవు అని ప్రశ్నించినాడు. ఆ ప్రశ్నకు మహాజని ఆశ్చర్యచకితుడై మీ ఆజ్ఞ ఎప్పుడు వస్తే అప్పుడు వెళతాను అని చెప్పారు. రేపు పొమ్ము అని బాబా అనుజ్ఞ ఇచ్చారు. ఆయన అజ్ఞానుసారము మరునాడు బొంబాయి చేరగా అక్కడ వారి యజమాని కాకా కొరకు ఎదురు చూస్తున్నాడు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

శ్రీ షిర్డీ సాయిలీలామృతం

ఇరవైమూడవ అధ్యాయము

1.శ్రీసాయిబోధలు ఉపదేశాలు: మనిషికి శ్రద్ధ, సబూరి అవసరం అని బోధించారు.

2. కాకాసాహెబ్ సంశయం : కాకా ఆనందరావుల సంశయ నివృత్తి

3. కాకాసాహెబ్ దీక్షిత్ : బాబా చెప్పిన మాట ప్రకారం ముందుగానే వచ్చుట

4. గురు, శిష్యులు భక్తులు : భక్తులు శిష్యుల వివరణ

5. వాడలు మూడు : సాతేవాడ, దీక్షిత్‌వాడ, బూటీవాడ.

శ్రీసాయిబోధలు: ఉపదేశాలు

మధ్యాహ్న, సాయంత్రపు వేళలో చావడిలో భక్తుల నుద్దేశించి బాబా ఉపదేశించేవారు. అందరకు ఆచరణ యోగ్యమైన నీతిబోధలను వివరించేవారు. మీరు ఎప్పుడు ఎవ్వరికి ఏ పరిస్థితులలోను అపకారము చేయకండి. ఉపకారికి ఉపకారం చేయడం గొప్పకాదు. అపకారికి కూడా ఉపకారం చేయుటకు ప్రయత్నించండి. అలా నీ మనసు అంగీకరించక పోతే వైతొలగిపోండి అంతేకాని అపకారము మాత్రము చేయకండి. అని పదేపదే చెప్పేవారు. కలలోగాంచిన వైభవాలన్నీ మేల్కొనగానే అన్నీ చెదరిపోతాయి. ఏమి కనుపించవు. అంతా సూన్యం. ఈ సంసార బంధాలు, సుఖాలు, అంతా మిథ్య అని గమనించండి. ఎదుటి వారిని గూర్చి ఎప్పుడూ నిందించరాదు, విమర్శించరాదు, తిట్టరాదు. అటుల మనము వ్యవహరించినచో వారి పాపములను మననాలుకతో శుభ్రపరచి

మనము కొంత గ్రహించుచున్నామని తలంచండి. ఎప్పుడూ ఎదుటివారి తప్పులను ఎంచరాదు. తన తప్పు తాను తెలుసుకొని వ్యవహరించుట ఉత్తమము. ఎదుటి వారిని నిందించుట, చాడీలు చెప్పుటు అశుద్ధము తిను పందితో సమానమని గట్టిగా నొక్కి చెప్పినారు.

సాయి దర్శనానికి ఎవరు వెళ్లినా వారి మనోభావాలను ఇట్టే పసి గట్టి వివరించేవారు.భవిష్యత్ కాలానికి అనుగుణముగా వ్యవహరించే వారు. బాహ్య ప్రపంచానికి "దేహధారిగా" కనుపించేవారు. అంతర్గతంగా "విదేహులలై" యుండేవారు. బాబా నిజంగా నిరాకారుడు కాని భక్తుల ననుగ్రహించుటకు సాకారుడయ్యాడు. బాబాకు భక్తులయెడ కృపాకరుణ దయ అపారంగా ఉండేవి. చాలా ప్రేమగా ఉండేవారు. నేను మీకు దాసుడను మీకు ఋణపడియున్నాను. మీదర్శనం కొరకు వచ్చాను అని వినమ్రంగా భక్తులతో చెప్పేవారు. నాకు ఎవరిపై కోపముారాదు. ఎప్పుడూ కోపగించుకోను. **తల్లి తన బిడ్డను అనవసరముగా శిక్షించదు, సముద్రుడు కోపించి కోపముతో భూమిని ముంచడు, ప్రకృతి విజృంభించి సర్వమూ నాశనము చేయదు. ఆ విధంగానే నేను మిమ్ములను కోపగించుకోను.** భక్తుల అధీనంలోనే యుంటాను. నాకు భక్తుల ప్రేమకావాలి, నేను వారి పిలుపు కొరకు ఎదరు చూస్తుంటాను అని పలికేవారు. నీలో మమతలు అహంకారాలు సంపూర్ణంగా తొలగాలి వాటి ఆనవాలు కూడా కనుపించరాదు. మనిషికి శ్రద్ధ, సబూరీ ధైర్యం లేకపోతే అతడు పరమార్థాన్ని ఆవగింజంతైనా సాధించలేడు. నిజానికి నేనే "బ్రహ్మం"ను నేనే వాసు దేవుడను, నేనే "ఓం" కారాన్ని నన్నుశ్రద్ధా భక్తి సహితంగా పూజిస్తే చాలు. శ్రేయస్సు పొందుతారు. ఇలా నన్ను నిజంగా తెలుసుకొని నన్ను అనన్య శరణు పొంది పూజిస్తే నాలో ఐక్యం అవుతారు. సాధు, మహాత్ముల పాదాలను మనం చేరగలిగితే సముద్రం లోకి చేరిన నదులులా మనం వారిలోకి ఐక్యమవుతాము.

కర్మ, భక్తి, జ్ఞాన, యోగాలు అనే నాలుగు భక్తి మార్గాలే. ఈ నాలుగు పరమాత్మ ప్రాప్తి కొరకు నిర్దేశింపబడినాయి. అవి నాలుగు వేరు వేరు మార్గముల ద్వారా తీసుకువెళ్లి చివరకు అన్నీ పరమాత్మ సన్నిధానమునకే చేరుస్తాయి. పరమాత్మ మాయను సృష్టించాడు. మాయ ప్రపంచాన్ని సృష్టించింది. "సర్వం ఖర్విదం బ్రహ్మ" అనగా ఈ మూడు ఒకటే అని

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

అర్థం పరమాత్మ, మాయ, జగత్తు, అందుచే మాయలో చిక్కకండి, సద్గురు సేవయే తరుణోపాయము.

ఆధ్యాత్మిక క్రమశిక్షణ, ఇంద్రియ సంయమనము అత్యవసరము. వ్రతనిష్టలు తమ వ్రతకాలమున ఆచరించుట శ్రేయస్కరము. నీ శక్తి యందు విశ్వాసము కలిగియుండుము. స్వశక్తియందు విశ్వాసము లేనివాడు నాస్తికునితో సమానము. బలమే జీవము, బలహీనతయే మరణము, నీ విధికి నీవే కారణభూతుడవు. నీ భవిష్యత్తును నీవే నిర్మించు కొనుము. ఈ లోకమున జన్మించినందుకు ఏదో ఒక సత్కార్యము చేసి పొమ్ము. నీలో దైవత్వమును దర్శింపుము లేనిచో శిలకు నీకు భేదము లేదు. గమ్యము చేరువరకు అచంచల దీక్షతో యత్నము సల్పుము. నీకు తెలిసిన సత్యమును సర్వజనులకు తెలుపుము. **సత్యప్రవర్తనమే సర్వదా నీకు రక్ష. దైవము యొక్క మధురానుభూతిని ఎవరికి వారే అనుభవించాలి.** ఆ అతీత ఆనందము చెప్పనలవి కానిది.

కాకాసాహెబ్ సంశయము: ఆనందరావు అనుభవము

కాకాసాహెబ్ దీక్షిత్ ప్రతి నిత్యము 'ఏకనాథ్ భాగవతమును, బావార్థ రామాయణమును, చదువు చుండెడివాడు. బాబా అనుమతితో బాబా సమాధి చెందక పూర్వము ప్రారంభించి సమాధిచెందిన తదుపరి అదే విధముగా చదువు చుండెడివాడు. ఒకనాడు బొంబాయిలోని కాకా మహాజని ఇంటిలో చదువుచుండగా శ్యామా, కాకా మహాజని అచ్చట నుండి శ్రద్ధతో వినుచుండిరి. ఏకాదశ స్కంధములో వృషభ కుటుంబము లోని నవనాథులు భాగవత ధర్మసూత్రములను జనక మహారాజుకు చెప్పుచుండిరి. అందులో వారొక్కరొక్కరు ఒక్కొక్క విషయమును గూర్చి విపులముగా వివరించిరి. మొదటి వాడగు "కవి" భాగవత ధర్మములను బోధించెను. "హరి" భక్తుల లక్షణములను "అంతరిక్షకులు" మాయను దాటుటను "పిప్పలాయనుడు" పరబ్రహ్మమును, "అవిహోత్రుడు" కర్మను ద్రుమిళుడు భగవంతుని యవతారములకు వారి లీలలను "చమన్" భగవంతుని ధ్యానించనివాడు చనిపోయిన పిమ్మట వారు పొందు స్థితిని, "కరభజనుడు" యుగ యుగములందు భగవంతుని ఉపాసించు వేరు వేరు మార్గములను సంతృప్తికరముగా బోధించిరి. అందు వారు చెప్పిన దాని పర్యవసానము మోక్షమును పొందుటకు సులభతరమార్గము

గురుని, లేదా హరుని పాదార విందముల నాశ్రయించి ధ్యానించి పారాయణచేయుట. అనినుడివిరి పారాయణ ముగిసిన పిదప కాకా సాహెబ్ శ్యామాతో నిట్లనెను. నవనాథులు చెప్పినది ఎంత అద్భుతముగా నున్నది. దానిని ఆచరించుట మన వంటి మూర్ఖులకు సాధ్యమగునా? కనుక మనము ఎన్ని జన్మలెత్తినను మోక్షమును సాధించలేము అని నిరుత్సాహముతో చెప్పెను. వెంటనే శ్యామా ఎవరయితే బాబా నుండి అనుగ్రహమును, ఆశీర్వచనమును పొందియుందురో వారు నిరాశ చెందనవసరములేదు. మనము మాత్రము సర్వప్రాణుల యందు భూత దయ ప్రేమానురాగాలు కలిగి హరినామస్మరణ గురు నామ స్మరణ నిరంతరము చేయుచున్నాము. నామస్మరణ మోక్షప్రదమని బాబా అనేక పర్యాయములు నొక్కి చెప్పియున్నారు. కనుక మీరు సంశయింప నవసరములేదు అని చెప్పినారు.కాకాను పూర్తిగా సంశయము వీడక ఆందోళన పడుచుండెను. ఇంతలో ఒక యద్భుతము జరిగినది. పురాణ కాలక్షేపము జరుగు స్థలమునకు ఆనందరావు పాఖాడే అనునాతడు వచ్చి శ్యామా చెవిలో తాను గాంచిన స్వప్నమును చెప్పుట ఆరంభించెను. ఇది పురాణ కాలక్షేపమునకు ఆటంకము గలిగి కాకాసాహెబ్ పురాణము చదువుట అపి విషయమేమని ప్రశ్నించెను. నిన్న నీ సంశయమును తీర్చుటకు పాఖాడే కాంచిన స్వప్నమును వినుము వివరించెదను. అందరు శ్రద్ధగా వినమొదలిడిరి.

నేను నడి సముద్రములో నడుము వరకు దిగి నిలబడియుంటిని. రత్న ఖచితసింహాసనముపై బాబాదర్శన మిచ్చినాడు వారికి ఆదిశేషుడు తన పడగలను గొడుగులుగా పట్టినాడు. వారి పాదములు నీట మునిగి యుండెను. వారినిచూచి పరమానందమొందితిని. మాధవరావు, శ్యామా అచ్చటనే యుండిరి. బాబా పాదాలపైన పడుము అని శ్యామా నాకు సలహా యిచ్చియున్నారు. వారి పాదములు నీటమునిగి యున్నాయి. నేను వారి పాదములపై శిరస్సు నానించలేను అని చింతించగా వెంటనే శ్యామా బాబా నీ పాదములు నీటమునిగి యున్నవి. బైటకు తీయుము అని ప్రార్థించగా పాదములు పైకితేలినవి. వెంటనే నేను వారి పాదము లపై నా శిరస్సు నుంచి ఆనంద భాష్పములతో వారిని అభిషేకము చేసినాను. క్షేమముగా నుందువు. ఆందోళనలు చెందనవసరము లేదు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

నీవు వెంటనే శ్యామాకు పట్టు పంచయొకటి దానము చేయుము. దాని వల్ల నీకు చాలా మేలు కలుగును అని బాబా దీవించినారు.

బాబా ఆజ్ఞానుసారము ఆనందరావు పాఖాడీ ఒక పట్టు ధోవతిని తెచ్చి శ్యామాకు అందజేయమని నానాసాహెబ్‌ను కోరెను. శ్యామా అందుకంగీకరించలేదు. నాకు అలాంటి సూచన బాబా యివ్వ లేదు. అందుచే నేను స్వీకరించను అని చెప్పెను. దానిపై కొంత వివాదము జరిగిన పిమ్మట చీట్లు వేసి సమస్యను పరిష్కరింప నిర్ణయించిరి. ఒక చీటీపై "స్వీకరించుము" రెండవ చీటీపై "నిరాకరించుము" అని వ్రాసి బాబా పాదాల చెంత ఉంచి నమస్కరించి ఒక బాలునిచే అందు ఒక చీటీని తీయించి అందు స్వీకరించమని యుండుటచే శ్యామా ధోవతిని స్వీకరించెను. అందరు సంతుష్టి చెందిరి.

వేద వేదాంగాలు షడ్ శాస్త్రాలు చదువమనలేదు. అందున్న సారాంశమును గ్రహించమనలేదు. యోగాలు గాని, షడ్ చక్ర నిరూపణ గాని చేయమనలేదు. అతి సులువుగా సర్వులకు అర్థమగురీతిన బోధించి సంతుష్టులను చేయుట బాబాలోని విశేష విశిష్ట లక్షణం.

కాకాసాహెబ్ దీక్షిత్

కాకాసాహెబ్ దీక్షిత్ కుమారుడు "బాబూ" ఉపనయనం నాగపూర్‌లోను, నానాసాహెబ్ చందోర్కర్ పెద్ద కుమారుని వివాహం గ్వాలియర్‌లోను నిశ్చయము చేసుకున్నారు. సాయి అనన్య భక్తుడయిన నానా షిరిడీకి వెళ్లి బాబాను స్వయంగా పెండ్లికి ఆహ్వానించినాడు. ఆయన ఆహ్వానాన్ని మన్నించి సరే అలాగేవస్తాను అన్నారు బాబా. ముందుగా శ్యామాను తీసుకువెళ్లు అన్నారు. తరువాత కాకాసాహెబ్ కూడా తన కుమారుని ఉపనయన సంస్కారానికి తప్పనిసరిగా రమ్మనమని ప్రార్థేయ పడ్డాడు. సరేనని ముందుగా శ్యామాను తీసుకువెళ్లు నేను కాశీ ప్రయాణం ముగించుకొని శ్యామా కంటె ముందుగా చేరుకుంటాను. ఆలస్యం కాదు అన్నారు బాబా. శ్యామా ముందుగా గ్వాలియర్ వెళ్లి తరువాత కాశీ వెళ్లవచ్చు అను ఉద్దేశ్యంతో ప్రయాణ సన్నాహమై బాబా అనుమతి కొరకు వెళ్లి బాబాతో నేను గ్వాలియర్ వెళ్లి తరువాత ఉపనయనం పెండ్లి చూచుకొని మీరు అనుమతిస్తే కాశీ, గయ యాత్ర చేసి వస్తాను.

అని ప్రార్థించాడు. సరే అలాగే వెళ్లి పుణ్యక్షేత్రాలు దర్శించుకో అని అనుజ్ఞ ఇచ్చారు బాబా. వెంటనే బండి ఎక్కి గోపర్‌గాం వెళ్లి అప్పాకోతేను కలుసుకున్నాడు. కాశీ యాత్ర గురించి చెప్పి నేను వెళుతున్నాను. నీకు వీలయిన వచ్చెదవా అని అడుగగా అంతకంటెనాకు భాగ్యమేముంది. నీలాంటి మంచి స్నేహితునితో యాత్రలు చేసే సదవాకాశం దొరకి నందుకు చాలా ఆనందముగా నున్నది అని ఇద్దరు ప్రయాణానికి సిద్ధ మయ్యారు. వారిద్దరు నాగపూర్‌వెళ్ళి అచ్చటి శుభకార్యమును ముగించు కొని తరువాత గ్వాలియర్ వెళ్లి వివాహానికి హాజరయ్యారు. అక్కడ నుండి శ్యామా కాశీ చేరాడు.

శ్యామా అప్పాకోతే గ్వాలియర్ నుండి మధురకు వెళ్లారు. తరువాత ప్రయాగ చేరారు. అక్కడ తీర్థస్నానాలు దర్శనాలు ముగించుకొని శ్రీరామ నవమినాటికి అయోధ్యచేరారు. అయోధ్యలో 21రోజులు వుండి తరువాత కాశీ వెళ్లారు. అక్కడ వారు రెండు నెలలు గడిపారు. శ్రీమత్ జఠామున్‌కు అక్కడ వారిని అన్ని ఏర్పాట్లు చూచారు. తరువాత గయ వెళ్ళారు. అక్కడ ప్లేగువ్యాధి ఉన్నదని భయపడుతూ గయ చేరారు. ఒక ధర్మసత్ర ములో విశ్రమించారు. ఉదయాన్నే గయ పాండ్యా వారిని ఇంటికి రమ్మనమని ఆహ్వానించాడు. ప్లేగు వ్యాధి ఉన్నదన్నారు అని అడుగగా భయపడవలదు ఆప్రాంతమునలేదు అని వారిని ఇంటికి తీసుకువెళ్లి ఒక విశాలమైన భవంతిని చూపి అక్కడ ఉండమన్నాడు. ఆ ఇంటికి చేరగానే గోడకున్న బాబా చిత్రపటాన్నిచూచి సంభ్రమాశ్చర్యాలకు గుర య్యారు. మేము ఎంత దూరములో నున్నా మమ్ములను కాపాడుతున్నావా అనియు కాశీ ప్రయాగలు దర్శించుకొనివచ్చి శ్యామా కన్న ముందే నేను గయ చేరుకుంటాను అని బాబా చెప్పిన మాటలు జ్ఞప్తికి వచ్చి నమ్రతతో పఠానికి నమస్కరించుకున్నారు కన్నులు చెమర్చాయి. బాబా మాటలు ఎంత సత్యమయ్యాయో సుస్పష్టమయింది. కాసేపటికి శ్యామా తేరుకొని గయ వ్యక్తి వైపు చూస్తూ బాబా పటము నీకెలా లభించింది అని అడిగాడు.గయవ్యక్తికి 12సం॥ క్రితము జరిగిన అద్భుతసంఘటన గుర్తుకు వచ్చింది. అతని వద్ద 300 మంది పనివారుమన్మాడ్, పుణతంబేలో ఉండి గయకు వచ్చేయాత్రికులకు సదుపాయములు చూచేవారు. యాత్రికుల అవసరాలుచూడటం గయవ్యక్తి పని అతడు

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

పావనసాయి, లీలలు విని ఆ మహాత్ముని ఆశీస్సులు పొందాలని షిరిడీ వెళ్లి బాబా పాదాలకు నమస్కరించి తమ చిత్రపటము ఒకటి కావాలని అడుగగా ఆ చిత్రపటాన్ని బాబా అనుమతితో శ్యామా చేత నాకు ఇప్పించి నారు. ఇది జరిగి 12 సం॥లయినవి. అని గయ వ్యక్తి చెప్పిన, ఆ చిత్రపటమును ఇచ్చిన శ్యామాను చూచి ఒకరినొకరు పరస్పరము గుర్తించుకున్నారు. శ్యామా గయలో దేవతలందరకు శాస్త్రోక్తముగా పూజలు జరిపినారు. చివరకు పితృదేవతలకు పిండప్రదానము కూడా జరిపించి బ్రాహ్మణులకు భోజనాలు పెట్టించి దక్షిణలు యిచ్చి సంతృప్తి పరచినారు. పండా శ్యామాను రాజలాంఛనాలతో గౌరవించి ఏనుగు అంబారీలో ఊరేగించి గౌరవించినాడు. అలా గయ యాత్ర బాబా అనుజ్ఞతో ఆయన ఆశీర్వాద బలంతో సుఖప్రదంగా సఫలమయింది.

గురుశిష్యులు-భక్తులు

ఒకనాడు బాబా, దాదాను, నానాను, దామాను, ఛందోర్కర్, దాస్‌గుణ్ మహల్సాపతి మొదలగు భక్తులనందరను పిలచి ఒక్కొక్కరితో నీవెవరివో తెలుసా అని అందరిని విడివిడిగా అడిగినాడు. అందరు తమ శిష్యులమే అని సమాధానమిచ్చారు. ఛీ,ఛీ, ఈ పదాన్ని మీరు ఉపయోగించకండి. ఈ జగత్తులో నాకు శిష్యులు లేరు. భక్తులు కోట్ల మందిగలరు. మీరందరు నా భక్తులు. భక్తులకు శిష్యునకు చాలా భేదముంది. అది మీరు గుర్తించడం లేదు. ఎవరైనా భక్తులు కావచ్చును గాని శిష్యులు కాలేరు. భగవంతుని ఆజ్ఞ తప్ప నాకు వేరు లేదు అని ఆజ్ఞను శిరసా వహించువాడే శిష్యుడు "నీవే తప్ప ఇతః పరంబెరుగ" అని నా నీడను అనుసరించువాడే నా శిష్యుడు. భక్తుడు ఎక్కడ నుండి ప్రార్థించినా సరిపోతుంది. కాని శిష్యుడు గురువు వెన్నంటి నీడవలె అనుక్షణము సంచరించువాడే శిష్యుడు. శిష్యుడనగా రెండు ప్రాణములు ఒక్కటిగా నుండువాడు. లోకంలో కోటానుకోట్ల భక్తులుంటారుగాని శిష్యులు ఉండరు అని వివరిం చారు బాబా. అక్కడున్న శ్యామ్ చాలా బాధపడ్డాడు. నీ పాద సేవ తప్ప నాకు అన్యము లేదే అని వాపోయాడు. బాబాలోనికి వెళ్లి శ్యామ్‌ను పిలచాడు. "ఈ జగత్తులో నీవొక్కడివే నాకు శిష్యుడవు అందరు భక్తులే అన్నాడు బాబా. అప్పుడే శ్యామ్ బాబా పాదాలు పట్టుకొని "నీవే తప్ప: నీవే తప్ప" అని అనుకుంటూ బాబా పాదాల మీద వ్రాలి. ప్రాణాలు

వదిలాడు **శ్యామ్ పోయినప్పుడు మూడు కన్నీటి చుక్కలను వదలినారు బాబా.** మీరెందుకు విచారిస్తున్నారు. సర్వము మీకు తెలుసుకదా అని భక్తులు అడుగగా. **అతడు చేసిన పాపములన్నియు పరిహారమయినాయి. ఏదో ఇంకా కొంత యుండుట చేత నా మూడుచుక్కల కన్నీటితో పూర్తి చేశాను అన్నారు బాబా.** ఆయన ప్రతిచర్య భక్తులనుద్ధరించుటకే అన్యము కాదు.

వాడలు - మూడు

హరి వినాయక్ సాఠె అనుభక్తుడు బాబా మొదట షిరిడీ వచ్చి ధ్యానము చేసుకున్న వేపచెట్టున్న ప్రాంతమును కొని ఒక పెద్ద గృహమును నిర్మించినాడు. అప్పటిలో షిరిడీ వచ్చిన యాత్రికులకు ఇదియే వసతి గృహము. ఇదియే మొదటి వాడ. దీనినే "సాఠెవాడ" అంటారు. సమాధి మందిరమునకు గురుస్థానమునకు మధ్యలో నున్నది.

WWW.MOHANPUBLICATIONS.COM

కాకాసాహెబ్ దీక్షిత్ 1910లో పునాది వేసి ఒక భవనమును నిర్మించాడు. 1911 సం॥లు శ్రీరామనవమినాడు గృహ ప్రవేశం జరిగింది. ఇదే "దీక్షిత్‌వాడ" దీనిని సంస్థానమువారు "టీ" స్టాలుగా ఉపయోగించియున్నారు.

నాగపూర్ నివాసియగు శ్రీమాన్ బాపూసాహెబ్ బూటీకి స్వప్నములో ఒకవాడను మందిరముతో సహానిర్మించుము అని కలగాంచెను. అదే సమయాన శ్యామా కూడా అదే కల గాంచెను. వెంటనే బాబా ఆమోదము పొంది భవనమును నిర్మిస్తూ మధ్య హాలులో మురళీధరుని విగ్రహం ప్రతిష్ఠించాలని ఆలోచన కలిగి బాబాకు చెప్పగా దేవాలయము పూర్తి కాగానే నేను అచ్చట నివసించుటకు వచ్చెదను. మనమందరము అచ్చట ఆనందముగా కలసి మెలసి యుండవచ్చును అని చెప్పినారు బాబా. ఆఖరి క్షణాన నన్ను రాతి మందిరములో నుంచండి అని సమాధి చెందినాడు. మురళీధరుని విగ్రహము ప్రతిష్ఠించు ప్రదేశంలో బాబా సమాధి చేయబడినది. దీనినే "బూటీవాడ" అంటారు.

ఇప్పుడు పాలరాతి విగ్రహమును వెండి సింహాసనముపై ఆసీనుని చేసి సమాధి వెనుక నుంచినారు.బాబాసమాధి వెనుక "శ్యామారావు జయకర్" అను చిత్రకారుని చేత వేయించిన నిలువెత్తు ద్వారకామాయి

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

చిత్తరువును ఉంచినారు. సాయి విగ్రహము మనము దర్శించినంతనే కరుణ రసము మనపై జాలువారునట్లుండెను. ఏ ప్రక్కనుండి చూచినను జీవము తొణికిసలాడి మనల దీవించునట్లుండును. బ్రహ్మవర్చస్సుతో ఆయన రూపు మన హృదయమున హత్తుకొనును. విగ్రహమునకు ఛత్రము అమర్చబడినది. ఇరుప్రక్కల దీపములున్నవి. రాత్రి వేళ విగ్రహమునకు సమాధికి కలిపి దోమ తెర వేయుదురు. నాలుగు వేళల హారతులనిత్తురు. బాబా దేహ ధారిగా నున్నప్పుడే శ్రీసాయి సత్యవ్రతమును 1909లో ప్రారంభించినారు.

బాబా మసీదులో ఒకనాడు చావడిలో ఒకనాడు నిదురించేవారు. 1910 సం॥ డిశంబరు 10వ తేదీ నుండి చావడిలో భక్తులు పూజలు హారతులివ్వ మొదలుపెట్టినారు. భక్తులందరు గుమిగూడి భజనలు చేసేవారు. కొందరు తాళాలు, చిరతలు, మృదంగములు, కంజీరా మొదలగు వాయిద్యములు మ్రోగిస్తూ భజనలు చేసేవారు. తోరణాలతో మసీదు అంతా అలంకరించేవారు. కొందరు పల్లకిని అలంకరించేవారు. చుట్టూ దేదీప్యమానంగా దీపములు వెలిగించేవారు. చావడి నుండి మసీదు వరకు ఉత్సవము జరిగేది.



శ్రీ షిర్డీ సాయిలీలామృతం

ఇరవైనాల్గవ అధ్యాయము

1. జెండాలు : గోపాలరావు, అన్నా,
   జెండాలను ద్వారకామయికి ఇరుప్రక్కల కట్టించుట
2. బాబా లీలలు : జీవిత నౌకకు దిక్సూచి వంటివి.
3. మేకల కథ : గత జన్మల చరిత్ర
4. వీరభద్రప్పగత జన్మ : గత జన్మ విరోధాలు పాము, కప్ప.
5. సాయి సచ్చరిత్ర : అద్వైత సిద్ధికి మార్గ దర్శకం.

WWW.MOHANPUBLICATIONS.COM

జెండాలు

గోపాలరావు గూండీ అను ఇన్‌స్పెక్టరుకు దాము అన్నా అనే భక్తునకు సంతానము లేదు. వీరిద్దరు అనేక పూజలు వ్రతాలు చేసినారు. అనేక తీర్థాలు సేవించారు. ఫలితము కనుపించలేదు. సంతానము కలుగలేదు. చింతాక్రాంతులై బాబా సన్నిధి చేరి సంతానము కొరకు వేడుకున్నారు. వారి దీన స్థితిని అర్థము చేసుకొని కరుణించి దయాళులై వారిద్దరి చేత రెండు జెండాలను తెప్పించి ఉత్సవములో ఊరేగించి తదనంతరము ద్వారకామయి ఇరుప్రక్కల ఆ జెండాలను ఎగురవేయించినారు. బీదలకు అన్నదానము చేయించినారు. ఇప్పటికి ఈ పద్ధతి సక్రమముగా జరుపబడుచున్నది. వారిద్దరకు సంతానము కలిగి సంతసించినారు. పావనసాయి పాదాలకు నమస్కరించినారు.

బాబాలీలలు

బాబా కథలు జీవిత నౌకకు దిక్సూచిలాంటివి. సముద్ర మధ్యములో నున్న నావలు సముద్ర గర్భములో కొండలు, రాళ్లు దిబ్బలు తగులకుండా

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

మార్గము తప్పకుండా ఒడ్డునున్న "లైట్‌హౌస్" సహాయముతో గమ్యము చేరును. అలా సంసారసాగరమును దరి చేరుటకు సాయిలీలలు, కథలు మనకు మార్గదర్శకములు. ఆ కథలలోని సారాంశము మన జీవిత గమ్యానికి సోపానాలు. ఆ కథలలో మనజీవిత సంఘటనలకు పరిహార మార్గము గోచరమగును. మనస్సు ప్రశాంతత చిక్కును. సాధువుల, యోగీశ్వరుల, సద్గురువుల చరిత్రలు వారి లీలలు మనకు ఏదో తెలియని అనుభూతిని కలిగించి మనచాంచల్యము నశించి ఇంద్రియ నిగ్రహమేర్పడును. అహంకారము నశించి సమత్వమేర్పడును. పాపములు పటాపంచలగును. పూర్వ జన్మ వాసనలు కొంత నశించును. ఇదియే మోక్షమునకు సులభ మార్గము. కృతయుగములో నిశ్చలమనస్సు. త్రేతాయుగములో యాగములు, ద్వాపరయుగములో పూజలు, కలియుగములో భగవన్నామ సంకీర్తన ఇవియే మోక్షమునకు సులభతరమార్గములు, యోగాలు, యాగాల కంటే సులభతర మార్గము. ధ్యానము, దమము కంటె **అతి సులభతరమైనది నామసంకీర్తన. ఇది సర్వులు సులభముగా ఆచరించ వీలయినది.** చదువుట, కీర్తించుట, వినుట ఇవి ఎటువంటివారైనను సులభముగా ఆచరించ యోగ్యమైనవి.

మేకల కథ

ప్రతి నిత్యము లెండీకి వెళ్లి తిరిగి మసీదుకు వస్తున్న దారిలో మేకల మందలు కనుపిస్తే అందుండి ఒకటి రెండు మేకలను ఎన్నుకొని వాటిని కొని కొండాజీకి అప్పగించి జాగ్రత్తగా పెంచమని చెప్పేవాడు. ఒకసారి మంద నుండి రెండు మేకలను చేరదీసి వాటికి రు32 లనిచ్చి కొన్నారు. నాలుగైదు రూపాయల ఖరీదు చేయు మేకలను ఇంత పెచ్చు ఖరీదుకు కొన్నారేమి అని తాత్యా, మాధవరావు ఇతర భక్తులు ఆశ్చర్యపోయారు. తాత్యా, శ్యామా, బాబా దగ్గరచేరి ఇదేమి బాబా ఇంత జాలి కరుణకు అర్థం పర్థం లేదా నాలుగు రూపాయిలకు ఇచ్చు మేకలను రు32 లను ఇచ్చికొన్నారేమి. ఏమి నీ ఉద్దేశం అని అడిగినారు. డబ్బులు దాచుకొని నేనేమి చేయాలి అని అంటూ ముందు మీరు శేరు ధాన్యం కొని మేకలకు పెట్టి కడుపు నింపండి తృప్తిగా తిన్న తరువాత వాటిని యజమానికి ఇచ్చివేయండి అని చెప్పారు బాబా. బాబా శ్యామాకు తాత్యాకు మేకల పూర్వ జన్మవృత్తాంతం ఇలా చెప్పాడు. ఈ రెండు పూర్వజన్మలో

దుర్లభమైన నరజన్మనెత్తాయి. అప్పుడు వారిద్దరు నాతో కలసి యుండేవారు. వీరిద్దరు స్వయాన అన్నదమ్ములు. ఒకరి కంటే ఒకరికి పడదు. ఎప్పుడూ దెబ్బలాడుకొనుచుండేవారు. ఒకరి నొకరు ద్వేషించుకొని చంపుకొన్నారు. ఈ జన్మలో మేకలయ్యారు. వీరిద్దరు మొదటిలో సఖ్యతగానే యుండేవారు. అన్న మహాసోమరి. తమ్ముడు కష్టజీవి. తమ్ముడు శ్రమించి శ్రీమంతుడయ్యాడు. తమ్ముని ఉన్నత స్థితిని చూచి ఈర్ష్యతో తమ్మునిచంపి ఆస్థి పొందాలని తలంచాడు. వారిద్దరు భద్ద శత్రువులయ్యారు. ఒకదుర్దినాన ఒకరి నొకరు పొడుచుకొని, ఇద్దరు మరణించారు. వారి కర్మవశాన మేకలుగా పుట్టారు. వారిని చూడగానే అయ్యోపాపం అనిపించి వారి పూర్వజన్మ గుర్తుకువచ్చి వారికి కాస్త విశ్రాంతిని, శాంతిని ఇవ్వాలనిపించింది. అందుకే ఇలా చేశాను. అది వారి కర్మ సంస్కారము. ఎవరి ప్రారబ్దాన్ని వారు అనుభవించక తప్పదు. పైగా నాసహవాసంలో ఉన్నారు కావున నాధర్మానుసారం కొంత కాలమైనా విశ్రాంతినిచ్చి సుఖపెట్టాను. మరి వారికర్మలను వారు అనుభవించాలి కాబట్టి మరల మందలో వదలివేశాను అని శలవిచ్చారు బాబా.

ఏ జన్మలోనైనా తనను పూజించిన వారిని గాని తన సహచర్యములో జీవించిన వారినిగాని, బాబా ఎప్పుడూ మరచెడి వారు కాదు. వారిని తగు రీతిని ఆదరించేవారు.

వీరభద్రప్ప లోగాజన్మ-పాము-కప్ప

వీరభద్రప్ప గతజన్మ వృత్తాంతమును బాబా స్వయముగా వివరించారు. నేను ఒకరోజు ఉదయం 8గంటలకు కాలకృత్యాలు తీర్చుకుని వాహ్యాళికి బయలుదేరి అలా చాలా దూరం నడిచాను. అలసట వచ్చింది. "రహతానది" ఒడ్డుకు చేరాను. ఆ నది రెండు తీరాలునంటి ఉధృతంగా ప్రవహిస్తున్నది. అందు స్నానమాచరించాను. ఆ చెట్ల చల్లగాలికి అక్కడే కాసేపు విశ్రమించాను. హుక్కాను తీసి శుభ్రం చేసి వెలిగించాను. ఇంతలో డర్, డర్ అనే కప్పగొంతు శబ్దం వినిపించింది. అదే బాటన ఒక బాటసారి వెళుతూ నన్ను చూచి ఆగి నమస్కారం చేసి నా ప్రక్కన కూర్చున్నాడు. మీరు చాలాదూరం నడచి వచ్చినట్లున్నారు. మరల మీరు మసీదుకు చేరు సరికి ఎండ తీవ్రత ఎక్కువవుతుంది. దగ్గరలో మా ఇల్లు ఉంది. మీరు వచ్చి బాక్రీలు రెండు తీసుకొని మా యింట కాసేపు

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

విశ్రమించి ఎండ తగ్గిన తరువాత నెమ్మదిగా వెళ్లవచ్చు అని వినయ విధేయతతో ప్రార్థించాడు. మరల కప్ప శబ్దం బెకబెకమని పెద్దగా వినిపించింది. "అదేమి ఆకప్ప అంత పెద్దగా అరుస్తుంది". అని అడిగాడు బాటసారి ఆ ప్రదేశమునకు వెళ్ళాడు. ఒక కప్పపాము నోట చిక్కి ప్రాణభీతితో అరుస్తున్నది. "కాసేపటిలో కప్ప ప్రాణాలు విడవబోతున్నది బాబా" అని అరచాడు బాటసారి. నేను ఇక్కడఉండగా అది జరుగ నీయను. నేను బాబాను అనగా తండ్రి వంటి వాడను. గత జన్మలో నీ ప్రాణములు కాపాడదెనని అభయమిచ్చి యున్నాను. లేచి అక్కడకు వెళ్లి కప్పను మ్రింగబోవు పామునుచూచి గర్జిస్తూ వీరభద్రప్పా నీ జన్మలు మారినను నీద్వేషమును మరచిపోలేదా? నీకు సిగ్గులేదా ఇకనైనా శాంతించు చెన్న బసవప్పను హింసించకు వదలిపెట్టుము అని అనగానే పాము కప్పను వదలినది కప్ప బ్రతకు జీవుడా అని ఎగిరి నేలపై పరు గిడింది. ఈ వింతను చూచిన బాటసారి ఇది ఏమి బాబా వాటిని పేరు పెట్టి పిలచి మందలించినారు. ఆ వింత ఏమి అడుగగా బాబా ఇలా వారి గత జన్మల గురించి చెప్పినారు.

ఒకప్పుడు నేనొక గ్రామములో ఉండేవాడిని. అక్కడకు కొద్ది దూర ములో ఒక శివాలయము గలదు. ఆ ఆలయము శిధిలావస్థలో నున్నది. కాని ప్రసిద్ధి గల దేవాలయము.ఆదేవాలయ పునరుద్ధరణకు గ్రామస్తు లందరుకలసి చందాల రూపంలో చాలాధనం వసూలుచేసిరి. ఆ గ్రామ ములో పెద్దమాటకారి అయిన ఒకవ్యక్తిని ధర్మకర్తగా ఎన్నుకొనిరి. దేవాలయ పునరుద్ధరణ కొరకు ధనమంతయు వారికి ఇచ్చిరి. వారు వసూలు చేసిన ధనమంతయు ఖర్చు అయినది. కాని గుడి పనిమాత్రము కాలేదు. అతడు పరమలోభి పిసినారి. అగుటచే తప్పులెక్కలు చూపించి నాడు. మరల గ్రామములో డబ్బు వసూలు చేసి ఇచ్చిరి. ఆ ధనమునకు పనిపూర్తి కాకుండగానే ఖర్చు చూపించినాడు. పనులు పూర్తికాలేదు. భగవంతుడు ఒకనాడు అతని భార్య కలలో కనుపించి ఆలయ శిఖరం పనిపూర్తి చేయించండి **నీవు పెట్టిన ఖర్చుకు వంద రెట్లు ఆ నీలకంఠుడు మరల నీకు యిస్తాడు** అని చెప్పి అంతర్ధానమైనాడు. ఆమె మేల్కొని జరిగిన విషయమునంతయు తన భర్తకు వివరముగా చెప్పిన. ఆతడు నమ్మలేదు పైగా అపహాస్యము చేసి చులకనగా మాట్లాడినాడు.

ఆ దేవుడు నా కలలోకివచ్చి నాకు చెప్పవచ్చుగదా? అని పరిహశిం చాడు. ఆమెకు కలలో మరల కనుపించి అమ్మా నీ వద్ద నీదంటూ ఏ మాత్రం ఉన్నా అది మనస్ఫూర్తిగా సమర్పించు బలవంతం ఏమి లేదు. బలవంతంగా యిచ్చినా భగవంతుడు స్వీకరించడు అని చెప్పాడు. ఆమె వెంటనే తన పుట్టినింటివారు ఇచ్చిన ఆభరణములను అమ్మి భగవంతు నికి సమర్పించాలని నిర్ణయించుకొని భర్తతో చెప్పింది. నీ ఆభరణము లకు వెలకట్టి నేనే యిచ్చెదను అని ఒక వెయ్యి రూపాయలు వచ్చునని చెప్పి ఆ వేయిరూపాయిలకు తనవద్ద తాకట్టు పెట్టిన "దుబాకీ" ఒక పేదరాలి పనికిరాని భూమిని, తన భార్య ద్వారా పూజారికి అర్పించారు. అతడు బార్య ఆస్థికి, భగవంతుని ఆస్థికి లోభించిన పరమలోభి. స్త్రీ ధనాన్ని ఆశించిన పరమ నిక్రుష్ఠుడు. కొంతకాలము తరువాత పెద్ద పెనుతుఫాను వచ్చి ఆ లోభి యిల్లు నేలమట్టమయింది. అతడు ఆతని భార్య, దుబాకి అందరు మరణించారు. కాని భగవంతునికి అర్పించిన పొలము మాత్రము స్థిరముగా నున్నది. ఇంకను సస్యశ్యామలమయినది.

ఆ షావుకారు (లోభి) ఒక బ్రాహ్మణ ఇంట జన్మించాడు. అతని పేరు వీరభద్రప్ప. అతని భార్య పూజారి ఇంట జన్మించింది. ఆమెకు గౌరి అని నామకరణం చేశారు. "దుబాకీ" అను పొలముగల స్త్రీ గురు వుల ఇంట్లో మగవానిగా జన్మించింది. ఆతనిపేరు చెన్న బసవప్ప. కాలక్రమేణ అందరు పెద్దవారయి యౌవ్వనవంతులయ్యారు. వీరభద్రప్ప బ్రాహ్మణుడైన పేదవారి ఇంట జన్మించుటచే ధనార్జన నిమిత్తం గ్రామాలు తిరుగుతూ గౌరివున్న ఊర బిక్షాటన చేయుచూ బ్రతుకుతున్నాడు. గుడి పూజారి "మహాదేవ్" నా భక్తుడు. గౌరి కూడా తండ్రితో వచ్చి నన్ను సేవిస్తూ ఉండేది. గౌరికి యవ్వన వయసు వచ్చుటచే వరునికై వెతుకుతూ నా సలహాకు వచ్చినాడు. వీరభద్రప్ప అను బ్రాహ్మణ బాలుడు భిక్షాటన చేయుచున్నాడు. ఆ బాలునికి నీ కుమార్తెనిచ్చి వివాహము జరిపించమని చెప్పినాను. అలాగే వారిద్దరి వివాహము జరిగినది. వారిద్దరు నా భక్తు లయినారు. కాలక్రమేణా ధరలు పూర్తిగా పెరిగాయి. గతంలో పూజారి పేర వ్రాసిన పొలము లక్ష రూపాయలకు అమ్మకము జరిగినది. దేవుడు చెప్పిన ప్రకారము ఒకప్పుడు వెయ్యి రూపాయలు చేసిన భూమి 100 రెట్లు పెరిగి లక్షరూపాయలు ప్రతిఫలము వచ్చినది. ఆ డబ్బును ఎవరు తీసుకోవాలి గుడికి ఎంత ఖర్చు చేయాలి. అను మీమాంస బయలుదేరి

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

తగవులకు సిద్ధమయ్యారు. నాసలహాకు వచ్చారు. న్యాయాన్ని అర్థించారు. ఆస్థిదేవునిది ఆ దేవుని పూజ చేయునది పూజారి. ఆయనకు కుమారులు లేరు కావున ఆయన కుమార్తెయైన గౌరికి ఈ ఆస్థి చెందుతుంది అని తీర్పునిచ్చాను. వీరభద్రప్ప డబ్బు కొరకై తన భార్యను తిట్టి కొట్ట నారంభించాడు. ఆమె భయపడి నన్ను ఆశ్రయించింది. అమ్మా నీకెలాంటి భయము లేదు. నీవు ఎన్ని సముద్రాల అవతల ఎంత దూరాన ఉన్నా నిన్ను రక్షించుకుంటాను అని అభయహస్తమిచ్చి ఆశీర్వదించాను. ఒకనాడు భగవంతుడు ఆమెకు స్వప్న దర్శనమిచ్చి ధనమంతయు నీదే చెన్న బసవప్ప సలహాతో దేవాలయ మరమ్మత్తులు నిర్వహించండి. ఇతర సలహాల కొరకు మసీదులో నున్న నన్ను సంప్రదించండి అని చెప్పాడు. వీరభద్రప్పకు ఈ సొమ్ముపై ఎలాంటి అధికారము లేదు అని చెప్పగా నా భార్య సొమ్ముపై నాకు అధికారము గలదు అని తలంచి ఉగ్రుడైన వీరభద్రప్ప బసవప్పను ముక్కలు ముక్కలుగా నరికిపారవేస్తానంటూ బసవప్పను వెంబడించాడు. చెన్నబసవప్ప భయభ్రాంతుడై నా పాదాల నాశ్రయించి రక్షణకోరాడు. నీప్రాణాలను కాపాడుతాను అని వాగ్దానము చేసి అభయహస్తమిచ్చాను. బసవప్పను అతని బారి నుండి కాపాడినాను.

కాలగమనంలో వాళ్లిద్దరూ మరణించారు. వీరభద్రప్ప పాముగాను. చెన్నబసవప్ప కప్పగాను జన్మించారు. గత జన్మ క్రోధమును వీడక కప్పగా పుట్టిన బసవప్పను చంపబోసాగాడు. నా ఆశీర్వాద బలముచే రక్షించబడ్డాడు అని బాబా కప్ప, పాము యొక్క జన్మల వృత్తాంతమును వివరించారు.

గజేంద్రుని మొర విన్న విష్ణుమూర్తి శంఖు, చక్రములగాని ఆ యుధ ములగాని చేపట్టక పరివారమునకు తెలుపక, ప్రక్కనున్న లక్ష్మితో నయిన చెప్పక ఉన్నవాడు ఉన్నట్లు వచ్చి గజేంద్రుని రక్షించిన విధముగా బాబా కప్ప ఆవేదన చెవిని పడగానే పాము నోటనున్న బసవప్పకు ఒక్కగర్జనతో ప్రాణరక్షణ గావించిన కరుణా సముద్రుడు మనపావన సాయి. ఆర్తుల పాలిటి ఆర్తత్రాణపరాయణుడు. నీవు ఎంత దూరాన ఉన్నా రక్షణ నా కర్తవ్యం అన్న వాగ్దానాన్ని నిలుపుకొనుటకు ముందుగా వాహ్యాళికని ఆ ప్రదేశమునకు వెళ్లి కప్ప రూపములో నున్న బసవప్పను కాపాడిన కర్తవ్యపాలకుడు కరుణాసముద్రుడు, మనపావనసాయి. గత జన్మ పాప

పుణ్యాలు వాటి నుండి సంక్రమించిన ప్రతిఫలాలు, ద్వేషాలు, క్రోధాలు, ఋణాలు అవితీరు వరకు మన జన్మ జన్మలనంటి యుం టాయి. వాటిని తప్పించుకొననెవరి తరముకాదు. అవి అనుభవించి తీరవలసి నదే. ఆఖర్మల నిష్కృతి ఈఒక్క నరజన్మలోనే సాధింపవీల గును. అందుకే నరజన్మ ఉత్తమమైనదంటారు.

లోభిగా జీవించినవాడు మరుజన్మలో భిక్షావృత్తిచే జీవింపవలసి వచ్చినదని ధృవపరుపబడినది. భగవంతునికి భక్తితో అర్పించినది. శాశ్వితముగా నుండును. ఒకటికి నూరింతలు ప్రతిఫలాలిచ్చును అని ధృడమగుచున్నది. బాబా వేదవేదాంగములలోని సారమును సునిసిత ముగా వివరించి నాడు.

ఎవరి ఖర్మలు వారే అనుభవించక తప్పదు. శారీరకముగా గాని, మానసికముగా గాని, ఆర్థిక పరముగాగాని ఎవరికి ఋణగ్రస్తులము కాకూడదు. ప్రతిఫలము లేక యితరులచే పనులు చేయించుకొనుట మానసికముగా యితరులను మాటలచేతగాని, చేతల ద్వారాగాని, ఏ జీవిని హింసించరాదు. శతృత్వము వచ్చిన వారితో సామరస్య ధోరణితో సఖ్యత నెరపు కొనవలెను గాని కయ్యానికి కాలు దువ్వి పెంచుకొనరాదు. ఇవన్నియు ఖర్మఫలములై అంటిపెట్టి బాధించును.

శ్రీసాయి సచ్చరిత్ర ప్రాశస్త్యము

శ్రీసాయి సచ్చరిత్ర సజ్జనులను దుర్జనులను సంసార సాగరము నుండిదాటించగల పరమ పవిత్ర గ్రంథమిది. సాయి చరిత్ర భక్తులంద రకు వేదము లాంటిది. ఈ సాయిభాగవతం. ఖురాన్, బైబిలు, మొదలగు మతగ్రంథముల కోవకుచెందిన మతగ్రంథము కాదు. ఇది సర్వమతముల సారము. సర్వజనులకు ఆచరణ యోగ్యమైనదీ సాయి పావనచరితము. ఇందు ఏ మతమును గూర్చి విమర్శించలేదు. దేనిని పొగడలేదు. అన్ని మతముల సారాంశమే. ఈ సాయిసచ్చరిత్ర ప్రాశస్త్యము. పురాణాలు ఇతిహాసాలలోని గీతలోని సారాంశమంతా ఈ సచ్చరిత్రలో నిక్షిప్తమై ఉన్నది. పామరులకు సైతము అర్థమగురీతిని నీతి, ధర్మ, ఆధ్యాత్మిక, వేదాంత, రహస్యమైన విషయాలన్నీ ఇందు వివరింపబడినవి. ఈ గ్రంధాన్ని మరాఠీలో "పోదీ" అంటారు. మానవుడు సంసార జీవితమున కర్మలను ధర్మమార్గమున ఆచరిస్తూ భగవంతుని యందు భక్తి ప్రపత్తి

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

కల్గి నిష్కామత్వాన్ని సాధించి, అద్వైత స్థితి పొందాలని భగవంతునిలో ఐక్యత సాధించాలనేది సాయి పావనచరిత్ర యొక్క పరమోద్దేశం. సంసార లంపటమున చిక్కుకొని నిరంతరము కోర్కెల తీర్చుకొనుటకు ఆరాట పడుచూ ఊబిలోపడి అనేక జన్మల నెత్తుచూ చస్తూ ఉండే జీవులకు తరుణోపాయము కల్పించగల సంకల్పమే పావనచరితసాయి సచ్చరిత్ర ముఖ్యోద్దేశము. సాయిసచ్చరిత్రయొక్క ప్రధానలక్ష్యం అద్వైత సిద్ధిపొందుటయే.

అద్వైత సిద్ధిని పొందుటకు సులభ మార్గము గురువు నాశ్రయించుటయే. సద్గురువు ద్వారా నీకు అన్ని స్థితులు కరతలామలకం అవుతాయి. సద్గురువు ద్వారా నీవు దైవత్వాన్ని పొందుతావు. సద్గురువు నుండీ బ్రహ్మాండంలోని బ్రహ్మత్వం ప్రాప్తిస్తుంది. సద్గురువు సాంగత్యం గంగా జలం లాంటిది. మలినాలను కడిగివేసి శుద్ధి చేస్తుంది. అటువంటి సద్గురువే శ్రీసాయిబాబా. ఆ సద్గురు నామం మాకు పవిత్రవేదం. **సాయి సమర్థ అనేది మంత్రం.** అదే మాకు యంత్రం తంత్రం. బాబాను ఏ రూపంలో కొలిస్తే ఆ రూపంలో దర్శనమిస్తాడు. భక్తులు బాబాను ఏ రూపంలో భావించుకొని సేవించి పూజిస్తారో భక్తులకు అదే రూపంలో దర్శన మిచ్చి వారి కోర్కెలను తీరుస్తాడు. భక్తులు వారికి నానావిధములైన సేవలు చేస్తూ ఆనందిస్తారు. కొందరు భక్తులు ఛత్రచామరాలు వీస్తారు. కొందరు కీర్తిస్తుంటారు. మరికొందరు పాటకు అనుగుణముగా లయ బద్దంగా నృత్యం చేస్తూ ఉంటారు. కొందరు కాళ్ళు వత్తుతుంటే కొందరు కాళ్లు చేతులు కడిగి తుడిచి కస్తూరి చందనములు పూసి అగరువత్తులు వెలిగించి ధూపదీపములు వేసి నివేదనలు చేసెదరు. కొందరు నవవిధ పూజలు షోడశోపచారములతో బాబాను సంతృప్తికరముగా అంతఃకరణ శుద్ధిగా బాబాను కొలిచేదరు. వారికి తరతమ భేదముండేది కాదు. వారి దృష్టిలో అందరు సమానులే . సాధువులను సజ్జనులను, దుష్ఠులను సమానదృష్టితో చూచేవారు. భక్తులు చేయు సేవలకు సంతృప్తి చెందే వారు. దుష్టులను సన్మార్గములో నడిపించుటకు సకల ప్రయత్నములు చేసి వారిని సన్మార్గులుగా తీర్చిదిద్ది సంతృప్తి చెందేవారు బాబా. **బాబానామస్మరణ చేసినంత మాత్రాన ఇక్కట్లు తొలుగుతాయి.** కోర్కెలు తీరుతాయి. చరిత్ర గానంచేసిన వారికి నా లీలలు అనుక్షణం స్మరించు

వారికి చరిత్ర పారాయణ చేయు వారికి విను వారికి ఎలాంటి ఈతి బాధలు కలుగవు. **సర్వము నాకే అర్పించి అన్యధా తలంచక నన్నే స్మరించువారికి నేను ఎల్లవేళల రక్షించి కాపాడుకుంటాను.** సంసార సాగరమును అవలీలగా దాటించగలను. షోడశోపచార పూజలతో నన్ను పూజించనవసరము లేదు. ఆ పూజలు నేను కావాలని కోరుకోను. పాదాలు స్పృశించి అంతరంగ శుద్ధిగా తలిస్తేచాలు. వారి మనో చింతలు తీరుతాయి. సర్వప్రాణ కోటిలోను సర్వభూతాలలోను నేను నిండి యున్నాను. **నేను లేనిది ఏది లేదు. సర్వము నా అధీనమే.** మీరు ఏ దేశములో ఎంత దూరములోనున్నను నాకు అంతయు విదితమే. సర్వము నేనే చూచుకుంటాను. రక్షించి కాపాడుకుంటాను. ఈ భౌతిక ప్రపంచము నుండి తరింప చేస్తాను. మార్గము చూపి దరిజేర్చుతాను.

నా భక్తుల ఇండ్లలో లేమి అన్నమాట పొడసూపరాదు. కూడు, గుడ్డకు కరువుండదు. సంతోషాలతో ఆనందిస్తారు. నీ విద్యుక్త ధర్మాన్ని మీరు ఆచరించండి. వాటిని మరువకండి. విడువకండి. జాగ్రత, సుషిప్త, నిద్రావస్తలలోను నిశ్చల భక్తితో నన్ను స్మరించండి. **సర్వము మీకు లభ్యమవుతాయి.** ప్రాపంచిక మాయామోహాలు మీదరిచేరవు. మిమ్ముల ప్రలోభపెట్టవు. నిశ్చల చిత్తుడవైన మిమ్ము దరిచేర భయపడుతాయి. **మీరు పరోపకారులు కండి.** ఉపకారము చేయ ప్రయత్నించండి. ఉపకారము చేయు శక్తి లేకున్నను తొలగిపొండి. **అపకారము మాత్రము చేయకండి.** కీడు తలపెట్టకండి. శ్రీసాయి చరిత్ర సముద్రమంత లోతైనది. ఆకాశమంత విశాలమైనది. వాటిలో సమృద్ధమైన భక్తి జ్ఞానమున్నది. కావలసిన వారికి కావలసినంత దొరకుతుంది. శాంతియే వారి భూషణం. బాబా వారి మనసు అద్దమంత స్వచ్ఛమైనది. ప్రపంచమంతా మెలకువలోనున్నవారు యోగ నిద్రలో నుండెడివారు. లోకమంత నిద్రలోనున్నవారు మెలకువలో నుండెడివారు. ఆత్మధ్యానమునందే నిరంతరము మునిగి యుండెడివారు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

శ్రీ షిర్డీ సాయిలీలామృతం

ఇరవై అయిదవ అధ్యాయము

1. శ్రీసాయినాధుని సమాధి : విజయ దశమి నాడు
2. సీమోల్లంఘన : దసరా సీమోల్లం ఘనం నాడు బాబా క్రోధావేశం జరిగింది.
3. పాటిల్‌నుతాత్యానురక్షించుట : బాబా ప్రాణత్యాగం చేసి తాత్యాను రక్షించుట
4. సమాధి చెందుటకుముందు: అంత్యక్రియలవివాదం
5. లక్ష్మీ బాయి షిండే : తొమ్మిది రూపాయలు బాబా యిచ్చినారు.
6. ఇటుక రాయి : యోగాసనానికి ఆధారమయినది.
7. 3 దినముల సమాధి : 3 వ దినమున సమాధి నుండి లేచుట

శ్రీసాయినాధుని మహాసమాధి

శ్రీసాయినాధునితో దాదాపు ఏబది సంవత్సరములకు పైగా వారితో సహజీవనం చేసిన వారందరు ధన్యజీవులు. వారందరు సుఖశాంతులతో మహదానందంతో వారి సన్నిధిలో వారి పాదాల చెంత వారి వాత్సల్య దృక్కులనీడలో జీవించిన వారందరు ధన్యత చెంది తరించి యుంటారు. ఆ పవిత్ర మహనీయుని మహా సమాధి క్రీ.శ. 1918వ సం॥ చైత్ర మాసం, దక్షిణాయాణం, శుక్ల పక్షం, విజయ దశమి మంగళవారం నాడు తన దేహాన్ని చాలించారు. అది అతి పవిత్ర దినం. ముస్లిమ్ములకు

మొహరంలో తొమ్మిదవ రోజు వారికది అతి పవిత్ర దినం. ఆ దినమే బుద్ధజయంతి. పగలు 12.30 గంటలయింది. దశమి ఘడియలు ముగిసి ఏకాదశి తిధి ప్రవేశించింది. దసరా పండుగ పర్వదినం. విజయ దశమి ఉత్సవ దినం. అది ముస్లిమ్ములకు కత్తల్ రాత్రి అది ముస్లిముల ప్రాధాన్య పర్వదినం. బెంగాల్ వారికి దుర్గాపూజ సమాప్తి దినం. ఇటువంటి పవిత్ర దినాన **అన్ని మతముల వారికి ఆదర్శ దినమైన పర్వదినంలో సాయి మహాత్ముని ఆత్మజ్యోతి పరంజ్యోతిలో లీనమైంది.**

సీమోల్లంగనం

1916వ సం॥లో దసరా ఉత్సవాలు మహదానందంగా జరుపు కున్నారు. చివరి రోజు దసరా సీమోల్లంఘన సమయమయింది. ఇంతలో ఆకాశం మేఘావృతమ యింది. ఉరుములు మెరుపులతో కండ్లను జిగేలుమంటున్నాయి. అందరు తిలకించుచుండగా బాబా జమదగ్ని అయ్యాడు. క్రోధావేశ పూరితుడై కండ్లు చింత నిప్పులయ్యాయి. తన తలపాగా తీసివేశారు. కఫనీ తీసివేశారు. కౌపీనం కూడీ తీసివేసి పూర్తిగా దిగంబరుడై వాటిని ధునిలో వేశారు. ఆధుని జ్వాలలో ఆయన క్రోధా వేశం పూర్తిగా కనుపించింది. ఈ సంఘటనకు భక్తులంతా కలవరం చెందారు. ఎవరి నోట మాట రాలేదు. వారి చెంతకు వెళ్లే ధైర్యము ఎవరికి లేదు. నిప్పుకణికలు లాంటి అరుణ నేత్రాలతో దిగంబరుడై భక్తుల వైపు సూటిగా చూస్తూ, "చెప్పండిరా చెప్పండి, ఇప్పుడు చెప్పండి నేను హిందువునా, ముస్లిమునా మీ సందేహాలను నివృత్తి చేసుకోండి" అని సింహ గర్జన చేసారు. ఆ దృశ్యాన్ని చూచిన భక్తులంతా ప్రాణాలు చేత బట్టుకుని భయంతో కంపించి పోయారు. ఏమి జరుగుతుందో దీని పర్యవసానం ఎలా పరిణమిస్తుందో, ఆ ఉగ్రనరసింహామూర్తిని ఎలాశాంతింపచేయాలి అని అందరు ఆందోళన చెందేరు. ఎవరికి ఏమి అర్థము కాలేదు. బాబాకు ఎదరు వెళ్లి చెప్పగల సాహసం ఎవరికి వుంది. బాబా భక్తుడైన భోగోజీ షిండే ధైర్యము చేసి బాబాను సమీపించి ఎలాగో బాబాను శాంతింపచేశారు. బాబా ఏమి ఈ పిచ్చిపని . ఈ దినము దసరాపండుగ. సీమోల్లంఘనము గదా ఈ పర్వదినాన మీకెందు కింత క్రోధము వహించినారు. శాంతించండి అని లంగోటా ధరింప జేశారు. అదివిని బాబా, తన సటకాతో నేలపై కొడుతూ, ఇదే నా

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

సీమోల్లంఘనము" అని చెప్పారు. ఆ దినమే చావడి ఊరేగింపు కూడా ఉంది. ప్రతి పర్యాయము రాత్రి 9 గంటలకు ప్రారంభంచేస్తారు. కాని అప్పటికే 10గం॥లు దాటిపోయింది. మెల్లగా క్రొత్త కఫనీ ధరింపచేశారు. లుంగీ కట్టించారు. తదుపరి పల్లకిని పూలతో అలంకరించినారు. బాబా అనుమతితో పల్లకిని మండపములోనికి తెచ్చారు. సకల లాంఛనాలతో ఊరేగింపు సాగింది.

ఈ నెపంతో ఈ పర్వదినాన భవసాగర సీమోల్లంఘనం చేయ సంకల్పించినారు. తదుపరి ఒకసంవత్సరం మాత్రమే ఆనందింప గలిగారు. **తన దేహమునే శుద్ధవస్త్రాన్ని యోగాగ్నిలో ఆ పండుగనాడు ఆహుతి చేయ సంకల్పించినారు. ఆ సంకల్పాన్ని సూచనప్రాయంగా భక్తులకు విశదపరచినారు. వారిభావనలు వారిచర్యలు అంత సులభ ముగా అన్యులకు అర్థము కావు.**

పాటిల్‌ను తాత్యాను రక్షించుట

పాటిల్ రామచంద్ర దాదా షిరిడీ వాస్తవ్యుడు. బాబా భక్తుడు అతనికి తీవ్రస్థాయిలో జబ్బుచేసింది. ఎన్నివిధాల ప్రయత్నించినా తగ్గలేదు. అతనికి జీవితముపై ఆశనశించింది. ఒకరాత్రి బాబా కలలో దర్శనమిచ్చి నారు. పాటిల్ బాబా కాళ్లనుచుట్టి నాకు మరణం ఎప్పుడు సంభవిస్తుంది. నేను ఈ బాధలను భరించలేను. నాకుమరణమే శరణ్యం నన్ను కరుణించు అని మొరపెట్టుకున్నాడు. నీకు మృత్యుగండము తప్పినది. మృత్యుగండమును వెనుకకు పంపినాను. నీవు ఆరోగ్యంతుడవవుతావు. నీ బాధలు తగ్గుతాయి. నిశ్చింతగా నుండుము. కాని నా చింత అంతా తాత్యా గురించే అతనిని రక్షించుమార్గము నాకు యింకా తోచలేదు. శక సంవత్సరం దక్షిణాయాణం అశ్వని శుక్లపక్షం విజయ దశమినాడు తాత్యాకు అక్షయపథంశిద్ధిస్తుంది. కాని అతనికి ఈ విషయం చెప్పవద్దు. అని కలలో చెప్పారు బాబా. దాదాకు పూర్తిగా స్వస్థతచేకూరింది. ఆరోగ్య వంతుడయినాడు. కాని దాదాకు తాత్యా విషయము మనసును ఖేదపరు స్తుంది తట్టుకోలేక ఒక్కబాలా షింషీకి తెలిపాడు. గడువు దగ్గర పడు తున్నది. ఆరోజు రాబోతున్నది. తాత్యాకు జబ్బుచేసింది. జ్వరం తీవ్ర మయింది. బాధలు ఎక్కువయ్యాయి. బాబా మాటలు కల్లకావు. నిజమై తీరుతాయి. వారిద్దరు మదనపడుచున్నారు. తాత్యాకు బాబాపై అపార

మైన పూర్ణవిశ్వాసముంది. తాత్యా పూర్తిగా అస్వస్తుడయినాడు. బాబా దర్శనానికి కూడా రాలేకపోతున్నాడు. ఇంతలో ఇక్కడ బాబాకు వణకు జ్వరం ఆరంభమయింది. భరించలేని బాధననుభవిస్తున్నారు బాబా. బాబా చెప్పిన ఘడియలు రానే వచ్చాయి. తాత్యా చలన రహితుడవు తున్నాడు. ఇంతోనే **తాత్యామరణం తప్పింది. పునర్జీవుడయ్యాడు. అదే క్షణం బాబా దేహత్యాగం చేశారు. పరస్పరం స్థానాలు మార్చుకున్నట్లు తాత్యాను కాపాడుట కొరకు తాను దేహత్యాగం చేసుకున్నట్లు విదితమవు తున్నది.**

మరునాడు తెల్లవారు ఝామున పండరీపురములో "గుణూదాస్‌కు" స్వప్న దర్శనమిచ్చి మసీదు కూలిపోయినది. షిరీడిని వదలి వెళ్లిపోతు న్నాను. నా శరీరాన్ని 'బఖ్ఖల్" పూలతో కప్పి సమాధి చేయించు వెంటనే షిరిడీ రా అని చెప్పారు బాబా. వెంటనే తన శిష్యులతో వచ్చి దినమంతా భగవన్నామం చేయించారు. గణుదాస్ మనోహరమైన ఒక పూల మాలను తయారుచేసి సమాధిపైపెట్టి నమస్కరించాడు. అన్న సంతర్పణ తృప్తికర ముగా జరిపించారు.

బాబా సమాధి చెందు క్షణము ముందు

ఆ క్షణం రాబోతుందని తెలుసుకొని బాబా బూటీని, కాకాను ఇతరులను భక్తులను మధ్యాహ్న భోజనం అయిన తరువాత రండి అని అందరను పంపివేశారు. బాబాను వదలి వెళ్లలేక ఆయన ఆజ్ఞను తిరస్కరించలేక వారి మనసులన్నీ బాబాపై నుంచి దుఃఖముతో వాడాకు వెళ్లి భోజనానికి సిద్ధమయ్యారు. ఇంతలో కబురు వచ్చింది. మధ్యలో అన్నం వదలి పరుగు పరుగున వెళ్లారు. అప్పటికే బాబా స్వస్థానానికి చేరారు. బాబా శరీరం బయాజీ (అప్పాహటీ) వడిలో విశ్రాంతి తీసుకొంటుంది.

బాబా సమాధి చెందుటకు ముందు

బాబా సమాధి చెందుటకు ముందు రెండు మూడు దినములు బిక్షకు పోలేదు. బైటకు రాలేదు. సమాధి సమయమునకు ముందు మసీదులో బాగులేదనియు రాతితో కట్టిన బూటీ మేడలోనికి తీసుకు పొమ్మని చెప్పినారు. చేర్చిన వెంటనే తాత్యాకోటేతో అంత్య సందేశమిస్తూ

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

అతనిపై ఒరిగి సమాధి నిష్ఠను చేరినారు. నానా సాహెబ్ బాబా నోటిలో ఉదకము వేయగా మ్రింగుడుపడలేదు. **"ఓదేవా" యని బిగ్గరగా అరచినాడు. ఒక్కసారి కన్నులు తెరచి "ఆహా" యని మెల్లగా తుది శ్వాస విడచినారు.** బూటీ వాడ నుండి వచ్చిన డాక్టరు పిల్లె నాడి పరీక్షించి కన్నీరు వదలినారు. ఈ సంఘటనకు ముందు మసీదులో పవిత్ర గ్రంధ పారాయణ చేస్తున్నారు. 'వజే' బాబా శ్రవణానందంగా వింటున్నారు. అలా ఎనిమిది దినములు పారాయణ జరిగినది. మరల అఖండ పారాయణ చేయమని బాబా ఆదేశించినారు. ఇలా మూడు దినములు ఆపకుండా అఖండపారాయణ జరిగినది. వరుసగా పదుకొండు దినములు ఆపకుండా పారాయణ చేయుటచే పూర్తిగా అలసి నీరసించిపోయినాడు. పారాయణ చేయలేని స్థితికి వచ్చాడు "వజే". వెంటనే వజేను పంపి తాను ప్రశాంతంగా ఉండిపోయారు. సాధువులు, ఋషులు, జ్ఞానులు వారి అంతిమ దశలో ఆధ్యాత్మిక గ్రంధాలను శ్రవణం చేస్తారు. అది వారి సాధనలోని భాగం. పరీక్షిత్ మహారాజు సప్త దివసాలు మహాభాగవత పురాణాన్ని శుకబ్రహ్మచే చదివించుకొని విన్నాడు. తన అభీష్ట పూర్వకంగా దేహత్యాగం చేశాడు. భగవల్లీలను శ్రవణం చేస్తూ ఆ మూర్తిని దర్శిస్తూ అంతిమ కాలం గడపాలి. **ఆయన దేహత్యాగం చేసిన 36 గంటల తరువాత గాని సమాధి జరుగలేదు. ఆనిర్జీవ దేహములోని అవయవములు బిగుసుకు పోలేదు. మెత్తగా యున్నది.** పంచభూతాలను శాసించగల శాసనకర్త. ఆయన దేహము బిగియునా, స్వశ్చందముగానే దేహమును వదలినారు.

అంత్యక్రియల వివాదం

బాబా సమాధి చెందిన తరువాత గ్రామస్తులు భక్తులు అందరు కలసి బాబా అంత్యక్రియలు ఎలా చేయాలి బాబా దేహాన్ని ఎక్కడ సమాధి చేయాలి అన్న మీమాంస 36 గంటల పాటు సాగింది. రామచంద్ర పాటిల్ నిఖ్ఖిచ్చి అయిన మనిషి పైగా గ్రామాధికారి బాబాకు ప్రేమ, భక్తిగల సేవకుడు. ఆయన ఇలా అన్నాడు. వాదోపవాదాలు మీ అభిప్రాయాలు ఎలాగున్నా శ్రీసాయి శరీరాన్ని వాడలోతప్ప మరెక్కడ ఉంచ కూడదు అని గట్టిగా చెప్పాడు. లక్ష్మణ్ (మామా) ఇంటిలో నిద్రపోతున్నాడు. అతనికి కలలో వచ్చి చేయిపట్టి లేపి వెంటనే నీవురా నేను

చనిపోయినానని నమ్ముతున్నారు. అందుచే బాపూ సాహెబ్ ఈ దినము రాడు. కనీసము నీవు వచ్చి నాకు పూజ చేసి కాకడ హారతి ఇవ్వు అని చెప్పారు బాబా. వెంటనే అతడు లేచి ప్రాతఃకాలముననే స్నానాదులు నిర్వహించుకొని యధావిధిగా పూజా ద్రవ్యాలతో మసీదుకు వచ్చాడు. ముఖముపై కప్పిన వస్త్రాన్ని తొలగించాడు. బాబా చేతులను పాదాలను శుభ్రంగా కడిగాడు. ఆచమనం చేశాడు. షోడశోపచారాలతో ఎప్పటిలా చేయుచున్న క్రమములో పూజ జరిపినాడు. మౌలీలు, ముస్లిములు బాబా శరీరాన్ని తాకవద్దని నిరోధించారు. వారిని లెక్క చేయలేదు. యధావిధిగా పూజ చేశారు. విగత జీవిగానున్న బాబా శరీరాన్ని చూచి మామ శోకంతో కృంగిపోయాడు. బాబాకు అంతిమపూజ చేయవచ్చాడు. నేత్రాలు అశ్రపూరితాలయ్యాయి. బాబాముంచేతి పిడికిలిని తెరచి చేతిలో పాన్ బిడా దక్షిణ నుంచాడు. మొదటిలా బాబా ముఖముపై వస్త్రము కప్పినాడు. తరువాత బాబాకు ఎప్పటిలా బాపూసాహెబ్ జాగ్ మధ్యాహ్న అరతి నిచ్చారు. భక్తులందరు మసీదులో హారతి స్వీకరించినారు. బుధవారము సాయంత్రము బాబా శరీరాన్ని ఉత్సవముతో "వాడకు" తీసుకుపోయి మురళీధరుని కొరకు కట్టబడిన ప్రదేశమందు శాస్త్రోక్త ముగా సమాధి చేసిరి. బాబాయే మురళీధరుడాయెను.

లక్ష్మీబాయి షిండే

బాబా అస్వస్తులుగా ఉన్నారు. ఉదయం 10 గంటల ప్రాంత మయింది. బాబా లేచి కూర్చొన్నారు. పూర్తి స్పృహ వచ్చింది. అందరు ఆనందించారు, ఆ దుర్ముహూర్తం దాటింది సాయి మనకు దక్కాడు అని అందరు సంతోషించారు. బాబా లేచి, తన కఫనీ జేబులో చెయిపెట్టి కొంత పైకము తీసి లక్ష్మీ అనే సులక్షణురాలు చేతిలో నుంచాడు. ఈ లక్ష్మీ ఎప్పుడూ సాయిపాదాల చెంత ఉంటూ వారికి సేవలు చేస్తూ గడిపేది. ఈ లక్ష్మీ మరెవ్వరోకాదు. లక్ష్మీభాయిషిండే. బాబా సేవ చేయుటకై మసీదుకు వచ్చింది. ఈ లక్ష్మీ ప్రేమతో బాబాకు ప్రతినిత్యం బాక్రీలు, కూరలుచేసి పంపేది. ఒక దినాన లక్ష్మీతో బాబా నాకు ఆకలిగా నున్నది అన్నారు. వెంటనే లక్ష్మీ వెళ్లి బాక్రీలు తయారు చేసుకొని కూరతోసహా బాబాముందు పెట్టింది. బాబా ఆ పళ్లెంతీసి కుక్క ముందుం చాడు. ఇదేం పని బాబా నన్ను కష్టపెట్టి ఒక్క ముక్కయిన తినకుండా

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

కుక్కకు పెట్టావు అని అడిగింది లక్ష్మీ. ఎందుకమ్మ అంత బాధపడతావు. కుక్క ఆకలి తీర్చడం నాఆకలి తీర్చినట్లే గదా. కుక్క కూడా ప్రాణే గదా! దానికీ ఆకలి బాధ ఉంటుంది. అది నోటితో చెప్పలేదు. నేను చెప్పగలను. అంతే తేడా. అన్నిజీవులకు ఆకలి ఒకటే గుర్తించండి అని చెప్పారు బాబా. లక్ష్మీప్రతినిత్యం మధ్యాహ్నం సేమ్యా చేసి తెచ్చేది. బాబాకు పెట్టి తదుపరి తాను తినేది. కొద్దిగా ఉంచి రాధాకృష్ణ మాయికి పంపే వారు.

బాబా అంతిమ శ్వాసకు ముందు తన హస్తాలతో ఐదు రూపాయలు ఒకసారి మరొకసారి నాలుగు రూపాయలు లక్ష్మీ చేతిలో పెట్టారు. ఇది బాబా చివరి కార్యం. **ఈ తొమ్మిది నవవిధ భక్తిమార్గములను సూచిస్తుంది అవి ఏవన అభిమాని, దక్షుడు, మాత్సర్యము లేనివాడు, మమత్వము లేనివాడు, గురుసేవాపరుడు, పరమాత్మ జిజ్ఞాసా తత్పరుడు, నిశ్చలుడు, అసూయ లేనివాడు, వాచాలత్వము లేనివాడు.** ఈ తొమ్మిది లక్షణములు శిష్యునికి తప్పకవుండాలి. అప్పుడే గురువుకు ప్రీతిపాత్రు డవుతాడు.

ఇటుకరాయి

బాబా వద్ద ఒక ఇటుకరాయి ఉండేది. దానిపై తాను చేతిని ఆనించి ఎల్లవేళల యోగ ముద్రలో నుండేవారు. రాత్రిపూట ఏకాంతంగా ఈ ఇటుక ఆధారంగా ఒక యోగాసనములో నుండేవారు. మసీదులో ఎప్పుడూ ఈ యోగాసనములోనే యుండేవారు. ఒక కుర్రవాడు ప్రతినిత్యము మసీదును శుభ్రము చేయుచుండెడివాడు. అలా శుభ్రము చేయుచుండగా ఆ కుర్రవాని చేతినుండి ఇటుకరాయి జారిక్రిందపడి రెండు ముక్కలైనది. ఆ చప్పుడు విని ఇటుక నాదయ్య నా ప్రారబ్దము ముక్కలయినది అన్నారు బాబా వెంటనే. అని ఆందోళన చెందుచూ ఇది చాలా సంవత్సరాలు నా వద్ద పదిలంగా ఉంది అది యోగాసనానికి ఆధారంగా నిలిచింది. అది హఠాత్తుగా విరిగే సరికి మసీదు సూన్యత అనిపించింది. దానిని ప్రాణం కన్నా ఎక్కువగా ప్రేమించాను. నా ధ్యానమునకు నా సాధనకు ఉపయోగించిన ఇటుక విరిగిపోయినది. అది నా ప్రాణం కన్నా ఎంతో ప్రియమైనది. నాకు తోడు నీడ లాంటి సహవాసి అయిన ఇటుక విరిగిపోయింది. ఇక నేను కూడా ఉండను

అన్నారు బాబా బాబా సమాధిచెందుటకు ముందు ఇలాంటి అపశకు నాలు సూచింపబడ్డాయి.

ఆ పగిలిన ఇటుక రాయిని తీగతో కట్టి సమాధిలో బాబా తలక్రింద నుంచినారు. కాశీరాం కుట్టి ఆకుపచ్చనీ కఫనీ టోపీని సమాధిలో నుంచినారు.

3 దినముల సమాధి

1886 మార్గశిరపౌర్ణమికి **(రామకృష్ణ పరమ హంస బ్రహ్మైక్యము చెందిన సమయము)** బాబాకు అస్మాజబ్బు వచ్చి భరించలేక తన ప్రాణాన్ని మూడు దినముల వరకు సమాధి స్థితియందు ఉంచారు. నన్ను ఎవరూ లేపవద్దు. ఈ సభా మండపంలో మూల గొయ్యి త్రవ్వి అందు నన్నుంచండి. మూడుదినముల వరకు నన్ను నిర్లక్ష్యము చేయ వద్దు అని మహల్సాపతికి ఆదేశించారు బాబా. అలా చెప్పి తన ప్రాణాన్ని పైకి లేపి మహల్యాపతి ఒడిలో తలపెట్టి స్పృహ కోల్పోయారు. ఈ సంఘటన ఆ రోజురాత్రి 10 గంటలకు జరిగినది. ఈ హఠాత్ సంఘట నకు భక్తులందరు నిచ్చేష్ఠులయ్యారు. **బాబాశ్వాసఆగినది.** నాడీ చలనంతో సహా ఆగిపోయింది. దేహం శవప్రాయమయ్యింది. శరీరము కూడా చల్లబడినది. కాని సాయివర్చస్సు మాత్రము ఏమాత్రము మార్పు రాలేదు. ముఖము ప్రశాంతముగానున్నది. మహల్సాపతి మూడు దినములు కనురెప్ప వేయకుండా జాగరూకుడై కాపాడినాడు. గ్రామము గ్రామ మంతా మసీదు వద్దకు చేరినారు. రెండు దినములు అలా గడచిపోయి నాయి. మూడవ దినమయింది. స్పృహ రాలేదు. మౌలీలు, మౌలానాలు, ఫకీరులు వచ్చి సలహా యివ్వసాగారు. అంత్యక్రియలకు సిద్ధం చేయండి అంటూ తలా ఒక రకంగా సూచనలు చేయ మొదలుపెట్టినారు. ఇంతలో **మూడవరోజు తెల్లవారుఝాము 3 గంటలయినది. బాబా శరీరంలో చలనం ఆరంభమయినది.** శరీరంలో ఉష్ణం వచ్చింది. నెమ్మదిగా కన్నులు తెరుస్తూ అవయవ కదలిక ఏర్పడింది. శ్వాస ఆడటం మొదలయింది. బాబా ముఖములో చిరుమందహాసం కనుపించి మామూలు స్థితికి వచ్చారు. సలహాలిచ్చిన వారందరు ముఖాలు చాటేశారు. వారి సలహాలు పాటించి యుంటే ఎంత భయంకర ప్రమాదం జరిగియుండేదో బాబా లేచి తిరుగ నారంభించారు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.



శ్రీ షిర్డీ సాయిలీలామృతం

ఇరవై ఆరవ అధ్యాయము

1. శాస్త్ర విధిన అంత్యక్రియలు : తడి బట్టలతో క్రియాకర్మలు, పిండప్రదానాలు, శ్రాద్ధ కర్మలు జరిపారు.
2. జోగ్ విరక్తి : నీచంకలో జోలెతో బిచ్చమెత్తిన నాడు నీకు విరక్తి కలుగుతుంది.
3. ప్రధాన్‌భార్యస్వప్నవృత్తాంతం : చెప్పి సమాధి కట్టించుకున్నది.
4. బాబా అమృత పల్కులు : సత్పురుషుల బోధలు వారి సహచర్యంతోనే లభిస్తాయి.
5. దేవుగారింటఉద్దాపన వ్రతము: ఉద్దాపనలు బాబా చిత్ర పటము సమయానికి వచ్చుట.
6. హోలీ పండుగ : కలలో చెప్పి వచ్చుట
7. అలీఅహమద్ పటవృత్తాంతం: పటము పంపుట
8. దేవుగారు జ్ఞానేశ్వరిచదువుట : ఎవరినెవరినో అడుగనేల అని తెలుపుట

WWW.MOHANPUBLICATIONS.COM

శాస్త్ర విధిన అంత్యక్రియలు

బాబాసాహెబ్ భక్త రత్న 13వ రోజు తడి బట్టలతో క్రియాకర్మ జరిపి తిలాంజలి తిల సమర్పణ పిండ ప్రదానం శాస్త్ర రీత్యా ఉత్తర క్రియలన్నీ చేశారు. హిందు ధర్మ శాస్త్ర ప్రకారం సంవత్సరీక శార్ధం కూడా జరిపారు. భక్త శ్రేష్ముడైన ఉపాసనీ జోగ్‌తో పాటు భాగీరధీ తీరానికి వెళ్లి హోమం, హవనం క్రియ కూడా జరిపించారు. అచ్చట బ్రాహ్మణ భోజన సంతర్పణలు కూడా జరిపారు. దక్షిణలు కూడా ఇచ్చారు. మసీదులో బాబా ఫోటోనుపెట్టారు. అది మనోహరంగా ఉన్న రంగుల చిత్రం మామూలుగా బాబా ఎలాకూర్చుండేవారో అలా చిత్రించి అక్కడ వుంచారు. ఈ సజీవ చిత్రాన్ని శ్యామ్‌రావు జయకర్ చాలా శ్రద్ధా భక్తులతో అందంగా చక్కగా అత్యంత మనోహరంగా చిత్రించారు. నిరంతరం బాబాను చూస్తున్నట్లు ఉంటుంది. ఈ జయకర్ బాబా భక్తుడు ప్రసిద్ధ చిత్రకారుడు. బాబా చెప్పినట్లు నడుచువాడు వివేకి.

బాబా మాటలు బ్రహ్మ లిఖితాలు, వాటిపై విశ్వాసము శ్రద్ధ వుండాలి. ఆ మాటలపై సద్భావన పెంచుకొని పాటించాలి.

జోగ్ విరక్తి

ఒకసారి జోగ్ బాబాను అడిగాడు "బాబా నేను అనేక సంవత్సరములు అనన్య చిత్తంతో నిన్ను సేవిస్తున్నాను. కానీ చంచల మనస్సు శాంతించుట లేదు. కారణమేమి? బాబా ప్రేమతో ఇలా అన్నారు. నీ దుష్ట సంస్కారం నశించాలి. నీ పాపకర్మలు భస్మమవ్వాలి. నీవు చంకలో జూలెకట్టుకొని భిక్షమెత్తడం చూచినపుడు నిన్ను భాగ్యవంతునిగా భావిస్తాను. నీవు భగవంతుని ధ్యానంలో సదా లీనమయినపుడు ఆ శాపాశాలు త్రెంచి వేసినపుడు ఉపాధిగతమైన ఆలోచనలను దాటినపుడు నిన్ను నేను భాగ్యవంతునిగా భావిస్తాను అని బాబా చెప్పారు. కొంత కాలానికి "జోగ్" విరక్తుడయ్యాడు. అతనికి పిల్లలు లేరు. భార్య దివంగతు రాలయ్యింది. సన్యాసి అయి వైరాగ్యముతో సన్యసించి బ్రహ్మములో లీనమైనాడు.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ప్రధాన్ భార్య స్వప్న వృత్తాంతము

సమాధి చెందుటకు ముందు ప్రధాన్ అనే వ్యక్తిని పిలచి ఒక తొట్టి కట్టమని ఆజ్ఞాపించాడు. బాబా అదియే సమాధికి మొదటి ప్రతీక అయినది.

బాబా అమృత పలుకులు

ఎవరయితే నన్ను ఎక్కువ ప్రేమిస్తూ వుంటారో వారు నన్ను ఎల్లప్పుడు దర్శిస్తూనే యుంటారు. **సదా నన్నే ధ్యానించుచూ నా నామమునే ఎల్లప్పుడూ జపిస్తూ ఎవరయితే సర్వ శరణాగతి చేసి సర్వదా నన్ను ధ్యానింతురో వారికి నేను ఋణగ్రస్తుడనై యుంటాను.** వారికి మోక్ష ప్రాప్తి కలుగచేసి నా ఋణమును తీర్చుకొనెదను. ఎవరయితే నాకు అర్పించనిదే దేనిని స్వీకరించరో ప్రతి విషయమును నాకు తెలుపనిది చేయరో వారిపై నేను ఆధారపడియుందును. ఎవరు నా సన్నిధానమునకు వత్తురో వారు నాలో ఐక్యమైపోదురు.

నీ గర్వహంకారములను తుదలంటనరికి వేసి మీ హృదయములో నన్ను సర్వదా ధ్యానించు. నీ జన్మ చరితార్థమవుతుంది. నన్ను వెదుకుటకు నీవు ఎక్కడకు పోనవసరములేదు. నేను, నాది అను అహంకారమును విడచి నీ ఆకారమును మరచిన నీలోను అన్ని జీవులలోను అంతరాత్మ ఒకటే యుండును. అదియే నేను. అన్ని జీవులలోను నన్ను చూడుము. దీనిని అభ్యసించిన సర్వ వ్యాపకుడవై నాలో ఐక్యత చెందెదవు. **ఇతరులను దూషించుట హింసించుట నేను సహించను.** అది నా హృదయములో బల్లెము గ్రుచ్చినంత బాధపడుదును. వారునాకు సన్నిహితులుకారు. ఎవరయితే ఈతిబాధలను ఓర్పుతో భరించి పాప ప్రక్షాళన గావించుకొందురో వారే నాకు ప్రీతి పాత్రులు. సర్వజీవ సమానత్వం అవసరం.

అన్యధర్మానికి హాని కలిగించనిదే ఉత్తమ ధర్మం అంటారు ఆయన. ఏ ధర్మమునకు హాని కలిగించలేదు. ఎవరి స్వేశ్చ వారిది అనేవారు. మహాయజ్ఞాల ఫలితము కూడా క్రమేణా క్షీణిస్తుందట. భయ విహ్వలమైన ప్రాణికిచ్చిన అభయానికి క్షయము లేదట. అందుచే అభయమిచ్చి తానే కాపాడుకొనే వారు. మానవుని వ్యక్తిత్వంలోనే వికాసముంది అని

చెప్పేవారు. నిజబోధ స్థితియే వారి స్వరూపం. భగవంతుడు నాకు ముక్తిని ప్రసాదించనవసరములేదు. మహాత్ముల సాంగత్యము అనుగ్రహించిన చాలు అని తుకారాం ప్రార్థించేవాడట.

మహాత్ముల సహచర్యంలో లభించే భక్తియే ముక్తి అన్నారు. సత్పురుషుల సాంగత్యము అత్తరు అంగడిలోని సువాసన లాంటిది. నీవు దానిని కొన్నా కొనకున్నా దాని సువాసన నీవు తనివి తీర అనుభవించగలవు. సత్పురుషుల బోధలు విన్నను. వారి సన్నిధిలో నున్నను పవిత్రమే అంటారు కబీరు. భగవత్ శ్రవణమనే నావ నెక్కి సత్సంగమనే గంగలో మునక వేసి పవిత్రుడవు కమ్ము. సత్పురుషుల పాదాల చెంతనా మనస్సుకు ప్రశాంతత దొరకినది అని మీరాబాయి గానం చేసిందట.

దేవుగారింట ఉద్దీపన వ్రతము

బి.వి. దేవుగారు "దహన్" అను గ్రామములో మామలత దారుగా పని చేయుచున్నారు. వీరి కుటుంబమంతా సాయిబాబా భక్తులు. వారి తల్లి 2530 నోములు నోచినది. ఆ నోములకు ఉద్యాపన చేయు కార్యములో 2, 3, వందల మందికి అన్న సంతర్పణ చేయాలని ముహూర్తము నిర్ణయించినారు. ఈ కార్యమునకు సాయిబాబాను ఆహ్వానించాలని తలంచి బాపూసాహెబ్‌కు లేఖ వ్రాస్తూ అందు బాబా గారు ఈ ఉద్యాపన శుభకార్యమునకు వచ్చి మమ్ముల దీవించి మా ఆతిధ్యమును మా యింట స్వీకరించి మమ్ములను ధన్యుల చేయమని ప్రార్థించుచూ జాబు వ్రాసెను. ఆ జాబును బాపూసాహెబ్ చదివి వినిపించినాడు బాబాకు. వెంటనే బాబా ఇట్లనెను. **"నన్ను గుర్తించుకొను వారిని నేనెన్నడును మరువను. నా కొరకు ఎలాంటి ప్రయాణ సాధనములు అవసరము లేదు.** నన్ను ప్రేమించు వారి వద్దకు వెళ్లి ప్రత్యక్షమై వారికి సంతోషమును కలుగజేయుదును. నీవు నేను ఇంకొకరు ముగ్గురము వచ్చి ఆతిధ్యమును స్వీకరింతుము అని సమాధానము వ్రాయించెను.

ఉద్యాపనకు కొద్ది దినములు ముందుగా ఒక సన్యాసి గోసంరక్షణ సహాయార్థం బెంగాలీ దుస్తులు ధరించి "దహన్" స్టేషన్ మాష్టరు వద్దకు వెళ్లి చందాల కొరకు వచ్చినామని చెప్పినారు. ఆ విషయములో

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

మామలత దారునికలసిన మీ పని అవుతుంది అని చెప్పుచుండగా ఆయనే స్టేషను దగ్గరకు ఏదో పని మీదరాగా పరిచయము చేసినారు. ప్రస్తుతము ఊరిలో వేరొక చందా వసూలు జరుగుచున్నది. అందుచే మీరొక నెల ఆగి తరువాత రండి అని చెప్పి పంపినారు. తరువాత దేవుగారింట ఉద్యాపన జరుగుదినమువచ్చినది. ఆ దినము ఉదయము 10 గంటలకు టాంగాలో ఒక సన్యాసివచ్చి ఇంటి ముందు ఆగినారు. దేవుగారు అతడు చందాకొరకు వచ్చినాడని తలంచినాడు. ఇంతలో సన్యాసిదేవు గారి వద్దకువచ్చి మేము చందాల కొరకు రాలేదనియు భోజనము కొరకై వచ్చినాము నేను కాక ఇంక యిద్దరు వున్నారనియు ముగ్గురము వస్తామని చెప్పగా దేవుగారు పరమానందమొందినారు. మీరు ముగ్గురు మధ్యాహ్నము 12గంటలకు వచ్చి మా ఆతిధ్యమును స్వీకరించి వెళ్లమని గోరినాడు దేవుగారు. ఆ దినము ఉద్యాపన సంతృప్తికరముగా పూర్తి అయినది. కాని బాబా రాలేదను సంశయము బాధించుచున్నది. ఆ బాధతో జోగుకు బాబామాట తప్పెను, వాగ్దానము మరచినాడు అని జాబు వ్రాసెను. ఆ జాబును బాబాకు జోగు చూపగా అతడు నన్ను పోల్చుకోలేకపోయినాడు. నేను ఇద్దరితో కలసి ముగ్గురముగా వెళ్లి భుజించి వచ్చినాము నన్నుచందాకువచ్చిన సన్యాసిగా భావించినాడు. నన్ను పోల్చుకోలేనివాడు. నన్ను పిలువనేల. చందాకొరకు రాలేదని ముగ్గురము భోజనమునకు వత్తుమనియు చెప్పి భుజించి వచ్చినాము. **నా మాట నిలబెట్టుకొనుటకు నాప్రాణములైనను విడుతును. నా మాట ఎప్పుడూ పొల్లు పోదు** అని చెప్పి బాబా తిరుగు జాబు వ్రాయించినాడు.

ఆ విషయమును తెలుసుకున్న దేవు ఆనందపరవశుడై మనసున నమస్కరించుకొన్నాడు. ఆయన కరుణచే సర్వము నిర్విఘ్నముగా నెరవేరినవని మరీ మరీ నమస్కరించుకున్నాడు.

బాబాను గుర్తించలేని స్థితికి తన అజ్ఞానానికి చింతించి క్షమాపణ వేడుకున్నాడు దేవు.

హేమండ్‌పంత్ ఇంట హోళీ పండుగ భోజనం

హోళీ పండుగ వేకువ ఝామున పంత్ ఒక దృశ్యము గాంచినాడు. తెల్లని వస్త్రములు ధరించి బాబా కనుపించి నన్ను నిద్రనుండి లేపి

ఈనాడు మీ ఇంటికి భోజనమునకు వచ్చెదను అని చెప్పినాడు. నిద్ర నుండి లేచి చూడగా ఎవరూ కనుపించలేదు. చెప్పిన మాటలు మాత్రము స్పష్టముగా గుర్తున్నవి. బాబాతో 7 సంవత్సరముల సహచర్యములో బాబా ఎప్పుడూ స్వప్న దర్శనము కలిగించలేదు. ఆ మాటలకు సంతసించి మన ఇంటికి ఈ దినము అతిధి వచ్చును. కనుక ఆ ప్రయత్నము చేయుము అని తన భార్యతో చెప్పినాడు. ఆమె 12గంటలకు మధ్యాహ్న భోజనమునకు సిద్ధము చేసినది. హోళీ పండుగ ముగిసినది. భోజనమునకు రెండు పంక్తులలో బంధువులు వారి సంతతి కూర్చున్నారు. మధ్యలో అతిధి కొరకు పీట వేసి విస్తరిలో అన్ని పదార్థములు అందరితో పాటు వడ్డించినారు. భోజనము చేయుటకు సిద్ధమయి అగ్నిహోత్రునకు, శ్రీకృష్ణునకు నైవేద్యము సమర్పించి అందరు భోజనము చేయ సంసిద్ధులుగా వున్నారు. ఇంతలో వాకిలి మెట్లు ఎక్కుచున్న శబ్దమయినది. వచ్చి తలుపులు తట్టారు. హేమాండ్ పంత్ వెళ్లి తలుపు తీయగా ఇద్దరు మౌలాలీలు నిలబడి యుండిరి. మీరందరు భోజనము చేయుటకు సంసిద్ధమైయున్నారు. మీ కార్యమునకు అంతరాయము కలిగించినందుకు క్షమించండి. తక్కిన వారు మీకొరకు ఎదురు చూచుచున్నారు. మీ వస్తువులు మీకు ఇచ్చి వెళ్లెదము అని చెప్పి నిలబడియున్న ఒక చక్కని సాయి బాబా చిత్రమును హేమాండ్ పంత్ చేతనుంచి మీ భోజన కార్యక్రమము కానివ్వండి. ఏదైనా వృత్తాంతమున్న తదుపరి మాట్లాడుకొందము అని చెప్పి వెళ్లినారు. ఆ చిత్రపటమును చూచి హేమాండ్ పంత్ మిగుల ఆశ్చర్యపడి శరీరము గగుర్పాటు చెంది కండ్ల వెంట నీరు కారి పఠములోని బాబా పాదాలకు నమస్కరించి ఆశీర్వదించ వేడుకొన్నారు. ఆ పఠమును బాబా కొరకు వేసిన పీటపై నుంచి వడ్డించిన పదార్థములన్నియు వారికి నివేదన చేసి అందరు తృప్తిగా భుజించినారు.

ఆలీమహమ్మద్ - పటము వృత్తాంతము

ఆలీమహమ్మద్ వీధుల వెంట పోవుచున్నప్పుడు ఒక చక్కని సాయి బాబా ఫోటోను కొని, దానికి చట్రము కట్టించి బాంద్రా ఇంటిలో గోడకు వ్రేలాడ దీసినాడు. అతడు బాబా భక్తుడు ప్రతినిత్యము ఆ పటమునకు నమస్కరించుకొను చుండెడివాడు. హేమండ్‌పంత్‌కు ఆ పటము

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఇచ్చుటకు మూడు నెలల ముందు ఆతని కాలికి కురుపు లేచి బొంబాయిలో శస్త్ర చికిత్స చేయించుకొని తన బావమరిది యగు "నూర్‌మహమ్మద్" పీర్‌భాయి ఇంట మూడునెలలు ఉండెను. ఆ యింటబాబా చిత్రముతో పాటు మౌలానా సాహెబ్ తాజుద్దీన్ బాబా, మొదలగు సాధువుల పటములుండెను. ఇంట ఎవ్వరు లేక మూసి యున్నది. మూడు నెలల తదుపరి ఇంటికి రాగా ఒక సాయిబాబా పటము మాత్రము చెక్కు చెదరక యున్నది. ఇంట నున్న అన్ని చిత్రపటములు తెచ్చి సముద్రము పాలు చేయమని మనిషిని పంపితిమే అతడు అన్ని పటములను తెచ్చినాడు కాని సాయి చిత్రమును ఎందుకు వదలినాడా అని ఆశ్చర్యము కలిగి సాయికి మనసారా నమస్కరిచుకొని, వెంటనే బీరువా యందు దాచినాడు. దీనిని మా బావగారు చూచిన సముద్రము పాలు చేతురను సంశయముతో ఈ ఫోటోను ఎవరికి ఇచ్చిన పూజ్య భావముతో గౌరవించి పూజించెదరు. అట్టివారికి చేర్చిన సార్థకమగునని తలంచినంతనే సాయిసంకల్పముతో మీరు మనసుకు స్ఫురించి మీకు అందజేసినాము అని చెప్పినారు అలీ.

బాబా అబ్దుల్ రహెమాన్ అనే సాధువు గారి చిన్న చిత్రపటాన్ని మహమ్మద్ హుస్సేన్ అను నాతడు మహమ్మద్ ఆలీకి ఇచ్చినాడు. ఆలీ వారి బావగారయిన నూర్‌మహమ్మద్‌కు ఇచ్చినాడు ఈయన రహెమాన్ భక్తుడు. ఆతడు కొంతకాలము తరువాత దానిని నిలెవెత్తు ఫోటోగా చేయించి, తన బంధువులకు, స్నేహితులకు అలీకి యిచ్చినారు. దానిని తన గురువుగారైన అబ్దుల్ రహమాన్‌కు శిష్యులందరు చుట్టూ గుమికూడియున్న సమయాన ఇచ్చిన ప్రీతితో ఆనందించి ఆశీర్వదిస్తాడని తలంచి ఫోటోను యిచ్చాడు. అది చూచి ఆయన ఆశీర్వదించకపోగా ఆగ్రహించి తిట్టి అవమానించి అక్కడ నుండి పంపివేశాడు. అతడు విషాదగ్రస్తుడై చింతించుచూ డబ్బు చాలా ఖర్చు అయింది. కాని గురువుగారి అనుగ్రహమును పొందలేకపోయినాను. ఆయనకు విగ్రహారాధన పనికి రాదు. అందుచే నేను మాత్రము వీటి నుంచుట దేనికి అని తలంచి సముద్ర గర్భమున పారవైచినాడు. తాను బంధువు లకు ఇచ్చిన వాటిని అలీమహ్మద్ ఇంటనున్న వాటినన్నింటిని శుభ్రముగా మనిషి చేత తెప్పించి సముద్రము పాలు చేయించినారు.

బాబాత్రికాలజ్ఞులు. భూత, భవిష్యత్ వర్తమానములు తెలిసి ఎవరికి ఏ విధముగా సూత్రములు కలుపవలయునో భక్తులకట్లు కలిపి ఆధ్యాత్మిక విషయములలో శ్రద్ధ కలిగించి వారి మనోభీష్ఠములను నెరవేర్చుటయే వారి సంకల్పసిద్ధి.

దేవుగారు జ్ఞానేశ్వరి చదువుట

దేవుగారు "దహన్"లో మామలత దారుగా పనిచేయుచున్నారు వారికి అన్ని గ్రంథములను చదవవలయునను కోరికగలదు. గ్రంథములన్నియు చదువుట జరుగుచున్నది. కాని "జ్ఞానేశ్వరి" గ్రంథమును చదువ మొదలిడ గానే ఏదో ఒక అవాంతరము, ఆటంకము వచ్చి చదువలేక పోవు చున్నాడు. ఎన్ని పర్యాయములు ప్రయత్నించినను కొన్ని పంక్తులయినను చదువలేకపోతున్నాడు. బాబా అనుగ్రహము కలిగినగాని చదువుట సాగదు అని వారి అనుజ్ఞ ఇచ్చినపుడే జ్ఞానేశ్వరిని చదువుట ప్రారంభించె దను అని నిశ్చయించుకున్నారు. 1914వ సం॥లో ఫిబ్రవరి నెలలో కుటుంబ సమేతముగా షిరిడీ చేరినారు. అక్కడ బాపూసాహెబ్ జాగ్‌ను తన విషయము వివరించి సలహా అడుగగా జ్ఞానేశ్వరి పుస్తకమును బాబా చేతికిచ్చి వారి స్వహస్తములతో పవిత్ర పరచిన తరువాత చదువుట ప్రారంభించుము. నిరాటంకముగా సాగును అని సలహాయిచ్చినాడు జాగ్.

దేవు బాబాను దర్శించి ఒక రూపాయి దక్షిణ ఇవ్వగా బాబా ఇరువది రూపాయలు దక్షిణ అడిగినారు. వెంటనే దేవ్ 20రు. దక్షిణ ఇచ్చినాడు. మధ్యాహ్న హారతి పిమ్మట భక్తులందరు వెళ్లిన తరువాత దేవ్ ఒక భక్తుడయిన బాలకరాముని వద్దకు వెళ్లి నీ పూర్వ వృత్తాంతమేమి బాబా నీకు ఏమి చెప్పినారు. ధ్యానమును ఎట్లు చేయమని నేర్పిరి అని అడుగగా బాలకరాముడు చెప్పుట మొదలిడినాడు. ఇంతలో బాబా చెంద్రు అనే వ్యక్తి చేత పిలిపించినాడు. ఎవరితో ఏమి మాట్లాడుతున్నావు అని అడిగి మరల రు25లు దక్షిణ అడిగినారు ఇచ్చినాడు. వెంటనే దేవును లోనికి తీసుకపోయి నాగుడ్డ పీలికలను నాకు తెలియకుండా దొంగిలించితివేమి అని బాబా అడిగినారు. దేవ్ నాకేమి తెలియదు అనగా వెతుకమనెను. ఇంకెవ్వరు ఇక్కడ లేరు నీ ఒక్కడవే దొంగవు అని కోపగించుకొని తిట్టి

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

చివాట్లు పెట్టినారు. దేవ్ నిశ్శబ్దముగా కూర్చున్నాడు. ఒక గంట తరువాత వాడకు వెళ్లమనెను. వెళ్లి జోగ్‌కు, బాలకరామునకు జరిగిన విషయ మంతయు వివరించినాడు. సాయంకాలము దేవ్‌ను అందరను రమ్మన మని కబురు పంపినారు బాబా. రాగానే మరల దేవ్‌ను రు12లు దక్షిణ అడుగగా సాష్టాంగ నమస్కారము చేసి చెల్లించినాడు. వాడకు పోయి ప్రతినిత్యము కొంచెమైనను క్రమము తప్పక జ్ఞానేశ్వరి చదువుచూ దగ్గరనున్నవారికి శ్రద్ధగా వివరించి చెప్పుము అన్నారు బాబా. నేను నీకు జల్తారు పంచనిచ్చుటకు కూర్చొని యున్నాను. ఇతరుల వద్దకు పోయి దొంగిలించెదవేల అనినారు బాబా.

గుడ్డ పీలికలు యనగా బాలకరాముని యడుగుట అట్టి వైఖరి ఆయనకు ఇష్టము లేదు. సమాధానము చెప్పుటకు నేను సిద్ధముగా యున్నాను. ఇతరులనడిగిన నిష్ప్రయోజనము జరీ పట్టువస్త్రము నీకు అందుబాటులో నుండగా చింకిపాత గుడ్డల కొరకు తాపత్రయపడెదవేల. **సర్వము తెలిసిన జరీపంచ, (బాబా) నేను ఇచ్చట నుండగా చింకి గుడ్డలకు తాపత్రయము ఎందుకు** అని వారి భావము.

శ్రీ షిర్డీ సాయిలీలామృతం

ఇరవై ఏడవ అధ్యాయము

1. సద్గురు లక్షణాలు : అద్వైత జ్ఞానమును కలిగించు వారే సద్గురువు.
2. గురుపూజ : కేల్కర్‌ను పిలచి గురుపూర్ణిమకు గురుపూజ చేయమనుట
3. హరికానోభా : గారడి వానిగా బాబాను తలంచుట జరీకాఫేటా అని పిలచి ఇచ్చుట వచ్చుట.
4. సోమదేవస్వామి : బాహ్యాడంబరాలని తలంచుట
5. నానాసాహెబ్ చందోర్కర్= ఘోషాస్త్రీల సౌందర్యమును చూచి చలించుట
6. వాసుదేవానందసరస్వతి: టెంబే స్వామి కొబ్బరికాయ బాబాకు పంపుట
7. హరి సీతారామ్ దీక్షిత్: ఏకనాథ్ భాగవతం ప్రతినిత్యం చదివేవారు.
8. బాలారాం ధరంధర్: ఉబ్బసవ్యాధి తగ్గుట

సద్గురు లక్షణాలు

షట్ శాస్త్రములను చక్కగా చదివి వల్లె వేసినవారు, చక్కని భాషతో అనర్గళముగా ఉపన్యసించువారు, ఉచ్ఛ్వాస, నిశ్వాస క్రమమును తెలిపి మంత్రోపదేశము చేసి సాధన చేయమని వదలివేయువారు సద్గురువులు

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

కారు. ఎవరయితే ఇహ, పర సుఖముల యందు విరక్తిని కలుగ చేసి మన ఇంద్రియముల నిగ్రహపరచుటకు చక్కని మార్గముల బోధించి వాటిని సక్రమ మార్గములో నడపించుట నేర్పి ప్రతి జీవికి ప్రతి ప్రాణియందు దయ, సానుభూతి కలుగచేసి ఆత్మసాక్షాత్కరమును పొందుటకు తగిన సాధన మార్గములను వారే స్వయముగా తెలిపి తరింపజేతురు. వారే అసలయిన సద్గురువులు. ప్రతిఫలాపేక్ష నాశించక తనంత వానిగా చేసి పూర్తిగా సంకల్ప శిద్ధుని చేయువారే సద్గురువు.

నిత్యా అనిత్యములకు గల భేదమును విశదపరచి జగన్మిధ్య అను భావము కలుగునట్లు చేసి అద్వైత జ్ఞానములు తెలిపి మోక్షప్రాప్తికి మార్గము చూపి తరింప జేయువాడే సద్గురువు.

గురు పూజ

ఒకనాడు కేల్కర్‌ను పిలచి ఈనాడు గురుపూర్ణిమ గురుపూజ చెయ్యి అన్నాడు బాబా. గురుపూజ అంటే ఏమిటి అని ప్రశ్నించాడు కేల్కర్. గురువులు అనగా సన్యాసులు, మఠాధిపతులు గారు. గురువు అనగా భగవంతుడే" బ్రహ్మానందం పరమసుఖదం. లోకంలో ఉన్న అన్నీ ఆనందముల కంటె బ్రహ్మానందము చాలా విశిష్ఠమయినది. బ్రహ్మా నందము ఒక్క బ్రహ్మకు తప్ప వేరొకరికి ఉండదు. "పరమ సుఖదం" అనగా పరమాత్ముడొక్కడే. అనే విషయము తెలుసుకొనుటే జ్ఞానము. అట్టి జ్ఞాన స్వరూపుడే భగవంతుడు. గురువనగా కేవలం భగవంతుడొక్కడే. "గురుబ్రహ్మ గురుర్విష్ణు: గురుర్దేవో మహేశ్వరః" బ్రహ్మ విష్ణువు మహేశ్వరులే నిజమైన గురువులు. సృష్టి, స్థితి, లయ కారకుడైన వాడే గురువు. కనుక భగవంతుడే గురువు అని చెప్పగా, మరి వారిలో ఎవరిని పూజ చేయాలి అని అడిగాడు కేల్కర్. అరే సైతాన్ నేను ఇక్కడ ఉన్నానుకదా. నాకే పూజ చెయ్యి అన్నారు బాబా. అనగా **తానే బ్రహ్మ, విష్ణు, మహేశ్వర రూపుడనని బాబా తెలుపు కున్నారు.** "నేనే నేను" అటువంటి నేను నేనుగా వున్నాను. ఆ తత్వాన్నే పూజించు. అను సందేశమును తెలిపినారు.

హరికనోబా (హరికాబేటా-జరీకాజేఫేటా)

హరికనోబా అనేపెద్దమనిషి బొంబాయి నివాసి. ఆతడు తన స్నేహితు లతో కలసి షిరిడీ బయలుదేరాడు. బాబా లీలలు విని అతడు కేవలం గారడీపనులు చేసేవాడని అంతకు మించి అతనికేమి తెలియదని విశేష శక్తులేమి లేవని ఊహించి ఆతనిని పరీక్షించుటకై కోపర్‌గాం మీదుగా షిరిడీ చేరినాడు. మంచి వస్త్రాలు ధరించి జరీ తలపాగా చుట్టి కాళ్లకు మంచి పాదరక్షలను తొడిగి బాబా దర్శనానికి వచ్చాడు. దర్శనానిక పాదరక్షలతో వెళ్ళకూడదు. బైట విడచిన పోవునేమో అని సందేహిస్తూ వాటిని ఒకమూల జాగ్రత్తగా విడచి బాబా దర్శనానికి వెళ్లి బాబాకు పాదాభివందనం చేసి ఊది ప్రసాదం తీసుకొని తిరిగి బయటకు రాగా తన పాదరక్షలు కనుపించలేదు. ప్రక్కల వెతికాడు కాని కనుపించలేదు. చింతాక్రాంతుడైనాడు. మనస్సంతా పాదరక్షల పైనేయుంది. స్నానము ముగించి భోజన పంక్తిలో వచ్చి భోజనము చేయుచున్నాడు. కాని వాని మనస్సంతా పాదరక్షల పైనే యున్నది. అసంతృప్తిగా భోజనము ముగించి చేతులు కడుగు కొనుటకు బయటకు రాగా ఒక కుర్రవాడు కర్ర చివర చెప్పులను కట్టుకొని హరికాబేటా– జరీకాఫెటా అని అరుస్తూ ఆ వ్యక్తి కొరకు వెతుకుతున్నాడు. ఆ కేకవిని వాటిని చూచి తనవేనని నిర్ధారించు కొని కుర్రవాని వద్దకు వెళ్లి బాబూ ఇవి నావి అని అడిగాడు. హరికాబేటా జరీకాఫేటా ఎవరు, వారిని తెలుసుకొని వారికే యివ్వమని బాబా పంపినారు. వారెవరో నిర్ధారణ అయ్యే వరకు యివ్వను అనగా జరీతల పాగను, పేరును వివరించి చెప్పగా నమ్మి ఆ చెప్పులను ఆతనికి ఇచ్చినాడు.

నా సేరు 'హరి' యని మా తండ్రిపేరు. కాన్హోబా అని ఇక్కడ ఎవ్వరకు తెలియదే. మరి బాబాకు ఎలా తెలిసింది అని ఆశ్చర్యమయింది. బాబా నిజంగా సర్వజ్ఞుడు. స్నేహితులు చెప్పిన విషయాలను నమ్మలేకపోయి నాను. ఇప్పుడు ప్రత్యక్షంగా ఆయన ప్రభావాన్ని తెలుసుకున్నాను. ఈతడు దైవాంశ సంభూతుడే అని మనసారా నమస్కరించుకొని తన తప్పిదమునకు లెంపలు వేసుకొని క్షమాభిక్ష నర్థించాడు బాబాను.

సాధుపుంగవుల సాన్నిధ్యం పొందాలంటే రెండు మార్గాలున్నాయి. ఒకటి భక్తి మార్గం. రెండవది జ్ఞానమార్గం. జ్ఞానమార్గ చాలా శ్రమతో

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

కూడినది. కష్టమయినది. భక్తి మార్గము సులభమైనది. సులువుగా అనుసరించవీలయినది. **సాధువుల పరీక్షించాలని వెళితే వారే మనల పరీక్షించుతారు. బాబా వద్దకు మనము ఏ విషయాంగములనాశించి చేరుతామో అదే మనకు లభిస్తాయి. పరమార్థము నాశించి వెళితే పరమార్థమే దక్కుతుంది.**

సోమదేవస్వామి- స్వామీజీ బువా

సోమదేవస్వామి బాబా మహిమలు విని ఆయనను పరీక్షించాలను దురుద్దేశంతో షిరిడీ బయలుదేరాడు. ఈ స్వామి గంగోత్రీ ఉత్తరకాశీలో డెహ్రాడూన్‌కు చెందినవాడు. వారి మఠము హరిద్వార్‌లో గలదు. భాఈజీ నాగపూర్ నివాసి వీరు పేరు ప్రఖ్యాతులు గల పెద్ద మనిషి కాకాసాహెబ్ దీక్షిత్ సోదరులు. వీరు 1906వ సంవత్సరములో వీరు హిమాలయ యాత్ర చేయు సందర్భమున ఉత్తర కాశీలో సోమదేవ స్వామిని కలిశారు. వీరిద్దరు పరస్పరం పరిచయం చేసుకున్నారు. ఒకరి అడ్రసులు ఒకరు తీసుకున్నారు. ఐదు సంవత్సరముల తరువాత సోమదేవస్వామి నాగపూర్ భాఈజీ ఇంటికి వచ్చాడు. నేను షిరిడీ వెళ్లి బాబాను సందర్శించి రావాలను కోరిక గలదు. నాకు అక్కడ పరిచయస్తులు ఎవరు లేరు అనగా భాఈజీ అక్కడ ఒకరికి పరిచయం చేస్తూ ఒక జాబు వ్రాసి ఇచ్చినాడు. షిరిడీ చేరువకాగానే మసీదుపై రెండు పెద్ద జెండాలు రెపరెపలాడుతూ కనుపించాయి. ఈయన ఒక యోగియా! బాహ్య ఆడంబరాలకు లోనైన వ్యక్తి ఈయన అని తలంచి అతనిపై తేలిక భావమేర్పరచుకున్నాడు స్వామి. ప్రజలను ప్రలోభపరచి ధనమార్జించుకొను సాధువులను చూడనవసరము లేదు. వెనుతిరిగి వెళ్లుటయే ఉత్తమమని తలంచెను. ఇంతలో తోటి బాటసారులు స్వామి ఇంత దూరము వచ్చి మీరు తిరిగి వెళ్లుట భావ్యము కాదు. బాబాను ఒక్కసారి దర్శించి వెళ్లండి. ఈ ఆడంబరములన్నియు భక్తుల అభీష్టముతో ఏర్పరచినవి. ఈ అలంకరణలన్నియు భక్తుల ఆనందము కొరకు అలంకరించుకొన్నవే కాని వారికి ఈ బాహ్య ఆడంబరాలపై ఎలాంటి మక్కువ లేదు. కోరికా లేదు. తమరు ఒక్కసారి దర్శించి మీకిష్టమయిన ఉండండి. లేకున్న వెంటనే వెళ్లవచ్చు అని, బాటసారులు చెప్పగా స్వామి తన ఆలోచనను మార్చుకొని షిరిడీ చేరినారు.

మసీదు దగ్గరకు వెళ్లి దూరము నుండీ బాబా దర్శనమయింది. ఆయన దర్శన భాగ్యం కలుగగానే ఆ బ్రహ్మవర్చస్సును తనివి తీరా చూచి తన్మయుడై కనుల వెంట ఆనందభాష్పములు రాలాయి. ఆ అవతారమూర్తిని దర్శించి తరించాననుకున్నాడు. తాను నిశ్చలమైన మనశ్శాంతి పొందాడు. "ఎచ్చట మనశ్శాంతి పొంది చిత్త చాంచల్యము నశించునో అదియే మనకు విశ్రాంతి స్థలము" అని తన గురువు చెప్పిన మాటలు చెవుల మారుమ్రోగాయి. ఇదే నిశ్చల స్థానమని భావించాడు. తన వక్రభావనలన్నియు మనస్సునుండి తొలగాయి. తన్మయుడై బాబా వద్దకు మెల్లగా వెళ్లుచుండగా "మేము వేషధారులము, డాంబికాలకు ఆడంబరాలకు జెండాలను ఎగురవేసి బాహ్యసౌందర్యము నారాధించు వారము. కనుక నీవు మా వద్దకు రాకు పొమ్ము. ఇక్కడ ఒక్క నిముషమైనా నిలువవద్దు అని గర్జించాడు బాబా. తన మనసులోని భావనలను వివరించిన బాబా సర్వజ్ఞులు, మనోభావముల పసిగట్టిన మహనీయుడు అని తలంచి బాబాను విడువక సేవించెను. పిమ్మట బాబాపై అపారమైన విశ్వాసము కల్గి ఆయనను సేవించుకొనుచూ పరమభక్తుడాయెను.

నానాసాహెబ్ చందోర్కర్

నానాసాహెబ్ చందోర్కర్, మహల్సాపతి మసీదులో బాబా దగ్గర కూర్చొనియున్నారు. బీజాపూర్ నుండి ఒక మహమ్మదీయ కుటుంబము బాబా దర్శనానికి వచ్చారు. వాళ్లందరు ఘోషా వేసుకొనియున్నారు. వారిని చూచి నానా లేవ ప్రయత్నించగా బాబా వానిని నివారించి కూర్చోమన్నాడు. అందులో ఒక స్త్రీ ముసుగు తీసి బాబా పాదాలకు నమస్కరించింది. ఆమె సౌందర్యాన్ని పదేపదే చూచాడు నానా. మనస్సు కాస్త చాంచల్యమయి పదేపదే చూడగోరింది. ఇది గమనించిన బాబా వారు వెళ్లిన తరువాత నానా అనవసరముగా చికాకు పడనవసరము లేదు. ఇంద్రియములు వాని పనిని అవి చేసుకోనివ్వండి. భగవంతుడు ఈ అందమైన ప్రకృతిని సృష్టించాడు. మనము ఈ విచిత్ర సన్నివేశాలను చూచి ఆనందించవలసిందే. దానికి మనము అశాంతి పడనవసరము లేదు. సృష్టి సౌందర్యాన్ని తిలకించి ఆనందించనపుడు సృష్టి అనవసరం. అది తప్పని తలంచకు. సృష్టిలోని అందాన్ని చూచి సంతసించుట మన విధి. కాని మన మనసుకు చెడ్డ ఆలోచనల వైపు పోనంతవరకు మన

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

మనసు స్వచ్ఛముగానున్నంతవరకు దోషము లేదు. దానిని మనము కోరుట తప్పు, మనకు చెందాలి అనుకొనుట తప్పు. మనసునకు చెడు వాసనలు రానీయకుండిన నిదానముగా మనసు శాంతించును. స్వస్థత చేకూరుతుంది. నీవు ఏది చూచినా భగవతార్పణం చెయ్యి. మన సాధన ద్వారా చంచలత్వము నశిస్తుంది. ఇంద్రియములు మనకు లోబడి మన స్వాధీనమవుతాయి. అందమైన వాటిని చూచుటకే భగవంతుడు నేత్రములనిచ్చాడు. ఋతు, ఋతువునకు మారు ప్రకృతి సౌందర్యమును సూర్యాస్తమయ సంధ్యా వేళలు సౌందర్యము, సువిశాలమైన విశ్వములోని మిణుకు, మిణుకు మను నక్షత్రముల తీరును, చెట్లు, చేమలు, నదీ నదములు, కొండలు, కోనలు, వీని సౌందర్య శోభను తిలకించిన మన మనసుకు ఎంత ఆహ్లాదము కలుగునో. పరవశులై భగవంతుని సృష్టి ఎంత విచిత్రమైనదను. అనుభవము మన మనసున ఏర్పడి అద్వైత స్థితికి మార్గదర్శకమగును.

నానాసాహెబ్ చందోర్కర్ బాబా భక్తుడు. వేద శాస్త్రాధ్యయనం తెలిసినవాడు సంపన్నకుటుంబీకుడు. డిప్యూటీ కలెక్టరు హోదాలో నుండేవాడు. బాబా కీర్తిని దశదిశల వ్యాపింపచేసిన ఘనత వారిదే. మండు వేసవిలో షిరిడీకి 40మైళ్ల దూరములోనున్న హరిశ్చంద్ర గిరిపైనున్న దేవిని దర్శించడానికి బయలుదేరి కొండ ఎక్కేసరికి అలసిపోయి దాహం అయింది. చుట్టు ప్రక్కల ఎవరూ జాడకనుపించ లేదు. నీరు ఎక్కడ లేదు. అలసి బాబాను ప్రార్థించాడు. అక్కడ బాబా భక్తులతో నానా దప్పికతో బాధపడుతున్నారు. మంచినీళ్లు ఇవ్వవద్దా అన్నారట. అంతే ఇక్కడ చందోర్కర్ ఒక గిరిజనుడు ఎదురై నీరు అడుగగా నీవు నుంచున్న రాయి క్రింద నీళ్లున్నాయి. నీ దప్పిక తీర్చుకో అని చెప్పాడు. రాయి తీయగా నీళ్లు వున్నాయి అది కొండ ప్రదేశం. నీరుండటకు తావులేదు.బాబా సంకల్ప బలముచే నీరు దొరికినది.

వాసుదేవానంద సరస్వతి:-(టెంబే స్వామి)

గోదావరి తీరాన రాజమహేంద్రవరములో శ్రీవాసు దేవానంద సరస్వతి అను స్వామి యున్నారు. అంతర్ జ్ఞానాలు, కర్మయోగ ప్రవర్తకులు, అఖండ కీర్తివంతులు గొప్ప నైష్ఠికుడు. పూర్వాచార

పరాయణుడు. జ్ఞాని దత్తాత్రేయుని యోగభక్తుడు. ఒకనాడు ప్లీడరు పుండరీకరావు అతని స్నేహితులు కలసి వాసుదేవానంద సరస్వతిని దర్శించుటకు వెళ్లినారు. వారికి నమస్కరించి వారితో సంభాషణ సందర్భమున షిరిడీ సాయిబాబా ప్రస్తావన వచ్చినది. వారిపేరు వినగానే రెండు చేతులు జోడించి ఒక టెంకాయ తీసి పుండరీకరావుకిచ్చి దీనిని నా సోదరుడయిన 'సాయి'కి నా ప్రణామాలతో అర్పించమనియు, నన్ను మరువద్దన్నాననియు, నా యందు ప్రేమ చూపమనియు నా ప్రార్థనగా వారికి మీరు వెళ్లినపుడు మనవిచేయమని స్వాములవారు చెప్పారు. స్వామి ఆజ్ఞను శిరసావహించి టెంకాయను స్వీకరించి వారినుండి శలవు గైకొని స్వగ్రామము చేరిరి.

తదుపరి కొద్ది రోజులకు స్నేహితులతో కలసి షిరిడీ బయలుదేరినారు. మార్గ మధ్యమున మన్మాడులో దాహము కొరకు ఒక సెలయేటి వద్దకు పోయిరి. అందు పరగడుపున నీరు త్రాగుట మంచిది కాదని తలంచి అందు ఒకరు తెచ్చిన అటుకులను తింటు అదికారముగా నుండుటచే వారి వద్ద నున్న కొబ్బరికాయను కొట్టి కోరుచేసి అందు కలపి ఆరగించిరి. స్వామి టెంకాయమాట మరచినారు. అందరు షిరిడీ చేరుసరికి పుండరీకరావుకు టెంకాయ విషయము జ్ఞప్తికి వచ్చినది. గుండెదడదడలాడింది. కాళ్లు వణికాయి. చెమటలు పట్టాయి. బాబా సన్నిధికి వెళ్లగానే నా సోదరుడు ఇచ్చిన టెంకాయ ఇమ్మని కోరెను. పుండరీకరావు బాబా పాదాలనంటి తమ తప్పు క్షమించమని పదే పదే ప్రార్థించాడు. ఇంకొక టెంకాయ కొని యిస్తాను అని అడుగగా దాని విలువ మీకు తెలియదు. సరే ఇక చింతించకండి. ఇది నా సంకల్పమే. నా సంకల్పము చేతనే అది మీ కివ్వబడెను. దారిలో మీరు స్వీకరించుట అన్నియు నా సంకల్పములే మీరు చింతించకండి. మంచిగాని, చెడుగాని నీవు కర్తవని ఊహించరాదు. గర్వాంధకార రహితుడవై సర్వము భగవంతుని పైనుంచి, నీ కర్తవ్యము నీవు నెరవేర్చుము అని బోధించినారు బాబా.

ఒకరి వద్ద ఒప్పుకున్న కార్యము, ఎదుటి వారికిచ్చిన మాట సక్రమముగా నిర్వహించుట మన విద్యుక్త ధర్మమనియు మరచుట చేత అనేక యిబ్బందులు కలుగుననియు సందేశమిచ్చినారు. అందరు

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

సాధువుల సంకల్పములు ఒక్కటేననియు **ప్రతి సంఘటన వారి చర్యలే నినియు విశదీకరించి వివరించినారుబాబా.** మనము ఆచరించి తరించ వలయును.

కాకాసాహెబ్‌దీక్షిత్

–ఈయనఅసలుపేరు హరిసీతారామ్ దీక్షిత్: (కాకాసాహెబ్)

మధ్యపరగణాలోని భాండ్వా గ్రామమునందు "వడ నగర" బ్రాహ్మణ కుటుంబమున 1864వ సం॥లో జన్మించాడు. నాగపూర్‌లో మెట్రిక్ వరకు చదివి తరువాత బొంబాయిలో 1883 సం॥లో పట్ట భద్రుడయ్యాడు. తరువాత న్యాయవాదుల కంపెనీ స్థాపించాడు. కాకాకు సాయిబాబా అంటే 1909వ సం॥వరకు ఎవరో తెలియదు. కాకా యూనివర్శిటీ విద్య పూర్తి అయిన తరువాత నానాసాహెబ్ చందోర్కర్‌ను 'లోనావాలో' కలియుట జరిగినది. వారిద్దరు చిరకాల మిత్రులు వారిద్దరు ఒకరి క్షేమం ఒకరు తెలుసుకొంటూ కుశల ప్రశ్నలతో పరమానంద పడ్డారు. దీక్షిత్ లండన్‌లో వాహనము ఎక్కుతుండగా కాలుజారి పడి కాలు విరిగినది. అప్పటి నుండి ఎన్నో మందులు, వైద్యాలుచేయించారు. కాని ఫలితము కనుపించలేదు. విసిగిపోయినాను అని నానాతో చెప్పుట జరిగినది. వెంటనే నానాకు బాబాశక్తి సామర్థ్యాలు గుర్తుకు వచ్చాయి. నీకుంటితనం పోవాలంటే సాయినాధుని దర్శించు నీవు పూర్తి ఆరోగ్యవంతుడవవుతావు అని చెప్పాడు నానా. ఆయన సద్గురువు సత్పురుషులలో శ్రేష్ఠుడు. ఆర్తులను ఆదరించే కరుణామయుడు. ఆయనను ఒక్కసారి శరణాగతుడవైతే నిష్కల్మష చిత్తంతో స్మరిస్తే నీవు ఎన్ని సముద్రాల ఆవలయున్న ఎంత దూరాన ఉన్నా నిన్ను కాపాడి రక్షించుతారు. ఆయన చింతనలోనే గడుపుము. ఆయన అనుమతి లేనిదే ఎవరూ షిరిడీ వెళ్లలేరు. తిరిగిపోలేరు. ఆయన దర్శనము లభించదు. ఆయనను మనసారా స్మరించు. ఆయన కరుణ లభిస్తుంది అని చెప్పగానే బాబాపై అపారమైన భక్తి విశ్వాసములు కలిగి వెంటనే బాబా దర్శనం చేసుకోవాలి అనే ధృడ సంకల్పం ఏర్పడింది దీక్షిత్‌కు.

ఎన్నికల కార్యక్రమము మీద అహమ్మద్ నగర్‌లో మిర్‌కర్ ఇంటిలో దిగాడు. ఎన్నికల కార్యక్రమము పూర్తి అయినది. కాకా షిరిడీ పోవ

నిశ్చయించుకున్నాడు. ఎప్పుడూ బాబా దర్శనం అవుతుందా అని తాపత్రయపడసాగాడు. ఎవరయినా తోడు ఉంటే బాగుండునని మిర్‌కర్‌తో చెప్పినాడు. వీరిని ఎవరి వెంట షిరిడీ పంపుదామా అని ఆలోచించసాగాడు. ఇంత అహమద్ నగర్‌లోనున్న శ్యామామామ గారు మీ అత్తగారికి ఆరోగ్యము సరిగాలేదు. వెంటనే మా అమ్మాయిని తీసుకు రమ్మని కబురు చేయగా శ్యామా అహమద్ నగర్ వచ్చాడు. రాగానే ఆమె ఆరోగ్యము కుదుట పడినదని తెలిసి సంతసించారు. తిరుగు ప్రయాణమునకు సిద్ధమగుచుండగా నానాసాహెబ్ అప్పాసాహెబ్ శ్యామా కలసి మిర్‌కర్ ఇంటికివెళ్ళారు. కాకాను పరిచయంచేశారు. కాకా బాబా దర్శనానికి షిరిడీ వస్తానని అంటున్నాడు. కనుక వీరిని మీతో షిరిడి తీసుకువెళ్ళమని శ్యామాకు చెప్పారు. ఇద్దరు 10 గంటలకు కలసి వెళ్ళాలని నిర్ణయించుకున్నారు. ఇంతలో బాబా సాహెబ్ మిర్‌కర్ బాబా యొక్క పెద్ద చిత్రపటమును తెచ్చి కాకాకు చూపించినాడు. తాను దర్శించుటకు తహతహలాడుచున్న బాబాయే తాను ఆశీర్వదించుటకు ఇక్కడకే వచ్చినాడని తలంచి పరమానందభరితుడ య్యాడు కాకా.

బాబా చిత్రపటాన్ని తీసుకొని రాత్రి 10గంటలకు రైల్వేస్టేషనుకు వెళ్లి రెండవ తరగతి టిక్కెట్లు కొనుక్కున్నారు. రైలు వచ్చి ఆగింది. రెండవ తరగతి కంపార్టుమెంటులో జనం చాలా రద్దీగా ఉంది. కాలు పెట్టే ఖాళీ లేదు. ఎక్కలేకపోయారు. రైలు ఎక్కలేకపోయినాము నీ దర్శనము మాకు రేపు అయినా కలుగుతుందో లేదో అని చింతించు తున్న సమయాన ఇంతలో టిక్కెట్టు కలెక్టరు వచ్చి వారిద్దరిని ఫస్ట్ క్లాస్ కంపార్టుమెంటు ఎక్కించినాడు. ఆయన అనుమతి లభించినది. ఇక ప్రయాణము సుకరముగా సాగును. ఇదంతా వారి దయేనని తలంచారు. కోపర్ గాం స్టేషనులో నానాసాహెబ్ కూడా కలిశాడు. అందరు కలసి షిరిడీ చేరారు. దీక్షిత్ సాయిబాబాను ప్రత్యక్షంగా దర్శించాడు. పాదాభి వందనం చేశారు. సంపూర్ణ సంతృప్తుడయ్యాడు. వారి పాదాలపై ఆనందా శ్రువులు రాల్చాడు. మీ దర్శనభాగ్యం కొరకు తపిస్తున్నాను అని వందనం చేశాడు. దీక్షిత్ నేను నీ కొరకు వేచియున్నాను. అందుకే శ్యామాను అహమ్మద్ నగర్ పంపాను అని సాయి చెప్పారు. దీక్షిత్ ఆనందానకి అవధులు లేకుండా పోయాయి. సాయి చరణాలపై భక్తి నిశ్చలమయింది. సాయి కృపను పొందాడు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

బాబాసేవ కొరకు షిరిడీలో ఒక గృహము నిర్మించుకొని స్థిర నివాస మేర్పరచుకున్నాడు. సాయి సేవకే తన జీవితాన్ని అంకితం చేయదలచు కున్నాడు. సాయి భక్తులకు పరిమితి లేదు. ఈతడొక భక్తిరేణువు. కాని తండ్రి సద్గురువు సాయి ఒక్కడే. మరణమనేది సర్వజీవులకు సహజం. కాని దీక్షిత్‌కు సాయి "నేను నిన్ను విమానంలో మరణము లేని శాశ్వితానంద పధానికి చేరుస్తాను"అని అభయమిచ్చారు సాయి. తదుపరి నానా, దీక్షిత్ ఇద్దరు ఒకే బెర్తుపై కూర్చొని రైలు ప్రయాణం చేస్తున్నారు. సాయిలీలలు మనం చేసుకుంటూ తన్మయులయ్యారు ఇద్దరు. దీక్షిత్‌ను ఎవరో విమానములోకి లాగినట్లు అనిపించింది నానాకు. ఆ ముహూర్తం అకస్మాత్తుగా జరిగింది. అంతే దీక్షిత్ నానా భుజాలపై తల వాల్చాడు. అతనికి నిరవధిక సుఖం లభించింది. దేహాన్ని వదలి ఆత్మజ్యోతిలో లీనమయ్యింది. అంతిమ సమయంలో ఆయన మనసు శ్రీసాయి చరణాలలో లయమయింది. అతని మనస్సు సంపూర్ణంగా కృష్ణార్పిత మయ్యింది.

అది 1926వ సంవత్సరం జ్యేష్ఠ మాసం కృష్ణ పక్షం ఏకాదశినాడు. ఈ కర్మభూమిని వదలి బ్రహ్మైక్యమయినాడు దీక్షిత్ ధన్యజీవి. కాకాసాహెబ్ దీక్షిత్ ప్రతి నిత్యము ఏకనాధ్ భాగవతపారాయణ బాబా సమాధి చెందక ముందు నుండి తాను తుది శ్వాస విడచువరకు సాగుతూనే యున్నది.

బాలారాం ధరంధర్:1878-1925

బొంబాయిలోని శాంతాక్రుజ్‌లో బాలారాం దురంధర్ అనేవ్యక్తి ఉండేవాడు. హైకోర్టు న్యాయవాది. న్యాయ శాస్త్ర కళాశాల ప్రిన్సిపాల్‌గా కూడా పని చేశారు. వారి కుటుంబ సభ్యులందరు పరమ భక్తులు. ఈయన పండరీ పుర విఠోబా భక్తుడు. 1912 సంవత్సరములో సాయిబాబాను దర్శించుట ఆయనతో పరిచయమేర్పడినది. దురంధర సోదరులు మన దర్బారునకు వచ్చుచున్నారు అని వారు రాక ముందే బాబా చెప్పినాడు. కొద్ది సేపటిలో వారందరు వచ్చి బాబా పాదాలకు నమస్కరించి వినమ్రతతో అందరు వారి ప్రక్క నిలుచున్నారు. వారితో మనము ఆరు సంవత్సరముల నుండి పరిచయస్తులమే అని బాబా చెప్పినాడు. భోజనసమయమగుటచే అందరులేచి భోజనములు ముగించి

నారు. అందరు మసీదుకు చేరిరి. బాబా చిలుము త్రాగుచూ బాలా రామునకిచ్చి పీల్చుమనెను. బాలారామ్ అలవాటు లేదు. అయినను బాబా ఆజ్ఞను మీరలేక కష్ఠముగా పీల్చెను. నమస్కరించి బాబాకు చిలుమును అందించినాడు. అంతలో అతనికేదో హృదయములో ఏదో అలజడి బయలుదేరి మరుక్షణములో బరువు తీసినట్లాయెను. ఎప్పుడు లేని ప్రశాంతత కలిగినది. శ్వాస పూర్తిగా ధారాళముగా అడి పూర్తి ప్రశాంతత ఏర్పడినది. ఆయనకు చాలా కాలమునుండి ఉబ్బిన వ్యాధి కలదు. అది పూర్తిగా నయమయినది. తిరిగి అతని జీవితములో ఆ జబ్బు కనుపించలేదు.

ఆతనికి గురువారము రాత్రి చావడి ఉత్సవములు చూచు భాగ్యము కలిగినది. హారతి అయిన తరువాత పాండురంగని తేజస్సు స్ఫుటముగా కాంచినాడు. ఆయన ఆనందమునకు అవధులులేవు. పరమానంద భరితుడయ్యాడు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

శ్రీ షిర్డీ సాయిలీలామృతం

ఇరవై ఎనిమిదవ అధ్యాయము

1. ద్వారకామాయి : కన్నతల్లిలా రక్షణ కలిగిస్తుంది.
2. అన్నాసాహెబ్ దాబోళ్కర్ : హేమాండ్ పంత్ జీవితం
3. హరి వినాయక్ సాఠె–నార్కే : భార్యా వియోగముతో షిరిడీ చేరి ఆయనసేవకే అంకితమయినారు.
4. సాఠెవాడ : షిరిడీలో మొదట భక్తుల కొరకు ఏర్పడినవసతి గృహం
5. సపత్నేకర్ దంపతు : కుమారుడు మరణించిన తదుపరి బాబాపైఅపారమైన విశ్వాసమేర్పడినది.
6. బాబాసహచర్య భక్తులు :

1. చావడి 2. లక్ష్మీభాయి గృహము
3.మహల్సాపతి గృహము 4. శ్యామాగృహము
5.సమాధి మందిరము 6.ఖండోబా దేవాలయం
7. గురుస్థానం 8. గణేశ, శని, శివాలయాలు
9. షిరిడీలోని సమాధులు

ద్వారకామాయి

మట్టితో కట్టి శిధిలావస్థలో నున్న మసీదులోనే బాబా రెండవసారి షిరిడీ వచ్చినపుడు నివశించారు. తదుపరి ఆ మసీదుకే "ద్వారకామాయి" అను పేరిడినారు బాబా. అప్పటిలో వారి దర్శనానికి ముఖ్యముగా భక్త

మహల్సాపతి, అప్పాజోగే, కాశీరాంలు మాత్రమే వచ్చేవారు. 1858వ సంవత్సరము నుండి బాబా సమాధి చెందేవరకు ఈ ద్వారకామాయిలోనే వున్నారు.1912వ సంవత్సరములో నగిషీరాళ్లు పరిచినారు. ప్రక్కనే అగ్నిహోత్రము, (ధుని)కలదు. ధునికి ఎదురుగానున్న చిన్నరాతి కట్టడముపై ఎడమచేతి నుంచి దక్షిణముఖముగా కూర్చొనేవారు. ఉదయములేచిన తరువాత ధుని దగ్గరనున్న స్థంబమును ఆనుకొని ధ్యానములో నుండేవారు. పగటివేళ ఇటుకరాతిపై చేతినాన్చి కూర్చొనే వారు. రాత్రివేళ రాతిని తలక్రిందపెట్టి పరుండేవారు. కాఫీ, టీ త్రాగేవారు కాదు. తాంబూలము మాత్రము రెండుపూటల వేసుకునేవారు. ధుని ప్రక్కన ఒకస్థంభము కలదు. దానినే 'కవ్వ' మందురు. పొయ్యివద్దనున్న సమయమున దానిని పట్టుకొని కూర్చొనేవారు. భక్తుల నుండి తాను స్వీకరించిన పాపములను ఈ కవ్వముద్వారా విసర్జించేవారు. భక్తుల సర్వపాపములు పరిహారమయ్యేవి. భక్తులను పునీతులగావించేవారు. భక్తులు ఈతిబాధలను మరచి మానసిక విశ్రాంతిని సుఖశాంతులు పొందేవారు. వారి పాపకర్మలు ప్రక్షాళన మయ్యేవి. ఈ స్థంబమును తాకి శరీరమునానించి ధ్యానించిన సర్వరోగహరమగునని భక్తుల విశ్వాసము. ఇదిసత్యము. అక్కడ ఒక పొయ్యి గలదు. ఆ పొయ్యిపై తానే స్వయముగా వంటచేయుచూ ఉడికేగిన్నెలో తనచేతి నుంచి గరిటలా కలియబెట్టేవారు. ఆ ఆహారమును ఎక్కువగా బీదలకు పెట్టేవారు. అచ్చటనే తులసికోట కలదు. భక్తులు మసీదులో దీపములు వెలిగించి హారతులనిచ్చి పూజించెదరు. బాబా కూర్చొనే రాయిదగ్గర "తాబేలు" చిహ్నమును చెక్కించినారు. ఆ రాతిపై పాలరాతి పాదుకలనుంచినారు. ఆ పటమునకు ఒక ప్రక్క పులి విగ్రహమును వేరొక ప్రక్క గుర్రపు విగ్రహమునుంచినారు. తులసి కోటకు ఈశాన్యమున ఒక గది కలదు. ధునినుండి తీసిన ఊదిని అందు భద్రపరచెదరు. ఇదియే షిరిడి సాయిబాబా ధనాగారము. ఈ విభూతి సమస్త రోగ నివారణము సకల సంపదలకాలవాలము మానవజన్మకు చరితార్థదాయకము.

మొదట శ్యామా అనుగుర్రమును ఈ గదియందుంచెడివారు. బాబా స్నానము చేయించుటకుపయోగించు బండ అచ్చటనే గలదు గోడ వద్ద తిరుగలి గోధుమల బస్తా గలవు. గోధుమ బస్తాను ప్రతి శ్రీరామ నవమి

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

నాడు మార్చెదరు. మసీదు గోడకు ఉన్న "గూటిని" నింబారు అంటారు. ఇది భగవంతుని నిర్గుణ స్వరూపముగా" భక్తులు భావించి పూజిస్తారు. భక్తులు స్పృశించి నమస్కరిస్తారు. ధుని ప్రక్కన ఒకనీటికుండ ఒక మట్టి పాత్ర కలదు. "ద్వారకమాయి"లో నివేదన చేసిన ప్రసాదమును ఆ మూకుడులో నుంచెదరు. దానిని భక్తులు మహాప్రసాదముగా స్వీకరించి భుజింతురు. కుండలోని నీటిని తీర్థముగా స్వీకరింతురు. ధుని ప్రక్కన పాదుకలు గలవు వానికి నమస్కరింతురు. మధ్యాహ్న హారతి తరువాత మసీదు ముందు గోడకు అనుకొని భక్తులను పలుకరిస్తూ ఊదిని వారి నుదుటనపెట్టి తనహస్తముతో తలపై స్పృశించి దీవించెడి వారు. అక్కడ నాలుగు అడుగుల ఎత్తులో పాదుకలు ప్రతిష్టించిరి. రోడ్డు వైపు ఒకగంట కలదు. దీనిని పగలు 11 గంటలకు మ్రోగించెదరు. ద్వారకామాయి వద్ద రెండు రధములు గలవు. చావడి ఉత్సవములందు వీనిని ఉపయోగించెదరు. వెండి పల్లకిని గురువారము ఉత్సవములందు ఉపయోగింతురు. **1886వ సంవత్సరములో 72గంటలు బాబా సమాధి స్థితిచెంది మరల తిరిగి నిజస్థితి చెందినారు.** ఈ ద్వారకామాయి అంత అతిపవిత్రమైన ప్రదేశమిది. **1918 అక్టోబరు 15వ తేదీన బాబాకు దేహ త్యాగ మొనర్చినది.** ఈ ద్వారకామాయిలోనే బాబామసీదులో ధుని ఎదురుగా తన ఎడమచేతిని ఒక రాతిపై నుంచి కూర్చొన్న భంగిమను "ద్వారకామయి'పోటో అందురు. ద్వారకామాయి ఎంత పవిత్రమైనదో బాబా చిత్రము అంత పవిత్రమైనది.

ఎవరయితే "ద్వారకామాయి" మెట్లపై కాలుమోపుతారో వారికి కష్టములు తొలగి సకలసంపదలు చేకూరి ఆయురారోగ్యములతో ఆనందముగానుందురు. అని బాబా భక్తులకు పదేపదే చెప్పేవారు. బాబా అనుమతి లేనిదే ఎవరూ షిరిడీ రాలేరు. ద్వారకామయి మెట్లు ఎక్కలేరు. వారి అనుమతిలేనిదే తిరిగి వెళ్లలేరు. బాబాను మనసారా స్మరించండి. వారి అనుమతిని పొందండి. ఆయన అనుమతి లభించిన మరుక్షణం మీరు తెలియకుండా షిరిడీ రాగలరు. వచ్చిన వారు సమాధిని దర్శించుకోగలరు. సమాధిపై నున్న వారి దివ్యమంగళ విగ్రహాన్ని దర్శించి తరించండి. బాబాను దర్శించగలమా ఇది మనకు సాధ్యమా. అంత దూరము వెళ్లగలమా అను సందేహము అణుమాత్రము వద్దు. ఆయనను

మనసారా ఒక్కసారి స్మరించిన చాలును. ఆయన భక్తసులభుడు. భక్తుల పాలిట కరుణామయుడు. దయాళువు, సర్వ జన సంరక్షకుడు. సర్వ జనులను సంస్కరింప అవతరించిన అవతారమూర్తి. ఆయన అవతార లక్ష్యమిదియే. మీరు మోయలేని బరువును మోయనవసరము లేదు, ఎక్కలేని హిమాలయ పర్వతములను ఎక్కనవసరములేదు. నిర్జనారణ్యముల సంచరించ నవసరములేదు, శ్వాసను బంధించి ప్రాణాయామము చేయనవసరములేదు. మనసారా నామస్మరణ చేయండి. మీ నిత్యకృత్యములనాపనవసరములేదు. వాటిని యధావిధిగా నిర్వహించుకొనుచూ ధ్యానించండి. సర్వప్రాణులను సమానముగా ఆదరించండి. నీకు వీలయినంత వరకు ఎదుటివారికి సహకరించండి. క్రోధాలు కార్పణ్యాలువద్దు మనస్సులో ప్రశాంతత నెలకొల్పుకోండి. ఇంద్రియముల నిగ్రహించుకొనండి.

ఈ ద్వారకాయి మనది. ఈ మసీదు వడిలో నీవు కూర్చుంటే నీ తల్లిఒడిని చేరినట్లే. ఇది నీకు నిర్భయత్వాన్నిస్తుంది. మరే చింతా ఉండదు. మసీదు మాయి ఎంతో దయ గల తల్లి. కల్లాకపటం ఎరుగదు. భక్తులకు మాతృమూర్తి ఎవరు ఎలాంటి విపత్తులో నున్నా ఎంత ప్రమాదకరమైన పరిస్థితులలోనున్న ఆ తల్లి వారిని తన అక్కున చేర్చుకొని సంరక్షిస్తుంది. ఈ తల్లి నీడను ఎవరయినా ఆశ్రయిస్తే వారి ఇక్కట్లు గట్టెక్కినట్లే. ఇదే "ద్వారకామాయి" "ద్వారావతి" అని చెప్పేవారు బాబా.

1. శ్రీసాయి దర్శన తలంపే సమస్య పరిష్కారానికి నాంది.
2. షిరిడీ ప్రవేశమే సర్వదుఃఖ పరిహారము
3. ద్వారకామాయి ప్రవేశమే కన్న తల్లి ఒడిన చేరిన రక్ష.
4. శ్రీ పావనసాయి సచ్చరిత్ర శ్రవణమే సర్వ పాపపరిహారము
5. శ్రీ పావన సాయి లీలల మననమే అద్వైత సిద్ధికి సోపానం
6. శ్రీసాయి పావన చరిత పఠనమే సంసార సోపానం.

శ్రీఅన్నాసాహెబ్ దాభోళ్కర్ (హేమాడ్ పంత్)

అన్నా సాహెబ్ దాభోళ్కర్ థాణా జిల్లాలోని "కేళ్వేమాహిము" గ్రామము నందు ఒక ఆర్యగౌడ సారస్వత బ్రాహ్మణ కుటుంబము నందు 1859వ సంవత్సరములో జన్మించాడు. తల్లిదండ్రులు లక్ష్మీ రఘునాధులు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

భరద్వాజ గోత్రం. వారి తాత తండ్రులు దైవభక్తి గలవారు. ఈతడు తన ప్రాథమికవిద్యను స్వగ్రామము నందు పూర్తి చేసినాడు. పూనాలో ఐదవ తరగతి వరకు ఆంగ్ల విద్య నభ్యసించాడు. వారి ఆర్థిక పరిస్థితులంత సరిగాలేక పై చదువులు నభ్యసించలేదు. ఒకచిన్న పరీక్ష ప్యాసు అయి ఉపాధ్యాయునిగా ఉద్యోగములో చేరినాడు. వీరి సత్ప్రీలత, సేవానిరతి గమనించి మెచ్చుకొని వానికి ప్రభుత్వము వారు తలారీయను గ్రామోద్యోగిగా నియమించిరి.తరువాత గుమస్తా అయినాడు. తరువాత మామల్తదారు తదుపరికచేరీలో హెడ్ గుమస్తా అయినాడు. తరువాత అటవీ శాఖలోను తదుపరి గుజరాత్‌లోని బ్రోబ్‌లో నియమింపబడి తమ బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించుటచే 1901వ సంవత్సరములో థాణాజిల్లాలోని శాహపురంలోనూ మమల్తదారు అయ్యారు. 1903లో ఫస్టుక్లాసు మెజస్ట్రీట్‌గా బాంద్రాలో నియమింప బడ్డారు. 1907వరకు ఉద్యోగము చేసిరి. 1910లో తిరిగి బాంద్రాలో రెసిడెంట్ మెజస్ట్రీట్‌గా నియమితులయిరి. ఈ సందర్భములో షిరిడీ వెళ్లి బాబాను దర్శించు మహద్భాగ్యము కలిగినది. 1916లో పదవీ విరమణచేసిన తరువాత బాబా సమాధిచెందు వరకు సాయి సేవలోనే నిమగ్నులయినారు. సాయి సమాధి అయిన పిమ్మట 1929లో తాను మరణించువరకు శ్రీ షిరిడీ సాయి బాబా సంస్థానమును సమర్థవంత ముగా నడిపిరి. ఆయనకు ఒక కుమారుడు ఐదుగురు కుమార్తెలు గలరు. అందరు క్షేమమే. హేమడ్ పంత్ తన స్వానుభవాన్ని ఈ విధంగా వ్యక్తపరచి యున్నారు.

కాకాసాహెబ్ దీక్షిత్‌తోను, నానాసాహెబ్ చందోర్కర్‌తోను **నాకు** ఎక్కువ స్నేహముండెడిది. వారు **నన్ను** ఎప్పుడూ షిరిడీవెళ్లి బాబా దర్శనం చేసుకోమని బలవంత పెడుతుండెడివారు. సరేనని దాటవేయుచు**న్నా**ను. "లోనాకా" లో **నున్న నా** స్నేహితుని కుమారునికి జబ్బు చేసినది. ఎన్ని మందులు వాడినను తగ్గలేదు. తుదకు వారి గురువులను పిలిపించుకుని వారిచే పూజలుచేయించి విభూతులు పెట్టించిరి. పిల్లవాని వ్యాధి తగ్గలేదు. కుర్రవాని వ్యాధి తగ్గించలేని గురువుల ఏమి గురువులు అని సంశయించి షిరిడీ ప్రయాణం వాయిదా వేసుకొంటిని. నానాసాహెబ్ బాంద్రావచ్చి **నన్ను** పిలిపించి షిరిడీ ప్రయాణమువాయిదా వేసుకున్నం

దుకు కోపించి వెంటనే వెళ్లిరమ్మని బలవంతపెట్టెను. ఆ రాత్రి షిరిడీ వెళ్ళ నిశ్చయించుకొని బాంద్రా నుండి దాదరు వెళ్లి అచ్చట నుండి మన్మాడు రైలు ఎక్కవలెననుకొంటిని. బండి బయలుదేరే సమయానికి మహమ్మదీయుడు ఒకడు వచ్చి నీవు షిరిడీ వెళ్లుచున్నావు గదా దాదరు స్టేషనులో దిగివద్దు. మన్మాడు మెయిలు దాదరులో ఆగదని అందుచే ముందుకు పోయి బార్‌బందరుస్టేషనులో దిగమని సలహా యిచ్చి వెళ్లినారు. అలా **నేను** వారి సలహా పాటించకపోతే **నేను** షిరిడీ మరునాడు చేరే వాడనుకాను. ప్రయాణములో ఇన్ని ఆటంకములు కలిగెనేయని సందేహించేవాడను. 10 గం॥లకు షిరిడీ చేరగానే కాకాసాహెబ్ దీక్షిత్ నా కొరకు వేచియున్నాడు.అది 1910వ సంవత్సరము. వెంటనే బాబా దర్శనానికి వెళ్లాను. సాయి పాదాలపై పడ్డాను. అంతే నాలో ఏదో ఎనలేని మార్పు కలిగింది. నా మనస్సుకు ప్రశాంతత ఏర్పడింది. నా జీవితములో అలాంటి ప్రశాంతత **నేను** ఎన్నడు అనుభవించి యుండ లేదు. నా సర్వేంద్రియములు తృప్తి చెందాయి.అత్యాంతానుభూతిని పొందినాను. నన్ను షిరిడీవెళ్లి బాబాదర్శనం చేసుకొమ్మని ప్రోత్సహించిన వారి ఋణము నేనెన్నటికి తీర్చుకొనలేను. వారు చెప్పిన దాని కంటె నూరు రెట్లు అధిక అనుభూతిని పొందాను.

నేను షిరిడీ చేరిన మొదటి రోజున బాబా సాహెబ్ బూటీకి **నాకు** గురువు యొక్క ఆవశ్యకత మీద వాగ్వివాదం జరిగింది. స్వేశ్చను విడువరాదు. మన కర్మలను మనమే చేయుటకు గురువు యొక్క ఆవశ్యకత ఏమిటి? ఏపని నిర్వహించక సోమరిగానున్న గురువు ఏమి చేయగలడు. ఇతడు సద్గురువు మహిమలను గొప్పదనాన్ని ప్రాముఖ్యతను గుర్తించేవాడుకాదు. వితర్కానికి ముందుండువాడు. తను అతి తెలివిగల వాడనని గర్వించేని గర్వివాద ప్రతివాదనలలో తలదూర్చువాడు. బూటీ తదుపరి ఎవరి ప్రారబ్దమువారిది అని నేను వాదించితిని. కానున్నది కాక మానదు. మనుజుడు ఒకటి తలంచిన దైవము మరొకటి తలంచును. నీతెలివితేటలు, గర్వము, అహంకారము ఏమియు పనికిరావు.

అనువాదముతో ఒక గంట గడచెను కాని ఏమి తేలలేదు. మనశ్శాంతి కరువైనది. మనసు వ్యాకులత చెంది అలసిపోతిని. తదుపరి మసీదు చేరితిమి. బాబా కాకాను పిలచి వాడలో ఏమి వివాదము జరుగుచున్నది.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

హేమాండ్ పంత్ ఏమనుచున్నాడు అని ప్రశ్నించెను. మా వివాదము వారికెలా తెలిసినది అని ఆశ్చర్యపడితిని. నన్ను హేమాడ్‌పంత్ అని సంబోధించినాడు బాబా. "హేమాడ్‌పంత్ " అను నాతడు దేవగిరి యాదవ రాజుమహాదేవన్ అను రాజునకు ప్రధానామాత్యుడు. ఆయన గొప్ప పండితుడు. మంచి ప్రతిభాశాలి, చతుర్వర్గ చింతామణి, రాజ ప్రశస్తి యను గొప్ప గ్రంధరచయిత పైన మోడీ భాషను ఒక నూతన పద్ధతిన గణితమును కనిపెట్టినాడు. ఇక **నేను** వారికి పూర్తి వ్యతిరేక పరిజ్ఞానము గలవాడను. మేధాశక్తి లేనివాడను. మరి సాయి బాబా నాకెందుకు ఈ బిరుదునొసంగెనో తెలియకున్నది అని ఆలోచించసాగెను. నా అహంకార మును అణచుకొని నమ్రత కలిగి యుండమని సూచించినాడేమో అని అనుకున్నాను.

భవిష్యత్ తెలిసియే ఆయనకు ఆ బిరుదునిచ్చియున్నాడు. శ్రీసాయి సంస్థానమును అతిచాకచక్యముగా, సమర్థవంతముగా నడిపినారు. శ్రీసాయి సచ్చరిత్రను గొప్ప గ్రంథముగా రచించి భక్తులకు సాయి లీలలను ప్రత్యక్షముగా దర్శించు రీతిన మనకు వివరించినారు. బాబాను అపారమైన భక్తితో పూజించినారు.

హేమాండ్ పంత్ భార్య రుక్మాబాయి అనుకూలవతి, సుశీల, భక్తి పరాయణురాలు, మితభాషి, సద్గుణశీలి, సాయిపై అపారమైన భక్తి గలది. ఈయనతల్లి దండ్రులు లక్ష్మీరఘునాదులు, 1859వ సం॥ మార్గశిర శుక్లపంచమినాడు జన్మించినారు. 1929 ఆషాడ శుద్ధనవమి నాడు సాయిసాన్నిధ్యం చేరినారు. ఈ గ్రంధాన్ని 1922 చైత్రమాసంలో వ్రాయటం మొదలుపెట్టి 1929 జ్యేష్ఠమాసం నాటికి 52 అధ్యాయాలు పూర్తి చేశాడు. ఈతనికి ఒక కుమారుడు ఐదుగురు కుమార్తెలున్నారు. కుమారుడు డాక్టరు, చివరి కుమార్తె డాక్టరు.

హరివినాయక్ సాఠే - నార్కే

హరివినాయక్ సాఠె అనేవారు బొంబాయిలో డిప్యూటీ కలెక్టరుగా పని చేసేవారు. వీరిని **H.V.** సాఠె అని కూడా పిలుస్తుండేవారు. వీరికి అకస్మాత్తుగా బార్యా వియోగం సంభవించింది. ఆ వియోగంతో మనసు కలత చెంది వికలమై చింతించుచున్నాడు. ప్రొఫెసర్ జి.జి నార్కే అనే వ్యక్తి సాఠెకు ప్రాణ స్నేహితుడు. ఆయన ఈ వార్త విని, సాఠెను

పలుకరించుటకు వచ్చి చింతించుచున్న మిత్రుని చూచి అనేక విధముల ధైర్యముచెప్పి చూచినాడు. కాని వాని దుఃఖము మరపించుట కష్టమయి నది. దానిని మాన్పుటకు మహనీయుల దర్శనము చేత దుఃఖ నివృత్తి కలుగుతుందని తలంచి సాఠెను షిరిడీ బాబా దర్శనానికి తీసుకు వెళ్ళినాడు. సాఠె బాబా దర్శనం చేసుకున్నాడు. కొన్ని సందర్భాలలో బాబా సాఠె వైపు చూస్తూ చేతులతో అనేక క్రియలు చేస్తూ అప్పుడప్పుడు పెద్దగా నవ్వుతూ ఉండేవాడు. ఈ వింత చర్యలనుచూచి ఇతను పిచ్చి వాడా? మహనీయుడా అను సందేహము పొడ సూపేది. ఆ సందేహం మనసులో ఉంది కాని ప్రతినిత్యం దర్శనం చేసుకొనుచుండేవాడు. ఒకనాడు సాఠె "పికర్ నకరో" నీవు విచారించవద్దు అని అన్నాడు బాబా. దేహము నశించేది. దానిపై భ్రాంతి వదలుకో విచారము నీటిపై కెరటాల లాంటివి తొలగిపోతాయి. ఇటువంటి సంఘటనలు ప్రతి వ్యక్తికి లోకంలో సంభవిస్తూనే వుంటాయి. వాటి కొరకు దిగులు చెందకు. ధైర్యము తెచ్చుకో. నీబిడ్డను కాపాడుకో అన్నారు. మరల సాఠెకు ఆశ్చర్య మేసింది. ఇంతవరకు నా పేరుగాని, నా గ్రామము గాని, నా నివాసము గాని, నా కుటుంబ పరిస్థితులుగాని నాకు బిడ్డకలిగి ఆమె మరణించినదని గాని ఏ వివరములు బాబాకు అసలు తెలియవు. ఇచ్చట మరి ఎవరికి తెలియవు. బాబా త్రికాలజ్ఞుడు, సర్వాంతర్యామి, మహాత్ముడు, మహా పురుషుడు అని విశ్వసించాడు. దర్శనము చేసుకొని వెంటనే వెళ్లాలను కున్నవాడు. కొన్నిదినములు అచ్చటనేయుండి బాబాపై భక్తి విశ్వాస ములు పెరిగి ఆయన సేవకే అంకితమయినాడు.

సాఠేవాడా

భక్తులవసతి కోసం షిరిడీలో మొట్టమొదట వసతి గృహాన్ని నిర్మించి నాడు సాఠె. బాబా మొదట కాలిడిన వేపచెట్టు చుట్టూ వున్న స్థలమును కొని వాడాను నిర్మించినాడు. ఇప్పటికి ఆ వసతి గృహమున్న వీధిని "సాఠేవాడా" అంటారు. రాను రాను సాఠెకు ధన కనక వస్తు వాహనాలపై విరక్తి కలిగింది. ఉద్యోగము సంపాదన కొరకే గదా చేయుట. ఇవన్నీ అనిత్యాలు వీటితో శాంతిలభించదు. అను చింతపడుతూ మరల షిరిడీ రాగా సాఠెను చూచి బాబా చిరునవ్వు నవ్వుతూ ఏమి ఉద్యోగముపై

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

విరక్తి చెందినట్లున్నావు. ఈ ధనమంతా ఎందుకని ఆలోచిస్తున్నావు. ఈ ధనాన్ని మంచి కార్యాలకు వినియోగించు. షిరిడీలో కోట కట్టించు అన్నారు. నేను అంత కోటీశ్వరుడను కాను గదా అన్నాడు సాఠె. చేతనైనంత వరకు చేస్తుండు. ఆపై నేనున్నాను భయమెందుకు అన్నారు బాబా. సాఠె మేనమామ దాదాకేల్ కర్ వచ్చి షిరిడీలో స్థిరనివాస మేర్పరచుకున్నాడు. సాఠే పంపిన డబ్బుతో షిరిడీలో గృహకట్టడములు నిర్మించారు. ఈ కట్టడాలతో గ్రామం బాగా అభివృద్ధి చెందింది. వీరిద్దరి సహకారంతో చాలా పనులు పూర్తయ్యాయి. తదుపరి బాబా అన్ని కార్యక్రమములకు సాఠేను ప్రధాన వ్యక్తిగా భావించి అన్ని కార్యక్రమ ములు వారికే అప్పగించేవారు. వారి చేతనే చేయించేవారు. ఈ చర్యకు భక్తులు కొంత మందికి సాఠేపై అసూయ ఏర్పడింది. బాబా దగ్గర చేరి సాఠేపై అనేకమైన ఆరోపణలు చేయ మొదలుపెట్టారు. ఆ పరిస్థితిని గమనించిన బాబా అట్టి వారికి ఏ పేరు పెట్టవలయును అని వారినే అడిగాడు బాబా. "భిక్షకులకు శత్రువు" అని పేరు పెట్టండి అని సలహా యిచ్చారు. అవును బిక్షకులకు శత్రువులు ఎవరు "కుక్కలు" అనగా బాడీలు చెప్పువారు "కుక్కలతో" సమానము అని మందలించారు.

రాను రాను భక్తులలో ద్వేషం పెరుగుతూ వచ్చింది. దీనికి కారణం వచ్చే దక్షిణలన్నీ హుండీ ఏర్పరచి దానిని జాగ్రత్తపరచి వాటి ద్వారా భవన నిర్మాణం చేయించాలని సాఠె సంకల్పము. అక్కడ ట్రస్టుకు సాఠె ప్రధానకర్త. ఆయన దురదృష్టవశాత్తు ఆ సమయమున దొంగలు పడ్డారు. అది సాఠె చేయించాడను అపవాదు ఆయనపై మోపారు. ఒక దినాన సాఠె అతని మామ ప్రయాణమై గ్రామాంతరము వెళ్లుచుండగా మార్గమధ్యమున ఒక వ్యక్తి గొడ్డలి చేత ధరించి ఎదురు వచ్చుట గమనించిన సాఠేమామ ఇక్కడ నీవు ఉండుట తగదు. నీవు ఎక్కడికైనా వెళ్లి బాబా నామాన్ని స్మరించుకుంటూ కొంత కాలం గడుపుము అని గట్టిగా చెప్పి షిరిడీ నుండి సాఠేను పంపివేశాడు. గత్యంతరము లేక షిరిడీ వదలి వెళ్లినాడు. సాఠె వెళ్లినది మొదలు బాబా సాఠే సాఠే అని పలుమార్లు కలువరించెడివారు. బాబాకు అత్యంత ప్రియులు సాఠే.

తదుపరి శ్యామాను దగ్గరకు తీసేవారు బాబా.

సపత్నేకర్

సపత్నేకర్ షోలాపూర్ జిల్లా అక్కల్ కోట నివాసి. ఈతడు న్యాయవాది. పరీక్షకు సేవడే అను విద్యార్థులతో కలసి చదువుకొనుచుండెను. వారి అందరిలో సేవడేకు ఏమియు రాకుండెను. తక్కిన విద్యార్థులు సేవడేను పరిహసించిరి. నాకు సాయిబాబాపై భక్తి కలదు. ఆయన నన్ను ఉత్తీర్ణు డగుదువు అని ఆశీర్వదించెను. ఆ ఆశీర్వచన బలముచే నేను తప్పక పరీక్ష యందు కృతకృత్యుడనుకాగలనని నా దృఢ సంకల్పము అని చెప్పినాడు సేవడే ఆతనికి సాయిబాబాపై గలమూఢ నమ్మకమునకు ఆశ్చర్యమొంది బాబాను కూడా తూలనాడినాడు.

సపత్నేకర్ న్యాయవాది పరీక్షలో ఉత్తీర్ణుడై అక్కల్ కోటలోనే న్యాయవాద వృత్తిని ప్రారంభించెను. తదుపరి 10సం॥ల పిమ్మట అనగా 1913వ సం॥లో అతని యొక్క కుమారునికి గొంతు వ్యాధి సోకి మరణించెను. దానితో సపత్నేకర్ మనస్సు వికలమై పుణ్యక్షేత్రముల దర్శించి శాంతిని పొందవలెనని పండరీపురము గాణగాపురము మొదలగు పుణ్య క్షేత్రములు దర్శించినను శాంతిలభించలేదు. వేదాలు పఠనము గావించి నను మనఃశాంతి కుదరలేదు. అంతకు ముందు సేవడే బాబాపై చెప్పిన మాటలు జ్ఞప్తికి వచ్చి షిరిడీ పోయి శ్రీ సాయిని దర్శించవలెనను కోరిక కలిగినది. తన సోదరుడగు పండితరావుతో కలసి షిరిడీ వెళ్లి బాబాను దూరము నుండే దర్శించినంత మాత్రాన కొంత మనఃశాంతి కలిగినది. భక్తితో ఒకటెంకాయను బాబా దగ్గర నుంచి పాదములకు సాష్టాంగ నమస్కారంచేయగా బయటకు పొమ్మని బాబా అరచెను. బాబా కటాక్ష మును పొందుటకెవరి సహాయమునైనా తీసుకొనుటకు ప్రయత్నించెను. బాలా షింపీ సహాయంతో బాబా దగ్గరకుచేరి బాబా పాదాలకు మరలా నమస్కరించగా వెడలిపొమ్మని అరచెను. సపత్నేకర్‌కు ఏమియు తోచక అన్నదమ్ములిద్దరు చేతులు జోడించుకొని బాబా ముందుండగా మసీదు ఖాళీ చేయమని ఆజ్ఞాపించాడు. బాబా ఇద్దరూ విచారముతో ఏమి చేయటకు తోచక నిరాశతో సపత్నేకర్ షిరిడీని విడువవలసి వచ్చెను.

ఒక సంవత్సరం గడచిన పిదప సపత్నేకర్ మనఃశాంతి లభించక తుదకు కాశీ వెళ్లుటకు నిశ్చయించుకొనెను. ఆతడు బయలుదేరుటకు రెండు రోజులముందు అతని భార్య ఒకస్వప్నమును గాంచెను. ఆమె

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

స్వప్నములో నీళ్ళ కొరకు కుండను చేపట్టి బావికి పోవుచుండ అక్కడ నొక ఫకీరు తెల్లగుడ్డలు ధరించి తలకు గుడ్డ కట్టుకుని వేపచెట్టు క్రింద కూర్చొని ఇట్లనెను. ఓ అమ్మాయి అనసరంగా శ్రమపడెదవేలా! నేను స్వచ్ఛమైన జలంతో నీకుండను నింపెదను అనెను. ఆ ఫకీరునుచూసి భయపడి ఉత్తకుండతో వెనుదిరిగి పోవుచుండ ఫకీరు ఆమెను వెంబడించెను. ఇంతలో ఆమెకు మెలకువ వచ్చినది. ఆమె భర్తతో చెప్పగా ఇదియే శుభ శకునమని తలంచి వాళ్లిద్దరూ షిరిడీకి బయలుదేరి వెళ్లి బాబాను దర్శించిరి. ఆమె చూచిన స్వప్నములో కాంచిన ఫకీరుకు ఈయనకు బేధములేదు. వారే వీరు అని తలంచి మిగుల భక్తి భావంతో బాబాకు సాష్టాంగనమస్కారంచేసి అచ్చటనే కూర్చుండెను. ఆమె అణకువనుచూసి బాబా సంతసించి ఒకకథ చెప్పెను. నా చేతులు పొత్తి కడుపు నడుము చాలారోజుల నుండి బాధపెట్టుచున్నవి అనేక ఔషధములు తీసుకొంటిని ఫలితము కనుపించలేదు. విసుగుచెందితిని కానీ నొప్పులన్నియు ఇచ్చటకు వచ్చిన వెంటనే ఆశ్చర్యకరముగా తగ్గిపోయినవి అనిచెప్పినారు బాబా. ఇదిఅంతయు సపత్నేకర్ భార్యనొప్పుల వృత్తాంతమే. బాబాదర్శన మాత్రాన నొప్పులన్నితగ్గి ఉపశమనము కలిగినందుకు సంతసించెను.

సపత్నేకర్ మరలా బాబాకు నమస్కరించగా బయటకు పొమ్మనెను. ఇది ఇంతకు ముందు బాబాను ఎగతాళిచేసి నిందించిన ఫలమని సపత్నేకర్ గ్రహించినాడు. ఒంటరిగా బాబాను దర్శించి బాబా పాదాలపై తన శిరస్సునుంచి ప్రాధేయపడి వేడుకొనగా బాబా తన హస్తము నుంచి దీవించి సపత్నేకర్‌ను లేపెను. సపత్నేకర్ బాబా కాళ్ళను నొక్కుచూ అక్కడే కూర్చొనెను. అంతలో ఒకగొల్లస్త్రీవచ్చి బాబా నడుము పట్టుచుండగా బాబా ఒకకథ చెప్ప మొదలిడెను. అందులో సపత్నేకర్ కష్టములన్నియు కొడుకు మరణించుట మొదలగు విషయములన్ని వివరించెను. ఆ చెప్పిన చరిత్ర అంతయు తన దేనని సపత్నేకర్ మిక్కిలి ఆశ్చర్యపడి బాబా సర్వజ్ఞుడని అందరి హృదయములలో ఆలోచనలను వారి మనస్సును గ్రహించగలడు అని తలంచుచుండగా బాబా తనవైపుచేసి వీరి కుమారుని నేను చంపితినని నిందించుచున్నాడు. నేను లోకుల బిడ్డలను చంపెదనా ఈతడు మసీదుకు వచ్చి ఏడ్చుచున్నాడు అదే బిడ్డను వీని

భార్య గర్భములోని మరల తెచ్చెదను అని చెప్పి బాబా తన హస్తమును సపత్నేకర్ శిరస్సుపై నుంచి దీవించెను.

సపత్నేకర్ పూజా సామాగ్రితో తన భార్యతో మసీదుకు వెళ్లి బాబాను పూజించి వారి వద్ద ప్రసాదమును పుచ్చుకొనుచుండిడివారు. సపత్నేకర్ మాటిమాటికి నమస్కరించుటచూసి ప్రేమాభిమానముతో ఒక్కసారి నమస్కరించిన చాలును అని బాబా సెలవిచ్చినాడు ఆనాటి రాత్రి చావడి ఉత్సవములలో బాబా పాండురంగని వలె ప్రకాశించి దర్శన మిచ్చినారు.

ఆ మరుసటి దినము ఇంటికి పోవునపుడు ఒక రూపాయి దక్షిణగా ఇచ్చెను బాబా. ఇంకొక రూపాయి దక్షిణ అడుగగా ఇచ్చెను. బాబా దక్షిణ స్వీకరించి వారిద్దరిని ఆశీర్వదించి ఇట్లనెను. టెంకాయను తీసుకొని నీభార్య చీరకొంగులో పెట్టుము. మనఃశాంతిగా హాయిగా వెళ్లుము అని బాబాదీవించినారు. ఒకసంవత్సరములో వారికి కుమారుడు కలిగినాడు. ఆ బాలునికి 8వ మాసమందు తెచ్చి ఆ బాలుని బాబా పాదాలపై నుంచి ఇట్లు ప్రార్థించిరి. ఓ సాయీ నీ బాకీనెటుల తీర్చుకోగలము కనుక మీకు సాష్టాంగ నమస్కారం చేయుచున్నాము. మేము నిస్సాహాయులము. మమ్ము ఉద్ధరించవలసినది మీరే. ఇక మేము మీ పాదముల నాశ్రయించెదము. మా మనస్సులను మీ నామ స్మరణ వైపు మరల్చి అనుక్షణం జపించెదము. ఆ దంపతులకు ముగ్గురు కుమారులు జన్మించిరి. మురళీధర్, భాస్కర్, దినకర్ వారందరూ బాబా ధ్యానములోనే జీవితాలను గడపిరి.

బాబా సహచర్యంలోనే గడిపిన భక్తులు

బాల్యాన్ని బాబా వద్ద గడపినవారు, వారిని సేవించి తరించి పునీతులైన వారు కొందరున్నారు. వారు తెలిపిన బాబా జీవిత విశేషాలు ఈ విధంగా ఉన్నాయి. భక్త మహల్సాపతి కుమారుడైన 'మార్తాండ మహల్సాపతి' శ్యామా కుమారుడైన ఉద్ధవరావు, అబ్దుల్ బాబా కుమారుడు పిలాజీ, తాత్యాపాటిల్ కుమారుడు "బూటీ" మొదలగువారు వుండేవారు.

బాబాచేత "భగత్" అని పిలిపించుకున్న వ్యక్తియే భక్తమహల్సాపతి. అతడు కడు నిరుపేద సంపదలనాశించని ధన్యజీవి విశ్వబ్రాహ్మణుడు, మహల్సాపతి రాత్రివేళ బాబాసన్నిధిలో నిద్రించేవాడు. అనుక్షణము

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

గురు సేవ చేసుకున్న ధన్యజీవిభగత్ నీకందరు కుమార్తెలే గదా నీవు కొద్ది రోజులు ఇంటిలో పరుండుము. నీకు కుమారుడు కలుగుతాడు అని బలవంతపెట్టి ఇంటికి పంపినాడు బాబా. అప్పుడు జన్మించిన బాలుడే "మార్తాండ మహరాజ్. ఈతని బాల్యమంతా బాబా సన్నిధిలో మసీదులోనే గడిపినాడట. మార్తాండ్ మహరాజ్ బాబాతో తన సాన్నిహిత్యాన్ని యిలా వివరించారు. నేను మా నాన్నగారితో కలసి బాబాను సేవించేవాడను. నేను బాబాకు నైవేద్యము సమర్పించిన తరువాత బాబాకు కిళ్లీ ఇచ్చేవాడను. అది నమలిన తరువాత నోటిలో నీళ్లు పోసుకొని పుక్కిలించి ఊసేవారు. పన్ను పుల్లను అందజేసేవాడను. చిలు మునింపుట, శంఖమును పూరించుట, బాబాకు ప్రక్కలు అమర్చుట నా పనులు తల క్రింద చేయి నుంచుకొని విశ్రాంతి తీసుకొనేవారు బాబా. కాని నిద్రించేవారు కాదు. మా నాన్నగారు బాబా కాళ్లుపడుతూ నిద్రలో తూలతూ ఉంటే వెంటనే తన సటకాతో తట్టిలేపేవారు. షుమారు ఒక 50 మంది స్త్రీలు ఆయనకు ఆహారము తెచ్చి ఇచ్చేవారు. అందున ముఖ్యురాలు బాయిజాబాయి. ఆమె తరువాత లక్ష్మీబాయి. బాబా చాలా హాస్యంగా అప్పుడప్పుడు మాట్లాడేవారు. బాబా ప్రతినిత్యం భిక్షకు ఉదయం వెళ్ళేవారు. ఎప్పుడూ "అల్లా అచ్చాకరేగా" అని స్మరిస్తూ ఉండేవారు. భవిష్యత్ సంఘటనలను గురించి మా నాన్నతో చెబుతూ వుండేవారు. బాబా సజీవులైనప్పుడు వాడిన "సటకా" మా నాన్నకిస్తూ దీనిని నీ వద్దనే యుంచుకో నేనెప్పుడూ నీ వద్దనే యుంటాను అని చెప్పి ఇచ్చినారు.

తాత్యా బాబా మెడ చుట్టూ చేతులు వేసి ఊగుతూ ఆడుకొనేవాడట. బాబాకు ఊరగాయ, ఉల్లిపాయ అప్పడాలు చాలా ఇష్టమట శ్యామా కుమారుడు "ఉద్దవరావు" తమ స్మృతులనిలా చెప్పారు. బాబా ఆజానుబాహువు. దర్భలతో తాడుపేనుకొని నడుముకు మొలత్రాడులా చుట్టుకొనేవాడట. పైన లంగోటా కట్టుకొనేవాడట. దాని మీదనే స్నానం చేసేవారు. స్నానానంతరం పిల్లలకు జీడిపప్పు పంచేవారు. తదుపరి గద్దెపై కూర్చొని భక్తులు సమర్పించిన మామిడి పండ్లను ముందుగా కాకాసాహెబ్ దీక్షిత్ కిచ్చితరువాత అందరకు పంచేవారు. రత్నగరి మామిడి పండ్లు అంటే బాబాకు చాలా ఇష్టం. ఆయన మామిడి

ముక్కలను రుచి చూచినాకు యిచ్చేవారు. సాయి షుమారుగా గంటన్నర స్నానం చేసేవారు. తదుపరి ధునిముందు కూర్చొనేవారు. భక్తులు వారి శరీరం తుడిచేవారు. నేను అదే సంస్థానంలో పూజారినయ్యాను.

బాబా సమాధి చెందినపుడు ఒక బల్లపై పరుండ బెట్టినారు. వారిని దర్శించడానికి చాలా పెద్ద పెద్దవారు వచ్చారు. బాబా భౌతిక కాయాన్ని ఒక చెక్క పెట్టెలో పెట్టి తీసుకువెళ్లినారు. అని చెప్పాడు ఉద్ధవరావు. మసీదుకెదురుగా అబ్దుల్లాబాబా నివసించిన ఇల్లు ఉంది. అప్పట్లో ఆయన కుమారుడుండేవాడు. అప్పటికే ఆయన వృద్ధుడు. కండ్లు కనిపించుట లేదు.

బాబా ఉపయోగించిన భిక్షాపాత్ర. కప్నీ, తలగుడ్డ, ఖురాన్ గ్రంధం, చిలుము గొట్టం, అన్ని ఆయన స్వహస్తాలతో మాకిచ్చారు.

చావడి

చావడిలో బాబాకు మొట్టమొదట 1910 డిశంబరు 10 వ తేదీన ఆరతి ఇవ్వడం మొదలయింది. అక్కడున్న బాబా పటం కూడా చాలా ప్రశస్తమయినది. బాబా జీవించి యున్నప్పుడు ఈ చిత్రం గీయబడింది. ఈ పటాన్ని ప్రతి గురువారం పల్లకిలో ఉంచి చావడి ఉత్సవం చేస్తారు. ద్వారకామాయి నుండి చావడికి పల్లకిని తెస్తారు ఈ ఉత్సవాన్ని చావడి ఉత్సవం అంటారు. పల్లకిలో బాబాదండం, పాదుకలు, బాబా చిత్రపటం వుంటాయి. ఉత్సవం జరిపి ఆరతిస్తారు. దానిని తరువాత శేజా ఆరతి సమయానికి సమాధి మందిరానికి చేరుస్తారు. ఒక భక్తుడు ఇచ్చిన చక్రాల కుర్చీ, బాబా చివరి స్నానం చేసిన బల్ల కూడా అక్కడ దర్శనమవుతాయి. చావడిఉత్సవములో పురందరీ 125 వత్తుల దివిటీతో పాల్గొనేవారు. అన్నా చించిణీకర్ ఒక కేసు గెలిచి రు-1800/ బాబాకు దక్షిణ యివ్వగా దానితో చావడి మరమ్మత్తులు చేయించినారు. వారి పేర్లు హిందీలో వ్రాసియున్నాయి."శ్రీ సాయిరాం బాబాజీ లక్ష్మీ దామోదరన్ బాబరే చింతకావర్ చావడి" అని వుంటుంది.

లక్ష్మీబాయి షిండే గృహము

లక్ష్మీబాయి షిండే 1963లో స్వర్గస్థులయ్యారు. ఆమె బాబా సేవలో జీవితాన్ని ధన్యం చేసుకున్న ధన్యురాలు. నిత్యం బాబాకు జొన్న రొట్టె

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

సమర్పించేది. ఆమె గృహము షిరిడీలో నేటికి వుంది. బాబా తన చివరి క్షణాలలో తొమ్మిది వెండి నాణెములను నవవిధ భక్తి మార్గములకు సూచనగా యిచ్చినవి ఇప్పటికి అక్కడ భద్రపరచబడినాయి వాటిని తిలకించవచ్చు.

మహల్సాపతి గృహము

మహల్సాపతి గృహము షిరిడీలోనే యున్నది. అక్కడ మహల్సాపతి సమాధి కూడా గలదు. బాబా ప్రసాదించిన కప్నీ, మూడు రూపాయి నాణెములు, బాబా వాడిన చెప్పులు, సట్కా ఇంకా వాడిన ఇతర వస్తువులు అక్కడ చూడదగును.

శ్యామాగృహము

శ్యామా బాబాకు ఆంతరంగిక భక్తుడు. బాబా "శామ్యా" అని పిలచే వాడు. భక్తుల సమస్యలు శ్యామా ద్వారా బాబానడిగించి తెలుసుకునే వారు. శ్యామా గృహం షిరిడీలో ఇప్పటికి వుంది. ఈ గృహానికి బాబా తరుచుగా వస్తూ యుండేవారు. 1940వ సం॥లో శ్యామా స్వర్గస్థులైనారు. విష్ణులోకం, బ్రహ్మలోకం మొదలయిన లోకాలు ఉన్నాయా అని శ్యామా అడిగాడట. ఉన్నాయని సమాధానమిచ్చి శ్యామా కోరికపై విష్ణులోకం చూపించినారట.

సమాధి మందిరము

1914వ సం॥లో ఇప్పుడు సమాధి మందిరమున్న ప్రదేశములో బాబా స్వయంగా పూల తోట వేసి పెంచారు. గోపాలరావు బూటీ అను కోటీశ్వరునిచేత ఈ మందిరం నిర్మింపచేయించారు. 1918 సం॥నకు ఆ మందిరం తయారయింది. అక్కడ మురళీధరుని విగ్రహం ప్రతిష్ఠించాలని బూటీ తలంచాడు. కాని బాబా అనుమతించలేదు. బాబా ద్వారకామాయిలో అంతిమ శ్వాస విడుస్తూ "నన్ను ఆ రాతి మేడలోకి తీసుకువెళ్లండి" అన్నారు. అందుకే వారి సమాధి అక్కడ ఏర్పడింది. సమాధి మందిరంలో ముత్యంలా బాసించే శ్రీసాయి మూర్తిని 1954వ సం॥లో ప్రతిష్ఠించారు. శ్రీ తాలిమ్ అనే శిల్పి చేత విగ్రహాన్ని చెక్కించారు. ఆ శిల్పికి అడుగడుగునా సూచనలూ ఆదేశాలిస్తూ తన మూర్తిని తానే

స్వయంగా తయారు చేయించుకున్నారు బాబా. సాయి విగ్రహానికి పాలాభిషేకం చేయుచుండగా కనురెప్పలపై నుండి పాలుజాలువారు తుండగా కనురెప్పలు కదలాడుతున్న అనుభూతి మనకు స్ఫురిస్తుంది. సాయి సమాధి చెందిన తరువాత పాతిక సంవత్సరముల వరకు షిరిడీలో జన సమ్మర్థం చాలాతక్కువగా యుండేది. 1940 నుండి భక్తులు రావడం పెరిగింది. ప్రయాణ సౌకర్యములు 1970కి చాలా మెరుగయ్యాయి. వేపచెట్టు కొమ్మనీడన బాబా ధ్యానం చేసుకున్నారు. ఆ కొమ్మ ఆకులు తీయగా ఉండేవట. 1912లో పాదుకల ప్రతిష్ఠ- శివలింగాన్ని ప్రతిష్ఠించారు.

ఖండోబా ఆలయం

షిరిడీ గ్రామదేవత ఖండోబా. ఆ ఆలయ పూజారి భక్త మహల్సాపతి, షుమారు 1856లో బాబా ఈ ఆలయ సమీపాన మర్రి చెట్టు క్రింద దిగినపుడు మొదట చూచి "ఆయియో సాయి" అని పిలిచిన వ్యక్తి మహల్సాపతి. సాకోరీలో నివశించిన బాబాముఖ్యభక్తుడుఉపాసనీ బాబా ఈ ఖండోబాఆలయంలో 31/2 సం॥ బాబా ఆజ్ఞప్రకారం ఉన్నాడు. ఖండోబా శివుని అవతారము.

గురుస్థానం

ఈ గురుస్థానం బాబాకు అతి పవిత్రమైన స్థలం. ఖండోబా ఆలయము నుండి గురుస్థానమైన వేపచెట్టు క్రిందకు వచ్చి సమాధి స్థితిలో ఎల్లప్పుడూ ఉండేవారు. ఎవరితో మాట్లాడక నిర్భయంగా సంచరించేవారు. బాబా కూర్చున్న ప్రక్క వేపచెట్టు కొమ్మ ఆకులు తియ్యగా వుండేవని చెబుతారు. ఇక్కడనున్న పాదుకలు ఉపాసనీ బాబా 1912 సం॥లో బాబా అనుమతితో ప్రతిష్ఠించారు. ఆ పాదుకలను ప్రతిష్ఠకు ముందు నుదుటికి తాకించుకొని ఇవి "హరిచరణాలు" అన్నారు, ఉపాసనీ గురు శుక్రవారాలలో సాయంత్రం పూట ధూపం వేసిన పాదుకలను దర్శించిన వారికి హరి అనుగ్రహం లభిస్తుంది అని చెప్పినారు బాబా.

ఇక్కడున్న శివలింగాన్ని 1912 సం॥లో ప్రతిష్ఠించారు. శివభక్తుడైన మేఘశ్యామ్‌కు శివునిగా దర్శనమిచ్చారు బాబా పూనా నుంచి వచ్చిన భక్తుడు బాబాకు శివలింగాన్ని సమర్పించినాడు. ఆ లింగాన్ని బాబా

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

మేఘుశ్యామ్‌కు ఇచ్చారు. దానినే ఇక్కడ ప్రతిష్ఠించారు. బాబా ఎప్పుడూ ధ్యానంలోనే ఉండేవారు.

గణేశ, శని, శివాలయాలు:

ఇవి చిన్న ఆలయాలు మూడున్నవి. శిధిలమైన వాటిని సాయి మరమ్మత్తులు చేయించారు. బాబా స్వయంగా వీటి అజమాయిషీ చూచుకునేవారు వీటికి. మంచి విశిష్టత కలదు.

షిరిడీలోని సమాధులు

షిరిడీలో బాబా భక్తులయిన వారి సమాధులు, అబ్దుల్లా బాబా, నానావలి, కుంభార్, తాత్యా కోతే పాటిల్, తదితరుల సమాధులున్నాయి. అబ్దుల్లా బాబా 1954లో కాలం చేశాడు. నానావలి బాబా సమాధి అయిన 13వరోజున తనువు చాలించారు. భాపూ మహరాజ్ కుంభార్ 1938లో స్వర్గస్థులైనారు. దాని ప్రక్కనే తాత్యా సమాధి కలదు. 'శ్యామసుందర్' గుర్రానికి కూడా సమాధి నిర్మించారు.

శ్రీ షిర్డీ సాయీలీలామృతం

ఇరవై తొమ్మిదవ అధ్యాయము

1. లెండీ బాగ్
2. దత్తాత్రేయ మందిరము
3. అప్పటి యోగులు, సిద్ధులు
4. బాలాజీ ఫిరాజీ గురవ్
5. అపురూపచిత్రం
6. భగవతి సాయిస్థాన్
7. ద్వారకామాయి
8. బాలగంగాధర్ తిలక్
9. మారుతీ ఆలయం
10. లక్ష్మీ మందిరం
11. ఫలశ్రుతి కలియుగ దైవం శ్రీ పావనసాయి

లెండీబాగ్

ఈ సమాధులు ప్రక్కనే ప్రధాన్ లెండీ బాగ్ వుంది. ప్రధాన్ అనునాతడు బాబా భక్తుడు. లెండీ బాగ్‌లో ఒక బావి వుంది. ఇదే షిరిడీ ప్రజలకు నీరు అందించినది. 1872 ఆబావి వున్నచోట ఒక ఏరు ప్రవహించేది. దాని ఒడ్డున బాబా ధ్యానం చేస్తూ కూర్చుండేవాడట. ఆ ఏటిలో అప్పుడప్పుడు వెండి నాణెలను బాబా విసరుతుండేవారు. తరువాత ఆ ఏరు ఎండిపోయి ప్రజలు నీటికి ఇబ్బంది పడుచుండగా తన సట్కాతో నేలపై కట్టి బావిని సృష్టించారట.అక్కడ నందా దీపం వుంది. ఇక్కడ మూడుపూటలా బాబా ధ్యానం వేనుకొనుచు ఇక్కడనే వేప, రావి చెట్లును నాటినారట.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

దత్తాత్రేయ మందిరం

షిరిడీలో దత్తాత్రేయ మందిరం చాలా ముఖ్యమైనది. ఇక్కడ (మేడిచెట్టు) "ఉదంబర వృక్షం" ఉంది. (మేడిచెట్టు) దీని క్రింద ఎప్పుడు దత్తాత్రేయలు వుంటారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మహారాష్ట్రులు "ఉదుంబర వృక్షం" ఆకులు దొరికితే ఇంటిలో పెట్టుకుంటారు. ఇక్కడ అమీదాస్ భవానీ మెహతా సమాధి రెండవది. ముక్తారామ్ సమాధులు వున్నాయి. వీరిద్దరు దీక్షిత్ వాడాలో ధుని వెలిగిస్తూ ఉండేవారు. బాబాకు పరమభక్తులు.

అప్పటియోగులు-సిద్ధులు

1.తాజుద్దీన్ బాబా:- నాగపూర్‌లో చింద్వారా సమీపంలోని మోర్నాలా అడవులలో వుండేవాడు

2. మెహర్ బాబా: ఈయన హిదయతుల్లాను ఆశీర్వదించాడు. "నా జన్మ దినం రోజున నన్ను గుర్తు చేసుకుంటావు" అని అన్నాడు. ఆయన ప్రధాన న్యాయమూర్తిగా ఫిబ్రవరి 25 ప్రమాణ స్వీకారం చేశారు. అదే మెహరే బాబా జన్మదినం.

3. నివృత్తి, జ్ఞానదేవ్, సోపాన్, ముక్తాబాయి, ఏక్‌నాథ్,నామదేవ్, తుకారం మహారాష్ట్రలో సంచరించారు.

4. దేవీదాస్: ఈయన 11 సం॥ప్రాయంలో షిరిడీ వచ్చి 12సం॥లు మారతీ దేవాలయములో ఉండేవాడు. బాబా షిరిడీ వచ్చినపుడు ఉన్న సాధువులలో రెండవ వాడు.

5. జానకీదాస్‌గోస్వామి : మహానుభావశాఖకు చెందిన వాడు

6. బిడ్‌కర్ మహారాజ్ : అక్కల్ కోట స్వామి శిష్యుడు. సాయిబాబాను 1873లో కలిశారు.

7. ఆనంద నాద్ మహారాజ్ : అక్కల్ కోట స్వామి శిష్యులు. 1885లో బాబాను దర్శించారు.

8. బి.వి.నరసింహస్వామిజీ : ఈయన అఖిల భారత సాయి సమాజానికి వ్యవస్థాపక అధ్యక్షులు. బాబా సమాధి చెందిన 37సం॥ తరువాత 1955లో నాలుగు భాగాలుగా సాయిజీవిత చరిత్ర రచించాడు.

9. శ్రీగోపాలరావు దేశ్‌ముఖ్ : పత్రి సమీపములోని "శైలులో నివశించవారు. ఈయన నైజామ్ రాష్ట్రంలో "జుంటూరు" పరగణాను

జాగీరు పొందాడు. వినయశీలి, వ్యాధులను నయము చేయు శక్తి కలదంటారు. అష్ఠసిద్ధులను వశం చేసుకున్నాడని ప్రజలు ఎక్కువగా దర్శించేవారు. (బాబాకు గురువు అంటారు)

ఉపాసనీ బాబా ఆశ్రమం : "సకోరి" షిరిడి 4 మైళ్ళ దూరములో పెద్దఆశ్రమము గలదు. ఆప్రదేశమున రధము, మహల్సాపతి విగ్రహ ములు కలవు.

బాలాజీ పిలాజీ గురవ్

ఈయన బాబాను తన 14వయేట చూచాడట. తన తండ్రితో కలసి బాబా సన్నిధిలో సన్నాయి తబలా వాయించేవాడట. తండ్రి ఒకసారి సన్నాయి వాయిస్తూ ఉంటే కోపంతో రాళ్లు విసరాడట. పరుగెత్తి కాకాకు చెప్పగా నీవు సంతోషించు బాబా తనకోపం రూపంలో నీకు ఆశీస్సులిస్తు న్నారు. నీ కుమారుడు మంచి జీవితాన్ని అనుభవిస్తాడు అని చెప్పారు. బాబా బిక్షకు ప్రతి ఇంటికి వెళ్ళేవారుకాదు. ఆయన ఒక చోట నిలబడితే భక్తులు అక్కడకే భిక్ష తెచ్చి పెట్టేవారు. బాబా పిలుపు కొరకు భిక్షతో అందరు ఎదరు చూస్తూండేవారు. బిక్షను తేగానే అందరకు పంచేవారు. ఎక్కువగా వేడినీటి స్నానం చేసేవారు. స్నానానికి ముందు కప్నిని ఉతికి ఆరవేసుకునేవారు.

కాకాసాహెబ్ ఇంట్లో అపురూపమైన బాబా చిత్రం

బొంబాయి నగరములోని విలీపార్లెలో అనిల్ రామకృష్ణ దీక్షిత్ స్వగృహ ముంది. ఈయన కాకాసాహెబ్ దీక్షిత్ కుమారుడు. సాయిభక్తుడు. రామ్‌సాహెబ్ మోరేశ్వర్ ప్రధాన్, అనునాతడు శ్యామ్‌రావు జయకర్ అనే పెయింటరును పిలిపించి బాబా ఆసీనులైయున్న భంగిమ చిత్రాలను నాలుగు వేయించారు. అతడు నాలుగు పెయింట్లు వేసినాడు. ఒకటి దీక్షిత్‌కు బాబాస్వహస్తాలతో యిచ్చారు. ఒకటి షిరిడీలో యుంది. మిగిలిన రెండూ ప్రధాన్ ఇంట్లో బొంబాయిలో 1970వరకు అజ్ఞాతంగా ఉన్నాయి. బాబా దీక్షితకు యిచ్చిన చిత్తరువు మిగిలిన వాటికి ఎలాంటి పోలిక లేదు. అది ఎంతో అపురూపమైన చిత్రం. ఆ చిత్తరువును ఎటు నుండి చూచినా బాబా మందహాసం, ప్రశాంత వదనంతో మనను కరుణిస్తున్నట్లు మనలను ఆశీర్వదిస్తున్నట్లు ఉంటుంది. బాబా స్వయంగా

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

తన అత్మను ఆ చిత్తరువులో నిక్షిప్తం చేసినట్లు కనుపిస్తుంది. 1913లో దీక్షిత్‌కు దీనిని యిచ్చారు. దీక్షిత్ మునిమనుమరాలయిన శ్రీమతి స్మితా వెంకట్ ప్రస్తుతం హైదరాబాద్‌లోనున్నారు.

శ్రీభగవతి సాయి సంస్థాన్: మహారాష్ట్రలోని రాయఘడ్ జిల్లా పన్నీర్‌లో నున్నది. స్థాపకులు: శ్రీ సద్గురు శ్రీ సాయి నారాయణ బాబావారు.

వీరు అమెరికా, బ్రిటన్, కంబోడియా, హాంకాంగ్, ఆస్ట్రేలియా తదితర దేశాలలో 108 సాయి మూర్తులను ప్రతిష్టించి శ్రీషిరిడి సాయి దివ్య సందేశాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రచారము చేయుచున్న ధన్యజీవి. పన్వెలులో 27 అడుగుల సాయి మూర్తిని చేయించి ప్రతిష్టించారు. ఆ మూర్తిని షిరిడీలో చెక్కిన బాలాజీ వసంత తలీమ్ కుమారుని హరీష్ చేత చెక్కించినారు.

బాలాగంగాధర తిలక్

లోకమాన్య బాలా గంగాధర తిలక్ మహారాష్ట్రలోని గొప్ప నాయకులలో ఒకరు ఈయన షిరిడీ వెళ్లి బాబాను దర్శించాడట. ఈయన భారత జాతీయ కాంగ్రెసు నాయకుడగుట చేత బ్రిటీషువారు వీరిని బర్మాలోని మాండలే జైలులో నుంచారు. వీరి అనుచరులను కూడా బంధించ అనుజ్ఞనిచ్చారు. అందులో దాదాసాహెబ్ ఖపర్డే కూడా ఒకరు. ఈయన బాబా భక్తుడు. ఈయనను మూడువారాల పాటు షిరిడీలో నుంచి ఆపదనుండి కాపాడినారు. ఆయన ప్రముఖ న్యాయవాది వేలలో సంపాదనపరుడు ఆయనను ప్రభుత్వ నిబంధనల నుండి కాపాడినారు బాబా. **1917సం. మే19వ తేదీన తిలక్ బాబాను కలిశారు. "ప్రజలు చెడ్డవారు జాగ్రత్తగా వ్యవహరించుము"అని హెచ్చరించినారట. తిరిగి వెళ్లు సమయాన "నీవు ప్రజల కొరకు చాలా చేశావు. ఇంక నీ క్షేమం కొరకు పాటుబడు** అని తిలక్‌తో చెప్పినారట.

1982లో శ్రీభగవతి సాయి సంస్థాన్ (పన్వెల్) వెలువడిన సావనీర్ వివరాలు.

ద్వారకామాయి

గురుస్థానము నుండి బాబా ఈ మసీదుకు వచ్చారు. అప్పుడా మసీదు శిధిలావస్థలో ఉంది. తనతో పాటు "ధునిని" కూడా ఇక్కడకు తెచ్చి

ప్రతిష్టించారు. ఈ మసీదే ప్రసిద్ధి చెందిన "ద్వారకామాయి" అయింది. ఇక్కడనున్న బాబాచిత్రం చాలా మహత్తుగలదంటారు. విల్లీ పార్లేకు చెందిన శ్యామ్‌రావు. అర్.విజయకర్ ఈ చిత్రంగీశాడు. బాబా ఆశీస్సులతో తీసుకెళ్లి పూజించాలనుకున్నాడు. బాబావద్దకు ఆ చిత్తరువును తీసుకువెళ్లగా "నేను నిష్క్రమించాక ఈ పటం ద్వారా నేను నాభక్తుల శ్రేయస్సుచూస్తూ యుంటాను" ఈచిత్రాన్ని ఇక్కడేయుంచు అని అన్నారట బాబా.

అనేక మంది భక్తులు తిరిగి వారి స్వగృహములకు వెళ్లుటకు తిరిగి మరల వారి దర్శనానికి వచ్చుటకు ఇక్కడ నుండే అనుమతి పొందుతారు. భక్తులకు ఆదేశాలు ఇక్కడ నుండీ లభిస్తాయి. ఇక్కడ ఒక ప్రక్కన గోధుమల బస్తాను ఉంచుతారు. బాలాజీ పాటిల్ నేవాస్కర్ అనే భక్తుడు. తన పంటనంతటిని బాబాకు సమర్పించి బాబా తిరిగి ఇచ్చిన దానితో తన కుటుంబమును జరుపుకునేవాడు. తదుపరి ఆయన కుమారుడు కూడా అలాగే చేసేవాడు. అతని స్మృతికి చిహ్నంగాగోధుమల బస్తా ఇక్కడ యుంచు ఆచారము ఇప్పటికి జరుగుతూనే యున్నది. మసీదులో ఒక ప్రక్కన జ్యోతి వెలుగుతూ ఉంటుంది. ఆ స్థానములోనే బాబానీటితో దీపాలను వెలిగించారు. అక్కడ ఒక కుండలో నున్న నీటిని భక్తులకు ఇచ్చేవారు. అది ఎంతమంది త్రాగినా అందున్న నీరు తరిగేది కాదు. భక్తులు ఇప్పుడూ ఆనీటిని త్రాగుతూ యుంటారు. 1886సంవత్సరములో బాబా మూడు దినములు సమాధి యవస్థచెంది తిరిగి వచ్చిన పుణ్యస్థలమిది. అందుకు గుర్తుగా అక్కడ ఒకతాబేలు బొమ్మను ప్రతిష్ఠించారు. "శ్యామ్‌సుందర్" అనే గుర్రాన్ని బాబా అమితంగా ప్రేమించేవారు. హారతి సమయానికి దానిని బాగుగా అలంకరించి ముందుంచేవారు. ప్రతి నిత్యము భక్తుల కొరకు వంట చేయు సమయమునందు అక్కడనున్న గుంజకు ఆనుకొని కూర్చొనేవారు. తన గురువుకు గుర్తుగా అగ్నిని వెలిగించారు. దానినే "ధుని" అంటారు. అందుండి వచ్చిన భస్మాన్నే "ఊది" అంటారు. ఆ 'ఊదిని' నొసటన ధరించి నీళ్ళలోవేసి తీర్థంగా స్వీకరిస్తే సర్వపాపాలు నశించి సర్వరోగాలు హరిస్తాయి.

ద్వారకామాయి గురుస్థానం ద్వారవతి అని బాబా అన్నారు. ఎందరో భక్తులు ఇక్కడ జ్ఞానసిద్ధి పొందుతుంటారు. అనేక అనుభవాలు పొందు

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

తున్నారు. బాబా సమాధి చెందుటకు ఒక వారము దినముల ముందు ఒక పులి ఆయన సన్నిధిలో సద్గతి పొందింది. దాని గుర్తుగా 1969వ సంవత్సరములో దాని విగ్రహాన్ని మసీదులో ప్రతిష్ఠించారు.

లక్ష్మీమందిరం

షిరిడీలోనున్న లక్ష్మీమందిరం చాలా ప్రశస్తమయినది. గణపత్ అనే భక్తునకు లక్ష్మీమందిరం దగ్గరనున్న నల్ల కుక్కకు పెరుగన్నపెట్టు నీ జ్వరం వెంటనే తగ్గిపోతుంది అని చెప్పినాడు బాబా. అటువంటి ప్రసిద్ధ మందిరం.

మారుతీ ఆలయం

ఇక్కడున్న మారుతీ ఆలయానికి తరుచుగా భక్తులు వస్తూ యుండే వారు 1872లో బాబా షిరిడీ రాక ముందు దేవదాసు, జానకీ దాసు అనే ఇద్దరు సాధువులు ఈ మారుతీ ఆలయములో వుండేవారు. బాబా వచ్చిన తరువాత వారిద్దరిని బాగా గౌరవించేవాడు. ఈ మారుతియే క్షేత్రపాలకుడుగా నున్నాడు. ఈ ఆలయానికి ఎదురుగా వచ్చినపుడు ఏవేవో సైగలు చేసెడివారు బాబా.

ఫలశ్రుతి :

కలియుగ దైవం శ్రీసాయి

కలియుగ ఆరాధ్య దైవమైన శ్రీసాయి సమాధి చెంది ఎన్నో యుగాలు తరాలు కాలేదు. ఇటీవలే మన తల్లి,తండ్రులు, తాతలు పూర్తిగా వారిని ఎరిగి దర్శించిన మహానుభావులు కొందరున్నారు. వారు సమాధి చెంది నిండా నూరేండ్లు కాలేదు. ఇప్పటికి 88 సంవత్సరములు మాత్రమే అయినది. 1854 సం॥ మొదలు షిరిడీ గ్రామ ప్రజలకు దర్శనమిచ్చారు. తదుపరి నాలుగు సంవత్సరము ప్రజలకు దూరముగా నుండి 1858 సం॥లో సమాధి చెందువరకు అక్కడనే నివశించి భక్తులనుద్ధరించినారు. అనగా ఈ శతాబ్దములోని చరిత్ర ఇది. వారి సహచర్యములో గడపిన వారి పిల్లల నుండి వారి మనుమల నుండి వారి ముఖతా వారి లీలలను చెవులారా విందాము. వాటిని ఆస్వాదిద్దాము. సాయి జీవిత సంఘటనలు అనంతం అవి మహాసముద్రమంత లోతైనవి. ఆ లోతులలో రత్నరాసులు

నిక్షిప్తమైయున్నాయి. వాటిని తగిన వారికందించుటకు సాయి ఎప్పుడూ సంసిద్ధుడైయున్నాడు. ఆ అద్వైత సంపద కొరకు ప్రయత్నించండి. ఆయన కథలకు ఏకాగ్ర చిత్తంతో మననం చేయండి. అందుకొన్ని లీలలు మాత్రమే గ్రంధస్తములయినాయి. అనేక సంఘటనలను ఎవరూ వ్రాయిలేదు. వదలి వేసినారు. ఈ పారాయణ గ్రంథము ఒకసారి చదివినామని సంతుష్ఠులు కాకండి. ఇది నిత్యపారాయణ గ్రంథము. వారి లీలలను అనుక్షణం మననం చేయండి. తరించండి.

గురుదేవులు 'ఓం శ్రీసాయిరాం శరణ్' శ్రీ ఆదిపూడి మోహనరావు మహరాజ్‌గారు. 'ఓం శ్రీ సాయిరాం" అనుమహామంత్ర జప యజ్ఞమును 1975 సం॥లో ప్రారంభించి అన్ని పట్టణములందు, గ్రామములందు భక్తుల ఇండ్లలో జపయజ్ఞములు నిర్వహించి వారిని తరింపజేసిన "మానవమహనీయుడు" వీరు గుంటూరు, రాజమండ్రి, విశాఖ పట్టణములో ఓం శ్రీ సాయిరాం ఆధ్యాత్మిక చైతన్యకేంద్రముల స్థాపించి సేవలు చేసియున్నారు. జపయజ్ఞములు నిరంతరము నిర్వహింపబడుచున్నవి. వారి తదనంతరము వారిశిష్యులు, సంతతి సత్‌సంకల్పముతో కోరినవారి యింట వారువచ్చి జపయజ్ఞమును నిర్వహించుచున్నారు. సకల కార్యములు విఘ్నముకాకుండ నిర్విఘ్నముగా నెరవేరుటకు సుఖ, శాంతుల కొరకు కీర్తి ప్రతిష్టల కొరకు అంత్యమున భగవత్ ప్రాప్తి కొరకు జయప్రదముగా జపయజ్ఞములు నిర్వహింపబడుచున్నవి. నామస్మరణ చేసి తరించండి. సుఖించండి. జన్మను చరితార్థం చేసుకోండి.

శ్రీ సాయిబాబా కృపాకటాక్ష ప్రాప్తిరస్తు.

ఓం శాంతిః శాంతిః శాంతిః

సర్వేజనా సుఖినో భవంతు

స్వస్తి

"ఓం"

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

మృదుబాషణము

శ్లో॥ జిహ్వాగ్రే వర్ధతే లక్ష్మీ జిహ్వాగ్రే మిత్రబాంధవా
జిహ్వాగ్రే బంధనప్రాప్తి జిహ్వాగ్రే మరణం ధ్రువమ్ ॥

నీ మృదుభాషణద్వారా, సర్వ సంపదలు సంక్రమిస్తాయి. బంధుత్వము మిత్రత్వము వాక్కుచేతనే కలుగుతున్నాయి. బంధములు వాక్కుచేతనే సంభవమ వుతున్నాయి.కడపటి మరణము వరకు వాక్కుచేతనే తటస్థపడు తున్నాయి. మానవ చరిత్రలో వాక్కుకు చాలా ప్రాధాన్యత గలదు వాక్కు ప్రాణప్రదమైనది. బలమైనది. మృదుభాషణము అందరి అభిమానాన్ని ఆదరణను చూరగొని దగ్గరచేరుస్తాయి. మృదుమధురభాషణ మనిషికి చాలాఅవసరం. ఆప్యాయంగా ఎదుటివారిని పలుకరిస్తే వారు సంతసించి మనకు సహకరిస్తారు. ఎదుటివారితో మనము మాట్లాడి నప్పుడు శరత్ కాలంలో చల్లగాలి సోకినంత ఆహ్లాదాన్ని ఎదుటివారికి పొందు అనుభూతిని కలిగించాలి.అప్పుడు ఇరువురు అరమరికలు లేక సంతృప్తిగా మాట్లాడుకొంటారు. ఆప్యాయత అనురాగం పెరుగుతుంది. అతి సన్నిహితులౌతారు. అలా కాకనీలో అహంభావము, అహం కారము, ఆధిక్యత, ఉన్నత భావము నీలో నుండి మాట్లాడునప్పుడు నీ ముఖవర్చస్సు పూర్తిగా మారుతుంది నీముఖములో ప్రశాంతత కనుపిం చదు చికాకు ప్రస్ఫుటంగా గోచరమవుతుంది అది గమనించిన ఎదుటి వారికి అదేస్థితి ఏర్పడుతుంది. అప్పుడు ఒకరిపై ఒకరికి సుహృద్‌భావము నశించి ఒకరి భావమును ఒకరు అర్థము చేసుకొనలేక ఏకార్యము నెరవేరదు. నీకున్న ఆధిక్యత అధికారము ఎక్కడకుపోదు నీ మృదు భాషణతో నీగౌరవము ఇంకా ఇనుమడింపబడుతుంది. నీ మనసులో ఎలాంటి ఆధిక్య భావాలు లేనప్పుడు నీ ముఖం పసిపాప ముఖంలా ప్రశాంతంగా గోచరిస్తుంది. ఆనిష్కళంకమైన ఆ బాలుని ముఖాన్ని చూచి అందరు పలుకరిస్తారు. ఆనందిస్తారు. అతని వదనంలో ప్రశాంతత నిండియుంది. అలాగే ప్రశాంత వదనంతో వాత్సల్యభావంతో ప్రీతిగా మాట్లాడు వారు నీపై సఖ్యభావంతో ఆప్యాయంగా మాట్లాడుతారు. నీ మధుర బాషణతో ఎక్కడయినా జయించగలవు. నీకు ఎక్కడ ఆప్యాయత అనురాగాలకు లోటుఉండదు. "నోరు మంచిదయితే ఊరుమంచి దంటారు" అలాగే ఇరుగుపొరుగువారితోను, బంధువులతోను,

స్నేహితులతోను, సంఘములోను సహకారము పెరిగి జీవితము ప్రశాంతముగా గడుస్తుంది. అదే మనము మొదట ఆచరించవలసిన ఆచరణ ప్రధమ కర్తవ్యం..

ఇదే బాబా పదేపదే చెప్పేవారు. ఎవరిని కసరుకొనరాదు, ఈసడించ రాదు, కనీసము అతిధి అభ్యాగతులకైనా నీ సమాధానము ఆదరణ పూర్వకముగా నుండాలి, సకల ప్రాణులు మనలాంటివే వారిని నిందించిన మనలను మనము నిందించుకున్నట్లే అనిచెప్పేవారు. కటువుగా పరుషంగా మాట్లాడి ఎదుటివారి మనసు నొప్పిస్తే మనకు ఒరిగేది ఏమీలేదు కాస్త ఆలోచించండి. నాలుక చేయు పాపాలు నాలుగు ఒకటి అబద్దమాడుట, రెండు చాడీలు చెప్పుట, ఎదుటివారిపైనిం దుల మోపుట, మూడవది ఎదుటివారిని దూషించుట, నాలుగు వ్యర్థ ప్రేలాపముల పనికిరాదని బాబా గట్టిగా చెప్పెడివారు.

ప్రశాంతముగా ప్రీతితో మాట్లాడినచో అది అమృతముకన్న మధుర మైనది చిన్నతప్పు మానవ జీవితాన్నే కబళించి వేస్తుంది. సాధుత్వం, సమానత్వం, సరళం, సౌమ్యం మానవ జీవితానికి అభరణాలు.

శ్రీసాయి చరిత్ర ముఖ్యాంశములు

గురుచరిత్ర మహారాష్ట్రులందరకు సుప్రశిద్ధ పవిత్ర గ్రంథము. ఆదేశస్థులందరు దత్తాత్రేయుని భక్తులు. ఇందులో శ్రీపాదవల్లభస్వామి యొక్కయు, శ్రీనరసింహసరస్వతీస్వామి యొక్కయు లీలలు వర్ణింపబడి నవి. వీరిద్దరు దత్తాత్రేయుని ముఖ్యావతారములు. వీరిద్దరు 14,15 శతాబ్దపు అవతారములని అభిప్రాయము. దత్తాత్రేయుని తదుపరి అవతారములకూడా కలవు. అందు ముఖ్యమైనవి ఇలా ఖాలో శ్రీమణిక్య ప్రభువును. షోలాపూర్ జిల్లాలో శ్రీ అక్కల్‌కోటకర్ మహారాజుగారు తదుపరి అహమ్మద్‌నగర్ జిల్లాలో షిరిడిగ్రామవాసి శ్రీసాయిబాబా. ఈయన అక్కల్‌కోట మహరాజ్ అవతార పరంపరయని భక్తుల నమ్మకము శ్రీసాయి సచ్చరిత్రను జాగ్రత్తగా పరిశీలించినచో ఏకనాథ్ భాగవతములోని పెక్కు విషయములు ఇందు పొందు పరచి ఉంటాయి.

శ్రీ గురు చరిత్ర ముఖ్యముగా కర్మకాండపై ఆధారపడి యున్నది. దానిని బోధపరచుకుని ఆచరణలో పెట్టుట చాలా కష్టము. ముఖ్యశిష్యులు

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

సహితము దానిని ఆచరచించుట చాలా కష్ఠమయినది. శ్రీసాయిచరిత్రలో తెలిపిన విషయములన్నియు అందరకు తేటతెల్లమై ఆచరన యోగ్యములై నవి. ఈ చరిత్రలోని లీలలు రచయిత స్వయముగాచూచి బాబా అను మతితో లిఖింపబడినవి గ్రంథస్తమయినవి.

శ్రీ అక్కల్‌కోట మహారాజు అవతార పరంపరయే శ్రీసాయిబాబాయని కొందరి భక్తుల నమ్మకము. బాబా సమాధిచెందిన తరువాత శ్రీసాయి లీలలు మాసపత్రికలో కొంచెము కొంచెము ప్రచురించిరి. 1930 సం॥లో సాయిసచ్చి రిత్ర పూర్తి గ్రంథస్త రూపము దాల్చినది. దీనికి మూలకారకుడు రచయిత అన్నాసాహెబ్ దాబోళకర్ మహాశయుడు. శ్రీసాయి లీలలను సంఘటనలను ప్రత్యక్షముగా వారి సహచర్యములో చూచి వ్రాయబడినవి. 1910వ సం॥లో వీరు బాంద్రాలో రెసిడెంటు, మెజిస్ట్రేట్‌గా నియమితులయినారు. ఈ సందర్భమున వారు బాబా దర్శనము చేసుకున్నారు. వారి దర్శనభాగ్యముతో మనశ్శాంతి కలిగి, సాయి శిష్యపరమాణువై ఉద్యోగవిరమణ చేసి బాబా సమాధి చెందువరకు శ్రీసాయిసేవలోనే నిమగ్నమయినారు. **తాను మరణించువరకు శ్రీషిరిడిసాయిబాబా సంస్థానబాధ్యతను సమర్థవంతముగా నిర్వహించి నారు. ఈ కావ్యాన్ని మరాఠీభాషలో రచించారు. ఇది "ఓవీ" బద్ధమైన కావ్యం. "ఓవీ" అనగా పద్యాలు, ఈ పద్యాల రూపంలో హేమాండ్ పంత్ రచించారు. ఈకావ్యాన్ని శ్రీస్వామి అచలానంద సరస్వతి స్వాముల వారు తెనుగున అనువదించారు.**

"శ్రీసాయి పావనచరితవ నందు ఏ విషయము మూల గ్రంథము నుండి గ్రహింపబడిననే అప్రస్తుతముగా చేర్చియుండలేదు. బాబా లీలలు సంఘటనలు అందుండి స్వీకరింపబడినవే. ఉపభిన్న విషయమైనను అప్రస్తుతముగా చేర్చి యుండలేదు. బాబాలీలలు సంఘటనలు అన్నియు క్లుప్తముగాను, సంఘటనలు చెడకుండా సర్వులకు ఆచరణీయముగాను, బాబా వివరించు ఉపదేశములలోని బాహ్య, అంతర్గత విషయములు భక్తుల హృదయములకు హత్తుకొనులాగున వివరింపబడినవి.

సర్వులు ఇందున్న విషయములను గ్రహించి ఆచరించి బాబా కృపకు పాత్రులు కాగలరని ఆశించుచున్నాను.ఇది వారి పూర్తి సంకల్పమే.

పరిశీలన గ్రంథాలు:

1. శ్రీసాయిసచ్చరిత్ర : హేమాండ్‌పంత్ (మరాఠీమూలం) 2. శ్రీ సాయి సచ్చరిత్ర : శ్రీ పత్తి నారాయణరావుగారి 3. శ్రీ షిరిడి సాయిబాబా జీవితచరిత్ర: అమ్ముల సాంబశివరావు 4. శ్రీ సాయిబాబా చరిత్రము: ఆలూరి గోపాలరావు 5. షిరిడిసాయిబాబా విశిష్ఠయోగి: యమ్.వి. ఖామత్, వి.బి.షీర్ 6.శ్రీసాయిసాక్షాత్కారం:కోటమర్తి వెంకటనరసింహ మూర్తి 7. శ్రీషిరిడి సాయిబాబా సచ్చరిత్ర : యన్.యమ్.సహాయచారి 8. శ్రీషిరిడిసాయిబాబా జీవిత చరిత్ర: ఎక్కిరాల భరద్వాజ.

గురు విశిష్ఠత

మానవుడు సంసారమను మాయలో చిక్కి ఆమాయ మోహాలకు లోనై ఆసుడి గుండాలలోపడి ప్రవాహవేగానికి తట్టుకోలేక ఉక్కిరి బిక్కిరియై అనేక బాధలుపడుతూ జీవితాన్ని దుర్భరంగా వెళ్ళ బుచ్చు తుంటారు. అదే జీవిత పరమావధియనితలచి అనేక అధిక ఆడంబరా లకులోనై స్వార్థపరుడవుతాడు. స్వార్థమనేది మనిషికి ఊపిరి లాంటిది. ఆ స్వార్థంతో శాశ్వతసుఖాన్ని భగవత్‌సాన్నిధ్యాన్ని తలంచడు. అట్టి స్వార్థచింతనను దాటు తరుణోపాయము గురుసాన్నిధ్యమొక్కటే అట్టి గురుస్థానాన్ని పొందిన ఆయన ఆశ్రయంలో జన్మ ధన్యమవుతుంది.

గురువులలో రెండురకాల వారున్నారు. ఒకటి నియత గురువులు, వీరు నియమింపబడి విద్యాబుద్ధులు నేర్పువారు, వారికి ఇహలోక జ్ఞానమే పరిమితము, రెండవరకం అనియత గురువులు అనగా మనలో అంత రంగికముగా దాగియున్న సుగుణములను వృద్ధి పరచి మోక్షమార్గమునకు త్రోవ చూపువారు. మనలను ప్రపంచపు ఉనికికి అతీతముగా తీసుకుపోయి మనలను సద్గతికి చేరుస్తారు. అట్టి మహానీయులే సద్గురువులు. అట్టి కోవకు చెందిన మహిత చరితుడే మనసాయి.

ప్రతిమ, స్పండిల, (బలిపీఠం) అగ్ని, తేజస్సు, సూర్యమండలము, జలము, ద్విజుడు ఈ ఏడుగురికన్నాగురుమహారాజ్ గొప్ప. ఆయనను ఏకాగ్రచిత్తంతో, శ్రద్ధాభక్తులతో వారిని ఆశ్రయించిన ఆయన కృపచే పరమాత్మానుభూతిని పొందగలరు. పరబ్రహ్మను కూడా చూడగలము. ఇదే గురు విశిష్ఠత. సుగుణ రూపాన్ని ధ్యానించేవారికి భక్తి,జ్ఞానాలు

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

వికస్తిస్తాయి. భక్తులు దైవాన్ని ధ్యానించాలన్నా పూజించాలన్నా ఒక సగుణ రూపం అవసరం. సగుణ నిర్గుణ తత్వాలభావాలు చక్కగా అవగాహన చేసుకుంటే ఎల్లప్పుడు బాబా సన్నిధిలోనున్న అనుభూతిని పొందవచ్చు. వారి చింతనలో కాలంగడుపవచ్చు. అప్పుడు మాయా మోహాలు షడ్వికారాలు నీదరిచేరవు. నిన్ను చూచి జంకుతాయి. శాంతి దాంతి అనే సత్కర్మలు నీ కంఠమణిహారాలవుతాయి. గురవే శిష్యుల ప్రేమించి నిష్కాముునిగా చేస్తాడు. భక్తిపూర్వకముగా ఇచ్చిన గడ్డిపరకనైనా ఆనందముగా స్వీకరిస్తాడు. అహంతో మణిమాణిక్యాలిచ్చినా స్వీకరించడు. భక్తి శ్రద్ధలతో గురువును పూజిస్తే మనం బ్రహ్మ సాయుజ్యం పొందగలం ఇతర సాధనలేవి అవసరము లేదు. సద్గురు సేవలో లీనమైన మనకు ఎదురయ్యే అరిష్ఠాలను మన దరిచేరకుండా కాపాడుతాడు. ఈత్రిభువనాలలో సద్గురువును మించిన ఆప్తులు మరెవరులేరు సద్గురువు చింతామణికంటె, కల్పతరువుకంటె, కామధేనువుకంటె, గొప్పవాడు, అధికుడు, అవి మనము కోరిన కోరికలనే తీరుస్తాయి. కాని గురువు మనకు వచ్చు ఆపదలనన్నింటిని ముందుగా గమనించి మనము కోరకనే మనలను రక్షించి కాపాడుతాడు భగవంతునికంటె అధికుడు. ప్రాయశ్చిత్తమేలేని మహాపాపాలను కూడా సద్గురు సేవలో దహింపబడతాయి. అనిశాస్త్రాలు చెబుతున్నాయి. బ్రహ్మజ్ఞానమును కలిగించి బ్రహ్మను చూపించి జన్మకు పరిపూర్ణత కలిగించగలవాడే గురువు. ఈయుగమున అట్టి సద్గురువులు లభించుట దుర్లభము. శిష్యుడు సద్గురువు కొరకు ఎలా పరితపించుచు అన్వేషించునో అటులే గురువు కూడా మంచి శిష్యుని కొరకు పరితపించును. అదియే సద్గురు విశిష్ఠలక్షణం.

అటువంటి సద్గురువే శ్రీపావనసాయి, మహితచరితుడు ఆర్తుల నాదరించు మాతృమూర్తి ప్రేమాస్పదుడు దుఖ్ఖార్తులకు క్షేమస్థానమది. ఆశ్రయించినవారికి కామధేనువు. సద్గురువు అన్నవాడు నా స్వరూపమే అంటూ కృష్ణభగవానుడు గీతలో చెప్పారు. సాయిసద్గురు కథలు, లీలలు విన్నా చదివినా కలిపాపాలు నశిస్తాయి. ఇహ పరకోరికలు దూరమౌతాయి. ఈ దేహం పరుల కొరకే అన్న భావం ఉండాలి. పరులకు సేవ చేయడం ఉపవాసంకన్నా అధిక పుణ్యదాయకం. కీర్తి, ధనము,

అభిమానము లేకుండుట, జ్ఞానము,మహిమ, ఔదార్యము ఈ అరుగుణాలు భగవంతుని లక్షణాలు. ఈ గుణాలు మూర్తీభవించిన మహిత చరితుడే మనసాయి. భక్తుల ఉద్ధరణ కొరకు జన్మనెత్తినవాడే మనపావనచరితుడు శ్రీసాయి. ఆయన నామస్మరణ సర్వశుభంకరము.

సంసారవృక్షం జన్మ మరణాల శోకంతో నిండియుంటుంది. ఈ వృక్షము శాఖోపశాఖలుగా పెరుగుతూ ఉంటుంది. అందుకే దీనికి సంసారవృక్షం అన్నారు.ఈ వృక్షం అరటిబోదెలా లోపలి అంతా గుల్లయే, నిస్సారం. దీని చుట్టూ తృష్ణ, మోహాలు, ఆంటి ఉంటాయి. పుత్ర,పౌత్రుల సంతానంతో సంసార వృక్షం వ్యాప్తి చెందుతూనే ఉంటుంది. ఈ వృక్షానికి మూలం దేహాత్మభావం. కర్మ వాసనలు దీనికి కొమ్మలు స్మృతి శృత్యాదులు దీని ఆకులు, శబ్దస్పర్శాదులు దీని చిగుళ్ళు యజ్ఞ దాని క్రియలు, దీని పుష్పాలు, దీని ఫలాలకు అంతం ఉండదు. సర్వ ప్రాణులు దీనికి ఆధారపడియుంటాయి. ఈవలయానికి అంతం లేదు. దీని నుండి ముక్తి పొందాలంటే గురుచణాలే శరణ్యం.

ఈమృత్యు భయము నుండి విముక్తి పొందుటకు సద్గురు చరణముల నాశ్రయించిన, ఆయన ద్వైత భావమును తొలగించి అద్వైత జ్ఞానాన్ని ప్రసాదిస్తాడు. ద్వైతభావనయే మాయ ఇది భయహేతువు గురుచరణాల నాశ్రయిస్తే ఈద్వైతము నశించి భయము తొలుగుతుంది. ఎక్కడ రెండవది ఉందో అక్కడ భయముంటుంది. అని ఉపనిషత్తులు చెబుతున్నాయి. సద్గురువులు నిజంగా శ్రీహరి రూపాలే. వేదపురాణాలు కూడా సాంగోపాంగంగాసద్గురు విశిష్ఠతను వర్ణించలేకపోతున్నాయి. నేను జ్ఞానిని సర్వశ్రేష్ఠుడను అన్న దురభిమానం గల గురువెప్పుడు గురువులు కారు వారు కేవలం డాంబిక, ఆడంబర గురువులే వారివల్ల మనకెట్టి శ్రేయస్సు కానరాదు. తీర్థ, వ్రత, యజ్ఞ, యాగాదులకన్న తపస్సు అధికం తపస్సు కన్నా హరిభజన అధికం, వీటన్నిటికన్నా నిజగురువు ధ్యానం సర్వాధికం అన్నాయి వేదాలు.

ప్రతి జీవిజ్ఞాన స్వరూపుడే అజ్ఞానమను మాయలో చిక్కి స్వార్థ అహంకారాలతో కప్పబడి యుండుటచే నీ వెలుగు నీకు గోచరమగుట లేదు. ఆ అంధకారములోనే భ్రమిస్తున్నావు. గురువు నీలోని వెలుగును దర్శింపచేస్తాడు. వివేక, అవివేకాలను సత్యా అసత్యాలను విహిత

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

అహితాలను ఏది అనుసరణీయమో తేల్చి ఉద్ధరిస్తాడు. శివుడాగ్రహించినా గురువనుగ్రహిస్తాడు. గురువే ఆగ్రహిస్తే రక్షించువారెవరులేరని గురుగీత చెబుతుంది. వేదాంత శాస్త్రాలలోకూడా గురుప్రాధాన్యత విశేషంగా వివరింపబడింది. అట్టి పావన శీలి, మహిత, చరితుడు, మన సాయి. శ్రీసాయి అందరిని "బాపూ" (సోదరా) అని సంభోదించే వారు. రమణ మహర్షి ప్రతిజీవిని "వారు" అని సంభోధించేవారట. పూర్ణ సిద్ధుడైన గురువు కూడా భక్తుల భావాలకు అనుగుణంగా వారితో వ్యవహరించి తగురీతిని పరిష్కరిస్తారు. అందుకే శ్రీషిరిడీసాయిబాబాను సమర్థ సద్గురవులన్నారు. బ్రహ్మమే తానైనవాడు మాత్రమే సద్గురువు అనదగినవాడు. విశ్వశాంతి కోరువారికి ఆత్మశాంతి లభిస్తుంది. లోకమును ప్రేమించిన దైవకృప అదే కలుగుతుంది ఇతరుల సుగుణములను పొగొడుచు తన దోషముల నొప్పుకొనువాడు ఉత్తముడు.

శాండిల్యోపనిష్తు దత్తాత్రేయుల వారిని విశ్వగురువుగా పేర్కొంది. వారిది జ్ఞానావతారం. చరాచర ప్రకృతిలోని అన్ని జీవరాసులను గురువుగా భావించమని దత్తాత్రేయ తత్వం బోధిస్తుంది. రాగ్వేషాలకు, తప్పొప్పులకు, మిత్ర, శత్రుత్వాలకు పరస్పరవైరుధ్యాలకు ఇక్కడ తావులేదు మైతితో ఒదిగిపోవలసినదే ఆ దత్తాత్రేయుని అవతారము శ్రీసద్గురుసాయి, మహితచరితుడు విశిష్ఠలక్షణుడు వాని నా శ్రయించి జన్మ చరితార్థము చేసుకోండి.

శ్రీసాయినాథుని ఏకాదశ సూత్రములు

1. షిరిడీ ప్రవేశమే సర్వదుఃఖపరిహారము
2. ఆర్తులైన నేమి నిరుపేదలైననేమి
   ద్వారకామాయి ప్రవేశించినంతనే సుఖసంపదలందగలరు.
3. ఈ భౌతిక దేహానంతరము సైతము నేనప్రమత్తుడనే
4. నాభక్తుల రక్షణము నా సమాధి నుండియే వెలువడును
5. సమాధి నుండియే నేను సర్వకార్యములు నిర్వహింతును
6. సమాధి నుండి నా మానుష శరీరము మాట్లాడును.
7. నన్నాశ్రయించువానిని నన్ను శరణుజొచ్చినవానిని నిరంతరము
   రక్షించుటయే నా కర్తవ్యము.
8. నాయందు ఎవరి దృష్టికలదో వారియందు నా కటాక్షము గలదు.
9. మీ భారములు నాపై పడవేయుడు నేను మోసెదను.
10. నా సహాయముగాని సలహాగాని కోరిన తక్షణమే ఒసంగెదను
11. నా భక్తుల గృహములయందు లేమియను శబ్దము పొడచూపదు.

శ్రీసాయి ఆరతులు-వివరములు

శ్రీ షిరిడీ సాయిబాబా సమాధి మందిరములో ప్రతి నిత్యము, నాలుగు సమయాలలో ఆరతులు ఇవ్వబడుచున్నాయి. మూలవిరాట్‌కు పూజారి ఆరతి ఇవ్వడం తదుపరి తీర్థంఇవ్వడం పరిపాటి. ఆరతి అనగా భక్తి వ్యక్తీకరణ దీపాలు వెలిగించడం వెలుగును మూర్తిపై ప్రసరింపచేయటం ఆచారం అంతా అంధ కారమే. వెలుగు పరిపూర్ణతకు చిహ్నం. వెలుగులేనిదే మన నేత్రాలకు ఏమి కనిపించదు. గ్రుడ్డివానిచందమే. అందుచే ప్రతి కార్యమునకు ముందుగా జ్యోతిని ప్రజ్వలనం చేస్తారు అది శుభసూచకం. ఆరతిని కళ్లకు అద్దుకొనుటయే కాకుండా దేవుని తదేక దృష్టితో వీక్షించడం పుణ్యప్రదమని పురాణాలు చెబుతున్నాయి. మరియు కర్పూర ఆరతి వెలుగులో దివ్య మంగళ మూర్తి యొక్క బ్రహ్మవర్చస్సును సంతృప్తిగా తిలకిస్తూ, పరమేశ్వరా నాలోని రాగ, ద్వేష, అహంకారములను, కర్పూరంలా సమ్మూలంలా దహించివెయ్యి. దహింపబడి ఆవిరియై అనంత విశ్వంలో కలిసినట్లు నన్ను నీలోచేర్చుకో అనికోరడమే. ఇదే ఆరతి పరమార్థం. ఆరతి ఒకరి తరువాత ఒకరు కండ్లకు అద్దుకొనుట సాంప్రదాయం.

మేఘశ్యామ్ ఒంటికాలిపై నిలిచిసాయిబాబాకుఏకాగ్రతతో ఆరతిని ఇచ్చేవాడు. 1912వ సంవత్సరము అనగా అతను మరణించు వరకు హారతిని సక్రమముగా నిర్వర్తించినాడు. ముందుగా ఆరతిని దేవుని పాదాలవద్ద 4సార్లు తిప్పుతారు. నాభిస్థానం వద్ద 2సార్లు ముఖముపై ఒకసారి శరీరమంతా ఏడుసార్లు త్రిప్పుతారు. ఆరతిని రెండు చేతులతో పట్టుకుని తలవరకు కనీసం 3సార్లు తిప్పుతూ కూడా ఇవ్వవచ్చు. శరీరములోని ప్రతి అంగము స్పష్టముగా కనుపించునట్లు త్రిప్పాలి. సకల రాజోపలాంఛనాలతో ఆరతి ఇవ్వాలి.

ఐదువత్తుల ఆరతి: (పంచారతి) నెయ్యితో వెలిగించిన పాపహరణం, సంపూర్ణమైనది. సర్వోన్నతమైనది అని స్కాంద పురాణం చెబుతుంది.

1. కాకడ హారతి: ప్రభాతపువేళ సూర్యోదయానికి ముందు 5గం15ని॥ ఇచ్చెదరు (పంచారతి)

దీపం అగరువత్తులతోవెలిగించి వెన్ననివేదినచేసి ఐదువత్తులతో ఆరతి ఇస్తారు.

2. మధ్యాహ్నహారతి: పంచారతిలో మధ్యాహ్నం 12 గంటలకు ఇస్తారు.

ధూప,దీప,నైవేద్యానంతరం ఐదువత్తుల ఆరతి ఇస్తారు.

3.ధూపారతి: సూర్యాస్తమయవేళ ధూపజ్వాలనంతో యిస్తారు

సాయిసంధ్యాఆరతి: ధూపధీప, నైవేద్యానంతరం, ఒకవత్తితో ఆరతిఇస్తారు.

4. శేజ ఆరతి: రాత్రి 10 గంటలకు ఇస్తారు. ధూప, దీప,నైవేద్యానంతరం ఐదువత్తులో ఆరతి ఇస్తారు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

మావద్ద లభించు గ్రంథములు

1. వ్రతకథలు - పూజలు

శ్రీ వినాయక వ్రతం	వెల రూ.5
శ్రీ విఘ్నేశ్వరపూజా-పుణ్యాహవాచనం	20
శ్రీ విఘ్నేశ్వరపూజ (కాణిపాకక్షేత్రమాహాత్మ్యంతో)	9
లక్ష్మీగణపతి పూజాకల్పం	...
వరలక్ష్మీ వ్రతం	5
కేదారేశ్వర వ్రతం	5
త్రినాధ వ్రతం(కలర్)	5
త్రినాధవ్రతం(సాదా)	3
క్షీరాబ్ధి వ్రతం	5
మంగళ గౌరీవ్రతం	9
వైభవలక్ష్మీ వ్రతం ఫోటో యంత్రంతో	15
శ్రీలక్ష్మీ కుబేర వ్రతం (ఫోటో యంత్రంతో)	15
కనకమహాలక్ష్మీ వ్రతం (కామేశ్వరీపాటతో)	15
సంతోషీమాతా వ్రతం	15
ఏడు శనివారాల వ్రతం	15
సత్యనారాయణవ్రతం	15
శ్రీ సువర్చలాహనుమద్దీక్ష	15
శివదీక్ష	9
మార్గశిర లక్ష్మీవారాలవ్రతం	...
శ్రీ వేంకటేశ్వర (దీక్ష) గోవిందమాల	...
కాత్యాయనీ వ్రతం	15
సౌభాగ్య గౌరీవ్రతం	15
తిరుప్పావై (ధనుర్మాసవ్రతం)	30
స్త్రీల వ్రతకథలు	25
స్త్రీలవ్రతకథలుస్థూలాక్షరి(నేదునూరిగంగాధరరావుగారి)	45
స్త్రీలపాటలు (కామేశ్వరీపాటతో)	27
సర్వదేవతా పూజావిధానం	15
ఆరువ్రతాలు	25
ధన్వంతరీ వ్రతకల్పం	9
రాహుకాలంలోదుర్గాదేవీపూజా	9
పార్వతీ నిత్యపూజ	9
తులసి నిత్యపూజ, తులసీఉపయోగాలు	9
శ్రీ చక్రపూజ	9
శ్రీ చక్ర రహస్య విజ్ఞానమ్	30
శ్రీచక్ర పూజావిధానం(పెద్దది)	30
లక్ష్మీ - గౌరీ నిత్యపూజ	9
శ్రీలలితా నిత్యపూజ(లలితాసహస్రనామస్తోత్రంతో)	9
శ్రీ గాయత్రీ నిత్యపూజ	9
అన్నపూర్ణ నిత్యపూజ	9
శ్రీ బాలాత్రిపురసుందరీ నిత్యపూజ	9
శ్రీ సరస్వతీ నిత్యపూజ	9
మహిషాసుర మర్దనీపూజ	9
రాజరాజేశ్వరీ నిత్యపూజ	9
శ్రీ దుర్గానిత్యపూజ	9
కాలభైరవ నిత్యపూజ	9
శివపూజ	9
వీరభద్ర పూజ	9
ఆంజనేయ నిత్యపూజ	9
నాగేంద్ర స్వామి పూజ	9
సుబ్రహ్మణ్య నిత్యపూజ	9
రామదేవుని కథ	9
శివదేవుని కథ	9
విష్ణుపూజ (విష్ణుసహస్రనామస్తోత్రసహితం)	9
శ్రీకృష్ణ పూజ, గోపూజ	9
లక్ష్మీనరసింహపూజ	9
రాఘవేంద్రపూజ	9
విశ్వకర్మపూజ	9
శనైశ్చరపూజ	9
వేంకటేశ్వరపూజ	9
బ్రహ్మంగారి నిత్యపూజ	9
సూర్య నిత్యపూజ	9
నవగ్రహ నిత్యపూజ	9
సకలదేవతా అష్టోత్తర శతనామావళీపూజ	9
పంచాయతన పూజ	45
రుక్మిణీ కల్యాణం	15
అష్టనాగపూజ	30
ఏ దేవునికి ఏపుష్పాలతో పూజించాలి?	30
ఏ దేవునికి ఏప్రసాదం నైవేద్యం పెట్టాలి?	30
ఏదేవునికి ఏవిధముగాదీపారాధనచెయ్యాలి?	30
ఏదేవునికి ఎన్ని ప్రదక్షిణలుచేయాలి ?	30
సంకష్టహరచతుర్థి శ్రీమహాగణపతి వ్రతం	20
పంచముఖ ఆంజనేయనిత్యపూజ	15
హనుమద్ వ్రతం	30
28 వ్రతములు	99
పూజలు ఎందుకుచేయాలి ?	30
కలశపూజలు (9ఒకేసారి)	150
కలశపూజలు (విడివిడిగా)	150
ఉమామహేశ్వర వ్రతం	30

2. స్తోత్రాలు-సుప్రభాతములు సహస్రనామములు

శ్రీ లలితా విష్ణు సహస్రనామస్తోత్రాలు	31
సర్వదేవతా స్తోత్రమంజరి	99
సకలదేవతా అష్టోత్తరశతనామావళిః (63)	20
విష్ణుసహస్రనామస్తోత్రమ్ (క్రౌన్)	20
లలితా సహస్రనామ స్తోత్రమ్(క్రౌన్)	30
లలితా సహస్రనామములు	18
లక్ష్మీ సహస్రనామములు	18
దుర్గా సహస్రనామములు	18
ఆంజనేయ సహస్రనామములు	18
శివ సహస్రనామములు	18
విష్ణు సహస్రనామములు	18
గణపతి సహస్రనామములు	18
సుబ్రహ్మణ్య సహస్రనామములు	18
గాయత్రి సహస్రనామములు	18
లలితావిష్ణు సహస్రనామస్తోత్రాలు	18
శ్రీరామా సహస్రనామములు	18
లక్ష్మీనృసింహసహస్రనామములు	18
సరస్వతి సహస్రనామములు	18

ఈ ధరలు నికరముకాదు, ఎప్పటికప్పుడు మారుచుండవచ్చును.

లక్ష్మీగణపతి సహస్రనామములు	18
సూర్యసహస్రనామములు&ఆదిత్యహృదయం	18
శ్రీవేంకటేశ్వరసహస్రనామములు	18
మణిద్వీపవర్ణన (పెద్దది)	18
సంధ్యావందనం	18
మంత్రపుష్పమ్	18
హనుమాన్ చాలీసా	7
(పాకెట్) మణిద్వీపవర్ణన	7
ఆరు చాలీసాలు	9
శివారాధన (శివస్తోత్రాలు)	7
వేంకటేశ్వర సుప్రభాతం (పాకెట్)	7
ఆరుదండకాలు	5
వేంకటేశ్వర గోవిందనామములు	5
అష్టలక్ష్మీ స్తోత్రమ్ కనకధారాస్తోత్రమ్	7
దేవీఖడ్గ మాలాస్తోత్రమ్(మహిషాసురమర్దనీ స్తోత్రంతో)	7
నమశ్శివాయ గేయామృతం	5
బాలాత్రిపుర సుందరీ స్తోత్రకదంబం	81
సుందరకాండ (పాకెట్)	9
భగవద్గీత మూలం	18
రామరక్షాస్తోత్రమ్	18
స్తోత్ర రత్నావళి	30
పురాణపండలలితా-విష్ణు సహస్రనామస్తోత్రమ్ (మినీ)	8
పురాణపండ లలితాసహస్రనామస్తోత్రమ్ (మినీ)	8
పురాణపండ విష్ణు సహస్రనామస్తోత్రమ్	8
పురాణపండ ఆదిత్య హృదయం	8
మంత్రపుష్పం (మినీ)	8
శివానందలహరి-సౌందర్యలహరి	30
కుజదోషం	9
కాలసర్ప దోషం	9
మీ అప్పులు తీరాలా?	9
దృష్టిదోషాలు నివారణ	9
సర్వదేవతా ధ్యానశ్లోకములు	9
పంచసూక్తములు	9
సంధ్యావందనం	9
శ్రీరామదూతంశిరసానమామి(తాత్పర్యంతో)	9
రుద్రనమకమ్-చమకమ్	9
మన్యుసూక్త-మంత్రపారాయణం	9
గాయత్రీమంత్రాలు	9
పంచరత్న స్తోత్రాలు	9
కరావలంబ స్తోత్రాలు	9
దశావతార స్తోత్రాలు	9
అష్టోత్తర శతనామస్తోత్రాలు	9
భుజంగ స్తోత్రాలు	9
ప్రాతఃస్మరణాలు	9
జపమంత్రాలు	9
సర్వదేవతా సుప్రభాతములు	9
ద్వాదశ నామస్తోత్రాలు	9
కుమారస్వామి స్తోత్రమాల	9
సుదర్శన స్తోత్రమాల	9
హయగ్రీవ స్తోత్రమాల	9
దక్షిణామూర్తి స్తోత్రమాల	9
పంచముఖఆంజనేయస్తోత్రమ్	9
దండక రత్నాలు	9
ద్వాదశ జ్యోతిర్లింగాలు-పంచారామాలతో	9
శ్రీసూక్తం పురుష సూక్తం	9
పంచ అధర్వణ శీర్షములు	9
ప్రార్థనా శ్లోకములు	9
గణపతి స్తోత్రమాల	9
శ్రీ గురుగీత	9
సర్వదేవతా కవచములు	9
సర్వదేవతా అష్టకములు	9
హిందూ సంస్కృతిసంప్రదాయాలు	9
విష్ణు స్తోత్రమాల	9
దేవీ స్తోత్రమాల	9
శివస్తోత్రమాల	9
విష్ణు స్తోత్రములు	9
భర్తృహరి సుభాషితాలు	9
నవవిధ భక్తిమార్గాలు	9
నవదుర్గలు	9
దశమహావిద్యలు	9
తిరుపతి వెళదాం	9
నవగ్రహస్తోత్రమాల	30
మహాన్యాసమ్	30
సుందరకాండ గానామృతం	30
సంధ్యా వందనం (పెద్దది)	30
పురాణపండ రాధాకృష్ణమూర్తిగారి సంకలనం	
లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (హిందీ) ,,	36
లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (ఇంగ్లీషు) ,,	36
స్థూలాక్షరిలలితావిష్ణుసహస్రనామస్తోత్రములు(పత్రికసైజ్)	81
మూకపంచశతీ	81
పురాణపండవారి సౌందర్యలహరి (శ్లోకతాత్పర్యసహిత విపులవ్యాఖ్యతో)	108
గోమాతపూజావిధానము	7
ఆనందసిద్ధి - శ్రీదేవీ స్తోత్రమాల	108

3. శ్రీ సాయి దత్త గ్రంథములు

శ్రీ సాయిబాబా సచ్చరిత్ర	99
సంపూర్ణ శ్రీ గురు చరిత్ర	99
బొమ్మల గురుచరిత్ర	...
బొమ్మల సాయిచరిత్ర	...
బాలలబాబా శ్రీ సాయిచరితం	9
శ్రీ సాయిఆరాధన-షిర్డివైభవం	99
శ్రీసాయాసన్నిధిద్వారకామాయిలీలలు	....
శ్రీ సాయిబాబా జీవిత చరిత్ర (క్రౌన్)	50
శ్రీ గురుచరిత్ర (క్రౌన్)	50
దాసగణకృత శ్రీసాయి చరిత్ర	30
నవనాథ చరిత్ర	90
శ్రీ సాయిచరిత్ర(బైండు)ప్రయాణపుపారాయణగ్రంథం	50
శ్రీ గురుచరిత్ర (బైండు) ప్రయాణపుపారాయణగ్రంథం	50

ఈ ధరలు నికరముకాదు, ఎప్పటికప్పుడు మారుచుండవచ్చును.

సత్యదత్తవ్రతం దత్తాత్రేయ పూజాకల్పం,సహస్రంతో	15
అనఘూదేవీ వ్రతం	15
శ్రీ సాయిసచ్చరిత్ర గానామృతం	15
శ్రీ గురుచరిత్ర గానామృతం	45
భక్తుల ప్రశ్నలకు బాబా జవాబులు	25
మనసులోనిప్రశ్నకుశ్రీసాయిబాబాజవాబులు	25
అక్షరక్రమములో శ్రీసాయిసూక్తులు	25
శ్రీసాయి అష్టోత్తరశతనామావళీమాహాత్మ్యం	25
శ్రీ సాయిపూజాకల్పం (సహస్రంతో)	15
శ్రీ సాయిభజనమాల	15
శ్రీ సాయి భజన్స్	15
శ్రీ సాయిభక్తి గీతాలు	15
శిరిడిహారతులు (భావంతో)	15
ప్రతిగురువారంసాయినిత్యపూజ	8
"శ్రీసాయి"కోటి	15
"శ్రీసాయిరామ్"కోటి	12
ద్వారకామాయి భక్తిగీతాలు	9
శ్రీ సాయిబాబా భక్తిమాల	9
శ్రీలక్ష్మీ సాయిభక్తిమాల	9
శ్రీ ద్వారకామాయిభక్తిమాల	9
శ్రీ శిర్డీభక్తిమాల	9
శ్రీ సాయిబాబా భక్తిమాల	9
శ్రీ సాయినాథ స్తోత్రమంజరి	9
శ్రీ సాయివేయినామాలు	4
శ్రీ సాయి సహస్ర నామావళి	9
శ్రీ సాయి చాలీసా-సుప్రభాతం	9
శ్రీ సాయినాథ చాలీసా	9
శ్రీ సాయి హారతులు (పాకెట్)	9
శ్రీ సాయి నిత్యపూజ (పాకెట్)	9
శ్రీ దత్తాత్రేయ నిత్యపూజ F	9
శ్రీ సాయి సూక్తులు	9
శ్రీ సాయి స్తవనమంజరి	9
శ్రీసాయి నక్షత్రమాలిక	9
హిందీ శ్రీ సాయి హారతులు	10
భక్తుల సందేహాలకుబాబా సమాధానాలు	45
శని సింగణాపూర్ క్షేత్రమాహాత్మ్యం	45
శ్రీ షిర్డీసాయి లీలామృతం (VG)	25
ఇంగ్లీషు శ్రీ సాయిహారతులు	10
షిరిడి దర్శనం-శ్రీసాయి వైభవం	90
సాయిపూజావిధి	30
సాయిమహిమ	....
సాయిసత్యవ్రతం	15
సాయి అనుగ్రహమ్	116
సవగురువారాల వ్రతకల్పము	12
శ్రీదత్తలీలామృతము	72
హృదయంలో సాయి	12
శ్రీషిరిడీసాయి లీలామృతం(శ్రీసచ్చరిత్ర)	81

4. జ్యోతిషాలు

'శుభసమయ' గంటల పంచాంగం	30
సనాతన వైదిక బ్రాహ్మణ పంచాంగం (వంగిపురపువారి పత్రికసైజ్‌పంచాంగం)	69
'కాలచక్రం' గంటలపంచాంగం (గార్గేయ)	50
చిత్రాలగురుమూర్తిగుప్తాపంచాంగము	50
గ్రహభూమి పంచాంగము (గార్గేయ)	116
శ్రీచక్ర పంచాంగము(రాష్ట్రతొలిమహిళపంచాంగకర్త)	30
వేంకట్రామా&కో సిద్ధాంతుల రేలంగితంగిరాలవారి గంటలపంచాంగము	30
తంగిరాల పెద్దపంచాంగం	39
కాలచక్రం జ్యోతిష క్యాలండర్	20
గ్రహబలం క్యాలండర్(శ్రీనివాసగార్గేయ-భక్తిటివి)	20
శుభలగ్నం (తంగిరాల) క్యాలండర్	20
శుభమస్తు (పిడపర్తి) క్యాలండర్	20
సాదా క్యాలండర్	5
పాకెట్ క్యాలండర్	10
తాజకనీలకంఠీయమ్	100
40 రోజుల్లో జ్యోతిషంనేర్చుకొనండి	207
40 రోజుల్లో సాముద్రికంనేర్చుకొనండి	150
కేరళ జ్యోతిష రహస్యాలు	150
జ్యోతిష బ్రహ్మ రహస్యాలు	150
మానసాగరి జాతకపద్ధతి	150
వరాహమిహిర జాతకపద్ధతి	150
వధూవర వివాహమైత్రిద్వాదశకూటములు	81
సింపుల్ రెమిడీస్	....
హోరాసార	.....
శంభు హోరప్రకాశిక	.....
పూర్వ పరాశరి	100
పరాశర జ్యోతిషవిజ్ఞాన సర్వస్వం	200
1940-60వరకు పాతపంచాంగములు	225
ప్రశ్న సింధు	90
నక్షత్ర విశేష ఫలితాలు	36
సర్వార్థ ఫలచంద్రిక	90
సూర్యసిద్ధాంత పంచాంగగణితంచేయడంఎలా?	150
దృక్సిద్ధాంత పంచాంగగణితం చేయడంఎలా?	150
ఆయుర్దాయ నిర్ణయం	36
పంచప్రాచీన జ్యోతిషాలు	36
జాతక గణిత ప్రవేశిక	30
భృగు సూత్రాలు	36
జ్యోతిషమర్మబోధిని	45
జ్యోతిష ప్రశ్నోత్తరమాల	45
ముహూర్తం నిర్ణయించడంఎలా?	45
జాతక మకరందం	30
జ్యోతిష సరస్వతి	30
మీజననకాల విశేషాలు	30
ముహూర్త విజ్ఞాన భాస్కరం	30
జ్యోతిష స్వయంబోధిని	30
శుభముహూర్త శిరోమణి	30

ఈ ధరలు నికరముకాదు, ఎప్పటికప్పుడు మారుచుండవచ్చును.

నక్షత్ర ఫలమంజరి	30
పంచాంగం చూసే విధానం	30
సర్వార్థ జ్యోతిషం	30
ప్రాథమిక జ్యోతిషం	30
నవరత్నములు శుభయోగములు	30
జ్యోతిషభావఫలచంద్రిక-1	...
శుభశకునాలు	20
హస్తరేఖాఫలితాలు	30
సంఖ్యల్లో భవిష్యత్	30
ముహూర్త దీపిక	81
పుట్టుమచ్చలు ఫలితాలు	20
కలలు ఫలితాలు	20
నిత్యజీవితంలో అదృష్ట సంఖ్యలు	9
నిత్యజీవితంలో నక్షత్రాలు	9
జాతక చక్రం వేయడం ఎలా?	30
మానసాగరి(ప్రాచీనజ్యోతిషగ్రంథం) -పుచ్చాశ్రీనివాసరావు	250
జ్యోతిషశాస్త్ర చిట్కాలు	90
గుప్తా శతాబ్ది పంచాంగం(1940-2050)	900
ప్రశ్నచండేశ్వరమ్	45
జాతకాలంకారం	36
జ్యోతిష వైద్య రత్నావళి	36
ద్వాదశభావ ఫలచంద్రిక	250
జాతకచక్రం మీరే వేసుకోవచ్చు	30
జ్యోతిష శతయోగరత్నావళి (నూరుయోగాలఫలితాలు)	90
అంగసాముద్రికం	30
హస్త సాముద్రికం	40
వధూవర గుణ సమ్మేళనం	....
లాల్ కితాబ్	81
జాతకరాజము	36
శకునశాస్త్రం	36
ఆధునికప్రశ్నశాస్త్రం	100
పరాశరజ్యోతిష ప్రశ్నజ్యోతిషం	150
అష్టకవర్గ	45
బృహత్‌జాతకం(ప్రాచీనప్రతికిపునర్ముద్రణ)	200
లగ్నరత్నాకరం	36
షట్పంచాశిక	120
40 రోజుల్లో సంఖ్యాశాస్త్రం	150
40 రోజుల్లో నక్షత్ర (నాడీ) ఫలితములు	207
కె.పి.జ్యోతిషం (పరిచయం)	45
ముహూర్తచింతామణి	81
సూర్యచంద్ర గ్రహణములు	45
ప్రసిద్ధవ్యక్తుల జాతకాలు (వేరేకొండప్ప)	150
అదృష్టరెమెడీస్	99
ములుగువారిరాశిఫలితాలు(12రాశులువారికి)	36
ములుగువారిరాశిఫలితాలు విడివిడిగాఒక్కొక్కటి	10
గ్రహసంచార ఫలనిర్ణయదీపిక	36
జ్యోతిష రెమిడీస్	300
జాతక రహస్యాలు	250
జాతకమార్తాండం (కొండపల్లి)	250
జ్యోతిషవిద్యాప్రకాశిక (కొండపల్లి)	250
గురుశుక్ర ప్రభావము చంద్రకళానాడీ	90
శనిగ్రహరెమిడీస్	90
జాతకసుధాసారము-జాతకమోక్షప్రదాయిని	90
నాడీజ్యోతిషం	45
వివాహజ్యోతిషమంజరి	45
గార్గేయం మీ గ్రహబలం రెమిడీస్	....
మీ పుట్టినతేదీనిబట్టి మీ జీవితరహస్యాలు (న్యూమరాలజీ లైఫ్‌గైడ్)	81
నక్షత్రపారిజాతం (గోరసవీరభద్రాచార్య)	45
లగ్నపారిజాతం (గోరసవీరభద్రాచార్య)	45
గౌతమసంహిత	45
హోరరత్నమాల	45

బి.వి.రామన్ గారి గ్రంథములు

జ్యోతిష విద్యారంభం	50
గ్రహభావ బలములు	50
కాలచక్రదశ	50
అనుభవ ప్రశ్నాజ్యోతిషం	50
జ్యోతిషశాస్త్రంలో వాతావరణ భూకంపాలు	50
పురోగామి జాతకం	50
భావార్థరత్నాకరం	75
భారతీయజ్యోతిష సర్వస్వం	75
అష్టకవర్గ పద్ధతిః	75
జ్యోతిషశాస్త్రంలో సందేహాలు,సమాధానాలు	75
ప్రశ్నతంత్ర	75
ముహూర్తం	75
విశిష్ట జాతకములు	125
భారతీయఫలితజ్యోతిషం	125
300 ముఖ్యమైన యోగములు	125
జాతకంపరిశీలించడంఎలా ?	250

రాష్ట్రపతి అవార్డుగ్రహీత, మహామహోపాధ్యాయ, వాచస్పతి శ్రీ మధురకృష్ణమూర్తిగారి గ్రంథములు

బృహత్‌పరాశరహోరాశాస్త్రము-1	రూ.200
బృహత్‌పరాశరహోరాశాస్త్రము-2	200
బృహత్‌పరాశరహోరాశాస్త్రము-3	200
బృహత్‌పరాశరహోరాశాస్త్రము-4	200
భావార్థరత్నాకరము	75
ముహూర్త చింతామణి	150
స్వప్న శాస్త్రము	30
శతయోగమంజరి	75
వ్రతనిర్ణయకల్పవల్లి	250
వాస్తుశాస్త్రవివేకము-1	150
వాస్తుశాస్త్రవివేకము-2	150
వాస్తుశాస్త్రవివేకము-3	150
వాస్తుశాస్త్రవివేకము-4	150
అనుభవసులభవాస్తు - 1	75
అనుభవసులభవాస్తు - 2	125

ఈ ధరలు నికరముకాదు, ఎప్పటికప్పుడు మారుచుండవచ్చును.

5. వాస్తులు

40 రోజుల్లో "వాస్తువిద్య" నేర్చుకొనండి	180
వాస్తుశాస్త్ర రహస్యములు (బైండు)	108
వాస్తునుబట్టి మీ ఇల్లు	30
మీరూ మీ వాస్తు	30
గృహవాస్తు చిట్కాలు	30
వాస్తు పూజ	30
వాస్తు సూత్రములు	30
వాస్తుశాస్త్ర రహస్యాలు	30
వాస్తు సూక్తులు	10
గృహవాస్తు వర్ధలు	90
డోలనవిద్య ఉపయోగాలు (డౌజింగ్)	36
విశ్వకర్మవాస్తు శాస్త్రరీత్యా మీ ఇంటి ప్లానులు	45
విశ్వకర్మ వాస్తు శాస్త్రరీత్యా మీ ఇండ్ల ఆయములు	81
విశ్వకర్మ వాస్తు శాస్త్రం(చిత్రాల)	....
ప్రాచీన వాస్తుశాస్త్రములు	36
ఆధునిక గృహవాస్తు	81
శుభవాస్తు	207
శుభవాస్తు సలహాలు	36
వాస్తుయంత్ర రత్నావళి	90
వాస్తుశాస్త్రం	45
హౌస్ ప్లాన్లు	30
గృహవాస్తుసారం	30
గృహవాస్తు చంద్రిక	30
గృహవాస్తు దర్పణం	30
జ్యోతిష - గృహవాస్తు చంద్రిక	....
వాస్తురత్నాకరం (కొండపల్లి)	...
వాస్తు శిరోమణి ,,	...
శ్రీకృష్ణవాస్తు ,,	....
పంచవాస్తు పారిజాతం ,,	90
వాస్తుడిండిమమ్ ,,	45
వాస్తుదుందిభి ,,	90
విశ్వకర్మవాస్తుశాస్త్రము ,,	...
కృష్ణవాస్తుశాస్త్రము	45
శల్యవాస్తు,జలవాస్తు(దంతూరిపండరీనాథ్)	81
మయవాస్తు (గోరసవీరభద్రాచార్య)	120

6. మంత్రశాస్త్రాలు

శ్రీ లక్ష్మీ తంత్రమ్	360
శ్రీ గురు తంత్రం	108
సర్ప (నాగ)తంత్రం	250
మంత్రమహోదధి (స్త్రీదేవతాఃకల్పమ్)	360
మంత్రమహోదధి (పురుషదేవతాఃకల్పమ్)	360
శ్రీ దుర్గ తంత్రమ్	200
మంత్రసిద్ధి	90
మంత్రసాధన	45
తంత్రజాలం	45
యక్షిణీ తంత్రం	45
పాశుపత తంత్రం	90
మంత్రానుష్ఠాన చంద్రిక	45
సర్వదేవతా మంత్రకవచములు	45
మంత్రాక్షరాలరహస్యం(బీజాక్షరనిఘంటువు)	45
సర్వదేవతా మంత్రరత్నావళి	45
దత్తాత్రేయ మూలికాతంత్రమ్	45
సదాచార దీపిక	45
గాయత్రీ తంత్రమ్	108
గుప్త సాధన తంత్రం	45
యంత్రసిద్ధి	333
మంత్రశక్తి	45
దత్తాత్రేయ తంత్రవిద్య	45
మంత్రశాస్త్రం (గ్రంథము)	250
తాంత్రిక పంచాంగం	45
హవన తంత్రం	250
పంచదశ మహాఖడ్గ తంత్రం	90
మహాశక్తి మంత్ర తంత్ర రహస్యాలు	150
ప్రత్యంగిరాకృత్యాతంత్రం	360
షోడశనిత్యతంత్రం	250
శాక్తేయతంత్రం	250
యోగినీ-వామకేశ్వరతంత్రం	45
రుద్రయామళతంత్రం	250
ప్రపంచసారతంత్రం	45
బదనిక తంత్రమ్	45
ఉచ్ఛిష్ట గణపతి తంత్రమ్	45
రుద్రాష్టాధ్యాయః	90
పరశురామతంత్రమ్	108
లక్ష్మీప్రత్యంగిరా తంత్రమ్	250
గంధర్వ తంత్రమ్	45
హిరణ్యశాలినీ తంత్రమ్	250
మాయాప్రత్యంగిరా తంత్రమ్	250
శ్రీ విశ్వరూప ప్రత్యంగిరా తంత్రమ్	250
కామధేనువు తంత్రం	360
శూలినీదుర్గాతంత్రం	360
సౌందర్యలహరి (మంత్రయంత్రరత్నావళి)	45
మహామంత్రశాస్త్రసంగ్రహః	150
యంత్ర మంత్ర తంత్ర	45
శూలినీదుర్గాతంత్రం (చిన్నది)	100

7. గ్రంథాలు - ఆరాధనలు

భగవద్గీత శ్లోక తాత్పర్య సహితం	45
గణేశ ఆరాధన 1	90
గణేశోపాసన 2	90
నవగ్రహారాధన	144
నవగ్రహవైభవం	90
నవగ్రహ రెమెడీస్	90
నవగ్రహ వేదం	90
శనిగ్రహారాధన	90
ఆదిత్యారాధన	90
సుబ్రహ్మణ్యారాధన	90
శ్రీ శివ ఆరాధన	90
లక్ష్మీ ఆరాధన	90

ఈ ధరలు నికరముకాదు, ఎప్పటికప్పుడు మారుచుండవచ్చును.

హనుమదారాధన	90
లలితారాధన	90
శ్రీ చక్రారాధన	...
గాయత్రీ ఆరాధన	90
వీరభద్రారాధన	90
కాలసర్ప యోగం	90
నిత్య జీవితములో రుద్రాక్షలు	90
నిత్య జీవితములో నవరత్నాలు	90
సుందరకాండ వచనం	90
వేదసూక్తములు	90
అష్టాదశపురాణములు	...
వేమన పద్యసారామృతం	90
పండగలు పర్వదినాలు	90
కుజగ్రహారాధన	90
భైరవారాధన	90
సూక్తిరత్నాలు	90
మనుధర్మ శాస్త్రం (వచనంలో...)	144
పురాణపండ రామాయణం	90
పురాణపండ భారతం	90
పురాణపండ భాగవతం	90
శ్రీ లక్ష్మీసన్నిధి	90
సర్వదేవతా స్వరూపుడు వేంకటేశ్వరుడు	90
హనుమచ్చరిత్ర	90
పంచముఖ హనుమత్ వైభవం	45
శ్రీ దేవీ సప్తశతి	90
మానవధర్మాలు	.....
గరుడపురాణం	36
మాఘపురాణం	30
శివపురాణం	30
వైశాఖపురాణం	30
స్థూలాక్షరి మాఘపురాణం	45
స్థూలాక్షరి శివపురాణం	45
స్థూలాక్షరి వైశాఖపురాణం	45
కార్తీక పురాణం	25
సర్వకార్యసిద్ధికి రామాయణపారాయణ	45
మహామృత్యుంజయఅమృతపాశుపతమ్	150
పెద్దబాలశిక్ష	36
గాయత్రీ మహిమ	30
మత్స్య యంత్ర మహిమ	45
పురాణనామ చంద్రిక	.....
వేదమంత్ర సంహిత	108
వృక్షదేవతలు	36
హనుమద్విజయం	30
హనుమద్వైభవమ్	30
యాజుష స్మార్త సంస్కార చంద్రిక	150
సనాతనవైదిక బ్రాహ్మణస్మార్తాగమకల్పమ్	150
నవగ్రహ దర్శనమ్	90
నిత్యజీవితంలో నవగ్రహాలు	90
సాలగ్రామములు	90
చతుర్వేదములు	108
సహస్రలింగార్చన	120
బృహత్ శివ స్తోత్ర రత్నాకరము	200
బృహత్ దేవీ స్తోత్రరత్నాకరము	200
బృహత్ విష్ణు స్తోత్రరత్నాకరము	200
కేదారనాథ్ బదరీనాథ్ యాత్రాగైడు	36
పంచమవేదం మహాభారతం	81
దేవుళ్ళు డాట్ కామ్	81
తాళపత్ర సమాహార గోపురం	144
శ్రీ హయగ్రీవ ఆరాధన	90
శ్రీలక్ష్మీనరసింహ ఆరాధన	90
వైవారాధన	90
(సూరి) వాల్మీకి రామాయణం	90
గణపతిభాష్యం	90
దక్షిణావృత శంఖములు	45
108 దివ్యదేశాల విష్ణుక్షేత్రదర్శని	30
ధర్మసింధువు(కేస్‌బైండింగ్)	240
గీతారాధన	90
యజుర్వేద ఉపనయనవివాహప్రయోగమంజరి	90
శ్రీ శివగీత	108
భారతీయ వైవక్షేత్రయాత్రాదర్శిని	100
చిలుకూరి బాలాజీచరిత్ర	30
నవయోగులు	90
ఆంధ్రప్రదేశ్‌లోనిదర్శించవలసిన ప్రముఖదర్గాలు	90
సకలదేవతా అష్టోత్తరశతనామావళి(పెద్దది) -(108 అష్టోత్తరశతనామావళులతో)	90
భగవత్‌స్తుతి	90
సూర్యోపాసన	30

8. వైద్య గ్రంథాలు

ఆహారం ఆరోగ్యం	30
మూలికావైద్య చిట్కాలు	30
ఆయుర్వేద వైద్య చిట్కాలు	20
ఆయుర్వేద వైద్యం	30
గృహవైద్య రహస్యాలు	30
ఆయుర్వేద వైద్యచింతామణి - సెట్	...
గృహవైద్యసారం	30
హోమియోవైద్యం (ద్వాదశలవణచికిత్స)	45
ప్రకృతివైద్యం	30
ఆహారం-వైద్యం	81
సంపూర్ణ ఆయుర్వేద-చిట్కా వైద్యం	81
ఆయుర్వేదమ్	30
అనుపానతరంగిణి	....
ఆయుర్వేద మూలికావైద్యదీపిక	90
దుంపకూరలు, ఆకుకూరలు, కాయగూరలు వాకడం - ఉపయోగాలు	90
ఆకుకూరలు	...
వనమూలికావైద్యం	300
ఏకమూలికావైద్యం	90
అష్టాంగ హృదయం(4భాగాలు)	1200

ఈ ధరలు నికరముకాదు, ఎప్పటికప్పుడు మారుచుండవచ్చును.

రహస్యసిద్ధయోగవైద్యసారమ్	90
ప్రాథమిక హోమియోవైద్యం	90
ఒబెసిటి	90
హెల్త్‌గైడ్	90
ఆయుర్వేదం-జీవనవేదం	90
ఫుడ్‌థెరపి	90
న్యూచురల్‌థెరపి	90
సంపూర్ణఆరోగ్యానికి 20ని॥	90
కీళ్ళనొప్పులు మీ సమస్యలైతే...	90
యోగామంత్ర	90
యోగా సండే టు మండే	90
హెర్బల్ మెడిసిన్-హెల్త్‌టుడే	90
హెల్త్‌ఫైల్	108

9. అయ్యప్ప - భవానీ రకాలు

శ్రీ అయ్యప్ప లీలామృతం	25
శ్రీ అయ్యప్ప ఆరాధన	45
శ్రీ అయ్యప్ప యాత్రా విశిష్టత	45
శ్రీ అయ్యప్ప భజనపాటలు	45
శ్రీ అయ్యప్ప పూజాకల్పం	15
శ్రీ అయ్యప్ప భక్తి గీతాలు	15
శ్రీ అయ్యప్ప దీక్ష F	9
శ్రీ అయ్యప్ప భజనమాల F	9
శ్రీ అయ్యప్ప నిత్యపూజ P	9
శ్రీ అయ్యప్ప నిత్యనియమావళి P	6
శ్రీ భవానీ లీలామృతం(దుర్గాభవానీదీక్ష)	25
దేవీలీలామృతం	81
శ్రీ దేవీ పూజాకల్పం	15
దేవీ భక్తిగీతాలు	15
జై భవానీదీక్ష F	9
భవానీదీక్ష P	6
దేవీ భక్తిమాల	9
శ్రీ అయ్యప్ప భజనావళి	99
అయ్యప్పపూజావిధి (జేసుదాసుసాంగ్స్‌తో)	15

10. భజనలు - కీర్తనలు

అన్నమయ్య కీర్తనలు (బిగ్)	15
అన్నమయ్య కీర్తనలు (చిన్నవి)	9
శ్రీరామదాసు కీర్తనలు (బిగ్)	15
శ్రీరామదాసు కీర్తనలు(చిన్నవి)	9
త్యాగయ్య కీర్తనలు	9
సర్వదేవతా మంగళహారతులు	20
వసుంధర మంగళ హారతులు	20
సర్వదేవతా భజనలు	30
జానపదగీతాలు	20
చిట్టి పొట్టి పాటలు	9
జాతీయ గీతాలు	9
శివభక్తి మాల	9
విష్ణు భక్తిమాల	9
దేశభక్తి గీతాలు	30
సౌభాగ్య దేవతా మంగళహారతులు	30
పండుగలు-పుణ్యక్షేత్రాలు భక్తిగీతాలు	30
గొబ్బిళ్ళపాటలు,లాలిపాటలు,కోలాటపాటలు	30
గానవిద్యాబోధిని	90
అన్నమయ్య సంకీర్తనలు	90
పెళ్ళిపాటలు-స్త్రీలపాటలు	30
భక్తానంద భజనకీర్తనలు(ఓల్డ్‌సినీస్టైల్)	30
సర్వదేవతాభక్తిమణిమాల	30
బతుకమ్మ ఉయ్యాల పాటలు(జానపదగీతాలు)	30

11. హిట్స్ సాంగ్స్

ఘంటసాల భగవద్గీత	15
ఘంటసాల సుమధురగీతాలు	90
పి. సుశీల సుమధురగీతాలు	90
ఎస్.పి. బాలు సుమధురగీతాలు	90
ఎస్.జానకి సుమధురగీతాలు	90
వేటూరి సుందరరామమూర్తిహిట్స్	90
సిరివెన్నెల సీతారామశాస్త్రి హిట్స్	....
సినీభక్తిగీతాలు	90

12. స్త్రీలకు ఉపయుక్త పుస్తకములు

శ్రీకాంతామణి వంటలు (వెజ్)	45
శాకాహార వంటలు	20
మాంసాహారవంటలు	20
చిట్టిచిట్కాలు	20
అందానికి చిట్కాలు	20
పిల్లల పేర్లు (పెద్దది)	20
పిల్లల పేర్లు (చిన్నది)	9
లేటెస్ట్ ఎంబ్రాయిడరీ శారీబోర్డర్స్	30
లేటెస్ట్ ఎంబ్రాయిడరీ డిజైన్స్	30
చిన్నారులకు చిరుతిళ్ళు	20
పసందైన ఫాస్ట్‌ఫుడ్ వంటలు	20
పలావ్‌లు, ఫ్రైడ్ రైస్‌లు, వెరైటీరైస్‌లు	20
వేపుళ్ళు-ఇగుర్లు	20
శ్రీకాంతామణి వంటలు (నాన్‌వెజ్)	45
ఇంగ్లీషులోఆడపిల్లలపేర్లు	36
ఇంగ్లీషులో మగపిల్లలపేర్లు	36
బ్రేక్‌ఫాస్ట్ వంటలు	20
పండుగలలో చేసుకొనే పిండివంటలు	20
మైక్రోవోవెన్ వంటలు	81
సర్వదేవతాభక్తిమాల	30
పిల్లలపేర్లు (బాబు)	30
పిల్లలపేర్లు (పాప)	30
మోడ్రన్ మెహంది (గోరింటాకు డిజైన్స్)	30

వివిధ రకాలు

ఎందరోమహానుభావులు	150
యోగాసనాలు	30
సూర్యనమస్కారములు	30
పొడుపుకథలు (పెద్దది)	20
పొడుపు కథలు (చిన్నవి)	5
కాలజ్ఞాన తత్త్వాలు	20
హిందీ-తెలుగు-స్వబోధిని	15

ఈ ధరలు నికరముకాదు, ఎప్పటికప్పుడు మారుచుండవచ్చును.

ఇంగ్లీషు-తెలుగు-స్వబోధిని	15
జనరల్ నాలెడ్జ్	15
నూరు ఎక్కాలు	7
1-100 టేబుల్ బుక్	7
శ్రీరామకోటి	25
శ్రీశివకోటి	25
మేజిక్	20
అంకెలతో గారడీ	20
ప్రేమకథలు	20
యువతరంగాలు (యువతరంకోసం)	20
ప్రేమా నీకు జోహార్లు (లవ్‌డిక్షనరీ)	20
హృదయస్పందన (కవితలు)	20
వాత్స్యయన కామసూత్రాలు	30
ఎ.పి.టూరిస్ట్ గైడు	30
ఇంద్రజాల రహస్యాలు	25
మహేంద్రజాల రహస్యాలు	25
విజయం మీదే	30
కలిసి జీవిద్దాం	30
నాదబ్రహ్మోపాసన (ధ్యానం+సంగీతంమేలు కలయిక)	90
శరీరభాష (బాడీ లాంగ్వేజ్)	90
క్రియాయోగం	30
ఆనందంగా జీవిద్దాం	81
హరిశ్చంద్ర నాటకం	45
మ్యాజిక్‌గైడ్-ట్రిక్కులు,తమాషాలు-కపటిప్రపంచం	90
చదరంగం	90
వాత్సాయనకామసూత్రాలు	90
పంచసాయకం	90
రతిరహస్యాలు	90
అనంగరంగం (కంభంపాటి స్వయంప్రకాష్)	90
శృంగారకేళి (కంభంపాటి స్వయంప్రకాష్)	90
మార్షల్‌ఆర్ట్స్ (కరాటే,కుంగ్‌ఫూనేర్చుకోండి)	90
మంత్రశాస్త్రమహోదధి	90
అసతోమయ సద్గమయ	36
గాయత్రీవిజ్ఞాన్	90
చింతామణి (నాటకం)	50
పాండవ ఉద్యోగం (నాటకం)	45
బాలనాగమ్మ (నాటకం)	50
కాళహస్తి స్త్రీల వ్రతకథలు	30
కాళహస్తి రామాంజనేయ యుద్ధం(బదిరెడ్డి)	45
కాళహస్తి గోవింద నామాల భగవద్గీత	25
కాళహస్తి గృహవాస్తు చింతామణి	90
కాళహస్తి గృహవాస్తు మర్మాలు (బైండు)	45
కాళహస్తి శివపురాణం	90
కాళహస్తి దేవీభాగవతం	90
కులార్ణవ తంత్రమ్	150
ఆచార్య సిద్ధ నాగార్జునతంత్రం(ఒరిజినల్)	250
యోగాసనాలు (VG/TNL)	30
రామరాయ వాస్తుశాస్త్రం (ముద్రగడ రామారావు)	90
ఎం.ఎస్.ఆర్.హనుమాన్‌చాలీసా	9
ఎం.ఎస్.ఆర్.సుందరకాండ	70
అష్టముఖ గండభేరుండతంత్రం	75
బ్రహ్మంగారిజీవితచరిత్ర (జవంగుల)	75
తరిగొండవెంగమాంబవిరిచిత-శ్రీవేంకటాచలమాహాత్మ్యం	150
శ్రీ ఆదిశంకరాచార్య దివ్యచరితామృతం	36
గీతాంజలి (రవీంద్రనాథ్‌ఠాగూర్)	45
కాశీరామేశ్వర మజిలీ కథలు	75
శ్రీలలితాసహస్రనామము(భాస్కరభాష్యం)	500
శ్రీదేవీభాగవతం బైండు	261
శ్రీశివపురాణం బైండు	260
ప్రకృతిసిద్ధాంతములు-వేదవిజ్ఞానము -ఫలితజాతక సూత్రములు	595
విశ్వకర్మ ప్రకాశము	106
ప్రాచీనవాస్తుశాస్త్రాలు-ఆధునికవాస్తుపరిశీలన	250
గుప్తవాస్తు వాస్తువిజ్ఞానజ్యోతి	150
నారద సంహిత	150
రాహుకేతువులు సమస్త ప్రభావములు	100
అంగారకుడు (కుజుడు)	45
పురోహిత దర్శని (గోరసవీరభద్రాచార్య)	150
విశ్వకర్మవాస్తువిద్యారహస్యములు ,,	225
వాస్తు విజ్ఞాన చంద్రిక ,,	100
మహాదశా పారిజాతం ,,	100
25సం॥ పంచాంగం (2000-2025) ,,	250
Latitude - Longitude (English) ,,	50
జాతక నారాయణీయం(వాడ్రేవువారివి) రూ.	150
వాస్తు నారాయణీయం ,,	120
యోగావళీఖండం ,,	120
ముహూర్త సింధువు ,,	150
జయభారతి (పురాణపండశ్రీనివాస్)	21
జయహే...జయహే... ,,	27
జయతు...జయతు... ,,	27
సాయి... ,,	45
శ్రీమాలిక ,,	20
ఆరతిసాయిబాబా ,,	25
అంగారకుడు	45
శుక్రుడు	45
రాహుకేతువుల సమస్త ప్రభావాలు	100

తమకు ఏ బుక్స్ కావలసిన, మనియార్డర్‌ని, డి.డి.గాని క్రింది అడ్రస్‌కు పంపగలరు.

ఫోన్ : 2462565 (0883)

mohan

మోహన్ పబ్లికేషన్స్,

సహస్రాధిక తెలుగు ఫ్రీ ఇ-గ్రంథములకై వీక్షించండి.... అజంతా హోటల్ ఎదుట,

WWW.MOHANPUBLICATIONS.COM కోటగుమ్మం, రాజమండ్రి.

ఈ ధరలు నికరముకాదు, ఎప్పటికప్పుడు మారుచుండవచ్చును.